# అంతర్జాతీయ సంబంధాలు

BRAOU

DR. B.R AMBEDKAR OPEN UNIVERSITY
UNIVERSITY - LIBRARY

CM0142

డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

హైదరాబాద్

1996

## రచయితల బృందం

**సంపాదకుడు**

ఆచార్య ఎ. ప్రసన్నకుమార్

**సహసంపాదకులు**

ఆచార్య ఎం. సత్యనారాయణరావు

**రచయితలు**

ఆచార్య టి. సురేందర్

శ్రీ బి.యస్.ఆర్. ఆంజనేయులు

శ్రీ ఐ. దోసగిరి రావు

ఆచార్య ఎం. రామచందర్

శ్రీ జె.ఎల్. నర్సింహారావు

డా. యోగ జ్యోత్స్న

**ముఖచిత్రం**

యం. రమేష్

CM-0142
31-3-97

Dr. B.R.A.O.U. LIBRARY
Acc. No.............................
Date.............................
Call No.............................
BRAOU

డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం,
హైదరాబాద్.

ప్రథమ ప్రచురణ : 1995

© 1995 డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

అన్ని హక్కులూ విశ్వవిద్యాలయానివి. ఈ పుస్తకంలోని ఏ భాగమైనా ఉపయోగించ దలచుకుంటే విశ్వవిద్యాలయం అనుమతి పొందాలి.

ఈ పాఠాలు సార్వత్రిక విశ్వవిద్యాలయం పాఠ్య ప్రణాళికలో ఒక భాగం.

పాఠ్య ప్రణాళిక మొత్తం వివరాలు ఈ పుస్తకం చివరలో ఉన్నాయి.

ఇతర వివరాలకు : ఎకడమిక్ డైరెక్టర్, డా.బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, హైద్రాబాద్.

Printed at Dolphin Press, Hyderabad

# పరిచయం

విజ్ఞాన శాస్త్రాల ప్రగతి ప్రపంచ రాజ్యాల మధ్యగల దూరాన్ని కుంచింప చేయుటం వల్ల ప్రపంచంలోని వివిధ రాజ్యాల ప్రజల మధ్య అవగాహన వృద్ధి చెందటం మొదలయింది. ఏ రాజ్యము ఏకాంతవాసము చేయగల స్థితిలో లేదు. రాజ్యాల మధ్య సంబంధాలు వృద్ధి చెందాయి. సంబంధాల వృద్ధి వివిధ సమస్యలను రేకెత్తించింది. రాజ్యాల మధ్య సంబంధాలను అధ్యయనం చేయాల్సిన ఆవశ్యకత నానాటికి వృద్ధి చెందుతూ వచ్చింది. ఈ శతాబ్దపు ఉత్తరార్ధ భాగంలో అంతర్జాతీయ సంబంధాల అధ్యయనం అత్యంత ప్రముఖ స్థానాన్ని పొందింది. చాలా మంది రచయితలు రాజనీతిజ్ఞులు వివిధ రాజ్యాల మధ్య పెరుగుతూ వస్తున్న సంబంధాలను భిన్న దృక్కోణాల నుండి అధ్యయనం చేయసాగారు. అంతర్జాతీయ సంబంధాల విషయం ఒక ప్రత్యేక అధ్యయనాంశంగా సర్వత్రా గుర్తింపును పొందింది. రాజనీతి శాస్త్ర స్నాతక కోర్సుల అధ్యయన కార్య క్రమంలో ఒక పాఠ్యాంశంగా అంతర్జాతీయ సంబంధాలను చేర్చాం.

ఈ అధ్యయనాంశంలో ఆరు ఖండాలున్నాయి. మొదటి ఖండంలో అంతర్జాతీయ సంబంధాల అధ్యయన పరిధి, స్వభావం, వివిధ సిద్ధాంతాలు రాజ్య వ్యవస్థల స్వభావాలను చర్చించాం. రెండవ ఖండంలో అంతర్జాతీయ సంబంధాల అధ్యయనంలో ఉన్న వివిధ భావాలను విపులీకరించాం. మూడవ ఖండంలో అంతర్జాతీయ సంబంధాల వాస్తవ పరిస్థితులను విశ్లేషించటం జరిగింది. నాలుగవ ఖండంలో వివిధ సమస్యలను చర్చించే ప్రయత్నం చేసాం. అయిదవ ఖండంలో వివిధ అంతర్జాతీయ వ్యవస్థలను చర్చించటం జరిగింది. చివరి ఖండంలో ప్రపంచ శాంతి సమస్యలను చర్చించాం.

ఈ పాఠ్యాంశంలో అంతర్జాతీయ సంబంధాల విషయంలో విద్యార్థులకు అవగాహన ఏర్పరుచుకొనుటకు అవసరమైన సమాచారాన్ని ఇవ్వటం జరిగింది. ఈ అధ్యయనం వల్ల ప్రపంచంలోని వివిధ రాజ్యాల మధ్య వృద్ధి చెందుతున్న సంబంధాలను తెలుసుకోవచ్చు. అంతర్జాతీయ సంబంధాల విషయం స్థిరమైన విషయం కాదు. మారుతున్న ప్రపంచ పరిస్థితుల కనుగుణంగా అంతర్జాతీయ సంబంధాలు రూపం దాల్చుతున్నాయి. ఈ పాఠ్యాంశంలో చేర్చిన విషయాల వల్ల అధ్యయనం పరిపూర్ణంకాదు. మారుతున్న ప్రపంచ పరిస్థితులను గూడా తెలుసుకొని అన్వయం చేసుకోవాల్సి ఉంటుంది.

BRAOU

BRAOU

# డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

## సామాజిక శాస్త్రాల విభాగం

రాజనీతి శాస్త్రంలో స్నాతకోత్తర అధ్యయన కార్యక్రమం

రెండవ సంవత్సరం

**పాఠ్యాంశం - II అంతర్జాతీయ సంబంధాలు**

## విషయ సూచిక


భాగం - 12 : వలస విమోచనం, నవీన వలసవాదం ... 1

**ఖండం - IV : సమస్యలు**

భాగం - 13 : ఆయుధాలపోటీ - నిరాయుధీకరణ ... 19

భాగం - 14 : అణ్వాయుధాల ప్రభావం ... 40

భాగం - 15 : ప్రస్తుత అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ ... 56

భాగం - 16 : విమోచనోద్యమాలు ... 71

భాగం - 17 : అంతర్జాతీయ సంబంధాల్లో ప్రాంతీయ వాదం ... 95

**ఖండం - V : వ్యవస్థీకరణం**

భాగం - 18 : అంతర్జాతీయ వ్యవస్థ ... 113

భాగం - 19 : దౌత్యనీతి, స్వరూపం ... 139

భాగం - 20 : భారత విదేశాంగ విధానం; దృక్పధాలు, సమస్యలు ... 162

**ఖండం - VI : శాంతి సంబంధ అధ్యయనాలు**

భాగం - 21 : శాంతి సంబంధ అధ్యయనాలు ... 187


BRAOU

BRAOU

# భాగం-12 : వలసల విమోచనం, నవీన వలసవాదం

విషయ క్రమం

12.1 లక్ష్యాలు

12.2 పరిచయం

12.3 వలస విధాన అంతర్థానానికి కారణాలు

12.4 జాతీయ భావాల వృద్ధి

12.5 వలసల విమోచనా ప్రక్రియ : మొదటి దశ

12.6 వలసల విమోచనా ప్రక్రియ : రెండవ దశ

12.7 దక్షిణాఫ్రికా, నమీబియా

12.8 ఐక్యరాజ్యసమితి : వలసల విమోచనం

12.9 నవీన వలస విధానం

12.10 నవీన వలస విధానం : కారణాలు

12.11 చదువదగిన పుస్తకాలు

12.12 నమూనా పరీక్షా ప్రశ్నలు

BRAOU

## 12.1 లక్ష్యాలు

ఈ భాగాన్ని చదివాక మీరు,

- వలస విధానాల వృద్ధి, జాతీయ భావాల వృద్ధి,
- వలస ప్రాంతాల విమోచనా ప్రక్రియ
- నవీన వలస విధానం గురించి బాగా వివరించ గలుగుతారు.

## 12.2 పరిచయం

పందొమ్మిదవ శతాబ్దాంతం నాటికి ఆఫ్రికా, ఆశియా ఖండాలలోని దాదాపు అన్ని ప్రాంతాలు వలసలుగా మారాయి. 15, 16 శతాబ్దాలలో యూరపు ఖండం నౌకానిర్మాణం, ప్రసార రంగాలలో సాధించిన సాంకేతిక నైపుణ్యం, ప్రగతి, వాణిజ్య రంగంలో రాజకీయార్థిక దృక్పథం; అంతర్జాతీయ

రంగంలో రాజ్యాల మధ్య పోటీలు, జాతిబలం, భద్రత, అనుకూలమైన సమతౌల్యం, స్వర్ణం విలువపై ఆధిపత్యం, పెట్టుబడీదారీ గుత్తాధిపత్యపు అభివృద్ధి మొదలుగాగల కారణాలు ఆశియా ఖండప్రాంతాలలో వలస దోపిడీకి దోహదం చేశాయి. యూరోపియన్ దేశాలు అతి పవిత్రంగా భావించే స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు వలస వాద విధానం పూర్తిగా విరుద్ధం. మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభం నాటికే వలసల ప్రజలు, సామ్రాజ్యవాద దేశాలు వలసలను స్థాపించి, ప్రజలను అణచివేసే చర్యలను ప్రశ్నించసాగారు. అప్పటికే వలస ప్రాంతాల ప్రజలలో కొంత జాగృతి, చైతన్యం, కనపడటం వలసాధిపత్యపు అంతానికి నాంది ప్రస్తావనగా భావించవచ్చు. ఈ ప్రక్రియ రెండవ ప్రపంచ యుద్ధంతో బలాన్ని, వేగాన్ని పుంజుకొని; ఐక్యరాజ్యసమితి ఆవిర్భావంతో ఒక నూతన విప్లవ శక్తిగా రూపును సంతరించుకొంది. ఈ భాగంలో వలసల విమోచనం, నవీన వలసవిధానం ఆవిర్భావాన్ని అధ్యయనం చేస్తాం.

## 12.3 వలస విధాన అంతర్ధానానికి కారణాలు

వలస విధానం అంతర్ధానం కావటానికి దోహదం చేసిన కారణాలలో ప్రధానంగా వలస ప్రాంతాలలో వెల్లువికిన జాతీయ భావమని చెప్పవచ్చు. యూరోపు ఖండవాసులు ఆఫ్రికా, ఆశియా దేశాలలో అడుగిడటంతో ఆ ప్రాంతాల ఏకాంతతకు భంగం కలిగింది. ఈ ప్రాంతాల దేశాలన్నీ ఒకే స్థాయి అభివృద్ధిని సాధించలేదు. ఈ దేశాలలో సామాజిక, ఆర్థిక పరిణామ క్రమాలు వివిధ స్థాయిలలో ఉన్నాయి. కొన్ని దేశాలు వ్యవసాయిక దశలో ఉండగా, మరికొన్ని దేశాలు వ్యవసాయ పూర్వదశలో ఉన్నాయి. అందువల్లనే పాశ్చాత్య దేశాల ప్రభావం ఈ దేశాలన్నింటా ఒకే రకంగా లేదు. అయినప్పటికీ ఈ దేశాలన్నింటిలోను ఒక ఉమ్మడి గుణం గోచరిస్తుంది. ఈ దేశాలేవి యూరోపు ఖండదేశాలవలె జాతి రాజ్యాల (Nation State) దశకు చేరుకోలేదు. శ్వేత జాతీయుల వలస విధానపు దోపిడీకి గురైన ఆశియా, ఆఫ్రికా ఖండాల దేశాల ప్రజలు జాగృతం కావటానికి శ్వేత జాతీయుల మానవతా వ్యతిరేక దృక్పథమే కారణం.

BRAOU

యూరోపు ఖండనాగరికతను వలసలపై బలవంతంగా రుద్దటం వల్ల ఆ ప్రాంతాల ప్రజల సాంప్రదాయాలకు, ఆచారాలకు భంగం కలగటం వలస ప్రాంత ప్రజలకు భరించరానిదైంది. ఇందుకు వలసల ప్రాంతాలలో కొత్తగా రూపొందిన జాతీయతాభావమే ప్రధాన కారణం. ఈ భావం రూపొందటానికి పాశ్చాత్య విద్యాభ్యాసం, విలువలే ప్రధానమైన కారకాలు. పాశ్చాత్య విద్యావిధానం ప్రవేశపెట్టటం; రవాణా ప్రసార మాధ్యమం ఉపయోగించటం, యూరోపియన్ భాషలను సాధారణ ప్రసార మాధ్యమంగా ఉపయోగించటం, దూరంగా నివసిస్తున్న వలసల ప్రజలను ఒక దగ్గరగా చేర్చటమే వారిలో ఐక్యతా భావాన్ని పెంపొందించాయి. విదేశీ విద్యను అభ్యసించిన స్వదేశీయులు తమ సంస్కృతి, నాగరికతల నుండి పరాయీకరణం చెందటమేగాక, తెల్లవారు తమను వారితో సమానంగా చూడటం లేదన్న విషయాన్ని బాగా గ్రహించారు. ఇలాంటి వారిలో మొదటి సారిగా జాతీయ భావస్ఫురణ కలిగి వారి ఆలోచనలు విప్లవమార్గం వైపుకు మళ్ళాయి. ఇది కొన్ని దేశాలలో శాంతియుత విప్లవం కాగా మరికొన్ని దేశాలలో హింసాత్మక ధోరణికి మారింది. యూరోపియన్ల ఉన్నత ఆర్థిక, సామాజిక హోదా, వారి జాత్యహంకారం, దేశీయ విద్యావంతులను చులకనగా చూడటానికి ఆస్కారం కలిగించాయి. ఈ

పరిస్థితి విద్యావంతులైన స్వదేశీయులలో విప్లవ భావాలను అంకురింప చేసింది. ఈ శిష్టవర్గమే వలస దేశాలలో జాతీయోద్యమాలకు నాయకత్వం వహించింది.

క్రైస్తవ సేవా సంస్థలనుండి విద్యాభ్యాసం గావించిన స్వదేశీయులు తమను పాశ్చాత్యులు తక్కువగా చూడటాన్ని ప్రశ్నించసాగారు. పాశ్చాత్య ఉదారవాదం వ్యక్తి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను సమర్థిస్తున్నప్పటికీ; వారు ఆ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను వలస ప్రాంతాల ప్రజలను అనుభవించకుండా నిరోధించటాన్ని స్వదేశీయ మేధావులు ప్రశ్నించసాగారు. ఫ్రెంచి విప్లవపు ఆదర్శాలు వలస ప్రాంతాల మేధావులను బాగా ఆకర్షించసాయి. ప్రభావితం చేసాయి గూడా. ఫ్రాన్సు తన వలసలలో లౌకిక విద్యను ప్రవేశపెట్టటం వల్ల సోషలిస్టు రాడికల్ స్వభావాలు మేధావులను స్వపరిపాలనకు ప్రభావితం చేయసాగాయి. ఆంగ్లో-సాక్సన్ ఉధారవాదం క్రైస్తవ సిద్ధాంతాల, వ్యాపార సూత్రాల మిశ్రమం. స్వపరిపాలనను సమర్థిస్తూ, బ్రిటిష్ వ్యాపార ప్రయోజనాలను రక్షించసాగింది. అమెరికా ప్రెసిడెంట్ విల్సన్ ప్రతిపాదించిన 14 సూత్రాలలో తమకు నచ్చిన పాలనను ఎంచుకొనే అధికారం ప్రజలందరికి ఇవ్వాలన్నది ఒక అంశం. ఈ సూత్రాలను సమర్థించిన దేశాలేవి తమ వలసలను వదులుకోవడానికి విముఖత చూపాయి. వలస ప్రాంతాల మేధావులు వలసాధిపతుల ద్వంద్వ విధానాన్ని, పక్షపాత ధోరణిని ప్రశ్నింపసాగారు.

వలస రాజ్యాల విధానాలకు బలియైన ప్రజలను ప్రభావితం చేసిన మరొక ముఖ్యమైన సిద్ధాంతం మార్క్సిజం. వలస వాద వ్యతిరేక పోరాటాన్ని, పెట్టుబడిదారీ విధానాన్ని వ్యతిరేకించుటకు దానిని ఒక ముఖ్య ఆయుధంగా లెనిన్ గుర్తించారు. వలసల విముక్తి పెట్టుబడిదారుల ఆదాయానికి పెద్దగా గండి పెడుతుంది. తద్వారా పెట్టుబడి దారీ రాజ్యాలు బలహీన పడుతాయి. సోవియట్ కమ్యూనిస్టు పార్టీ తన సామ్రాజ్యవాద, వలస వాద వ్యతిరేక విధానాన్ని వివిధ అంతర్జాతీయ సదస్సులు, వేదికలలో స్పష్టం చేసింది. కమ్యూనిస్టు పార్టీలన్నీ వలస వాద వ్యతిరేక విప్లవాలను సమర్థించాయి. కమ్యూనిస్టులు ప్రవేశాన్ని నిరోధించిన ఇస్లామిక్ దేశాలలో కూడా స్థానిక కమ్యూనిస్టు పార్టీలు వలసలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను సమర్థించాయి.

## 12.4 జాతీయ భావాల వృద్ధి

ఆఫ్రికా, ఆశియా ఖండాల ప్రజల జాతీయతా భావాలను స్పష్టం చేసే మూడు ఆలోచనా ధోరణులను వలస ప్రాంతాలలో చూడవచ్చు. ఈ మూడింటిలో ఇస్లాం ఒకటి. ఇస్లాం మతాన్ని అవలంభించే వలస ప్రాంతాలలో ఇస్లాం మతం స్వదేశీయులను యూరోపియనుల నుండి వేరు చేసింది. ఇస్లాం మతాన్ని నమ్మని వారిని బహిష్కరించే హక్కు ముస్లింలకు ఉన్నదన్న వాదన వలసవాద వ్యతిరేకోద్యమానికి బలాన్ని చేకూర్చింది. వలస ప్రాంతాలలో ఇస్లాం మతావలంబకుల సంఖ్య గణనీయమైనదిగా ఉంది. పాశ్చాత్యులతో ముస్లిం మేధావుల సంబంధం వారిని తమ వారిలో సౌభ్రాతృత్వం పెంపొందించుటకు దోహదం చేయుటమే గాక Panislamic భావనకు అంకురార్పణ చేసింది. మొదటి ప్రపంచ యుద్ధంలో ఇస్లామిక్ దేశాలు మిత్ర దేశాలకు (Allies) తమ మద్దతు ప్రకటించి ప్రతిఫలంగా యూరోపు రాజ్యాల వలసాధిపత్యం నుండి విముక్తిని ఆశించాయి. కాని వారి ఆశలు సఫలం కానందున అరబ్ దేశాలన్ని ఐక్యతను ప్రకటించగా జాతీయోద్యమాలు ఉగ్రవాద రూపం దాల్చాయి. ఉదాహరణకు మొరాకో, ఈజిప్టులను పేర్కొనవచ్చు.

ఇక రెండవ ఆలోచనా ధోరణి ఆశియా వాదం (Asiatism). ఆశియా ఆశియా దేశస్తులకే అన్న జపాను నినాదం ఆశియా ఖండవాసులకు తమపై తమకు విశ్వాసం కలిగించుటకు దోహదపడింది. 1905లో రష్యాపై జపాను విజయం ఆశియా ఖండవాసులలో మనోధైర్యం పెంపొందించటమేగాక, తమ స్వశక్తిపై నమ్మకం వృద్ధి చెందించింది. పర్యవసానంలో ఆశియా ఖండపు దేశాలలో స్వాతంత్ర్యోద్యమాలు, పోరాటాలు ఉధృత మయ్యాయి.

మూడవ ఆలోచనా ధోరణిని (Pan-African Sentiment) లో దర్శించవచ్చు. 19 శతాబ్దం చివరనాటికి ఆఫ్రికన్లు యూరోపియన్ల పెత్తనాన్ని ప్రశ్నించసాగారు. నల్లవారిపై అమెరికాలో తెల్లవారి పెత్తనం, వెలివేతలను నల్ల వారైన నీగ్రోలు ప్రశ్నించటంతో ఆరంభమైన నల్లజాతియుల ఐక్యత, ఆఫ్రికా ఖండానికి పాకి తెల్లవారి పెత్తనాన్ని నిర్మూలించుటకై చేసిన ప్రయత్నాలను Pan-Africanism లో చూడవచ్చును.

## 12.5 వలసల విమోచనా ప్రక్రియ

వలసల ప్రాంతాల ప్రజలలో జాతీయ కాంక్ష ప్రబలటానికి కారణాలు ఏవైనప్పటికీ, వలస విధానం నశించుటకు ప్రధాన పాత్ర వహించింది యూరోపు ఖండమేనని చెప్పవచ్చు. మొదటి ప్రపంచ యుద్ధంలో ప్రత్యక్షంగా కాని, పరోక్షంగాకాని, ప్రపంచ దేశాలన్ని పాల్గొన్నాయి. వలసల ప్రజలు తాము పాల్గొన్న యుద్ధం తమకు సంబంధించింది కాదని గుర్తించటమేగాక యూరోపు ఖండదేశాలు ఏ మేరకు తమపై ఆధారపడి ఉన్నవో తెలుసుకొన్నాయి. "తెల్లవారి ఆధిక్యత" అనే భావానికి విలువలేదన్న విషయాన్ని వలసల ప్రజలు గ్రహించారు. సాంకేతిక, సైనిక ఆధిక్యతతోనే తెల్లవారు ఇతర ప్రాంతాల ప్రజలను తమ అదుపులో ఉంచుకోగల్గారు. కాని ఈ పరిస్థితికి చెల్లు చీటీరాసే కాలం సంభవించింది. మొదటి ప్రపంచ యుద్ధం తరువాత జర్మనీ, ఆటోమన్ సామ్రాజ్యాలు విచ్ఛిన్నమయ్యాయి. వాటి కింద గలవలసల భవిష్యత్తు ప్రశ్నార్థకమైంది. విజయం పొందిన రాజ్యాలు ఈ ప్రాంతాలను తమలో విలీనం చేసుకోవటం అమెరికా అధ్యక్షుడు విల్సన్ ప్రతిపాదించిన పధ్నాలుగు సూత్రాల పథకానికి వ్యతిరేకం. అందువల్ల మొదటి ప్రపంచ యుద్ధం ముగిసిన తరువాత రూపొందిన నానాజాతి సమితి, జర్మనీ, ఆటోమన్ సామ్రాజ్యాల వలసలను అధీష్ట ప్రాంతాలుగా ప్రకటించింది. ఈ ప్రాంతాల అభివృద్ధిని, ప్రజాస్వామ్య ప్రభుత్వాల ఏర్పాటుకు కావలసిన పరిస్థితులను కల్పించుటకు వీటిని మిత్ర రాజ్యాల అధీనంలో ఉంచటం జరిగింది. ఈ ప్రాంతాలన్ని నానా జాతి సమితి అధ్వర్యంలో అధీష్ట ప్రాంతాల మండలి ( Mandatory Council) పర్యవేక్షణలో కొనసాగాయి.

ఫ్రాన్సు, అమెరికాల సంస్కృతులు, పాశ్చాత్యీకరణ ప్రభావం, బ్రిటీష్ వర్తక వ్యాపార కార్య కలాపాలు అరబ్ దేశాలలో జాతీయతా భావం పెంపొందింపజేయుటమేగాక, స్వాతంత్ర్య కాంక్షను ఇనుమడింపజేశాయి. మొదటి ప్రపంచ యుద్ధకాలంలో టర్కీకి వ్యతిరేకంగా బ్రిటన్‌కు లభించిన అరబ్ నాయకుల మద్దతు ప్రతిఫలాపేక్షతో కూడినది. స్వాతంత్ర్య సముపార్జనమే వీరు కోరిన ప్రతిఫలం. పర్యవసానంలో మొదటి ప్రపంచ యుద్ధం ముగియగానే అరేబియన్ ద్వీపకల్పం స్వాతంత్ర్యం పొందగా మధ్యధరా సముద్రతీర ప్రాంతాలు అధీష్ట ప్రాంతాలుగా మారాయి. సెంట్రల్ ఏశియన్ ప్రావిన్సులో



BRAOU

ఇబన్‌సౌద్ నేతృత్వంలో బ్రిటీష్ వారి సహకారంతో సౌదీ అరేబియా దేశం వ్యవస్థాపితం అయింది. యుద్ధంలో ఓడిన కారణంగా టర్కీలో ఎన్నో అంతర్గత రాజకీయ మార్పులు సంభవించాయి. ముస్తఫాకమాల్‌పాషా నాయకత్వంలో టర్కీలో జాతీయ విప్లవం, ఆధునికీకరణం జరిగింది. 1924 నాటికి టర్కీ గణతంత్ర రాజ్యానికి కమాల్‌పాషా అధ్యక్షులయ్యారు. అటోమన్ ఖాలిఫా, ఇస్లాం మత ఉన్నతాధికార స్థానాలు రద్దు అయ్యాయి.

1882 లో బ్రిటీష్‌వారి అధీనంలో ఉన్న ఈజిప్టు వాఫ్ట్ (WAFD) జాతీయ విప్లవంతో వణికిపోయింది. 1922 నాటికి అది ఒక స్వతంత్ర రాజ్యంగా రూపుదిద్దుకున్నప్పటికీ బ్రిటీష్ ప్రభావాన్నుండి తప్పించుకోలేక పోయింది. చివరగా రెండవ ప్రపంచ యుద్ధం తరువాత 1953 లో కల్నల్ నాజర్ ఆధ్వర్యంలో జరిగిన తిరుగుబాటువల్ల రాజును బహిష్కరించి ఈజిప్టు గణతంత్ర రాజ్యంగా అవతరించింది. నాజర్ నాయకత్వంలో ఈజిప్టు అరబ్‌ల ఐక్యతకు Militant జాతీయతా భావానికి కేంద్రం అయింది.

"A" స్థాయి అధీష్ట ప్రాంతంగా ఉన్న ఐరాక్ 1937 లో సార్వభౌమాధికారం కల స్వతంత్ర రాజ్యంగా రూపం దిద్దుకొంది. పాలస్తీనా, సిరియా, లెబనాన్‌ల భవిష్యత్తు రెండవ ప్రపంచయుద్ధం తరువాతకాని తేలలేదు. రెండు ప్రపంచ యుద్ధాల మధ్య కాలంలో బ్రిటన్ తన అధీనంలో కల వలసల ప్రాంత స్వపరిపాలనా సంస్కరణలను చేపట్టింది. ఉదాహరణకు భారతదేశంలో 1935 భారత రాజ్యాంగ చట్టం బర్మాను భారతదేశం నుండి వేరు చేసింది. బర్మా జాతీయతా వాదం ఇంగ్లండు, భారతదేశాలకు వ్యతిరేకంగా, జపానుకు అనుకూలంగా రూపొందింది. సిలోన్ 1931 లో నూతన రాజ్యంగా రూపొందింది. ఎన్నికైన శాసనసభ సభ్యులకు శాసన నిర్మాణాధికారాలను ఇవ్వటం జరిగింది.

BRAOU

వలసల విమోచన కార్యక్రమంలో ఆఫ్రికా ఖండంలో బ్రిటన్ భిన్న పద్ధతుల ఉపయోగించింది. దక్షిణాఫ్రికా, రోడీషియాలలో అల్ప సంఖ్యాకులైన శ్వేత జాతీయులు స్వపరిపాలనను కోరగా బ్రిటీష్ ప్రభుత్వం దానిని కొంతవరకు అంగీకరించింది. దక్షిణ రొడీషియాలో స్వయం పాలన, ఉత్తర రొడీషియాలో Constitution Council ను స్థాపించింది. ఇందులో శ్వేత జాతీయులకు మొత్తం సభ్యత్వం ఉండి, కొన్ని పాలనా వ్యవహారాలకు సంబంధించిన హక్కులను దత్తం చేయటం జరిగింది. కాని నల్లజాతి వారికి సంబంధించి నంతవరకు వారి పాలనా వ్యవహారాలు బ్రిటీష్ పాలకులకే అప్పగించారు. పశ్చిమాఫ్రికా, ఉగాండాలలో కొన్ని అధికారాలను స్థానికులకు కట్టబెట్టారు. అనగా Tribal Chief Emirs Sultan లకు పాలనా భారం అప్పగించటం ద్వారా, బ్రిటన్ పరోక్షంగా తన అధికారాన్ని తానే అనుభవించసాగింది. (Tribal Chief మొదలగు వారు African Nationalism కు అడ్డంకులుగా తయారయ్యారు. ఆఫ్రికాలో శిష్టవర్గం అవతరించిన తరువాత ప్రాతినిధ్య ప్రభుత్వంపై డిమాండ్ పెరగ సాగింది. రాజకీయ పార్టీలు అవతరించాయి. పర్యవసానంలో ఆఫ్రికా వాసులకు శాసన సభలలో ప్రాతినిధ్యం లభించింది.

ఐర్లాండులో ఐరిష్ స్వపరిపాలన ఉద్యమం 1921 ఆంగ్లో-ఐరిష్ ఒప్పందానికి దారితీసింది. 1922 లో ఐరిష్ రాజ్యం అవతరించింది. కాని ఉత్తర ఐర్లాండ్ ప్రాంతం నార్త్ ఇంగ్లాండుగా మిగిలిపోయింది. 1937 లో దక్షిణ ఐర్లాండ్ సార్వభౌమత్వంగల స్వతంత్రదేశంగా ఏర్పడింది.

1939 నాటికి బ్రిటీష్ వలసలలో స్వాతంత్ర్యాభిలాష అధికంగాకా, ఫ్రాన్సు, బెల్జియం, పోర్చుగల్, నెదర్లాండ్స్‌ల వలసలలో స్వాతంత్ర్యాభిలాష ఎక్కువగా ప్రదర్శితం కాలేదు. ఈ దేశాల Policy of Assimilation - Africanism ప్రభావంతో ఈ వలసలలో ఉన్న ఆఫ్రికన్ శిష్టవర్గ స్వాతంత్ర్య కాంక్షలను వెలిబుచ్చింది. అంతకుముందు ఈ శిష్టులు తమ వలస ప్రభువులతో సమానంగా వ్యవహరింప బడేవారు. సాధారణ ఆఫ్రికన్ ప్రజానీకానికి దూరంగా ఉండేవారు.

యూరోపియన్ల ఉనికి ప్రభావంతో ఉత్తర ఆఫ్రికా వలసలైన మొరాకో, అల్జీరియాలలో రాజకీయ పరిణామాలు భిన్న మార్గాన నడిచాయి. స్థానికుల స్వయం పరిపాలనాభిలాష ఈ ప్రాంతాలలో ఉన్న యూరోపియన్లకు అంతగా రుచించలేదు. కనుకనే వారి రాజకీయ హక్కులు అంతంత మాత్రంగానే ఉన్నాయి. 1920 దశాబ్దపు చివర నుండి ఈ ప్రాంతాలలో జాతీయోద్యమం బాగా పుంజుకో సాగింది. ట్యునీషియాలో New Dastoor ఉద్యమం సార్వజనీన ఓటింగ్ హక్కుకు స్వపరిపాలనకు ఉద్యమించింది. మొరాకోలో Young Moracans ఫ్రెంచివారితో సమానంగా స్వేచ్ఛ, సమానత్వం, స్వాతంత్ర్యం కొరకు ఉద్యమించగా, అల్జీరియన్ నాయకులు తమ ప్రజలను ముస్లింలుగా గుర్తించే హక్కు కొరకై పోరాటం ప్రారంభించారు. 1937లో ఆఫ్రికన్ పాపులర్ పార్టీ స్థాపించబడి స్వాతంత్ర్యం పోరాట లక్ష్యంగా ఉద్ఘాటించింది. దక్షిణ ప్రాచ్య ఆశియాలో ఫ్రాన్సు ఇండో-చైనా ప్రాంతాన్ని ఏర్పరచింది. ఇందులో అన్నాం, కొచిన్-చైనా, కాంబోడియాలు అంతర్భాగాలు. 1925 నాటికి స్థానిక ప్రభువులు అనుభవించే హక్కు లన్నింటిని గవర్నరు- జనరల్ హస్తగతం చేసుకొన్నారు. స్థానిక సంస్థలపై నిషేధం విధించారు. ఫ్రాన్సు నిరంకుశాధికారానికి వ్యతిరేకత Asiatism, Marxism ల ప్రభావంతో విప్లవరూపం ధరించింది. 1927లో వియత్నాం జాతీయ పార్టీ ఆవిర్భవించింది. దాని నేత హోచిమిన్ త్వరలోనే బలమైన నాయకుడుగా స్థానం పొందాడు. వలస పాలకుల నియంతృత్వాధికారం అధికం కాగా 1930లో హోచిమిన్ ఇండో-చైనా కమ్యూనిస్టు పార్టీని స్థాపించారు. ప్రజా సమూహాల బలాన్ని సమీకరించ సాగాడు. ఫ్రాన్సు పార్టీలన్నింటిని నిషేధించినప్పుడు నాయకులు అజ్ఞాత వాసంలోకి వెళ్ళారు. 1945 లో ఫ్రెంచి ఇండో-చైనా ప్రాంతాలైన అన్నాం, టొంకిన్, కొచ్చిన్-చైనా వియత్నాంగా రూపొందాయి. వియత్నాం ప్రజలు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల కొరకు మొదట ఫ్రాన్సుతో, తరువాత అమెరికాతో సుదీర్ఘ పోరాటం జరపాల్సి వచ్చింది.

బెల్జియం అనుసరించిన వలస విధానం వలసలకు ఆర్థిక స్వేచ్ఛగాని, రాజకీయ స్వాతంత్ర్యంకాని కల్పించలేదు. 1939 వరకు కాంగో 80% ఎగుమతులు ఫ్రాన్సుకే పరిమితమయ్యాయి. అయినా కాంగో వారికి ఎలాంటి రాజకీయ మార్పులు పరిణమించలేదు. ఉన్నత విద్యాభ్యాసపు అవకాశాలు లేనందువల్ల కాంగోలో శిష్ట వర్గం ఏర్పడటానికి చాలా కాలం దాకా వీలులేక పోయింది. ప్రజలకు ఎలాంటి భాగస్వామ్యపు హక్కులు కూడా లేకపోవటం ఈ పరిస్థితికి కారణమైంది.

BRAOU

డచ్ వలస విధానం పితృస్వామ్యం లాంటిది. డచ్ వలసలు 1929 నాటికి సముద్రాంతర ప్రదేశాలు (Oveseas Territories) గా మారాయి. ఇండోనేసియన్ జాతియోద్యమం 1908 నుండి వృద్ధి చెందసాగింది. డచ్ పాలకులు స్థానిక ప్రజలు, ప్రజా జీవనంలో పాలుపంచుకొనుటకు అనేక అవకాశాలు కల్పించారు. అయినప్పటికీ జాతి విభేదం, ఆర్థిక అసమానత్వాలు, వలసలలో ఎక్కువగా ఉన్నాయి. ఇండోనేసియాలో మధ్యతరగతి వర్గం అసలు రూపొందలేదు. ఇస్లాం మతం జాతియోద్యమాన్ని బాగా ప్రోత్సహించింది. 1912 లో Sarikat Islam అనే జాతీయపార్టీని ఏర్పరచుకొన్నారు. మార్క్సిజం కూడా జాతియోద్యమ వృద్ధిని ప్రోత్సహించింది. సోషలిస్టు డెమోక్రాట్‌లు కూడా తమ మద్దతును అందించారు. 1920 లో కమ్యూనిస్టులు ఇండోనేసియా కమ్యూనిస్టు పార్టీని స్థాపించారు. డచ్‌వారి అణచివేత ఉధృతం కావటంతో జాతీయ పార్టీలు పెరిగి, ఇండొనేసియన్ నేషనలిస్ట్ పార్టీ అధ్వర్యంలో సమైక్యమయ్యాయి. సుకర్నోలాంటి రాడికల్ నాయకులను దేశాంతరం పంపించటంతో 1939 లో కొత్తగా ఫెడరేషన్ ఆఫ్ ఇండోనేసియన్ పొలిటికల్ పార్టీస్ అవతరించి పది సంవత్సరాలలోపున స్వాతంత్ర్యం ప్రకటించాల్సిందిగా డిమాండు చేసింది. జపాను దండయాత్ర తరువాత రెండవ ప్రపంచ యుద్ధం ముగియగానే, డచ్ నియంత్రణ తగ్గు ముఖంలో ఉన్నందున, జాతియోద్యమపు తీవ్ర ప్రభావం కనపడసాగింది.

అంగోలా, మొజాంబిక్, గినియాల పాలన పూర్తిగా పోర్చుగల్ రాజధాని లిస్బన్‌లో కేంద్రీకృతమై ఉన్నందున పోర్చుగీసు వలసలకు స్వాతంత్ర్యం ప్రసాదించాల్సిన సమస్య ఏర్పడలేదు. 1951 లో ఈ ప్రాంతాలన్నీ సముద్రాంతర ప్రాంతాలుగా ప్రకటితమయ్యాయి.

## 12.6 వలసల విమోచనా ప్రక్రియ : రెండవదశ

BRAOU

రెండవ ప్రపంచ యుద్ధకాలంలో వలసల విమోచనా ప్రక్రియ చాలా చురుకుగా సాగింది. ఇందుకు రెండు ప్రధాన కారణాలను పేర్కొనవచ్చును. కొన్ని వలస ప్రాంతాలను, ఉదాహరణకు ఫ్రెంచి ఇండో-చైనా, డచ్ ఇండోనేసియా, బ్రిటీష్ మలయా, ఇటాలియన్ సౌత్ ఆఫ్రికాలు; శత్రుదేశాలు ఆక్రమించుకోవటం వల్ల వలస రాజ్యాలకు తమ వలసలపై అదుపులేకుండా పోయింది. South East Asia ను జపాను ఆక్రమించుకోవటం, తరువాత, యుద్ధంలో ఓడిపోవటంతో అక్కడి జాతీయవాదులు జపాను విడిచి వెళ్ళిన ఆయుధాలను చేజిక్కించుకొన్నందువల్ల జాతీయ ఉద్యమాలు ఉధృత రూపం దాల్చాయి. 17 ఆగస్టు 1945 ఇండోనేసియా రిపబ్లిక్, 3 సెప్టెంబరు, 1945 న డెమోక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ వియత్నాం అవతరించాయి. వలస రాజ్యాలు తమ తమ ప్రాంతాలలో ఆర్థికాభివృద్ధికి పారిశ్రామికీకరణకు చర్యలు చేపట్టాయి. ఆర్థిక రాజకీయ కారణాలు జాతీయ స్వాతంత్ర్యంకై జరుగుతున్న పోరాటాన్ని ఉధృతం చేశాయి. 1946 నాటి ఫ్రెంచి రాజ్యాంగ సభ తమ వలసలలలో నివసించే వారందరూ తమ పౌరులేనని, వారంతా ఫ్రెంచి పౌరులతో సమాన హక్కులను అనుభవిస్తారని ప్రకటించింది. దీనితో పౌరులు, పాలితులు అన్న భేదం లేకుండా పోయింది. వలస ప్రాంతాల విమోచన ప్రక్రియ ఐక్యరాజ్యసమితి అధ్వర్యంలో మరింత ముందుకు సాగింది. గతంలోని అధిష్ట ప్రాంతాల విధానం స్థానంలో ధర్మకర్తృత్వవిధానం ఆవిర్భవించింది. గతకాలపు A తరగతి అధిష్ట ప్రాంతాలకు స్వతంత్రం లభించింది. జపాను అధీనంలోని ప్రాంతాలను అమెరికా పర్యవేక్షణలోకి బదిలీ

చేశారు. పసిఫిక్ దీవులను అమెరికా, ఇటాలియన్ సోమాలీలాండ్‌ను ఇటలీ 10 సంవత్సరాల కొరకు తమ ధర్మ కర్తృత్వంలోకి తీసుకొన్నాయి. మిగతా అధిష్ఠ ప్రాంతాలు ఇదివరకటి రాజ్యాలక్రిందే ధర్మకర్తృత్వ ప్రాంతాలుగా కొనసాగాయి. South West Africa ఇంకా దక్షిణాఫ్రికా అధీనతలోనే ఉండిపోయింది. అక్కడి ప్రజలు తమ స్వాతంత్ర్యం కొరకు రాజీ లేని పోరాటం జరిపి చివరకు విజయం సాధించుకొన్నారు. దక్షిణాఫ్రికాలో కూడా శ్వేత జాతివారి జాతి విచక్షణా విధానానికి వ్యతిరేకంగా పోరాటం జరిపి చివరకు సాధించి జాతివిచక్షణా విధానికి మంగళం పాడారు.

19వ శతాబ్దపు సామ్రాజ్యాలు కూలిపోవటం, యూరోపు ఆధిపత్యం భౌగోళికంగా కుందించుకొని పోవటం రెండవ ప్రపంచ యుద్ధ పర్యవసానాలని చెప్పవచ్చు. భారతదేశానికి స్వాతంత్ర్యం, పాకిస్థాన్ ఆవిర్భావం, బర్మా సార్వభౌమత్వ రాజ్యంగా అవతరించటం, సిలోన్‌కు స్వాతంత్ర్యం ఒకదాని వెంట మరొకటిగా జరిగిన పరిణామాలు. ఈ రాజ్యాలు బ్రిటీష్ కామన్‌వెల్త్‌లో సభ్యులు. ఆఫ్రికా వలసలలో Gold Coast, నైజీరియాలు స్వాతంత్ర్య పోరాటంలో ముందున్నాయి. 1957 మార్చి లో Gold Coast అధిష్ఠ ప్రాంతమైన టోగో లాండ్‌తో తలిసి, స్వతంత్ర ఘనాగా ఏర్పడి డొమినియన్ హోదాతో కామన్‌వెల్త్‌లో సభ్యత్వం స్వీకరించింది. 1960 నాటికి నైజీరియా పూర్తి స్వాతంత్ర్యాన్ని పొందింది. మధ్య ఆఫ్రికాలో ఉత్తర దక్షిణ రొడీషియాలు, న్యాసాలాండ్ 1953 లో సంయుక్త రాష్ట్రాలుగా ఈ సమాఖ్య చాలా కాలం నిలవలేదు. ఉత్తర రొడీషియా జాంబియా పేరుతో స్వతంత్ర రాజ్యంగా రూపొందగా; 1964 న్యాసాలాండ్ మాలవిరాజ్యంగా అవతరించింది. దక్షిణ రొడీషియా ఆఫ్రికన్లు తమ స్వాతంత్ర్యం కొరకు సుదీర్ఘ పోరాటం జరిపి చివరికి జింబాబ్వే స్వతంత్ర రాజ్యంగా ఆవిర్భవించారు. బ్రిటీష్ వలసలైన తూర్పు ఆఫ్రికా ప్రాంతాలు కీన్యా, ఉగాండా, టాంగనీకాలు 1961-63 సంవత్సరాల మధ్య స్వతంత్ర రాజ్యాలయ్యాయి.

BRAOU

1960 దశాబ్దంలో దాదాపు 12 ఫ్రెంచి ఆఫ్రికన్ వలసలు స్వతంత్రం పొందాయి. ఫ్రెంచి వలసలు ఫ్రెంచి కమ్యూనిటీలో చేరుటకు అవకాశం కల్పించారు. సోమాలియా, కామెరీన్, న్యూకాలిడోనియా, పోలినీసియాలు యధాతధ (Status Quo) స్థితిని కోరుకొన్నాయి. కాని తరువాత కాలంలో ఒక్క గినియా తప్ప ఫ్రెంచి కాలనీలన్నీ స్వాతంత్ర్యం సంపాదించుకొన్నాయి. వలస వాద వ్యతిరేకవాదం, స్వాతంత్ర్యాభిలాష ప్రభావం, బెల్జియం కాంగోపై బడింది. ఆఫ్రికాలో సంభవిస్తున్న మార్పులను, బెల్జియం గుర్తించలేక పోవటంతో అది తన వలస ప్రాంతాలకు స్వాతంత్ర్యం పొందుటకు తయారు చేయలేదు. అంతర్జాతీయ సమస్యలను గుర్తించి 1960లో బెల్జియం కాంగోకు స్వాతంత్ర్యం ప్రధానం చేసింది. అని అతి త్వరలో కాంగో గణతంత్ర రాజ్యం అంతర్గత యుద్ధంలో కూరుకుపోయింది. సాయుధ జోక్యంతో బెల్జియం కాంగోలోని పౌరయుద్ధాన్ని అంతర్జాతీయం చేసింది. కాంగోలో శాంతిస్థాపనకు ఐక్యరాజ్యసమితి అత్యవసర దళాలను పంపింది. ఈ అంతః కలహాల్లో కాంగో ప్రధాని లుముంబా, ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి డాగ్ హేమర్‌షెల్డ్ తమ ప్రాణాలను కోల్పోయారు. బెల్జియం, ఫ్రాన్సు, ఇంగ్లాండులు, ప్రధానంగా కటాంగా ప్రాంతంలో తమ ప్రయోజనాలను రక్షించుకొనుటకు కాంగోలోనికి కిరాయి సైనికులను పంపాయి. కాంగో సమస్య మూడు సంవత్సరాలపాటు కొనసాగింది. ఐక్యరాజ్యసమితి అత్యవసర సైనిక దళాలు కాంగోను వదిలేనాటికి కల్నల్ మొబుటూ అధికారంలో ఉన్నారు. కాంగో పేరు తరువాత కాలంలో జైర్‌గా మార్చారు.

పోర్చుగీసు వలసలైన అంగోలా, మొజాంబిక్‌లు, 1974లో సాలాజార్ పదవీచ్యుతుడయ్యేదాకా స్వాతంత్ర్యం పొందలేదు. పోర్చుగీసు వలసలలో శక్తివంతమైన కమ్యూనిస్టు జాతీయతా ఉద్యమాలు పెల్లుబికాయి. పర్యవసానంలో అవి విముక్తిని పొందాయి. తరువాత కాలంలో అంగోలాలో అంతర్యుద్ధం ప్రబలడాన్ని మనం గమనించవచ్చు. ఐక్యరాజ్య సమితి శాంతి సేనలు శాంతి పునరుద్ధరణకై చేస్తున్న ప్రయత్నాలను కూడా గమనించవచ్చు.

ఈజిప్టులో 1952 లో అధికారంలోకి నాజర్ వచ్చాక అరబ్‌ల జాగరణ ప్రభావం ఫ్రెంచి ఉత్తరాఫ్రికా ప్రాంతాలలో కనపడుతుంది. మొరాకో, ట్యునీషియా, అల్జీరియాలలో ప్రత్యేక యూరోపు వ్యతిరేక ఉద్యమాలను గమనించవచ్చు. 1959 నాటికి ట్యునీషియా సార్వభౌమత్వంగల స్వతంత్ర రాజ్యంగా అవతరించింది. రెండవ ప్రపంచ యుద్ధం ముగిసినప్పటి నుండి మొరాకోలో స్వాతంత్ర్యోద్యమం బలపడినప్పటికీ, 1959 లో గాని దానికి సంపూర్ణ స్వాతంత్ర్యం లభించలేదు. మొరాకో ట్యునీషియాలకు లభించినంత సులభంగా అల్జీరియాకు స్వాతంత్ర్యం లభించలేదు. అల్జీరియనులు స్వాతంత్ర్యం కొరకు తిరుగుబాటు NLF (National Liberation Front) తో ఒప్పందం జరిగిన తరువాత, బెన్‌బెల్లా నాయకత్వంలో పూర్తి స్వాతంత్ర్యం సంపాదించుకున్నారు.

బ్రిటీష్ వలసలలో 1960 లో సైప్రస్‌కు స్వాతంత్ర్యం లభించగా; మలయాకు 1957లో సంపూర్ణ స్వాతంత్ర్యం లభించింది. ఇండో-చైనాలో తన ప్రాబల్యం రక్షించుకోవడానికి ఫ్రాన్సు చాలా ప్రయత్నించింది. ఎన్నో ఒడుదుడుకుల తరువాత 1975 లో ఐక్య వియత్నాం ఆవిర్భవించింది.

BRAOU

## 12.7 దక్షిణాఫ్రికా, నమీబియా

వలసరాజ్యాల ఆధిపత్యం నిర్మూలనోద్యమాలలో దక్షిణాఫ్రికా, నమీబియాలను ప్రత్యేకంగా పేర్కొనవచ్చు. చారిత్రకంగా దక్షిణాఫ్రికాలో డచ్‌వారు మొదటకాలిడారు. 19వ శతాబ్దపు మొదటి భాగంలో శ్వేత జాతీయుల సెటిల్‌మెంటులు బాగా వ్యాప్తి చెందాయి. 1806 లో బ్రిటీష్ వారు దక్షిణాఫ్రికాలో ప్రవేశించటంతో అప్పటి వరకు ఉన్న డచ్ వలస వాదులు ఆరెంజినదికి ఉత్తరం వైపునకు తరలి వెళ్ళారు. పర్యవసానంలో ఆఫ్రికానర్ల ఆరెంజి ఫ్రీస్టేట్, ట్రాన్స్‌వాల్ రిపబ్లిక్‌లు బ్రిటీష్ వలసగా నాటాల్ ఏర్పడ్డాయి. ఈ ప్రాంతాలలో జాతిప్రాతిపదికగా స్తరీకరణ చెందిన సమాజాలు వృద్ధి చెందాయి. ఈ సమాజంలో శ్వేతజాతీయుల ప్రాబల్యం వృద్ధి చెందటంవల్ల నల్లరంగు వారు బానిసలుగా మారిపోయారు. అధికారికంగా కేప్, నాటాల్‌లలో బ్రిటీష్ విధానం జాతి విచక్షణా విధానం కాకపోయినప్పటికీ వాస్తవం లో జాతి విచక్షణా విధానాన్ని పాటించసాగారు. ఆస్తి ప్రాతిపదికపై బ్రిటీష్ వలసల ప్రాంతంలో నల్లవారికి ఓటు హక్కు పరిమితం కాగా, డచ్ ప్రాంతంలో అసలు ఓటు హక్కు అనేది లేకుండా చేశారు. అంతేగాక నల్లవారికి ఆస్తి ఉండటానికి వీలులేకుండా చేశారు. నల్లవారు తమ ఇష్టం వచ్చినట్లు సంచరించుటకు వీలులేకుండా చేయుటం జరిగింది. బంగారం, వజ్రాలగనులు కింబర్లీ ప్రాంతంలో కనుక్కోవటంతో బ్రిటీష్, డచ్ వారి మధ్య ఆప్రాంతంపై ఆధిపత్యానికి, ప్రాబల్యానికి పోరాటాలు జరిగాయి. 1910 నాటి డచ్ వారు ఓడిపోవటంతో బ్రిటీష్ వారికి ఆధిపత్యం లభించటంతోపాటుగా ఆరెంజి ఫ్రీస్టేట్, ట్రాన్స్‌వాల్, కేప్‌కాలనీ, నాటాల్‌లు

కలసి దక్షిణాఫ్రికాగా రూపొందాయి. మొదట అది ఒక డొమినియన్‌గా ఏర్పడి, తరువాత 1934లో బ్రిటీష్ సామ్రాజ్యంలో ఒక భాగంగా స్వతంత్ర రాజ్యంగా ఏర్పడింది. 1961 లో బ్రిటన్‌తో తెగతెంపులు చేసుకొని, బ్రిటీష్ కామన్‌వెల్త్‌ను వదలి, గణతంత్ర రాజ్యంగా ఏర్పడింది.

దక్షిణా ఫ్రికా ఒక రాజ్యంగా రూపొందినప్పటి నుండి జాతి విచక్షణావిధానాన్ని పాటిస్తున్నది. విచక్షణ ఒక్క సామాజిక రంగాలలోనేగాక, చట్టరీత్యా కూడా పాటిస్తూ వస్తున్నది. ఈ విధానంలో దాదాపు 87% భూభాగం, 16% మాత్రమేగల శ్వేతజాతీయులకు మాత్రమే అనుభవయోగ్యంగా మారింది. నల్లజాతివారికి సామాజిక, ఆర్థిక, రాజకీయ మార్పులు నిరాకరింపబడటంతో, ప్రపంచ వ్యాప్తంగా నిరసన వ్యక్తం కావటమేగాక, విశ్వవ్యాప్త ఉద్యమాలు బయలుదేరాయి. ఆఫ్రికన్ ప్రతిఘటనతో ప్రారంభమై, 1923 లో ఆఫ్రికా నేషనల్ కాంగ్రెసు (Anc) గా ఐక్యవేదికను ఏర్పరచుకొని, నాయకులు నిర్బంధంలో ఉన్నా నల్లజాతీయులు రాజీలేని పోరాటం సాగించారు. 1990లో నిషేధం ఎత్తివేయటంతో, Anc నాయకుడు నెల్సన్ మండెలా జైలునుండి విడుదలయ్యారు. శ్వేత జాతీయుల ప్రభుత్వంతో జరిగిన చర్చల పర్యవసానంగా ఆఫ్రికన్లుకు పూర్తి స్వాతంత్ర్యం లభించటమేగాక మండేలా నాయకత్వంలో మొట్టమొదటి ఆఫ్రికనుల ప్రభుత్వం ఏర్పడింది.

మొదటి డచ్ వలస ప్రాంతంగా ఉన్న నమీబియా 1878లో బ్రిటన్ పాలనకిందికి వచ్చినప్పటికి 1884లోనే నిర్ణయించారు. నమీబియా ప్రజలు వలస విధానాన్ని ప్రతిఘటించటంలో ఎంతో జననష్టం సంభవించింది. మొదటి ప్రపంచయుద్ధం తరువాత నమీబియాకు కొత్తవలసాధిపతిగా దక్షిణాఫ్రికా రూపొందింది. వర్సైల్స్ సంధి ననుసరించి నమీబియాను దక్షిణాఫ్రికాకి సి తరగతి అధిష్ఠ ప్రాంతంగా ఐక్యరాజ్య సమితి గుర్తించింది. దక్షిణాఫ్రికా అనుసరించిన అణచివేత కార్యక్రమాన్ని నమీబియా ప్రజలు ప్రతిఘటిస్తూ South West African National Union ను స్థాపించుకొన్నారు. అది 1960లో జాతీయోద్యమంగా మారింది. సాయుధ పోరాటమార్గాన్ని ఎంచుకొన్నారు. 1966 దక్షిణాఫ్రికాకుగల అధిష్ఠ ప్రాంత అధికారాన్ని తొలగించింది. పర్యవసానంలో నమీబియాపై దక్షిణాఫ్రికా ఆధిపత్యం చట్ట విరుద్ధమని ఐక్యరాజ్యసమితి ప్రకటించింది. 1967 లో నమీబియా పాలన కొరకు ఒక పరిషత్తును (మండలి) సమితి ఏర్పరచింది. ఇందుకు ప్రతిగా దక్షిణాఫ్రికా నమీబియా నుండి వైదొలగక, జాతి విచక్షణగా విధానాన్ని ఖచ్చితంగా అమలు జరుపుతూ, దానిని తన ఐదవ ప్రావిన్సు 1969 చట్టం ద్వారా ప్రకటించింది. దీనికి స్పందిస్తూ SwAPO పార్టీని పునర్వ్యవస్థీ కరిస్తూ Peoples Liberation Army of Namibia, ఏర్పాటు చేయబడింది. ఇది ప్రతిఘటనోద్యమంలో ప్రముఖపాత్రను నిర్వహించింది. 1971లో నమీబియాపై ఐక్యరాజ్యసమితి సార్వభౌమత్వాన్ని అంతర్జాతీయ న్యాయస్థానం గుర్తించింది. 1973లో ఐక్యరాజ్య సమితి ప్రతినిధిగా గుర్తించారు. 19 78 లో నమీబియాకు సత్వర స్వాతంత్ర్యం, ఐక్యరాజ్యసమితి అధ్వర్యంలో ఎన్నికల నిర్వహణ జరగాలని సమితి తీర్మానించింది. 1989 లో రాజ్యాంగ సభకు జరిపిన ఎన్నికలలో SWAPO కు సాధారణ మెజారిటీ లభించింది. ఇతర పార్టీలతో సంప్రదింపుల తరువాత నమీబియా రాజ్యాంగానికి ఒక రూపం కల్పించటం జరిగింది. 1990 లో నమీబియా స్వతంత్ర రాజ్యంగా అవతరించింది. దీనితో ఆఫ్రికా ఖండంలోని వలసలన్ని స్వాతంత్ర్యం సంపాదించుకొన్నట్లుగా భావించవచ్చు.

BRAOU

## 12.8 ఐక్యరాజ్యసమితి : వలసల విమోచనం

వలసవాద వ్యతిరేకోద్యమం మొదటి ప్రపంచ యుద్ధం తరువాత మొదలై, రెండవ ప్రపంచ యుద్ధం తరువాత అది బలం బాగా పుంజుకొంది. 1970-80 నాటికి చాల వలసలకు విముక్తి లభించినప్పటికి వాస్తవంలో వలసవాద వ్యతిరేకోద్యమం 18వ శతాబ్దంలోనే మొదలైందని చెప్పవచ్చు. అమెరికా విప్లవం వలస వాదానికి వ్యతిరేకంగా పెల్లుబికిందే. తరువాత కాలంలో లాటిన్ అమెరికాలో వలస వాద వ్యతిరేకోద్యమం ప్రారంభమైంది. జెర్మి బెంథామ్ లాంటి మేధావులు ఫ్రాన్సు, ఇంగ్లండులను వలసలను విడిచి పెట్టమని ప్రభోదించారు. మొదటి ప్రపంచ యుద్ధం తరువాత జరిగిన వెర్సైల్స్ ఒప్పందంలో ఓడిపోయిన దేశాల వలసల అభివృద్ధికై, స్వాతంత్ర్యం కొరకై ప్రత్యేకంగానే ప్రస్తావించటం జరిగింది. రెండు ప్రపంచ యుద్ధాల మధ్యకాలంలో నూతనంగా వలసల ఏర్పాటును ఏదేశం చేపట్టలేదు. ఇథియోపియా, చైనా, ఆగ్నేయాసియా పరిస్థితులను పైవాదన నుండి మినహాయింప వచ్చును.

వలస విధానానికి వ్యతిరేకంగా పటిష్టమైన ప్రణాళికను తయారుచేసి ఐక్యరాజ్యసమితి వలసల విమోచనానికి బాగా కృషి చేసింది. సమితి ధర్మ కర్తృత్వ మండలి స్వపరిపాలన దశకు ఎదగని రాజ్యాల అభివృద్ధికై ప్రత్యేకంగా ఏర్పాటైన అంతర్జాతీయ సంస్థ. వలసలకు వ్యతిరేకంగా ప్రపంచ దేశాలను కూడ గట్టటంలో ఐక్యరాజ్యసమితి సఫలత చెందింది. వలసల నుండి విముక్తి చెందిన దేశాలు తమలో తాము ఒకే వేదికగా ఏర్పడి వలసవాద వ్యతిరేకోద్యమాన్ని చేపట్టాయి. ఇందుకు బాండుంగ్ సమావేశాన్ని ఉదాహరణగా చెప్పవచ్చు. వలసలనుండి విముక్తం చెంది స్వతంత్ర రాజ్యాలుగా ఏర్పడిన చాలా ప్రాంతాలు అలీన విధానాన్ని తమ దేశపు విదేశాంగ విధానంగా స్వీకరించాయి. వలసవాద వ్యతిరేకతయే అలీన విధానపు ముఖ్య సిద్ధాంతం.

BRAOU

వలసలకు విముక్తి ప్రసాదించే కార్యక్రమాన్ని పర్యవేక్షించే నిమిత్తం 1961లో ఐక్యరాజ్య సమితి ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. వలసల విముక్తి చేపట్టాల్సిన కార్యక్రమాన్ని సూచించమని ఈ కమిటీని సమితి కోరింది. వలసల విముక్తానికి ఈ కమిటీ చేపట్టిన విధానాలు అభివందనీయాలు. 1976, 1977 లో సాధారణసభ వలసలకు స్వేచ్ఛ ప్రసాధించమని వలసాధిపత్య దేశాలను కోరింది. 1978 లో నమీబియా విషయంలో తీర్మానాన్ని ఆమోదించింది. 1979 లో నమీబియా, జింబాబ్వేల స్వేచ్ఛకు సమితి సాధారణ సభ తీర్మానాన్ని చేసింది. తరువాత సంవత్సరాలలో సాధారణ సభ వలస విధానాన్ని నిరసిస్తూ, వలసల నిర్మూలనకు తీర్మానం ఆమోదించింది. 1990-2000 దశకాన్ని సమితి వలసల నిర్మూలన దశకంగా తీర్మానించింది. 1990 దశకపు ప్రథమార్థ భాగంలోనే వలసలన్నింటికి విముక్తి లభించింది.

## 12.9 నవీన వలస విధానం

వలసవాద విధానానికి వ్యతిరేకంగా వలసల ప్రాంతాలలో వెలువడిన నిరసనలు ఉద్యమాల ఫలితంగా వలస విధానం అంతరించినప్పటికీ, అదే విధానం మరో రూపం ధరించి అవతరించింది. ఈ విధానాన్ని నవీన వలస వాదంగా పేర్కొంటున్నారు. వలస విధానం, నవీన వలస విధానాల పర్యవసానం

ఒక్కటే. కాని ఆచరణలో రెండు విధానాల మధ్య భేదముంది. వలస విధానంలో వలసలు స్వతంత్ర దేశాలుకావు. వాటిపై రాజకీయ పెత్తనం వలసాధిపతులు అనగా సంపన్న దేశాలు, పరోక్షంగా ఆర్థిక పెత్తనం చెలాయిస్తూ రాజకీయ పలుకుబడిని స్థిరం చేసుకోగలుగుతున్నాయి.

రెండవ ప్రపంచ యుద్ధానంతరం స్వాతంత్ర్యం పొందిన ప్రాంతాలు సార్వభౌమాధికారంగల స్వతంత్ర దేశాలుగా గుర్తింపు పొందటమేగాక, ఐక్యరాజ్య సమితిలో సభ్యత్వం పొందినప్పటికీ వాస్తవంలో వాటికి ఆర్థిక స్వాతంత్ర్యం సిద్ధించలేదు. రాజకీయ స్వాతంత్ర్యం పొంది, ఆర్థిక స్వాతంత్ర్యం లేక తమ మనుగడకు సంపన్నదేశాలపై ఆధారపడే పరిస్థితినే నవీన వలస విధానమనవచ్చును. సంపన్న దేశాలు, పేదదేశాల స్థితిగతులను తమకు అనుకూలంగా చేసుకొని పేదదేశాలను దోపిడీకి గురిచేసే విధానమే నవీన వలస విధానం. నవీన వలస విధానానికి గురౌతున్న దేశాలకు సార్వభౌమత్వ అధికారం ఉన్నప్పటికీ, వాస్తవంలో వాటి ఆర్థిక వ్యవస్థ, తద్వారా వాటి రాజకీయ వ్యవస్థలు సంపన్నదేశాల సూచనల మేరకే తమ విధానాలను రూపొందించుకొంటున్నాయి. వాస్తవంలో వలస ప్రాంతాలకు లాంఛన ప్రాయంగా స్వాతంత్ర్యం లభించినప్పటికీ అవి సంపన్న దేశాల రాజకీయ, ఆర్థిక సామాజిక, సైనిక, సాంకేతిక ఆధిపత్యానికి గురౌతున్నాయి. ఈ ఆధిపత్యం పరోక్షంగా ఉండటమేగాక చాలా సున్నితంగా చెలాయింపబడుతుంది. నవీన వలస విధానంలో ఇదివరకటి వలస ప్రాంతాలు పూర్వపు వలసాధిపతులపై Capital Investments, Loans, Aidపై అధార పడుతుంటాయి. సంపన్న దేశాలు అనగా పూర్వపు వలసాధిపతులు ఆర్థిక సహాయం పేర వలసల ఆర్థిక విధానాలపై నియంత్రణను సంపాదించుకొని, రాజకీయ రంగంలో కూడా తమ ప్రాబల్యాన్ని పెంచుకొంటున్నాయి. నవీన వలస విధానంలో, పూర్వపు వలస ప్రాంతాలపై ఇదివరకటి వలసాధిపతులే నూతన ఆధిపత్యం కలిగి ఉండాల్సిన అవసరం లేదు. సాంకేతికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందిన ఏ దేశమైనా ఇదివరకటి వలస ప్రాంతాలపై ఆధిపత్యం సంతరించుకోవచ్చు. ఒక్కొక్కసారి ఈ ఆధిపత్యం ఆర్థిక ప్రయోజనాలను సాధించుకొనే ఒక వర్గం చేతిలో కూడా ఉండవచ్చు.

BRAOU

## 12.10 నవీన వలస విధానం : కారణాలు

నవీన వలస విధాన ఆవిర్భావానికి కొన్ని ప్రధానమైన కారణాలను పేర్కొనవచ్చును. అవి : రెండవ ప్రపంచ యుద్ధం తరువాత అమెరికా సంయుక్త రాష్ట్రాలు, యూరోపుదేశాలు కొత్తగా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రారంభించాయి. ఈ పథకాలకు కావల్సిన ఆర్థిక వనరులను సేకరించుకొనుటకు వాటికి గతంలో వలె వలస ప్రాంతాలు లేవు. నూతనంగా వలసలను సంపాదించు కొనుటకు అవకాశాలున్న పరిస్థితులు అనుకూలంగా లేవు. అందుకే అవి నవీన వలస విధానాన్ని అవలంబించాయి. ఈ విధానంలో పేద దేశాలకు ఆర్థిక సహాయం అందించి, ఆ దేశాలు ఆర్థిక వ్యవస్థపై నియంత్రణను సంపాదించుకొనకుండా సంపన్న దేశాలపై ఆధారపడుతున్నాయి. వలసలను వదిలేటప్పుడు వలసాధిపతులు ఆదేశాలను విభజించటమేగాక అవి అభివృద్ధిని సాధించకుండా ఉండేటట్లు జాగ్రత్త పడ్డాయి. అభివృద్ధి, రాజకీయ స్థిరత్వం కొరకు పేద దేశాలు తప్పనిసరిగా సంపన్నదేశాలపై ఆధారపడేటట్లుగా చేయటమేగాక అంతరంగిక భద్రతకు కూడా అవి సంపన్న దేశాలపై ఆధారపడాల్సిన తప్పనిసరి పరిస్థితిని కలిగించాయి.

అభివృద్ధి చెందిన దేశాలు వాడుకొనటానికి సిద్ధంగా ఉన్న వస్తువులను ఉత్పత్తి చేసి వాటిని నవీన వలసలకు తాము నిర్దేశించుకొన్న ధరలకు అమ్మటమేగాక వలసలనుండి ముడిపదార్థాలను తక్కువ ధరకు సేకరించుకొంటున్నాయి. దిగజారిన ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా వలసలు తమ ముడి సరకులకు న్యాయబద్ధమైన మార్కెటు ధరలను పొందలేక పోతున్నాయి. ఒక్కసారి అభివృద్ధి చెందిన దేశాల వలలో పడిన పేదదేశాలు ఆవలనుండి బయటపడలేక పోతున్నాయి. సంపన్న దేశాలు పూర్వపు వలసలలో అస్థిరత్వాన్ని కల్పించి ప్రభుత్వాలు పడగొట్టి తమకు అనుకూలంగా ఉన్న ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకోగలసామర్థ్యం ఉన్న దృష్ట్యా వలస ప్రభుత్వాలు తలవంచక తప్పటం లేదు. ప్రచ్ఛన్న యుద్ధ వాతావరణం కూడా వలసల నుండి విముక్తి పొందిన దేశాలు స్వతంత్రంగా వ్యవహరించుటకు వీలులేని పరిస్థితులను కల్పించింది. అగ్రరాజ్యాల వైఖరి కూడా అభివృద్ధి చెందుతున్న దేశాలను స్వతంత్ర వైఖరులు ప్రదర్శింపకుండా చేసింది. అభివృద్ధి చెందుతున్న దేశాలు తమ ఆర్థికాభి వృద్ధికి అగ్రరాజ్యాల ఆర్థిక సహాయాన్ని కోరక తప్పటంలేదు. సహాయంతోపాటు ఈ అగ్రరాజ్యాలు ఆంక్షలు విధించి అభివృద్ధి చెందుతున్న దేశాలను తమగుప్పిట్లో ఉంటుకొనే ప్రయత్నం చేస్తున్నాయి.

నవీన వలస విధానం భిన్న రూపాల్లో ఉంటూ, భిన్న పద్ధతులను అనుసరిస్తున్నది. నవీన వలస విధానం ఒక అతివాద పద్ధతిలో నవీన వలస ప్రాంతాలలో సేనలను మోహరించి ఆప్రభుత్వాలను నియంత్రణలో ఉంచడాన్ని మనం గమనింప వచ్చును. ఈ ప్రాంతాలలో ఏ విధమైన రాజకీయ స్వేచ్ఛలు ఉండవు. ఈ ప్రాంతాల ప్రజల సామాజిక, ఆర్థిక, విద్యా సంబంధమైన కార్యక్రమాలు ఆదేశాన్ని నియంత్రించే సంపన్న దేశపు ప్రయోజనాలకు అనుగుణంగా ఉంటాయి. సాధారణంగా నవీన వలసాధిపతులు ఆర్థిక సహాయ మందించి నవీన వలసలను నియంత్రిస్తూ, తమ ఆధిపత్యంలో ఉంచుకొనే ప్రయత్నాలు చేస్తాయి. చాలా ప్రాంతాలు ఆర్థికంగా వెనుకబడి ఉండటమేగాక, అవి తమ ఆర్థిక అవసరాలకు సంపన్న దేశాలవైపు నెట్టివేయబడుతున్నాయి. అంతేగాక ఈప్రాంతాలు వైజ్ఞానిక, సాంకేతిక రంగాలలో చాలా వెనుక బడి ఉన్నందున అవి తమ అభివృద్ధికై సాంకేతిక రంగాలలో సంపన్న దేశాల సహాయం అర్థించక తప్పటంలేదు. అభివృద్ధి చెందిన దేశాలు సహాయమందిస్తూ రకరకాల నిబంధనలను విధిస్తున్నాయి. అవి ఆర్థిక సహకారం, స్వదేశీ ఆర్థిక రంగాలలో చొరవ తీసుకోవటం, వాణిజ్య రంగాలలో అవరోధాలను తొలగించి సహాయ మందించే దేశాలకు అనుకూల వాతావరణం కల్పించుట, ఇచ్చిన ఋణసౌకర్యాలను ఏ విధంగా వాడుకొనుట, సహాయ మిచ్చే దేశాల నుండి దిగుమతులను పెంచుకోవటం వంటి రంగాలలో ఎక్కువగా కనబడుతాయి. ఈ విధంగా సహాయ మందించే దేశాలు, సహాయం పొందే దేశాలను అజమాయిషీ చేస్తూ వాటిని సదా ఆధారపడి ఉండే దేశాలుగా తీర్చి దిద్దుతున్నాయి. అప్పుడప్పుడు, ఉభయ కుశలోపరిగా నవీన వలస ప్రదేశాలకు, IMF, IBRD, International Finance Corporation, International Development Associationల నవీన వలసాధి పతులు ఋణాలను మంజూరు చేయిస్తూ వాటిని తమ అదుపులో ఉంచుకొనే ప్రయత్నం చేస్తున్నాయి. ఈ ఆర్థిక సంస్థలు కూడా నవీన వలసల నుండి, ఆ ప్రాంతాలకు చెందిన ఆర్థిక పరమైన సమాచారం, విధానాలను, ప్రణాళికలను గురించి సమాచారం రాబట్టుకొని, ఆయా కార్యకలాపాలను నియంత్రించే అధికారాన్ని పొందుతున్నాయి. వాస్తవంలో లాభాలు పొందే దేశాలు చాలా తక్కువ లాభాలను పొందటమేగాక అవి Debt Trapలోకి నెట్టబడుతున్నాయి. ఈ ఋణ సౌకర్యాలు దాతలకే లాభపడుతున్నాయి తప్ప ఋణ గ్రహీతలకు ఉపయోగపడటంలేదు. బహుళ జాతి కార్పొరేషన్ల ద్వారా

BRAOU

(MNC) సంపన్నదేశాలు పేదదేశాలను దోపిడికి గురి చేస్తున్నాయి. లాభార్జనయేగాక ప్రపంచ వ్యాప్తంగా ప్రాబల్యం సంపాదించుట ఈ సంస్థల ప్రధాన ఉద్దేశ్యం. వీటి ఆర్థిక కార్యకలాపాలు వాటెని చాలా బలోపేతంగా చేశాయి. ఈ సంస్థల ఒక సంవత్సరపు మొత్తం అమ్మకాలు దాదాపు ఒక్కొక్క పేద దేశపు GNP కన్నా ఎక్కువే అని చెప్పటం అతిశయోక్తికాదు. సాధారణంగా వాటి లాభాలు వాటి పెట్టుబడులకన్నా ఎక్కువగా ఉంటున్నాయి. ఈ సంస్థలు ఆయా ప్రభుత్వ విధానాలపై ప్రభావం చూపుతూ అవసరమైన చోట్ల సైనికంగా జోక్యం చేసుకోవడానికి వెనుకాడటం లేదు. ఈ సంస్థలు పేదదేశాల ఆర్థిక సాంకేతిక రంగాలలో స్వయం సమృద్ధిని సాధించుకొనుటకు అవరోధంగా నిలిచాయి. వీటి ఉనికి అభివృద్ధి చెందుతున్న రాజ్యాలలో ప్రమాధ భరితంగా మారుతున్నది.

కొన్ని పేద దేశాలు ఆర్థిక రాజకీయ రంగాలలో అగ్రరాజ్యాలపై పూర్తిగా ఆధారపడి, అవి, వాటి ఉపగ్రహాలుగా మారిపోయాయి. అవి అగ్ర రాజ్యాల ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఏమి చేయలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. పేరుకే స్వతంత్ర దేశాలుగాని, వాటికి స్వంతంగా నిర్ణయాలు చేసుకొనే అధికారంగాని అవకాశాలుగాని లేవు.

నవీన వలస విధానం రెండు సూత్రాల మీద ఆధారపడి ఉంది. ఒకటి బాధ్యతలేని అధికారం, రెండు: సహాయమందించక పీడించటం. వలస విధానంలో వలసాధిపతులు తమ పాలనకు బాధ్యత వహించెడి వారు. కాని నవీన వలసాధిపతులకు ఈ బాధ్యత లేదు. నవీన వలస విధానం స్థానిక అభివృద్ధికి వ్యతిరేకం. స్థానిక అభివృద్ధి నవీన వలసాధి పతులకు ప్రతికూలం. కాబట్టి వారు వలస ప్రాంత ప్రభుత్వాలను అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టకుండా చేస్తున్నాయి. నవీన వలస విధానంలో సంపన్న దేశాలందించే సహాయం, తిరిగి వారికి చెందే మొత్తం కన్నా చాలా తక్కువగా ఉంటున్నది. పెట్టుబడులు, లాభాల ద్వారా సంపన్న దేశాలు సంతృప్తి చెందుతున్నాయి. నవీన వలస విధానం వల్ల సంపన్న దేశాలమధ్య నవీన వలసలకై పోటీలు పెరిగి అంతర్జాతీయ శాంతికి భంగం వాటిల్లే పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

నవీన వలస విధానం వల్ల సంపన్న దేశాలు ఇది వరకటి వలస విధానం వల్ల కలిగే లాభాల కన్న ఎక్కువ లాభాలను పొందుతున్నాయి. ఆఫ్రికా, ఆశియా ఖండాల రాజ్యాలు నవీన వలస విధానపు కోరల్లో చిక్కుకొని పోయాయి. ఈ కోరల నుండి బయటు పడటం అంత సులభం కాక పోయినప్పటికీ, అసాధ్యమైన విషయం కాదు. ప్రాబల్య పోటీలో చిక్కుకొనక, స్వశక్తిని పెంపొందించుకొని, పేదదేశాలన్ని ఐక్యతతో మసలి, ఒకే వేదికను ఏర్పాటు చేసుకొని, క్రమశిక్షణతో ఐకమత్యంతో నవీన వలస విధానాన్ని ఎదిరించి నిలువవచ్చును.

— ఆచార్య ఎం. రాంచందర్

## 12.11 చదువదగిన పుస్తకాలు

H.J. Morgenthau : **Politics Among Nations**

J.A. Hobson : **Imperialism**

G. Swarzen Berger : **Power Politics**

## 12.12 నమూనా పరీక్షా ప్రశ్నలు

I. ఈ కింది ప్రశ్నలకు వ్యాస రూప సమాధానాలు రాయండి.

1. వలస విధాన అంతర్ధానానికి కారణాలను పేర్కొనండి.
2. వలసల విమోచనా ప్రక్రియల వివిధ దశలను వర్ణించండి.
3. నవీన వలస విధానమనగా ఏమిటి?

---

BRAOU

Dr. BRAOU LIBRARY Acc. No: CH-0142
Class No: 320

BRAOU

# ఖండం - IV : సమస్యలు

దేశాల మధ్య సంబంధాలు వృద్ధి చెందటంతో వివిధ సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. వైజ్ఞానిక ప్రగతి ప్రపంచ ప్రజల మధ్యగల భౌతిక దూరాన్ని జయించింది. పర్యవసానంలో అనేకములైన సమస్యలు ఎదురయ్యాయి. ఆయుధాల తయారి, పోటీ, నియంత్రణ, నిరాయుధీకరణ ఆర్థిక వ్యవహారాలు, విమోచనోద్యమాలు, ప్రాంతీయవాద వృద్ధి సమస్యలలో కొన్ని.

BRAOU

BRAOU

# భాగం-13 : ఆయుధాలపోటీ - నిరాయుధీకరణ

విషయ క్రమం


13.1 లక్ష్యాలు

13.2 పరిచయం

13.3 నిరాయుధీకరణ ధోరణలు

13.4 ఆయుధ పోటీ లేదా ఆయుధ సమీకరణ

13.5.0 నిరాయుధీకరణ - ఆయుధ నియంత్రణ సమస్యలు

13.5.1 ఆయుధ నిష్పత్తి

13.5.2 కేటాయింపు ప్రమాణం

13.5.3 తనిఖీ కట్టుబాటు

13.6 నిరాయుధీకరణ ప్రయత్నాలు

13.6.1 హేగ్ సమావేశం 1899,1907

13.6.2 వాషింగ్టన్ నావికా సమావేశం 1922

13.6.3 లండన్ నావికా సమావేశం 1930

13.6.4 ప్రపంచ నిరాయుధీకరణ సమావేశం 1932

13.6.5 బరూచ్ ప్రణాళిక

13.7 అణ్వాయుధ నియంత్రణ

13.8 ప్రతీకార దాడి సామర్థ్యం - పరస్పర నిరోధకం

13.9.0 ఆయుధ నియంత్రణ లక్షణాలు

13.9.1 బలాల సామ్యత

13.9.2 కీలక ప్రాంతాలు

13.9.3 రక్షిత ప్రతీకార బలాలు

13.10.0 ఆయుధ నియంత్రణ ఒప్పందాలు

13.10.1 అంటార్కిటా ఒప్పందం 1959


BRAOU

13.10.2 హాట్‌లైన్ ఒప్పందం 1963

13.10.3 అణుపరీక్షల పాక్షిక నిరోధ ఒప్పందం

13.10.4 అంతరిక్ష ఒప్పందం

13.10.5 ట్లాటిలోకో ఒప్పందం 1967

13.10.6 సముద్రాంతర్భాగ ఒప్పందం 1971

13.10.7 అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందం 1968

13.10.8 క్రిమి ఆయుధాల నిషేధ ఒప్పందం 1972

13.10.9 వ్యూహాత్మక ఆయుధ పరిమితి ఒప్పందం

13.10.10 అణు పరీక్ష స్థలాల ఒప్పందం

13.10.11 శాంతియుత అణు విస్ఫోటనాల ఒప్పందం

13.10.12 సాల్ట్ 2 ఒప్పందం 1979

13.101.13 మధ్య తరహా అణ్వాయుధాల ఒప్పందం 1987

13.10.14 సాంప్రదాయ సైనిక బలాల పరిమితి ఒప్పందం 1990

13.10.15 వ్యూహాత్మక ఆయుధాల తగ్గింపు చర్చల ఒప్పందం 1991

13.10.16 స్టార్ట్ - 2 ఒప్పందం 1993

13.11 కొత్త సాంకేతిక పరిజ్ఞానం - ఆయుధ నియంత్రణ భవితవ్యం

13.12 చదువదగిన పుస్తకాలు

13.13 నమూనా పరీక్షా ప్రశ్నలు

BRAOU

## 13.1 లక్ష్యాలు

ఈ భాగాన్ని చదివాక మీరు,

- నిరాయుధీకరణ, ఆయుధ నియంత్రణ ప్రయత్నాలు, ఒప్పందాలు,
- వివిధ దేశాల మధ్యగల ఆయుధ పోటీలను, పరిణామాలను,
- నిరాయుధీకరణం, ఆయుధ నియంత్రణ ఆవశ్యకతలను బాగా వివరించగలుగుతారు.

## 13.2 పరిచయం

అంతర్జాతీయ స్థాయిలో ఒక ప్రభుత్వం అంటూలేదు. సార్వభౌమాధికారం గల రాజ్యాలు ఏ ఇతర రాజకీయాధికారానికి తలొగ్గకుండా వ్యవహరిస్తుంటాయి. అన్ని దేశాలకు సమానబలం లేదు. "కర్ర ఉన్నవాడిదే బర్రె" అనే పరిస్థితి నెలకొని వుంటుంది తప్ప న్యాయం అందించడానికి శక్తివంతమైన

ప్రత్యేక సంస్థ లేదు. అందువల్ల అంతర్జాతీయ వ్యవస్థను పాక్షిక నియంత్రిత అరాచక వ్యవస్థగా అభివర్ణిస్తుంటారు. అడ్డూ-అదుపూ లేని ఈ వ్యవస్థలో ఘర్షణ, యుద్ధం సంభవిస్తుంటాయి. అయితే యుద్ధం అనేది నిరంతరం కొనసాగకుండా ఒక్కోసారి యుద్ధం చెలరేగుతూ, శాంతి నెలకొంటూ ఉంటుంది. ఆత్మరక్షణ అనేది ప్రతిరాజ్యపు ప్రధాన విధానంగా ఉంటుంది.

ఈ నేపథ్యంలో జాతీయ ప్రయోజనాల పరిరక్షణకు రాజ్యాలు ఆయుధాలు సమకూర్చుకుంటాయి. దీంతో ప్రత్యర్థి రాజ్యాల మధ్య ఆయుధ పోటీ నెలకొంటుంది. సాంకేతిక అభివృద్ధి జరిగిన కొద్దీ మరిన్ని అత్యాధునిక ఆయుధాలు సమకూర్చుకోవాలన్న తహతహ పెరుగుతుంది తప్ప ఆయుధపోటీ మాత్రం తగ్గదు.

ప్రాచీన కాలం నుంచీ పరిశోధనలు జరిగే కొద్దీ కొత్తరకాల ఆయుధాల ఉత్పత్తికి దారితీస్తున్నది. పదాతి తదితర బలగాలను ఎదుర్కొనడానికి మిషిన్‌గన్ శక్తిమంతమైన ఆయుధంగా అవతరించింది. మిషిన్‌గన్‌ను ఎదుర్కొనడానికి యుద్ధటాంకు నిర్మాణం జరిగింది. శాస్త్ర విజ్ఞాన రంగంలో పురోగతి మూలంగా 20 వ శతాబ్దంలో అత్యాధునిక ఆయుధ నిర్మాణం విపరీతంగా పెరిగిపోయింది. పిష్టన్ ఇంజన్ల స్థానే జెట్ ప్రొఫల్షన్ రావడంతో వైమానిక దళ ప్రాధాన్యత మరింత పెరిగింది. అణ్వాస్త్రాల ఉత్పత్తి ప్రారంభం కావడంతో విధ్వంసక శక్తి అపారంగా పెరిగిపోయింది. బాంబర్లస్థానే మిస్సైల్ (క్షిపణి) ఉపయోగ విధానం వృద్ధికావడం, ఘన ఇందన రాకెట్ల రూపకల్పన వల్ల యుద్ధ పాటవం పెరిగి గగన, సముద్ర, భూతలాల్లో వ్యూహాత్మక స్థావరాల ఏర్పాటుకు దారి తీసింది.

BRAOU

రెండవ ప్రపంచ యుద్ధానంతరం సాంకేతికాభివృద్ధితోబాటు రెండు అగ్రరాజ్యాల మధ్య ప్రచ్ఛన్న యుద్ధం సాగింది. రాజకీయ విభేదాలు పరస్పర అనుమానాల మూలంగా అగ్రరాజ్యాలు ఆయుధ పాటవం పెంచుకోవడం ద్వారా మాత్రమే తమ భద్రతకు ముప్పు వాటిల్లకుండా కాపాడుకోగలమని భావించాయి. ఎదుటి రాజ్యానికి దీటుగా ఆయుధ పాటవం పెంచుకోవాలన్న తపన, సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత సునిశితంగా ఆయుధ రూప కల్పన కోసం వినియోగించుకోవడం వల్ల ఆయుధ పోటీ గుణాత్మకంగా, పరిణాత్మకంగా పెరిగిపోయింది. దీంతో అగ్రరాజ్యాల యుద్ధ క్రీడలను అభివర్ణించ డానికి "మ్యూచ్వల్ అస్యూర్డ్ డిస్ట్రక్షన్" (Mutual Assured Destruàtion), "ఫ్లెక్సిబుల్ రెస్పాన్స్" (Flexible Reaction) "న్యూక్లియర్ డిటెరెన్స్" (Nuclear Deterrence) అనేవి వాడుకలోనికి వచ్చాయి. కొత్త సాంకేతిక పరిశోధనల మూలంగా ఒక ఖండం నుంచి మరో ఖండానికి ఉపయోగించ గలిగే క్షిపణులు (I.C.B.M) జలాంతర్గాముల నుంచి ఉపయోగించగలిగే క్షిపణులు (S.L.B.M.) క్షిపణులనుంచి రక్షణ పొందే వ్యవస్థ ఎ.బి.ఎం సిస్టం రూపొందాయి. ఈ క్షిపణులు మోసూకుపోవయే ఆయుధాల పేలుడు శక్తి మెగాటన్నుల టి.ఎన్.టి కి పెరిగి పోయింది. లక్ష్యాన్ని ఖచ్చితంగా దెబ్బతీసే సామర్థ్యం కూడా పెరిగిపోయింది. 15,000 టి. ఎన్. టి మెగాటన్నుల సామర్థ్యంగల 50,000 అణ్వాయుధాలను అగ్రరాజ్యాలు సమకూర్చుకున్నాయంటే ఆయుధపోటీ ఎంత ప్రమాదకర స్థాయికి పెరిగిందో ఊహించవచ్చు.

అగ్రరాజ్యాల ఆయుధపోటీ యూరప్‌లోనేగాక ప్రపంచంలోని ఇతర ఖండాలకు కూడా వ్యాపించడంతో దేశాల మధ్య ఆయుధపోటీ తీవ్రమైంది. పలుదేశాలు తమ రక్షణ వ్యయాన్ని విపరీతంగా పెంచాయి.

స్టాక్‌హోంలోని శాంతి-పరిశోధన అధ్యయన సంస్థ (సిప్రి) 1993 నివేదిక ప్రకారం రెండవ ప్రపంచ యుద్ధానంతరం ప్రపంచ వ్యాప్తంగా సైనికావసరాల కోసం 20 ట్రిలియన్ డాలర్ల ఖర్చు జరిగింది. ఒక 1990 సంవత్సరంలోనే ప్రపంచదేశాలు 950 బిలియన్ డాలర్లు ఆయుధాలకోసం వెచ్చించాయి. దేశ రక్షణలో ఆయుధాలే కేంద్రస్థానాన్ని ఆక్రమిస్తున్నాయి. అణ్వాయుధాలలో అణుమాత్రం తగ్గించుకోవడానికైనా ఏదేశం సిద్ధంగా లేదు. ఈ పరిస్థితుల్లో అతిచిన్న స్థాయిలో ప్రారంభమయిన ఘర్షణ ప్రపంచాన్ని నాశనం చేసే స్థాయికి మారవచ్చు. అణుయుద్ధమే గనక సంభవిస్తే సర్వనాశనం తప్ప గెలుపు ఓటములంటూ ఉండవు. ఈ నేపథ్యంలో నిరాయుధీకరణ ఆయుధ నియంత్రణ కోసం శాంతి కాముకులు చేస్తున్న ప్రతిపాదనలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఆయుధ పోటీ వలెనే శాంతి ప్రతిపాదనలు కూడా ఎంతోకాలం నుంచీ వున్నాయి. 1816 లోనే రష్యా జార్ నిరాయుధీకరణ ప్రతిపాదించారు. 20 శతాబ్దపు దౌత్యరంగంలో కూడా నిరాయుధీకరణకు ప్రముఖస్థానం వుంది.

శాంతిసాధనకు నిరాయుధీకరణ ఒక మార్గం. బలాబలాలు ఆయాదేశాల మధ్య దాదాపు సమానంగా వున్నప్పుడు ప్రాబల్య సమతౌల్యత నెలకొంటుంది. "ఒకరికోసం అందరు-అందరికోసం ఒక్కరు" అనే సూత్రంపై సమిష్టి భద్రత ఆధారపడి వుంటుంది. దురాక్రమణ దారును ప్రపంచమంతా కలిసికట్టుగా ఎదుర్కోవాలని ఈ సూత్రం సూచిస్తుంది. దేశాలు యుద్ధాలు చేయలేని పరిస్థితిని నెలకొల్పాలని నిరాయుధీకరణ సూచిస్తుంది. యుద్ధానికి అవసరమైన ఉపకరణాలను నిర్మూలించడం ద్వారా యుద్ధ ప్రమాదాన్ని నివారించాలని నిరాయుధీకణ ప్రతిపాదిస్తుంది. ఏ దేశము మరోదేశంపై దురాక్రమణ చేయలేనంతగా ఆయుధాలను తగ్గించాలని ఫ్రాంక్లిన్‌డి. రూజ్‌వెల్ట్ నిరాయుధీకరణను నిర్వచించాడు.

BRAOU

శాంతి కాముకుల అభిప్రాయం ప్రకారం ఉద్రిక్తతలు ఆయుధ సమీకరణకు దారితీస్తాయి. ఆయుధ సమీకరణ ఆయుధపోటీకి తావిస్తుంది. ఉద్రిక్తతలు పెరగడంవల్ల యుద్ధం సంభవిస్తుంది. ఈ విధంగా ఆయుధపోటీ అనివార్యంగా యుద్ధానికే దారితీస్తుందని, ఆయుధాలు తగ్గించడం వల్ల లేదా పూర్తిగా నిర్మూలించడం వల్లనే శాంతి స్థాపన సాధ్యమవుతుందనేది శాంతికాముకుల వాదన.

## 13.3 నిరాయుధీకరణ - ధోరణులు

నిరాయుధీకరణ, ఆయుధ నియంత్రణ పరస్పర సంబంధంగల వైనప్పటికి రెండింటి మధ్య తేడా వుంది. నిరాయుధీకరణను ఆయుధాల తగ్గింపు లేదా ఆయుధ నిర్మూలన అనే సాధారణ అర్థంలో ఉపయోగిస్తారు. నిరాయుధీకరణలో గుణాత్మక - పరిణామాత్మక, సాధారణ - స్థానిక, ఏకపక్ష-బహుళపక్ష అనే రకాలున్నాయి. కొన్ని విశేషనాణ్యతగల ఆయుధాలను తగ్గించడాన్ని గుణాత్మక నిరాయుధీకరణగాను, కొన్ని రకాల ఆయుధాలను లేదా అన్ని రకాల ఆయుధాలను నిర్మూలించడాన్ని పరిమాణాత్మక నిరాయుధీకరణగాను అంటారు. అగ్రరాజ్యాలు నిరాయుధీకరణ ఏదో కొంతమేరకైనా అమలు పరిస్తే దాన్ని సాధారణ నిరాయుధీకరణ గాను, కొన్ని దేశాలు మాత్రమే ఆయుధాలు తగ్గించుకున్నట్టయితే దానిని స్థానిక నిరాయుధీకరణగాను పేర్కొంటారు. ఇదే విధంగా ఇతర దేశాలతో నిమిత్తంలేకుండా ఆయుధాలను తగ్గించుకున్నట్లయితే ఏకపక్ష నిరాయుధీకరణగాను మూడు లేదా అంతకన్నా ఎక్కువ దేశాల మధ్య ఒక ఒప్పందం ద్వారా ఆయుధాల తగ్గింపు లేదా నిర్మూలన జరిగినట్లయితే దాన్ని బహుళపక్ష నిరాయుధీకరణ అంటారు.

నిరాయుధీకరణ అంటే ప్రస్తుతం వున్న ఆయుధాలను తగ్గించడం లేదా నిర్మూలించడం మాత్రమే. కొత్త ఆయుధాల ఉత్పత్తికి ఇది వర్తించదు. ఆయుధపోటీ, సాంకేతిక పురోగతి మూలంగా కొత్త ఆయుధాల ఉత్పత్తి జరుగుతూనే ఉంటుంది. ఈ రకమైన ఆయుధ ఉత్పత్తి- వ్యాప్తిని అరికట్టడాన్ని ఆయుధ నియంత్రణ అంటారు. ఆయుధాల స్థాయివాటి స్వభావం, మోహరింపుపై అంతర్జాతీయంగా నిబ్బరం పాటించడమే ఆయుధ నియంత్రణ అని హెడ్లేబుల్ వ్యాఖ్యానించాడు. ఈ విధంగా శాంతిస్థాపనకు నిరాయుధీకరణ ఆయుధ నియంత్రణ రెండూ పరస్పర దోహకంగా వుంటాయి.

## 13.4 ఆయుధపోటీ లేదా ఆయుధ సమీకరణ

యుద్ధానికి దారితీస్తుందన్న సూత్రీకరణపై నిరాయుధీకరణ ఆధారపడి వుంది. క్లాడ్ అభిప్రాయం ప్రకారం ఆయుధ సమీకరణవల్ల పరిపాలకుల్లో యుద్ధకాంక్ష జనిస్తుంది. ఒక దేశం ఆయుధ సమీకరణ జరిపినప్పుడు మరో దేశం భద్రతా రాహిత్యానికి గురవుతుంది. ఇదే ఆయుధపోటీకి నాంది పలుకుతుంది. ఈ సూత్రం ప్రకారం ఆయుధాలనేవి అంతర్జాతీయ ఉద్రిక్తతలకు కారణమవుతాయి తప్ప ఉద్రిక్తతల ఫలితంగా ఆయుధపోటీ తలెత్తదు. అయితే హెడ్లే బుల్ వంటి పండితులు ఈ అభిప్రాయంతో ఏకీభవించడం లేదు. హెడ్లే బుల్ వాదన ప్రకారం రాజకీయ ఉద్రిక్తతలే ఆయుధ పోటీకి కారణం. రాజకీయ ఒప్పందాల మూలంగానే నిరాయుధీకరణ సాధ్యమౌతుంది. ఆయుధ పోటీయే యుద్ధానికి దారితీస్తుందని నిరాయుధీకరణవల్ల అంతర్జాతీయ శాంతి నెలకొంటుందన్న వాదనపట్ల గూడా కొందరు పండితులు ఏకీభవించడం లేదు. నిరాయుధీకరణ విభేదాలు, ఉద్రిక్తతలు తొలగిపోవన్నది వీరి అభిప్రాయం. రాజకీయ ఒప్పందాల మూలంగానే నిరాయుధీకరణ సాధ్యమౌతుంది. ఆయుధాల పోటీయే యుద్ధానికి దారితీస్తుందని, నిరాయుధీకరణవల్ల అంతర్జాతీయ శాంతి నెలకొంటుందన్న వాదనపట్ల గూడా కొందరు పండితులు ఏకీభవించడం లేదు. నిరాయుధీకరణ వల్ల విభేదాలు, ఉద్రిక్తతలు తొలగిపోవన్నది వీరి అభిప్రాయం. నిరాయుధీకరణ జరిగినా ప్రపంచ పరిస్థితిలో మార్పుల కారణంగా మళ్ళీ ఆయుధ సమీకరణకు ఎంతోకాలం పట్టదన్నది వీరి వాదన. నిరాయుధీకరణ వల్ల యుద్ధాలు తరచూ జరుగవచ్చునని క్విన్సీరైట్ అభిప్రాయపడ్డాడు. అత్వరిత వినాశకరమైన ఆయుధాలుండడం వల్లనే రెండవ ప్రపంచ యుద్ధానంతరం భారీ యుద్ధం సంభవించలేదని ఈయన తన వాదనకు తార్కాణంగా పేర్కొన్నాడు. ఈ మధ్యకాలంలో భారీ యుద్ధం సంభవించకపోవడానికి పరస్పర భయమే కారణం తప్ప నిరాయుధీకరణ కాదు. ఆయుధాలు యుద్ధం జరగడానికి అనుకూల పరిస్థితులు సృష్టిస్తాయే తప్ప అవే యుద్ధానికి కారకాలు కావు.

నిరాయుధీకరణ ఆర్థికంగా లాభదాయకం అనేది మరో వాదన. ఆయుధ ఉత్పత్తి నిలిచిపోయినట్టయితే వాటికోసం వెచ్చించే నిధులను సాంఘిక ప్రయోజనాలకు వినియోగించవచ్చున్న అభిప్రాయం నెలకొని ఉంది. అయితే ఈ వాదనపట్ల కూడా విమర్శలు ఉన్నాయి. నిరాయుధీకరణ వల్ల ఆయుధాలు వాటి అనుబంధ వస్తువుల ఉత్పత్తి నిలిచిపోయి ఆర్థికమాంద్యం వస్తుందన్నది ఒక విమర్శ. నిరాయుధీకరణ వల్ల శాస్త్ర పరిశోధన కుంటుపడుతుందనేది మరో విమర్శ. అయితే ఈ విమర్శలకు చారిత్రక పరిశోధనా పరమైన ఆధారాలు లేవు. పైగా ఆయుధాల వల్ల అంతులేని వృధా వ్యయం జరుగుతుంది. అత్యంత ప్రమాదకరమైన అణ్వాయుధాలు ఉత్పత్తి అయినందువల్ల ఏ క్షణాన

BRAOU

యుద్ధం సంభవించినా మొత్తం మానవజాతి సర్వనాశనం అవుతుంది. అందువల్ల నిరాయుధీకరణ తక్షణ అవసరమన్నది మరొక వాదన. రెండవ ప్రపంచ యుద్ధకాలంలో రెండు అణ్వాస్త్రాలతో సహా ఉపయోగించిన మొత్తం ప్రేలుడు సామాగ్రికన్నా 12 రెట్లు ఎక్కువ ప్రేలుడు సామాగ్రిని ప్రస్తుతం అమెరికా ఒకే బాంబర్ ద్వారా ఉపయోగించగలదు. అణుయుద్ధం సంభవిస్తే మానవజాతి సర్వనాశనమేగాక జీవం మళ్ళీ పుట్టడానికి కావాల్సిన ఆధార భూతాలు కూడా సర్వం సహానశిస్తాయి. యుద్ధానికి దిగడమేకాదు ఆయుధాలు కలిగి ఉండడం కూడా నైతిక సూత్రాలకు విరుద్ధమనేది మరోవాదన. ఒకవైపు వర్ధమాన దేశాల ప్రజలు ఆకలితో అలమటిస్తుండగా పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశాలు ఆయుధ ఉత్పత్తికోసం వృధా ఖర్చు చేస్తున్నాయని నైతిక వాదులు విమర్శిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆయుధాలపై చేస్తున్న వ్యయం దక్షిణాసియా, ఆఫ్రికాదేశాల స్థూలజాతీయ ఉత్పత్తికి సమానం. "ప్రతి తుపాకి నిర్మాణానికి, ప్రతియుద్ధనౌక రూపకల్పనకు, ప్రతి ప్రయోగానికి మనం ఖర్చుపెడుతున్న ప్రతిపైసా ఆకలితో అలమటిస్తున్న పేదల కడుపులు కొట్టి దొంగిలిస్తున్నదే. ప్రపంచం ఆయుధాలకోసం డబ్బును మాత్రమే ఉపయోగించడం లేదు. కార్మికుల శ్రమశక్తిని, శాస్త్రవేత్తల మేధస్సును, పసిబాలల ఆశలను బలితీసుకుంటున్నదని" అమెరికా మాజీ అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ వ్యాఖ్యానించాడు.

## 13.5.0 నిరాయుధీకరణ - ఆయుధ నియంత్రణ సమస్యలు

నిరాయుధీకరణ, ఆయుధ నియంత్రణ ఒప్పందం కుదరడంలో పలు సమస్యలు ఎదురవుతాయి. తమ భద్రతా ప్రయోజనాలను పణంగా పెట్టి ఒప్పందం కుదుర్చుకునేందుకు ఏదేశం సిద్ధంగా వుండదు. భౌగోళిక వ్యూహాత్మక పరిస్థితులకనుగుణంగా ఏదేశం ఏ మేరకు నిరాయుధీకరణ ఆయుధ నియంత్రణ పాటించాలనేది క్లిష్టమైన సమస్య. అన్ని దేశాలు ఒకే మోస్తరుగా ఆయుధాలు తగ్గించాలనడం ఆచరణ సాధ్యంకాని విషయం. భౌగోళిక ఉనికి, పరిమాణం, సరిహద్దులు, శత్రులేదా మిత్ర దేశాలకు గల దూరం, జనాభా కేంద్రీకరణ, సముద్రతీరానికి గల దూరం తదితర అంశాలు పరిగణనలోనికి తీసుకొని ఆయుధ నియంత్రణ అమలు జరపడం కష్టసాధ్యం. అందువల్లనే ఆయుధ నియంత్రణ చర్చల్లో పలుదేశాలు భారీ ప్రతిపాదనలు చేసినా ఎదుటి పక్షం ప్రతిపాదనను అమలు చేయడానికి నిరాకరిస్తాయి.

నిరాయుధీకరణపై ఒప్పందం కుదరడానికి ఈ క్రిది రెండు అంశాలపై ఏకాభిప్రాయం ఉండాలని ప్రొఫెసర్ హెచ్. జె. మార్గెంతో అభిప్రాయపడ్డారు.

1. వివిధ దేశాల ఆయుధ సంపత్తి మధ్యగల నిష్పత్తి.

2. ఆయాదేశాలు ఏరకం ఆయుధాలు ఏ మేర తగ్గించాలనే విషయమై ప్రమాణాల నిర్ణయం.

### 13.5.1 ఆయుధ నిష్పత్తి

ఆయుధరీత్యా ఆదిపత్యంగల దేశం నిరాయుధీకరణ అనంతరం కూడా తనదే పైచేయిగా వుండాలని భావిస్తుంది. బలహీన దేశం మాత్రం బలమైన దేశంతో సరితూగేందుకు ప్రయత్నిస్తుంది. రెండు దేశాల

మధ్య ఆయుధాలు తగ్గించడానికి ఏ నిష్పత్తి పాటించాలనేది ఎప్పుడూ వివాదాస్పదంగానే వుంటుంది. ఇదే అంశంపై 1932 లో జెనీవాలో జరిగిన మొదటి ప్రపంచ నిరాయుధీకరణ సమావేశం విఫలమైంది. ఒకే పరిమాణంగల దేశాలు సమానస్థాయిలో ఆయుధాలు కలిగివుండాలని జర్మనీ ప్రతిపాదించింది. అయితే తన భద్రతా అవసరాల దృష్ట్యా ఆయుధాలు ఎక్కువ కలిగివుండడానికి అవకాశం ఉండాలని ఫ్రాన్స్ వాదించింది. మూడు రకాల పరిస్థితులు నెలకొన్నప్పుడు మాత్రమే ఈ నిష్పత్తి వివాదం పరిష్కారమవుతుంది. 1. ఆయుధాలు తగ్గించదలుచుకున్న దేశాల మధ్య ఆయుధపోటీ లేకపోవడం. 2. ఆధిపత్యదేశం తనకు అనుకూలమైన లేదా ఇతరులకు అనుకూలమైన నిష్పత్తిని శాసించగలగడం. 3. పోటీ పడడం కన్నా ఆయుధ నియంత్రణ లాభసాటిగా ఇరుపక్షాలు గుర్తించడం.

1817 లో అమెరికా, కెనడాల మధ్యగల సముద్ర జలాల్లో నావికాబలగాల మోహరింపును తగ్గించడం విషయమై అమెరికా, బ్రిటన్‌ల మధ్య కుదిరిన ఒప్పందం మొదటి సూత్రానికి ఉదాహరణ. అమెరికా, బ్రిటన్‌లు ఒక దానిపై ఒకటి పోటీపడే పరిస్థితి లేనందున ఈ ఒప్పందం సాధ్యమైంది. మొదటి ప్రపంచ యుద్ధానంతరం దూరప్రాచ్య జిల్లాల్లో జపాన్ నావికాదళం శక్తివంతంగా వుండేది. దీంతో అమెరికా, బ్రిటన్ బలగాలు ఉమ్మడి శక్తిగా అవతరించి జపాన్‌పై ఆధిక్యతను సాధించాయి. అనంతరం అమెరికా, బ్రిటన్‌లు జపాన్‌తో ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ ఒప్పందం ద్వారా 40 శాతం నావికా బలగాలు తగ్గించడం సాధ్యమైంది. ఇది రెండవ సూత్రానికి ఉదాహరణ. మూడవ సూత్రానికి ఉదాహరణగా సాల్ట్ (వ్యూహాత్మక ఆయుధాల తగ్గింపు ఒప్పందం) ఒప్పందాలను పేర్కొనవచ్చు. తమ క్షిపణి వ్యతిరేక రక్షణ వ్యవస్థ ఖర్చుతో కూడుకున్నదని పెద్దగా ఉపయోగకరంకాదని భావించడం వల్ల వీటిని తగ్గించేందుకు అమెరికా, సోవియట్ యూనియన్ మధ్య 1960 దశకంలో సాల్ట్ ఒప్పందాలు కుదిరాయి.

BRAOU

### 13.5.2 కేటాయింపు ప్రమాణం

ఆయాదేశాల మధ్య ఆయుధాల నిష్పత్తి విషయమై ఏకాభిప్రాయం కుదిరినప్పటికి కేటాయింపు ప్రమాణాల నిర్ణయం మరో సమస్య. ఉదాహరణకు సైనిక విభాగాలను ప్రాతిపదికగా తీసుకొని తగ్గింపు అమలు జరిపినట్లయితే ఒక్కోదేశంలో ఉండే సైనిక విభాగంలో వుండే సైనిక సంఖ్యలో తేడా వుంటుంది. బాంబులను తగ్గించడం ప్రాతిపదికగా తీసుకున్నట్లయితే ఒక దేశపు బాంబుల ప్రేలుడు శక్తి మరోదేశపు బాంబుల ప్రేలుడు శక్తికి ప్రమాణాల్లో తేడా ఉంటుంది. అందువల్ల ఏ ప్రమాణం ప్రాతిపదికగా తగ్గింపు కేటాయింపులు జరపాలనేది పెద్ద సమస్య. ఈ విధంగా తుపాకులు, యుద్ధ విమానాలు, టాంకర్లు, క్షిపణుల శక్తి, లక్ష్య నిర్దేషణ తదితర అంశాల్లో ఆయాదేశాల ప్రమాణాల్లో తేడా ఉండడంవల్ల కేటాయింపు ప్రమాణాలు నిర్ణయించడం సులభసాధ్యంకాదు.

### 13.5.3 తనిఖీ - కట్టుబాటు

నిరాయుధీకరణ, ఆయుధ నియంత్రణ విషయమై ఒప్పందం కుదరడం ఒక ఎత్తయితే ఆ ఒప్పందానికి ఇరుపక్షాలు కట్టుబడి వుండడం, ఒప్పందం అమలును తనిఖీ జరపడం మరోఎత్తు. ఒప్పందం

అమలును తనిఖీ జరపడం అతి క్లిష్టమైన వ్యవహారం. భూ, సముద్ర తలాలపై నిఘా కేంద్రాల సంఖ్య, నిఘా కేంద్రాల్లో ఏ దేశస్థులను ఎంత మందిని నియమించాలి, స్థల పర్యవేక్షణ, పసిగట్టే అంతరిక్ష సాధనాల వినియోగం తదితర అంశాలపై ఏకాభిప్రాయం నెలకొంటేనే పర్యవేక్షణ సాధ్యమౌతుంది. ప్రత్యర్థి దేశం కీలకమైన తమ స్థావరాలను పర్యవేక్షించేందుకు ఏ దేశం కూడా సమ్మతించదు. ఇది ఒప్పందం అమలుకు ప్రధాన అడ్డంకిగా నిలుస్తుంది. పర్యవేక్షణకు సోవియట్ యూనియన్ సమ్మతించాలని అమెరికా ప్రతి నిరాయుధీకరణ చర్చలోనూ పట్టుబట్టేది. పర్యవేక్షణ తమ సార్వభౌమత్వానికి ముప్పు కలిగిస్తుందని సోవియట్ యూనియన్ అడ్డు చెప్పేది. అయితే సాల్ట్-1 ఒప్పందంలో భాగంగా తనిఖీకి అగ్రరాజ్యాలు రెండూ సమ్మతించాయి. ఉపగ్రహాలవంటి సాంకేతిక సాధనాల ద్వారా పర్యవేక్షణ జరపడానికి ఇరుపక్షాలు అంగీకరించాయి. ప్రచ్ఛన్న యుద్ధానంతరం నిపుణుల బృందాలు పరస్పరం సందర్శించడానికి కూడా అమెరికా, రష్యాలు అంగీకరించడం విశేషం.

ఒప్పందాన్ని ఆయాదేశాలు ఏమేరకు అమలు చేస్తున్నాయనేది ప్రధాన సమస్య. ఏదేశమైనా తనంతతానుగా ఒప్పందానికి కట్టుబడి ఉండాల్సిందే తప్ప అది ఏ మేరకు కట్టుబడి వుందనేది పర్యవేక్షణ ద్వారా నిర్ధారించడం కష్టతరం. ఒక్కోరకమైన ఆయుధ స్థావరాన్ని పర్యవేక్షించడానికి ఒక్కో విధమైన సాంకేతిక వ్యవస్థ అవసరం అవుతుంది. అయినా, లోపరహితమైన పర్యవేక్షణా వ్యవస్థ అంటూ ప్రపంచంలో ఏదీలేదు. అందువల్ల ఒప్పందానికి కట్టుబడి లేవంటూ అమెరికా, సోవియట్ యూనియన్‌లు పలుమార్లు పరస్పరం ఆరోపించుకున్నాయి. సైబేరియా ప్రాంతంలో సోవియట్ యూనియన్ నిర్మాణం ప్రారంభించిన ఒక రాడార్ విషయమై అమెరికా అభ్యంతరం లేవదీసింది. ఈ రాడార్ క్షిపణి వ్యతిరేక ఒప్పందానికి (యాంటీ బెలాస్టిక్ మిస్సైల్ ట్రీటీ వ్యతిరేకమని అమెరికా పేర్కొంది. దీంతో 1987 లో అమెరికా బృందం పర్యవేక్షించడానికి సోవియట్ యూనియన్ అధ్యక్షుడు గోర్బచేవ్ అనుమతించాడు. అమెరికా సూచనపై ఈ రాడార్ నిర్మాణం విరమించుకునేందుకు గోర్బచేవ్ అంగీకరించాడు. సోవియట్ యూనియన్ మోహరించిన ఎస్. ఎస్. - 25 తరహా ఖండాంతర క్షిపణి, సాల్ట్-2 ఒప్పందానికి వ్యతిరేకమని అమెరికా 1984లో విమర్శించింది. అయితే ఈ ఆరోపణను అమెరికా ఉపసంహరించుకున్నది. 1983 మార్చిలో అమెరికా అధ్యక్షుడు రొనాల్డ్ రీగన్ ప్రకటించిన స్టార్‌వార్స్ కార్యక్రమం క్షిపణి వ్యతిరేక ఒప్పందానికి భంగకరమని సోవియట్ యూనియన్ అభ్యంతర పెట్టింది. క్షిపణి వ్యతిరేక ఒప్పందంలోని లోపాలను తనకు అనుగుణంగా మార్చుకొని అమెరికా కొత్త పథకాలు చేపట్టిందనేది స్పష్టమైంది. ఆయాదేశాలు ఒప్పందానికి కట్టుబడి వుంటేనే ఫలితం ఉంటుంది. అంతే తప్ప అమలు పరచడం, పర్యవేక్షించడం కష్టతరమైన వ్యవహారం.

## 13.6.0 నిరాయుధీకరణ ప్రయత్నాలు

ప్రపంచ దేశాలు నిరాయుధీకరణ కోసం నిరంతరం ప్రయత్నం చేస్తూనే వచ్చాయి. నిరాయుధీకరణ కోసం దేశాలు చేసిన ప్రయత్నాలు ఈ 20వ శతాబ్దంలో కొత్తకాదు. నిరాయుధీకరణకోసం జరిగిన

ప్రయత్నాల చరిత్రను పరిశీలిస్తే యూరప్‌లో జరిగిన ప్రతి యుద్ధం తర్వాత శాంతి సమావేశాలు ఏర్పాటుకావడం, ప్రభుత్వాలు ఆయుధ పరిమాణాలను, సైనిక వ్యయాలను తగ్గించేందుకు చేసిన ప్రయత్నాలు కనిపిస్తాయి. ఈ ఆదర్శాల కోసమే అనేక సమావేశాలు జరిగాయి.

## 13.6.1 హేగ్ సమావేశం - 1899, 1907

నిరాయుధీకరణ కోసం దేశాల మధ్య చర్చల ద్వారా అవగాహన కుదర్చడం కోసం అంతర్జాతీయ స్థాయిలో సమావేశాలు జరపడమన్నది 19వ శతాబ్దం చివరన ప్రారంభమయ్యింది. రష్యాకు చెందిన రెండవ జార్ నికోలస్ 1999లో హేగ్‌లో అంతర్జాతీయ శాంతి సమావేశాన్ని ఏర్పాటు చేశాడు. ఈ సమావేశం ద్వారా ఆస్ట్రియన్లు తమ ఆయుధ సంపత్తిని ఆధునికం చేసుకోకుండా నియంత్రించాలన్నదే రష్యా ఉద్దేశం. ఈ సమావేశానికి 26 దేశాల ప్రతినిధులు హాజరయ్యారు. ఆయుధ పరిమాణాల తగ్గింపు, కొత్త ఆయుధాల వినియోగాన్ని నివారించడం యుద్ధ నిర్వహణ ప్రమాణాలను మరింత మాననీయంగా రూపొందించడం మొదలైన అంశాలపై ఈ దేశాలు చర్చలు జరిపాయి. అయితే, ఆయుధ పరిమాణాల తగ్గింపు అన్న అంశంపైనే దేశాల మధ్య బేధాభిప్రాయం తలెత్తింది. ఈ అంశంపై భవిష్యత్తులో మరింత పరిశీలన జరగాలన్న అభిప్రాయానికి అన్ని దేశాలు అంగీకారం తెలిపాయి. హేగ్‌లోనే మళ్ళీ 1907లో రెండవ అంతర్జాతీయ శాంతి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో నిరాయుధీకరణపై దేశాలన్నీ లాంఛన ప్రాయ ప్రసంగాలకే పరిమితమయ్యాయి. అయినప్పటికీ, తటస్థ భూభాగంపై ఎవరూ దాడి జరపరాదని, పరస్పర వ్యతిరేకత ముదిరి యుద్ధం అనివార్యమైన షక్షంలో లాంఛనప్రాయంగానైనా యుద్ధ ప్రకటన జరగాలని, జలాంతర మందు పాతరుల వినియోగాన్ని క్రమబద్ధం చేయాలని మొదలైన అంశాలపై దేశాలమధ్య ఒప్పందం కుదిరేందుకు ఈ సమావేశం దోహదపడింది.

BRAOU

మొదటి ప్రపంచ యుద్ధానంతరం నిరాయుధీకరణపై మళ్ళీ చర్చలు మొదలయ్యాయి. యుద్ధానంతర ఒప్పందాలు జర్మనీ, ఆస్ట్రియా, బల్గేరియా, హంగరీ దేశాలు నిరాయుధీకరణకు లోబడేటట్టు చేయగలిగాయి.

## 13.6.2 వాషింగ్‌టన్ నావికా సమావేశం 1922

అమెరికా అధ్యక్షుడు హార్డింగ్ ఆహ్వానంపై 1922లో వాషింగ్‌టన్‌లో జరిగిన సమావేశంలో పాల్గొన్న బ్రిటన్, జపాన్, ఫ్రాన్స్, ఇటలీ దేశాలు నావికా ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. ఈ ఒప్పందాన్ని అనుసరించి పదేళ్ళపాటు కొత్తగా భారీ యుద్ధనౌకా నిర్మాణాలకు పూనుకోకుండా "నావల్ హాలిడే" పాటించేందుకు అంగీకరించాయి. ఇరవై సంవత్సరాలలోగా యుద్ధనౌకలకు సంబంధించి అమెరికా, బ్రిటన్, జపాన్, ఫ్రాన్స్, ఇటలీలు నిర్దేశించుకున్న నిష్పత్తి మేరకు మాత్రమే భారీయుద్ధనౌకల్ని పరిమితం చేసుకోవాలని నిర్ణయించాయి.

## ావికా సమావేశం 1930

ావేశం భారీయుద్ధ నౌకా బలాన్ని పరిమితం చేయగలిగినా వేగవంతమైన చిన్న విధ్వంసక క్షిపణులు, జలాంతర్గాములకు సంబంధించి ఎలాంటి పరిమితులను ెరిగిన పోటీలో ఈ రకమైన నావికా బలాలు పెరిగిపోవడంతో వీటి పరిమితికి వసరమైంది. ఇందుకోసం జెనీవాలో 1927 లో ఒక సమావేశాన్ని ఏర్పాటు న్, అమెరికాలు ఈ సమావేశంలో పాల్గొన్నాయి. అమెరికాతో సమానంగా స బ్రిటన్ ఒప్పుకోకపోవడంతో ఈ సమావేశం విఫలమయ్యింది. ప్రపంచ రకున్న వాణిజ్య, సమాచార సంబంధాల కారణంగా వేగవంతమైన చిన్నతరహా ంజర్స్) నిర్మించుకోవడంలో తాను పరిమితిని పాటించలేనని బ్రిటన్ స్పష్టం

బ్రిటన్‌లో జరిగిన నావికా సమావేశంలో అమెరికా, బ్రిటన్, జపాన్, ఫ్రాన్స్, దాదాపు సమాంతరంగా నావికా బలాన్ని తగ్గించుకునేందుకు ఆంగ్లో- అమెరికన్ కుదిరినా మెడిటేరియన్ ప్రాంతంలో ముస్సోలినీ అనుసరిస్తున్న యుద్ధవ్యూహా ాత్రం ఇటలీ కోరిక మేరకు దానితో సమానంగా తాను మాత్రం వేగవంతమైన ్ని తగ్గించుకునేందుకు తిరస్కరించింది. 1934 నాటికి బ్రిటన్, అమెరికాలు నౌకాబలగాల్ని తగ్గించుకునేందుకు తిరస్కరించడంతో జపాన్ వాషింగ్టన్, నావికా ఒప్పందాలనుంచి తప్పుకున్నది.

BRAOU

## రాయుధీకరణ సమావేశం 1932

ంలో జరిగిన ప్రపంచ నిరాయుధీకరణ సమావేశంలో 61 దేశాలకు చెందిన . ఫ్రాన్స్, జర్మనీల మధ్య తీవ్రమైన విబేధాల కారణంగా ఈ సమావేశం టూ ఇటుగా సమానస్థాయిలోవున్న దేశాలన్నీ ఒకే మోస్తరుగా ఆయుధాలను , జర్మనీ ప్రతిపాదనను ఫ్రాన్స్ గట్టిగా వ్యతిరేకించింది. ఆయుధాల పరిమితికి మాదేశాల భద్రతావసరాలకు అనుగుణంగా వుండాలని ఫ్రాన్స్ భావించింది. ఏకాభిప్రాయ సాధనకు జరిగిన కృషి ఫలించలేదు. 1933 లో జర్మనీ తాను సమావేశం నుంచేగాక లీగ్ ఆఫ్ నేషన్స్ నుంచి కూడా వైదొలగుతున్నట్లు

యుద్ధానంతరం నిరాయుధీకరణకు మళ్ళీ ప్రయత్నాలు మొదలయ్యాయి. అణు వినాశకర పరిస్థితులు అణ్వాయుధాల మోహరింపును పరిమితం చేసే ప్రయ నిరాయుధీకరణ సూత్రాలను ఐక్యరాజ్య సమితి చార్టర్‌లో చేర్చడంతోపాటు ణకు కృషిచేసే బాధ్యతను సాధారణ సభ, భద్రతా మండలికి అప్పగించింది. తొలగింపు కోసం ప్రతిపాదనలు రూపొందించేందుకు ఐక్యరాజ్యసమితి సాధారణ ఇంధన సంస్థను ఏర్పాటు చేసింది.

### 13.6.5 బరూచ్ ప్రణాళిక

1946 జూన్‌మాసంలో జరిగిన అణు ఇంధన సంస్థ మొదటి సమావేశంలోనే అమెరికా అంతర్జాతీయ అణుశక్తి అభివృద్ధి సంస్థ ఏర్పాటును ప్రతిపాదిస్తూ బరూచ్ ప్రణాళికను ప్రవేశపెట్టింది. శాంతియుత ప్రయోజనాల్లో అణుశక్తి వినియోగాన్ని అభివృద్ధి పరుస్తూ వినాశకరమైన అణ్వాయుధ నిర్మాణాలను, ప్రయోగాలను అరికట్టేందుకు ఈ సంస్థ కృషి చెయ్యాలని అమెరికా ప్రతిపాదించింది. అయితే, ఈ సంస్థ ఏర్పాటువల్ల అణుపాటవంలో అమెరికాదే ఏకఛత్రాధిపత్యం అవుతుందన్న అనుమానంతో సోవియట్ యూనియన్ బరూచ్ ప్రణాళికను నిరాకరించింది. అమెరికా ప్రణాళికను నిరాకరించిన సోవియట్ యూనియన్ ప్రతిగా తానొక ప్రణాళికను ప్రతిపాదించింది. యూనియన్ ప్రతిపాదించిన క్రొమెంకో ప్రణాళికలో అణ్వాయుధాల తయారీ, వినియోగాన్ని నిషేధించడమే గాక ప్రస్తుతం అందుబాటులో వున్న అణ్వాయుధాలన్నింటిని నిర్మూలించాలని పేర్కొన్నారు. సంప్రదాయక ఆయుధ సంపత్తిలో పశ్చిమ దేశాలపై ఇతర దేశాలపై పైచేయి అయ్యేందుకు ఈ ప్రణాళిక ఉపకరిస్తుందన్న ఉద్దేశంతో అమెరికా నిరాకరించింది. అణుయుగారంభంతోనే యుద్ధం శాంతికి సంబంధించి ప్రపంచ వ్యాప్తంగా వ్యాప్తిలోవున్న భావజాలంలో సమూలంగా మార్పులు సంభవించాయి. అణుయుగం ఆరంభానికి ముందు విదేశాంగ విధానంలో లక్ష్యాలను సాధించేందుకు సైనిక బలాన్ని సాధనంగా వినియోగించడం జరిగేది. దాడికి దిగిన దేశం శత్రువు ఓటమివల్ల తాను లాభపడతానని భావించేది. సైనిక పాటవం ఎంత పటిష్టంగా వుంటే అంత భద్రత అన్న విశ్వాసం వుండేది. అణుయుగంలో భద్రతకు ఆయుధాలు ఎలాంటి గ్యారంటీ ఇవ్వలేవన్నది తేలిపోయింది. సైనికాధిపత్యానికి సంబంధించిన సంప్రదాయక సిద్ధాంతాలకు కాలం చెల్లిపోయింది. అణుయుద్ధంలో ఒక పక్షం నాశనమైతే మరో పక్షం బతికి బట్టగట్టే ఆశలేదు. అణు యుద్ధం గనక సంభవిస్తే అన్ని పక్షాలకు సర్వనాశనమే. అందువల్ల యుద్ధాన్ని నివారించి వినాశకర అణ్వాయుధాలను నిర్మూలించడం అవశ్యం.

BRAOU

## 13.7 అణ్వాయుధ నియంత్రణ

ఆయుధాలు పూర్తిగా నిర్మూలించాలనడం ఆయుధ నియంత్రణ పరిధిలోనికిరాదు. ఆయుధ నియంత్రణ పాటించిన తర్వాత కూడా ఆయాదేశాల సైనిక వ్యవస్థలు కొనసాగుతాయనే వాస్తవ దృక్పధాన్ని ఆయుధ నియంత్రణ విధానం గుర్తిస్తుంది. ఆయుధాల స్థాయిని, సంఖ్యను తగ్గించుకోవాలని కొత్తరకం ఆయుధాలను సైన్యంలో ప్రవేశపెట్టడం, వ్యూహాత్మకంగా ఆయుధాలను మోహరించడం, బెదిరించడం మొదలైన వాటిపై నియంత్రణ పాటించాలని, సంయమనంతో వ్యవహరించాలని ఆయుధ నియంత్రణ విధానం ప్రతిపాదిస్తుంది. అణ్వాయుధ నిల్వలను తగ్గించి యుద్ధ నిరోధక వాతావరణం నెలకొల్పి అంతర్జాతీయ శాంతి సుస్థిరతలకు తోడ్పడడం ఆయుధ నియంత్రణ లక్ష్యం. అయితే, దేశాలమధ్య రాజకీయ విభేదాలు, ఘర్షణలు వున్నాయనే వాస్తవాన్ని ఆయుధ నియంత్రణ గుర్తించ నిరాకరించదు. ఆయుధ పోటీని తగ్గించి రాజకీయ సంక్షోభాన్ని సంప్రదింపులద్వారా పరిష్కరించడానికి ఆయుధ నియంత్రణ కృషి చేస్తుంది. ఆయుధ నియంత్రణ ఆయుధాలపై పరిమితి వుండేలా యత్నిస్తుందే తప్ప నిరాయుధీకరణ ప్రతిపాదించినట్లుగా మొత్తంగా ఆయుధ నిర్మూలనకు పాటుపడదు. ఆయుధ నియంత్రణ ఈ కింది అంశాలకు వర్తిస్తుంది:

1. అణు ప్రమాదం సంభవించకుండా లేదా తగ్గించడానికి పాలనా పరమైన, రాజకీయపరమైన, సాంకేతిక పరమైన ఏర్పాట్లు చేయడం. శత్రుపక్షం నుంచి అస్పష్ట హెచ్చరికలు వచ్చినపుడు అతిగా స్పందించకపోవడం శత్రు పక్షం ఉద్దేశాలను తప్పుగా అంచనా వేయకపోవడం.

2. "దాడికి తట్టుకొని ఎదురుదాడికి మాత్రమే దిగే ఏర్పాట్లు చేసుకోవడం" వంటి ఎదుటి పక్షాన్ని రెచ్చగొట్టని కేవలం రక్షణ పరమైన వ్యూహాత్మక సిద్ధాంతాలను, పరిశోధనా కార్యక్రమాలను చేపట్టేలా చూడడం.

3. సైన్యాన్ని తగ్గించడం, ఉపసంహరించుకోవడం, నిస్సైనిక మండలం, అణ్వస్త్ర రహిత మండలం ఏర్పాటు వంటి ప్రాంతీయ ఉద్రిక్తతా నివారణా చర్యలు చేపట్టడం.

4. ఒక దేశం తన శక్తి సామర్థ్యాల ప్రకారం ఏ మేరకు ఆయుధాల ఉత్పత్తి చేయగలదో అంతకన్నా తక్కువ ఆయుధాలు ఉత్పత్తి చేసేలా ఒప్పందం కుదర్చడం.

5. "మేము మొదటగా ఆయుధాలు ప్రయోగించం" వంటి ఉద్రికతను తగ్గించే ప్రకటనలు ఇప్పించడం.

6. అత్యవసర సమయాల్లో సంప్రదింపులు జరుపుకునే విధంగా సమాచార సంబంధాలు ఏర్పాటు చేసుకోవడం.

7. సంప్రదాయ బలగాలు - వ్యూహాల పరిధినుంచి అణ్వాయుధ బలాలు, వ్యూహాలను వేరుపరచడం.

8. అణ్వాయుధాల వ్యాప్తిని అరికట్టడానికి యత్నించడం.

9. ఉద్రిక్త ప్రాంతంలోని దేశాలకు సంప్రదాయ ఆయుధ సామగ్రి అమ్మడాన్ని నిషేధించడం. వాతావరణ పరంగా నిషేధిత ప్రాంతాల్లో అణు పరీక్షలు జరపకుండా ఉండడం వినాశకర ఆయుధాలను కక్షలలో ప్రవేశ పెట్టకుండా ఉండడం ఘర్షణ తలెత్తినపుడు సంక్షోభ నివారణ దౌత్యాన్ని తగు విధంగా నెరపడం.

## 13.8 ప్రతీకారదాడి సామర్థ్యం - పరస్పర నిరోధం

రెండవ ప్రపంచ యుద్ధానంతరం అమెరికా, సోవియట్ యూనియన్ దేశాల మధ్య రాజకీయ విభేదాల మూలంగా ఆయుధపోటీ పెరిగి ప్రచ్ఛన్న యుద్ధం నెలకొన్నది. కొత్త సాంకేతిక పరిజ్ఞానం వృద్ధి చేసుకుంటూ రెండు కూటములు తమ రక్షణకోసం అణ్వాయుధాలను పోగుచేసుకోవడం ప్రారంభించాయి. ఎదుటి పక్షం దాడికి పాల్పడినట్టయితే ప్రతీకారదాడి ద్వారా నాశనం చేయగలిగే సామర్థ్యాన్ని ఇరుపక్షాలు సంతరించుకున్నాయి. దాడిచేసిన దేశం మళ్ళీ ప్రతీకార దాడికి గురై నాశనమయ్యే అవకాశం వున్నందువల్ల పరస్పర భయంతో ఒకరిపై మరొకరు దాడి జరపడాన్ని నిరోధించుకో

BRAOU

మొదటి రెండు దశాబ్దాలపాటు అమెరికా బాంబర్ల సహాయంతో సోవియట్ యూనియన్‌ను నిరోధించింది. సోవియట్ యూనియన్ గనక మొదటి దెబ్బలోనే అమెరికా బాంబర్లను ధ్వంసం చేయగలిగితే ప్రతీకార దాడి చేసే శక్తి అమెరికాకు ఉండదు. అందువల్ల ఎదుటి పక్షం దాడిచేయకుండా నిరోధించడం బాంబర్ల వల్ల సాధ్యం కాదని భావించి "ప్రతీకారదాడి సామర్థ్యం" కోసం ఇతర వ్యూహ రచనకు రెండు దేశాలు పూనుకున్నాయి. ఇందుకు అనుగుణంగా రెండు మార్గాలను చేపట్టాయి. మొదటిది - బాంబర్లు, ఖండాంతర క్షిపణులు (ఐ.సి.బి.ఎమ్), జలాంతర్గాముల నుంచి ప్రయోగించే క్షిపణులు (ఎస్. ఎల్. బి. ఎంలు) ఈ మూడు అణుబాంబులను మోహరించి పెట్టడంవల్ల శత్రువు ఒకరకం బలాన్ని దెబ్బతీస్తే మిగతా రెండు బలాల ద్వారా ప్రతీకారదాడి జరిపి శత్రువును నాశనం చేయవచ్చు. రెండవది - ఘన ఇందన క్షిపణి వ్యవస్థ. బాంబర్లవలెగాకుండా క్షిపణులను ఒక ప్రదేశం నుంచి మరో ప్రదేశానికి సులభంగా తరలించవచ్చు. అణువిస్ఫోటనానికి తట్టుకొని భూగర్భ స్థావరాల్లో క్షిపణులను దాచి పెట్టవచ్చు. జలాంతర్గాములలో క్షిపణులను మోహరించవచ్చు. తరచు స్థానాలు మార్చే జలాంతర్గాముల ఆచూకీ శత్రువులకు దొరకడం కష్టం. ఈ విధమైన క్షిపణి వ్యవస్థ ద్వారా ప్రతీకార దాడి సామర్థ్యం కలిగివుండి శత్రువును నిరోధించవచ్చు.

ప్రతీకారదాడి సామర్థ్యం వల్ల శత్రుపక్షం దాడికి పూనుకున్నట్లయితే మళ్ళీ శత్రువును కూడా అణ్వాయుధాలతో సర్వనాశనం చేసే శక్తి లభిస్తుంది. ఈ పరిస్థితుల్లో దాడికి దిగడం ఆత్మహత్యా సదృశం కాగలదు. ఈ ప్రతీకార దాడి సామర్థ్యం వల్లనే అగ్రరాజ్యాలు పరస్పరం దాడిని నిరోధించగలిగాయి.

## 13.9.0 ఆయుధ నియంత్రణ లక్షణాలు

BRAOU

ఆయుధ నియంత్రణ ఆలోచనా విధానంలో మూడు ప్రధాన అంశాలున్నాయి.

1. ఎదుటి పక్షాన్ని నాశనం చేయడానికి ఒక్కో పక్షానికి ఎన్ని అణ్వాయుధాలు అవసరం.
2. నగర ప్రాంతాలు దాడికి గురయ్యే అవకాశం వున్నప్పుడు దాడిని పరస్పరం నిరోధించుకోవడం వీలవుతుంది.
3. ప్రతీకారదాడికోసం చేసుకున్న ఆయుధ ఏర్పాట్లు మొదటి దాడిలో దెబ్బతినకుండా వుండాలి.

### 13.9.1 బలాల సామ్యత

ప్రతీకార దాడికి పాల్పడే సామర్థ్యం ఇరు పక్షాలకు వున్నప్పుడు దాడి నిరోధం జరుగుతుంది. ఈ దాడి నిరోధానికి ఇరుపక్షాలకు సమాన బలం వుండాల్సిన అవసరం లేదు. భౌగోళిక వ్యూహపరమైన అంశాలు, దేశ నాయకత్వ దృక్పథాన్ని అనుసరించి బలాల ఏర్పాటు నిర్ణయమౌతుంది. ప్రతీకారదాడి సామర్థ్యం పొందడానికి ఒకదేశానికి ఎక్కువ బలాలు అవసరమైతే మరో దేశానికి తక్కువ బలాలు అవసరమౌతాయి. ప్రచ్ఛన్న యుద్ధకాలంలో అమెరికా భూ, సముద్ర, గగనతల క్షిపణులను మోహరించగా సోవియట్ యూనియన్ భూతాల క్షిపణులపైన్నే ఎక్కువగా ఆధారపడింది. సోవియట్ యూనియన్‌కు సముద్ర స్థావరాలు అందుబాటులో లేకపోవడం ఇందుకు కారణం. సాల్ట్ - 1 ఒప్పందం ప్రకారం అమెరికాకు 1,710 క్షిపణులు కలిగివుండడానికి అనుమతి లభించగా సోవియట్

యూనియన్‌కు 2,358 క్షిపణులు కలిగి వుండేందుకు అనుమతి లభించింది. అమెరికా 450 బాంబర్లు సోవియట్ యూనియన్ 150 బాంబర్లకు కలిగి వుండేందుకు అంగీకారం కుదిరింది.

### 13.9.2 కీలక ప్రాంతాలు

జనాభారీత్యా, పరిశ్రమల రీత్యా కీలకమైన తమ ప్రాంతాలు దాడికి గురయ్యే పరిస్థితి ఉన్నప్పుడు ఏ పక్షమూ దాడికి సిద్ధపడదు. సోవియట్ యూనియన్ మాస్కో నగరం చుట్టూ క్షిపణి నిరోధక వ్యవస్థ (ఎ.బి.ఎం. సిస్టమ్)ను ఏర్పాటు చేసుకుంది. అమెరికా కూడా ఎ.బి.ఎం. వ్యవస్థకు ఏర్పాట్లు ప్రారంభించింది. అయితే, సాల్ట్-1 ఒప్పందం ప్రకారం రెండు దేశాలు ఎ.బి.ఎం. వ్యవస్థను దేశరాజధాని క్షిపణుల ప్రదేశానికి మాత్రమే పరిమితం చేయాలని నిర్ణయించుకున్నాయి. ఆ తర్వాత ఎ.బి.ఎం. వ్యవస్థను దేశ రాజధానికి మాత్రమే పరిమితం చేస్తూ మరో ఒప్పందం కుదిరింది.

### 13.9.3 రక్షిత ప్రతీకార బలాలు

దాడిని పరస్పరం నిరోధించుకోవడానికి మొదటిదాడికి తట్టుకొని నిలువగలిగే ప్రతీకార బలాలు కీలకపాత్ర వహిస్తాయి. రెండు పక్షాలు ప్రతీకారదాడి సామర్థ్యం కలిగి పరస్పరం నిరోధించుకోవడంవల్ల ఒకరకమైన స్థిరత్వం నెలకొనే వుంటుంది. ఈ పరిస్థితుల్లో ఒకదేశం కొత్తరకం ఆయుధాలు సముపార్జించుకోవడం వల్ల స్థిరత్వం దెబ్బతినవచ్చు. ఇది మళ్ళీ ఆయుధపోటీకి దారితీస్తుంది. పరస్పర నిరోధం ద్వారా స్థిరత్వాన్ని చేరి మంచిరకం ఆయుధ వ్యవస్థగా, స్థిరత్వాన్ని దెబ్బతీసేది చెడురకం ఆయుధ వ్యవస్థగా ఆయుధపోటీ అధ్యయనవేత్తలు భావిస్తారు! 1950 దశకం, 1960 ప్రారంభదినాల్లో బాంబర్లు దాడి నిరోధకంగా వుండేవి. కొత్త సాంకేతిక పురోగతి ఫలితంగా బాంబర్లకు కాలదోషం పట్టి ఆస్థానాన్ని క్షిపణులు ఆక్రమించాయి.

BRAOU

1970 దశకంలో కొత్త సాంకేతిక పరిశోధనాల మూలంగా క్షిపణుల లక్ష్య నిర్దేశన పెరిగింది. స్వయం నిర్దేశిత బహుముఖ దాడి క్షిపణులు (ఎం.టి.ఆర్.విలు) రూపొందాయి. ఈ ఎం.టి.ఆర్.విలు ఒకేసారి 20 వార్‌హెడ్‌లను మోసుకుపోయి స్వయంగా లక్ష్యాన్ని నిర్దేశించుకొని దెబ్బతీయగలవు. ఈ కొత్త పరిశోధనల మూలంగా బలాబలాలు మారుతుండడంతో కొత్త పరిశోధనలపై పరిమితులు విధిస్తూ అగ్రరాజ్యాల మధ్య సాల్ట్-2 ఒప్పందం కుదిరింది.

## 13.10 ఆయుధ నియంత్రణ ఒప్పందాలు

కొత్త సాంకేతిక పరిశోధనలవల్ల పాత ఆయుధ వ్యవస్థకు కాలం చెల్లి ఆస్థానంలో మళ్ళీ కొత్త ఆయుధ వ్యవస్థ సమకూర్చుకోవలసి వచ్చింది. దీని వల్ల ఆయుధపోటీ విపరీతంగా పెరిగిపోవడమేగాక సైనిక వ్యయం తలకుమించిన భారమైంది. ప్రచ్ఛన్న యుద్ధం ముగిసే నాటికి రెండు అగ్రరాజ్యాల సైనిక వ్యయం మొత్తం ప్రపంచ దేశాల సైనిక వ్యయంలో మూడింట రెండు వంతులకు చేరుకుంది. దీనితో ఆయుధాల ఉత్పత్తిపై పరిమితి విధించుకోవడానికి అగ్రరాజ్యాలు చర్చలు ప్రారంభించాయి. దాడి నిరోధకంగాగల క్షిపణి వ్యవస్థను ధ్వంసం చేసుకొని కొత్త వ్యవస్థలు నిర్మించడం వృధా ప్రయాస

అనే అభిప్రాయం అగ్రరాజ్యాల్లో నెలకొంది. ఈ క్రింది అభిప్రాయాల మూలంగా అగ్రరాజ్యాలు చర్చలకు దిగాయి.

1. తమ భద్రతకు భంగం వాటిల్లదనే భావన ఇరుపక్షాలలో ఇప్పుడున్న ఆయుధాల ద్వారానే కలిగించవచ్చు. తద్వారా ఆయుధ పోటీని నివారించవచ్చు.

2. సాంకేతిక పురోభివృద్ధి నిరంతరం సాగుతున్నందువల్ల ఆయుధ ఉత్పత్తిలో ప్రతిష్టంభన అవశ్యం.

3. ప్రస్తుతం అగ్రరాజ్యాల మధ్యగల బలాల సమతుల్యతను స్థిరంగా ఉంచడం సర్వదా శ్రేయస్కరం.

4. వ్యూహాత్మక క్షిపణుల విషయమై ఒక అంగీకారానికి రావడం సాధ్యమే. లేనట్టయితే సైనిక, పరిశోధన, ఉత్పత్తి మోహరింపుల విషయమై తీవ్రపోటీ నెలకొంటుంది.

ఈ విధమైన అభిప్రాయాలమూలంగా ఆయుధ నియంత్రణ కోసం పలు ఒప్పందాలు కుదిరాయి. వీటిలో ద్వైపాక్షిక మైనవి, బహుళపక్షమైనవి వున్నాయి.

## 13.10.1 అంటార్కిటికా ఒప్పందం (1959)

అర్జంటైనా, ఆస్ట్రేలియా, బెల్జియం, చిలీ, ఫ్రాన్స్, జపాన్, న్యూజిలాండ్, నార్వే, దక్షిణాఫ్రికా, సోవియట్ యూనియన్, బ్రిటన్, అమెరికా మొదలైన 12 దేశాల మధ్య 1959 డిసెంబర్ ఒకటవ తేదీన ఈ ఒప్పందం కుదిరింది. "అణ్వస్త్ర రహిత మండలం" ఏర్పాటు అనే సిద్ధాంతం ప్రాతిపదికగా కుదిరిన మొట్టమొదటి ఒప్పందం ఇదే. అంటార్కిటికా ప్రాంతాన్ని శాంతియుత ప్రయోజనాలకు వినియోగించుకోవాలన్నది ఈ ఒప్పందం సారాంశం. సైనిక కార్యకలాపాలకు ఈ ప్రాంతంలో తావులేదని ఈ ఒప్పందం నిర్దేశిస్తుంది.

BRAOU

## 13.10.2 హాట్ లైన్ ఒప్పందం 1963

అమెరికా, సోవియట్ యూనియన్‌ల మధ్య 1963 జూన్ 20వ తేదీన ఈ ఒప్పందం కుదిరింది. ఇరుదేశాల నేతల మధ్య తక్షణ సంభాషణకోసం హాట్‌లైన్ ఏర్పాటుకు అనువుగా ఈ ఒప్పందం కుదుర్చుకున్నారు. ప్రమాదవశాత్తు లేదా తప్పుడు అవగాహన ఫలితంగా అగ్రరాజ్యాల మధ్య యుద్ధం ప్రజ్వరిల్ల కుండా నిరోధించడానికి హాట్‌లైన్ ఏర్పాటు జరిగింది.

## 13.10.3 అణు పరీక్షల పాక్షిక నిరోధ ఒప్పందం 1963

వాతావరణ కాలుష్యాన్ని అరికట్టడానికి అమెరికా, బ్రిటన్, సోవియట్ యూనియన్‌ల మధ్య కుదిరిన ఒప్పందం ఇది. ఈ ఒప్పందం ప్రకారం వాతావరణంలో, అంతరిక్షంలో, సముద్ర గర్భంలో అణుపరీక్షలు జరపడాన్ని ఈ ఒప్పందం నిషేధించింది. సుమారు 116 దేశాలు ఆ తర్వాతి కాలంలో ఈ ఒప్పందంపై సంతకాలు చేశాయి. ఫ్రాన్స్, చైనాలు సంతకాలు చేయినప్పటికీ ఒప్పందానికి కట్టుబడి వుంటున్నాయి.

### 13.10.4 అంతరిక్ష ఒప్పందం : 1967

అంతరిక్షంలో ఆయుధాలు ప్రవేశపెట్టకుండా నిషేధిస్తూ 1967 జనవరి 27వ తేదీన అమెరికా, సోవియట్ యూనియన్, బ్రిటన్‌ల మధ్య ఈ ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం అంతరిక్ష కక్ష్యల్లోగాని, గ్రహాలు, ఉపగ్రహాలపైగాని ఆయుధాలు, సైనిక కార్యకలాపాలను నిషేధించారు. ఆ తర్వాత దీనిపై సుమారు 86 దేశాలు సంతకాలు చేశాయి.

### 13.10.5 ట్లాటిలోకో ఒప్పందం 1967

లాటిన్ అమెరికాలో అణ్వాయుధాల పరీక్ష, మోహరింపు, వినియోగాన్ని నిషేధిస్తూ 24 లాటిన్ అమెరికా దేశాల మధ్య కుదిరిన ఒప్పందం ఇది. అమెరికా, బ్రిటన్, నెదర్లాండ్స్, ఫ్రాన్స్ దేశాలు కూడా దీనిపై సంతకాలు చేశాయి.

### 13.10.6 సముద్రాంతర్భాగ ఒప్పందం 1971

ప్రాదేశిక జలాలు దాటిన తర్వాత సముద్రాంతర్భాగంలో అణ్వాయుధాలను నిక్షిప్తం చేయడాన్ని నిషేధిస్తూ అమెరికా, సోవియట్ యూనియన్, జపాన్ తదితర 84 దేశాల మధ్య 1971లో ఈ ఒప్పందం కుదిరింది. సముద్రంలో అణ్వాయుధాలను నిషేధించినప్పటికి సముద్రప్రాంతాన్ని నిస్సైనిక మండలంగా చేయకపోవడం ఈ ఒప్పందంలోని లోపం. సాంకేతిక, ఆర్థిక సంపత్తిలో సముద్ర వనరులను దోపిడీ చేస్తూ కాలుష్యాన్ని సృష్టిస్తున్న కార్యకలాపాలను ఈ ఒప్పందం నివారించ లేక పోతున్నది.

BRAOU

### 13.10.7 అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందం (ఎన్.పి.టి.) 1968

అమెరికా, సోవియట్ యూనియన్, బ్రిటన్‌లతో సహా 133 దేశాలు సంతకం చేసిన బహుళపక్ష ఒప్పందం ఇది. అణ్వాస్త్రాలు లేని దేశాలకు అణ్వాస్త్రాలు సరఫరా చేయడాన్ని, అణ్వాయుధ ఉత్పత్తిలో సహాకరించడాన్ని ఈ ఒప్పందం నిషేధిస్తున్నది. అణ్వాస్త్రాలు లేని దేశాలు కొత్తగా అణ్వాయుధాలు నిర్మించుకోవడాన్ని ఈ ఒప్పందం నిషేధించింది. అణ్వాయుధాలు లేని దేశాలు తమ అణు కార్యక్రమ స్థావరాలను అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ పర్యవేక్షణకు అనుమతించవలసి వుంటుంది. ఈ ఒప్పందం గడువుతీరడంతో ఇటీవలే పొడిగించారు. అయితే ఈ ఒప్పందం వివక్షతో కూడినదని పేర్కొంటూ భారతదేశం సంతకం చేసేందుకు నిరాకరించింది. ఈ ఒప్పందం ప్రకారం అణ్వాయుధాలు లేని దేశాలు కొత్తగా అణ్వాస్త్రాలు నిర్మించుకోవడం నిషేధమైనప్పటికి ఇప్పటికే అణ్వాస్త్రాలు నిర్మించుకున్న దేశాలు నియమిత గడువులోగా వాటిని ధ్వంసం చేయాలన్నది ఒప్పంద నిబంధనల్లో లేకపోవడం వివక్షగా ఉందనడానికి తార్కాణమైంది.

### 13.10.8 క్రిమి ఆయుధాల నిషేధ ఒప్పందం 1972

1972లో కుదిరిన ఈ ఒప్పందం ప్రకారం క్రిమి ఆయుధాలను ఉత్పత్తి చేయడం, నిలువచేయడం. సముపార్జించడం, వాటికై పరిశోధించడం నిషేధం. ఇప్పటికే వీటిని కలిగివున్న దేశాలు ధ్వంసం చేసేందుకు అంగీకరించాయి. 111 దేశాలు ఈ ఒప్పందంపై సంతకాలు చేశాయి.

## 13.10.9 వ్యూహాత్మక ఆయుధ పరిమితి ఒప్పందం (సాల్ట్ - 1)

క్షిపణి నిరోధక వ్యవస్థ (ఎ.బి.ఎమ్. సిస్టమ్) ను పరిమితం చేస్తూ సోవియట్ యూనియన్, అమెరికాల మధ్య ఈ ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం దేశరాజధాని, క్షిపణుల ప్రదేశంలో మాత్రమే ఎ.బి.ఎమ్ వ్యవస్థలను నెలకొల్పుకోవచ్చు. ఆ తర్వాత కుదిరిన ఒప్పందంలో దేశరాజధానిలో మాత్రమే ఎ.బి.ఎమ్ వ్యవస్థ నెలకొల్పుకోవాలని నిర్ణయించారు.

కొత్త రకం క్షిపణుల రూపకల్పనపై మరింత సమర్ధవంతమైన ఎ.బి.ఎం. వ్యవస్థలపై సాల్ట్-1 నిషేధం విధించలేకపోయింది. లాంచర్ల పైన్నే తప్ప వార్‌హెడ్‌లపై పరిమితులు విధించకపోవడం ఈ ఒప్పందంలోని ప్రధాన లోపం.

## 13.10.10 అణుపరీక్ష స్థలాల ఒప్పందం 1974

నూటయాభై కిలోటన్నులకు మించిన అణుపరీక్షలు నిషేధిస్తూ అమెరికా, సోవియట్ యూనియన్‌ల మధ్య ఈ ఒప్పందం 1974లో కుదిరినప్పటికి ధృవీకరణ పొందలేదు. ఈ ఒప్పందం ప్రకారం కొన్ని నిర్దేశిత స్థలాల్లో మాత్రమే అణుపరీక్షలు జరపాలి.

## 13.10.11 శాంతియుత అణువిస్ఫోటనాల ఒప్పందం 1977

అమెరికా, సోవియట్ యూనియన్‌ల మధ్య కుదిరిన ఈ ఒప్పందం కూడా ధృవీకరణకు నోచుకోలేక పోయింది. 150 కిలోటన్నులకు మించిన విస్ఫోటనం చేపట్టకూడదని, పురాతత్వ తవ్వకాల కోసం అయినప్పటికి మూకుమ్మడి పేల్చివేతలు 1,500 కిలోటన్నులకు మించరాదని ఈ ఒప్పందం నిర్దేశించింది.

BRAOU

## 13.10.12 సాల్ట్-2 ఒప్పందం 1979

ఈ వ్యూహాత్మక ఆయుధ పరిమితి ఒప్పందం 1979 లో అమెరికా, సోవియట్ యూనియన్‌ల మధ్య కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం అణ్వాయుధ వాహనాలు, ఖండాంతర క్షిపణులు (ఐ.సి.బి. ఎమ్‌లు), సముద్రంనుంచి ఉపయోగించే క్షిపణులు (ఎస్. బి, ఎమ్, ఎల్‌లు) హెవీ బాంబర్లు, గగన తలం నుంచి ప్రయోగించే క్షిపణులు మొత్తంగా 2400 పరిమితికి మించకూడదని ఈ ఒప్పందం నిర్దేశిస్తున్నది. బహుముఖ క్షిపణులు, దూరప్రయోగ క్రూయిజ్ క్షిపణులు గల బాంబర్ల సంఖ్య 1,320కి మించరాదని తదితర ఆయుధ పరిమితికి సంబంధించిన అంశాలు ఈ ఒప్పందంలో ఉన్నాయి. ఈ ఒప్పందాన్ని అమెరికా సెనేట్ నిరాకరించింది. 1981 లో అమెరికా అధ్యక్షుడు రీగన్ ఒక ప్రసంగంలో ఒప్పందాన్ని ధృవీకరించినప్పటికి సోవియట్ యూనియన్ లోబడివున్న షక్షంలోనే తాము అనుసరిస్తామని ప్రకటించారు.

## 13.10.13 మధ్యతరహా అణ్వాయుధ ఒప్పందం (ఐ.ఎన్.ఎస్.)

అమెరికా అధ్యక్షుడు రీగన్, సోవియట్ యూనియన్ ప్రధానకార్యదర్శి గొర్బచేవ్‌ల మధ్య 1987 డిసెంబర్ 8వ తేదీన ఈ ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం ఇరుదేశాలు అన్ని రకాల మధ్యతరహా,

స్వల్పస్థాయి క్షిపణులను వాటి అనుబంధ పరికరాలను ప్రపంచ వ్యాప్తంగా గల వాటి స్థావరాలను ధ్వంసం చేయాలి. ఈ క్షిపణుల పరిశోధన, ఉత్పత్తిలపై కూడా ఒప్పందం నిషేధం విధించింది. ఈ విధ్వంస కార్యక్రమాన్ని పరస్పరం పర్యవేక్షించుకోవడానికి కూడా ఇరుదేశాలు అంగీకరించడం విశేషం.

## 13.10.14 సంప్రదాయ సైనిక బలాల పరిమితి ఒప్పందం 1990

అట్లాంటిక్ సముద్రానికి, ఉరల్ నది ప్రాంతానికి మధ్యగల యూరప్ భూభాగంలో నాటో, వార్సా కూటముల బలాలు తగ్గించేందుకు ఈ ఒప్పందం కుదిరింది. ఇంత భారీ స్థాయిలో సైనిక బలగాల తగ్గింపుపై ఒప్పందం కుదరడం చరిత్రలో ఇదే మొదటిసారి. యుద్ధ టాంకులు పదాతి దళాలు, యుద్ధ విమానాలు, హెలికాప్టర్లు తదితర రకాల బలాలను తగ్గించడానికి ఈ ఒప్పందం వీలు కలిగించింది.

## 13.10.15 వ్యూహాత్మక ఆయుధాల తగ్గింపు చర్చల ఒప్పందం (సాల్ట్-1) 1991

అమెరికా అధ్యక్షుడు బుష్, సోవియట్ యూనియన్ ప్రధాన కార్యదర్శి గోర్బచేవ్‌ల మధ్య 1991లో కుదిరిన ఈ ఒప్పందం ప్రకారం ఒక్కోపక్షం 6,000 న్యూక్లియర్ వార్‌హెడ్స్‌లను 1600 వాహకాలను ధ్వంసం చేయవలసి వుంటుంది. ఈ ఒప్పందంవల్ల అమెరికా తన క్షిపణి వార్‌హెడ్స్‌లలో 36 శాతాన్ని సోవియట్ యూనియన్ 50 శాతాన్ని తగ్గించవలసి వుంటుంది. కొత్తరకం భారీ ఐ.సి.బి. యం. లను సంచార భారీ ఐ.సి.బి.యం వాహకాలను గగనతలం నుంచి ప్రయోగించే క్షిపణులను, బహుముఖ క్షిపణులను ఈ ఒప్పందం నిషేధించింది. అతితక్కువ నోటీసుతో అనుమానాస్పద క్షిపణి స్థావరాలను తనిఖీ చేసేందుకు ఈ ఒప్పందం వీలుకలిగిస్తుంది. మొత్తం అణ్వాయుధాల సంఖ్య, ప్రదేశం, సాంకేతిక స్వభావం తదితర అంశాలకు సంబంధించిన వివరాలు పరస్పరం ఇచ్చిపుచ్చుకోవడానికి ఈ ఒప్పందం వీలు కలిగిస్తుంది. అయితే, వ్యూహాత్మక బలగాల ఆధునీకరణపై ఈ ఒప్పందం పరిమితి విధించలేక పోయింది. వార్‌హెడ్ల ప్రయోగ వ్యవస్థలపైన్నే తప్ప ఇతర అణ్వస్త్ర సామాగ్రిపట్ల దృష్టి సారించలేక పోయింది.

## 13.10.16 స్టార్ట్-2 ఒప్పందం 1993

స్టార్ట్ -2 ఒప్పందంపై 1993 జనవరిలో అమెరికా అధ్యక్షుడు బుష్, రష్యా అధ్యక్షుడు బోరిస్‌ఎల్సిన్ సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం ఇరుపక్షాలు తమ బహుముఖ క్షిపణులను పూర్తిగా ధ్వంసం చేయాలి. ఐ.సి.బి. ఎం లు. ఎస్. బి.బి. ఎం లను వాటి లాంచర్లతోసహా తగ్గించాలి. ఈ ఒప్పందం ప్రకారం ఇరుపక్షాలు తమ వార్‌హెడ్‌లను 3,500 సంఖ్యకు తగ్గించాలి. 2003 సంవత్సరం జనవరి ఒకటవ తేదీ వరకు ఈ ఒప్పందం అమలు జరగాలి. రష్యా ఆయుధాలను నిర్మూలించడానికి అమెరికా స్టార్ట్-2 ఒప్పందం ఫలితంగా అమెరికా 15 సంవత్సరాల్లో 50 మిలియన్ డాలర్లకు పైగా ఆయుధాలపై ఖర్చును తగ్గించుకోవాలని అంచనా.

BRAOU

## 13.11 కొత్త సాంకేతిక పరిజ్ఞానం - ఆయుధ నియంత్రణ భవితవ్యం

సాంకేతిక పరిజ్ఞానం నిరంతరం మారుతున్నది. సాంకేతిక పరిజ్ఞానం మారుతున్న కొద్దీ దేశాల అవసరాలు కూడా మారతాయి. దేశాల ఆయుధ వ్యవస్థల్లో కూడా నిరంతరంగా గుణాత్మకంగా మార్పులు సంభవిస్తాయి. పెరుగుతున్న సాంకేతిక వ్యవస్థను పరిమితం చేయడం సాధ్యం కానందువల్ల భవిష్యత్తులో ఆయుధ నియంత్రణ చర్చలు మరింత క్లిష్టంగా తయారవుతాయి. అమెరికా లాంటి దేశాలు కొత్త సాంకేతిక పరిజ్ఞానంవల్ల తక్కువ ఆయుధాలు, పరిమిత ప్రాణనష్టంతో ఎక్కువ పోరాడే సామర్థ్యాన్ని సంతరించుకుంటాయి. అందువల్ల సహజంగానే ఇలాంటి దేశాలు సాంకేతిక పరిజ్ఞానంపై పరిమితులకు అంగీకరించవు. కొత్త సాంకేతిక పరిజ్ఞానం వల్ల రూపొందేసాధనాలు యుద్ధావసరాలకా, శాంతియుత ప్రయోజనాలకా అన్నది ఖచ్చితంగా నిర్ధారించడం సాధ్యంకాని పని.

సాంప్రదాయికంగా ఆయుధ నియంత్రణ ఒప్పందాలు తయారుగా కనిపించే సాధనాల సంఖ్య, వాటి పరిమాణం, పరిధిని తగ్గించేందుకే కృషిచేస్తాయి. ఒక దేశానికి చెందిన బాలాస్టిక్ మిస్సైల్స్ లక్ష్యాన్ని ఛేదించడంలో ఎంత సామర్థ్యం కలిగివున్నాయన్నది ఎప్పుడూ పరిగణనలోనికి రాలేదు. కొత్త సాంకేతిక పరిజ్ఞానంలో తయారయ్యే సాధనాలు బహుళార్థ ప్రయోజనాన్ని సాధించేవైనప్పుడు భవిష్యత్తులో ఆయుధ నియంత్రణ చర్చలు పూర్తిగా ఫలవంతమయ్యే అవకాశం లేదు. తనది పై చేయిగా వున్న ఏ సాంకేతిక వ్యవస్థ గురించైనా చర్చించేందుకు ఏదేశం కూడా ముందుకురాదు. ఇదే విధంగా సాంకేతిక పరిజ్ఞానానికి సంబంధించి దేశాలమధ్య అసమతుల్యత వున్నప్పుడు ఆయుధ నియంత్రణ చర్చలకు అవకాశం ఉండదు.

BRAOU

ఆయుధ నియంత్రణ ఒప్పందాలు, ఒడంబడికలు ఆయుధపోటీని తగ్గించ గలుగుతాయే తప్ప పూర్తిగా తొలగించలేవన్నది స్పష్టం. మరింత సామర్థ్యం, నాణ్యతగల ఆయుధాలకోసం నిరంతరాయంగా పరిశోధన - అభివృద్ధి (ఆర్ అండ్ డి) జరుగుతూనే ఉంటుంది. సి.ఇ.ఇవి మినహాయిస్తే మిగిలిన ఒప్పందాన్ని సోవియట్ యూనియన్ అమెరికాల మధ్య పరస్పర నిరోధానికిగాను అణ్వాయుధ పరిమితికోసం కుదుర్చుకున్నవే. సంప్రదాయిక బలగాల ఒప్పందం అట్లాంటిక్ - ఉరల్స్ ప్రాంతంలో ఆయుధాలను తగ్గించ గలిగింది. ప్రపంచంలోని ఇతర ప్రాంతాల్లో సంప్రదాయక ఆయుధాల నియంత్రణ కోసం ఎలాంటి ప్రయత్నాలు జరగలేదు. యూరప్ ఖండంలో ఏదేశం కూడా ముందుగా దాడికి దిగేందుకు రెచ్చిపోకుండా నిలకడను సాధిస్తే చాలన్న లక్ష్యంతోనే ఒప్పందాలు జరిగాయి. ఇన్ని ఒప్పందాలు జరిగినా ప్రపంచాన్ని పలుమార్లు నాశనం చేయగల ఆయుధ సంపత్తి మిగిలిపోయే ఉంది. నిరాయుధీకరణ ఆచరణలోనికి రాకుండా సుదూర స్వప్నంగానే మిగిలింది. అయినప్పటికీ, దేశాలన్నీ ఆయుధ నియంత్రణ చర్చల్లో భాగస్వాములుగా ఇంకా ఎంచుకుంటున్నాయి? ఈ ప్రశ్నకు ఈ కింది కారణాల్లో జవాబును వెదుక్కోవచ్చు.

1. ఆయుధ నియంత్రణ కోసం జరిగే చర్చల్లో పాల్గొనే ప్రభుత్వాలు తాము నిరాయుధీకరణ కోసం అంకిత భావంతో కృషి చేస్తున్నామన్న భావనకు విశ్వసనీయమైన ఆధారాన్ని కలిగించలేక పోతు

న్నాయి. నిరాయుధీకరణకు అనుకూలంగా స్వదేశంలోనూ, అంతర్జాతీయంగానూ, వ్యక్తమయ్యే ప్రజాభిప్రాయానికి ఒగ్గి మాత్రమే ప్రభుత్వాలు చర్చల్లో పాల్గొంటున్నాయి.

2. ఎదుటి పక్షం ఆయుధ సంపత్తి ఏ స్థాయిలో వుందో తెలుసుకొని తమభద్రతకు ఏమేరకు ముప్పువాటిల్లగలదన్నది బేరీజు వేసుకునేందుకు మాత్రమే ప్రభుత్వాలు చర్చల్లో పాల్గొంటున్నాయి.

3. ప్రభుత్వాలు తాము ఆయుధ సంపత్తిలో శత్రుదేశం కన్నా ఎంతో వెనుకబడివున్నామన్న అభిప్రాయంతోగాని లేదా ఒప్పందం కుదుర్చుకోకపోతే మరింత వెనుకబడిపోయే ప్రమాదం ఉందన్న భయంతోగాని చర్చల్లో పాల్గొనేందుకు ముందుకు రావచ్చు. సాంకేతిక పరిజ్ఞానంలో ముందున్న దేశం శత్రుదేశం తనకంటే ముందుకు వెళ్ళకుండా యధాతదథా స్థితిలో వుంచేందుకు కూడా ఒప్పందానికై ముందుకు రావచ్చు. భవిష్యత్తు అనిశ్చితంగా కనిపించడంవల్ల కూడా కొన్ని దేశాలు ఒప్పందాలు కుదుర్చుకునేందుకు అడుగుముందుకు వేయవచ్చు. కొత్త ఆయుధాలను తయారు చేసుకునేందుకు కొన్ని సంవత్సరాలు పట్టవచ్చు. ప్రతిదేశం కూడా ఈ రోజు ఎదురయ్యే ప్రమాదానికే గాక భవిష్యత్తులో ఎదురయ్యే ప్రమాదాన్ని కూడా ఊహించి అందుకు తయారుగా ఉండాలి. ఇలాంటి పరిస్థితులు కొనసాగుతున్న దశలో ఆయుధాలంటూ ఏవీలేని ప్రపంచాన్ని ఊహించగలమా అన్న ప్రశ్న ఉదయిస్తుంది. యుద్ధం - శాంతిపట్ల మనకున్న దృక్పథాన్ని బట్టి ఈ ప్రశ్నకు సమాధానం చెప్పకోవచ్చు.

ఆయుధాలే యుద్ధానికి కారణం. వాటి నిర్మూలన వల్లే శాంతిని సాధించవచ్చని నిరాయుధీకరణ సిద్ధాంతవాదులు విశ్వసిస్తారు. విభేదాల కారణంగానే దేశాలు ఆయుధాలను సమకూర్చుకుంటాయని మరికొందరు వాదిస్తారు.

BRAOU

ఆయుధాలే యుద్ధానికి కారణమౌతాయని నిరాయుధీకరణ వాదులంటే ఆయుధాలు విభేదాన్ని వ్యక్తం చేసే బహిర్గత రూపం తప్ప కారణం మాత్రం కాదని విమర్శకులు వాదిస్తారు. ఆల్‌ఫ్రెడ్ జిమ్మర్న్ అభిప్రాయం ప్రకారం ఆయుధాలు అంతర్జాతీయ ఉద్రిక్తతలకు కారణం కాదు. ఇదొక రోగలక్షణం మాత్రమే. మార్గెంథో అభిప్రాయం ప్రకారం "ఆయుధాలున్నంత మాత్రాన మానవులు పోరాటానికి దిగరు. పోరాటానికి దిగడం అవసరమని వారు భావించడం వల్ల మాత్రమే ఆయుధాలను సమకూర్చుకుంటారు." "కారణాలు - ఫలితాలు, విధానాలు - విధాన సాధనాలు పరస్పరం ప్రభావితం చేసుకుంటూ విడదీసి గుర్తించలేనంతగా అనుసంధానమై వుంటాయి" అని ఇనిస్‌క్లాడ్ అభిప్రాయపడ్డారు.

ప్రస్తుత అంతర్జాతీయ రాజ్య వ్యవస్థయే ఆయుధ సముపార్జనకు ప్రధాన కారణమని కొందరు అంతర్జాతీయ రాజకీయ అధ్యయన వేత్తలు అభిప్రాయ పడుతున్నారు. శాంతి పరిరక్షక వ్యవస్థ లేకుండా అంతర్జాతీయ అరాచకత్వం విలయతాండవం చేస్తుంటే మరోవైపు జాతీయ రాజ్యాలు తమ మనుగడకోసం పాటుపడుతున్న నేపధ్యంలో ఆయుధపోటీ అనివార్యమని ఈ అధ్యయన వేత్తలు చెబుతున్నారు. అంతర్జాతీయ రాజకీయాల్లో కండబలానిదే పైచేయి అయినంతకాలం ఆయుధ ప్రవాహానికి అడ్డుకట్ట వేయలేమని కాలిన్ ఎస్. గ్రే అభిప్రాయపడ్డారు. "రాజ్యాలు తమ భద్రతపై అప్రమత్తంగా ఉండవలసినందువల్ల ఆయుధపోటీని నివారించడం అంతర్జాతీయ వ్యవస్థకు శక్తికి మించినపని" అని ఆయన పేర్కొన్నారు.

మానవ స్వభావంలో నిభిడీకృతమైవున్న అంశాలే ఆయుధ సమస్యకు కారణభూతమని మరి కొందరు అభిప్రాయపడుతున్నారు. హింసాప్రవృత్తి మానవ స్వభావంలోనే ఉందన్నది వీరి వాదన. అణ్వాయుధాలు, సైన్యం మొత్తం రద్దుచేసినా మానవులు ముష్టిఘాతాలతో లేదా ఏదో రకమైన ఆయుధాలతో తగువులాడటం ఖాయమని మార్గెంథో అభిప్రాయపడ్డారు. ఒకరిపై మరొకరు ఆధిపత్యం నెరపి ఆస్తిపాస్తులు కాజెయ్యాలని భావించినంతకాలం తమ కార్యసాధనకు హింసను ఆశ్రయించడం సహజమని ఆయన పేర్కొన్నారు. మానవుని మానసిక, సామాజిక, సాంస్కృతిక నిర్మాణంలోనే ఘర్షణ లేదా యుద్ధభావన పాతుకుపోయి వుంది. ఆయుధాలు తగ్గించడంవల్ల యుద్ధగతి స్వల్పంగా మారవచ్చునేమోగాని పూర్తిగా యుద్ధాలను నివారించలేమని మార్గెంథో వ్యాఖ్యానించారు.

-- జె. లక్ష్మీనర్సింహారావు

## 13.12 చదువదగిన పుస్తకాలు


1. Hedley Bull : **The Anarchical Society, London, The Macmillan Press, 1978.**
2. H.J. Morgenthau : **Politics Among Nations, New York, Alfred. A. Knope, 1978.**
3. Kenneth Waltz : **Theory of International Politics, Massachusetts, Addison - Wesley Publication Company, 1979.**
4. James E. Dougherty : **How to think about Arms Control and Disarmament, New York, Crane, Russak & Company, 1973.**
5. Hedley Bull : **The control of the Arms Race, New York, Frederick A. praeger, 1961.**
6. Dennis Menos World at Risk: : **The Debate over Arms Control, North Carolina, Mc Farland & Company, 1986**
7. Bruce M. Russell and Bruce G. Blair, : **Progress in Arms Control? San Francisco, W.H. Freeman and Company, 1979.**


BRAOU

## 13.13 నమూనా పరీక్షా ప్రశ్నలు

I. **క్రింది ప్రశ్నలకు వ్యాస రూపంలో సమాధానాలు రాయండి.**

1. వివిధ నిరాయుధీకరణ ప్రయత్నాలను చర్చింపుము.
2. నిరాయుధీకరణధోరణులను వివరింపుము.
3. ఆయుధ నియంత్రణ లక్షణాలను పేర్కొనుము.
4. ఆయుధ నియంత్రణ భవిష్యత్తును విశ్లేషింపుము.

# భాగం-14 : అణ్వాయుధాల ప్రభావం

విషయ క్రమం

14.1 లక్ష్యాలు

14.2 పరిచయం

14.3 విజ్ఞానశాస్త్రం, సాంకేతిక విజ్ఞానం ప్రగతి

14.4 ఆయుధాల పరిణామ చరిత్ర

14.5 అణ్వాయుధాల ఆవిర్భావం

14.6 ఆటంబాంబు ఆయుధ వ్యాప్తి

14.7 విస్ఫోటక ఆయుధాల వృద్ధి

14.8 దేశాలు ఏ విధంగా అణ్వాయుధాలను సమకూర్చుకొంటాయి.

14.9 విస్ఫోటక పదార్థాల వనరులు

14.10 అణ్వాయుధాల ప్రభావం

14.11 అణ్వాయుధాల వ్యాప్తి

14.12 చదువదగిన పుస్తకాలు

14.13 నమూనా పరీక్షా ప్రశ్నలు

BRAOU

## 14.1 లక్ష్యాలు

ఈ భాగాన్ని చదివాక మీరు,

- విజ్ఞాన శాస్త్ర ప్రగతి, అణ్వాయుధాల చరిత్ర
- ఆటంబాంబు వ్యాప్తి, అణ్వాయుధాల వ్యాప్తి, ప్రభావాల గురించి బాగా వివరించగలుగుతారు.

## 14.2 పరిచయం

దేశాలు భద్రత కోసం ఆయుధాలను సమకూర్చుకుంటాయి. రాజ్యానికి గల ఆయుధ సంపత్తిని బట్టే దాని సైనిక పటిష్టత, భయోత్పాదక శక్తి ప్రదర్శిత మవుతుంటుంది. సిద్ధాంతం, ఆదర్శాలు, ఆర్థిక వనరులు, భౌగోళిక స్థితిగతులు, తదితర అంశాలతో ప్రమేయం లేకుండా ప్రతి ఆధునిక దేశం

ఆయుధాలను సమకూర్చుకుంటున్నది. ప్రపంచంలోని చాలా దేశాలు ఆయుధాలను కొనుగోలు చేస్తాయి. మరికొన్ని దేశాలు స్వయంగా ఆయుధాలను ఉత్పత్తి చేస్తాయి. దేశాలు ఆయుధాలను సమకూర్చుకోవటమేగాక వాటిని మరింతగా ఆధునికీకరించే ప్రయత్నాలను కూడా చేపడ్తుంటాయి. అంతర్జాతీయ సంబంధాలను అధ్యయనం చేసే ప్రతివారు అణ్వాయుధాల పరిణామం, వాటివల్ల సంభవించే పర్యవసానాల గురించి తప్పక తెలుసుకోవలసి ఉంది. ఇందుకుగాను శాస్త్ర విజ్ఞాన, సాంకేతిక రంగాలకు మధ్యగల సంబంధాన్ని, అంతర్జాతీయ సంబంధాల వృద్ధిలో వాటి పాత్రను బాగా అవగాహన చేసుకోవాలి.

## 14.3 విజ్ఞాన శాస్త్రం, సాంకేతిక విజ్ఞానం ప్రగతి

యూరోపు ఖండంలో జరిగిన సాంస్కృతిక పునరుజ్జీవనపు ఆరంభదశలో ఆధునిక విజ్ఞాన శాస్త్రం రూపం సంతరించుకొంది. గ్రీకు, లాటిన్ భాషలలోగల విజ్ఞాన గ్రంథాల అనువాదం ఆధునిక విజ్ఞానం అభివృద్ధికి దోహదం చేసింది. గనుల తవ్వకాలు, లోహ విజ్ఞాన శాస్త్రంలో స్థానం పొందిన ప్రగతి వ్యాపార, వాణిజ్యాల పెరుగుదల, శాస్త్రీయ విజ్ఞాన ప్రగతిని మరింత వేగిర పరచింది. నౌకాయానం సులభతరం కోసం 15వ శతాబ్దంలో స్పెయిన్, పోర్చుగల్ శాస్త్రజ్ఞులు చేపట్టిన ప్రయోగాలు ఖగోళ, గణిత శాస్త్రాలలో అనేక పద్ధతుల వృద్ధికి తోడ్పడ్డాయి. ఇదే శతాబ్దంలో జరిగిన ప్రొటస్టెంట్ సంస్కరణోద్యమం అనేక యుద్ధాలకు కారణమైంది. ఆయుద్ధాల కొరకు నూతన మందుగుండు సామగ్రిని ఆయుధాలను శాస్త్రీయ పద్ధతులలో తయారు చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. రసాయన శాస్త్రంలో స్థానం పొందిన అభివృద్ధి యూరోపు ఖండ విజ్ఞాన శాస్త్ర అభివృద్ధికి మరింత చేయూత నిచ్చింది. 17వ శతాబ్దంలో విజ్ఞాన శాస్త్రపు వివిధ రంగాలలో కలిగిన మార్పులు దాని తాత్విక పునాదులను అనూహ్యంగా మార్చివేశాయి. ఇటలీలో గెలీలియో, ఫ్రాన్సులో రీనే డిన్ కాంటెస్, బ్రిటన్‌లో ఫ్రాన్సిస్‌బేకన్ 17వ శతాబ్దపు విజ్ఞాన శాస్త్రపు విప్లవానికి ప్రవక్తలుగా పరిగణన పొందారు. వీరందరూ హేతువు, అనుభవవాదానికి బాగా ప్రాధాన్యతను కలుగ చేశారు. వీరి శాస్త్రీయ ప్రయోగాల ముఖ్య ఉద్దేశ్యం మానవాళి సంక్షేమం. 17వ శతాబ్దంలో అభివృద్ధి చెందిన శాస్త్ర విజ్ఞానపు ప్రధాన లక్ష్యం మానవాళి సంక్షేమమేనన్న నైతిక సూత్రం మీద ఆధారపడి ఉంది. అలాంటి నైతిక పునాదులు ఇరవై శతాబ్దపు విజ్ఞాన శాస్త్ర ప్రగతిలో లోపించాయన్నది గమనార్హమైన విషయం.

18వ శతాబ్దపు చివర నాటికి పారిశ్రామిక విప్లవం, వ్యవసాయిక యూరోపియన్ సమాజాన్ని పట్టణీకరణ చెందిన సమాజంగా మార్చివేసింది. యూరోపు ఖండంలో సంభవించిన ఈ మార్పులో విజ్ఞాన శాస్త్ర ప్రగతిని, అప్పట్లో వాడుకలో ఉన్న యంత్రాలను, ఉత్పత్తి పరికరాలను ఆధునికీకరించటానికి వినియోగించుకొన్నారు. కాని 18వ శతాబ్దాంతానికి యూరోపులోని అనేక దేశాలలోని రాజరికపు ప్రభుత్వాలు విజ్ఞానశాస్త్రం, సాంకేతిక విజ్ఞానాలలో శిక్షణ పరిశోధనల కొరకు ప్రత్యేకంగా ఇంజనీరింగ్ కళాశాలలను ఏర్పాటు చేశాయి.

ఫ్రాన్సులో వికసనోద్యమంగా పిలువబడుతున్న ఉద్యమ ఆరంభంలో రాజకీయాలు విజ్ఞాన శాస్త్రానికి మధ్య ఇతోధిక సంబంధాలు ఏర్పడ్డాయి. ప్రజలలో నెలకొన్న మూఢాచారాలకు, చర్చి సిద్ధాంతాలకు వ్యతిరేకంగా హేతువాద ప్రేరిత మానవుడు పోరాటం సాగిస్తున్నకాలమది. వాల్టేర్‌తో ఫ్రాన్సులో

వికసనోద్యమం మొదలైందని చెప్పవచ్చు. డెనిస్ డిడరాట్, జాన్ డి అలెంబర్ట్‌లు అక్షర క్రమంలో విజ్ఞాన సర్వస్వాన్ని రూపొందించటం ద్వారా ప్రయోగాత్మక విజ్ఞానాన్ని ప్రచారం చేయటంలో వారు తమను ఫ్రాన్సిస్ బేకన్ వారసులుగా భావించుకొన్నారు. ఫ్రెంచి విప్లవం వికసనోద్యమం గతిని మార్చగా, ప్రతి సంస్కరణోద్యమం జ్ఞానాన్ని పొందటానికి గణాంక దృక్పథాన్ని చేపట్టటం పసలేని శ్రేష్ఠ విధానమని విమర్శించింది. 1815లో నెపోలియన్ బోనాపార్టీ ఓడిపోవటంతో శాస్త్రవిజ్ఞాన ప్రగతికి ఉన్నటువంటి ఆదరణ పోషకత్వం క్రమంగా సన్నగిల్లింది. ఆ తరువాత విజ్ఞాన శాస్త్రం ఇంగ్లండ్, జర్మనీ, హాలెండ్‌లలో బాగా వృద్ధి చెందింది.

19వ శతాబ్దంలో విజ్ఞాన శాస్త్రం బహుముఖ ప్రగతిని సాధించింది. భౌతిక, రసాయన, జీవశాస్త్రాలలో గణనీయమైన వృద్ధి జరిగింది. దీనితోపాటు సామాజిక ప్రగతి కోసం శాస్త్రీయ పరిశోధన అన్న సూత్రం ఆధారంగా శాస్త్ర వేత్తలు అనేక జాతీయ, అంతర్జాతీయ సదస్సులను, సమావేశాలను నిర్వహించారు. కాని 19వ శతాబ్దాంతానికి విజ్ఞానం అనేది మానవాళి శ్రేయస్సుకోసం ప్రయోగశాలల పరిధిని అధిగమించి ఫ్యాక్టరీలలో చొరబడింది. ప్రారంభదశలో గణాంక ఛాయా చిత్రాలు, సహజ చరిత్రల అధ్యయనాలు ప్రాముఖ్యతను సంతరించుకొన్నాయి. ఆతదనంతరం భౌతిక శాస్త్రం ఆవిరి యంత్రాల ఆవిర్భావానికి విద్యుత్ తరంగ సంకేతాల అభివృద్ధికి దోహదపడింది. రసాయన శాస్త్రం వ్యవసాయ, పౌష్టికాహార సంబంధ సూత్రాలను రూపొందించింది.

19వ శతాబ్దంలో ప్రయోగాత్మక శాస్త్రాల విజ్ఞానం అన్ని రంగాలలోను అనూహ్యమైన ప్రగతిని సాధించాయి. దీనికి ప్రధానంగా మూడు కారణాలు దోహదపడ్డాయనవచ్చు. అవి: (1) నిజమైన విజ్ఞాన సముపార్జన నాగరికతకొక కానుగా పరిగణన పొందటం; (2) విజ్ఞాన శాస్త్రాన్ని మానవాళి సంక్షేమం కొరకు, విద్య, పారిశ్రామిక రంగాలకు వర్తింపచేయడం; (3) వికసనోద్యమ ప్రభావ పర్యవసానంలో మూఢాచారాలకు మత మౌఢ్యానికి వ్యతిరేకంగా జరిగే పోరాటానికి శాస్త్ర విజ్ఞానాన్ని ఒక ప్రధాన సాధనంగా భావించారు. విజ్ఞాన రంగం సాధించిన ప్రగతి దేశాల శక్తియుక్తులను బహుముఖంగా విస్తృత పరిచింది. ఇరవైవ శతాబ్దపు పూర్వార్ధ భాగం నుండే విజ్ఞాన శాస్త్రాలకు పరిశ్రమలకు మధ్య, రక్షణకు రాజకీయాలకు మధ్య అవినాభావ సంబంధాలు ఏర్పడ్డాయి.

BRAOU

## 14.4 ఆయుధాల పరిణామ చరిత్ర

'యుద్ధం' వికాసపు ఆరంభ దశలో మానవుడు సరియైన ఆయుధాలతో సమర్థులైన యోధుల సమూహాలు మరింత సమర్థవంతంగా పోరాడగలుగుతాయని గ్రహించారు. మధ్యయుగాల యూరోపు ఖండంలో దుర్గాల సహాయంతో అభివృద్ధి పరచిన కాల్బలపు సైనిక శక్తికోసం కావలసిన ఆయుధాల ఖర్చు భరింప రానిదిగా ఉండేది. అలెగ్జాండర్, చంఘిజ్‌ఖాన్‌ల దండయాత్రల కాలంలో ఆయుధాల ప్రాముఖ్యతకు గుర్తింపు లభించింది. చరిత్ర ప్రారంభదశలోనే చైనాలో మందుగుండును కనుకొన్నారు. 14వ శతాబ్దం నుండి 16వ శతాబ్దాల మధ్యకాలంలో ఆయుధాలు పటిష్టమైన సాధనాలుగా గుర్తింపును పొందాయి. 16వ శతాబ్దంలో ఇనుములేక ఇత్తడితో చేసిన ఒక గొట్టం ద్వారా అత్యంత శక్తివంతమైన ఇనుపగుండును దూరప్రాంతంలోని లక్ష్యాన్ని ఛేదించుటకు ఉపయోగించనారంభించారు. పారిశ్రామిక విప్లవం కాలంలో ఈ పద్ధతిని మరింత శాస్త్రీయ మైనదిగా రూపొందించారు. మందుగుండుతోగల

తూటాలను రూపొందించి, వాటిని గురిచూసి పేల్చటంపై నియంత్రణను సంపాదించుకోగలిగారు. యూరోపుఖండంలో నెపోలియన్ యుద్ధాల కాలంలో పదాతి దళం సైన్యంలో పరిపూర్ణతను సంతరించుకొంది. ఇదే కాలంలో డ్యూక్ ఆఫ్ వెల్లింగ్‌టన్ కాల్చటం పాటవశక్తిని మరింతగా పటిష్టపరిచారు. నెపోలియన్ యుద్ధాల కాలంలో మొట్ట మొదటి సారిగా విస్ఫోటన శక్తిగల తూటాలను హెన్రీ షార్పెనల్ విజయవంతంగా కనుక్కొన్నాడు. 16వ శతాబ్దపు మధ్యకాలంలో భూ మ్యాకర్షణ శక్తి ప్రభావంతో దుర్గాలలో గల లక్ష్యాలను ఛేదించగల ప్రావీణ్యతను మోర్టార్ ప్రవేశపెట్టారు. రైఫుల్స్, రాకెట్స్, బాయ్‌నట్స్ వంటి సాధనాలు ఒక దాని వెంట మరొకటి వెంటవెంటనే కనుక్కొని ఆవిష్కరించారు. వాటర్లూ యుద్ధానంతరం నెపోలియన్ యుద్ధాలు అంత మవటంతో యూరోపు ఖండంలో ఆయుధాల తయారీ రంగంలో కొంత స్తబ్దత ఏర్పడింది. అయినప్పటికీ పారిశ్రామిక విప్లవం ఫలితంగా, రసాయన శాస్త్ర రంగంలో సంభవించిన అనూహ్యమైన పరిణామాలవల్ల ఆయుధాల నిర్మాణ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు సంభవించాయి.

1880 సంవత్సరం ప్రాంతంలో విజ్ఞాన శాస్త్రంలో వచ్చిన మార్పులు సైనికులకు యుద్ధాలలో ఎంతగానో తోడ్పడ్డాయి. రసాయనాల రంగంలో సాధించిన విస్ఫోటనం విజయం పర్యవసానంగా సుదూర ప్రాంతంలోని నిర్దేశిత లక్ష్యాలను గురి తప్పకుండా ఛేదించగలశక్తి గల ఆయుధాలు లభ్యం కావటం ప్రారంభమైంది. మొదటి ప్రపంచ యుద్ధం సమయంలో రసాయనాల ఆయుధాలను ఇతోధికంగా ఉపయోగించడమైంది. ఆతరువాత అంతర్జాతీయ శాసనాల ద్వారా రసాయనాల ఆయుధాల వాడకంపై నిషేధం విధించారు. రెండు ప్రపంచ యుద్ధాల మధ్యకాలంలో భవిష్యత్ యుద్ధ వికాసం విషయంలో యుద్ధ విమానాలు, టాంకులు మున్నగు ఆధునిక ఆయుధాల గురించిన వివిధ సిద్ధాంతాల రచనలు పెక్కు వెలువడినాయి. జనరల్ యు. ఎఫ్.సి. ఫుల్లర్, కెప్టెన్ లిడెల్ హార్ట్‌లు యుద్ధ నిర్వహణ సిద్ధాంతాల విషయంలో విశిష్టమైన సేవలందించారు. అత్యంత సమర్థవంతమైన ఆధునిక ఆయుధాలను ఉపయోగించిన ప్రముఖ దేశంగా జర్మనీని పేర్కొనవచ్చు. 1939లో పోలెండ్‌పై టాంకులతో దాడి చేయటం ద్వారా యుద్ధ నిర్వహణలో సాహస పూరిత వాదులు చేపట్టిన ఘనత జర్మనీకే దక్కింది.

ఇరవైవ శతాబ్దంలో పాశ్చాత్య ప్రపంచం రాకెట్లకు సంబంధించిన సమగ్ర పరిశోధనలకు శ్రీకారం చుట్టింది. 12 నుండి 19 శతాబ్దాల మధ్య కాలంలో చైనా, ఇండియాలలో రాకెట్లు వృద్ధి చేశారు. రెండవ ప్రపంచ యుద్ధకాలం నాటికి పాశ్చాత్య దేశాలు రక్షిత, అరక్షిత క్షిపణులకు అవసరమైన ప్రాథమిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి పరచాయి. అత్యంత విస్ఫోటన శక్తిగల అనేక రకాల ఆయుధాలను ఇవి విజయ వంతంగా ఛేదింపగల్గాయి. ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్స్, సెన్సార్స్, ఏవియానిక్స్ (Avionics) ఏరో డైనమిక్స్ తదితర రంగాలలో సాధించిన ప్రగతి వ్యూహాత్మక క్షిపణుల రూప కల్పనను మరింత సులభతరం చేశాయి. రక్షణ లక్ష్యాలను ఛేదించటానికి తక్కువ దూరపు వ్యూహాత్మక రక్షిత క్షిపణులు ఉద్దేశింపబడ్డాయి. ప్రయోగించిన తరువాత నిర్దేశితల లక్ష్యాలవైపు పురోగమించేటట్లు చేసే దానిని రక్షిత క్షిపణి అని అంటున్నారు. సూదర ప్రాంతపు లక్ష్యాలను ఛేదించగల రక్షిత క్షిపణులను క్రూయిజ్, బాలిస్టిక్ అని రెండు రకాలుగా వర్గీకరించవచ్చు. క్షిపణుల సాంకేతిక పరిజ్ఞానంలో చోటుచేసుకొన్న మార్పులు ఆయుధాల స్వరూపాన్ని మార్చివేశాయి. క్షిపణుల ద్వారా అణ్వాయుధాలను ప్రయోగించటం వీలుపడటంతో ఆయుధాల వినాశకరశక్తి అనూహ్యంగా

BRAOU

పెరిగింది. అణ్వాయుధాల ప్రగతి వాటికి తోడుగా క్షిపణులు అవతరించటం, కంప్యూటర్, ఎలక్ట్రానిక్ రంగాలలో వచ్చిన వృద్ధి మరింత వినాశకరమైన ఆయుధాలను అందుబాటులోకి రావడానికి దోహదం చేశాయి.

## 14.5 అణ్వాయుధాల ఆవిర్భావం

1930 దశకంలో కృత్రిమ రేడియో ధార్మికతను కనుగొనుటంతో ఇటాలియన్ భౌతిక శాస్త్రవేత్త ఎనిరికో ఫెర్మి అనేక ప్రయోగాలను చేసి తక్కువ వేగం గల న్యూట్రాన్ మూలకాలను వెలువరించాడు. 1938లో ఆటోహాన్, స్ట్రెట్జ్‌స్ట్రాస్‌మాన్‌లు తక్కువ వేగంకల న్యూట్రానుల యురేనియం తాడనం జరపటంవల్ల రేడియో ధార్మికత పదార్థాలు వెలువడుతాయన్న శాస్త్రీయమైన వివరణలను ప్రతిపాదించారు. ఈ ప్రక్రియ తక్కువ వేగం కల న్యూట్రాన్‌లు యురేనియం మూలకంతో తాడనం చెంది ఫలితంగా యురేనియమ్ విచ్ఛిత్తి చెంది రెండు సమాన భాగాలుగా విడిపోవటమేగాక అత్యంత శక్తిని విడుదల చేస్తుంది. తగిన మోతాదులో (సుమారు 50 లేక 60 కేజీలు) యురేనియం మూలకాన్ని తాడనం చెందించినట్లయితే, విచ్ఛిన్నమైన న్యూట్రానులు గొలుసు చర్యను సృష్టిస్తాయని భావించారు. ఆ నియంత్రిత గొలుసు చర్య ఫలితంగా అత్యధికమైన శక్తి ఉత్పత్తి అవుతుందని కూడా నిర్ణయించారు.

ఈ సమయానికి అమెరికా సంయుక్త రాష్ట్రాలు రెండవ ప్రపంచ యుద్ధంలో ఇంకా పాల్గొన నిర్ణయించలేదన్న విషయం గమనార్హమైనది. అదే సమయంలో జర్మనీ సేనలు చాలా శీఘ్రగతిలో ఇతర దేశాల భూభాగాలను ఆక్రమించుకుంటున్నాయన్న విషయం కూడా మనం గుర్తుంచుకోవాలి. సుప్రసిద్ధ జర్మన్ భౌతిక శాస్త్రవేత్త ఐన్‌స్టీన్ యుద్ధ సంబంధమైన శాస్త్ర విజ్ఞానం సాంకేతిక రంగాలలో సాగుతున్న సత్వర పురోగతి వల్ల అత్యున్నత వినాశకరమైన ఆయుధం రూపొందే అవకాశాలున్నాయని అమెరికా అధ్యక్షుడు రూజ్వెల్ట్‌ను హెచ్చరించారు. వెంటనే అమెరికా అధ్యక్షుడు యురేనియం సంబంధమైన ఒక ప్రత్యేక సలహా సంఘాన్ని నియమించారు. ఈ సలహా సంఘం నివేదిక వెలువడక ముందే కొలంబియా యూనివర్శిటీలో యురేనియం సంబంధిత గొలుసు చర్యను గురించి అనేక ప్రయోగాలను నిర్వహించారు. 1940 వేసవిలో శాస్త్రవేత్తలు నిర్వహించిన పరిశోధనల్లో ప్లుటోనియంగా పేర్కొంటున్న 94వ మూలకాన్ని కనుక్కొన్నారు. 1941 డిశెంబరులో అమెరికా రెండవ ప్రపంచ యుద్ధంలో ప్రవేశించటంతో విచ్ఛిత్తి చెందగల పదార్థాల పరిశోధనలపై వ్యయం పెరిగింది. పర్యవసానంలో 1942 మే నెలలో మన్‌హట్టన్ డిస్ట్రిక్ట్ ఇంజనీర్ కార్యాలయాన్ని నెలకొల్పారు. రసాయన పదార్థాల సంబంధమైన అనేక అవరోధాలు ఈ పథకపు పురోగతికి సమస్యలను సృష్టించాయి. యూరోపు ఖండంలో రెండవ ప్రపంచ యుద్ధం ముగింపు దశకు చేరుకొంటున్నందువల్ల అమెరికా తన లక్ష్యాన్ని క్రమంగా జర్మనీ నుండి జపానుకు మార్చుకొంది. 1945 ఏప్రియల్‌లో రూజ్వెల్ట్ హఠాన్మరణంతో ఉపాధ్యక్షుడైన హారీ ట్రూమన్ అధ్యక్షులయ్యారు. 1945 జులై వరకు ట్రినిటీ అని పిలువబడే ప్లుటోనియం ఆయుధం తయారైంది. సౌత్ సెంట్రల్ న్యూమెక్సికోలోని ఆల్మగార్డో బాంబింగ్ రేంజిలో అంతిమ ప్రయోగాలు జరిగాయి. ఇది 21,000 టన్నులు టి.ఎన్.టి (TNT) సమానమైన శక్తిని విడుదల చేసింది.

BRAOU

1945 ఏప్రిల్‌లో జర్మనీ నియంత హిట్లర్ మరణించారు. యూరోపు ఖండంలో రెండవ ప్రపంచ యుద్ధం దాదాపు పరి సమాప్తమైంది. అందువల్ల అమెరికా తన వద్దగల అణ్వాయుధాన్ని జపానుపై పేల్చ నిశ్చయించింది. మేరియానా ద్వీపాలలోని టినియన్ నుండి 1500 మైళ్ళ దూరంలోగల జపానుకు చేరవేయడానికి అనేకమైన B29 బాంబర్ విమానాలను సరిచేయవలసి వచ్చింది. 1945 ఆగస్టు 6న జపానులోని హిరోషిమా నగరంపై "లిటిల్ బోయ్" అనబడే పరీక్షించని U235 బాంబును ఎనోలాగే బాంబరు ద్వారా వేశారు. పర్యవసానపు విస్ఫోటనం వల్ల సుమారుగా 1,40,000 మంది మరణించారు. ప్లుటోనియం 239ని ఉపయోగించిన "ఫాట్ మాన్" గా పిలవబడే రెండవ బాంబును కోకురాపై వేయవలసింది. కాని ప్రతికూల వాతావరణం వల్ల దానిని నాగసాకి నగరంపై నాగసాకిలో 70,00,000 మంది చనిపోయారు. ఆ తరువాత ఒక వారానికి జపాను తన ఓటమిని అంగీకరిస్తూ బేషరతుగా లొంగిపోయింది.

## 14.6 ఆటంబాంబు ఆయుధ వ్యాప్తి

రెండవ ప్రపంచ యుద్ధం కాలంలో చాలా దేశాలు అణురియాక్టర్‌లు, విస్ఫోటన ఆయుధాల తయారీకోసం ప్రయోగాలు జరిపినప్పటికీ ఒక్క అమెరికా సంయుక్త రాష్ట్రాలు మాత్రమే విజయాన్ని పొందింది. ఈ అణ్వాయుధాల తయారీ నిమిత్తం ప్రతి సంవత్సరం అమెరికా సుమారుగా వెయ్యి బిలియన్ డాలర్లను వినియోగించిందని అంచనా వేశారు. ఈ ఆయుధాలకొరకు పెద్ద మొత్తంలో ధనం అవసరం కావడమే యుద్ధం కాలంలో అణ్వాయుధాలవ్యాప్తి జరగకపోవటానికి ప్రధాన కారణమని చెప్పవచ్చు. అక్షరాజ్యాల కూటమిలోని జర్మనీ, జపానులు 1939-40 సంవత్సరంలో అణుబాంబు తయారి నిమిత్తం పరిశోధనలను చేపట్టాయి. భారజలపు కొరత జర్మనీని, వనరుల, యురేనియం కొరతలు, ప్రభుత్వ మద్దతు సరిగా అందకపోవటం వల్ల వాటి ప్రయత్నాలు సరిగా పురోగతి సాధించలేక పోయాయి. మిత్ర దేశాలలో అణ్వాయుధాల నిమిత్తం పరిశోధనలు చేపట్టిన మరో దేశం బ్రిటన్. తగినన్ని వనరులు లేకపోవటంవల్ల బ్రిటన్‌కు చెందిన దాదాపు 50 మంది నిపుణులు అమెరికాలోని మన్‌హాటన్ ప్రాజెక్టుకు వలసవెళ్ళారు. రెండవ ప్రపంచ యుద్ధానంతరం అనగా 1947 లో బ్రిటన్ అణ్వాయుధాన్ని తయారు చేయాలన్న నిర్ణయం తీసుకొంది. ప్లుటోనియం తరహా బాంబు తయారుచేసి ఆస్ట్రేలియాలోని మాంటిబెల్లో ద్వీపాల్లో 1952 లో పరీక్షించింది. ఈ బాంబును "హరికేన్" గా వ్యవహరించారు. 1940 వరకు సోవియట్ రష్యాలోని భౌతిక శాస్త్రజ్ఞులు కూడా యురేనియం విచ్ఛిత్తి చెందుతుందని; విచ్ఛిత్తి చెందిన న్యూట్రానులు గొలుసు చర్యకు ఉపక్రమిస్తాయని, ఇటువంటి చర్యను భారజలం వంటి మోడరేటర్‌తో నిర్వహించవచ్చునని కనుక్కొన్నారు. 1942 ప్రారంభంలో జార్జి ఫ్లెరెవ్ అనే భౌతిక శాస్త్రవేత్త పాశ్చాత్య పత్రికల్లో అణు విచ్ఛిత్తికి సంబంధించిన వ్యాసాలు ప్రచురించటం లేదని వ్యాఖ్యానించారు. అందువల్ల ఈ అంశాన్ని రహస్యమైనదిగా భావించారన్నారు. 1944 వరకు ఇగార్ కృచటోవ్ అధ్యక్షతన సుమారు వంద మంది శాస్త్రజ్ఞులు సోవియట్ రష్యాలో అణుబాంబు పరిశోధనలు చేయసాగారు. హిరోషిమాపై అమెరికా అణుబాంబును ప్రయోగించినాక సోవియట్ పోలీసు అధినేత, బెరియా ఆధ్వర్యంలో సోవియట్ యూనియన్ అణుబాంబు పరిశోధనలను ఉంచింది. ఆగస్టు 24, 1949న సోవియట్ యూనియన్ ప్రయోగాత్మకంగా అణుబాంబు పరీక్షను నిర్వహించింది. అమెరికా ఆయుధంతో పోలిస్తే

BRAOU

సోవియట్ యూనియన్ ఆయుధం చాలా తక్కువ శక్తి గలది. సోవియట్ రష్యా తరువాత ఫ్రాన్సు అణ్వాయుధాల రూప కల్పనలో విజయం సాధించింది. 1960లో ఫ్రెంచి అల్జీరియాలోని సహారా ఎడారిలో మొట్ట మొదటి ఫ్రెంచి అణుబాంబును ప్రయోగాత్మకంగా పరిశీలించారు. అణుశక్తిని సంపాదించిన పాశ్చాత్యేతర దేశాలలో చైనా మొదటిది. చైనా తన వాయువ్య సరిహద్దులోని కాన్సూ రాష్ట్రంలోని లాంఛోవద్ద యురేనియం, ప్లుటోనియంల ఉత్పత్తి, శుద్ధి చేసే కార్యాలను నెలకొల్పుకొంది. 1964 లో లాప్నార్ పరీక్షా స్థలంలో చైన తన మొట్ట మొదటి అణుబాంబును పరీక్షాత్మకంగా పేల్చింది. బహిరంగంగా అణ్వాయుధాలను పేల్చినటువంటి దేశాలలో భారతదేశం చిట్టచివరది. భారతదేశం 1950 లోనే అణ్వాయుధ పథకాన్ని ప్రోత్సహించింది. ఇందిరాగాంధి ప్రధాన మంత్రిత్వ కాలంలో ఈ పథకం బాగా వేగాన్ని పుంజుకొంది. 1974 లో రాజస్థాన్‌లోని పోఖారన్ వద్ద భారతదేశం తన అణువిస్ఫోటన కార్యక్రమాన్ని నిర్వహించింది. హోమిసేత్నా, రాజా రామన్నలు ఈ పథకానికి మూల పురుషులు. ఇజ్రాయెల్, దక్షిణాఫ్రికాలు అణ్వాయుధాన్ని రూపొందించటం లేక రూపొందించే శక్తిని కలిగి ఉన్నాయని చెప్పవచ్చు. వీటితోపాటుగా అర్జంటైనా, బ్రెజిల్, దక్షిణ కొరియా, తైవాన్, పాకిస్థాన్ వంటి మరికొన్ని దేశాలు కూడా ఈ రంగంలో వేగంగా పురోగమిస్తున్న దేశాలుగా పేర్కొనవచ్చు.

## 14.7 విస్ఫోటక ఆయుధాల వృద్ధి

అంతర్జాతీయ సమాజంలోని దేశాలు ఒకదాని వెంట మరొకటి విచ్ఛిత్తి ఆధారిత సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేస్తుంటే, అమెరికా, సోవియట్ రష్యాలు సంలీన ఆధారిత సాంకేతిక విజ్ఞానం అభివృద్ధి పట్ల తమ దృష్టిని సారించసాగాయి. కేంద్రిక విచ్ఛితిలోని మౌలిక సూత్రం యురేనియం 235 లేక ప్లుటోనియం 239 వంటి అతి సున్నిత పదార్థాలు తగిన మొత్తంలో లభ్యం కావటమే. సంలీన ఆయుధ ముఖ్య సూత్రం అనగా (హైడ్రోజన్ బాంబు) ఉష్ణగతిక ఇంధనమైనటు వంటి డైటారియమ్‌లోని ఇగ్నిషియన్ ఉత్పత్తి చేయగల పరిస్థితిపై ఆధారపడుతుంది. సూర్యునిలోని ప్రధాన ఇంధనం డైటారియమ్ అయినందువల్ల సూర్యుడ్ని మనం ఉష్ణగతిక సాధనమనవచ్చు. 18,00,000 ఫారన్ హీట్‌ను 36,00,000 ఫారన్‌హీట్ ఉష్ణోగ్రతల మధ్య సూర్యగ్రహణం డైటీరియంను ఉపయోగించుకొంటుంది. ఆయుధాలలో ఇలాంటి ఉష్ణోగ్రతను సాధించటానికి, థర్మోన్యూక్లియర్ ఆయుధాలలో ఫిషన్ ట్రిగ్గరింగ్ మెకానిజాన్ని ఉపయోగిస్తారు. 1941లో ఉష్ణగతిక ఆయుధాలకు సంబంధించిన పరిశోధనలు ప్రారంభమయ్యాయి. కాని 1945 లో హిరోషిమా, నాగసాకిలలో అణ్వాయుధాలను పేల్చటంతో అమెరికా ప్రభుత్వానికి, వారి భౌతిక శాస్త్ర వేత్తలకు అణ్వాయుధ కార్యక్రమం పట్ల అనుమానాలు చోటుచేసుకో నారంభించాయి. హైడ్రోజన్ బాంబు తయారు చేయటం కోసం అమెరికా చేపట్టిన ప్రయత్నాలకు అనేక సాంకేతిక అవరోధాలు ఎదురయ్యాయి. ఐతే 1949 లో సోవియట్ యూనియన్ అణ్వాయుధాన్ని విస్ఫోటనం చేయడంతో ఫ్యూజన్ బాంబు తయారీపట్ల అమెరికా ప్రభుత్వ ఆసక్తి ద్విగుణీకృతమైంది. 1950 లో అమెరికా అధ్యక్షుడు ట్రూమన్ అన్ని రకాలైన అణ్వాయుధాల రూపకల్పనకు కృషిచేయాలని ఆటమిక్ ఎనర్జీ కమీషన్‌ను కోరాడు. రాబర్ట్ ఓపెన్ హీమర్ అధ్యక్షతనగల ఆటమిక్ ఎనర్జీ కమీషన్ సభ్యులనుంచి తీవ్రమైన వ్యతిరేకత వచ్చినప్పటికీ లెక్క చేయకుండా ఈ నిర్ణయాన్ని చేశారు. ఈ కార్యక్రమ ప్రగతి వల్ల ఒనగూరే

సైనిక ప్రయోజనాలకన్న మానవాళి మహా ప్రమాదానికి గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని శాస్త్రజ్ఞులు అభిప్రాయపడ్డారు. సుప్రీంబాంబుగా పేర్కొనే అణ్వాయుధం మానవాళిని మారణహోమం పాలు చేస్తుందని శాస్త్రజ్ఞులు పేర్కొన్నారు. కాని అమెరికా తన ప్రయత్నాలను నిర్విఘ్నంగా కొనసాగించి 1952 లో వెస్టర్న్ పసిఫిక్‌లో హైడ్రోజను బాంబును పేల్చింది.

1948 నుంచి ఫ్యూజన్ బాంబు తయారీలో నిమగ్నమైన సోవియట్ రష్యా అణ్వాయుధాల విషయంలో అమెరికా కన్న రెండు మూడు సంవత్సరాలు వెనుకబడి ఉందనవచ్చు. 1953లో అసమ్మతి శాస్త్రవేత్తగా ప్రసిద్ధికెక్కిన ఆండ్రీ సాఖరోవ్ నేతృత్వంలో సోవియట్ రష్యా విజయవంతంగా హైడ్రోజను బాంబును విస్ఫోటనం చేసింది. 1957-58, 1968 లలో ఇంగ్లండు, ఫ్రాన్సులు హైడ్రోజన్ బాంబులను పరీక్షించాయి. 1966 నాటికి చైనా కూడా ఫ్యూజన్ టెక్నాలజీని అభివృద్ధి పరచటంలో విజయం సాధించింది.

శాస్త్ర సాంకేతిక రంగాల మధ్య గల సంబంధం, దేశాల భద్రతకు మధ్యగల సంబంధాలను అర్థం చేసుకోవాలంటే అణ్వాయుధ విస్తరణ కార్యక్రమాన్ని గురించి తెలుసుకోవడం ఎంతైనా అవసరం. హిరోషిమా, నాగసాకి సంఘటనల అనంతరం శాస్త్రజ్ఞులు, సమాజంతో పాటుగా, ప్రపంచ దేశాలు, ప్రభుత్వాలు అణ్వాయుధాలవల్ల ప్రపంచం ఎదుర్కొంటున్న ప్రమాదాన్ని గుర్తించాయి. పాశ్చాత్య దేశాలు ఎదుర్కొంటున్న అభద్రతా భావం, వారిని పరిమాణాత్మకంగానేగాక, గుణాత్మక ఆయుధాల ద్వారా రక్షణ పొందాలనే ప్రయత్నాలను చేపట్టేట్లు చేసింది. భద్రతకు హామీనిచ్చే అత్యంత శక్తివంతమైన ఆయుధాలను కనుక్కోవాలనే ప్రయత్నాల ఫలితంగా అణ్వాయుధాలు రూపొందాయి. ఈ ఆయుధాలు పాశ్చాత్య దేశాల సైనిక బలాలలో అంతర్భాగం కావటంతో సాంప్రదాయ ఆయుధాలలోనేగాక, అణ్వాయుధాలలో గూడా దేశాల మధ్యపోటీ ఏర్పడింది. ఆయుధాలపోటీ ప్రచ్ఛన్న యుద్ధ రాజకీయాల ప్రబల లక్షణమని చెప్పవచ్చు. యూరోపు ఖండంలో ఫ్రాన్సు, ఇంగ్లండ్, సోవియట్ యూనియన్‌లు అణ్వాయుధాలు కలిగి ఉండటం; అమెరికా తన అత్యంత కీలక అణ్వాయుధాలను యూరోపుఖండంలో ప్రవేశపెట్టటం, ప్రాక్, పశ్చిమ విభేదాలు, భావజాల సంబంధమైన విభేదాలు, యూరోపులో దేశాల మధ్య అభద్రతా భావం వృద్ధి చెందటానికి దోహదం చేశాయి. భద్రతకోసం యూరోపు ఖండదేశాలు చేసిన నిరంతర ప్రయత్నాలవల్ల సైనిక కూటముల ఏర్పాటు, అణ్వస్త్రాల విస్తరణ జరిగాయి. అమెరికా ఇచ్చిన అనురక్షణ హామీలవల్ల ఉత్తర అట్లాంటిక్ దేశాల సంధి వ్యవస్థ (NATO) ఒక పటిష్టమైన సమగ్ర రక్షణ వ్యవస్థగా కొనసాగుతున్నదని గ్రహించాలి. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత అమెరికా ప్రయోజనాలకు నిలయమైన ఏ ప్రాంతానికైనా సోవియట్ రష్యా అణ్వాయుధాలతో దురాక్రమణ చేస్తే, అమెరికా న్యూక్లియర్ రిటాలియేషన్ విధానాన్ని అనుసరిస్తానని ప్రకటించింది.

BRAOU

అమెరికా, సోవియట్ రష్యాల మధ్య సాల్ట్-I (SALT I) సాల్ట్ II (SALT II) ఒప్పందాలు, INF ఒప్పందం కుదిరినప్పటికీ బ్రిటన్, ఫ్రాన్సుల వద్దగల ఆయుధాలు సమస్యగా తయారయ్యాయి. అగ్ర రాజ్యాల వద్దగల అణ్వాయుధాలతో పోల్చితే ఫ్రాన్సు, బ్రిటన్, చైనాల వద్దగల అణ్వాయుధా[illegible] పెద్ద లెఖ్ఖలోనికి రావు. బ్రిటీష్ అణ్వాయుధాలు, నాటో భద్రతా వ్యవస్థలో అంతర్భాగ మ[illegible] ఫ్రాన్సు స్వతంత్రమైన అణుభయానకతను కొనసాగిస్తుండగా చైనాకు గల ఆయుధా[illegible]

వాహకాలు, ప్రయోగ పద్ధతులు పరిమితమయ్యాయి. భారతదేశం, పాకిస్థాన్, ఇజ్రాయెల్, దక్షిణాఫ్రికాలకు స్వంతంగా అణ్వాయుధాలను కలిగి ఉండటమో వాటిని తయారుచేసుకోగల సామర్థ్యమో ఉంది. ఇరాఖ్, బ్రెజిల్, అర్జంటీనా, ఉత్తర, దక్షిణ కొరియాలు కూడా అణ్వాయుధాలను తయారు చేసుకోగల శక్తిని కలిగి ఉన్నాయి. పైన పేర్కొన్న చిన్న రాజ్యాలు, ప్రాంతీయమైన రాజ్యాలు తమపై దాడిచేసే దేశాలకు హెచ్చరికగా, యుద్ధంలో శత్రు రాజ్యాన్ని ఓడించి తన సార్వభౌమత్వాన్ని రక్షించుకొనేందుకు వీలుగాను, సంధిసంప్రదింపులలో తను హోదా పెంపుకు అణ్వాయుధాల తయారీ సామర్థ్యాన్ని ప్రదర్శించ బూనుకుంటున్నాయి.

## 14.8 దేశాలు ఏ విధంగా అణ్వాయుధాలను సమకూర్చుకుంటాయి

ఇంతకు ముందే చర్చించినట్లుగా, భౌతిక శాస్త్రపు ప్రాథమికజ్ఞానం, అణుమూలకాలకు సంబంధించిన విజ్ఞానం సహాయంతో అణ్వాయుధాలను తయారు చేయవచ్చు. ప్రస్తుత కాలమాన పరిస్థితుల్లో విజ్ఞానం ఏ ఒక్కరి సొత్తుకాదు. ప్రచురితమైన శాస్త్ర విజ్ఞానం, అందుబాటులోగల భౌతిక శాస్త్రంగల ప్రతిదేశం అణ్వాయుధాలను తయారు చేయగలుగుతుంది. విచ్ఛిత్తి, సంలీన సాంకేతిక పరిజ్ఞానం ద్వారా అణ్వాయుధాలను తయారుచేసుకోవచ్చని ఇంతకు ముందే చెప్పకున్నాం. చాలా దేశాలు నిరంతరం అభద్రతా భావంతో బాధపడుతూ, ఆయుధశక్తిని సమీకరించుకొనే ప్రయత్నాలు చేస్తున్నాయి. ఉగ్రవాద వర్గాలకు అణ్వాయుధాలను సమీకరించుకోవాలన్న తపన ఎక్కువగా ఉంటున్నది. దేశంలోపల సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉండటంతోపాటు; పారిశ్రామిక, ఆర్థిక వనరులు, అత్యంత ఆవశ్యకమైన పదార్థాలు లభ్యమైనట్లయితే అణ్వాయుధాలను చాలా సులభంగా తయారు చేయవచ్చు. అయితే కేవలం అనువైన వాహనాల తయారీ గురించి కూడా పరిశోధనలు జరగాలి. ఆ వాహనాలు విమానాలైనా, రాకెట్లు అయినా లేక నౌకలైనా కావచ్చు. బాంబు తయారుచేయటానికి అవసరమైన విచ్ఛిత్తి, సంలీన సంబంధమైన సాంకేతిక పరిజ్ఞానాలను సంపాదించటం చాలా తేలికయేగాని, వాటిని ఉపయోగించి అణ్వాయుధాన్ని తయారు చేయడమన్నది చాలా వ్యయప్రయాసలతో కూడుకొన్నదైనందువల్ల; అణ్వాయుధ తయారీ లక్ష్యాన్ని చేరుకోవటం చాలా సులభమైన విషయం కాదు.

## 14.9 విస్ఫోటక పదార్థాల వనరులు

అణ్వాయుధాల ఉత్పత్తికి కావలసిన ప్రధాన విస్ఫోటక పదార్థాలు పేర్కొనతగినవి. యు235, ప్లుటోనియం 329. పాశ్చాత్య ప్రపంచంలో అమెరికా, కెనడా, దక్షిణాఫ్రికాలలో ఇవి బాగా లభ్యమవుతున్నాయి. ఆస్ట్రేలియాకు అతిపెద్ద మొత్తంలో యురేనియం నిల్వలు ఉన్నాయి. పూర్వపు సోవియట్ యూనియన్‌తోపాటు, తూర్పు యూరోపుకు చెందిన అనేక దేశాలలో కూడా చెప్పకోదగ్గ పరిమాణం యురేనియం నిల్వలు ఉన్నాయి. అమెరికా, రష్యాలలో ఆయుధాల తయారీకి అనువైన రీతిలో యురేనియం శుద్ధి చేయడానికి అవసరమైన సువిశాల వాయు ఆధారిత ప్లాంటులు ఉన్నాయి. అయితే శుద్ధి చేసే కర్మాగారాలున్న అనేక దేశాలు, వాయు ఆధారిత శుద్ధి కేంద్రాల స్థానంలో చిన్న [illegible] ప్లాంటరులను ఏర్పాటు చేసుకోవటానికి కృషి చేస్తున్నాయి.

BRAOU

## 14.10 అణ్వాయుధాల ప్రభావం

అణ్వాయుధాల యుగం అంతర్జాతీయ సంబంధాల రంగంలో తీవ్రమైన మార్పులను కలుగచేసింది. అది శాస్త్ర, సాంకేతిక రంగాలలో విప్లవాత్మక మార్పులు తేవటమేగాక రాజ్యాల మధ్య సంబంధాలను గూడా మార్చి వేసింది. ఒకవంక దేశాలకు శక్తి సంపన్నం కావలసి ఉండి భద్రత కొరకు అణ్వాయుధాలను సంతరించుకొంటున్నాయి. మరోక పక్క అణ్వాయుధాలు ఉండటం వల్ల దేశాలు అమిత వ్యయంతో కూడిన పోటీలలో ముందుకు సాగవలసి వస్తున్నది. 17వ శతాబ్దంలో విజ్ఞానశాస్త్రం, సాంకేతిక పరిజ్ఞానం మానవాళి అభ్యున్నతికి దోహదపడిందని ఇదివరకే తెలుసుకొన్నాం. అయితే విజ్ఞాన శాస్త్రంలో కొంతభాగాన్ని ఆయుధాల పరిశోధన వృద్ధికి కేటాయించటం జరిగింది. అణుయుగానికి పూర్వం ఆయుధాల తయారి కేవలం రాజ్యాలకు రక్షణ కల్పించటానికే ఉద్దేశింప బడింది విచ్ఛిత్తి సంలీనాలు కనుక్కోవడంలో మానవాళి మనుగడ ప్రమాదంలో పడింది. అభద్రతాభావం దేశాలను పీడించసాగింది. అణ్వాయుధాలవల్ల వెల్లడి అయిన అపరిమిత, నిరపేక్షశక్తి వల్ల అంతర్జాతీయ సంబంధాలలో విప్లవాత్మకమైన పరిణామాలు సంభవించాయి. అణ్వాయుధాలు రెండు అగ్ర రాజ్యాలు అమెరికా - రష్యాల మధ్య పరస్పర వినాశకరమను పోటీకి దారితీశాయి. హిరోషిమా, నాగాసాకిలపై ఆటంబాంబులు వేయటంతో రెండు అగ్రరాజ్యాలమధ్యగల యుద్ధకాలం నాటి మైత్రికి భంగం వాటిల్లింది. ఆరంభంలో అణ్వాయుధాల విషయంలో అమెరికాకుగల ఆధిపత్యం సోవియట్ రష్యాను చికాకు పరిచిందనటానికి అది అనుసరించిన విదేశాంగ విధానం స్పష్టం చేస్తున్నది. 1945-49 మధ్యకాలంలో తూర్పు యూరోపు చైనాలలో కమ్యూనిస్టు ప్రభుత్వాలు నెలకొనటంలో రష్యా విజయం సంపాదించుకొంది. అమెరికా తన మార్షల్ పథకం, కమ్యూనిస్టు వ్యాప్తి నిరోధనం విధానాల ద్వారా సోవియట్ ఆధిపత్య విస్తరణను నిలవరించింది. సోవియట్ యూనియన్ సైనిక సంపత్తిపై అధిపత్యం నెలకొల్పుకొనుటకు "నాటో" కూటమి వ్యవస్థీకృతమైంది. సోవియట్ రష్యా కూడా అణ్వాయుధాలను సమకూర్చుకోవటంలో విజయం కావటంతో ఇరుకూటముల దేశాల మధ్య ఆయుధాల పోటీ వృద్ధి చెందింది. అణ్వాయుధాల వృద్ధి రాజకీయాల ద్విధ్రువ కూటములు ఏర్పడటానికి దోహదం చేసింది.

BRAOU

## 14.11 అణ్వాయుధాల వ్యాప్తి

అణ్వాస్త్రాల గురించి మనం ఇప్పటి దాకా చర్చించాం. అణ్వస్త్రాల విస్తరణ అడ్డంగాను, నిలువుగాను జరుగుతున్నదన్నది యదార్థం. అంతర్జాతీయ అణ్వస్త్రాల వ్యాప్తిని అడ్డంగా (Horizontal) జరుగుతున్న విస్తరణగా పేర్కొనవచ్చు. ఒకే దేశంలో అణువిజ్ఞానంలో అభివృద్ధి సాధించటంవల్ల కలిగే అణ్వాయుధాల తయారీ ప్రగతిని వర్టికల్ (Vertical) విస్తరణగా పేర్కొంటున్నారు. 1950 దశకంలో హోరిజంటల్, వర్టికల్ వ్యాప్తి అనివార్యమన్న పరిస్థితుల్లో అమెరికా అధ్యక్షులు ఐసెన్‌హోవర్ "శాంతికోసం అణుశక్తి" (Atoms For Peace) ప్రతిపాదన చేశారు. ఈ పథకం ద్వారా అణ్వాయుధ సాంకేతిక పరిజ్ఞానాన్ని, పదార్థాలను వెనుకబడిన మిత్ర దేశాలకు అందించటం ద్వారా అణుశక్తిని శాంతియుత అవసరాలకు వాడుకోవటంలో చాలా ప్రయోజనాలు ఉండటమేగాక, ప్రమాదకరమైన అణ్వస్త్ర వ్యాప్తిని నిరోధించవచ్చని అమెరికా భావించింది. శుద్ధి చేసిన యురేనియం, లేక, అణు ఇంధనం శుద్ధి చేసే ప్రక్రియ సంబంధమైన సేవలను అందించటం ద్వారా ప్రపంచ శాంతికి

తోడ్పడవచ్చని అనుకున్నారు. అంతేగాక శుద్ధిచేసిన యురేనియం, అణురియాక్టర్ల సంబంధిత విజ్ఞానానికి అమెరికా ప్రధాన ఆధార దేశమై తద్వారా ప్రపంచ శాంతిని పెంపొందించవచ్చని కూడా భావించారు. 1957లో ఏర్పాటైన అంతర్జాతీయ అణుశక్తి సంఘం (International Atomic Energy Agency) శాంతికోసం అణువిజ్ఞానం పథకం పర్యవసానమని చెప్పవచ్చు.

అంతర్జాతీయ అణుశక్తి సంఘం అధ్వర్యంలో ప్రపంచంలోని అనేక దేశాలలో అణుపరిశోధనకు రియాక్టర్లను నెలకొల్పారు. ఈ పథకం ద్వారా పశ్చిమ జర్మనీ, ఇటలీ స్పెయిన్, పాకిస్థాన్‌లు ప్రయోజనం పొందాయి. బ్రిటన్, ఫ్రాన్సు, కెనడాలు విజ్ఞానాన్ని వనరులను, రియాక్టర్లను సప్లయిచేయటం ద్వారా ఈ కార్యక్రమంలో పాల్గొన్నాయి. ఇజ్రాయల్‌కు ఫ్రాన్సు సహాయమందించగా, భారతదేశానికి కెనడా సహాయపడింది. కాని 1960లో అణురియాక్టర్ల సంబంధిత విజ్ఞాన వ్యాప్తిపై అదుపు లేకుండా పోయిందని ఐక్యరాజ్యసమితి అసంతృప్తిని వ్యక్త పరిచింది. ముస్ముందు అణు విజ్ఞాన వ్యాప్తి నియంత్రించాల్సిందిగా విజ్ఞప్తి కూడా చేసింది. అణ్వస్త్ర విస్తరణ నిరోధక సంధిగా పేరుగాంచిన NPT అణ్వస్త్ర విజ్ఞానం కలదేశాలు అణ్వస్త్ర రహిత దేశాలకు విజ్ఞానం బదిలీ చేయటాన్ని నిషేధిస్తూ తద్వారా కొత్త దేశాల అణ్వాయుధాలు తయారు చేయకుండా చూడటానికి ఉద్దేశింపబడింది. ఈ సంధి లక్ష్యం విపక్షతతో కూడినదన్న విమర్శలు కూడా వచ్చాయి. అణ్వస్త్ర విస్త్రణ నిరోధక సంధి 1970 లో అమలులోకి వచ్చింది. కాని ఇది ప్రపంచ దేశాలమధ్య అణ్వస్త్ర విస్తరణను ఏమాత్రం అదుపుచేయలేక పోయింది. దక్షిణ ఆఫ్రికా, ఇజ్రాయల్, భారత్, పాకిస్తాన్‌లతో పాటు అర్జెంటైనా, ఆస్ట్రియా, బెల్జియం, బ్రెజిల్, కెనడా, ఈజిప్ట్, ఫిన్లాండ్, జర్మనీ, ఇటలీ, ఇరాన్, ఇరాఖ్, జపాను, మెక్సికో, నెదర్లాండ్స్, నార్వే, పోలెండ్, పోర్చుగల్, రుమేనియా, ఉత్తర, దక్షిణ కొరియాలు, స్పెయిన్, స్వీడన్, స్విట్జర్లాండ్, పూర్వపు యుగోస్లోవియాలు బాగా వృద్ధి చెందిన అణ్వాయుధ సాంకేతిక విజ్ఞానాన్ని కలిగి ఉన్నాయి. చెకోస్లొవేకియా, సోవియట్ యూనియన్ నుండి విడిపోయిన దేశాలు, ఆస్ట్రియాల నుండి మరో విధమైన ప్రమాదం పొంచి ఉంది. భద్రతా సంఘం ఏర్పాటు తగినంతగా అభివృద్ధి చెందనందున, సాంకేతిక పరిజ్ఞానపు పరిమితులవల్ల, ఏదైనా ఊహించని ప్రమాదకరమైన అణుశక్తి ఫలితాలను ప్రపంచం చవిచూడాల్సి రావచ్చు. అణ్వస్త్ర విస్తరణ నిరోధక సంధివల్ల చాలా దేశాలు రహస్య మార్గాల ద్వారా అణ్వాయుధాలను సంపాదించి అణ్వస్త్ర దేశాలుగా మార ప్రయత్నిస్తున్నాయి. ఉదాహరణకు పాకిస్థాన్ యురేనియం శుద్ధి చేయటానికి అవసరమైన ప్లాంటుకు కావలసిన ప్రధాన భాగాలను రహస్యంగా సమకూర్చుకోవడం గమనించదగ్గ విషయం. ప్రపంచ యుద్ధకాలంలో ఆయుధాల, ఆతదనంతర కాలంలో అణ్వస్త్ర విస్తరణను NPT నిరోధించలేక పోవటమన్నది ప్రపంచ సభ్య సమాజం ముందున్న ప్రధానమైన అపరిష్కృత సమస్య.

ప్రపంచ దేశాలు అణ్వాయుధాలను సంపాదించుకోవటం వల్ల ఎదురైన సమస్యతోపాటు, సోవియట్ యూనియన్ ఉన్నప్పుడు, విచ్ఛిన్న మయ్యాక వర్టికల్‌గా అణ్వస్త్ర వ్యాప్తి జరుగుతునే ఉంది. ఇది ప్రపంచం ఎదుర్కొంటున్న మరో సమస్య. అగ్రదేశాలు అణ్వాయుధ రంగంలో చేపట్టిన పరిశోధన, అభివృద్ధి ప్రయత్నాల ఫలితంగా క్షిపణుల (Missile) సాంకేతిక పరిజ్ఞానంలో అనూహ్యమైన ప్రగతి సాధించారు. పర్యవసానంలో దేశాల వ్యూహాత్మక ఆలోచనలు ఇతోధిక మార్పులను గురయ్యాయి.

BRAOU

బాలిస్టిక్ క్షిపణులు ప్రయోగ కేంద్రాల నుండి పేల్చిన తరువాత, రాకెట్లచే నెట్టబడుతూ తమ నిర్దేశిత లక్ష్యం వైపు సాగటానికి కావలసిన వేగాన్ని పుంజుకుంటూ లక్ష్యం వైపుకు పయనిస్తాయి. క్రూయిజ్ క్షిపణులు నిరంతరం జెట్ ఇంజన్ల ద్వారా నెట్టబడుతూ లక్ష్యం వైపు పయనిస్తాయి. అనేక సందర్భాలలో క్షిపణుల గైడెన్స్ విధానం ఖచ్చితమైనదిగా లేకపోవటంవల్ల అనేక ఆధునిక క్షిపణులు పరమాణు వార్‌హెడ్స్‌ను చేరవేస్తుంటాయి. స్వల్ప దూరపు క్షిపణులు సాంప్రదాయక, అణ్వాయుధ వార్‌హెడ్స్‌ను కలిగి ఉంటాయి. సోవియట్ క్రూయిజ్ క్షిపణులు ప్రధానంగా టాక్టికల్ ఆంటీషిప్ యూజ్‌కొరకు రూపొందాయి. బాలిస్టిక్ మిస్సైల్స్ అనేవి భూమిపై ప్రయోగించేవి, సముద్రం నుంచి ప్రయోగించేవి అన్న రెండు రకాలు ఉన్నాయి. 600 3500 కి.మీ. దూరాన్ని చేరుకోగల శక్తి ఖండాంతర క్షిపణులకు (ICBM) ఉంది. సోవియట్ రష్యా స్పుత్నిక్‌ను ప్రయోగించటంతో, అమెరికా తన క్షిపణుల సాంకేతిక రంగంలో అనూహ్యమైన ప్రగతిని, ఫలితాలను సాధించి, అత్యంత శక్తివంతమైన ఆయుధాలను, వాటిని పంపే వాహక నౌకలను రూపొందించుకొంది. ఈ విధంగా ఆవిష్కరించిన ఆయుధాలను 1988 లో ఇంగ్లండ్, ఇటలీ, టర్కీలకు పంపింది. ఈ విషయంలో గ్రీస్, టర్కీల శాంతి ఉద్యమ కార్యకర్తల నుండి తీవ్ర ప్రతిఘటన ఎదురైంది. క్షిపణుల ప్రవేశంతో అనేక రాజకీయ సమస్యలు తల ఎత్తాయి. ఖండాంతర క్షిపణుల కార్యక్రమం మరింత వేగిరమయింది. సోవియట్ రష్యా ద్విగుణీకృతమైన పట్టుదలతో క్షిపణుల కార్యక్రమాన్ని చేపట్టినప్పటికీ, క్షిపణుల సాంకేతిక పరిజ్ఞానపు పరిశోధనలు, ప్రయోగాలలో వివిధములైన సోవియట్ రష్యా క్షిపణుల లక్ష్యం పరిమితమైన దైనందున అమెరికాను చేరుకోవాలంటే ఉత్తర ధృవం నుంచి ప్రయోగించవలసి వచ్చింది. ఆర్కిటిక్ ప్రాంతంలోని ప్రతికూల వాతావరణ పరిస్థితులవల్ల లిక్విడ్ ప్రొపెలెంట్స్ తరచుగా గడ్డ కట్టటం, లోహస్థబ్దత, ల్యూబ్రికేటింగ్ భాగాలు సరిగా పనిచేయకపోవడమనే పరిమితులవల్ల క్షిపణులు సక్రమంగా పనిచేయ లేక పోయాయి. సాంకేతిక వైఫల్యాలు, అమెరికాతో నిరంతర పోటీ, ప్రచ్ఛన్న యుద్ధ సంక్షోభాలు, క్యూబాలో SS4; IRBMలను ప్రవేశపెట్టుటకు ప్రోత్సహించి తద్వారా 1962 క్యూబా క్షిపణుల సంక్షోభం తీవ్రంకావడానికి దోహదపడ్డాయి. టైటన్ II అనే 100 అడుగుల పొడవుగలిగి 9000 మైళ్ళ లక్ష్యాన్ని ఛేదించగల అతిపెద్ద బాలిస్టిక్ మిస్సైల్‌ను అమెరికా ప్రయోగించిన వాటిలో ప్రముఖంగా పేర్కొనవచ్చు. దీంతో ఒక వార్‌హెడ్‌ను మాత్రమే విడుదల చేయవచ్చు. ప్రస్తుతం ఖండాంతర క్షిపణి ఉత్తర అమెరికా నుండి చేరుకోవడానికి పర్యవసానంగా ప్రభావాలు కలిగించటానికి పట్టే సమయం కేవలం 35 నిమషాలు మాత్రమే. 1960 -1970 ప్రాంతాలలో కొనసాగిన ఆయుధపోటీ పర్యవసానంలో అధిక సంఖ్యలో వార్‌హెడ్‌లు గల ABMలు అభివృద్ధి చెందాయి. అగ్రరాజ్యాలు రూపొందించిన ఈ ABMలను అత్యధిక ఎత్తులో పయనించే రాకెట్లను నిరోధించగల శక్తి కలిగి ఉన్నాయి. వాటికి అమెరికా స్పార్టన్, స్ప్రింట్‌లని, సోవియట్ రష్యా గాలోష్, గాజిలి అనే పేర్లను పెట్టాయి. సాల్ట్ I (SALT I) ఒప్పందం అగ్రరాజ్యాలు రెండూ చెరి ఒక ABMల కేంద్రాలను కల్గిఉండటాన్నే అనుమతించింది. SALT I ఈ ABM వ్యవస్థ వ్యాప్తిని నిలిపివేసినప్పటికీ, ఈ రంగంలో జరిగిన [illegible] అభివృద్ధి కార్యక్రమాల ఫలితంగా మరింత సాంకేతిక పరిజ్ఞానానికి నిలయమైన ICBMలు ఉత్పత్తి చేయబడ్డాయి. అణుసాధనాల కంటే తేలికైన థర్మో న్యూక్లియర్ వార్ హెడ్స్‌ను ICMలలో ప్రవేశపెట్టారు. సోవియట్ యూనియన్ తన రాకెట్లలో బరువైన ఆయుధాలను పంపటంలో విజయం సాధించటంతో, ప్రతి బాలిస్టిక్ మిస్సైల్‌లో మల్టిపుల్ వార్ హెడ్స్ ఉండే విధంగా కొత్త డిజైన్లకు రూపకల్పన జరిగింది. కొత్త

సాంకేతిక పరిజ్ఞానం వల్ల మల్టిపుల్ రీ ఎంట్రీ వెహికల్స్ (MRV) తయారీ సాధ్యమైంది. అనేక వార్ హెడ్స్ ఉండటంవల్ల ఆయుధాల వినాశన కరశక్తి ఇతోధికగా వృద్ధి చెందింది. దీని తరువాత అమెరికా MRV సాంకేతిక పరిజ్ఞానాన్ని MIRVల (Multiple Independently Targeted Reentry vehicles) తయారీకి, వినియోగానికి ఉపయోగించింది. ఈ విధంగా అమెరికా, రష్యాలు క్షిపణి సాంకేతిక పరిజ్ఞానాన్ని సాధించటం, ఆయుధపోటీకి దారితీసి అత్యంత శక్తివంతమైన అధునాతన ఆయుధాల ఉత్పత్తికి ఉద్యమించాయి.

అణ్వాయుధాల తయారీ అనేక బిలియన్ల డాలర్ల ఖర్చుతో కూడుకొన్న కార్యక్రమం. అణుయుద్ధంలో గెలుపు ఓటముల ప్రసక్తి ఉండదు. అణ్వాయుధాలు సమకూర్చుకొనే ప్రధాన లక్ష్యం భద్రత యన్న విషయం విస్మరించ వీలులేదు. కాని అణ్వాయుధాల ఉత్పత్తిలో సాధించిన అనూహ్య ప్రగతి భద్రత భావాన్ని ఒక భ్రమగా తేల్చి చెప్పింది. అణ్వాయుధాల అభివృద్ధిలోని ఆరంభ దశలో శత్రుదేశపు పట్టణాలను, వనరులను సమూలంగా నాశనం చేయుటమే లక్ష్యంగా ఉండేది. రష్యా కూడా ఇటువంటి శక్తిని సంపాదించటంతో ప్రస్తుతం "పరస్పరం నాశనం చేసుకోగలగటం" (Mutually Assured Destruction (MAD)) సరికొత్త లక్ష్యంగా మారింది. ఈ రంగంలో చేపట్టిన పరిశోధన - అభివృద్ధి వ్యూహాలవల్ల శత్రుదేశాలలో ధన, ప్రాణ నష్టాలపై దృష్టిని కేంద్రీకరించటానికి బదులుగా, శతృదేశపు సైనిక స్థావరాలను, అణ్వాయుధాలను నాశనం చేయటం ప్రధాన లక్ష్యంగా మారింది. దీనిని "ప్రతిశక్తి విధానం" ( Counterforce) గా పేర్కొంటున్నారు. ఈ వ్యూహంలో దాడి ఖచ్చితంగాను, సత్వరంగా ఉండటమేగాక అత్యంత జటిలమైన శత్రు దేశాల శిబిరాలను నాశనం చేయటం ప్రధాన లక్ష్యం. ప్రతిశక్తి సిద్ధాంతం చివరకు "మొదటిదెబ్బ" (First Strike) సిద్ధాంత ఆవిర్భావానికి దారి తీసింది. కాని ఈ వ్యూహాలేవి దేశాలకు భద్రత సమకూర్చేవిగా లేవని గమనించాలి. ఇందుకు కారణం అణ్వాయుధాలతో యుద్ధం మొత్తం ప్రపంచంపై ప్రభావం చూపడమే. ప్రమాదవశాత్తు జరిగే అణుయుద్ధాలకు తోడుగా, అణ్వాయుధాలను పర్యవేక్షించే సైనిక అధికారులకులంచమివ్వడం ద్వారా అణ్వాయుధాలను చేరవేస్తున్న విమానాలు ప్రమాదాలకు గురిచేయటం వల్ల, క్షిపణి ఇంధనం విస్ఫోటనం చెందటం లాంటి అనేక ఇతర ప్రమాదాలు సంభవించే అవకాశాలు లేకపోలేదు. అణ్వాయుధాల ఫలితంగా వచ్చే అణుధార్మిక శక్తి శతృదేశాల సరిహద్దులోపలనేగాక, దానికి ఆవలగల ఇతర దేశాలపై హానికరమైన ఫలితాలను కలుగచేస్తుంది. దూర ప్రాంతాల రక్షణ విషయంలో చైనా, జపాన్, కెనడా, పాశ్చాత్య యూరోపు, భూగోళపు దక్షిణ ప్రాంతాలు కూడా అణుధార్మిక శక్తి ప్రభావాలకు గురయ్యే ప్రమాదం ఉంది. అణ్వస్త్ర యుద్ధం తటస్థదేశాలకు జోక్య రహిత దేశాలకు కూడా విస్తరిస్తుంది. అణుధార్మిక పదార్థాల ప్రభావంవల్ల పర్యావరణం, ఓజోన్, (Ozone) తీవ్ర ప్రభావానికి గురౌతాయి. ఓజోన్ పొరదెబ్బ తినటంవల్ల మానవాళి అనేక రుగ్మతల పాలయ్యే అవకాశం ఉంది. అణుధార్మికత వల్ల పంటలతీరు తెన్నులు దెబ్బతినటం వల్ల ఆహార పదార్థాల ఉత్పత్తులలో తగ్గుదల ఏర్పడవచ్చు. కరువు కాటకాల ఫలితంగా కంటే వాస్తవ అణుయుద్ధంవల్ల మరణించే వారి సంఖ్య రెట్టింపుగా ఉంటుంది.

BRAOU

అణ్వాయుధాల ఉత్పత్తి పర్యవసానంగా అంతర్జాతీయ సంబంధాలలో చోటుచేసుకొన్న ప్రధాన మార్పు శాంతి ఉద్యమాల వికాసమని చెప్పవచ్చు. ప్రమాద భరితమైన అణ్వాయుధాలు, ప్రచ్ఛన్న యుద్ధ కాలపు ఉద్రిక్తతలు అనేక యూరోపియన్ దేశాలను శాంతి ఉద్యమాలను గురించి ఆలోచించేటట్లు చేశాయి. అణు యుద్ధమే సంభవిస్తే అత్యంత ప్రభావానికి గురయ్యే యూరోప్ ప్రాంతం

ప్రచ్ఛన్న యుద్ధ ఉద్రిక్తతలను తగ్గించటం పట్ల ప్రత్యేక మైన శ్రద్ధ కనబరచసాగింది. అగ్రరాజ్యాల మధ్య కీలక అణ్వాయుధాల పరిమితి ఒప్పందం (SALT I) అమోదించ బడటంతో అంతర్జాతీయ రాజకీయరంగంలో అగ్రరాజ్యాల మధ్య సయోధ్యదశ ఆరంభమైనదనవచ్చు. 1970 దశకం మధ్య వరకు ప్రాక్ పశ్చిమ కూటాలు, యూరోపుకు చెందిన తటస్థ దేశాలు, అలీన దేశాలు కెనడా, నార్త్ అమెరికాల మధ్య CSCE ఒప్పందం కుదిరాక సయోధ్య వాతావరణం ఏర్పడింది. అణ్వాయుధాల ఆవిర్భావంతో అంకురించిన 40 సంవత్సరాల ప్రచ్ఛన్న యుద్ధపు ఉద్రిక్తతలు 1990 లలో యూరోపు ఖండంలో అనూహ్యమైన మార్పులకు దారితీశాయి.

అణ్వాయుధాలు, అనేక సాంప్రదాయ భావాలను, సిద్ధాంతాలను కూడా పనికిరానివిగా చేశాయి. అధికారాన్ని సంతరించుకోవటం కోసం పరాయి దేశాల భూభాగాలను ఆక్రమించుకోవటం, వాటిని తటస్థ రాజ్యాలుగా వినియోగించుకోవటం మొదలైన పాతకాలపు ఆలోచనలు అణ్వాయుధాల ఆవిర్భావంతో అర్థరహితమైయ్యాయి. అణుయుగానికి పూర్వం జరిగిన యుద్ధాలలో గెలుపు ఓటములు యుద్ధ రంగంలో తేల్చుకునేవారు. తమ సైన్యాలను తాము నాశనం చేసుకోకుండా, శతృదేశ జనాభాను, ఆర్థిక వ్యవస్థను, భూభాగాన్ని నాశనం చేయడం సాధ్యమయ్యేదికాదు. అణ్వాయుధాల యుగంలో ఒక వేళ అణుయుద్ధమే సంభవిస్తే వివిధ అణ్వాయుధాల ప్రయోగంతో శతృవును సమూలంగా నిర్మూలించవచ్చు. యుద్ధ సంబంధమైన నిబంధనలు కూడా చాలా మార్పు చేర్పులకు గురయ్యాయి. అణ్వాయుధాలు శతృదేశాల మధ్య దూరాన్ని తగ్గించాయి. రాకెట్ పరిజ్ఞానం వల్ల రక్షణకోసం చేపట్టే చర్యలు, ప్రతి చర్యల మధ్య సమయం కూడా బహుస్వల్పంగా ఉంటుంది. అణ్వాయుధాల ప్రస్తుతయుగంలో, దేశాలు శాంతి కాలంలోనే యుద్ధానికి సిద్ధం గావాలన్న భావనకు కొత్త దృక్కోణం ఏర్పడింది. ఈ రోజుల్లో అణ్వాయుధాలుగల దేశాలు, రహస్యంగా అణ్వాయుధాలు సంపాదించుకొన్న దేశాలు, అప్రకటిత అణ్వాయుధ రాజ్యాలు, అణ్వాయుధాలు తయారు చేసుకోవటానికి సంసిద్ధంగా ఉన్న దేశాలు భద్రత పేరిట పెద్ద మొత్తాలను పరిశోధన, అభివృద్ధి పథకాలపై వ్యయం చేస్తున్నాయి. శాంతికోసం ఆయుధ నియంత్రణ అవసరమంటూ, భద్రత పేరిట ఆయుధ పోటీని ప్రోత్సహిస్తున్నాయి. అగ్రరాజ్యాలకు ఎంతో అనుభవమున్నప్పటికీ, మరే ఇతర అణ్వాయుధాల రాజ్యాలు ఆయుధాలను మరింత మెరుగు పరచేటందుకు చేసే పరిశోధనా ప్రయత్నాలను నిలుపుచేయుటం పట్ల శ్రద్ధ వహించటం లేదు.

BRAOU

అణ్వాయుధాల విస్తరణం; సైనిక కూటాలను, ఆదర్శ ప్రేరితమైన విధేయతల పటిష్టతను సడలించిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పాశ్చాత్య యూరోపులో సమగ్ర నాటో కమాండ్‌కు, ఫ్రాన్సు అణ్వాయుధ రాజ్యంగా మారిన తరువాత తన మద్దతును ఇవ్వటం లేదు. అగ్రరాజ్యాల ద్వైపాక్షిక ఆయుధ నియంత్రణ చర్చల కాలంలో ప్రాక్ పశ్చిమ సామతౌల్యతకు ఫ్రాన్సు, బ్రిటన్‌ల అణ్వాయుధాలు ఒక సమస్యగా పరిణమించాయి. 1964 నుండి అణ్వాయుధ సాంకేతిక పరిజ్ఞానం పై చైనా పట్టు సాధించటంతో, రష్యా చైనాల మధ్య శాశ్విత విభేదాలు చోటు చేసుకొన్నాయి. అణ్వాయుధాల ఫలితంగా ఆవిర్భవించిన ప్రచ్ఛన్న యుద్ధ తీవ్రతలే చివరకు సోవియట్ యూనియన్ విచ్ఛిన్నతకు దారి తీశాయని భావించే విశ్లేషకులు ఉన్నారు. యూరోపు ఖండంలో ప్రచ్ఛన్న యుద్ధం అంతమవటంతో "వార్సా ఒప్పందం" చరిత్ర పుటల్లో కలిసిపోయింది. ప్రస్తుతం సైనిక కూటాలు తమ పూర్వపు ప్రాధాన్యతలను కోల్పోవటంతో, ఆర్థికకూటాలు మరోసారి తమ ప్రాధాన్యతను

నిరూపించుకొంటున్నాయి. ప్రస్తుత అంతర్జాతీయ రాజకీయాలలో నాటో కంటే EEC; NAGTA అధిక ప్రాధాన్యతను సంతరించుకొని ఉన్నాయని నిస్సందేహంగా చెప్పవచ్చు.

అణ్వాయుధాలు అధికారం భావనపైననే తీవ్రమైన ప్రభావాన్ని కలుగచేస్తున్నాయి. అణ్వాయుధాలు ఒక దేశపు శక్తిని నిర్ణయించటానికి తోడ్పడుతున్న ముఖ్యాంశమైనందున, అవి లేని దేశాల శక్తి నిర్ణయం చాలా సులభమైంది.

వినాశకారియైన శక్తి, నియంత్రణ పర్యవేక్షణ శక్తిగా పనికిరాదన్న విషయాన్ని గ్రహించాల్సి ఉంది. అణ్వాయుధాలే పూర్వపు సోవియట్ యూనియన్‌ను, అమెరికాలను ప్రమాదాలకు దగ్గర చేశాయి. హిరోషిమా, నాగసాకిలలో అణ్వాయుధాలను ఉపయోగించిన అనుభవము ఉన్న అమెరికా, కొరియా, వియత్నాం సంక్షోభాలలో అణ్వాయుధాలను ఉపయోగించలేక పోయింది. క్యూబా సంక్షోభంలో సోవియట్ యూనియన్ తన మిస్సైల్స్‌ను ఉపసంహరించుకోవాల్సి వచ్చింది. అగ్రరాజ్యాలకు అణ్వస్త్ర పాటవం ఉన్నప్పటికీ అంతర్జాతీయ సంబంధాలను తమకు అనుకూలమైన రీతిలో నడుపుకోలేక పోయాయన్న విషయాన్ని గమనించాల్సి ఉంది. అమెరికా అగ్రరాజ్యమే అయినప్పటికీ 1970 లో ఇరాన్‌లో బందీలుగా ఉన్న తన దౌత్య ఉద్యోగులను విడుదలచేయించుకోలేక పోయింది. అణ్వాయుధాలు సోవియట్ యూనియన్‌ను విచ్ఛిన్నం నుండి రక్షింపలేక పోయాయి. అదే విధంగా తూర్పు యూరోపు రాజ్యాధినేతలను, ప్రభుత్వాలను పతనం నుండి రక్షించలేక పోయాయి. 1960 సంవత్సరం వరకు అణ్వస్త్రాలుగల దేశాలు తిరుగులేని అధికారాలను చెలాయించినప్పటికీ, తదనంతరం సాంకేతిక పరిజ్ఞానంలో వచ్చిన సత్వర మార్పులవల్ల అణ్వాయుధాలు ఉపయోగానికి వీలులేనివిగా మారాయి.

BRAOU

శాస్త్రీయ పరిశోధనలు మానవాళికి శాశ్వత ప్రయోజనాలను, ప్రగతిని లభ్యం చేస్తాయన్న ప్రాథమిక భావంతో మనం ఈ భాగాన్ని ప్రారంభించాం. కాని పైన చేసిన విశ్లేషణల పర్యవసానంగా రెండవ ప్రపంచ యుద్ధానంతరం శాస్త్ర, సాంకేతిక రంగాలలో సాధించిన ప్రగతి మానవాళికి మేలు చేసే కంటె, కీడుచేసే వైపు పయనిస్తున్నదన్న అభిప్రాయం బలపడుతున్నది. అణ్వాయుధాల వల్ల సంభవించగల ప్రమాదాల గూర్చిన విషయాన్ని శాస్త్రవేత్తల సమాజమే ముందుగా గుర్తించింది. ఐతే ఆధునిక సమాజం వారిని నిస్సహాయ ప్రేక్షకులుగా చేసిందనవచ్చు. శాస్త్ర విజ్ఞాన ప్రగతికి రాజకీయ పోషకత్వం ఆవశ్యకమన్న విషయం నిర్వివాదాంశం. రాజ్యాల, ప్రభుత్వాల అంగబలం, అర్థబలం లేకుండా 20వ శతాబ్ద ఉత్తర భాగంలో జరిగిన అత్యంత వ్యయ ప్రయాసలతో కూడిన శాస్త్రీయ పరిశోధనల గురించి మనం ఆలోచించలేం. ప్రచ్ఛన్న యుద్ధం, ప్రచ్ఛన్న యుద్ధానంతర కాలంలోను సాంకేతిక విజ్ఞానాన్ని జాతీయ భద్రతా అవసరాలకు అనుగుణంగా వినియోగించటం జరిగింది. గత 40 సంవత్సరాల నుండి అణ్వస్త్ర సంబంధమైన పరిశోధనలు ప్రయోగాలు విస్తృతంగా వ్యాప్తి చెందాయి. వెర్టికల్ హారిజంటల్ విస్తరణలవల్ల అనేకములైన ప్రాంతీయమైన శక్తియుత రాజ్యాలు ఆవిర్భవించటానికి దోహదం చేసినందున అణ్వస్త్ర విస్తరణ నివారణ అనేది ఇటీవలి కాలంలో అంతర్జాతీయ సంబంధాలలో ప్రాధాన్యతను సంతరించుకొన్నది. అందువల్ల భారతదేశం వంటి దేశాలు NPT అణ్వస్త్ర విస్తరణ నిరోధక సంధిపై సంతకం చేయకుండా తమ స్వాతంత్ర్యం, సార్వభౌమత్వాల అస్తిత్వాన్ని ప్రదర్శించాయి. ఒక్క మాటలో చెప్పాలంటే, అణ్వాయుధాలే అగ్రరాజ్యాలను నిరాయుధీకరణను గురించి తీవ్రంగా ఆలోచింపచేశాయనటం అతిశయోక్తికాదు. కాని వాస్తవంలో అణ్వాయుధాల విష

యంలో నిరాయుధీకరణం సాధ్యపడుతుంది. అణ్వస్త్రాల అపరిమిత వినాశకర శక్తి, ప్రపంచం తన్ను తాను చూసుకొని తలవంచుకొనేటట్లు జరిగే పరిస్థితికి చేరువగా చేర్చింది. శాశ్వత వినాశనానికి చరమగీతం పాడాలంటే అంతర్జాతీయ సమాజం శాంతియుత సహజీవనాన్ని శాశ్వత జీవన విధానంగా ఎంపిక చేసుకోవాలి. అంతర్జాతీయ రాజకీయాలు, ప్రాచీన రాజకీయాల దశనుండి రాజకీయ ఆర్థిక శక్తిగా రూపాంతరం చెందాయి. ఈ రోజు అంతర్జాతీయ రాజకీయాలలో ఆయుధశక్తి కంటే ఆర్థిక శక్తి ఆధిక్యతగల అంశంగా రూపుదిద్దుకొంటున్నది. ఐతే ఇటువంటి మార్పుచోటు చేసుకోవటానికి అణ్వాయుధాలు ఎంతవరకు దోహదం చేశాయన్నది మరవరాని విషయం.

— డా. వి. యోగజ్యోత్స్న

## 14.12 చదువదగిన పుస్తకాలు

H.J. Morgenthau : **Politics Among Nations**

Hedley Bull : **The Control of the Arms Race**

Hedley Bull : **The Anarchical Society**

## 14.13 నమూనా పరీక్షా ప్రశ్నలు

**I. కింది ప్రశ్నలకు వ్యాసరూపంలో సమాధానాలు రాయండి.**

1. "ఆధునిక యుగంలో విజ్ఞాన శాస్త్రాల ప్రగతి అణ్వాయుధాల నిర్మాణానికి దోహదం చేసింది" వ్యాఖ్యానింపుము.
2. వివిధ దేశాలు అణ్వాయుధాలను ఎల సమకూర్చుకొంటాయి.
3. అణ్వాయుధాల వ్యాప్తి పరిణామాలను చర్చింపుము.

BRAOU

---

# భాగం-15 : ప్రస్తుత అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ

విషయ క్రమం


15.1 లక్ష్యాలు

15.2 పరిచయం

15.3 ప్రస్తుత ఆర్థిక వ్యవస్థ - స్వరూప స్వభావాలు

15.4 బ్రెట్టాన్ ఉడ్స్ వ్యవస్థ

15.5 బ్రెట్టాన్ ఉడ్స్ వ్యవస్థ - మూడో ప్రపంచ దేశాలు

15.6 అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ - మూడో ప్రపంచ దేశాలు

15.7 నూతన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ ఆవశ్యకత

15.8 నూతన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ

15.9 నూతన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ ఏర్పాటు ప్రయత్నాలు

15.10 చదువదగిన పుస్తకాలు

15.11 నమూనా పరీక్షా ప్రశ్నలు


BRAOU

## 15.1 లక్ష్యాలు

ఈ భాగాన్ని చదివాక మీరు,

- రెండో ప్రపంచ యుద్ధానికి ముందు, తరువాత ఏర్పడిన ప్రపంచ ఆర్థిక వ్యవస్థను,
- నూతన ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఆవశ్యకతను,
- అందుకు జరిగిన ప్రయత్నాలను బాగా వివరించగలుగుతారు.

## 15.2 పరిచయం

నూతన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ ఇంకా తన ఉనికిని ఏర్పరచుకోలేదు. ప్రస్తుతం అది ఒక డిమాండుగా, ఒక పథకంగా మాత్రమే ఉంది. నూతన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థను అర్థం చేసుకోవాలంటే అసలు దాని ఆవశ్యకత ఎందుకు ఏర్పడిందో తెలుసుకోవాలి. పాత అంతర్జాతీయ వ్యవస్థలోని రాజకీయ వలస విధానం అంతమై పోయి, కొత్తగా స్వతంత్ర రాజ్యాలు ఆవిర్భవించి,

అంతర్జాతీయ రాజకీయ సమాజంలో సమానవత్వం పొందినప్పటికీ, కొత్త వ్యవస్థ కూడా పాత అంతర్జాతీయ ఆర్థిక విధాన పరిధిలోనే మనుగడ సాగిస్తున్నది. ప్రత్యక్షంగాను, పరోక్షంగాను కొత్త దేశాల ఆర్థిక వ్యవస్థలను, పారిశ్రామికీకరణ చెందిన రాజ్యాలు తమ అదుపులో ఉంచుకొంటున్నాయి. కొత్త అంతర్జాతీయ వ్యవస్థను కోరుతున్న దేశాలు ఆర్థిక సంబంధాలలో సమానత్వం కోసం, ధనిక దేశాలపై ఆధారపడకుండా ఉండే నిమిత్తం కొత్త ఆర్థిక వ్యవస్థ రూపొందాలని కోరుకొంటున్నాయి.

## 15.3 ప్రస్తుత ఆర్థిక వ్యవస్థ స్వరూప స్వభావాలు

ప్రస్తుత అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ రెండవ ప్రపంచ యుద్ధం ముగిసిన తరువాత రూపొందింది. 1929 లో వచ్చిన గొప్ప ఆర్థిక మాంద్యం (Great Depression) లో ప్రస్ఫుటమైన నాటి ఆర్థిక వ్యవస్థ లోపాలను సవరించటానికే రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో మార్పులు వచ్చాయి. 1929 లో ఒక్క సోవియట్ యూనియన్ తప్ప ప్రపంచంలోని అన్ని దేశాలు ఆర్థిక మాంద్యానికి గురి అయ్యాయి.

ఆర్థిక మాంద్యం వల్ల ఫ్యాక్టరీలు మూత పడ్డాయి. వందల, వేల సంఖ్యలో కార్మికులు ఉపాధిని కోల్పోయారు. ప్రతిదేశం, సరకుల కున్న పరిమిత గిరాకీని కాపాడుకోవటానికి ప్రయత్నం చేసింది. అందులో భాగంగా అన్ని దేశాలు దిగుమతులపై ఆంక్షలను తీవ్ర తరం చేశాయి. దిగుమతులపై కోతలు విధించటం, సుంకాలను పెంచటం, దిగుమతులకు కావలసిన విదేశీ మారక ద్రవ్యాన్ని మంజూరు చేయకపోవటం, లైసెన్సు ఉన్నవారికే దిగుమతులు చేసుకొనే సౌకర్యం కల్పించటం వంటి పద్ధతుల ద్వారా దిగుమతులపై ప్రభుత్వాలు ఆంక్షలు విధించాయి. ఆర్థిక మాంద్యం వచ్చినప్పుడు, సరకుల అమ్మకాలను పెంచటం, సంక్షోభం నుండి బయట పడటానికి ఎంతైనా అవసరం. సరకుల అమ్మకాలు పెరిగినప్పుడే లాభాలు చేకూరి ఫ్యాక్టరీలు ఉత్పత్తులను కొనసాగించగలుగుతాయి. కనుక ప్రతిదేశం ఆంతరంగిక మార్కెట్లలో విదేశీ పోటీని నివారిస్తూ, ఎగుమతులను అధికం చేసే ప్రయత్నంచేసింది. అందులో భాగంగా చాలా దేశాలు కరెన్సీ విలువను తగ్గించాయి. ఎగుమతులను పెంపొందించటానికి ద్వైపాక్షిక ఒప్పందాలు చేసుకొన్నాయి. ఆ విధంగా ఎగుమతులు పెంపొందించుకోవటానికి దేశాలమధ్య తీవ్రమైన పోటీ తల ఎత్తింది. ఈ పోటీయే రెండవ ప్రపంచ యుద్ధానికి దారి తీసింది. ఆర్థిక మాంద్యం తలఎత్తక ముందుకు రాజ్యం ఆర్థిక కార్యకలాపాల్లో జోక్యం చేసుకో గూడదన్న లైజాఫేర్ (Laissez Faire) దృక్పథం బహుళ వ్యాప్తిలో ఉండేది. ఈ దృక్పథాన్ని అనుసరించి మార్కెటు ఆర్థిక వ్యవస్థను నియంత్రిస్తుంది, నిర్దేశిస్తుంది. రాజ్యం జోక్యం చేసుకొంటే మార్కెటు ప్రక్రియలకు అంతరాయం కలిగి ఆర్థిక వికాసానికి ఆటంకం కలుగుతుంది. అంతర్జాతీయ ఆర్థిక వ్యవహారాలకు సంబంధించి ఇలాంటి అవగాహనయే ఆచరణలో ఉండేది.

ఆర్థిక మాంద్యం మూలంగా ఆర్థిక రంగంలో రాజ్యం జోక్యం చేసుకోవటం అవసరమైంది. ప్రజలకు సరకులను సరఫరా చేయుటం, నిరుద్యోగులకు ఉపాధి కల్పించటం, ఆర్థిక ఉత్పత్తిని పెంపొందించటానికి ఆర్థిక కార్య కలాపాలను నియంత్రించటమేగాక, కొన్ని పరిశ్రమలను ప్రభుత్వ యాజమాన్యంలో నడపటం వంటి కార్యకలాపాలు, సంక్షోభ పరిస్థితులలో ప్రభుత్వాలకు అనివార్యమైంది. అందువల్ల చేకూరిన సత్ఫలితాల మూలంగా ఆర్థిక వ్యవహారాలను చక్కదిద్దటానికి ప్రభుత్వ ప్రమేయం ఉండాలన్న

ప్రతిపాదన ఆమోద యోగ్యమైంది. ఈ విధంగా 1929 లో వచ్చిన ఆర్థిక మాంద్యం, దాని ఫలితంగా రూపొందిన కొత్త ఆలోచనా సరళివల్ల దేశాలు కొన్ని విషయాలను గ్రహించాయి. అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ కూడా పెట్టుబడి దారీ విధానపు సూత్రాల ప్రకారమే నిర్మాణం కావాలని చాలా దేశాలు అంగీకరించాయి. అయితే ప్రతిదేశం అంతర్జాతీయ వ్యవస్థలో తన ఆర్థిక ప్రయోజనాలను కాపాడుకోవటానికి స్వార్థపూరిత ధోరణితో వ్యవహరిస్తే ప్రయోజనాలు నెరవేరయని గుర్తించాయి. ఇష్టం వచ్చినట్లుగా సుంకాలను పెంచటం, పోటాను పోటీగా కరెన్సీ విలువను తగ్గించటం, ద్వైపాక్షిక ఒప్పందాల ద్వారా స్వేచ్ఛా మార్కెటును పరిమితం చేయటం, దేశాల వైయక్తిక ప్రయోజనాలకు, సమిష్టి ప్రయోజనాలకు భంగకరమని దేశాలు గుర్తించాయి. అంతర్జాతీయ రంగంలో దేశాల మధ్య సమన్వయం ఉండవలసిన ఆవశ్యకతను, సహకారం పెంపొందవలసిన అవసరాన్ని ఆర్థిక మాంద్యం స్పష్టం చేసింది. ఆమేరకు అంతర్జాతీయ ఆర్థిక సమస్యలపై ప్రపంచ స్థాయిలో చర్చలు కొనసాగాయి. కాని రెండవ ప్రపంచ యుద్ధానికి ముందు ఉన్న పరిస్థితులలో చర్చలు విజయవంతంకాలేదు. రెండవ ప్రపంచ యుద్ధానికి ముందు ఏ రాజ్యానికి ప్రపంచ రాజకీయాలలో ఆధిక్యతలేదు. బలవత్తరమైన అమెరికా సంయుక్త రాష్ట్రాలు అంతర్జాతీయ రాజకీయాలకు దూరంగా ఉంది. అంతవరకు అంత ర్జాతీయ రాజకీయాలలో పెత్తనం వహించిన బ్రిటన్, ఫ్రాన్సులు, ఇటలీ, జర్మనీల నుండి గట్టి పోటీని ఎదుర్కొన్నాయి. అప్పటికే సోవియట్ యూనియన్ పట్ల పశ్చిమ యూరోపియన్ దేశాలకు అపనమ్మకం ఏర్పడింది. అలాంటి అరాచక పరిస్థితులలో దేశాలు ఒక అంగీకారానికి రాలేక పోయాయి.

## 15.4 బ్రెట్టాన్ ఉడ్స్ వ్యవస్థ

BRAOU

రెండవ ప్రపంచ యుద్ధం తరువాత పరిస్థితులు తారుమారయ్యాయి. ఆర్థికమాంద్యం వల్ల చితికి పోయిన బ్రిటన్, ఫ్రాన్సు, ఇటలీ, జర్మనీదేశాలు యుద్ధంవల్ల మరింతగా బలహీనపడిపోయాయి. వలసల విమోచనం ప్రారంభం కావటంతో ప్రపంచాధిపత్యాన్ని నిర్వహించగల సాధనాలను అవి కోల్పోయాయి. యుద్ధానంతరం ఆర్థిక పునర్నిర్మాణానికి, సోవియట్ రష్యానుండి తమను తాము రక్షించుకోవటానికి, యుద్ధకాలంలోనే సైనిక ఆర్థిక పరంగా బలమైన దేశంగా గుర్తింపు పొందిన అమెరికా సంయుక్త రాష్ట్రాల పంచన చేరాయి. ఆవిధంగా ప్రపంచ రాజకీయాలలో పెట్టుబడి దారీ విధానపు కూటమికి అమెరికా నాయకత్వం సంక్రమించింది. ఈనేపథ్యంలోనే ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు సంబంధించి ఒక ఒప్పందం కుదరటానికి అవకాశం కలిగింది. అంతర్జాతీయ ఆర్థిక సమస్యలను చర్చించి, 1929 తరహా ఆర్థిక మాంద్యాన్ని నివారించటానికి, 1944లో ఒక అంతర్జాతీయ సమావేశం జరిగింది.

అమెరికా సంయుక్త రాష్ట్రాలలోని న్యూహాంప్‌షైర్ రాష్ట్రంలో బ్రెట్టాన్ ఉడ్స్ ప్రాంతంలో జరిగిన సమావేశంలో 44 దేశాలు పాల్గొన్నాయి. ఈ సమావేశంలో రూపొందిన ఆర్థిక వ్యవస్థకు బ్రెట్టాన్ ఉడ్స్ ఆర్థిక వ్యవస్థగా వ్యవహరిస్తున్నారు. బ్రెట్టాన్ ఉడ్స్ సమావేశంలో పాల్గొన్న దేశాలు అంతర్జాతీయ స్థాయిలో ఆర్థిక ఘర్షణను నివారించగల ఆర్థిక వ్యవస్థను రూపొందించటం ప్రధాన లక్ష్యంగా ఎంచుకొన్నాయి. అందుకగాను స్థిరమైన మార్కెట్ రేట్లను, విత్త వ్యవస్థను, స్వేచ్ఛాయుత మార్కెట్ (Free Market) ఏర్పడాలని నిర్ణయించాయి. అనగా పెట్టుబడిదారీ విధాన దృక్పథమే బ్రెట్టాన్ ఉడ్స్ వ్యవస్థకు పునాది.

బ్రెట్టాన్ ఉడ్స్ వ్యవస్థలో అంతర్భాగంగా రెండు సంస్థలు ఏర్పడ్డాయి. అవి: (1) అంతర్జాతీయ ద్రవ్యనిధి (International Monetary Fund) (2) ప్రపంచ బ్యాంకు (World Bank). ద్రవ్యనిధి స్వేచ్ఛా వ్యాపారాన్ని పెంపొందించటానికి, విదేశీ మారకరేట్లలో స్థిరత్వాన్ని సాధించటానికి, అంతర్జాతీయ విత్త వ్యవహారాలలో ప్రపంచ దేశాల మధ్య సహకారాన్ని పెంపొందించటానికి రూపొందింది. అభివృద్ధి, పునర్నిర్మాణ కార్యక్రమాలకు సహాయ మందించటానికి ప్రపంచ బ్యాంకు ఏర్పడింది. అయితే వాణిజ్య సంబంధాలను నియంత్రించటానికి తలపెట్టిన అంతర్జాతీయ వాణిజ్య సంస్థను అమెరికా ఆమోదించనందున వ్యవస్థీకృతం కాలేక పోయింది. దాని స్థానంలో తాత్కాలిక ఏర్పాటుగా (General Agreement on Trade and Tariffs (GATT) వ్యవస్థ రూపొందింది. సుంకాల విధింపు విషయమై సంప్రదింపులకు అనుసరించవలసిన పద్ధతులు, ఆచరించాల్సిన సూత్రాలను గాట్ రూపకల్పన చేయడమేగాక సంప్రదింపులవల్ల ఏర్పడిన నిర్ణయాలను కూడా అమలు పరుస్తుంది.

ఈ విధంగా ద్వితీయ ప్రపంచ సంగ్రామానంతరం అమలులోనికి వచ్చిన బ్రెట్టాన్ ఉడ్స్ వ్యవస్థ పెట్టుబడిదారీ విధానపు దేశాల అనుభవం ఆధారంగా, వాటి అవసరాల పరిపూర్తికి, వాటి ఆలోచనలకు అనుగుణంగా రూపం సంతరించుకొంది. ఈ వ్యవస్థ నిర్మాణంలో, అప్పుడే వలసపాలన నుండి విమోచనం చెందుతూ ఉన్న మూడో ప్రపంచ దేశాల వెనకబాటు తనానికి మూలమైన సామ్రాజ్యవాదాన్ని బ్రెట్టాన్ ఉడ్స్ వ్యవస్థ గుర్తించనేలేదు. అభివృద్ధి చెందిన పారిశ్రామిక దేశాలకు, వెనుకబడిన మూడో ప్రపంచ దేశాలకు మధ్య నున్న అసమానతలను రూపుమాపటం, నయావలసవాద దోపిడీని నిర్మూలించటం బ్రెట్టాన్ ఉడ్స్ వ్యవస్థ లక్ష్యంకాదు. అసలు మూడో ప్రపంచ దేశాలకు బ్రెట్టాన్ ఉడ్స్ వ్యవస్థలో సమాన భాగస్వామ్యం లేదు. ద్రవ్యనిధి, ప్రపంచ బ్యాంకు, గాట్‌లపై అభివృద్ధి చెందిన దేశాలకే విస్తృత అధికారం ఉంది. బ్రెట్టాన్ ఉడ్స్ వ్యవస్థ ప్రకారం స్వేచ్ఛా మార్కెట్ విధానాలను పాటిస్తే, మూడో ప్రపంచ దేశాలు సత్వరంగా అభివృద్ధి చెందుతాయన్నది వివరిస్తుంది. సరుకులు, పెట్టుబడుల ప్రసరణలపై ఆంక్షలు తొలగిస్తే, పెట్టుబడి దారీ దేశాలు మూడో ప్రపంచ దేశాల్లో పెట్టుబడులను, సరుకులను, సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రవేశపెడ్తాయని వ్యవస్థ చెబుతుంది. అదే విధంగా మూడో ప్రపంచ దేశాలు ఎగుమతి చేసే ముడి సరుకుల వల్ల అభివృద్ధి చెందిన దేశాలు బాగా లాభాలు గడిస్తాయి. అంటే ముడి సరుకులు ఉత్పత్తి చేసేవిగా మూడో ప్రపంచ రాజ్యాలు, తయారైన వస్తువులను ఉత్పత్తి చేసేవిగా అభివృద్ధి చెందిన దేశాలు కొనసాగటం వల్ల నష్టం లేదు. అంటే అంతర్జాతీయ శ్రమ విభజన మూడో ప్రపంచ రాజ్యాలకు నష్టం లేదన్న మాట.

BRAOU

## 15.5 బ్రెట్టాన్ ఉడ్స్ వ్యవస్థ - మూడో ప్రపంచ దేశాలు

మూడో ప్రపంచ దేశాల ఆర్థిక సమస్యలను గుర్తిస్తే తప్ప బ్రెట్టాన్ ఉడ్స్ వ్యవస్థ వలన వాటికి కలుగుతున్న నష్టం అర్థంకాదు. మూడో ప్రపంచ దేశాల చరిత్ర భిన్నమైంది. సామ్రాజ్యవాద దేశాల వలసలుగా అవి పరాధీన దేశాలయ్యాయి. వాటి ఆర్థిక వ్యవస్థను సామ్రాజ్య వాద దేశాలు తమ అవసరాల కనుగుణంగా మలచుకొన్నాయి. ఆ క్రమంలోనే అభివృద్ధి చెందిన దేశాల ఆర్థిక వ్యవస్థలో వలస దేశాల ఆర్థిక వ్యవస్థలు అనుసంధానం చెందాయి. వలసల దేశాల ఆర్థిక వ్యవస్థలు అభివృద్ధి

చెందిన సామ్రాజ్య వాద దేశాల ఆర్థిక వ్యవస్థలతోకలుగా మారాయి. విమోచనం పొందిన తరువాత మూడో ప్రపంచ దేశాలు రాజకీయ స్వాతంత్ర్యం ఆర్థికాభివృద్ధికి మార్గం సుగమం చేస్తుందని భావించాయి. కాని సుదీర్ఘ వలస పాలన వారసత్వంగా మిగిలిన వెనుకబాటు తనం, పరాధీనత, వల్ల రాజకీయ స్వాతంత్ర్యం లభించినా అవి ఆర్థిక స్వాతంత్ర్యాన్ని పొందలేక పోయాయి. ఆర్థిక వనరులను హస్తగతం చేసుకొని బలాన్ని సమకూర్చుకొన్న అభివృద్ధి చెందిన దేశాలు మూడో ప్రపంచ దేశాల అభివృద్ధికి ఆటంకంగా తయారయ్యాయి.

24 కంటే మించని అభివృద్ధి చెందిన దేశాల తలసరి ఆదాయం 5000 డాలర్ల నుండి 16000 డాలర్ల వరకు ఉండగా, 100కు పైగల వెనుకబడిన దేశాల తలసరి ఆదాయం 100 నుండి 1000 డాలర్ల మధ్య ఉంది. మొత్తం ప్రపంచ జనాభాలో అభివృద్ధి చెందిన దేశాల జనాబా $\frac{1}{3}$ వంతు కాగా ప్రపంచ ఆదాయంలో 83% దేశాలే అనుభవిస్తున్నాయి. మొత్తం అంతర్జాతీయ వ్యాపారంలో వెనుకబడిన దేశాల వాటా $\frac{1}{5}$ వంతు కూడా లేదు. ఎగుమతులనుంచి వచ్చే ఆదాయంలో 4/5 వంతు 12 రకాలైన ముడి సరకులు (పెట్రోల్ కాక) ఎగుమతి నుంచివస్తున్నది. ఈ ముడి సరుకులను కొనుగోలుచేసి అంతిమ వాడకం దారుకు అమ్మినందుకే లాభాలు అభివృద్ధి చెందిన దేశాలకే చెందుతున్నవి. ముడి సరుకుల ధరలు నిలకడగా ఉండవు. వాటికి గిట్టుబాటు ధరలు రావు. బ్రెట్టాన్ ఉడ్స్ వ్యవస్థకు మూల స్తంభాలైన అంతర్జాతీయ ద్రవ్యనిధి, ప్రపంచ బ్యాంకులు మూడో ప్రపంచ దేశాలకు చేయూత నియ్యలేక పోయాయి. ఆర్థిక సహాయాన్ని అందజేయ నిరాకరించాయి. అభివృద్ధి చెందిన దేశాల ప్రవేశానికి, దోపిడీకి, దారితీసే విధానాలను అంగీకరించే మూడో ప్రపంచ దేశాలకే ద్రవ్య నిధి నుండి, ప్రపంచ బ్యాంకు నుండి రుణాలు అందుతున్నాయి. బ్రెట్టాన్ ఉడ్స్ వ్యవస్థవల్ల అంతర్జాతీయ రంగంలో రుణాలు, సేవలు, వాణిజ్య వ్యాపారాలకు సంబంధించిన విధానాల నిర్ణయాలలో అభివృద్ధి చెందిన దేశాలకు కీలక పాత్ర సంక్రమించింది. అంతర్జాతీయ ఆర్థిక విధానాల నిర్ణయంలో మూడో ప్రపంచ దేశాలకు తగినంత భాగస్వామ్యంలేదు. మూడో ప్రపంచదేశాల సమస్యల పరిష్కారానికి ఖచ్చితమైన ప్రయత్నాలేమీ జరగక పోవటం వల్ల అసమానతలు కొనసాగుతున్నాయి. దిగువ పేర్కొన్న రీతిలో అసమానతలు వ్యక్తమౌతున్నాయి:

BRAOU

1. అంతర్జాతీయ మార్కెట్లలో సాధారణంగా ఏదేశం ఎక్కువ ఎగుమతులు చేయగలుగుతుందో, ఆదేశపు కరెన్సీ అంతర్జాతీయ వాణిజ్య లావాదేవీలలో మారకంగా ఉపయోగపడుతుంటుంది. అంటె అలాంటి కరెన్సీని అంతర్జాతీయ కరెన్సీగా ఉపయోగపడుతుందన్న మాట. 1960 దశకం చివరి వరకు అమెరికా కరెన్సీడాలరు అంతర్జాతీయ కరెన్సీగా గుర్తింపును పొందింది. ఆవిధంగా అమెరికాకు కెరెన్సీని ముద్రించి రుణాలివ్వటానికి, వస్తువులు కొనటానికి వీలైంది. అలా అమెరికా అంతర్జాతీయ మార్కెట్లలో ఆధిపత్యాన్ని సంతరించుకొంది. 70 దశకం ఆరంభం నుండి జర్మనీ, జపానులు తమ వ్యాపారాన్ని విస్తృత పరచుకోవటంతో ఆదేశాల కరెన్సీ అయిన మార్క్స్, ఏన్‌లు డాలరుతోపాటుగా అంతర్జాతీయ కరెన్సీ గుర్తింపును పొందాయి. వాస్తవానికి 1970లోనే ఏదో ఒక దేశపు కరెన్సీ గాకుండా అంతర్జాతీయ ద్రవ్యనిధి (IMF) విడుదలచేసే SDR (Special Drawing Right) అనే కరెన్సీని ఇవ్వాలని అభివృద్ధి చెందిన దేశాలే నిర్ణయించాయి. అయితే SDR లు తగు మొత్తంలో పంపిణీ కావడం లేదు. అవి అంతర్జాతీయ ద్రవ్యనిధిలో ఎక్కువ

వాటాలుగల దేశాలకే ఎక్కువగా లభిస్తున్నాయి. ఆ విధంగా అభివృద్ధి చెందిన దేశాలే ఎక్కువగా లాభం పొందుతున్నాయి.

2. అభివృద్ధి చెందిన మూడో ప్రపంచ దేశాలు ఎగుమతి చేసిన వస్తువులకు అభివృద్ధి చెందిన దేశాల్లోని అంతిమ కొనుగోలు దారు చెల్లించిన మొత్తంలో చాలా కొద్దిగా మాత్రమే చెందుతున్నది. ఉదాహరణకు అంతర్జాతీయ మార్కెట్‌లో మూడో ప్రపంచ దేశాల నుంచి ఎగుమతి అయ్యే కాఫీధర కిలో ఒక్కంటికి ఒక డాలరు. కాని అంతిమ కొనుగోలు దారుడు కాఫీపోడి కిలో ఒక్కంటికి 10 డాలర్లు చెల్లిస్తునన్నాడు. అంటే మూడో ప్రపంచ దేశాలు ఎగుమతి చేసే వస్తువులకు అంతిమ కొనుగోలు దారు చెల్లించిన అదనపు విలువ అభివృద్ధ చెందిన దేశాలకే లభిస్తున్నది. అభివృద్ధి చెందిన దేశాల వాణిజ్య సంస్థ లకు ఈ అదనపు విలువ చెందుతున్నది.

3. అభివృద్ధి చెందిన దేశాలు వివిధ రకాల సుంకాలను విధించటం ద్వారా మూడో ప్రపంచ దేశాల పారిశ్రామికీకరణకు అడ్డంకులను ఏర్పరుస్తున్నాయి. తయారైన వస్తువులు, శుద్ధిచేసిన ముడిసరుకులు వంటి వాటిపై అధిక సుంకాలను విధించటం ద్వారా వాటి ఎగుమతులను అడ్డుకుంటున్నాయి. స్థానిక వ్యవసాయోత్పత్తులపై అభివృద్ధి చెందిన దేశాలు సబ్సిడీలు కల్పించటం ద్వారా వాటి ధరలను తక్కువ స్థాయిలో ఉంచుతున్నాయి. అందువల్ల మూడో ప్రపంచ దేశాలు అభివృద్ధి చెందిన దేశాలకు ఆహార ధాన్యాలను ఎగుమతి చేయలేక పోతున్నాయి. పర్యవసానంలో ముడి సరకులను శుద్ధిచేసే పరిశ్రమలు, వస్తువులను తయారుచేసే పరిశ్రమలు కూడా మూడో ప్రపంచ దేశాలలో వృద్ధి చెందటం లేదు.

4. బహుళజాతి సంస్థలు మూడవ ప్రపంచ దేశాల్లో కొనసాగిస్తున్న కార్యక్రమాలు అభివృద్ధి చెందిన దేశాలకే అనుకూలంగా ఉంటున్నాయి. బహుళజాతి సంస్థల లాభాల్లో చాలా కొద్ది భాగమే మూడవ ప్రపంచ దేశాలకు మిగులుతున్నది. అసలు మూడవ ప్రపంచ దేశాల్లో బహుళ జాతి సంస్థలు ఏర్పాటు చేసే పరిశ్రమలు కేవలం అభివృద్ధి చెందిన దేశాలకు చౌకగా వస్తువులను సరఫరా చేయడానికో లేక పరిమితమైన మూడో ప్రపంచ దేశాల మార్కెట్లను హస్తగతం చేసుకోవడానికో ఏర్పడుతున్నాయి. వాటివలన మూడవ ప్రపంచ దేశాల పారిశ్రామికీకరణకు ఆటంకం ఏర్పడుతున్నది. బహుళ జాతి సంస్థలపై మూడో ప్రపంచ దేశాలకు అధికారం కాని నియంత్రణకాని లేదు. మూడో ప్రపంచంలోని దేశాలు బహుళ జాతి సంస్థల పరిశ్రమలను జాతీయం చేయటమేకాదు నియంత్రించినా అభివృద్ధి చెందిన దేశాలు చర్యలు తీసుకొంటున్నాయి.

5. అంతర్జాతీయ సంస్థల విధానాల నిర్ణయాలలో మూడవ ప్రపంచ దేశాలకు భాగస్వామ్యం తగినంతగాలేదు. ఐక్యరాజ్య సమితి సాధారణ సభలో మూడవ ప్రపంచ దేశాలకు మెజారిటీ ఉన్నా సభ తీర్మానాలు ఆచరణలోకిరావు. సాధారణసభ ఆర్థిక విషయాలను కాని లేక ఇతరేతర విషయాలనుకాని పరిష్కరించటంలో నిర్ణాయక పాత్ర వహించదు. అంతర్జాతీయ ఆర్థిక విషయాలను అభివృద్ధి చెందిన దేశాల కూటమే నిర్ణయిస్తుంది. ఆర్థిక విషయాలలో నిర్ణయాలు తీసుకొనే ముందు వెనుకబడిన దేశాలను సంప్రదించే అలవాటు అభివృద్ధి చెందిన దేశాలకు లేదు. అభివృద్ధి చెందిన దేశాలు తమ అధీనంలోని ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి లాంటి అంతర్జాతీయ సంస్థల ద్వారా తమ ఆర్థిక విధానాలను అమలు పరుస్తున్నాయి.

BRAOU

6. అభివృద్ధి చెందిన దేశాల్లో రూపొందిన అభిప్రాయాలు, భావాలు మూడవ ప్రపంచ దేశాలను విశేషంగా ప్రభావితం చేస్తున్నాయి. ఆర్థిక, సామాజిక అభివృద్ధి మూడవ ప్రపంచ దేశాల తక్షణ కర్తవ్యమైనప్పటికీ, అభివృద్ధికి సంబంధించిన చర్చను ఎక్కువగా అభివృద్ధి చెందిన దేశాలే కొనసాగిస్తున్నాయి. ప్రసార సాధనాలపై అభివృద్ధి చెందిన దేశాలకే పూర్తి నియంత్రణ ఉండటం వల్ల, వాటి ద్వారా అవి, అభివృద్ధికి సంబంధించిన ప్రమాణాలను, అంశాలను నిర్ధారిస్తున్నాయి. అంతర్జాతీయ స్థాయి బహుమతులద్వారా శాస్త్ర సాంకేతిక రంగాల్లో ప్రమాణాలను, విలువలను అవే నిర్ణయిస్తున్నాయి.

## 15.6 అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ - మూడో ప్రపంచ దేశాలు

వలసవాదం నుంచి విముక్తి పొందినా మూడవ ప్రపంచ దేశాలు వ్యవస్థీకృతమైన పరాధీనత నుంచి బయటపడలేక పోయాయి. అందువలననే అంతర్జాతీ ఆర్థిక వ్యవస్థను మూడో ప్రపంచదేశాలు నిశితంగా విమర్శించాయి. అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థను సంస్కరించి, దోపిడీకి, ఆధిపత్యానికి వీలులేని నూతన అంతర్జాతీయ వ్యవస్థను రూపొందించటానికి మూడవ ప్రపంచ దేశాలు డిమాండ్ చేస్తున్నాయి. అయితే అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థను అర్థం చేసుకొని దాన్ని మార్చవలసిన ఆవశ్యకతను గుర్తించడానికి మూడో ప్రపంచ దేశాలకు చాలాకాలం పట్టింది. అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ లోపాలను మూడవ ప్రపంచ దేశాలు 60 దశకంలోనే గ్రహించినా, 70 దశకంలోగాని ఈ అవగాహన ప్రత్యామ్నాయ వ్యవస్థ నమూనా రూపకల్పనకు దారితీయలేదు. అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ పట్ల తమ అసంతృప్తిని ఆలోచనలను వ్యక్తం చేయటానికి ఐక్యరాజ్యసమితి, అలీనోద్యమం వేదికలుగా ఉపయోగపడ్డాయి. 1950 దశకంలో మూడవ ప్రపంచ దేశాలు రాజకీయ విషయాలపై ఎక్కువగా తమ దృష్టిని సారించాయి. చాలా దేశాలు వలస పాలన నుండి విముక్తం కానందువల్ల రాజకీయ స్వాతంత్ర్యం పొందిన దేశాలు, అగ్రరాజ్యాల మధ్య తలెత్తిన ప్రచ్ఛన్న యుద్ధం వల్ల తమ స్వతంత్రతకే ప్రమాదం కలగవచ్చని భావించి రాజకీయ స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకోవటం ప్రధాన లక్ష్యంగా ఎంచుకొన్నాయి. అందువల్ల 1956లో బాండుంగ్‌లో జరిగిన ఆఫ్రో-ఆశియాదేశాల సమావేశం, వలసపాలనలోని దేశాలకు స్వయం నిర్ణయాధికారం ఇవ్వాలని, దేశాల మధ్య సమానత్వ ప్రాతిపదికగా సంబంధాలు ఏర్పడాలని తీర్మానించింది. 1961లో బెల్‌గ్రేడ్‌లో జరిగిన మొదటి అలీన దేశాల సమావేశం కూడా ఈ దృక్పథాన్నే అనుసరించింది. 1960 దశకం ఆరంభం నుండే మూడవ ప్రపంచ దేశాలు అంతర్జాతీయ రంగంలో తాము ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలపై దృష్టిని సారించ ప్రారంభించాయి. 1962లో మొట్టమొదటిసారి కైరోలో అలీన దేశాల చొరవతో మూడవ ప్రపంచ దేశాలు ఆర్థికాభివృద్ధి సాధించటంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను చర్చించ సమావేశమయ్యాయి. మూడో ప్రపంచ దేశాల ఆర్థికాభివృద్ధికి అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ ఒక ప్రధాన అవరోధమని ఆ సమావేశం పేర్కొంది. మూడో ప్రపంచ దేశాలను పరాధీన దేశాలుగా మార్చిన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థను పరిరక్షించటానికి అభివృద్ధి చెందిన దేశాలు చేస్తున్న ప్రయత్నాలను సదస్సు ఖండించింది. ఆర్థిక స్వాతంత్ర్యాన్ని పెంపొందించుకోవటానికి మూడవ ప్రపంచ దేశాలు సంఘటితంగా కృషిచేయాలన్న పిలుపును సదస్సు ఇచ్చింది. మూడో ప్రపంచ దేశాల ఒత్తిడి వలననే

ఐక్యరాజ్యసమితి వెనుకబాటుతనాన్ని పేదరికాన్ని నిర్మూలించటానికి అంతర్జాతీయంగానే కృషిచేయవల సిన అవసరాన్ని గుర్తించింది. అందులో భాగంగా 1960 దశకాన్ని అభివృద్ధి దశకంగా ఐక్యరాజ్యసమితి ప్రకటించింది. ప్రపంచ బ్యాంకు పేద దేశాలకు తక్కువ వడ్డీతో రుణాలివ్వటానికి అంతర్జాతీయ అభివృద్ధి అస్సోసియేషన్ (International Development Association-IDA) అనే సంస్థను ఏర్పాటు చేసింది. 1964 లో ఏర్పడిన UNCTAD సంస్థ అంతర్జాతీయ రంగంలో ఆర్థిక అసమానతలను తొలగించటం, ఆర్థికాభివృద్ధి సాధించటం, వాణిజ్యాన్ని ప్రోత్సహించటం, మూడవ ప్రపంచ దేశాల మధ్య ఆర్థిక సహకారాన్ని పెంపొందించటం వంటి లక్ష్యాల సాధనకు రూపొందింది. UNCTAD మొదటి సమావేశంలో హాజరైన 77 మూడవ ప్రపంచదేశాలు ఒక కూటమిగా వ్యవహరించసాగాయి. అప్పటినుండి UNCTAD లోని మూడవ ప్రపంచ దేశాలను Group of 77 గా వ్యవహరిస్తున్నారు. 1964లో జరిగిన అలీన దేశాల రెండవ శిఖరాగ్ర సమావేశం కూడా అంతర్జాతీయ రంగంలో అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందని దేశాలకు మధ్య అంతరాలు పెరుగుతున్నాయని అసమానతల నివారణకు న్యాయబద్ధమైన ఆర్థిక వ్యవస్థ రూపొందాలని తీర్మానించింది. 1968లో జరిగిన UNCTAD రెండవ సమావేశంలో మూడవ ప్రపంచ దేశాలు, అభివృద్ధి చెందిన దేశాలు వ్యాపారం, ఆర్థిక సహాయం గురించి చర్చించాయి. కాని ఒక అంగీకారానికి రాలేదు. ఈ విధంగా 60 దశకం చివరకు వచ్చేసరికి మూడవ ప్రపంచ దేశాలు అంతర్జాతీయ రంగంలో ఎదుర్కొంటున్న సమస్యలు వ్యక్తం చేయుటమేగాక, ఆసమస్యల పరిష్కారానికి తగు చర్యలను సూచించటం ప్రారంభించాయి.

70 దశకంలో అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ స్థానంలో ప్రత్యామ్నాయ ఆర్థిక వ్యవస్థ నమూనాను రూపొందించి, అమలు చేయటానికి సంఘటిత కృషి మొదలైంది. 60 దశకం సమస్యలను గుర్తించగా, 70 దశకంలో ఆ సమస్యల పరిష్కారానికి ఖచ్చితమైన ప్రయత్నాలు జరిగాయి. 70 దశకంలో ఈ మార్పు రావటానికి మూడు కారణాలు దోహదం చేశాయి. అవి: (1) 60 దశకంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో మూడవ ప్రపంచ దేశాలు కొన్ని రాయితీలు పొందటానికి ప్రయత్నంచేసి విసుగెత్తాయి. ఐక్యరాజ్యసమితి అభివృద్ధి దశకంగా ప్రకటించినా ఆశించిన అభివృద్ధి లక్ష్యాలు సాధించలేక పోయాయి. UNCTAD చర్చలు అభివృద్ధి చెందిన, చెందని దేశాల మధ్య అంగీకారాన్ని కుదర్చలేక లేయాయి. UNCTADలో సంఘటితంగా వ్యవహరించిన అనుభవంతో, అలీనోద్యమ ప్రభావంతో మూడవ ప్రపంచ దేశాలు కలిసి పనిచేయుటం నేర్చుకొన్నాయి. అనుభవం పర్యవసానంగా అవి ఐక్య సంఘటనగా రూపొందాయి. ఫలితంగా మూడవ ప్రపంచ దేశాలు ఐక్యరాజ్యసమితి నిర్ణయాలను ప్రభావితం చేయుగలశక్తిని సంపాదించుకొన్నాయి. (2) అభివృద్ధి చెందిన పారిశ్రామిక దేశాల కూటమిలో 70 దశకం ఆరంభానికి కీలకమైన మార్పులు వచ్చాయి. పశ్చిమ యూరోపుదేశాలు EUROPEAN ECONOMIC COMMUNITY (EEC) గా రూపొంది పరస్పర ఆర్థిక సహకారాన్ని పెంపొందించుకొని ఆర్థికంగా బలపడ్డాయి. మరో వైపు జపానుకూడా ఆర్థికంగా శక్తివంతమైన దేశంగా తయారైంది. అమెరికా ఆర్థిక సంక్షోభాలతో బలహీనమైంది. డాలర్ విలువ తగ్గటం, అంతర్జాతీయ మార్కెట్లలో జర్మనీ జపానులు నుండి పోటీ పెరగటం, అమెరికా ఎగుమతులు తగ్గటం వంటి విషయాలు ఈ అంశాన్ని సూచిస్తున్నాయి. అంటే అంతర్జాతీయ రంగంలో అమెరికా ఆధిపత్యం సన్నగిల్లి నూతన

BRAOU

అధికార కేంద్రాలు ఆవిర్భవించాయి. ఈ నేపథ్యంలో పారిశ్రామిక దేశాలనుండి కొంత మేరకైనా రాయితీలు సంపాదించటం ఫలితమైంది. (3) వియత్నాం అమెరికాతో యుద్ధంలో విజయం పొందటం మూడవ ప్రపంచ దేశాలకు కొంత ఉత్తేజాన్ని కలిగించింది. ఈ కాలంలోనే పెట్రోలు ఎగుమతి చేసే దేశాలు (OPEC) దేశాలు అరబ్-ఇజ్రాయల్ యుద్ధంలో ఇజ్రాయల్‌ను సమర్ధించే పాశ్చాత్య దేశాలను రాజకీయంగా లొంగదీయటానికి 1974లో పెట్రోలియం ధరలను విపరీతంగా పెంచాయి. OPEC దేశాల చర్య స్ఫూర్తితో, మూడవ ప్రపంచ దేశాలు సంఘటితమైతే అభివృద్ధి చెందిన దేశాలనుండి ఆర్థిక స్వాతంత్ర్యం సాధ్యమేనని గ్రహించాయి.

## 15.7 నూతన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ ఆవశ్యకత

అభివృద్ధి చెందిన ఉత్తరదేశాలు, అభివృద్ధి చెందని దేశాల మధ్య సమర్థనీయం కాని ఆర్థిక వ్యత్యాసాలను తగ్గించాలంటే నూతన అంతర్జాతీయ ఆర్థిక విధానం చాలా అవసరమన్న విషయాన్ని అందరూ గుర్తించారు. 1971-72 లలో OPEC దేశాలు, బహుళ జాతీయ కంపెనీల మధ్య పెట్రోలు ధరలపై జరిగిన మంతనాలను ఈ దశకంలో మొదటి ప్రయత్నంగా పేర్కొనవచ్చు. పేదదేశాలు ఆర్థికంగా లాభపడాలంటే అభివృద్ధి చెందిన దేశాలు మూలధనంతోపాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా అభివృద్ధి చెందే దేశాలకు అందించాల్సి ఉంది. పేదదేశాలు అభివృద్ధి చెందిన దేశాలతో సమానత్వాన్ని కోరటంలేదు. కాని అభివృద్ధి చెందటానికి సమాన అవకాశాలను మాత్రమే కోరు కుంటున్నాయి. అది ప్రస్తుతం ఉన్న అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో సాధ్యంకాదు. నూతన ఆర్థిక విధానంలోనే సాధ్యపడుతుంది. అభివృద్ధి చెందుతున్న దేశాలను ప్రపంచ సంపదలో తమవంతు భాగాన్ని అనుభవించనీయకుండా ధనిక దేశాలు తమ చుట్టూ ఏర్పరుచుకొన్న రక్షణల వలయం అడ్డుపడుతున్నది. స్వేచ్ఛగా అంతర్జాతీయ మార్కెటింగ్ మెకానిజం పనిచేయకుండా ధనిక దేశాలు అడ్డంకులను ఏర్పరస్తున్నాయని అనుభవజ్ఞులైన పరిశీలకులు అభిప్రాయ పడుతున్నారు. ఇమిగ్రేషన్ చట్టాలు, హెచ్చుటారిఫ్ రేట్లు ద్వారా, పేదదేశాలు ఎగుమతి చేసే సాధారణ వినియోగ వస్తువులపై నియంత్రణ ద్వారా, శ్రామికశక్తి కదలికలను నియంత్రించటం ద్వారా ధనికదేశాలు పేదదేశాల స్వేచ్ఛా వర్తక వాణిజ్యాలకు అడ్డు తగులుతున్నాయి. బహుళ జాతీయ సంస్థలతో అభివృద్ధి చెందుతున్న దేశాలు ఏర్పరచుకొనే సంబంధాలు కూడా పేదదేశాలకు అనుకూలంగా లేవు. అభివృద్ధి చెందుతున్న దేశాలు బహుళ జాతి సంస్థలతో ఏర్పరచుకొన్న ఒప్పందాలు, రాయితీలు చాలా వరకు పేదదేశాలకు లాభసాటిగా లేకపోవటమేగాకుండా, అవి ఆయా సంస్థల ప్రయోజనాలకే ఉద్దేశించినట్లుగా ఉన్నాయి. బహుళజాతి సంస్థలు అభివృద్ధి చెందుతున్న దేశాల ద్వారా లాభాలు పొందుతూ ఆయాదేశాల ఆర్థిక వ్యవస్థలను కుంగదీస్తున్నాయి. బహుళజాతి సంస్థలన్నీ అభివృద్ధి చెందిన ధనిక దేశాలకే సంబంధించినవై ఉండటం గమనార్హమైన విషయం.

మూడవ ప్రపంచదేశాల అభివృద్ధి కార్యక్రమంలో సానుకూలమైన మార్పు రానప్పుడు ప్రపంచ ఆర్థిక సంబంధాలలో మార్పుకై విస్తృతమైన ఒత్తిడి వచ్చింది. నూతన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ కావాలన్న కోరిక వ్యక్తమయింది. 1973 లో అల్జీర్స్‌లో జరిగిన అలీన దేశాల శిఖరాగ్ర మహాసభలో అలీనదేశాలు అంతర్జాతీయ ఆర్థిక రంగంలో తాము ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలను

చర్చించి, ఆసమస్యల పరిష్కారానికి రూపొందించాల్సిన నూతన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థను గురించి పేర్కొన్నాయి. ఈ సమావేసం అలీనోద్యమ చరిత్రలోనే ఒకమైలురాయి. ఈ సమావేశంలోనే అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో సంస్కరణల గురించి చర్చించటానికి ఐక్యరాజ్య సమితి సాధారణ సభ ప్రత్యేక సమావేశం జరగాలన్న పిలుపునిచ్చింది. ఈ పిలుపుమేరకు 1974 లో ఐక్యరాజ్యసమితి ఆరవ ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశం నూతన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ ఏర్పాటుకై ప్రకటనను ఆమోదించింది. దానితోపాటు నూతన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ ఏర్పాటుకు సమావేశం కార్యాచరణను కూడా రూపొందించింది. 1974లో జరిగిన జనరల్ అసెంబ్లీలో దేశాల ఆర్థిక హక్కులు, విధుల గురించి ఒక ప్రత్రాన్ని ఆమోదించారు. ఈ మూడింటి ఆధారంగానే నూతన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ స్వభావాన్ని మనం అర్థం చేసుకోవచ్చు. ప్రపంచ సంపదను న్యాయబద్ధంగా, ధనిక, పేద దేశాలనే తారతమ్యం లేకుండా అన్నింటికి సమానంగా పంపిణీ చేయాలన్నది కొత్త ఆర్థిక వ్యవస్థ ప్రధాన ఆశయం. ప్రపంచ ప్రజలందరికీ దేశాలతో నిమిత్తం లేకుండా కనీస జీవన ప్రమాణాలను కల్పించటం మరొక ఆశయం.

## 15.8 నూతన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ

నూతన అంతర్జాతీయ ఆర్థికవ్యవస్థ రూపం ఈ విధంగా పేర్కొనడం జరిగింది. (1) మూడో ప్రపంచ దేశాల ఉత్పత్తుల ధరల స్థిరీకరణకుగాను కావలసిన నిల్వలను ఏర్పాటు చేసుకొనే నిమిత్తం అంతర్జాతీయ ఆర్థిక సౌకర్యాలు సమకూర్చాలి. ఆదాయాలలో వచ్చే ఒడుదొడుకులకు పరిష్కారంగా మూడవ ప్రపంచ దేశాలకు తగిన సౌకర్యాలు కల్పించాలి. (2) మూడవ ప్రపంచ దేశాల ఉత్పత్తులు సంపన్న దేశాల మార్కెట్లలో ప్రవేశానికి టారిఫ్, కోటా నియంత్రణలు తొలగాలి. (3) తక్కువ వడ్డీతో దీర్ఘకాలిక రుణాలను హెచ్చుగా, ఖచ్చితంగా నిరంతరం అందివ్వాలి. (4) ప్రపంచ బ్యాంకు మూడవ ప్రపంచ దేశాలకు ఇచ్చే పెట్టుబడులు పెరగాలి. మూడవ ప్రపంచ దేశాలపై ఉన్న రుణ భారాన్ని సడలించే మార్గాన్వేషణకు ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయాలి. (5) డాలరు, పౌండు వంటి జాతీయ కరెన్సీ నిధుల ప్రాంతాలను తగ్గించకపోతే, ఆదేశాల రుణ విధానంలో, ప్రధానంగా, అంతర్జాతీయ రంగంలో ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించే అవకాశం ఉంది. కాబట్టి వాటి మార్పిడి రేట్లలో వస్తున్న ఒడుదుడుకులు ప్రపంచ ద్రవ్య, వ్యయాలపై ప్రభావాన్ని చూపెట్టకుండా ఉండేటట్లుగా కేంద్ర ద్రవ్యనిధిని ఏర్పరచి Special Drawing Powers (SDP) హక్కులను రూపొందించాలి. (6) వ్యవసాయాభివృద్ధికిగాను ఒక అంతర్జాతీయ నిధిని ఏర్పాటు చేయాలి. (7) మూడవ ప్రపంచ దేశాలలో కనీస పోషకాహార వస్తువుల సరఫరాలు జరిగేటట్లు చూడాలి.

BRAOU

ప్రపంచ సంపదను సముచిత, సమన్యాయ ప్రాతిపదికగా తిరిగి విభజించి పంపిణీ చేయాలని అభివృద్ధి చెందుతున్న మూడవ ప్రపంచ దేశాలు కోరుతున్నాయి. ఇది కేవలం ధనిక దేశాలు, పేదదేశాలకు అభివృద్ధి సహాయాన్ని అందించటం ద్వారా, టారిఫ్ లేని వర్తక వ్యాపారల ద్వారా, రుణాలపై రాయితీలు ప్రకటించటం ద్వారా, అభివృద్ధి చెందే దేశాల ఎగుమతులతో ఆయాదేశాలు అభివృద్ధి చెందిన దేశాలనుడి దిగుమతి చేసుకొనే వస్తువులలో సమన్వయ సూచికలను ఏర్పరచుకొనడం ద్వారా వీలవుతుందని పేదదేశాలు భావిస్తున్నాయి. కాని ధనిక దేశాలు ఇప్పుడున్నటువంటి సున్నితమైన

ప్రపంచ రాజకీయ, ఆర్థిక సమతౌల్యాన్ని కదిలించటానికి ఇష్టపడటంలేదు. ఈ సమతౌల్యాన్ని సంపన్న దేశాలు ద్వితీయ ప్రపంచ యుద్ధానంతరం నిరంతర కృషి ద్వారా ఏర్పాటు చేసుకొని రక్షించుకొంటున్నవి. దీన్ని తమ ప్రయోజనాలకు వ్యతిరేకంగా తామే తిరిగి పంపిణీ చేయటానికి సంపన్న దేశాలు సుముఖతను వ్యక్తపరచటంలేదు. శతాబ్దాల కృషి ఫలితమే తమ ఆర్థిక ప్రగతి కాబట్టి, పేదదేశాలు కూడా తమలాగే కష్టపడి ఆర్థి ప్రగతిని సాధించుకోవాలని సంపన్న దేశాలు వాదిస్తున్నాయి. అయితే అభివృద్ధి చెందిన దేశాలు ధనిక, పేదదేశాల మధ్య అంతరాన్ని తగ్గించటానికి మాత్రం అంగీకరించాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ లాభాలు అందరికీ సమానంగా పంపిణీ చేయలేనప్పుడు సామాజికన్యాయం సాధించటం కష్టతరమైన విషయం. ఈ విధంగా పంపిణీ జరిగినప్పుడే పేదదేశాలు ఆర్థిక ప్రగతి సాధించగలుగుతాయి. అభివృద్ధి చెందిన దేశాల జీవన ప్రమాణాలకు ఎటువంటి నష్టం లేకుండా అభివృద్ధి చెందే దేశాల జీవన ప్రమాణాలను ధనిక దేశాలతో సమానంగా ఉండేటట్లుగా పెంచే మార్గాన్ని అన్వేషించటం తక్షణ కర్తవ్యం.

అభివృద్ధి చెందుతున్న దేశాలు ప్రపంచ ఆర్థిక వనరులలో న్యాయబద్ధమైన పాలు పంచుకోవాలంటే, అభివృద్ధి చెందిన సంపన్న దేశాలు ఈ కింది అంశాలను పాటించటానికి కృషి చేయాలి.

1. అభివృద్ధి చెందుతున్న దేశాల ఎగుమతులపై ఉన్న ఆంక్షలను, అడ్డంకులను సాధ్యమైనంత తొందరలో తొలగించాలి.

2. అభివృద్ధి చెందే దేశాలకు అత్యధికంగా ప్రయివేటు రుణాలను అందజేయాలి.

3. పెద్ద ఎత్తున ప్రయివేటు పెట్టుబడులను అభివృద్ధి చెందుతున్న దేశాలలో ప్రోత్సహిస్తూ, కావాల్సిన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆయా దేశాలకు అందజేయాలి.

BRAOU

ప్రస్తుత పరిస్థితులలో ఏదేశమైనా ఇతరులతో నిమిత్తం లేకుండా, ప్రమేయం లేకుండా మనుగడ సాగించలేదు. అంతర్జాతీయ ఉత్పత్తి విధానం, మార్పిడి విధానం, దేశాల మధ్య నెలకొన్న సంబంధాలపై తప్పక ప్రభావం చూపెడుతాయి. దేశాల కొనుగోలు శక్తిపై ప్రపంచ వాణిజ్యం ఆధారపడి ఉంది. అమ్మేవారు ఎప్పుడూ కొనేవారి ఆర్థిక పరిస్థితి బాగుండాలనే కోరుకొంటారు. అందుకే పేదదేశాల బీదరికాన్ని సంపన్న దేశాలు చూస్తూ ఊరుకోలేవు. అవి తమనుండి వస్తువులు కొనుగోలు చేసే శక్తిని కలిగి ఉండేలా సంపన్న దేశాలు చూడాలి. పేద దేశాలు ఎల్లప్పుడూ పేదరికాన్ని అనుభవిస్తూ ఉండలేవు. ప్రపంచ సంపదలో భాగం కావాలనే కోర్కెతో అవి రాజకీయ, ఆర్థిక సమతౌల్యాన్ని కాపాడుకొనే ప్రయత్నంలో సంపన్న దేశాలు ఏదో విధంగా బీద దేశాలకు తోడ్పడక తప్పదు. మూడవ ప్రపంచానికి చెందిన చాలా దేశాలు అలీన దేశాలే. సమానత్వ ప్రాతిపదికన నూతన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ నిర్మాణం కోసం అలీన దేశాలు ప్రయత్నిస్తున్నాయి. అల్జీర్స్‌లో జరిగిన అలీన దేశాల శిఖరాగ్ర సమావేశం అంతర్జాతీయ ఆర్థిక పునర్నిర్మాణాన్ని కోరింది.

నూతన ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ముఖ్య ఉద్దేశ్యం ప్రపంచ జనాభాలో 70 శాతం ప్రజలు కేవలం 30 శాతం ప్రపంచ ఆదాయాన్ని మాత్రమే అనుభవిస్తున్న ఆర్థిక విధానాన్ని మార్చడమేనని ఐక్యరాజ్య సమితి ప్రకటన తెలిపింది. ప్రస్తుత పరిస్థితులలో సంపన్న దేశాలు మూడవ ప్రపంచ దేశాలను

లెక్కలోకి తీసుకోక పోయినా ముందు ముందు ఆదేశాల ఉనికిని ఏ మాత్రం ఉపేక్షించలేవు. భవిష్యత్తులో నూతన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ రూపకల్పనతో మూడవ ప్రపంచ రాజ్యాల ఆశయాలను అవసరాలను తప్పక పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. ఇందుకు కారణాలు:

1. ప్రపంచ దేశాల జనాభాను పరిగణనలోనికి తీసుకొంటే దాదాపు 30 శాతం ప్రజలు సంపన్న దేశాలలో ఉన్నారు. ముమ్మందు ఈ శాతం 10కి తగ్గే అవకాశాలు ఉన్నాయి. ఈ విధంగా తగ్గు ముఖం పట్టే అల్ప సంఖ్యలోగల సంపన్న దేశాల ప్రజలు ప్రపంచ ఆర్థిక, రాజకీయ రంగాలను శాసించటానికి సమర్థులుగా ఉంటారా? ధనిక దేశాలు తమ అవసరాలకు పేద దేశాలపై ఆధారపడటం కొనసాగాల్సిందే.

2. రాబోయే కాలాలలో మూడవ ప్రపంచ దేశాలలో కొన్ని అణ్వాయుధాలుగల దేశాలుగా మారవచ్చు. అప్పుడు అధిక జనాభాగల మూడవ ప్రపంచ దేశాలు అణ్వాయుధాలతో సంపన్న దేశాల ఆధిపత్యాన్ని ప్రశ్నించవచ్చు.

3. సంపన్న దేశాలలో చాలా దేశాలు తమ పారిశ్రామిక ఉత్పత్తులకోసం మూడవ ప్రపంచ దేశాలపై ఆధాగపడాల్సిన అవసరం ఉంది. ముందు ముందు ఈ పేద దేశాలు స్వావలంబనను సంతరించుకొని , దేశవాళీ సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకొని పారిశ్రామిక దేశాలుగా మారితే ఇప్పటి సంపన్న దేశాల పరిస్థితి ఏ విధంగా మారగలదో తెలియదు. సర్వమానవాళికి చెందిన ఆస్తులను అనుభవించటంలో అనగా సముద్రం, అంతరిక్షం, సంపన్న బీద దేశాల మధ్య పోటీ ఏర్పడుతున్నది. అప్పడైనా నూతన ఆర్థిక వ్యవస్థ రూపొందాల్సిందే.

BRAOU

## 15.9 నూతన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ ఏర్పాటు ప్రయత్నాలు

ప్రస్తుతమున్న అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థను మార్చాలనే ఉద్దేశ్యంతో పారిశ్రామికీకరణ చెంది మార్కెటు ఏకానమిని విశ్వసించే దేశాలు, అభివృద్ధి చెందుతున్న దేశాల మధ్య జరుగుతున్న సంభాషణలే, చర్చలే, ఉత్తర - దక్షిణ సంభాషణలు (North-South Dialogue) గా పేర్కొంటున్నారు. ఉత్తర ప్రాంతంలోని కొన్ని దేశాలు తమ ఆర్థిక శక్తి ద్వారా అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థను శాసించగలుగుతున్నాయి. అభివృద్ధి చెందిన, చెందని దేశాల మధ్య విభేదాలను రూపుమాపేటందుకు, అంతర్జాతీయ ఆర్థిక సహకారం కోసం 1977 మే జూన్ నెలలో ఉత్తర, దక్షిణ దేశాల సమావేశం ఏర్పాటైంది. ఈ సమావేశంలో అమెరికా విదేశాంగ శాఖ కార్యదర్శి నూతన అంతర్జాతీయ ఆర్థి వ్యవస్థ ఏర్పడాల్సిన ఆవశ్యకత గురించి మాట్లాడారు. ఒక బిలియన్ డాలర్లతో పేద దేశాల అభివృద్ధి కోసం ఒక నిధిని ఏర్పాటు చేయటానికి సమావేశం అంగీకరించింది. ఆయిల్ అవసరాలను, వడ్డీలను తీర్చటం కోసం ఈ నిధి ఉపయోగపడుతుంది. కొన్ని వస్తువుల ధరలను స్థిరంగా ఉంచటం కోసం, మూడవ ప్రపంచ దేశాలు ధరల హెచ్చు తగ్గులను తట్టుకోవటం కోసం ఒక నిధిని ఏర్పాటు చేయడానికి కూడా అంగీకరించారు. మూడవ ప్రపంచ దేశాలలో వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడానికి అంతర్జాతీయ ద్రవ్యవ్యవస్థ (IMF) ప్రపంచ బ్యాంకు నిధులను పెంచడానికి సమావేశంలో అంగీకరించింది. నిధులను పెంచటం ద్వారా Deficits, Balance of Payments లను అధిగమించటానికి వీలుకలుగుతుంది. వీటికి బదులుగా సంపన్న

దేశాలు నిరంతర ఆయిల్ సరఫరాను, విదేశ పెట్టుబడులను జాతీయం చేయకుండడాన్ని కోరాయి. దక్షిణ దేశాలు వీటికి అంగీకరించకుండా నూతన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ కోసం పట్టుబట్టాయి. ఈ విధానం ద్వారా ఉత్తర ప్రాంతపు దేశాలనుండి దక్షిణ ప్రాంత దేశాలకు అధిక మొత్తంలో ఆర్థిక వనరుల బదలీ జరుగుతుందని దక్షిణ దేశాలు భావించాయి. అభివృద్ధి చెందే దేశాలు 181 బిలియన్ల డాలర్ల రుణ రాయితీలను కూడా కోరాయి. అంతేకాకుండా అయిల్, వస్తువుల ధరలతో సమన్వయ సూచికను కూడా కోరాయి. అయిల్ ఉత్పత్తి చేసే దేశాలు పారిశ్రామిక ప్రపంచాన్ని ఆయిల్ ధరల నిర్ణయంలో జోక్యం కలిగించుకోవడాన్ని నిరోధించాయి. దక్షిణదేశాలు, ఉత్తరదేశాల ఆర్థిక పెట్టుబడులను జాతీయం చేయకుండా ఉండడాన్ని నిరాకరించాయి. పారిస్ సమావేశం కొత్త సమానత్వం ప్రాతిపదికపై అంతర్జాతీయ ఆర్థిక విధానానికి స్థూల రూపాన్ని ఇచ్చే విషయంలో విజయవంతం కాలేకపోయింది. 1970 దశకం చివరకు అభివృద్ధి చెందే దేశాలు తమ లక్ష్య సాధనకు ఐక్యరాజ్యసమితి ద్వారా ప్రయత్నిస్తూనే ఉన్నాయి. 1980లో ఈ ప్రయత్నాలు దాదాపు నిలిచిపోయినట్లుగా భావించటం జరిగింది. IMF, ప్రపంచ బ్యాంక్, GATT లకు ఉన్న కొన్ని అధికారాలను ఐక్యరాజ్యసమితికి బదలీ చేయాలన్న దక్షిణ ప్రాంతదేశాల డిమాండును, ఆ వ్యవస్థలపై నియంత్రణగల పారిశ్రామిక దేశాలు నిరాకరించటమే నూతన ప్రపంచ ఆర్థిక వ్యవస్థ స్థాపనకై జరుగుతున్న చర్చల వైఫల్యానికి కారణం.

1978లో జర్మన్ ఫెడరల్ రిపబ్లిక్ మాజీ ఛాన్సలర్ విలీ బ్రాంట్ అధ్యక్షతన అంతర్జాతీయ అభివృద్ధి సమస్యలపై ఒక స్వతంత్ర కమీషన్‌ను నియమించారు. మొత్తం 18 మంది సభ్యులున్న కమీషన్‌లో 10 మంది మూడవ ప్రపంచదేశాలకు సంబంధిచినవారే. మూడవ ప్రపంచ దేశాల కోరికలను ఆమోదిస్తూ కమీషన్ సిఫారసు చేసింది. నూతన ఆర్థిక వ్యవస్థ ఆకాంక్షలన్నింటిని ఆమోదిస్తూ కొన్ని కొత్త సూచనలను కూడా ఈ కమీషన్ చేసింది. అవి:

BRAOU

1. ఆశియా, ఆఫ్రికా ఖండాలలోని పేదరికపు ప్రాంతాలను ఆదుకోవడానికి అత్యవసర దీర్ఘకాలిక చర్యలతో కూడిన కార్యాచరణ పథకాలను రూపొందించటం.
2. పెరుగుతున్న జనాభాను అదుపులో పెట్టటానికి అంతర్జాతీయ సహాయాన్ని అందజేయటం.
3. ప్రవాసం వచ్చిన కార్మికుల హక్కులను కాపాడి వారు స్వదేశాలకు స్థిరంగా డబ్బు పంపుకొనే సౌకర్యాలు కల్పించటం.
4. ప్రత్యేక ఆర్థిక మండలితో కూడిన 200 మైళ్ళ సముద్ర ప్రాంతపు పరిమితికి ఆవల అంతర్జాతీయ నిబంధనల మేరకు సముద్ర వనరులను తులనాత్మకంగా పెంపొందించటం.
5. ఆయుధ పోటీ ఫలితంగా జాతీయ ఆర్థిక వనరులపై పెరుగుతున్న భారం దృష్ట్యా నిరాయుధీకరణను ప్రోత్సహించటం.
6. సంపన్న దేశాలు తమ జాతీయోత్పత్తిలో ఏడు శాతం పేదదేశాలకు సహాయంగా ఇచ్చే కార్యక్రమాన్ని నిర్దిష్ట కాలంలో అమలు పరచటం.

7. అంతర్జాతీయ వాణిజ్యం, ఆయుధాల ఉత్పత్తి, ఎగుమతులు, అంతర్జాతీయ ప్రమాణాలు, సముద్ర గర్భంలో ఖనిజాలు మొదలైన అంతర్జాతీయ విషయాలలో లభించు ఆదాయాలు బదలీ అయ్యేట్లు ఒక కార్యక్రమాన్ని రూపొందించటం.

భూగోళంపై ఉత్తరాన ఉన్నదేశాలను అభివృద్ధి చెందినవిగాను, దక్షిణాదిన ఉన్న దేశాలను అభివృద్ధి చెందే దేశాలుగాను పేర్కొన్నారు. ఉత్తర దక్షిణ దేశాల మధ్య చర్చలు జరిగినా కొత్త అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ ఏర్పడలేదు. ఉత్తరాది వారికి ఆర్థిక సమస్యలున్నాయి. 1973 నుండి OPEC దేశాల వ్యవస్థ చమురు ధరలను విపరీతంగా పెంచటంతో ఉత్తరదేశాల ఆర్థిక వ్యవస్థ సంక్షోభంలో పడిపోయింది. మూడవ ప్రపంచ దేశాల కోరికలు తీర్చడానికి అవి స్థిరంగా లేవు. అయినప్పటికీ సంపన్న దేశాలు ఆర్థిక సహాయాన్ని అందించాయి. కొంత వరకు ఎగుమతులలో స్థిరీ కరణ ఒప్పందాలు చేసుకొన్నాయి. టారిఫ్ కోటాలను స్థిరపరచుకొన్నాయి. ఉత్పత్తులపై ఆంక్షలు సడలింపులు జరిగాయి. ఇతర దేశాలకు తోడ్పడే నిమిత్తం ఏదేశం కూడా తమ జాతీయ పరిశ్రమను నాశనం చేసుకోదు. దక్షిణాది దేశాలలో సాధించిన అభివృద్ధి అక్కడి అధిక జనాభావల్ల తటస్థమై పోతున్నది. మూడవ ప్రపంచ దేశాలలో ఆర్థిక అసమానత్వాలు స్పష్టంగా కన్పిస్తున్నాయి. ఈ దేశాలలో ఆర్థిక ప్రగతి ద్వారా లభ్యమయ్యే ఆదాయాన్ని ధనికవర్గం హెచ్చుగా అనుభవిస్తూ పేదలను నిర్లక్ష్యం చేస్తున్నది.

దక్షిణ-దక్షిణ దేశాల సహకారంపట్ల నామమాత్రపు అభిమానం చూపుతున్న మూడవ ప్రపంచ దేశాలు, తమలో వృద్ధి చెందిన దేశాలనుండిగాక సంపన్న దేశాలనుండి సేవలను, వస్తువులను కోరు కుంటున్నాయి. ఇలాంటి ధోరణి అనుసరిస్తున్నంత కాలం, గతకాలపు వలసరాజ్యాల దోపిడీ సిద్ధాంతం ఆధారంగా కోర్కెలు వెల్లడించటం అసమంజసం. అంతర్జాతీయ శాంతి స్థిరత్వం అన్ని ప్రపంచ దేశాల అవసరాలను, ఆశయాలను గుర్తించే నూతన ఆర్థిక విధానం పై ఆధారపడి ఉందని ఏనాటికి మరవకూడదు. సంపన్న పేదదేశాల మధ్య పెరుగుతున్న వ్యత్యాసాలు మూడవ ప్రపంచ దేశాలను కలవర పరుస్తున్నాయి. ఈ వ్యత్యాసాలు చివరకు ప్రపంచ శాంతికి భంగ కరంగా పరిణమించవచ్చు. కాని సంపన్న దేశాలు తమ ప్రయోజనాలను శాంతి యుతంగా ఇష్టపూర్వకంగా వదులుకోవటం చరిత్రలో చాలా తక్కువసార్లు కనబడుతున్నది. నూతన ప్రపంచ ఆర్థిక వ్యవస్థ రూపొందనంతవరకు పేదదేశాలు పేదరికంలో ఉండక తప్పదు. నూతన వ్యవస్థ స్థాపనకు అవసరమైన సామాజిక, రాజకీయ, ఆర్థిక శక్తి పేదదేశాలకు ఉందా? సంపన్న దేశాలు మేల్కొవాలి. ఈ విపత్కర పరిస్థితులనుండి తప్పించుకోవాలంటే సంపన్న, బీద దేశాలు నూతన ఆర్థిక వ్యవస్థ స్థాపన కోసం కొన్ని మౌలిక సూత్రాలను తప్పక అంగీకరించాల్సి ఉంది. విషయాన్ని అన్ని దేశాలు అంగీకరించాలి.

ఒక దానితో ఒకటి సంబంధం కలిగిన ప్రపంచ ఆర్థిక సమస్యలు ఒకదానిపై మరొకటి ఆధారపడు దేశాల వ్యవస్థ స్వతంత్రంగా ఉన్నప్పుడు ధనిక, బీద దేశాల సమస్యలను చర్చలద్వారా పూరించుకొని, నూతన ఆర్థిక వ్యవస్థ స్థాపనకు కృషిచేయుటం సముచితం. సుస్థిర ప్రపంచ వ్యవస్థ సంపన్న దేశాలకు ఎంత అవసరమో పేద దేశాలకు కూడా అంతే అవసరం. అందుకే అభివృద్ధి చెందిన, చెందని దేశాలమధ్య దూరం పెంచే ప్రపంచ వ్యవస్థను సవరించుకొని నూతన వ్యవస్థను ఏర్పరచుకోవటానికి కార్యోన్ముఖులు కావటం అన్ని దేశాలవారికి మంచిది. పరస్పరం ఒకరిపై ఒకరు ఆధారపడుతూ లాభదాయకమైన భాగస్వామ్యంగా సంపన్న, పేద, దేశాల; ఉత్తర- దక్షిణ దేశాల మధ్య సత్

BRAOU

సంబంధాలు నెలకొనాలంటే ఒక న్యాయబద్ధమైన నూతన అంతర్జాతీయ నడవడి తప్పనిసరిగా అవసరం. అలాకాకపోతే ఇప్పుడు సంపన్న, పేద దేశాలమధ్య ఉన్న వ్యత్యాసం మరింతగా వృద్ధి చెంది ప్రపంచ శాంతి భద్రతలకు ముప్పువాటిల్లేవిగా పరిణమించవచ్చు. పరస్పర సహకారంతో అంతర్జాతీయ పరిస్థితులను అవగాహన చేసుకోకుండా పారిశ్రామిక దేశాలు, మూడవ ప్రపంచ దేశాలు ఒక దానితో ఒకటి విరుద్ధ భావాలను కలిగి ఉండి సమరోన్ముఖులైనట్లయితే అంతకంటే మరో దురదృష్టం ఉండదు.

-- ఆచార్య ఎం. రాంచందర్

## 15.10 చదువదగిన పుస్తకాలు

Palmer and Perkins : **International Relations**

H.J. Morgentheau : **Politics Among Nations**

## 15.11 నమూనా పరీక్షా ప్రశ్నలు

**I. ఈ కింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయండి.**

1. రెండవ ప్రపంచ యుద్ధానికి ముందుగల ఆర్థిక వ్యవస్థను అంచనావేయుము.
2. రెండవ ప్రపంచ యుద్ధానంతర ప్రపంచ ఆర్థిక వ్యవస్థను పరిశీలింపుము.
3. నూతన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ ఆవశ్యకతను విశ్లేషింపుము.
4. నూతన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ ఏర్పాటు ప్రయత్నాలను చర్చింపుము.

BRAOU

# భాగం-16 : విమోచనోద్యమాలు

విషయ క్రమం

16.1 లక్ష్యాలు

16.2 పరిచయం

16.3 వలసవాదం అంతర్ధానానికి కారణాలు

16.4 ఇండొనీసియా

16.5 వియత్నాం

16.6 దక్షిణాఫ్రికా

16.7 చదువదగిన పుస్తకాలు

16.8 నమూనా పరీక్షా ప్రశ్నలు

## 16.1 లక్ష్యాలు

BRAOU

ఈ భాగాన్ని చదినాక మీరు,

- వలసవాదం ఏవిధంగా అంతర్ధానమైంది
- ఇండోనీసియా, వియత్నాం, దక్షిణాఫ్రికాల
- విమోచనోద్యమాలను బాగా వివరించగలుగుతారు.

## 16.2 పరిచయం

యూరోపుఖండంలో, 18వ శతాబ్దంలో వలసలను సంపాదించుకోవడమే ఒక దేశపు శక్తికి అది, అంతములుగా భావించేవారు. ఆఫ్రికా ఖండంలో ఉత్తర ప్రాంతంలో వ్యవస్థీకృతమైన ప్రాంతాలు మిన హాయించి మిగతా ప్రాంతాలలో ఆధిపత్యం నెలకొల్పుటకు యూరోపియన్ రాజ్యాలు వెంపర్లాడాయి. ఆశియా ఖండంలో వ్యవస్థీ కృత రాజ్యాలున్నప్పటికి, అవి బలహీనమైనవిగా ఉండి యూరోపియన్ వలసల ఏర్పాటును ఆకర్షించాయి. సామ్రాజ్య వాదం, వలసవాదం గురించిన కారణాలను మరొక్కసారి పునశ్చరణ చేసుకోవటం అవసరమేకాని అనుచితంకాదు. వలసవాద ఆవిర్భావానికి మార్క్సిస్టులు ఆర్థిక కారణాల ప్రాబల్యాన్ని నొక్కి చెబుతున్నారు. వారి అభిప్రాయంలో లాభార్జనే పెట్టుబడిదారీ విధానపు ప్రధాన లక్ష్యం. పెట్టుబడిదారులు ఎప్పుడూ తమ పరిశ్రమలకు కావల్సిన ముడిపదార్థాలను చౌకగా కొనుటకు, పెట్టుబడులు పెట్టడానికి అనువైన వేదికలకోసం, తమ వస్తువులను నింపడానికి

అవసరమైన మార్కెట్లకోసం ప్రయత్నిస్తుంటారు. వీటన్నిటి ఫలితమే వలసవాద మనవచ్చు. రష్యాలో బోల్షివిక్ విప్లవ పితామహుడు లెనిన్ "పెట్టుబడిదారీ విధానపు అత్యున్నత దశనే సామ్రాజ్యవాదమని" వర్ణించారు.

అంతర్జాతీయ సంబంధాల అధ్యయనంలో ప్రఖ్యాతి గాంచిన అమెరికన్ రచయిత మార్గంథో, పైన వివరించిన అభిప్రాయాన్ని "ఒక సంక్లిష్ట సమస్యకు ఇచ్చిన సామాన్య వివరణ" గా పేర్కొని కొట్టివేశారు. ప్రాచీన రోమనులు, పర్షియనులు, గ్రీకులు చేపట్టిన దండయాత్రల కార్యక్రమాలు, పెట్టుబడులు, ముడి పదార్థాల సేకరణ, మార్కెట్ల సముపార్జన కొరకు చేపట్టినవా? అని మార్గంథో గట్టిగా ప్రశ్నించారు. అప్పట్లో యాంత్రికరణ లేనందున పెద్ద తరహా ఉత్పత్తులకు అవకాశాలు లేవు. కుటీర పరిశ్రమల ప్రాతిపదికగా సాగిన ఉత్పత్తులలో మిగులుకు అసలు అవకాశాలే లేవు. కాకపోతే ఆనాటి ఆర్థిక వ్యవస్థను మనం వ్యవసాయం ప్రాతిపదికగాగల స్వయం సమృద్ధ ఆర్థిక వ్యవస్థలుగా పేర్కొనవచ్చు. అధికారం, ప్రాబల్యం కోసమే సామ్రాజ్యాలను ఏర్పరచుకోవటం జరిగిందే తప్ప మార్కెట్లకోసం కాదనేది మార్గంథో భావన. ఆఫ్రికా ఖండపు సహారా ఎడారిలో వలసల వలన ఫ్రెంచి వారికి ఎలాంటి ఆర్థిక ప్రయోజనాలు కలుగ నప్పటికీ, అవకాశం ఉన్నంత కాలం వారు తమ ఆధిపత్యాన్ని కొనసాగించడానికి ప్రయత్నించారన్నది గమనార్హమైన విషయం. ఏది ఏమైనప్పటికీ అధికారం కోసమైతేనేం, లేక లాభాల పేరుతోనేం, యూరోపు ఖండదేశాలు దాదాపు 2000 సంవత్సరాలుగా ఆశియా, ఆఫ్రికా ఖండానికి చెందిన దేశాలను బానిసలుగా చేసాయన్న విషయం మరువరానటువంటిది. మొదటి ప్రపంచ యుద్ధ పరిసమాప్తినాటికి వలసలు, అర్ధవలసలు, ఆధారిత రాజ్యాలు, ప్రపంచ భూభాగంలో 72 శాతం జనాభాలో 6.3 శాతము కలిగి ఉండగా, 1938 నాటికి 59.9 శాతము భూభాగం, 63.6 శాతంగా మారింది. 1960 దశకం చివరకు భూభాగం 4 శాతం, 1.1 శాతం జనాభాగా మారాయి. ప్రస్తుతానికి వలసవాదం ఒక చారిత్రక సత్యంగా చరిత్రలో నిలిచిపోయింది. పర్యవసానంగా వలసవాదం తగ్గు ముఖం పట్టింది.

## 16.3 వలసవాదం అంతర్ధానానికి కారణాలు

1. ఆసియా, ఆఫ్రికా ఖండాల దేశాలలో జాతీయ భావం ఆవిర్భావంతో వలసవాదం అంతర్ధానం ప్రారంభమైందని చెప్పవచ్చు. వలస పాలకులు ఈ దేశాలలో ప్రవేశపెట్టిన పాశ్చాత్య విద్యయే జాతీయ భావం అంకురించటానికి ప్రధానంగా తోడ్పడిందని తెలిసినప్పుడు ఆశ్చర్యం కలుగక మానదు. భారతదేశంలో ఇంగ్లీషు భాషను భోదనా మాధ్యమంగా ప్రవేశపెట్టిన తరువాత దేశంలో బ్రిటీ ష్ పాలన కొనసాగటానికి తోడ్పడుతుందని లార్డ్ మెకాలే భావించారు. ఇంగ్లీషు భాషను, విద్యను నేర్చుకొన్న భారతీయులు రంగు రూపంలో భారతీయులుగా ఉన్నప్పటికీ అభిరుచులు, ఆలోచనల పరంగా ఆంగ్లేయతను సంతరించుకొని బ్రిటీష్ పాలన కొనసాగింపును అభిలషిస్తారనటంలో సందేహంలేదని మెకాలే అనుకొన్నారు. కాని ఆయన ఆలోచనలకు భిన్నంగా పాశ్చాత్య విద్యను నేర్చుకొన్న మేధావులే భారతజాతీయోద్యమానికి నాయకత్వం వహించారు. ఫ్రెంచి, డచ్, బెల్జియం, పోర్చుగీసు వలసలలో కూడా ఇదే విధంగా జరిగింది. ఆసియా, ఆఫ్రికా ఖండాల ప్రజలు జాన్‌లాక్, రూసో రచనలతో ప్రభావితులయ్యారు. ప్రజా సంక్షేమం కొరకు ఏర్పాటైన సంస్థలే ప్రభుత్వాలన్న విషయాన్ని పై

BRAOU

ఇరువురు తత్వవేత్తలు ఎలుగెత్తి చాటారు. బ్రిటన్ అంతర్యుద్ధం, 17 శతాబ్దంలో చోటు చేసుకొన్న ఉదాత్త విప్లవం, 18వ శతాబ్దంలో ప్రముఖ సంఘటనలైన అమెరికా స్వాతంత్ర్య సంగ్రామం, ఫ్రెంచి విప్లవం, తమపై కొనసాగుతున్న పరాయి పాలనను ప్రజలు ప్రశ్నించేవిధంగా తయారు చేశాయి. కొంతమంది యూరోపియన్ చరిత్రకారులు, పురాతత్త్వ శాస్త్రవేత్తలు సల్పిన అవిరళ కృషి ఫలితంగా, ఆసియా ఖండవాసుల ప్రాచీన నాగరికత, ప్రాభవాలు ప్రపంచ దృష్టిని ఆకర్షించగల్గాయి. ఇందువల్ల కూడా ఆసియా ఖండ దేశాలు తమజాతి ఔన్నత్యం, ఆహార్యాన్ని గుర్తించేటట్లుగా చేసిందనవచ్చు.

2. ఆఫ్రో, ఆసియన్ల కంటే శ్వేత జాతీయులే ఉన్నతులు అనే సిద్ధాంతాన్ని కావాలని ప్రయత్న పూర్వకంగా పాశ్చాత్యులు ప్రచారం చేస్తూవచ్చారు. కాని 1904-1905 సంవత్సరాలలో ఆసియా ఖండపు అతి చిన్నదేశమైన జపాన్ యూరోపు ఖండంలో సువిశాల సామ్రాజ్యంగా పరిగణనపొందిన రష్యాను ఓడించటంతో శ్వేతజాతి ఔన్నత్య సిద్ధాంతపు బూటకం తేటతెల్లమయింది. ఈ సంఘటన ఆసియా ఖండంలో జాతీయ విమోచన పోరాటలకు మరింత స్ఫూర్తిదాయకమైంది. ఆసియా, ఆఫ్రికా ఖండాల ప్రజలకు శ్వేతజాతి ఔన్నత్యం బూటకమని తెలిసిపోయింది. అంతేగాక ఆధునికీకరణం, పారిశ్రామికీకరణం ద్వారా తాము కూడా యూరోపుఖండ దేశాల స్థాయికి చేరుకోగలమని గ్రహించారు. తమ తమ దేశాల పారిశ్రామికీకరణకు వలసవాదం ప్రధాన ప్రతి బంధకంగా పనిచేస్తున్నదని తలంచారు. అంతేగాక వలస వాద రాజ్యాలు మహానగరాలలో నెలకొల్పిన పరిశ్రమలను పరిరక్షించుకోవటం ద్వారా తమ ప్రయోజనాలను రక్షించుకునేందుకు ప్రయత్నిస్తున్నాయని కూడా ఆసియా, ఆఫ్రికా ఖండాల ప్రజలు తెలుసుకోగల్గారు.

BRAOU

3. పాశ్చాత్య దేశాలు ప్రధానంగా అమెరికా సంయుక్త రాష్ట్రాలు జాతీయ స్వయం నిర్ణయ సిద్ధాంతాన్ని సమర్ధిస్తూ అనేక వాగ్దానాలు, ప్రకటనలు చేసింది. అమెరికా అధ్యక్షుడైన ఉడ్రోవిల్సన్ ప్రకటించిన 14 సూత్రాల పథకంలో పోలెండ్, ఆస్ట్రియా - హంగేరీ ప్రజల జాతీయ ఆకాంక్షలను గురించి మాత్రమే ప్రస్తావించినప్పటికీ, 1918 ఫిబ్రవరిలో అమెరికన్ సెనేట్‌లో చేసిన ప్రసంగంలో జాతీయ స్వయం నిర్ణయాధికార సూత్రం అన్ని దేశాలకు వర్తిస్తుందని ప్రకటించారు. అమెరికా అధ్యక్షుడు రూజ్‌వెల్ట్, బ్రిటీష్ ప్రధాని విన్‌స్టన్ చర్చిల్ 1941 లో సమావేశమై ప్రకటించిన "అట్లాంటిక్ ఛార్టర్" అన్ని దేశాల ప్రజలకు తమకు కావలసిన ప్రభుత్వాన్ని తామే ఎంపిక చేసుకొనే హక్కును కలిగి ఉన్నారని పేర్కొన్నది. రూజ్‌వెల్ట్‌ను అణచివేతకు గురైన దేశాల హక్కుల రక్షకుడని పేర్కొనటం అతిశయోక్తి కానేరదు. 1942 ఫిబ్రవరి 23న రేడియో ప్రసంగంలో "అట్లాంటిక్ ఛార్టరు సూత్రాలు అట్లాంటిక్ సముద్ర సరిహద్దు ప్రాంతాలకు చెందిన ప్రపంచ భూభాగానికి మాత్రమేగాక యావత్ ప్రపంచానికి వర్తిస్తాయని" రూజ్‌వెల్ట్ పేర్కొన్నారు. 1941 మార్చి 15న వైట్ హౌజ్ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, "గతంలోకాని, ప్రస్తుతంకాని, లేక ఇకముందుకాని తమతోటి ప్రజలపై అజమాయిషిలేక పెత్తందారీ తనాన్ని చలాయించే జాతికి చెందిన వారెవరూ ఈ భూమిపై ఉండబోరని, ఎంతచిన్నదైనప్పటికీ ప్రతిజాతికి తమ జాతీయతను పెంపొందించుకొనే సహజహక్కు కలిగి ఉన్నదనే అంశాన్ని మనం నమ్ముతున్నామని వివరించాడనేది గమనార్హమైన విషయం. దీనితోపాటు ఐక్యరాజ్యసమితి అధ్వర్యంలో వలసల విషయాల కొరకు ఒక ధర్మ కర్తృత్వ మండలిని ఏర్పరచి, ఆయా ప్రజలు స్వేచ్ఛ పొందటానికి సిద్ధం చేయాలని రూజ్‌వెల్ట్ ప్రయత్నించారు. కాని ఆయన ప్రతిపాద

నలను విదేశాంగ శాఖలోని ఒక వర్గం వలస సమస్యలను లేవనెత్తటం ద్వారా యూరోపు- అమెరికా సంబంధాలలో ఉద్రిక్తతలను ప్రవేశపెట్టడం సరికాదన్నారు. అందువల్లనే 1944 లో ఐక్యరాజ్యసమితి వ్యవస్థకు తుది రూపం ఇవ్వడానికి ఏర్పరచిన డంబార్టన్ ఓక్స్ సమావేశంలో ధర్మకర్తృత్వ సమస్యను విస్మరించారు. రాజకీయాలను ఆయన "సాధ్యాసాధ్యాలకళ" గా అభివర్ణించారు. ఆదర్శానికి అనుగుణంగా నడవటం అన్ని సందర్భాలలోను సాధ్యంకాకపోవచ్చు. అయినప్పటికీ పాశ్చాత్య దేశాల నాయకుల ప్రవచనాలే వలస ప్రజల కాంక్షలకు విస్తృత ప్రజామోదాన్ని అందించాయనవచ్చు.

4. 1917 అక్టోబరు రష్యన్ విప్లవం కూడా దాని వలసవాద వ్యతిరేక నినాదం జాతీయోద్యమాలకు మంచి స్ఫూర్తిని కలుగ చేసింది. ఐతే సోవియట్ రష్యా కూడా సామ్రాజ్యవాద విధానాన్నే అనుసరించిందన్న సత్యాన్ని మనం గుర్తుంచుకోవాల్సి ఉంది. బాల్టిక్ రిపబ్లిక్‌లను, తూర్పు పోలెండ్, ఫిన్లాండ్‌లోని 1/10 వంతు భాగం, ఉత్తర బుకోనివా, రుమేనియా నుండి బెస్సర్బియా, జపాను నుండి కురైల్ దీవుల ఆక్రమణ దాని సామ్రాజ్యవాద విధానాలకు అద్దంపడుతున్నాయి. వీటికితోడు సోవియట్ రష్యా తన సామ్రాజ్య వాద వ్యతిరేక నినాదాలతో ఆఫ్రో- ఆసియన్ దేశాలను ఆకర్షించగల్గింది. ఒకవైపు సామ్రాజ్యవాద వ్యతిరేక నినాదాన్ని వల్లిస్తూ మరొక వైపు లెనిన్ భారతదేశ విమోచనకు దోహదం చేయడానికి బదులుగా బ్రిటన్‌తో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవటానికే ఎక్కువ శ్రద్ధ చూపారు. తూర్పున బ్రిటీష్ ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఎలాంటి చర్యను చేపట్టనని రష్యా సూత్రప్రాయంగా ప్రకటించాలన్న వాణిజ్య ఒప్పంద పత్రాన్ని బ్రిటన్ 1920లో తయారు చేసింది. లెనిన్ ఈ పత్రంలోని షరతులను అంగీకరించారు. సోవియట్ ప్రభుత్వం ఒప్పందం పత్రం మీద సంతకం చేసింది.

BRAOU

జాతీయ విమోచనోద్యమాలన్నీ కమ్యూనిస్టేతరమే అయినందున 1919లో లెనిన్ ఏర్పరచిన కోమింటర్న్ వాటిని బలపరచాలా లేదా అన్న సందిగ్ధంలో పడింది. జాతీయ విమోచనోద్యమాలకు విప్లవ జాతీయోద్యమాలన్న భావజాలంతో సరిపుచ్చుకొన్నారు.

సోవియట్ రష్యా ప్రయోజనాల నేపథ్యంలో వలసలలోని జాతీయోద్యమాలపట్ల అనుసరించాల్సిన దృక్పథం విషయంపై 1920 జులై, ఆగస్టులలో జరిగిన కొమింటర్న్ రెండవ కాంగ్రెసు సమావేశాలలో లెనిన్, ఎం. ఎన్. రాయ్‌లు సుదీర్ఘంగా చర్చించారు. వలసలు, జాతీయ సమస్యల విషయంలో కొమింటర్న్ లెనిన్ విధానాన్ని అవలంభించింది. అవలంభించుటకు ఆమోదించిన కొన్ని విషయాలు: (1) కొమింటర్న్ అన్ని దేశాల శ్రామిక వర్గాలను సమైక్య పరచాలి. అలా సమైక్య పరచటం ద్వారానే జాతి దోపిడీని, అసమాన హక్కుల అంతమొందించి పెట్టుబడి దారి విధానంపై విజయం సాధించటం సాధ్యమవుతుంది. (2) వలసలలో కొనసాగుతున్న జాతీయ విమోచనోద్యమాలకు కమ్యూనిస్టు పార్టీలు అన్ని మద్దతు ఇవ్వాలి. మద్దతు ఏ విధంగా ఉండాలన్న విషయాన్ని ఆయా వలస ప్రాంతాలలోగల కమ్యూనిస్టు పార్టీలతో చర్చించి నిర్ణయించాలి. (3) వలసలలోని జాతీయోద్యమాలన్నింటికి సోవియట్ యూనియన్‌తో సన్నిహిత సంబంధాలు ఏర్పడాలి. ఈ సంబంధం ఎలా ఉండాలన్న విషయాన్ని ఆ ప్రాంతాలలోని కమ్యూనిస్టులు సాధించిన ఉద్యమ ప్రగతిని అనుసరించి ఉండాలి (4) వెనుకబడిన దేశాలు, వలస ప్రాంతాలలోని విప్లవ ఉద్యమాలన్నింటిలోను కొమింటర్న్

తాత్కాలికంగా మమేకమవ్వాలి. అవసరమైతే వాటితో కలిసి పని చేయాలి. ఆయా ప్రాంతాలలో అప్పుడప్పుడే రూపొందుతున్న కార్మికోద్యమాలతో జాతీయ ఉద్యమాలను కలపరాదు.

జాతీయోద్యమాలకు మద్దతు ఇవ్వాలన్న కొమింటర్న్ నిర్ణయం వలస రాజ్యాలకు మింగుడు పడని విషయంగా తయారయింది. సోవియట్ రష్యా ప్రాబల్యం తమ వలస ప్రాంతాలలో వృద్ధి చెందుతుం దన్న భయం వలసల అధిపతులను ప్రజల కోరికల సంతృప్తి పరచటానికి ఉదారంగా వ్యవహరించటానికి దోహదపడిందని చెప్పవచ్చు.

5. సుదీర్ఘ కాలం సాగిన ద్వితీయ ప్రపంచ యుద్ధం కూడా సామ్రాజ్య వాద రాజ్యాల ఆధిపత్యం వలసలలో తొలగిపోవటానికి దోహదం చేసిందనవచ్చు. యుద్ధం పర్యవసానంగా బ్రిటన్, ఫ్రాన్సు, హాలెండ్, ఇతర యూరోపియన్ రాజ్యాలు తీవ్రమైన ప్రాణ, ఆస్తి నష్టాలకు గురయ్యాయి. యుద్ధానంతరం ఈ దేశాల ఆర్థిక వ్యవస్థలు అస్తవ్యస్తమవటమేగాక పరిశ్రమలు పతనమయ్యాయి. ఆహారాది నిత్యావసర వస్తువులకు తీవ్రమైన కొరత ఏర్పడింది. రవాణా వ్యవస్థ స్తంభించటంతోపాటు నిరుద్యోగ సమస్య తల ఎత్తింది. రెండవ ప్రపంచ యుద్ధానికి ముందు అగ్రరాజ్యంగా విలసిల్లిన బ్రిటన్ యుద్ధానంతరం ప్రాముఖ్యతను కోల్పోయింది. దేశం లోపల అనేక సమస్యలతో సతమతమవుతున్న వలసరాజ్యాలు తమ వలసలలో వృద్ధి చెందిన జాతీయోద్యమాలను అణచివేసే సాహసం చేయలేకపో యాయి. అందుకు అవసరమైన అర్థబలం, అంగబలం, ఆకాంక్ష సన్నగిల్లాయి. ఇదే సమయంలో యుద్ధకాలంలో వలస ప్రాంతాలలో స్థానికులతో రూపొందిన సైన్యం జాతీయ భావాల ప్రచారానికి బాగా తోడ్పడింది. 1946 లో బొంబాయిలో రాయల్ ఇండియన్ నౌకాదళంలో చెలరేగిన తిరుగుబాటును ఈ సందర్భంలో పేర్కొనవచ్చు.

BRAOU

6. ఇదే సమయంలో వలసలలోని చైతన్య వంతులైన ప్రజలు స్థానిక ప్రజలపై కొనసాగు తున్న అడ్డులేని దోపిడీ ఇంకా ఎంతకాలం సాగుతుందని తమలో తాము చర్చించుకోసాగారు. వలస ప్రాంతాలలోని దోపిడీని కొనసాగించ నివ్వరాదని నిశ్చయించుకొన్నారు కూడా. 1899 లోనే సి.టి. వాన్ డేవెంటర్ (C.T. Van Deventer) ఇండోనేసియాలో డచ్చి పాలన కొనసాగటాన్ని వ్యతిరేకించారు. ఇలాంటి వారి సంఖ్య చాలా తక్కువే. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత సామ్రాజ్యవాద దేశాలలోని కొంతమంది వలస పాలన ఇంకా ఎంతో కాలం కొనసాగలేదన్న సందేహాన్ని ప్రకటించసాగారు. ఉదాహరణకు బ్రిటన్‌లోని లేబరుపార్టీ బ్రిటీష్ ప్రభుత్వం తన వలస వాద విధానాన్ని మార్చుకోవాలన్న అవసరాన్ని గుర్తించింది. లేబరుపార్టీ ప్రభుత్వం కాలంలోనే భారత దేశం బర్మా, శ్రీలంక, పాకిస్థాన్ దేశాలు స్వాతంత్ర్యాన్ని పొందాయి.

ఈ విధంగా 1940 దశకంలో వలస ప్రాంతాలలో విమోచనోద్యమం ప్రక్రియ ప్రారంభమయింది. మనం ఇక్కడ అన్ని వలస ప్రాంతాలలోని జాతీయ విమోచనోద్యమాలను చర్చించటం సాధ్యం కాదన్న విషయాన్ని గ్రహించాలి. భారతదేశ విమోచనం కొరకు మహాత్మాగాంధీ ఒక ప్రత్యేకమైన పద్ధతిని అవలంబించారన్నది జగద్విదితమే. అంగోలా విమోచనం, మొజాంబిక్ విమోచన ఫ్రంటులు తమ దేశాల విమోచనం కొరకు హింసాయుత ఉద్యమాలను చేపట్టాయి. ఈ పాఠ్యాంశంలో స్థలా భావం కారణంగా, ఇండోనేసియా, వియత్నాం, దక్షిణాఫ్రికాల జాతీయోద్యమాలను చర్చించాం.

Dr. BRAOU LIBRARY Acc. No: — CH-0142
Class No:

## 16.4 ఇండోనీసియా

ఇండోనీసియా 13,667 దీవులతో కూడిన సువిశాల దేశం. ఈ దీవులలో 12,700 దీవులు అవాస యోగ్యమైనవికావు. 1884లో జర్మనీ భూగోళ శాస్త్రవేత్త ఈ దీవులకు ఇండోనీసియా అవినామకరణం చేశారు. అంతకు పూర్వం ఈ ద్వీపాల సముదాయాన్ని ఉచ్చి తూర్పు ఇండియాగా వ్యవహరించేవారు. ఇండోస్ (INDOS) నిసోస్ (NESOS) అనే పదం నుండి ఇండోనీసియా పదం ఆవిర్భవించింది. ఇండోనీసియా రబ్బరు, టిన్, ఆయిల్, రాగి మొదలైన విలువైన సహజ వనరులను కలిగి ఉంది. సహజ వనరుల విషయంలో ఇండోనీసియాది ప్రపంచంలో మూడవ స్థానం. సహజ వనరులే 17వ శతాబ్దంలో హాలెండ్ దృష్టిని ఆకర్షించిందనటం అతిశయోక్తిగాదు. 1602 లో డచ్చి ఈస్టిండియా కంపెనీ రూపొందింది. ఈ కంపెనీకి డచ్చి ప్రభుత్వం దూర ప్రాచ్యంతో వాణిజ్యానికి గుత్తాధిపత్యం ఇవ్వటమేగాక, సైన్యం, నౌకాదళపు మద్దతును కూడా ప్రకటించింది. 1650-80 మధ్యకాలంలో ఇండోనీసియా సముద్ర తీర ప్రాంతాలలో కంపెనీ ప్రాధాన్యత బాగా వృద్ధి చెందింది. 18వ శతాబ్దపు ఆరంభం నాటికి జావాలోని సగం ప్రాంతం డచ్చి ఈస్టిండియా కంపెనీ ఆక్రమణలోకి వచ్చింది. 1910 నాటికి మొత్తం ఇండోనీసియా దీవులపై డచ్చివారి అధికారం నియంత్రణ సువ్యవస్థితం అయింది.

అవినీతి అస్తవ్యస్తపు పాలనవల్ల 1798లో కంపెనీదివాలా తీసింది. అప్పుడు ఇండోనీసియా ప్రాంతా న్నంతా డచ్చి ప్రభుత్వం తన నిర్వహణలోకి తీసుకొంది. ఇండోనీసియాపై ఆధిపత్యాన్ని పొందిన డచ్చి వలసపాలకులు తమ దేశపు ప్రయోజనాల నిమిత్తమే వలనలపై ఆధిపత్యం కొనసాగిస్తున్నామన్న విశ్వాసాన్ని వెల్లడించారు. నెపోలియన్ యుద్ధాల కాలంలో కొద్ది కాలం ఈ దీవులు బ్రిటీష్ ప్రభుత్వ యాజమాన్యంలోకి వెళ్ళినా తిరిగి 1816లో జావాపై డచ్చివారి ఆధిపత్యం పునరుద్ధరింపబడింది. ప్రిన్స్ డిపిన్‌గొరా (Diponegore) ఇస్లాం మతాన్ని సమైక్యత సాధనంగా వాడుకొని మొదటి సారి డచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతిఘటించారు. ఆయన 1825 లో యూరోపియనులపై పవిత్ర యుద్ధాన్ని ప్రకటించారు. ఇది డచ్చి పాలనకు మొట్టమొదటి ప్రతిఘటన. దీనిని డచ్చి ప్రభుత్వం 1830లో అణచివేసింది. దాదాపు 15000 మంది డచ్చివారు, 2,00,000 ఇండోనీసియన్లు యుద్ధంలో మరణించారు.

ప్రతిఘటన పర్యవసానంలో హాలెండ్ ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుంది. ఈ సమస్యను పరిష్కరించటానికి నాటి జావా గవర్నరు జనరల్, జోనాసీస్ వాన్ డెన్‌బోస్ (Johannes Van Den Boseh) 1830 లో భూమిసాగు విధానాన్ని ప్రవేశపెట్టారు. దీని ప్రకారం ప్రతి గ్రామంలో సాగుబాటులోగల భూమిలో అయిదవవంతు భూమిని ఎగుమతికి పనికివచ్చే ఇండిగో, చక్కెర, పొగాకు, టీ, సుగంధ ద్రవ్యాలకు కేటాయించారు. ఆ కేటాయించిన భూమిలో పండిన పంటలను ప్రభుత్వానికి చెల్లించే పన్నులకు బదులుగా జమకట్టాలి. 1825లో నెలకొల్పిన నెదర్‌లాండ్స్ ట్రేడింగ్ కంపెనీ ద్వారా ఉత్పత్తులు ఎగుమతి అవుతుండేవి. డచ్‌రాజు ముఖ్య వాటా దారుగా, ఇండీస్ వ్యాపారంలో ఉన్న వ్యాపారులందరూ కూడి ఈ కంపెనీ ఏర్పాటైంది. ఈ విధానం పర్యవసానాన్ని దాదాపు 1843-48ల మధ్య కాలంలో జావాలో ఏర్పడిన కరువు పరిస్థితులలో చూడవచ్చును.

BRAOU

మూసివేసిన డచ్ ఈస్టిండియా కంపెనీ 1877 వరకు చేసిన రుణాలను ఈ విధానం తీర్చివేసింది. 1831 – 1877 సంవత్సరాల మధ్య కాలంలో ఈస్టిండీస్ ఉత్పత్తులు ప్రతి సంవత్సరం సరాసరి 18 వేల మిలియన్ల గిల్డర్స్ (డచ్‌కరెన్సీ) ను హాలెండ్‌కు సంపాదించి పెట్టాయి. అప్పట్లో డచ్ జాతీయ బడ్జెట్ ప్రతి సంవత్సరం 60 మిలియన్ల గిల్డర్స్ ఉండటాన 18వేల మిలియన్ల గిల్డర్స్‌ను పెద్ద మొత్తంగానే భావించాల్సి ఉంది.

ఈ ఇండీస్ దీవుల మీద కొనసాగుతున్న దోపిడీ చాలా మంది ఉదారవాద డచ్చిరాజకీయ వేత్తల హృదయాలను కలచివేసింది. కనార్డ్ టి. వాన్ డివెంటర్ (Conrad T.Van Deventer) హాలెండ్ దేశం ఇండోనేసియా ప్రజల సంక్షేమాన్ని విస్మరించిదాని సహజ సంపదలను దోచుకుంటున్నదన్న విషయాన్ని తెలియచెప్పిన ఆత్మగౌరవపు అప్పు (A Debt of Honour) అన్ని శీర్షికతో ఒక కరపత్రాన్ని విడుదల చేసిన మొట్టమొదటి డచ్‌ఉదారవాది. పర్యవసానంలో ఎథికల్ పార్టీ ఆవిర్భవించింది. అన్యాయమైన పన్నులను రద్దుచేయాలని విద్యావ్యాప్తికి, సమాజ శ్రేయస్సుకు తోడ్పడాలని, రాజకీయాలలో నాయకులకు సరి అయిన స్థానాన్ని కల్పించాలని ఈ పార్టీ కోరింది. 1902 నాటికి ఈ కోరికలన్నీ హాలండ్ అధికార విధానాలుగా మారాయి.

కొన్ని నూతన విధానంలోని ఔదార్యత చాలా మంది నాయకులకు నచ్చలేదు. విద్యావంతుల వర్గం స్వయం పరిపాలనను అభిలషించసాగారు. ఉన్నత ఉద్యోగాలన్నింటిలోనూ డచ్‌వారే ఉండటంవల్ల ఇండోనేషియన్లులకు స్థానం లభించలేదు. దీంతో వారి ప్రగతికి అడ్డంకి ఏర్పడింది. జాతి చైతన్యం విస్తృత్ కావటంవల్ల 1908 నుండి ఇండోనేసియాలో చాలా మత, రాజకీయ, సాంస్కృతిక సంఘాలు రూపొంది తమ ప్రభావాన్ని ప్రదర్శించనారంభించాయి. వీటన్నింటిలోనూ 1908 లో జావా డాక్టరు సుధిరోహాసుడో స్థాపించిన బుడి హుటోమా (Budi-Utomo) మొట్టమొదటి సంస్థ. ఇదికొద్ది మంది పెద్దలకే పరిమితమై రాజకీయాలకన్న సాంస్కృతిక విషయాలకే ప్రాధాన్యం ఇచ్చింది. ప్రజామద్దతు పొందుతున్న ఏసంస్థ నైనా అణచివేయటం డచ్చివారి విధానపు ప్రధాన లక్షణం. ప్రతిస్పందనగా డచ్ ప్రభుత్వం కంటితుడుపుగా 1916 లో వోక్స్‌రాడ్ (Volksrod) ప్రజా మండలిని ఏర్పాటుచేసింది. ఈ ప్రజా మండలికి ప్రభుత్వంపైన ఎలాంటి పర్యవేక్షణాధికారం ఇవ్వలేదు. ప్రభుత్వ విధానాలను చర్చించే విమర్శించే అధికారం మాత్రమే ఇచ్చారు. ఈ మండలి సభ్యత్వం ఎన్నికైన ప్రతినిధులు నామినేటెడ్ సభ్యుల మిశ్రమం. ఎన్నికైన సభ్యులు ఇండోనేసియనులు, ఇండోనేసియాలో స్థిరపడ్డ ఆశియన్లు. ఇండోనేసియాలో ఆవిర్భవించిన చాలా పార్టీలు గ్రూపులలో మూడింటిని ప్రధానంగా పేర్కొనవచ్చు. తాన్ మలాకా (Tan Malaka) 1920లో స్థాపించిన ఇండోనేసియా కమ్యూనిస్టుపార్టీ. అది ఇండోనేసియా పరిపూర్ణ స్వాతంత్ర్యాన్ని కోరింది. ఆత్మస్థైర్యంతో ఈ పార్టీ 1926-27లో చేసిన తిరుగుబాటు విప్లవాన్ని వలస ప్రభుత్వం అణిచివేసింది. ఆ తరువాత 20 సంవత్సరాలపాటు పార్టీ నామమాత్రంగానే ఉండిపోయింది. 1920లో సుకర్నో అనే ఇంజనీరు బాండుంగ్ నగరంలో జనరల్ స్టడీక్లబ్‌ను స్థాపించారు. ఇస్లాం కమ్యూనిజంలో ఏ రకమైన సామాజిక, రాజకీయ నిబద్ధతలకు ప్రమేయం లేకుండా జాతీయ భావాన్ని వ్యాప్తి చెందించటం క్లబ్బు ప్రధాన ఆశయం అయింది. 1927లో ఇండోనేసియన్ నేషనలిస్టు పార్టీ ఏర్పడింది. దాన్ని ప్రధాన నాయకుడు సుకర్నో అయ్యారు. వలసవాద వ్యతిరేక, పెట్టుబడిదారీ వ్యతిరేక ప్రాతిపదికలపై సుకర్నో ప్రజలను ఆకట్టుకోవడంలో

BRAOU

ఘనవిజయం పొందిన సుకర్నోను ప్రభుత్వం నిర్బంధించి పార్టీని రద్దు చేసింది. ప్రజా సమూహాల పార్టీల కన్నా విద్యావంతులైన కొద్ది మంది కార్యకర్తలతో రూపొందే పార్టీ జాతీయ ఉద్యమానికి బాగా సేవచేయగలదని మహ్మద్ హట్టా, సుల్తాన్ జహీర్ భావించారు. కొద్ది ప్రముఖులతో ప్రారంభమైన ఈ ఉద్యమం క్రమంగా పెరిగి స్వాతంత్ర్యోద్యమానికి పట్టు కొమ్మగా మారుతుందని భావించారు. ఈ లక్ష్యసాధనకు వారు ఉద్యమాన్ని ప్రారంభించారు. 1934లో ప్రభుత్వం వీరిని అరెస్టుచేసి బాండా అనే చిన్న ద్వీపానికి పంపింది. 1942 దాకా వారు అక్కడే ఉండిపోయారు. 1931 డిశెంబరులో జైలునుండి విడుదలైన సుకర్నోకు ఘనస్వాగతం లభించింది. పార్టిండో (Partindo) పట్ల ప్రజలలో పెరుగుతున్న ఆదరణ ఆకర్షణ డచ్ పాలకులకు గుండె దడ పుట్టించింది. మళ్ళీ డచ్ ప్రభుత్వం సుకర్నోను అరెస్టుచేసి సుదూర ద్వీపాంతర వాస శిక్షచేసి పంపింది. 1942లో ఈ ద్వీపం జపాను సైన్యం ఆక్రమించేంతవరకు సుకర్నో అక్కడే గడిపారు. ఆక్రమిత ప్రాంతంలో జపాను సైన్యం రాజకీయ ఖైదీలందరినీ విడుదల చేసింది. తమ జాతీయ పతాకాన్ని ఎగురవేసుకోవటానికి, జాతీయ గీతాన్ని ఆలపించటానికి ఇండోనేసియన్లకు జపాను సైన్యం అనుమతి నిచ్చింది. డచ్చి అధికారులందరినీ నిర్బంధించారు. పర్యవసానంలో ప్రభుత్వపు ఉన్నతస్థాయి ఉద్యోగాలలో ఇండోనీసియన్లకు అవకాశం లభించింది. జపాను వారికి ఇండోనీసియన్లకు స్నేహం కొనసాగింది. కాని జపాను తనయుద్ధ అవసరాల నిమిత్తం ఇండోనీసియా వనరులను దోపిడీ చేయటం ఆరంభించిందో అప్పటినుండి వారి స్నేహ సంబంధాలలో పొరపొచ్చాలు ప్రవేశించాయి. అందువల్ల తమ యుద్ధ ప్రయోజనాలనిమిత్తం, ఇండోనీసియన్ల మద్దతు పొందటం కొరకు వారికి కొన్ని మినహాయింపులు ఇవ్వాల్సిన అవసరాన్ని జపాను గుర్తించింది. జపాను యుద్ధ ప్రయత్నాలకు మద్దతు నిచ్చే లక్ష్యంతో సుకర్నో నాయకత్వంలో "ప్రజాధికార కేంద్రం" (Center of the people's power) ఏర్పడింది. ప్రజలతో కలవడానికి సుకర్నోకు జపాను ఇచ్చిన అవకాశాన్ని ఆయన ప్రజలలో జాతీయభావం సందేశాన్ని వ్యాపింపజేయడానికి ఉపయోగించారు.

యుద్ధం కొనసాగుతుండగానే ఇండోనీసియాకు స్వాతంత్ర్యం ప్రధానం చేసేటందుకు పరిశోధనా సంఘాన్ని జపాను నియమించింది. 1945 ఆగస్టు నాటికి జపాను ఓటమి సంభవమని అందరికీ తేటతెల్లమైంది. పూర్వపు కమిటీని రద్దుచేసి దాని స్థానంలో సుకర్నో అధ్యక్షులుగా మహ్మద్ హట్టా ఉపాధ్యక్షులుగా జపాను ఇండోనీసియా స్వాతంత్ర్య సన్నాహక సంఘాన్ని ఏర్పరచి 1945 ఆగస్టు 24ను ఇండోనీసియా స్వాతంత్ర్య దినంగా నిర్దేశించింది. కాని కొంత మంది జాతీయ వాదులు ఈ కమిటీ జపాను చేతిలో కీలు బొమ్మ ప్రభుత్వంగా తయారవుతుందని గ్రహించి, జపాను నిర్దేశించిన తేదీ కంటే ముందుగానే స్వాతంత్ర్య ప్రకటనం చేయాలని ఒత్తిడి చేశారు. అప్పటికే జపాను యుద్ధంలో ఓటమిని ఒప్పుకొంది. సుకర్నో, హట్టాలు కలిసి 1945 ఆగస్టు 17 నాడు ఇండోనీసియాలో మిత్రదేశాల ఆక్రమణను ప్రతిఘటించేందుకు "పేట" (Peta) అనే సాయుధ దళాన్ని ఏర్పరచారు. 1945 మధ్య నాటికి దాని సంఖ్య 1,20,000 మించి పోయింది. తరువాతి కాలంలో ఇదే ఇండోనీసియా సైన్యానికి కేంద్ర బిందువైంది. పెముదాస్ (Pemudas) అనే పారామిలటరీ దళం కూడా రూపొందింది. ఈ వర్గాలన్ని ఇండోనీసియా స్వాతంత్ర్య విప్లవంలో ప్రముఖ పాత్రను నిర్వహించాయి. సుకర్నో నాయకత్వంలోని జాతీయ వాదులు అత్యధిక జనాభాగల రెండు పెద్ద దీవులైన జావా సుమత్రాలను తమ అధీనంలోకి తీసుకొని ఇండోనీసియా రిపబ్లిక్ అవతరణను ప్రకటించారు. హాలెండులోని ఐదు వంతులమంది ఇండోనీసియా నుంచి వచ్చే ఆదాయంపైననే ఆధారపడి ఉండటంవల్ల 1/6 వంతు

BRAOU

హాలెండు సంపదను ఇండోనీసియాలో పెట్టుబడి పెట్టారు. అందువల్ల హాలెండ్ తిరిగి ఇండోనీసియాను ఆక్రమించాలన్న ఆతృత సహజమైనదే.

రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ఆర్థిక, సైనిక రంగాలలో అగ్రరాజ్యంగా ఆవిర్భవించిన అమెరికా సంయుక్త రాష్ట్రాలు జాతీయ విమోచనోద్యమాలకు గాని, వలసవాదానికిగాని మద్దతు ప్రకటించే స్పష్టమైన విధానాన్ని అవలంభించలేదు. ఆదర్శవాదాన్ని విదేశాంగ విధాన రూపకల్పనకు లక్ష్యం పెట్టుకోవటంవల్లనే అమెరికా ఈ విషయంలో డోలాయాన విధానాన్ని చేపట్టింది. అమెరికా సైనిక దళాల నాయకత్వం యుద్ధ అవసరాలు ప్రయోజనాలు లక్ష్యంగాగలది. అమెరికా విదేశాంగ శాఖ కార్యాలయంలోని చాలామంది అమెరికాకు జాతీయ విమోచనోద్యమాలను బలపరచటంలో కంటే పశ్చిమ యూరోపు మిత్రదేశాలే తమ ప్రయోజనాల సాధనకు అవసరమని భావించారు. అమెరికా సైనిక దళాల ముఖ్య అధ్యక్షుడైన జార్జి మార్షల్ వలస రాజ్యాల అధికార పునః స్థాపన ప్రయత్నాలలో అమెరికా జోక్యం చేసుకోకూడదన్న భావాన్ని ప్రకటించారు. 1944 ఫిబ్రవరిలోనే అమెరికా సైనిక దళాల అధిపతి జనరల్ మెకార్థర్ హాలెండు నుండి ఇండోనీసియాకు సార్వభౌమత్వం బదలాయింపు విషయంలో ఒక పౌరసంబంధ ఒప్పందం చేశారు.

1945 జూలైలో జరిగిన పోట్స్డాం సమావేశంలో ఇండోనీసియాను అమెరికా సైనిక పరిధి నుండి తొలగించి బ్రిటీష్ నియంత్రణకు అప్పగించారు. ఈ బదలాయింపుకు బ్రిటన్ సంసిద్ధంగా లేకపోవటం ఇండోనీసియన్ జాతీయ వాదులు తమ పరిస్థితిని చక్కబరచుటకు చక్కటి అవకాశం కలిగింది. భారతీయ సైనికులను ఇండోనీసియానుండి వెనక్కి పిలిపించాలన్న డిమాండు భారతదేశంలో పెరిగింది. పర్యవసానంగా, బ్రిటీష్ సేనల ఉపసంహారణకు వీలుకలిగించేటందుకు సుకర్నో ప్రభుత్వంతో చర్చలు జరపమని హాలెండును కోరింది. ఈ సమయానికి ప్రచ్ఛన్న యుద్ధ మేఘాలు ప్రపంచాన్ని ఆవరించాయి. రాజకీయ ప్రయోజన లబ్ధికొరకు వలసవాద విషయాలలో సోవియట్ యూనియన్ శ్రద్ధ కనబరచసాగింది. 1946 జనవరిలో ఉక్రెయిన్, ఇండోనీసియాలలో బ్రిటీష్ సైనిక చర్యల సమస్యను ఐక్యరాజ్య సమితిలో రష్యా లేవనెత్తింది. ప్రపంచ శాంతికి భంగకరంగా ఉన్నందున సమితి జోక్యం కలిగించుకోవాలని సోవియట్ రష్యా కోరింది. తదుపరి నెలలో సోవియట్ తీర్మానం వీగిపోయినప్పటికీ, సోవియట్ రష్యా ఉద్దేశ్యాలు అమెరికాకు ఆందోళన కలిగించాయి. సోవియట్ రష్యా ఉద్దేశ్యాలతో పాటుగా ఇండొనీసియాలో అమెరికాకు చాలా ఆర్థిక ప్రయోజనాలు ఉన్నాయి. రెండవ ప్రపంచ యుద్ధం ఆరంభమయ్యే నాటికి ఇండోనీసియాలో అమెరికన్ పెట్టుబడులు 25 మిలియన్ల డాలర్లుగా ఉన్నాయి. 1939లో ఇండోనీసియా ఎగుమతులలో 20 శాతము అమెరికాకు చేరేవి. 1940 లో ఇండోనీసియా దిగుమతులలో 23 శాతము అమెరికానుంచి వచ్చేవి. హాలెండేతర వాణిజ్యం, పరిశ్రమలను ఇండోనీసియాలోకి రాకుండా వారించేటందుకు హాలెండ్ పాటించిన రక్షిత వాణిజ్య విధానాలపట్ల అమెరికా అయిష్టంగా ఉండేది. హాలెండ్, ఇండోనీసియా ప్రయోజనాలను సమన్వయ పరుస్తూ సమస్యకు శాంతియుత పరిష్కారం కనుక్కోవాలన్న ఆతురతను అమెరికా ప్రదర్శించింది. జర్మనీ ఆక్రమణతో సర్వనాశనమైన హాలెండ్ తన ఆర్థిక పునర్నిర్మాణం కొరకు అమెరికా ఆర్థిక సహాయంపై ఆధారపడాల్సి వచ్చింది. ఆంగ్లో-అమెరికన్ సమిష్టి ఒత్తిడి ఫలితంగా డచ్ ప్రభుత్వం

1946లో అక్టోబరులో లార్డ్ కిల్లెర్న్ అధ్యక్షతన హాలెండ్ ఇండోనేసియాలు చర్చలు ప్రారంభించాయి. జావా సుమిత్రాలలో రిపబ్లిక్ రాజ్యాంగపు ప్రభుత్వాన్ని గుర్తించటానికి హాలెండ్ అంగీకరించింది. ఆనాడున్న సైనిక స్థితిని స్థిరీకరిస్తూ 1946 అక్టోబరులో తాత్కాలిక శాంతి ఒప్పందాన్ని అంగీకరించారు. డచ్, ఇండోనేసియా, బ్రిటీష్ ప్రతినిధులతోకూడిన శాంతి పరిశీలన సంఘం రూపొందింది. 1946 నవంబరులో లింగాడ్ జెట్టీలో ఒక ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందం ప్రకారం తనకు ఏకకేంద్ర ప్రభుత్వమే అనుకూలమనుకున్నప్పటికీ, ఇండోనేసియాలో ఫెడరల్ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయ ఇండోనేసియన్లు అంగీకరించారు. జాతీయ వాదులు హాలెండ్‌కు ఇచ్చిన మినహాయింపులలో ఇది ఒకటి. జావా, సుమత్రాలు జాతీయ వాదుల చేతుల్లోనే ఉన్నాయి. పోట్స్డాం ఒప్పం ప్రకారం బ్రిటీష్ సైన్యం ద్వీపాలలో దిగినప్పటికీ జాతీయ వాదుల అధికారాన్ని కూలదోయలేదు. సుదూర ద్వీపాలు హాలెండ్ నియంత్రణలోకి వచ్చాయి. జావా ద్వీపవాసుల ఆధిపత్యం ఏర్పడుతుందన్న భయాన్ని ఇతర ద్వీపవాసులలో రేకెత్తించ హాలెండ్ ప్రయత్నించింది. మొత్తం ఇండోనేసియా జనాభాలో 85 శాతం జావా సుమత్రాలలో ఉన్నది. ఎగుమతులలో అయిదింట నాలుగు వంతులు ఈ ద్వీపాలవే.

లింగాడ్ జెట్టి ఒప్పందాన్ని అనుసరించి జనవరి, 1, 1949 నాటికి యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ ఇండొనేసియా అవతరించాల్సి ఉంది. ఇండొనేసియాలో ఫెడరల్ ప్రభుత్వం ఏర్పాటుకు రిపబ్లిక్ అంగీకరించింది. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ ఇండొనేసియాలో చేరే ద్వీపాలు ఏ పద్ధతిలో, ఏషరతులపై చేరాలో నిశ్చయించుకొనే అధికారాన్ని ఇచ్చారు. డచ్ రాణి అధ్వర్యంలోని నెదర్లాండ్స్ యూనియన్‌లో సమాన ప్రాతిపదికపై యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ ఇండోనేసియా చేర నిశ్చయించింది. రక్షణ, విదేశాంశ వ్యవహారాలను నెదర్లాండ్స్ యూనియన్ నిర్వహిస్తుంది. ఒప్పందం జరిగాక బ్రిటీష్ సైన్యం ఇండోనేసియాను వదిలి వెళ్ళింది. హాలెండ్ లింగాడ్‌జెట్టీ ఒప్పందాన్ని మనః పూర్వకంగా సమర్థించలేదు. తను దేశానికి ఇండోనేసియా ఆర్థిక వ్యవస్థ ప్రాధాన్యతను గుర్తించిన హాలెండ్ రిపబ్లిక్‌ను నాశనం చేసి తన అధికారం కొనసాగాలని కాంక్షించింది. 1947 జనవరిలో రిపబ్లిక్‌కు చెందిన నౌకాశ్రయాల ద్వారా రబ్బరు, టిన్, చక్కెర తదితర వస్తువుల ఎగుమతులను నిషేధిస్తూ డచ్ ప్రభుత్వం కొత్త వాణిజ్య నిబంధనలను ప్రకటించింది. మార్టిన్ బెర్మన్ అనే అమెరికా నౌక ఇండోనేసియా రిపబ్లిక్ నౌకాశ్రయానికి సరుకులు వేసుకోవటానికి ఫిబ్రవరిలో రాగా డచ్ వారు నౌకను స్వాధీన పరచుకొని సైనికులకు అప్పగించారు. 1947 ఏప్రిల్‌లో ఇండోనేసియా రిపబ్లికును అమెరికా, బ్రిటన్, ఇండియా, ఆస్ట్రేలియా, చాలా అరబ్ దేశాలు గుర్తించాయి.

లింగాడ్ జెట్టీ ఒప్పందాన్ని తమ ప్రయోజనాలకు అనుగుణంగా హాలెండ్ వ్యాఖ్యానించసాగింది. బొర్నియో, తూర్పు ఇండొనేసియా, రిపబ్లిక్‌లతో కూడిన మూడు అర్ధ స్వయం ప్రతిపత్తి గల్గిన రాజ్యాలతో కూడినదే యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ ఇండోనేసియాగా హాలెండ్ వ్యాఖ్యానించింది. పశ్చిమ జావాలో వేర్పాటు వాదాన్ని కొత్త వాణిజ్య నిబంధనలను రిపబ్లిక్ విమర్శించసాగింది. లింగాడ్ జెట్టీ ఒప్పందానికి వ్యతిరేకంగా ఇండోనేసియా రిపబ్లిక్ విదేశీ వ్యవహారాలను స్వతంత్రంగా నిర్వహించడాన్ని హాలెండ్ విమర్శించింది. శాంతి ఒప్పందపు ఉల్లంఘనల ఆరోపణలు, ప్రత్యారోపణలు చేయసాగారు. రిపబ్లిక్‌పై సైనిక చర్య జరపాలని హాలెండ్‌లోని కొందరు కోరసాగారు. 1947 మే 27న హాలెండ్ కొన్ని నూతన ప్రతిపాదనలు చేస్తూ రెండు వారాలలోపున ఇండోనేసియా రిపబ్లిక్

సమాధాన మివ్వాలని కోరింది. ఆ ప్రతిపాదనలలో (1) ఇండోనేసియా పైహాలెండ్ సార్వభౌమాధికారాన్ని జనవరి, 1, 1949 దాకా గుర్తించింది. (2) అప్పటి దాకా డచ్ ప్రాధాన్యతకల తాత్కాలిక ప్రభుత్వం ఇండోనేసియాను పరిపాలిస్తుంది. (3) దేశంలో శాంతి భద్రతలను కాపాడే బాధ్యతను సంయుక్త పోలీసు దళం పర్యవేక్షిస్తుంది. (4) ఏర్పాటుకాబోయే యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ ఇండోనేసియాలో రాష్ట్రాల భాగస్వామ్యాన్ని తాత్కాలిక ప్రభుత్వం పర్యవేక్షిస్తుంది. (5) ఇండోనేసియా రిపబ్లిక్ స్వతంత్రంగా విదేశాంగ విధానాన్ని నిర్వహించరాదు. డచ్ ప్రతిపాదనలు ఇండోనేసియాకు హెచ్చరిక వలె ఉన్నప్పటికీ అమెరికా, బ్రిటన్‌లు వాటిని సమర్థించాయి. హాలెండ్‌కు ఆమోద యోగ్యంకాని మార్పులతో ఇండోనేసియా ప్రతిపాదనలను అంగీకరించింది. 1947 జులైలో పోలీసు చర్యగా పేర్కొంటూ హాలెండ్, ఇండోనేసియాపై సైనిక చర్యలను ప్రారంభించింది. రెండు వారాల వ్యవధిలోనే సాయుధులైన డచ్ సైన్యం జావాలోని చాలా ముఖ్య పట్టణాలను, సుమత్రాలోని చాలా నౌకాశ్రయాలను ఆక్రమించింది. 1947 జులై 25న భారతప్రధాని నెహ్రూ బ్రిటీష్ విదేశాంగ కార్యాలయానికి ఒక టెలిగ్రాం పంపుతూ, అందులో హాలెండ్ అమెరికా బ్రిటన్‌ల ఆర్థిక సహాయంపైన ఆధారపడినందున అవి సైనిక చర్యలను నిరోధించ గలిగే వని పేర్కొన్నారు. ఈ విషయంలో బ్రిటన్ చర్య తీసుకోకపోయినట్లయితే భారతదేశం ఈ సమస్యను ఐక్యరాజ్యసమితి భద్రతా సంఘానికి నివేదిస్తానని వివరించింది. భారత్, ఆస్ట్రేలియాల విజ్ఞప్తి మేరకు 1947 జులైలో భద్రతా సంఘం సమావేశమైంది. అందులో కాల్పుల విరమణను పాటించాలని, శాంతియుత పద్ధతిలో సమస్య పరిష్కారం చేసుకోవాలని కోరిన అమెరికా ప్రతిపాదిత తీర్మానాన్ని అంగీకరించించారు. ఇరు పక్షాలు తీర్మానాన్ని అంగీకరించినప్పటికీ, పరస్పరం నిందించుకొంటూ యుద్ధ వాతావరణాన్ని కొనసాగించారు. ఆగస్టు 26, 1947 అమెరికా ప్రతిపాదించిన Good Offices Committeeని భద్రతా సంఘం అంగీకరించింది. ఇందులో అమెరికాతోపాటు హాలెండ్ సూచించిన బెల్జియం, ఇండోనేసియా సూచించిన ఆస్ట్రేలియా సభ్యులు. 1947 జులైనాటి స్థితికి సైనిక బలాలను ఉపసంహరించాలని కోరిన సోవియట్ రష్యా పోలెండ్‌ల తీర్మానం వీగిపోయింది. డచ్ నియంత్రణలోగల ప్రాంతంలో సమావేశం కావటానికి ఇండోనేసియా తిరస్కరించినందువల్ల 1947 డిశెంబరులో అమెరికా నౌకాదళానికి చెందిన రెన్ విల్లీ నౌకల్‌లో Goods Offices Committee సభ్యులు సమావేశమయ్యారు. ఈ మధ్యకాలంలో దుమ్ముదులిపే కార్యక్రమంగా వర్ణిస్తూ హలెండ్ తన సైనిక చర్యలను కొనసాగించింది. 'క్రిస్టమస్ సందేశం' పేరున 1947 డిశెంబర్ 27న GOC కొన్ని ప్రతిపాదనలను చేసింది. ఆ ప్రతిపాదనలలోని ముఖ్యాంశాలు: (1) రాజకీయ సమస్యలకు నిష్పాక్షిక, శాంతియుత పరిష్కారానికి హాలెండ్ అంగీకరించినందున, కాల్పుల విరమణ రేఖలకు సంబంధించిన హాలెండ్ స్థితిని రిపబ్లిక్ అంగీకరించింది. (2) 4, ఆగస్టు, 1947 నాటికి ముందుగల డచ్ స్థాయిని యుద్ధ విరమణ రేఖగా గుర్తించాలి. (3) ఒప్పందం అంగీకరించిన మూడు నెలలోపున రిపబ్లిక్‌లో పౌర పాలనను పునరుద్ధరించాలి. ఆ తరువాత సైనిక చర్య ఫలితంగా ఆక్రమించుకొన్న ప్రాంతాలనుండి హాలెండ్ ఉపసంహరించుకోవాలి. (4) రిపబ్లిక్, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ ఇండోనేసియాల మధ్య సంబంధాలను నిర్ణయించేటందుకును 6 నుండి 12 నెలలో స్వేచ్ఛాయుత ఎన్నికలు జరగాలి. (5) యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ ఇండోనేసియా ఆవిర్భవించేంత వరకు పరిస్థితిని పరిశీలించుటకు ఒక నిష్పాక్షిక సంఘాన్ని ఐక్యరాజ్యసమితి నియమించాలి. ఈ ప్రతిపాదనలు హాలెండ్‌కు అనుకూలాంగా ఉన్నాయి. అయినప్పటికీ

BRAOU

అయిష్టంగానే డిశెంబరు, 30, 1947 న ఇండోనేసియా అంగీకరించింది. 1948, జనవరి, 2న రాజకీయ సూత్రాలను తిరస్కరిస్తూ, సైనిక సంబంధ ప్రతిపాదనలను మాత్రమే హాలెండ్ అంగీకరించింది. తాత్కాలిక ప్రభుత్వంలో రిపబ్లిక్‌కు ఎటువంటి ప్రాతినిధ్యం ఇవ్వటం జరగదని, ఒప్పందపు అమలును పర్యవేక్షించటానికి అంతర్జాతీయ పరిశీలకుల నియామకం తమకు ఆమోద యోగ్యంకాదని హాలెండ్ ప్రకటించింది. 1948 జనవరి, 8, నాటికి G.O.C ప్రతిపాదనలను అంగీకరించినట్లయితే, హాలెండ్‌కు అందుతున్న సహాయాన్ని ఆపి వేస్తామని అమెరికా బెదిరించింది. రిపబ్లిక్ ఆందోళనను సంతృప్తి పరచే ఉద్దేశ్యంతో, అమెరికా ఆమోదంతో G.O.C. మరికొన్ని అదనపు ప్రతిపాదనలను చేసింది. అవి : (1) యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ ఇండోనేసియాలో రిపబ్లిక్ అంతర్భాగం. (2) ఒప్పందం అమలును ఐక్యరాజ్యసమితికి అప్పగిస్తారు. (3) తాత్కాలిక ప్రభుత్వంలో రిపబ్లిక్‌కు తగినంత ప్రాతినిధ్యం కల్పిస్తారు. అమెరికా సహాయాన్ని ఆపుచేస్తామన్న బెదిరింపు హాలెండ్‌చేత ఒప్పందాన్ని అంగీకరింప చేసింది. రెన్‌విల్లీ ఒప్పందంగా పేర్కొన బడుతున్న ఈ ఒప్పందంపై 1948, జనవరి, 17 వ తేదీన హాలెండ్, ఇండొనేసియాలు సంతకాలు చేశాయి. డచ్ సైనిక ప్రాంతాల వెనుకగల ప్రదేశాలనుండి ఇండోనేసియన్లు తమ 35,000 మంది సైనికులను ఉపసంహరించుకొన్నారు. కానిరెన్ విల్లీ ఒప్పందపు రాజకీయ సమస్యలను చర్చించటానికి హాలెండ్ ఎలాంటి ఆసక్తిని ప్రదర్శించలేదు. కాగా హాలెండ్ జావా, సుమత్రాలలో అనేక కొత్త రాజ్యాలను సృష్టించారు. రిపబ్లిక్‌ను సంప్రదించకుండా 1948 మార్చి 9వ తేదిన హాలెండ్ ఒక తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. రిపబ్లిక్‌ను అందులో చేరాల్సిందిగా కోరారు. ఇది రిపబ్లిక్‌కు వ్యతిరేకులైన కొంత మంది ఇండోనేషియన్లకు భాగం కల్పిస్తూ ఏర్పరచిన వలస ప్రభుత్వమే తప్ప కొత్త ఏమీ లేదు. 1948 మార్చి 18, నుండి హాలెండ్, ఇండోనేసియన్ల మధ్య రాజకీయ చర్చలు ప్రారంభమయ్యాయి. ఇండోనేసియా తనకుగల వాస్తవ సార్వభౌమత్వ హక్కుతోపాటుగా రక్షణ, విదేశ వ్యవహారాలు నిర్వహించుకొనే హక్కు ఉండాలని పట్టుబట్టింది. హాలెండ్ దీనిని తిరస్కరించింది. 1948 మార్చి 27న హాలెండ్ ఆధిపత్యంలోగల తాత్కాలిక ప్రభుత్వం బాండుంగ్ నగర్‌లో ఒక సమాఖ్య సమావేశాన్ని ఏర్పాటుచేసి రిపబ్లిక్‌కు వెలుపలగల ప్రాంతాలలోని 13 రాష్ట్రాలకు అహ్వానాలు పంపింది. హాలెండ్ అనుసరిస్తున్న వైఖరి అమెరికాకు అసంతృప్తిని కలిగించింది. 1948 జూన్ 10వ తేదీన G.O.C లోని అమెరికా, ఆస్ట్రేలియా ప్రతినిధులు మరికొన్ని కొత్త ప్రతిపాదనలు చేశారు. ఈప్రతిపాదనలను దొబయ్ - క్రిటిక్లీ (Doboi-Critchly) అని పిలుస్తున్నారు. (1) వీటిలో రాజ్యాంగ నిర్మాణసభను ఎన్నుకొనేటందుకు గాను ఇండోనేసియా అంతటా G.O.C పర్యవేక్షణలో ఎన్నికలు జరగటాన్ని సూచించింది. (2) అంతరంగిక, విదేశ వ్యవహారాల నిర్వహణాధికారంగల తాత్కాలిక ప్రభుత్వం నియమించబడాలి. (3) నూతన రాజ్యాంగం రూపొంది, స్వాతంత్ర్యం ప్రధానం అయేంతవరకు సార్వభౌమాధికారం హాలెండ్‌కే ఉంటుంది. (4) ఆర్థిక, సైనిక, సాంస్కృతిక హక్కులు పరిరక్షింపబడే విధంగా రూపొంధిన నూతన రాజ్యాంగాన్ని ఇండోనేసియా హాలెండులు అంగీకరించాకనే సార్వభౌమాధికారం యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ ఇండోనేసియాకు బదలాయింపు చేస్తారు. రెనివిల్లీ ఒప్పందం ప్రాతిపదికగా చర్చలు జరగాలని హాలెండ్ పట్టు పట్టింది. దొబోయ్-క్రిటిక్లీ ఒప్పందం బహిరంగంగా ప్రకటించకముందే పత్రికల వారికి వెల్లడయిందన్న సాకుతో 1948 జూన్ 16న చర్చల నుండి హాలెండ్ ఉపసంహరించుకొంది. ఈ మధ్యలో రిపబ్లిక్‌లో వామపక్షాలు ఏర్పరచిన పీపుల్స్ డెమెక్రాటిక్ ఫ్రంట్ హాలెండ్, పాశ్చాత్య దేశాల

BRAOU

ఒత్తిడులకు లొంగ వద్దని ప్రభుత్వాన్ని గట్టిగా కోరింది. సోవియట్ రష్యాలో 12 సంవత్సరాల ప్రవాస జీవితం గడిపిన అనంతరం 1948 ఆగస్టులో ఇండోనేసియా కమ్యూనిస్టుపార్టీ నాయకుడు ముస్సో (Musso) స్వదేశం చేరుకొన్నాడు. తూర్పు జావాలోని మాడియా (Madian) రిపబ్లిక్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేయ ప్రయత్నించారు. అక్టోబరు వరకు ఆ తిరుగుబాటును అణచివేశారు.

G.O.C. లో అమెరికా ప్రతినిధి స్థానంలో కొత్తగా వచ్చిన కొహరన్ (Cochran) పూర్వపు ఒప్పందాన్ని సవరించారు. ఇండోనేసియా సమాఖ్య లక్షణాలను పటిష్టపరచే ఎటువంటి శాసనాన్నయినాసరే తిరస్కరించే అధికారాన్ని రిపబ్లిక్ ఆధిపత్యాన్ని నిరోధించుటకు అవసరమైతే వీటో అధికారం డచ్ ప్రభుత్వానికి కట్టబెట్టారు. దీన్ని హాలెండ్ అంగీకరించింది. పర్యవసానంలో పూర్వపు ఒప్పందపు లక్ష్యాలు తారుమారయ్యాయి. సైనిక వర్గాలు వ్యతిరేకించినా రిపబ్లిక్ దీన్ని అంగీకరించింది.

ఈ సందర్భంలో యూరోపు ఖండంలో ఏర్పడిన పరిస్థితులను పరిశీలించటం చాలా ఆవశ్యకం. 1948 ఫిబ్రవరిలో చెకొస్లోవేకియాలో కమ్యూనిస్టు తిరుగుబాటు విజయం కావటంతో, తూర్పు యూరోపియన్ రాజ్యాలలో కమ్యూనిజాన్ని నెలకొల్పే స్టాలిన్ లక్ష్యం పూర్తి అయింది. అంతకు ఒక సంవత్సరం ముందే అమెరికా తన ఏకాంత వాద విధానానికి స్వస్తి చెప్పి, ట్రూమన్ సిద్ధాంతం ద్వారా కమ్యూనిజం వ్యాప్తి నిరోధనానికి శ్రీకారం చుట్టింది. యూరోపు ఖండ దేశాల ఆర్థిక వ్యవస్థల పునర్నిర్మాణం నిమిత్తం అమెరికా మార్షల్ పథకం ద్వారా పెద్ద ఎత్తున సహాయం అందించసాగింది. హాలెండ్ మార్షల్ పథకం ద్వారా అమెరికా నుండి పొంది నంత మొత్తాన్ని ఇండోనేసియాలో ప్రచారం నిమిత్తం ఖర్చుపెట్టిందన్న విమర్శలు తల ఎత్తాయి. దక్షిణాసియాలోని జాతీయోద్యమాల పట్ల పాశ్చాత్య దేశాలు నిర్దయగా వ్యవహరించినట్లయితే అవి సోవియట్ రష్యా వైపు మొగ్గే ప్రమాద ముందని అమెరికా కేంద్ర గూఢచారి వ్యవస్థ డైరక్టర్ మేజర్ జనరల్ బోలింగ్ ఆందోళనను వ్యక్తపరిచారు. డచ్-ఇండోనేసియా సమస్య విషయంలో అమెరికా తాటస్థ్య విధానాన్ని అవలంబిస్తున్నట్లు కన్పించినా డచ్చివిధానం వైపే సానుభూతిగా ఉన్నప్పటికీ డచ్చివారు అవలంబిస్తున్న విధానాల పట్ల అసంతృప్తిని వెలిబుచ్చింది. అమెరికా ఒత్తిడులవల్ల హాలెండ్, రిపబ్లిక్‌తో చర్చలు జరిపినప్పటికి రాజీ పరిష్కారానికి సంసిద్ధ పడలేదు. 1948 డిశెంబరులో సవరించిన కోక్రాన్ ప్రణాళికను ఒక్క రోజు వ్యవధిలోనే అంగీకరించాల్సిందని హాలెండ్, రిపబ్లిక్‌ను కోరింది. మరుసటి రోజే హాలెండ్ తిరిగి ఇండోనేసియాలో రెండవసారి పోలీసు చర్యను ప్రారంభించింది. అదేరోజు మధ్యాహ్నం వరకు రిపబ్లిక్ ముఖ్యపట్టణమైన జాకార్తాను హాలెండ్ ఆక్రమించి అధ్యక్షుడు సుకర్నోను, ప్రధాన మంత్రి హట్టాతో సహా సగం మంది మంత్రివర్గ సభ్యులను అరెస్టుచేసింది. 1948 డిశెంబరు చివరినాటికి జావా, సుమిత్రాలనోని అన్ని ముఖ్యపట్టణాలను హాలెండ్ వశపరచుకొంది. హాలెండ్ చర్యను ప్రపంచమంతా గర్హించింది. డిశెంబరు చివరి వారంలో కాల్పులను విరమించి నాయకులను విడుదలచేయమని హాలెండ్‌ను కోరుతూ భద్రతా సంఘం ఒక తీర్మానాన్ని అంగీకరించింది. హాలెండు చర్యను ఖండించేందుకు ఆశియాదేశాల సమావేశాన్ని 1949 జూన్ 2న ఏర్పాటు చేస్తున్నానని భారత ప్రధాని నెహ్రూ ప్రకటించారు. ఇందువల్ల పాశ్చాత్య దేశాలకు ఆశియా దేశాలకు మధ్య వైవిధ్యభావాలు పెరిగే ప్రమాదం ఉందని అమెరికా ఆందోళనను వ్యక్తపరిచింది. హాలెండ్‌కు అమెరికా మార్షల్ పథకం కింద అందిస్తున్న సహాయాన్ని నిలిపివేయాలని కోరుతూ 1949 ఫిబ్రవరి 7న అమెరికా సెనేట్‌లో 10 మంది సెనేటర్లు తీర్మానాన్ని ప్రతిపాదించారు.

BRAOU

అమెరికా సహాయం నిలిచిపోయి ఏకాకిగా ఉండాల్సి వస్తుందన్న భయంతో హాలెండ్ తన వైఖరిని మార్చుకోవాల్సి వచ్చింది. 1949 జులైన సుకర్నో, హట్టాలను జైలునుండి విడుదల చేసింది. 1949 అగస్టు 1 నుండి కాల్పుల విరమణ ఒప్పందం అమలులోకి వచ్చింది. 1949 ఆగస్టు 23న ది హేగ్ నగరంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఇండోనేసియా స్వాతంత్ర్యాన్ని అంగీకరించారు. డిశెంబరు 27, 1949 ఇండోనేసియా స్వాతంత్ర్యం పొందింది. పశ్చిమ ఇరియన్, ఇండోనేసియాల మధ్య జాతిమత వైరుధ్యాలున్నవనే కారణంగా దానికి స్వాతంత్ర్యం ప్రధానం చేయహాలెండ్ నిరాకరించింది. 1962 లో పశ్చిమ ఇరియన్ ప్రాంతం ఇండోనేసియాలో కలిసేంతవరకు హాలెండ్ ఇండోనేసియాల మధ్య వివాదం కొనసాగింది

## 16.5 వియత్నాం

క్రీ.పూ. మూడవ శతాబ్దం నుండి క్రీ.శ 939లో స్వతంత్ర దేశంగా ఆవిర్భంచే వరకు వియత్నాం చైనా ఆధిపత్యంలో ఉండేది. 1527కు ముందు నుంచే దేశంలో క్రైస్తవ మిషనరీల కార్యకలాపాలు సాగుతుండేవి. 1860 లో హనాయిలో ఫ్రెంచి ఈస్టిండియా కంపెనీశాఖ ఏర్పాటైంది. క్రైస్తవ మిషనరీల కార్యకలాపాల ఫలితంగా దేశంలోని 10 శాతం మంది క్రైస్తవులుగా మతాంతరీకరణం చెందారు. స్థానికమైన మత (బౌద్ధమతం) సంస్కృతులను పరిరక్షించే నిమిత్తం మిన్ మంగ్ చక్రవర్తి (1820 -41) క్రైస్తవ మిషనరీల వ్యతిరేక విధానాన్ని అవలంభించారు. పర్యవసానంలో 1840 దశకం నుండే వియత్నాం ప్రభుత్వం పైన సైనిక చర్యలు చేపట్టాలని ఫ్రెంచి కాథలిక్ మిషనరీలు కోరసాగారు.

టౌరేన్ (Tourane) రేవు పట్టణాన్ని ఆక్రమించి దాన్ని సైనిక స్థావరంగా మార్చమని 1857 లో నెపోలియన్ III దూరప్రాచ్యపు ఫ్రెంచి అడ్మిరల్‌ను ఆజ్ఞాపించారు. 1958 సెప్టెంబరు 2 న టౌరేన్‌రేవు పట్టణాన్ని స్వాధీనం చేసుకొన్నారు. ఈ విధంగా ఇండో-చైనాలో ఫ్రెంచి ఆక్రమణ ఆరంభమైంది. 1863 లో కాంబోడియాను ఫ్రెంచి రక్షిత ప్రాంతంగా ప్రకటించారు. 1883 ఆగస్టునాటికి మొత్తం యావత్తు వియత్నాంను ఆక్రమిచుకొని ఫ్రెంచి రక్షిత ప్రాంతంగా మార్చారు. 1893 లో లావోస్ ఫ్రెంచి రక్షిత ప్రాంతమైంది. ఈ విధంగా ఇండో-చైనా ఆక్రమణ పూర్తి అయింది.

లావోస్, కాంబోడియా రాజులను వియత్నాం చక్రవర్తిని నామమాత్రంగా కొనసాగించినప్పటికి ఫ్రాన్సు ఈ ప్రాంతాలను ప్రత్యక్షంగా పాలించింది. వియత్నామీయులు తక్కువ జీతాల ఉద్యోగాలకే పరిమితమయ్యారు. 1930 నాటికి ఉన్నతోద్యోగాలన్ని ఫ్రెంచి వారికే దక్కాయి. సిమెంట్, కాగితం, బియ్యం, మత్తు పానీయులు తయారుచేసే వినియోగ సంబంధ పరిశ్రమలను స్థాపించుకోవటానికి మాత్రమే స్థానికులను అనుమతించారు. ఆధునిక ఆర్థిక వ్యవస్థకు చెందిన వాణిజ్యం, పరిశ్రమలలో వియత్నాంవారికి ప్రవేశం కల్పించలేదు. మెకాంగ్ డెల్టా ప్రాంతంలో మెరుగైన నీటి పారుదల సౌకర్యాలు గల భూమిని ఎక్కువ మొత్తం పెట్టి కొనగల వారికి, ఫ్రెంచి మద్దతుదారులకు అమ్ముకోవటమైంది. సైగాను ఎగుమతి మార్కెట్‌లో రైతులకు లభించే బియ్యం వ్యాపారం 25 శాతానికి పరిమితమైంది. రెండవ ప్రపంచయుద్ధానికి పూర్వం భూమి లేని కుటుంబాలు వియత్నాం



BRAOU

మొత్తం కుటుంబాలలో 50 శాతం ఉన్నట్లుగా అంచనా వేశారు. ప్రజాభివృద్ధి పనులకు బలవంతంగా ప్రజలచే శ్రమచేయించటం, అధికమైన పన్నుల విధానం ప్రజల కష్టాలను ఇనుమడింపజేశాయి. రాజ్య గుత్త పెట్టుబడి వ్యాపార రంగంలో ఉప్పు ధర వలస పాలన కంటె ముందుకన్నా 3000 శాతం పెరిగింది. 1939లో కేవలం పిల్లలకు మాత్రమే పాఠశాలలో చదివే అవకాశం కలిగింది. 80 శాతం ప్రజలు నిరక్షరాస్యులు. 1920-39 మధ్య కాలంలో దేశంలోని 60 శాతం ఉత్పత్తులు ఫ్రాన్సుకు ఎగుమతి అవుతుండేవి. దారిద్ర్యం వల్ల వియత్నాం భూస్వాములు, కొద్ది మంది ఫ్రెంచి వలస వాదులే ఫ్రెంచి వస్తువులను వినియోగించు కొనగలగిన స్థితిలో ఉండేవారు. దేశంలో ఎలాంటి పౌర హక్కులు ఉండేవికావు.

ఆది నుండి పదవీచ్యుతులైన కోర్టులోని మాండరిన్స్ (Mandarins) విప్లవాలకు నాయకత్వం వహిస్తుండేవారు. అలాంటి విప్లవాలు 1863, 1885, 1888 -97 చెలరేగాయి. 1905 లో వియత్నాంను ఆధునికీకరించే లక్ష్యంతో ఫాన్ బొయిచౌ (Phan Boi Chau) అనే ఆధునికుడు జపాను వెళ్ళారు. ఆయన 1906 లో వియత్నాం ఆధునీకీకరణకు ఒక సంఘాన్ని స్థాపించారు. చాలా మంది వియత్నాం యువకులు శాస్త్ర, సాంకేతిక విజ్ఞానాల అధ్యయనానికి జపాను వెళ్ళారు. మరికొందరు గూఢచార చర్యల నిర్వహణలో శిక్షణ పొందేటందుకు చౌళక్ష్యంతో ప్రేరితులైన చాలా మంది మేధావులు టాంగ్ కింగ్ (Tong King) స్వేచ్ఛా పాఠశాలను స్థాపించారు. అది ఫ్రెంచి వ్యతిరేక కార్యకలాపాలకు కేంద్రమైంది. పర్యవసానంలో ఫ్రెంచివారు దానిని అణచి బెట్ట ప్రయత్నించారు. 1908లో పన్నులు తగించాలన్న డిమాండుతో జరిగిన ఆందోళనోద్యమ సందర్భంలో చాలామందిని నిర్బంధించటమేగాక కొంతమందిని ఉరికూడా తీశారు. 1925 లో ఫ్రెంచి ఏజెంట్లు చౌను చైనాలో నిర్బందించటంతో ఉద్యమం వెనుకంజవేసింది. చౌను వియత్నాం తీసుకొనివచ్చి ఉరిశిక్ష విధించారు. కాని ఆనాటి గవర్నర్ జనరల్ ఉరిశిక్షను యావజ్జీవ గృహనిర్బంద శిక్షగా మార్చారు. 1940లో గృహ నిర్బందంలోనే చౌ మరణించారు.

BRAOU

వియత్నాం దేశపు జాతిపితగా గణుతికెక్కిన సుప్రసిద్ధ నాయకుడు హోచిమిన్ అసలు పేరు న్యూయన్ ఐక్విక్, (Nguyen Aiquoc) 1943 లో హోచిమిన్ పేరుగా మార్చుకొన్నారు. యువనావికుడుగా 1971 లో ఫ్రాన్సులో స్థిర పడ్డారు. 1920 లో ఫ్రెంచి కమ్యూనిస్టు పార్టీలో సభ్యుడయ్యారు. ఆ తరువాత సోవియట్ యూనియన్, చైనాలలో చాలా సంవత్సరాలుగడిపారు. 1925 లో చైనాలోని కాంటన్ నగరంలో వియత్నాం యువ విప్లవకారుల సంఘాన్ని స్థాపించారు. 1930 లో ఇండో-చైనా కమ్యూనిస్టు పార్టీని ఏర్పరచారు. మధ్య వియత్నాంలోని కరువు పరిస్థితుల సందర్భంలో 1930 లో ఆయన ఒక విప్లవాన్ని లేవ దీశారు. చాలా మంది వియత్నాం అధికారులు భూస్వాములు మరణించారు. 1931 లో ఫ్రెంచి ప్రభుత్వం దాన్ని అణచివేసింది. 1940 లో ఫ్రాన్సు పతనానంతరం జర్మన్ కీలుబొమ్మ ప్రభుత్వంచే నియమితుడైన గవర్నర్ - జనరల్ అడ్మిరల్ జీన్‌డికాక్స్ వియత్నాంలో 30 వేల జపాను సైన్యం ఉండటాన్ని అనుమతిస్తూ జపానుతో ఒక ఒప్పందం ఏర్పరచుకొన్నారు. రెండవ ప్రపంచ యుద్ధపు చివరి రోజుల్లో ఫ్రెంచి వారు తిరిగి వియత్నాంను ఆక్రమిస్తారన్న భయంతో, జపాను ఫ్రెంచి పాలనను తొలగించింది. ఫ్రెంచి సైనికుల నిరాయుధుల్ని చేసింది. అధికారాన్ని తమ చేతుల్లోనే ఉంచుకొని బావోదాయి చక్రవర్తిని స్వతంత్రం ప్రకటించుకోనిచ్చింది బావాదాయి దేశంలో

జాతీయ ప్రభుత్వాన్ని ఏర్పరచారు. ఈ దశలో దక్షిణ చైనాలో హోచిమిన్ వివిధ వియత్నాం జాతీయ వాద సంఘాల సంఘటనను వ్యవస్థీ కరించారు. తరువాత రోజుల్లో ఆవ్యవస్థ "వియట్ మిన్" గా ప్రశస్తి గాంచింది. అప్పుడే చైనాలోని జాతీయ ప్రభుత్వందాని నాయకుడు ఛాంగ్ కై షేక్ చైనా కమ్యూనిస్టు పార్టీ ప్రతిఘటనను ఎదుర్కొంటున్నాడు. ఛాంగ్ కై షేక్ కు వియట్ మిన్ ల మార్క్సిస్టు తత్వం నచ్చలేదు. కమ్యూనిస్టేతర వ్యతిరేక వర్గ మొకటి రూపొందించ ప్రయత్నించాడు. అది డాంగ్ మిన్ హోయ్ గా ప్రశస్తి చెందింది. కాని అది పటిష్టంగా పనిచేయలేక పోయింది. 1942 లో ఛాంగ్ కై షేక్ హోచిమిన్ ను అరెస్టు చేయించాడు. వియత్నాంలో జపాను సైనిక బలాలపాటవాన్ని గురించిన నివేదిక మిత్ర రాజ్యాలకు కావాలసి వచ్చింది. అజ్ఞాత వాసం చేస్తున్న తమ కాడర్ల ద్వారా అలాంటి నివేదికను తయారు చేయగల సత్తా ఒక్క వీట్ మిన్ లకే గలదు. అందువల్ల 1943 లో హోచిమిన్ ను విడుదల చేయించారు. మిత్ర రాజ్యాలిచ్చిన ధనం, ఆయుధాలతో హోచిమిన్ 1944 అక్టోబరులో వియత్నాంలో ప్రవేశించారు. యుద్ధంలో జపాను లొంగిపోగానే 1945 ఆగస్టులో వియత్ మిన్ లు తిరుగుబాటుజరిపి అధికారం హస్తగతం చేసుకొన్నారు. బావోదాయి చక్రవర్తి ప్రభుత్వం వైదొలగింది, ఆయన సింహాసన త్యాగం చేశారు.

ఇండోనేసియాలో డచ్చి వారిలాగ వియత్నాంలో ఫ్రెంచివారు తిరిగి వలస ప్రభుత్వం ఏర్పాటు చేయదలచుకొన్నారు. ఇందుకు అమెరికా అధ్యక్షులు రూజ్వెల్ట్ వ్యతిరేకించారు. బ్రిటీష్ రాయబారితో మాట్లాడుతూ ఈ విషయంలో రూజ్వెల్ట్ ఇలా అన్నారు. "30 మిలియన్ల ప్రజలతో వంద సంవత్సరాల చరిత్ర కలిగిన దేశం ఫ్రాన్సు. గతంలో కంటే ఇప్పుడు ఫ్రెంచి ప్రజల పరిస్థితి చాలా దయనీయంగా ఉంది. వంద సంవత్సరాలుగా ఫ్రాన్సు వారిని పీల్చిపిప్పి చేసింది. ఇండో-చైనా ప్రజలు అంతకంటే మంచి జీవితాన్ని ఆకాంక్షించడానికి అర్హులే అన్న విషయం గమనించాల్సి ఉంది."

ఫ్రెంచివారి ఉద్దేశ్యాలను అమెరికా వ్యతిరేకిస్తుందన్న విశ్వాసంతో హోచిమిన్ అమెరికాకు గల స్వేచ్ఛా ప్రియత్వాన్ని జఫర్ సన్, లింకన్ ల వ్యక్తిత్వాలను ఎంతగానో ప్రస్తుతించాడు. 1945 సెప్టెంబరు 2న హోచిమిన్ జారీ చేసిన స్వాతంత్ర్య ప్రకటనలో అమెరికా స్వాతంత్ర్య ప్రకటనపు భావాలను స్వేచ్ఛగా ఉపయోగించాడు. అమెరికా విదేశాంగ ప్రతినిధితో మాట్లాడుతూ తమ కోరిక పట్ల సానుభూతిని ప్రదర్శించే ఏకైక దేశంగా తమ ప్రజలు అమెరికాను అభిమానిస్తారని హోచిమన్ అన్నారు. కాని ప్రచ్ఛన్న యుద్ధవాతావరణం వ్యాపించటంతో ఆయన వెలిబుచ్చిన ఆశ నిరాశగానే మిగిలిపోయింది.

పోట్స్డాం సమావేశంలో వియత్నాంపై ఫ్రాన్సుకు హక్కు ఉన్న దన్న విషయాన్ని మిత్రరాజ్యాలు అంగీకరించాయి. ఉత్తర వియత్నాలో జపాను సైన్యం చైనావారికి లొంగిపోవాలని, దక్షిణ వియత్నాంలో బ్రిటీష్ వారికి లొంగాలన్న నిర్ణయం చేశారు. వియత్నాంపై ఫ్రెంచి ఆధిపత్యం పునరుద్ధరణకు ఛాంగ్ షేక్ వ్యతిరేకి అయినందువల్ల హనోయ్ లో హోచిదిమిన్ ఏర్పరచిన కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని తొలగించలేదు. దక్షిణ వియత్నాంలో బ్రిటీష్వారు జపాను వారి చేతిలో ఫ్రెంచి సైనికులకు విముక్తి కలిగించారు. సాయుధవులను చేశారు. వెంటనే ఫ్రెంచివారు తమ పునరాక్రమణ కార్యక్రమాన్ని చేపట్టారు. సైగాన్ లో వీట్ మన్ ఆధిపత్యంలో గల కార్యనిర్వాహక మండలిని తొలగించివేశారు. 1946 ఆరంభంనాటికి దక్షిణ వియత్నాంలోని పట్టణ ప్రాంతాలు, ప్రధాన రహదారులు ఫ్రెంచి ఆధిపత్యంలోకి వచ్చాయి. అయితే హోచిమిన్ నాయకత్వంలోని కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని ఫ్రెంచి సైన్యం

ఏమీ చేయలేకపోయింది. అందువల్ల 1946 మార్చిలో ఫ్రాన్సు ఉత్తర వియత్నాం ప్రభుత్వంతో ఒక ఒప్పందం చేసుకొంది. ఈ ఒప్పందం వల్ల 15,00 ఫ్రెంచి సైన్యం, 10,000 వియత్నాం సైనికులు ఫ్రెంచివారి నియంత్రణలో హనోయ్, హైఫాంగ్ తదితర నగరాలలో ఉంచటానికి అంగీకరించారు. ఈ ఒప్పందానికి అనుకూలంగా ఫ్రెంచి యూనియన్‌లో వియత్నాంను స్వతంత్ర రాజ్యంగా గుర్తించ సంసిద్ధతను ఫ్రాన్సు వ్యక్తం చేసింది. ఐదు సంవత్సరాల వ్యవధిలో ఫ్రెంచి సైనికులను వెనకకు పిలిపించుకొంటానని ఫ్రాన్సు అన్నది. దక్షిణ వియత్నాం ఒక రిఫరెండం ద్వారా సమైక్య వియత్నాంలో భాగస్వరాలు కావటానికి కూడా అంగీకరించింది.

ఇది ఫ్రాన్సుకు వ్యూహాత్మకమైన లొంగుబాటు అయింది. ఒప్పందానికి విరుద్ధంగా, 1946 జూన్‌లో దక్షిణ వియత్నాంను స్వతంత్ర రిపబ్లిక్‌గా ప్రకటించారు. 1946 నవంబరులో ఫ్రెంచికా సైన్యం హైఫాంగ్‌లోని వియత్నాం నివాసస్థులపై బాంబుల వర్షం కురిపించింది. ఆరువేల మంది మరణించారు. 1946 డిశెంబరులో వియత్నాం సైన్యం ఫ్రెంచి సైన్యాన్ని ఎదుర్కొంది. పర్యవసానంలో 1954 దాకా సాగిన మొదటి ఇండో-చైనా యుద్ధం ఆరంభమైంది. కొద్ది వారాలలోనే ఉత్తర వియత్నాంలోని రహదారులను పట్టణకేంద్రాలను ఫ్రాన్సు ఆక్రమించుకొంది. వియత్ మిన్‌లు గెరిల్లా యుద్ధానికి పూనుకున్నారు.

1950 దశకం ప్రారంభం నుంచి కమ్యూనిజం భయం అమెరికాను ఆవహించింది. 1949 చివరనాటికే చైనాలో కమ్యూనిస్టు ప్రభుత్వం నెలకొంది. అప్పటి దాకా వలసవాద వ్యతిరేక విధానాన్ని అనుసరించిన అమెరికా ఉత్తర వియత్నాంను గెలుచుకోవటానికి ఫ్రాన్సుకు సహాయం అందించనారంభించింది. అమెరికా సహాయం లభించినప్పటికి ఫ్రాన్సు వియట్ మిన్‌లను ఓడించలేక పోయింది. 1954 మే లో జనరల్ గియాప్ నాయకత్వంలో వియత్నాం సైనికులు ఫ్రెంచి సైన్యాన్ని డియన్ బియన్ ఫూవద్ద ఓడించింది. పర్యవసానంలో ఇండోచైనాలో ఫ్రెంచి వలస ఆధిపత్య పునరుద్ధరణకు తెరపడింది. 1954 జులైలో జెనీవాలో జరిగిన ఒప్పందంలో ఇండోచైనాలోని మూడు రాజ్యాలకు స్వతంత్రరం ప్రధానం చేయటానికి ఫ్రాన్సు అంగీకరించింది. వియత్నాం విషయంలో 17 అక్షాంశరేఖ హద్దుగా తాత్కాలికంగా రెండు భాగాలుగా విభజించ అంగీకరించారు. ఫ్రెంచి సైన్యాలు దక్షిణ వియత్నాంకు, వియట్‌మిన్‌లు ఉత్తర వియత్నాంకు వెళ్ళ నిశ్చయించారు. ఈ ఒప్పందం అమలుకు భారత దేశానికి చెందిన జనరల్ తిమ్మయ్య అధ్యక్షులుగా, కెనడా, పోలెండ్ ప్రతినిధులతో ఒక అంతర్జాతీయ కమీషను ఏర్పాటైంది. 1956 వరకు ఉభయ వియత్నాంలలో ఎన్నికలు జరిపి దేశాన్ని సమైక్య పరచనిశ్చయించారు. ఫలితంగా 1954 లో ఉత్తర వియత్నాంలో కమ్యూనిస్టుల, దక్షిణ వియత్నాంలో కమ్యూనిస్టేతర ప్రభుత్వాలు ఏర్పడ్డాయి.

1954 జులై 16వ చక్రవర్తి బావోడై కాథలిక్ నాయకుడైన నాగో డిన్‌డిమ్ ను దక్షిణ వియత్నాంలో ప్రభుత్వం ఏర్పరచ ఆహ్వానించారు. 1957 అక్టోబరులో జరిగిన ప్రజాభిప్రాయ సేకరణ ప్రకారం చక్రవర్తికి పదవీచ్యుతి జరిగి డిన్ దేశాధ్యక్షులయ్యారు. ఉత్తర వియత్నాంలో భూసంస్కరణలు ప్రవేశపెట్టారు. అవినీతిని తొలగించి సంక్షేమ పథకాలను అమలు పరచారు. ఇందుకు భిన్నంగా దక్షిణ వియత్నాం లంచగొండి తనానికి నిలయమైపోయింది. 90 శాతాం దాకా ఉన్న బౌద్ధులు పరాయీకరణం చెందినవారై అధికారమంతా మైనారిటీగా ఉన్న క్రైస్తవుల చేతుల్లోకి వెళ్ళింది.

భూ సంస్కరణల అమలు చిత్త శుద్ధితో సాగలేదు. అమెరికా అందించే సహాయ మంతా సాయుధ దళాలఖర్చులకే వినియోగమయ్యేది. పదోన్నతి విషయంలో అవలంభించిన విధానాల వల్ల సైనిక, పోలీసు, ఉద్యోగవర్గాల్లో అసంతృప్తికి స్థానం లభించింది. డీన్ సోదరుడు, సోదరి మరి ఇతర బంధువులు రాజ్యాంగేతర శక్తులుగా స్థానం పొందారు. పర్యవసానంలో డీన్ దక్షిణ వియత్నాం స్వతంత్ర రాజ్యంగా తీర్చిదిద్దటంలో విఫలమయ్యారు. జెనీవా ఒప్పందం ప్రకారం వియత్నాంను సమైక్య పరచుటకు జరపాల్సిన ప్రజాభిప్రాయ సేకరణను జరపటాన్ని డీన్ వ్యతిరేకించారు.

ప్రచ్ఛన్న యుద్ధ తీవ్రత ఈ సరికి తీవ్రస్థాయికి చేరుకొంది. అమెరికా సైనిక వ్యూహ కర్తలు "డామినో" అనే క్రీడను ఆధారంగా చేసుకొని దక్షిణ వియత్నాంలో డామినో సిద్ధాంతాన్ని అమలు పరచారు. నిలువుగా ఒకదానికి ఒకటి ఆధారపడేటట్లుగా అమర్చిన పుల్లల ప్రోగులోంచి ఒకటి కదల్చినా మొత్తం కుప్పగా కూలుతుందన్న సూత్రమే డామినోక్రీడకు ఆధారం. దక్షిణ వియత్నాం కమ్యూనిస్టుల ప్రభావంలోకి వెళ్ళిందంటే ఆగ్నేయాశియాలోని రాజ్యాలు కూడా ఒక దాని తరువాత మరొకటి కమ్యూనిస్టుల ప్రభావంలోకి వెళ్లుతాయన్నది అమెరికన్ యుద్ధ వ్యూహకర్తల అభిప్రాయం. అందువల్ల అమెరికా దక్షిణ వియత్నాంలో ఉదార వాదాన్ని రక్షించసమకట్టింది. అయితే దక్షిణ వియత్నాం ప్రజలనుండే కమ్యూనిస్టు వ్యతిరేకత రావాలన్న విషయాన్ని వారు గుర్తించలేదు. ఒకవేళ అవసరమైనప్పటికీ బయటి నుంచి లభించే సహాయం కొంతమేరకే ఉపయోగపడుతుంది. దక్షిణ వియత్నాంలో అత్యధిక సంఖ్యాక ప్రజలు వ్యవస్థ నుండి పరాయీకరణం చెందినట్లుగా భావించుకోవటంవల్ల దేశమనుగడ విషయాన్ని వారు సరిగా పట్టించుకోలేదు. ఈ విషయాన్ని అమెరికా అధ్యక్షులు ఐసెన్ హోవర్ (1952-61 తన జ్ఞాపకాలలో అంగీకరించారు. చాలా మందిని నిష్పాక్షిక పరిశీలకులు ఒకవేళ దేశ వ్యాప్తంగా ఎన్నికలు నిర్వహించినట్లయితే, దక్షిణ వియత్నాం ఉత్తర వియత్నాంతో కలసి పోవటం పట్లనే మొగ్గు చూపుతుందని తనతో అన్నారని ఐసెన్ హోవర్ రాశారు.

ఉదారంగా లభించిన అమెరికా సహాయం దక్షిణ వియత్నాం పరిస్థితిని మెరుగు పరచలేక పోయింది. దేశ వ్యాప్తంగా ఎన్నికలు నిర్వహించటానికి డీన్ అంగీకరించక పోవటంతో 1957 లో కమ్యూనిస్టులు అంతర్యుద్ధాన్ని ప్రారంభించారు. 1963 నవంబరు 1న జరిగిన తిరుగుబాటులో దక్షిణ వియత్నాం అధ్యక్షులు, అతని సోదరుడు చంపబడ్డారు. ఆ తరువాత వరుసగా తిరుగుబాటు విప్లవాలు జరిగి దేశం రాజకీయ సుస్థిరతను కోల్పోయింది. 1963 నుండి 1965 మధ్య కాలంలో తొమ్మిది ప్రభుత్వాలు మారాయి. 1967 లో అధ్యక్ష పదవికి ఎన్నికలు జరిగాకనే దేశంలో రాజకీయ సుస్థిరత ఏర్పడింది. 35 శాతం ఓట్లతో జనరల్ న్యూయెన్ వాన్ థియూ అధ్యక్షులయ్యారు.

ఈ మధ్య కాలంలో కమ్యూనిస్టు విప్లవం కొంత ప్రాధాన్యతను సంతరించుకొంది. సైగాన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్న కొన్ని సాయుధ వర్గాలు కమ్యూనిస్టుల నేతృత్వంలో నేషనల్ లిబరేషన్ ఫ్రంట్‌గా సమైక్యమయ్యారు. నేషనల్ లిబరేషన్ ఫ్రంట్ దక్షిణ వియత్నాంను తటస్థీకరించాలని కోరింది. విదేశీ సేనల ఉపసంహరణను క్రమంగా ఉత్తర వియత్నాంతో దక్షిణ వియత్నాం విలీనాన్ని కూడా కోరింది. 1960 ఆరంభంలో ఉత్తర వియత్నాం ఈ ప్రణాళికను అంగీకరించింది కూడా. నేషనల్ లిబరేషన్ ఫ్రంట్ కాడర్లను వీట్ కాంగ్‌లుగా వ్యవహరించేవారు. వీరి సంఖ్య 63 లో 30 వేలు ఉండగా 1965 నాటికి 1,50,000 మందికి పెరిగింది. వీట్ కాంగ్‌లను ఓడించటంలో దక్షిణ

వియత్నాం సాయుధ దళాలు విఫలం కావటంతో అమెరికా ప్రత్యక్షంగా రంగంలోకి దిగింది. 1960 లో దక్షిణ వియత్నాంలో కేవలం 700 మంది అమెరికా సలహా దారులు మాత్రమే ఉండేవారు. 1963 నాటికి వారి సంఖ్య 17000 కు చేరింది. 1968 నాటికి దక్షిణ వియత్నాంలో 6 లక్షల మంది దక్షిణ వియత్నాం సైనికులు, 50,000 మంది దక్షిణ కొరియా సైనికులు థాయిలాండ్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ల నుండి సైనికులు వీట్ కాంగ్లను ఎదుర్కొన్నారు.

1964 ఆగస్టు ఆరంభంలో టాంకిన్ గల్ఫ్లో అమెరికా డిస్ట్రాయర్ నౌక మడ్రాక్స్ పై ఉత్తర వియత్నాం టార్పెడో బోటులు కాల్పులు జరిపాయన్న కారణంతో ఉత్తర వియత్నాం చమురు క్షేత్రాలు, యుద్ధ నౌక కేంద్రాలపై బాంబులు వేయటానికి అమెరికా అధ్యక్షుడు జాన్సన్ ఆదేశించారు. అమెరికా కాంగ్రెసులో మద్దతు పొందటానికి ఆయన ఈ సంఘటనను ఉపయోగించుకొన్నారు. అమెరికా కాంగ్రెసు టాంకిన్ గల్ఫ్ తీర్మానాన్ని అంగీకరించటమేగాక అమెరికా సాయుధ దళాలపై జరిగే ఎటు వంటి దాడులనైనా ఎదుర్కోవాలని అందుకు అవసరమైన చర్య లన్నింటిని చేపట్టాలని ఆదేశించింది. ఈ విధంగా కాంగ్రెసు మద్దతు పొంది మొదట జాన్సన్ ఆ తరువాత నిక్సన్ వియత్నాంపై దాడులను అనుమతించారు. వియత్నాం ప్రజలు అమెరికన్ దాడులను వీరోచితంగా ఎదుర్కొన్నారు. అమెరికన్ సైనిక దాడులను లెక్క చేయకుండా దక్షిణ వియత్నాంలోగల ఉత్తర వియత్నాం సాయుధ దళాలు అనేక బాంబు దాడులను నిర్వహించాయి. టెట్ ఆఫెన్సివ్ పేరుతో 1968 ఉత్తర వియత్నాం దళాలు దాడులు చేశాయి. టెట్ అంటే వియత్నాం నూతన సంవత్సరం.

వియత్నాంలో యుద్ధం అమెరికా రాజకీయాలలో ప్రముఖ చర్చనీయాంశంగా మారింది. అమెరికన్ విశ్వవిద్యాలయాల్లో తీవ్రమైన అశాంతి చోటు చేసుకొంది. 18-35 సంవత్సరాల మధ్యవయస్సు కలవారందరికీ అప్పట్లో నిర్బంధ సైనిక సేవ ఉండేది. వియత్నాం యుద్ధంలో పాల్గొనటానికి తమ చదువుల మధ్యలో అంతరాయం కలుగుతున్న దన భయం విద్యార్థులలో తీవ్ర ఆశాంతి నీరేకెత్తించింది. ప్రజల్లో జాన్సన్కు చెడ్డపేరు వచ్చింది. ఎన్నికలలో నిలబడితే ఓటమి సంభవిస్తుందని, రెండవ సారి అధ్యక్షపదవికి పోటీ చేయరాదని నిశ్చయించుకొన్నారు. రిపబ్లికన్ పార్టీకి చెందిన నిక్సన్ అధ్యక్షులుగా గెలుపొందారు. తాని గెలిస్తే వియత్నాం నుండి అమెరికన్ సైన్యాన్ని ఉపసంహరిస్తానన్న వాగ్దానం ఎన్నికలలో నిక్సన్ చేశారు. వియత్నాం సైనికులకే సైనిక పాటవాన్ని వృద్ధి చెందించి పోరాడేటట్లు చేస్తానని కూడా అన్నారు.

టెట్ అఫెన్సివ్ తరువాత వియత్నాంలో సైనిక విజయం అసంభవమని జాన్సన్ గుర్తించారు. 1968 మే లో అమెరికా వియత్నాంల మధ్య పారిస్లో చర్చలు జరిగాయి. దక్షిణ వియత్నాం ప్రభుత్వ ప్రతినిధులతో పాటుగా నేషనల్ లిబరేషన్ ఫ్రంట్ ప్రతినిధులు కూడా పారిస్ సమావేశంలో పాల్గొన్నారు. నిక్సన్ అమెరికా అధ్యక్షులుగా పదవి చేపట్టాక కాంబోడియా, లావోస్లకు కూడా దాడులను విస్తృతం చేశారు. ఈ దాడులవల్ల ఉత్తర వియత్నాం సైనిక దళాల సప్లయి మార్గాలు ఆగిపోతాయని భావించారు. 1970 మార్చిలో తటస్థుడైన కాంబోడియా రాజు సింహనౌక్ను పదవీచ్యుతుని చేసి అమెరికా పక్షపాతియైన కాంబోడియా చీఫ్ ఆఫ్స్టాఫ్ అధ్యక్షులయ్యారు. కాని ఇది కూడా అమెరికనులకు లాభించలేదు. 1973 జనవరిలో పారిస్లో అమెరికా వియత్నాం పార్టీ లైన హనాయ్, సైగాన్, తాత్కాలిక విప్లవ ప్రభుత్వ ప్రతి నిధులు ఒక ఒప్పందాన్ని కుదుర్చుకొన్నారు.

అరవై రోజులలో అమెరికా తన సైనికులను ఉపసంహరించుకోవటానికి అంగకరించింది. సైగాన్‌తో పాటుగా నేషనల్ లిబరేషన్ ఫ్రంట్‌కు కూడా సమానమైన గుర్తింపు లభించింది. వియట్ కాంగ్ ప్రతినిధులు, సైగాను ప్రతినిధులు, తటస్థులతో కూడిన జాతీయ మధ్య వర్తిత్వ మండలి రాజకీయ పరిష్కారాన్ని కొనుక్కొని అమలు పరచుటకు దేశ వ్యాప్త ఎన్నికలు నిర్వహించాలని ఒప్పందం నిర్దేశించింది. దక్షిణ వియత్నాంలో ఉత్తర వియత్నాం సైనిక దళాలు ఉండటాన్ని కూడా అంగీకరించారు. దక్షిణ వియత్నాం నుండి చివరి అమెరికన్ సైనికుడు వెళ్ళిపోయిన వెంటనే 1975 వసంత కాలంలో ఉత్తర వియత్నాం సైన్యాలు దక్షిణ వియత్నాంపై దండెత్తాయి. దక్షిణ వియత్నాం సైన్యం తట్టుకోలేక దాసోహం అన్నది. ఈ విధంగా వియత్నాం జాతీయ విమోచనోద్యమం అనేకమైన ప్రతికూల పరిస్థితులకు తట్టుకుంటూ జరిగిన దేశసమైక్యతతో పూర్తియిందని చెప్పవచ్చు.

ఈ యుద్ధంలో 55వేల మంది అమెరికన్ సైనికులు మరణించారు. అమెరికా 100 బిలియన్ డాలర్లను ఖర్చు చేసింది. అయినా దక్షిణ వియత్నాంను కమ్యూనిజం బారినుండి రక్షించలేకపోయింది. చివరకు యుద్ధాన్ని కాంబోడీయా, లావోస్‌లకు విస్తరింప చేయటంవల్ల ఆ రెండూ కమ్యూనిజం మార్గానికి వెళ్ళాయి. ఈ యుద్ధంలో ఒకమిలియన్ వియత్నాం సైనికులు మరణించారు. ఎలాంటి అణచివేత విధానం మానవ లక్ష్యాన్ని అణచివేయలేదన్న సత్యాన్ని వియత్నాం జాతీయ విముక్తి పోరాటం విశదపరచింది.

## 16.6 దక్షిణాఫ్రికా

BRAOU

ఒక దేశం స్వలాభం కొరకు ఇంకొక దేశాన్ని పాలించినటువంటి వలస ప్రాంతం దక్షిణాఫ్రికా కాదు. ఇతర దేశాలనుంచి వచ్చి స్వలాభం కోసం స్థిరపడి పోయిన విదేశీయులు జాతి విచక్షణ ప్రాతిపదికన స్థానిక ప్రజలను అవమానాలకు గురిచేస్తూ వారి ప్రయోజనాలను విస్మరించారు. తమ ప్రయోజనాల కొరకే దక్షిణాఫ్రికాలో పాలన సాగించారు. 1625 సంవత్సరంలో జాన్ వాన్ రిబెక్ మరి 125 మంది ఇతర డచ్చి జాతీయులు కేప్ ఆఫ్ గుడ్ హోప్ చేరుకొని డచ్ ఈస్టిండియా కంపెనీ తరఫున కేప్ కాలనీని స్థాపించారు. యూరోపు ఖండం నుండి తూర్పు ఆశియా దేశాలకు వెళ్ళే నౌకలన్నీ కేప్ ఆఫ్ గుడ్‌హోప్ చుట్టూ తిరిగి వెళ్ళాలి కనుక అది నౌకలు నిలుపుకొనే స్థావరం అయింది. 1860 తరువాత సూయజ్‌కాలువ ప్రారంభోత్సవంలో ఈ మార్గాన్ని వదలివేయటం జరిగింది.

దక్షిణాఫ్రికాలో స్థిర నివాసం ఏర్పరచుకొన్న డచ్చివారిని ఆఫ్రికానర్స్ అని పిలువసాగారు. వీరు తమ ప్రాదేశిక ప్రాంతాన్ని విస్తరించారు. దక్షిణాఫ్రికాలోని నల్లవారు తెగల పరంగా విడిపడి ఉండి సమైక్యంగా లేనందువల్ల ఆఫ్రికానర్ల వ్యాప్తికి ఎలాంటి నిరోధం లేకపోయింది. పర్యవసానంలో ఆఫ్రికానర్లు కేఫ్, నాటాల్ అనే రెండు వలసలను ఏర్పరచుకొన్నారు. సముద్ర మార్గాలను సంరక్షించుకొనే ఉద్దేశ్యంతో ఈ రెండు వలసలను బ్రిటీష్ వారు ఆక్రమించుకొన్నారు. 1828లో బ్రిటీష్ వారు నల్లజాతి కార్మికుల స్థితిగతులను మెరుగు పరచటానికి ప్రయత్నించారు. కేప్ వలస ఆఫ్రికానర్ల పాలనలో ఉన్నప్పుడు కార్మికులు తన నిర్ధారిత నివాస ప్రాంతాలనుండి బయటికి వెళ్ళేటప్పుడు వారి యజమానులు జారీచేసిన పాసులను వెంట ఉంచుకోవాల్సి ఉండేది. బ్రిటీష్‌వారు ఈ నిబంధనను

తొలగించారు. దీన్ని ఆఫ్రికానర్లు వ్యతిరేకించారు. ఇదే విధంగా బ్రిటీష్‌వారు 1807లో బానిసత్వాన్ని నిషేధించారు. 1833 లో మిగిలిపోయిన బానిసలకు స్వేచ్ఛ ప్రసాదించారు. కొంతమంది ఆఫ్రికానర్లు ఉత్తరం వైపుకు వెళ్ళి రెండు కొత్త వలస ప్రాంతాలను వ్యవస్థీకరించుకొన్నారు. అవి ట్రాన్స్‌వాల్, ఆరెంజిఫ్రీస్టేట్. కొత్త వలస ప్రాంతాలలో బ్రిటీష్ వారు ఆఫ్రికానర్లకు పాలించుకొనే స్వేచ్ఛను కల్పించారు. 1860 లో చెరకు తోటలలో పనిచేయటానికి ఒప్పందం కుదుర్చుకొన్న భారతీయ శ్రామిక బృందం అక్కడికి చేరుకొంది. ఒప్పందపు గడువు తీరిన తరువాత, భారతీయులపై విషక్షత చూపుతూ 3 పౌండ్ల పోల్ టాక్స్‌ను విధించింది. 1890 నాటికి నాటాల్‌లో భారతీయుల సంఖ్య ఆఫ్రికానర్స్ కన్నామించి పోయింది. ఇక్కడ కన పరుస్తున్న విషక్షతకు వ్యతిరేకంగా గాంధీజీ తన మొట్టమొదటి సత్యాగ్రహ ఉద్యమాన్ని (నిష్క్రియా ప్రతిఘటన) ప్రారంభించారు. 1860 లో ఆరెంజి నదీ తీరంలో వజ్రాల ఉనికిని కనుక్కొన్నారు. 1886 లో విట్‌వాటర్ రాండ్‌లో బంగారపు గనులను కనుక్కొన్నారు. 1868 వరకు దక్షిణాఫ్రికా నుండి కేవలం ఉన్ని మాత్రమే ఎగుమతి అవుతుండేది. కొత్త సంపదల ఉనికి బహిర్గతం కావటంలో పెద్ద మొత్తంలో ప్రజలు వలస రావటం ఆరంభమైంది. వలసల ఆగమనంతో యాజమాన్యపు హక్కుల పేరుతో తీవ్ర వివాదాలు మొదలయ్యాయి. విలువైన ఖనిజసంపదగల ప్రాంతాన్నంతా బ్రిటీష్ వారు తమ అధీనంలోకి తెచ్చుకొన్నారు. ఇది ఆఫ్రికా నర్ల అసంతృప్తిని మరింతగా వృద్ధి చేసింది. ఆఫ్రికానర్ల ఆధిపత్యంలోగల ట్రాన్స్‌వాల్ బ్రిటీష్ వారిని విదేశీయులుగా పరిగణిస్తూ ఓటు హక్కు లేకుండా చేసింది. ఈ విభేదాల ఫలితంగా బోయర్ యుద్ధం (1899-1902) జరిగింది. యుద్ధానంతరం ఆఫ్రికానర్ల ఆధిపత్యంలోగల ట్రాన్స్‌వాల్, ఆరెంజి ఫ్రీస్టేట్‌లు కూడా బ్రిటీష్ వారి పాలన కిందికి వచ్చాయి.

BRAOU

1910 సంవత్సరపు దక్షిణాఫ్రికా చట్టం నాలుగు రాష్ట్రాలుగల దక్షిణాఫ్రికాను ఏర్పరచటానికి స్వపరిపాలనాధికారాన్ని ప్రసాదించింది. ఈ చట్టం 12,50,000 శ్వేత జాతీయులకు (వీరిలో 2/3 వంతులమంది ఆఫ్రికానర్లు) 42,50,000 నల్లవారు, 5,00,000 మంది రంగుజాతివారు, 1,65,000 మంది భారతీయులపై పూర్తి ఆధిపత్యాన్ని కలుగచేసింది. శ్వేత జాతీయులకే ఓటు హక్కు ఉంది. శ్వేత జాతీయులలో అత్యధిక సంఖ్యాకులు ఆఫ్రికానర్లు అయినందువల్ల వారు వారికి ఇష్టమైన విధానాలనే అనుసరించసాగారు. 1913 సంవత్సరపు నేటివ్స్ లాండ్ చట్టం 13 శాతం భూమిని నల్లవారికి 87 శాతం భూమిని తెల్లవారికి రిజర్వు చేసింది. 1899లో ఏర్పాటైన ఛేంబర్ ఆఫ్ మైన్స్ శ్రామికుల సప్లయిపై గుత్తాధికారాన్ని పొందింది. నల్లజాతి వారి వేతనాలను తగ్గించింది. 1911 లో ఈ వేతనాలు 1897 నాటి కన్నా బాగా తగ్గాయి. ప్రావీణ్యం అవసరమైన ఉద్యోగాలు నల్లవారికి చెందకుండా యూరోపియన్ దేశాలనుండి శ్వేత జాతీయులను తెచ్చుకోనారంభించారు. వేతనాల చెల్లింపులో శ్వేత, శ్వేతేతర జాతుల వారి మధ్య వ్యత్యాసాలను పాటించటం అనవాయితీ అయింది. నల్లవారి కంటే తెల్లవారు నాల్గురెట్లు అధికమైన వేతనాలు పొందుతుండేవారు. 1969 లో శ్వేత జాతీయుని సగటు నెలసరి ఆదాయం 133 డాలర్లు కాగా నల్లవారికి కేవలం పది డాలర్లు మాత్రమే ఉంది.

హెర్ట్‌జాగ్ స్థాపించిన నేషనలిస్టు పార్టీ జాతి విచక్షణా విధానానికి కట్టుబడి ఉంది. వివిధ చీలికల తరువాత చిట్ట చివరకు 1948 లో డానియల్ మలాన్ నాయకత్వంలో సమైక్యమైంది. 1912

లో సౌత్ ఆఫ్రికన్ నేటివ్ నేషనల్ కాంగ్రెస్ ఏర్పడి 1917లో ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెసుగా రూపొందింది. జాతి విచక్షణా విధానాన్ని రూపుమాపే ఉద్యమాన్ని చేపట్టింది. 1948లో జాతి విచక్షణా విధానం నినాదంతో 40 శాతం శ్వేతజాతీయుల ఓట్లు పొంది నేషనలిస్టు పార్టీ విజయం పొందింది. 1966 నాటికి ఈ నినాదానికి మద్దతు నిచ్చిన వారి శాతం 60 కి పెరిగింది. నేషనలిస్టు పార్టీ ప్రభుత్వం చాలా అన్యాయమైన శాసనాలు అమలు పరచింది. గ్రూపు ఏరియాల చట్టం కింద వేలాది నల్ల జాతి వారిని, శ్వేతేతరులను నగరాలనుండి బయటికి పంపించి వివిధ జాతులవారికి ప్రత్యేక ఆవాస ప్రాంతాలను ఏర్పరచారు. 1960 లో ఈ విధానాన్ని వ్యతిరేకించటం షల్ల షార్ప్ వెల్లీ చోట ప్రభుత్వం కాల్పులు జరిపించింది. ఫలితంగ 70 మంది మరణించారు. వందుకు పైగా గాయపడ్డారు. అనధి కారంగా మృతుల గాయపడినవార్ల సంఖ్య మరింత ఎక్కువగానే ఉంది. అదే సంవత్సరంలో ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెసు నాయకుడు నెల్సన్ మండేలాను నిర్బంధించింది. 1960 లో దక్షిణాఫ్రికా రిపబ్లిక్‌గా అవతరించినప్పుడు దానిలో శ్వేతేతరులకు ఎలాంటి స్థానం కల్పించలేదు.

1946లోనే భారతదేశం దక్షిణాఫ్రికా రంగు జాతి విధానాన్ని ఐక్యరాజ్యసమితి సాధారణ సభలో ప్రస్తావించింది. ఆ తరువాత ప్రతి సంవత్సరం ఆఫ్రికా - ఆశియా రాజ్యాలు దక్షిణాఫ్రికా జాతి విద్వేష విధానాన్ని లేవనెత్తుతూ దక్షిణాఫ్రికాపై ఆర్థిక ఇతర ఆంక్షలు విధించాలని డిమాండు చేయసాగాయి. భద్రతా సంఘంలో అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు కలసి దక్షిణాఫ్రికాపై ఆంక్షల తీర్మానాన్ని వీటో చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి.

దక్షిణాఫ్రికా కీలకమైన ప్రాంతంలో ఉండటంవల్లనేమి, ప్రచ్ఛన్న యుద్ధం కొనసాగుతున్న కాలంలో దక్షిణాఫ్రికా సహాయపడుతున్నందువల్లనూ, పాశ్చాత్య దేశాల వాణిజ్య వ్యవస్థల ప్రయోజనాలు ఎక్కువగా ఉండటంవల్లనూ పాశ్చాత్య దేశాలకు దక్షిణాఫ్రికా ప్రభుత్వంపై సానుభూతి ఉండేది. ఆంక్షలు విధించాలన్న విధానాన్ని పాశ్చాత్య దేశాలుగట్టిగా వ్యతిరేకించాయి. సాధారణ సభ సభ్యులలో సంఖ్యా పరంగా ఆఫ్రికా ఆశియా దేశాలు ఎక్కువగా ఉన్నందువల్ల 1974 నుండి 1994 వరకు దక్షిణాఫ్రికాను ఐక్యరాజ్య సమితి సమావేశాలకు హాజరు కానివ్వలేదు. 1994 వరకు దక్షిణాఫ్రికాలో నల్లజాతి వారి పాలన ఏర్పడింది.

BRAOU

పూర్వపు సోవియట్ యూనియన్‌లో గోర్బచేవ్ అధికారంలోకి రావటంతో ప్రచ్ఛన్న యుద్ధం క్రమంగా తగ్గు ముఖం పట్టి పరిసమాప్తమైందని చెప్పవచ్చు. సోవియట్ యూనియన్ భయం తగ్గటంతో అమెరికా కాంగ్రెసు ప్రచ్ఛన్న యుద్ధ రాజకీయాలకు అతీతంగా దక్షిణాఫ్రికా సమస్యను పరిశీలించసాగింది. 1986 లో ప్రెసిడెంట్ రీగన్ వీటో అధికారాన్ని అధిగమించి అమెరికా కాంగ్రెసు దక్షిణాఫ్రికాపై ఆర్థిక ఆంక్షలను విధించింది. ఇతర పాశ్చాత్య రాజ్యాలు అమెరికాను అనుసరించాయి.

దాదాపు ప్రపంచ దేశాలన్ని దక్షిణాఫ్రికాను వెలివేయటంవల్ల, ప్రచ్ఛన్న యుద్ధానంతర పరిస్థితిలో పాశ్చాత్య దేశాల మద్దతు సంపూర్ణంగా ఉండదన్న విషయాన్ని శ్వేత జాతీయులు గ్రహించారు. ఆర్థిక ఆంక్షల వల్ల దేశ ఆర్థిక పరిస్థితి క్షీణించటాన్ని వారు గమనించారు. దేశం నుండి పెట్టుబడులు విదేశాలకు పోవటాన్ని కూడా వారు గ్రహించారు. ప్రపంచ దేశాల కనుగప్పే ఉద్దేశ్యంతో శ్వేతజాతి పాలకులు చేపట్టిన కన్నుతుడుపు సంస్కరణలు విదేశాలలోని శ్వేతేతరులనుగాని, ఆశియా, ఆఫ్రికా

ఖండ ప్రజలనుకాని సంతృప్త పరచలేకపోయాయి. 1971లో వివిధ జాతుల వారికి స్వతంత్ర గృహ సముదాయ వసతి ఏర్పాటును అనుమతించే బంటూహోమ్ లాండ్స్ చట్టాన్ని దక్షిణాఫ్రికా ప్రభుత్వం అమలుపరచటాన్ని ఉదాహరణగా పేర్కొనవచ్చు. ఈ పథకం క్రింద స్వాతంత్ర్యం పొందిన జాతులుకు చెందిన ప్రజలు దక్షిణాఫ్రికా పౌరసత్వాన్ని కోల్పోతారు. వీరు దక్షిణాఫ్రికాలో అతిథి శ్రామికుల హోదాను అనుభవిస్తూ తమ తమ నివాస ప్రాంతాల పౌర సత్వాన్ని కలిగి ఉంటారు. 1977 లో అటువంటివి 11 హోంలాండ్స్‌ను సృష్టించారు. కాని వాటిలో నాలుగు మాత్రమే ఆభూటకపు స్వాతంత్ర్యాన్ని అంగీకరించాయి. అవి ట్రాన్స్కి, సిస్కి, వెండా, భోంత్‌స్వానా. ఈ హోంలాండ్సు ఆర్థికంగా స్వయం పోషకమైనవి కావు. భౌగోళికంగా గూడా విభజితమైన ప్రాంతాలు అవి. వివిధ జాతుల మధ్యగల విద్వేషాల కొనసాగింపే ఈ పథకపు ప్రధాన లక్ష్యం. ఇదే విధంగా పార్లమెంట్‌లో ప్రత్యేక సభలను ఏర్పరచటం ద్వారా శ్వేత జాతీయులను నల్లవారిని భారతీయులను వేరుపరచ తలపెట్టారు. ఈ సభలు కేవలం అలంకారల ప్రాయమైనవేగాని అధికారాలు లేవు. ఈ విధమైన సంస్కరణలు ప్రపంచాన్ని సంతృప్తి పరచలేక పోయినవి. ప్రధానంగా తృతీయ ప్రపంచ రాజ్యాలు దక్షిణాఫ్రికాను వ్యతిరేకించసాగాయి. అప్పటిదాగా కఠినవైఖరిని అవలంబిస్తున్న బోతా నాయకత్వం మారి డీక్లర్క్ నాయకత్వం స్వీకరించారు. అయన సంస్కరణలను తలపెట్టారు. 1990 లో నెల్సన్ మండేలాను కారాగారవాసం నుండి విముక్తులం చేశాడు. ఆఫ్రికా నేషనల్ కాంగ్రెసు ఇతర నల్లవారి పార్టీలపై గల నిషేధాన్ని కూడా తొలగించారు. 1913 నేటివ్స్ లాండ్ చట్టాన్ని, 1950 గ్రూప్ 1991 ఫిబ్రవరిలో రద్దు చేశారు. ఒక్కొటొక్కటిగా జాతి విచక్షణా విధానపు శాసనాలను రద్దు చేశారు.

1991 డిశెంబరులో దక్షిణాఫ్రికా ప్రభుత్వం డెమోక్రాటిక్ సౌత్ సంస్థ ఆధ్వర్యంలో సంప్రదింపులు జరిపింది. 1992 మార్చిలో డీక్లార్క్ శ్వేత జాతియుల్లో తన పలుకుబడిని పరీక్షించుకొన్నారు. తాను తలపెట్టిన సంస్కరణలకు దాదాపు 69 శాతం శ్వేతజాతీయులు ప్రజాభిప్రాయ సేకరణ ద్వారా మద్దతు పలికారు.

ఆ తరువాత నల్లజాతివారు, తెల్లజాతితెగల వారి మధ్య జరిగిన చర్చలలో కొంత ఏకాభిప్రాయం వ్యక్తమయింది. ఆఫ్రికానర్స్ ప్రతిఘటన ఉద్యమం శ్వేత జాతి నాయకులైన యుజెని, టెర్రీబ్లాంకే, ఆఫ్రికానర్స్ ఫ్రంట్‌కు చెందిన జనరల్ కన్‌స్టాండ్ విల్జియోన్ శ్వేత జాతీయులకు ప్రత్యేక మాతృభూమి కావాలని కోరారు. స్వతంత్ర బోపుత స్వానా అధ్యక్షుడుగా ప్రకటించుకొన్న లూకాస్ మంగొపె, దక్షిణాఫ్రికాలో అంతర్భాగంగా ఉండటాన్ని వ్యతిరేకించాడు. దక్షిణాఫ్రికాలోని అతిపెద్ద నల్లజాతి తెగ నాయకుడైన మంగోసు తుగట్సా బుతులెజీ రాష్ట్రాలకు ఎక్కువ అధికారాలు కేంద్రానికి తక్కువ అధికారాలు కావాలన్నారు. నెల్సన్ మండేలా, డీక్లర్క్‌ల మద్దతు ముందు పైన వివరించిన విభేదాలు పటాపటలయ్యాయి. అత్యంత సంక్లిష్టమైన ఈ సమస్యలకు ఒక పరిష్కారాన్ని అంగీకరించటంలో నెల్సన్ మండేలా తన రాజనీతిజ్ఞతను ప్రదర్శించాడు. అన్ని తెగలవారి భయ సందేహాలను తీరుస్తూ వారి మద్దతును పొందగల్గాడు. ఏకకేంద్ర రాజ్యంపట్ల తన కున్న అభిమానాన్ని వదిలిపెట్టి సమాఖ్య ఏర్పరచటానికి మండేలా అంగీకరించారు. దక్షిణాఫ్రికాను తొమ్మిది ప్రాంతాలుగా వ్యవస్థీకరించారు. వాటికి తగు అధికారాలను కూడా కట్ట బెట్టారు. 1994 ఏప్రిల్‌లో జరిగిన ఎన్నికల తరువాత అయిదు సంవత్సరాల కొరకు జాతీయ ఐక్యతా ప్రభుత్వాన్ని నెలకొల్పి అంగీకరించారు. 5 శాతం

BRAOU

కంటె ఎక్కువ ఓట్లు పొందిన రాజకీయ పార్టీలకు మంత్రి వర్గంలో ప్రాతినిధ్యం లభిస్తుంది. ఇద్దరు ఉపాధ్యక్షులు ఉంటారు. 20 శాతం కంటె ఎక్కువ ఓట్లు పొందిన రాజకీయ పార్టీలు పదవులను పొందాతాయి. ఆఫ్రికా జాతీయ కాంగ్రెసు తన సోషలిజం నినాదాన్ని వదిలి వేసింది. పెట్టుదారీ స్వేచ్ఛా సమాజానికి అంగీకరించింది. పార్లమెంట్‌లో మూడింట రెండు వంతుల మెజారిటీ అంగీకారంతో మాత్రమే కొత్త రాజ్యాంగం అమలులోకి వస్తుందని ప్రకటించారు.

సార్వత్రిక వయోజన ఓటింగ్ హక్కు ప్రాతిపదికన జరిగిన ఎన్నికలలో ఆఫ్రికా నేషనల్ కాంగ్రెసుకు 63 శాతం ఓట్లు, నేషనల్ పార్టీకి 20 శాతం ఓట్లు, లభించాయి. మండేలా దక్షిణాఫ్రికా అధ్యక్షులయ్యారు. డీక్లార్క్ ఉపాధ్యక్షులయ్యారు. ఈ విధంగా 350 సంవత్సరాలుగా నల్లజాతిపైన కొనసాగిన శ్వేతజాతీయుల ఆధిపత్యం 1994 మే 10వ తేదితో అంతమైంది. ఆరోజున కొత్త ప్రభుత్వం అధికారాన్ని చేపట్టింది.

**— ఆచార్య టి. సురేందర్.**

## 16.7 చదువదగిన పుస్తకాలు

H.J. Morgenthau : **Politics Among Nations**

J.A Hobson : **Imperialism**

BRAOU

## 16.8 నమూనా పరీక్షా ప్రశ్నలు

**I. ఈ కింది ప్రశ్నలకు జవాబులు రాయుండి.**

1. వలసవాద అంతర్ధానానికి కారణాలను పేర్కొనుము.
2. ఇండోనేసియా ఏవిధంగా వలసవాద సంకెళ్ళను తెంచుకొంది.
3. వియత్నాంలో స్వాతంత్ర పోరాటాన్ని విశ్లేషించండి.
4. దక్షిణాఫ్రికాలో జాతివిచక్షణ విధాన వ్యతిరేక ఉద్యమాన్ని వివరించండి.

-----

# భాగం-17 : అంతర్జాతీయ సంబంధాల్లో ప్రాంతీయవాదం

విషయ క్రమం

17.1 లక్ష్యాలు

17.2 పరిచయం

17.3 అంతర్జాతీయ వ్యవహారాల్లో ప్రాంతీయతా భావం

17.4 ప్రాంతీయ వ్యవస్థ అర్థం

17.5 ప్రాంతీయ వ్యవస్థ కారకాలు

17.6 యూరోపియన్ ఎకనమిక్ కమ్యూనిటీ (EEC)

17.7 నాటో (NATO)

17.8 వార్సా ఒప్పందం వ్యవస్థ

17.9 కొలంబో ప్రణాళిక

17.10 ఐక్య ఆఫ్రికా వ్యవస్థ (OAU)

17.11 ఒపెక్ (OPEC)

17.12 అరబ్ లీగ్

17.13 Association of South East Asian Nations (ASEAN)

17.14 సార్క్ (SASRC)

17.15 ప్రాంతీయతా భావం : ఐక్యరాజ్యసమితి

17.16 ప్రాంతీయ వ్యవస్థల ప్రభావం; ప్రాముఖ్యం

17.17 చదువదగిన పుస్తకాలు

17.18 నమూనా పరీక్షా ప్రశ్నలు

## 17.1 లక్ష్యాలు

ఈ భాగాన్ని చదివాక మీరు,

- అంతర్జాతీయ సంబంధాల్లో ప్రాంతీయవాదం

BRAOU

- ప్రాంతీయవాదం అర్థం, కారకాలు
- కొన్ని ప్రాంతీయ వ్యవస్థల గురించి బాగా వివరించగలుగుతారు

## 17.2 పరిచయం

మానవుడు తన అభివృద్ధికి ఏ విధంగా తోటిమానవులతో కలిసి మెలిసి జీవించే ప్రయత్నం చేస్తాడో; అదే విధంగా దేశాలు కూడా తమ అభివృద్ధి, రక్షణ కొరకు ఇతర దేశాల సహాయ సహకారాలను ఆశిస్తాయి. మానవ చరిత్రలో జాతులు తమ తమ ప్రయోజనాలకొరకు ఇతర జాతులతో సంబంధ బాంధవ్యాలను పెంచుకుంటూ, సహాయ సహకారాలను అందుకొంటూ జాతుల సమూహంగా ఏర్పడిన ఉదాహరణలు చాలా ఉన్నాయి. అంతర్జాతీయ స్థాయిలో అంతర్జాతీయ వవస్థ ఏర్పడినట్లుగా ప్రాంతీయ స్థాయిలో ప్రాంతీయ వ్యవస్థలు ద్వితీయ స్థాయిలో ఏర్పడి అంతర్జాతీయ వ్యవస్థకు ఉపవ్యవస్థలుగా పనిచేస్తున్నాయి. ఈ ఉపవ్యవస్థలు భూగోళ స్థాయిలో ప్రాబల్య సమతౌల్యాన్ని భద్రపర చటమేగాక సామాజిక ఆర్థిక అభివృద్ధిని నిర్దేశిస్తూ, ఆయా దేశాలు తమ తమ రాజకీయ గమ్యాన్ని చేరుకోవటంలో సహాయ పడుతున్నాయి. రెండవ ప్రపంచ యుద్ధానంత దశలో ప్రాంతీయ వ్యవస్థల ఆవిర్భాగం గణనీయమైనదిగా గుర్తింపు పొందింది. ప్రాంతీయ స్థాయిలో సమిష్టి భద్రత, రక్షణల కొరకేగాక సమిష్టిగా ఆర్థిక, సామాజిక, సాంకేతిక రంగాలలో అభివృద్ధిని సాధించాలనే బలమైన కోరిక ప్రాంతీయ వ్యవస్థల ఆవిర్భావానికి ప్రబల కారణంగా చెప్పవచ్చును. ఈ వ్యవస్థలు ఆర్థిక, సామాజిక అభివృద్ధిని ప్రాంతీయ స్థాయిలో సాధించుట కొరకు ఒక వేదికగా పనిచేస్తున్నాయి.

వసుధైక కుటుంబ భావన చాల అత్యాశతో కూడుకొన్నదని, దాని ఆవిర్భావానికి తగిన సమయం ఆసన్నం కాలేదన్న భావన ప్రాంతీయతా భావ ప్రేరణకు కారణమైంది. క్రమ బద్ధమైన ప్రపంచ వ్యవహారాల సరళికి ఇంకా సమయం రాలేదనుకొన్నవారు ప్రాంతీయ భావన సమైక్య ప్రపంచ సాధనకు ప్రధన సోపానమని భావించారు. రాజకీయ ఐక్యత ప్రాంతీయ ఐక్యతలతోనే సాధ్యమౌతుందని, ప్రాంతీయ వ్యవస్థలను ఆధారంగా చేసుకొని ప్రపంచ రాజకీయ వ్యవస్థను రూపొందించుకోవచ్చునని ప్రాంతీయ భావనాదులు ఊహిస్తున్నారు.

BRAOU

## 17.3 అంతర్జాతీయ వ్యవహారాల్లో ప్రాంతీయతా భావం

అంతర్జాతీయ సంబంధాలను ప్రాంతీయ ప్రాతిపదికపై రూపొందించి క్రమబద్ధీకరించాలనే భావన చాలా పురాతన మైనది. గ్రీకు నాగరికతా కాలంలో ప్రాంతీయ భావనను మనం గమనింప వచ్చు. ప్రాచీన గ్రీకులు లీగ్ లు (Leagues) (Confederations) లను నేటి ప్రాంతీయ వ్యవస్థలతో పోల్చవచ్చును. వీటికి రాజకీయ స్వభావం లేకపోయినప్పటికి, వాటిని ప్రాంతీయ వ్యవస్థల నమోనాలు (Models) గా భావించవచ్చు. క్రీ.పూ. ఆరవ శతాబ్దంలో రాజకీయ లక్ష్యాలతో ఆవిర్భవించిన Lacadaemonian League ను మొదటి ప్రాంతీయ వ్యవస్థగా గుర్తించవచ్చని Gloty అన్నారు. లీగ్ సభ్యులు సమిష్టి ప్రయోజనాలు, సమిష్టి కృషి అవశ్యకత విషయంలో ఏకాభిప్రాయాన్ని కలిగి ఉన్నారు. క్రీ.పూ. 478లో మరొక ప్రాంతీయ వ్యవస్థ Athenian league ఆవిర్భవించింది. నెపోలియన్ యుద్ధాలు ప్రాంతీయ వ్యవస్థల ఆవిర్భావానికి దారితీశాయి. ఈ కాలంలో ఎన్నో యూరోపియన్

దేశాలు ప్రాంతీయ వ్యవస్థలను రూపొందించుకొన్నాయి. Holy Alliance, Quadraple Alliance లు ఆ తరువాత కాలంలో రూపొందిన ప్రాంతీయ వ్యవస్థలు. 1870 తరువాత, జర్మనీ - ఏకీకరణ తరువాత చాలా ప్రాంతీయ వ్యవస్థలు (Alliances, Counter Alliances గా ఏర్పడ్డాయి. ( Triple Alliance) త్రిపక్ష సంధి, త్రిపక్ష కూటమి (Triple Entente) అను ప్రాంతీయ వ్యవస్థలకు ప్రధానమైన ఉదాహరణలుగా పేర్కొనవచ్చును.

మొదటి ప్రపంచ యుద్ధం తరువాత ఏర్పడిన నానాజాతి సమితి అప్పటికే రూపొందిన ప్రాంతీయ వ్యవస్థల పాత్రను గుర్తించింది. సమితి రాజ్యాంగంలోని 21 ప్రకరణం ప్రాంతీయ వ్యవస్థల ఉనికిని గుర్తించింది. మొదటి, రెండవ ప్రపంచ యుద్ధాల మధ్యకాలంలో ప్రాంతీయ వ్యవస్థలకు ఒక ప్రత్యేకమైన గుర్తింపు లభించింది. ఈ కాలంలో చాలా భద్రతా ఒప్పందాలు ప్రాంతీయ వ్యవస్థల రూపంలో అవతరించాయి. లొకార్నో ఒప్పందాలు, Treaty of Mutual Assistance ఇందుకు ఉదాహరణలు. Little Entente, Balkan Entente లు హిట్లర్ దాడిని ఎదుర్కొనటానికి ఏర్పడిన ప్రాంతీయ వ్యవస్థలు.

ఐక్యరాజ్య సమితి ఛార్టరు కూడా ప్రాంతీయ వ్యవస్థలను పరోక్షంగా గుర్తించిది. ఐక్యరాజ్య సమితి ఆశయాలకు, సూత్రాలకు కట్టుబడి ఉండి పనిచేసే ఏ ప్రాంతీయ వ్యవస్థకాని ప్రపంచలేక ప్రాంతీయ శాంతి భద్రతల కొరకు పాటుబడినచో వాటి ఉనికికి సమితి వ్యతిరేకికాదు. ప్రాంతీయ వ్యవస్థలు ప్రాంతీయ సమస్యల పరిష్కారానికి సమితి సహకారం అందిస్తుంది. తద్వారా సమితి కొన్ని ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థలను నెలకొల్పింది. (ECAFE ) ఈ విధంగా ఐక్యరాజ్యసమితి కూడా ప్రాంతీయ తత్వాన్ని ప్రోత్సహిస్తున్నదని చెప్పవచ్చు.

BRAOU

## 17.4 ప్రాంతీయ వ్యవస్థ - అర్థం

ప్రాంతీయ వ్యవస్థ లేదా ఉప వ్యవస్థ అనగా ఏమిటి? ప్రాంతీయ భావం చాలా పురాతనమైనదైనప్పటికీ, దాని అర్థ వివరణలో విజ్ఞులు ఏకాభిప్రాయం కనపరచటంలేదు. భౌగోళికంగా నిర్దేశితమైన ఒక ప్రాంతంలో రెండుకన్నా ఎక్కువ రాజ్యాలు తమకు గల ఉమ్మడి ఆర్థిక, సామాజిక, సాంకేతిక సమస్యలను పరిష్కరించుకొనుటకు తమకుగల భావ సారూప్యత కారణంగా ఒక వ్యవస్థగా ఏర్పడి తమ ఉనికిని కాపాడుకుంటూ అభివృద్ధి సాధించుకొనుటకు ఏర్పరచుకొన్న వ్యవస్థను ప్రాంతీయ వ్యవస్థగా నిర్వచించవచ్చును అని బ్రౌట్రాన్ గరి అభిప్రాయపడ్డారు. ఉపవ్యవస్థలో రెండు లేక అంతకంటే ఎక్కువ రాజ్యాలు తమ మధ్యగల సాంస్కృతిక, సామాజిక, భాష, జాతి, చారిత్రకతల సారూప్యతల కారణంగా, తమ ఉమ్మడి సమస్యలను సమష్టిగా పరిష్కరించుకొనుటకు ఏర్పరచుకొన్న వేదికయే ప్రాంతీయ వ్యవస్థయని Canton, Syriegal భావించారు.

ప్రత్యేక రాజకీయ వ్యక్తిత్వ లక్ష్యంతో మూడు లేక అంతకంటే ఎక్కువ దేశాలు ఒక దగ్గర చేరటం ప్రాంతీయ భావమని Stoessiugue అభిప్రాయపడ్డారు. సార్వభౌమత్వాధికారంగల దేశాలు స్వచ్ఛందంగా తమలో ఐక్యతను పెంపొందించుకొనే ఉద్దేశ్యంతో ఒక వ్యవస్థగా రూపొందటం, ప్రాంతీయతా భావమని చెప్పవచ్చును. ఈ వ్యవస్థకు వ్యవస్థాపరమైన అన్ని హంగులు ఉంటాయి. రాజకీయాభివృద్ధిని కాంక్షించక కేవలం తక్షణ భద్రత, సైనిక దృక్పథంతో ఏర్పడిన ప్రాంతీయ వ్యవస్థలు ప్రాంతీయ తత్వానికి

సూచికలుకావని Stoessiugue భావించారు. ప్రాంతీయ వ్యవస్థ అనగా సార్వభౌమాధికారంగల దేశాల స్వచ్ఛంద కూటమి. ఈ దేశాలకు కనీసం కొన్ని సమిష్టి ప్రయోజనాలుంటాయి. ఈ ప్రయోజనాల సాధనకై దేశాలు సమిష్టి కృషి చేస్తాయి. దాడి జరపటం సమిష్టి ప్రయోజనం కిందికి రాదని Vanleffers అభిప్రాయం. ప్రాంతీయ వ్యవస్థ రాజ్యాల కూటమి. ఇది ప్రత్యేకమైన భౌగోళిక ప్రాంతంలో పనిచేస్తుంది. సభ్యదేశాల ప్రయోజనాలకై సమిష్టి కృషిని సభ్యదేశాలు చేపడుతాయని Padelford అభిప్రాయం. సభ్య దేశాలమధ్య ఖచ్చితమైన ఒప్పందం పర్యవసానమే ప్రాంతీయ వ్యవస్థ.

ప్రాంతీయ వ్యవస్థల ఆవిర్భావానికి సాధారణంగా మూడు కారణాలను పేర్కొనవచ్చు అవి: రక్షణ, ఆర్థిక సహాయం, రాజకీయ సహకారం, నాటో, వార్సా, Cento లాంటి వ్యవస్థలు ప్రధానంగా రక్షణ, భద్రత అవసరాల దృష్ట్యా ఏర్పడిన ప్రాంతీయ వ్యవస్థలు సభ్యదేశాలకు రక్షణ వ్యవహారాలలో అంతగా స్వాతంత్ర్యం ఉండదు. ప్రతి సభ్యదేశపు భద్రత, రక్షణలు ఉమ్మడి విషయాలుగా భావిస్తుంటారు. సమిష్టి రక్షణ ఇక్కడ ప్రధానమైన అంశం. యూరోపియన్ కమ్యూనిటీ, ఏషియన్, సార్క్ లాంటి ప్రాంతీయ వ్యవస్థలు ఆర్థిక, సామాజిక, సాంకేతిక, సాంస్కృతిక, వైజ్ఞానిక రంగాలలో సహకారం అందించుకోవటం ప్రధాన లక్ష్యంగా ఏర్పడ్డాయి. ఈ రకమైన వ్యవస్థలలో గూడా సభ్యదేశాల స్వేచ్ఛా, వర్తక, వాణిజ్యాలపై కొన్ని పరిమితులున్నాయి. లభ్యమయ్యే వనరులను పూర్తిగా వినియోగించుకోవటానికే ఈ పరిమితులున్నాయి. కొన్ని ప్రాంతీయ వ్యవస్థలు OAS, OAO, అరబ్, లీగ్ లాంటివి బహుళ ప్రయోజనాల కోసం రూపొందాయి. రక్షణ, భద్రతలతోపాటు సామాజిక, ఆర్థిక, రాజకీయ, అభివృద్ధి కొరకు కూడా ఇవి కృషి సలుపుతున్నాయి. ప్రాంతీయ వ్యవస్థలు శాశ్వత పునాదులపై రూపొందుతాయి. ప్రత్యేక భౌగోళిక ప్రాంతంలోనిదేశాలు సాధారణంగా ప్రాంతీయ వ్యవస్థ ఏర్పాటును కాంక్షిస్తాయి. వీటికి ఉమ్మడి ప్రయోజనాలుంటాయి. చారిత్రక సాంస్కృతిక, భాష, ఆధ్యాత్మిక సంబంధమైన సంబంధాలు ఈ దేశాలను దగ్గరికి చేర్చటంలో సహాయపడుతుంటాయి. ఈ రకమైన ప్రత్యేక సంబంధం ఆదేశాల మధ్యగల విభేదాలను, సమస్యలను పరిష్కరించుకోవడంలో దోహదపడటమేగాక స్నేహ, సహకార బాంధవ్యాలను పెంపొందించటంలో కృషి చేస్తుంది.

BRAOU

## 17.5 ప్రాంతీయ వ్యవస్థ కారకాలు

ప్రాంతీయ వ్యవస్థను నిర్ధారించుటకు కావలసిన కారకాలు ఏమిటి? మైఖేల్ బ్రెషర్ ( Michael Brecher) ప్రాంతీయ వ్యవస్థను గుర్తించుటకు ఆరు కారకాలను పేర్కొన్నాడు. అవి:

1. ప్రాదేశిక భావనకు భౌగోళిక ప్రాంత మౌలికమైన ప్రాధాన్యత;

2. వ్యవస్థలో కనీసం మూడు సభ్యదేశాలైనా ఉండాలి;

3. వ్యవస్థలోని దేశాలకు కొన్ని ఉమ్మడి గుణగణాలున్నాయని ఇతరులు భావించాలి.

4. సభ్య దేశాలు కూడా తమతో కొన్ని సాధారణ గుణాలున్నాయని భావించుకోవడం,

5. ఉపవ్యవస్థ కన్నా దాని సమస్యల ప్రాబల్యం తక్కువగా ఉండటం

6. ప్రాధాన్య వ్యవస్థలోని మార్పులు ప్రభావవంతంగా ఉండటం.

మరికొందరు మేధావులు ప్రాంతీయ వ్యవస్థ గుర్తింపుకు ఐదు సూత్రాలను నిర్దేశించారు. అవి

1. సభ్యదేశాల మధ్య సామాజిక, సాంస్కృతి సారూప్యత;

2. ఒకే రకమైన రాజకీయ భావన, ప్రవర్తన;

3. రాజకీయంగా ఒకరిపై ఒకరు ఆధారపడటం;

4. ఆర్థికంగా పరస్పరం ఒకరిపై ఒకరు ఆధారపడి ఉండటం;

5. ప్రాదేశిక సామీప్యత;

ఈ విధంగా ప్రాంతీయ భావంగాని, వ్యవస్థలనుగాని నిర్వచించటం విషయంలోను, గుర్తించుటకు కావాల్సిన విషయంలోను ఏకాభిప్రాయంలేదు. అయినప్పటికీ ప్రాంతీయ ఉపవ్యవస్థను గుర్తించుటకు కొన్ని మార్గదర్శక సూత్రాలను ఏర్పరచ ప్రయత్నించవచ్చు.

1. భౌగోళిక సామీప్యత, సహేతుకమైన ఉనికి

2. కచ్చితమైన రాజకీయ నిబద్ధత;

3. సామాజిక, ఆర్థికాభివృద్ధికి ఉమ్మడి కృషి సల్పుటకు సంసిద్ధత.

BRAOU

వీటితోపాటు సామాజిక, సాంస్కృతిక, జాతి పరమైన సారూప్యత వ్యవస్థ పటిష్టంగా ఉండటానికి దోహద పడుతుంది. ఈ సారూప్యతలేకున్నా, దేశాల మధ్య సామాజిక, సాంస్కృతిక దగ్గర సంబంధాలు ఐక్యతకు తగిన వాతావరణాన్ని నెలకొల్పుతాయి. ప్రధానంగా ప్రాంతీయ వ్యవస్థలో చేరుదేశాలమధ్య ద్వైపాక్షిక వివాదాలుకాని, వేళ్ళూను కొన్ని రాజకీయ వైషమ్యాలు కాని ఉండరాదు. రాజకీయ సుహృద్భావం ఉన్నప్పుడే ఇతర రంగాలలో సహకారం సాధ్యమౌతుంది.

ప్రాంతీయతాభావం, ప్రాంతీయ వ్యవస్థల నిర్వచనాలు, అర్థ వివరణలు పరిశీలించిన మీద ఈ వ్యవస్థలు కేవలం సైనిక పరమైనవి మాత్రమే కావని సూచనల పర్యవసానంగా 1958లో యూరోపియన్ ఆర్థిక వ్యవస్థ ఏర్పడింది. యూరోపులోని దేశాలు కలిసి 1958లో EEC ని స్థాపించుకొన్నాయి. అవి ఫ్రాన్సు, పశ్చిమ జర్మనీ, బెల్జియం, నెదర్లాండ్స్, లగ్జెంబర్గ్, కాని ఇంగ్లండ్, ఐర్లాండ్, డెన్మార్క్, గ్రీసు దేశాలు తరువాత సభ్యత్వం స్వీకరించాయి. దీని ప్రధాన లక్ష్యాలు ఈ విధంగా ఉన్నాయి.

1. సభ్యదేశాల టారిఫ్ షెడ్యూళ్ళను ఒకే టారిఫ్ వ్యవస్థగా రూపొందించటం, ఇది మూడవ దేశాల నుండి దిగుమతులకు ఒకే విధంగా వర్తిస్తుంది.

2. ఆర్థిక, భౌతిక పరిమితులను క్రమంగా తగ్గిస్తూ సభ్యదేశాల మధ్య వస్తువులు, మూలధనం, కార్మిక మార్పిడులకు స్వేచ్ఛా పూరిత వాతావరణం కల్పింపటం.

3. సభ్యదేశాల ఆర్థిక విధానాలలో సారూప్యత నెలకొల్ప ప్రయత్నించటం. తద్వారా సభ్యరాజ్యాల మధ్య వాణిజ్య రంగంలో పోటీని తగ్గించటం కొరకు వస్తువుల ఉత్పత్తిని క్రమబద్ధం చేసి కమ్యూనిటీలోని అన్ని దేశాలకు అందేటట్లు చూడటం ద్వారా ఒక్కొక్క దేశం ఒక్కొక్క వస్తువును ఉత్పత్తి చేయటంలో లీనమవుతుంది.

యూరోపియన్ ఎకనమిక్ కమ్యూనిటీకి ఈ కింది అయిదు ప్రధానాంగాలు ఉన్నాయి. (1) యూరోపియన్ కమ్యూనియన్. (2) కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్స్, (3) యూరోపియన్ పార్లమెంట్, (4) ఎకనమిక్ సోషల్ కౌన్సిల్. (5) కోర్ట్ ఆఫ్ జస్టిస్

సభ్యదేశాలు ఏకగ్రీవంగా నియమించిన సభ్యులు కమ్యూనియన్‌లో సభ్యత్వం కలిగి ఉంటారు. వీరి సభ్యత్వ కాలపరిమితి నాలుగు సంవత్సరాలు. ఇది చాలా విషయాలలో దేశాల సార్వభౌమత్వం అధికారాలకు అత్యున్నతమైనదిగా ఉంది. కార్యనిర్వాహక అధికారాలను కలిగి ఉంటూ ముఖ్యమైన విధాన నిర్ణయాలను కూడా అవి సైనికేతర కార్యక్రమాలకు కూడా అంకితమై ఉన్నాయన్న విషయం గోచరిస్తుంది. ప్రాంతీయ వ్యవస్థలనగా కేవలం భౌగోళికమైన గుర్తింపు వ్యక్తిత్వంగల దేశాల సమూహామని భావించరాదు. ఒక భౌగోళిక ప్రాంతంలోని దేశాలు అన్నీ ఆ ప్రాంతీయ వ్యవస్థలో సభ్యత్వం స్వీకరించక పోవచ్చు. ఒక్కొక్క సందర్భంలో భౌగోళిక సరిహద్దులను దాటి ఇతర భౌగోళిక ప్రాంతాలనుండి కూడా సభ్యత్వం పొందటాన్ని ప్రాంతీయ వ్యవస్థలలో మనం గుర్తించవచ్చు. మధ్య ప్రాచ్య రాజ్యాలన్నీ అరబ్ లీగ్ సభ్యత్వం స్వీకరించలేదు. నాటోలో యూరోపియన్ దేశాలేగాక యూరోపియనేతర దేశాలు కూడా సభ్యత్వం స్వీకరించాయి. అందువల్ల భౌగోళిక కారకాలేగాక రాజకీయ కారణాలు ప్రాంతీయ వ్యవస్థలు రూపొందటంలో ప్రధాన పాత్రను నిర్వహిస్తున్నాయి. అయినప్పటికీ భౌగోళిక సామీప్యత ప్రాంతీయ వ్యవస్థలు ఏర్పడటానికి ప్రధాన కారకమని చెప్పవచ్చును.

BRAOU

## 17.6 యూరోపియన్ ఎకనమిక్ కమ్యూనిటి (EEC)

బొగ్గు, ఉక్కు రంగంలో ఉమ్మడి మార్కెట్‌ను స్థాపించటంతో ఆర్థిక రంగంలో యూరోపు ఖండంలోని దేశాల మధ్య ఆర్థిక సహకారం ప్రారంభమైందనవచ్చు. 1952లో యూరోపియన్ బొగ్గు ఉక్కు కమ్యూనిటీ స్థాపించబడింది. దీని వ్యవస్థాపక సభ్యదేశాలు ఫ్రాన్సు, జర్మనీ, ఇటలీ, బెల్జియం, లగ్జెంబర్గ్, నెదర్లాండ్స్. బొగ్గు ఉక్కు వ్యాపార రంగంలో తగిన సహకారం, అడ్డంకులు లేకుండా వ్యాపారం క్రమబద్ధీకరణ దీని ప్రధాన ఆశయం. 1955లో బెనెలక్స్ దేశాలు యూరోపియన్ బొగ్గు స్టీల్ కమ్యూనిటీలోని ఇతర దేశాలకు ఇతర వర్తక వ్యాపార రంగానికి కూడా సహకారం, క్రమబద్ధీకరణం, వర్తింపచేయాలన్న కమ్యూనిటీ చేస్తుంది. కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్స్ చేసే నిర్ణయాలు సక్రమంగా అమలు జరిగేలా చూస్తుంది. ఒక్కొక్క సభ్యదేశం నుండి ఒక్కొక్కరు కౌన్సిల్ ఆఫ్‌మినిస్టర్స్‌లో సభ్యులుగా ఉంటారు. ప్రతి నెలకొకసారి కౌన్సిల్ సమావేశమై ముఖ్యనిర్ణయాలు తీసుకొంటుంది. ఇది కమ్యూనియన్ సంపూర్ణ సహకారంతో పనిచేయుటమేగాక కమ్యూనియన్ కార్యకలాపాలలో కౌన్సిల్ సభ్యులు చురుకుగా పాల్గొంటారు. EEC పార్లమెంట్‌లో సభ్యదేశాల ప్రతినిధులుంటారు. ఆయా సభ్య దేశాల శాసన సభలు తమ సభ్యుల నుండి ప్రతినిధులను ఎన్నుకొంటాయి. జనాభా, ఆర్థిక స్థోమత, సామర్థ్యాలను బట్టి సభ్యదేశాల ప్రతినిధుల సంఖ్యను నిర్ణయిస్తారు. ఈ ప్రతినిధులు తమ

దేశ సూచనలమేరకు పనిచేయక స్వతంత్రంగా వ్యవహరిస్తారు. కమ్యూనిటీస్, కౌన్సిల్ పనితీరును సమీక్షిస్తూ వాటిపై అదుపు అజమాయిషీల అధికారం ఉంటుంది. కౌన్సిల్‌కు అవసరమైనప్పుడు పార్ల మెంటు సూచనలను చేస్తుంది. అయితే ఈ సూచనలను కౌన్సిల్ అంగీకరించాలన్న సూత్రం ఏదీలేదు. సభ్యదేశాల సామాజిక ఆర్థిక రంగాలనుండి ఆర్థిక సామాజిక కమిటీకి కౌన్సిల్ ఏకగ్రీవామోదంతో సభ్యులను నియమిస్తుంది. వీరి పదవీకాలం నాలుగు సంవత్సరాలు, సాధారణంగా మూడవ వంతు సభ్యులు కార్మిక సంఘాల నుండి (Trade Unions) మరో మూడవవంతు నియమితులవుతారు. ఈ కమిటీ చేసే సిఫారసులకు కౌన్సిల్ తగిన గౌరవం, ప్రాధాన్యతలను ఇస్తుంది. కోర్ట్ఆఫ్ జస్టిస్‌లోని సభ్యుల పదవీకాలం ఆరు సంవత్సరాలు. సభ్యదేశాలు సమన్యాయపాలన (Rule of law)ను అనుసరించేలా ఇది వ్యవహరిస్తుంది. దీని నిర్ణయాలు సభ్యదేశాలకు శిరోధార్యాలు. దీని నిర్ణయాలపై అపీలు లేదు. నిర్ణయించిన నిష్పత్తులలో సభ్యదేశాలకు కమ్యూనిటీకి ఆర్థిక సహాయం అందజేస్తాయి. EEC ఒక సమర్థవంతమైన ప్రాంతీయ వ్యవస్థగా గుర్తింపును పొందింది. ఇది తన ప్రాంతంలో ఆర్థికాభివృద్ధికి తగు సంస్కరణలను చేపట్టటమేగాక ప్రపంచంలోని ఇతర ప్రాంతీయ వ్యవస్థలకు మార్గదర్శిగా ఉంటున్నది.

## 17.7 నాటో (NATO)

రెండవ ప్రపంచ యుద్ధం ముగిసిన వెంటనే కమ్యూనిస్టు కూటమి నుండి వస్తాయనుకొన్న దాడులను ఎదుర్కొనుటకు పశ్చిమదేశాలు నాటో రక్షణ వ్యవస్థను ఏర్పరచుకొన్నాయి. పన్నెండు దేశాల విదేశాంగ మంత్రులు ఏప్రియల్ 4, 1949న నాటో ఒప్పందాన్ని కుదుర్చుకొన్నాయి. సభ్యత్వం స్వీకరించిన దేశాలు బెల్జియం, కెనడా, డెన్మార్క్, ఫ్రాన్స్, ఐస్‌లాండ్, ఇటలీ, లగ్జెంబర్గ్, హాలండ్, నార్వే, పోర్చుగల్, బ్రిటన్, అమెరికా సంయుక్తరాష్ట్రాలు. ఆగస్టు 24, 1949 ఈ ఒప్పందం అమలులోకి వచ్చింది. శాంతియుత మార్గాల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవలెనన్న ఐక్యరాజ్య సమితి ఛార్టరు సూత్రాలకు కట్టుబడి ఉంటుందని ఒప్పందంలో పేర్కొంటూ తమలో ఏ ఒక్కరిపై కాని, లేక అంతకన్న ఎక్కువ సభ్యులపై గాని ఎవరేని యూరోపు ఖండం, ఉత్తర అమెరికాలలో దాడి జరిపిన, ఆదాడిని తమ అందరిపై జరిగినట్లుగా భావించబడుతుందని నాటో ఒప్పందం పేర్కొంది. 1982 నాటికి నాటో సభ్య దేశాలసంఖ్య 16 కు పెరిగింది. గ్రీసు, టర్కీలు 1952 లో సభ్యత్వం పొందగా, జర్మన్ ఫెడరల్ రిపబ్లిక్ 1955లో, స్పెయిన్ 1982లో సభ్యత్వం పొందాయి. 1966 లో ఫ్రాన్సు నాటో నుండి తన సేనలను ఉపసంహరించుకొన్నప్పటికీ రాజకీయ కార్యకలాపాలలో పాల్గొంటునే ఉంది. నాటో వ్యవహారాలను నార్త్ అట్లాంటిక్ కౌన్సిల్ నియంత్రిస్తున్నది. సభ్యదేశాలన్నింటికి ఈ కౌన్సిల్‌లో సభ్యత్వం ఉంది. సభ్యులందరిదీ సమానమైన హోదా. ప్రతి రెండు సంవత్సరాల కొకసారి కౌన్సిల్ సమావేశమౌతుంది. ఈ సమావేశానికి సభ్యదేశాల విదేశాంగ మంత్రులు హాజరవుతుంటారు. అప్పుడప్పుడు సభ్య దేశాల ప్రభుత్వాధిపతులుగూడా సమావేశమవుతుంటారు. రక్షణ, సైనిక సంబంధ అంశాలన్నింటిని Defence Council చేపట్టుతుంది. ఈ కమిటీలో ఫ్రాన్సు తప్ప మిగతా సభ్యదేశాల రక్షణ మంత్రులకు సభ్యత్వం ఉంది. వీరు సంవత్సరంలో రెండు సార్లు సమావేశమౌతుంటారు. సభ్యదేశాలు నాటోకు తమరాయబారులను నియమిస్తాయి. వీరు సంవత్సరం పొడుగునా సమావేశం అవుతూ నాటో దైనందిన కార్యక్రమాలను నిర్వహిస్తుంటారు. నాటోలో (Nuclear Planning Group) అను ఒక సంస్థ కూడా ఉంది. అణుసంబంధ విషయాలను ఈ Group చర్చిస్తుంటుంది. ఇది

కూడా ఏటా రెండుసార్లు సమావేశాలు జరుపుతుంటుంది. ఇందులో ఫ్రాన్సుకు తప్ప తక్కిన స్వదేశాలకు ప్రాతినిధ్యం ఉంది. 1991 డిశెంబరు లో ఉత్తర అట్లాంటిక్ సహకార మండలం ఏర్పాటు అయింది. Common Wealth of Independent States, తూర్పు యూరోపు దేశాలతో క్రమ బద్ధంగా సంప్రదింపులు జరపటం ఈ మండలం ప్రధాన కర్తవ్యం. నాటో సంస్థలో మిలటరీ కమిటీ ప్రధాన పాత్ర Defence Planning Committee నేతృత్వంలో Allied Commanders సైనిక చర్యలను ఈ కమిటీ నియంత్రిస్తుంది. సభ్యదేశాల ప్రధాన సైనికాధికారులు ఈ సంఘంలో సభ్యులుగా ఉంటారు. ఫ్రాన్సు, ఐర్లండ్‌లకు ఇందులో సభ్యత్వంలేదు. స్పెయిన్ సైనిక కార్యకలాపాలలో భాగస్వామికాదు. గ్రీసు కొన్ని సార్లు పాల్గొన్నప్పటికీ టర్కీతో కల సంబంధాల దృష్ట్యా తరువాత విరమించుకొంది. సభ్యదేశాల సైనిక సంపత్తి అంతా నాటో సైనిక సంపదయే ఐనప్పటికీ, వాస్తవంలో సభ్యదేశాల సైన్యంలో తగిన నిష్పత్తిని మాత్రమే నాటో ఉపయోగార్థం అందించటం జరుగుతున్నది. దీని ప్రధాన కార్యాలయం బ్రస్సెల్స్‌లో ఉంది.

## 17.8 వార్సా ఒప్పందం వ్యవస్థ

నాటో ఒప్పందానికి ప్రతిస్పందనగా కమ్యూనిస్టు దేశాలు వార్సా ఒప్పందం వ్యవస్థను ఏర్పరచుకొన్నాయి. సోవియట్ రష్యా ప్రోద్బలంతో మే, 14, 1955లో ఎనిమిది దేశాలు సమావేశమై ఒక ఇరవై సంవత్సరాల ఒప్పందాన్ని కుదుర్చుకొన్నాయి. ఈ ఒప్పందాన్ని తిరిగి పునరుద్ధరించారు. వార్సా ఒప్పందపు సభ్యదేశాలు ఆల్బేనియా బల్గేరియా, చెకొస్లోవేకియా, జర్మన్ డెమోక్రాటిక్ రిపబ్లిక్, హంగరీ, పోలండ్, రుమేనియా, సోవియట్ రష్యా 1968 లో ఆల్బేనియా వార్సా ఒప్పందం నుండి వైదొలగిపోయింది. నాటోలో మాదిరిగానే వార్సాలో కూడా సభ్యదేశాలు ఉమ్మడి రక్షణకొరకు తగిన సూత్రాలను పొందుపరిచాయి. యూరోపు ఖండంలో తమలో ఏ ఒక్కరిపైన గాని లేక ఒకరి కంటె ఎక్కువ మందిమీదగాని, ఎవరిచేనైనా దురాక్రమణ జరిగినట్లయితే దానిని తను అందరిపై జరిగినట్లు భావించటమేగాక, దానిని తిప్పికొట్టుటకు బల ప్రయోగంతో పాటు అన్ని రకాలైన ఉమ్మడి చర్యలు చేపట్టుతామని ప్రత్యేకంగా ప్రస్తావించటం జరిగింది. యూరోపులో ఉమ్మడి భద్రతా వ్యవస్థ ఏర్పాటు జరిగిన క్షణంలో వార్సా ఒప్పందం సభ్యదేశాలు తమ ఒప్పందాన్ని రద్దుపరచుకోవటమేగాక, ఉమ్మడి భద్రతకు తమ సహకారం అందిస్తామని ఒప్పందంలో ప్రత్యేకంగా పేర్కొన్నారు. ఇలాంటి ప్రస్తావన నాటో ఒప్పందంలో లేదు. 1991 మార్చిలో సోవియట్ రష్యా విచ్ఛిన్నం అయ్యాక వార్సా ఒప్పందం రద్దు అయింది. జులై 1991 నాటికి మిగిలిపోయిన రాజకీయ సంస్థ కూడా రద్దయిపోయింది.

## 17.9 కొలంబో ప్రణాళిక

రెండవ ప్రపంచ యుద్ధానంతరం స్వాతంత్ర్యం పొందిన ఆశియా దేశాల అభివృద్ధి నిమిత్తం 1950 లో కొలంబో ప్రణాళిక వ్యవస్థాపితం అయింది. ఆరంభంలో ఏడుకామన్‌వెల్త్ దేశాల తోగల ఈ ప్రణాళికలో నేడు 24 సభ్యదేశాలతో ఒక అంతర్జాతీయ వ్యవస్థగా విరాజిల్లుతున్నది. మొదటి ఆరు సంవత్సరాల కాలపరిమితిలో ఆరంభమైన ఈ సంస్థ తరువాత కాలంలో దాని కాలపరిమితి

ప్రతి అయిదు సంవత్సరాల కొకసారి పొడిగించటం జరుగుతున్నది. 1980లో కొలంబో ప్రణాళిక అత్యున్నత విధాన సభ అయినటువంటి Consultative Committee జాకార్తాలో జరిపిన సమావేశంలో దాని కాలపరిమితిని నిరవధికంగా పెంచారు. ఈ ప్రణాళిక అవసరం సంబద్ధత అవసరమనుకొన్నప్పుడు మాత్రమే పరిశీలించటం జరుగుతున్నది. ఈ ప్రణాళిక స్వభావం బహుళ దేశీయమైనదైనప్పటికి ఆచరణలో మాత్రం ద్వైపాక్షికమని చెప్పవచ్చు. ఆశియా ఖండం, పసిఫిక్ సముద్ర ప్రాంతాల అభివృద్ధి సమస్యలను సమగ్ర దృష్టితో పరిశీలించి సమన్వయ పద్ధతిలో సమస్య పరిష్కారానికి పూనుకుంటుంది. అందువల్ల సహాయం అందించే, స్వీకరించే దేశాలకు మాత్రమే ఒప్పందం జరుగుతుంది. ఇది ద్వైపాక్షిక స్వభావంగలట్టిది. దీని లక్ష్యాలు ఈ విధంగా ఉన్నాయి.

(1) ఆశియా, పసిఫిక్ సముద్ర ప్రాంతాల ఆర్థిక, సామాజిక అభివృద్ధిలో ఆసక్తి, సహాయ సహకారాల పెంపుదలకు కృషిచేయటం.

(2) ఆర్థిక సామాజిక రంగాలలో సాధించిన అభివృద్ధిని సమీక్షించి సభ్యదేశాల మధ్య సహకారం పెంపొందించి, అభివృద్ధిని త్వరిత గతిన సాధించుటకు కృషిచేయటం.

(3) అభివృద్ధి కొరకు తగిన సహాయం తమలో తాము అందించుకోవటం. ఈ కొలంబో ప్రణాళిక వ్యవస్థలో ఆఫ్ఘనిస్తాన్, ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, భూటాన్, బర్మా, కాంబోడియా, కెనడా, ఫిజీ, భారతదేశం, ఇండోనీసియా, ఇరాన్, జపాన్, దక్షిణ కొరియా, లావోస్, మలేసియా, మాల్దీవులు, నేపాల్, న్యూజిలాండ్, పాకిస్థాన్, పాపువా, న్యూగినీ, ఫిలిప్పీన్స్, సింగపూర్, శ్రీలంక, థాయిలాండ్, బ్రిటన్, అమెరికా దేశాలకు సభ్యత్వం ఉంది. ఈ ప్రణాళిక అమలుకు ప్రధానమైన నాలుగు సంస్థలు ఉన్నవి. Consultative Committee కొలంబో ప్రణాళికలో విధానాలను రూపొందించే అత్యున్నత సంస్థ. సభ్యదేశాల మంత్రులు దీనిలో ప్రతినిధులుగా ఉంటారు. ఇది ప్రతి రెండు సంవత్సరాల కొకసారి సమావేశమౌతుంటుంది. మంత్రుల సమావేశం తరువాత విధాన నిర్ణయాలతో ప్రత్యక్ష సంబంధం కల అధికారులు సమావేశమవుతుంటారు. కొలంబో ప్రణాళికా కౌన్సిల్ మరో సంస్థ. ఇది కూడా విధాన నిర్ణయాలను చేస్తుంది. సంవత్సరంలో వీలైనన్ని సార్లు సమావేశమయ్యే అవకాశాలు కల్పించారు. కొలంబోలో సభ్యదేశాల రాయబార సంస్థలున్నందున, ఇది ఆర్థిక సామాజిక అభివృద్ధిని సమీక్షించి సభ్యదేశాల మధ్య సహకారానికి కృషి చేస్తుంది. పై రెండు సంస్థల సమావేశాలకు కావలసిన ఏర్పాట్లను కొలంబో ప్రణాళిక బ్యూరో ఏర్పాటు చేస్తుంది. ఇది కార్య నిర్వాహక వర్గం స్వభావం కలది. ప్రణాళిక చేపట్టిన కార్యక్రమాలకు సంబంధించిన అన్ని రకాల గణాంకాలను సమాచారాన్ని సమకూరుస్తుంది. కొలంబో ప్రణాళిక స్టాఫ్ కాలేజి 1975 లో సింగపూర్‌లో ఏర్పాటై 1987 లో ఫిలిప్పీన్స్‌కు తరలించటం జరిగింది. ఈ కాలేజి సభ్యదేశాలలో సాంకేతిక విద్యను అభివృద్ధి పరచుటకు తగిన సహాయం చేస్తుంది. ఈ సంస్థ సభ్యదేశాలకు ప్రత్యేకమైన ఆర్థిక సహాయం అందజేస్తుంది. ఇది ఒక పాలక మండలి అధ్వర్యంలో పనిచేస్తుంటుంది. కొలంబో ప్రణాళిక ప్రధాన కార్యాలయం శ్రీలంకలోని కొలంబో నగరమందు ఉంది.

BRAOU

## 17.10 ఐక్య ఆఫ్రికా వ్యవస్థ (OAU)

మే, 25, 1963 లో 32 ఆఫ్రికా ఖండదేశాల నేతలు ప్రభుత్వాధిపతులు అడ్డిస్ అబాబాలో సమావేశమై ఐక్యత ఆఫ్రికా వ్యవస్థ (Organisation of African Unity) ను స్థాపిస్తూ ఒక ఛార్టరుపై సంతకాలు చేశారు. 1994 నాటికి ఇందులో సభ్య రాజ్యాల సంఖ్య 53 కు చేరుకొంది. అఖిల ఆఫ్రికా ఆర్థిక వ్యవస్థ 2000 A.D. నాటికి ఆవిర్భవించేలా చూడాలని 1991 లో సభ్యదేశాలు ఒక ఒప్పందంపై సంతకాలు చేశాయి. ఆఫ్రికా ఖండదేశాల మధ్య ఐక్యత, ఏకీభావం పొంపొందించటం ఈ వ్యవస్థ ప్రధాన లక్ష్యం. రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక, ఆరోగ్య, వైజ్ఞానిక, రక్షణ రంగాలలో విధాన సమన్వయం, ఆఫ్రికాలో వలస విధానాన్ని అంతమొందించే ప్రయత్నాలను సమన్వయం చేయటం ప్రధాన లక్ష్యాలుగా రూపొందాయి. దీనిలో నాలుగు ప్రధాన అంగాలున్నాయి. అవి:

(1.) Assembly of Heads of States or Governments. (2) A Communion of Mediative Conciliation and Arbitration. దీని ప్రధాన కార్యాలయం అడ్డిస్ ఆబాబానందు ఉంది.

## 17.11 ఒపెక్ (OPEC)

1960లో బాగ్దాద్ నగరంలో పెట్రోలియం ఎగుమతి చేసే రాజ్యాల సంస్థ ఒకటి రూపొందింది. ఇందులో ఇరాఖ్, ఇరాన్, కువైట్, సౌదీ అరేబియా, వెనిజులా దేశాలకు సభ్యత్వం ఉంది. 1993 నాటికి ఇందులోని సభ్యరాజ్యాల సంఖ్య 12 కు పెరిగింది. చమురు అధికంగా ఎగుమతి చేసే ఏదేశమైన ఇందులో సభ్యత్వం స్వీకరించవచ్చు. దీని ముఖ్య ఉద్దేశ్యాలు: (1) సభ్యదేశాల చమురు విధానాలను ఏకీకరణం చేస్తూ, సభ్యదేశాల ప్రయోజనాలను కాపాడటం, (2) అంతర్జాతీయ చమురు మార్కెట్టులో ధరలను స్థిరంగా ఉంచటం, (3) చమురును ఉత్పత్తి చేసే దేశాలకు నిలకడగా ఉండే ఆదాయాలను సమకూర్చటం, (4) చమురు దిగుమతి చేసుకొనే దేశాలకు దిగుమతులు క్రమంగా అందేటట్లు చూడటం, (5) చమురు పరిశ్రమలో పెట్టుబడి పెట్టే వారికి తగిన లాభాలను ఇవ్వటం. అభివృద్ధి చెందుతున్న దేశాల సహాయార్థం ఒపెక్ వ్యవస్థ (Fund For International Development) ను ఏర్పాటుచేసి అభివృద్ధి చెందే దేశాలకు ఆర్థిక సహాయం అందేటట్లు చూస్తుంది. దీని ప్రధానకార్యాలయం వియన్నాలో ఉంది.

BRAOU

## 17.12 అరబ్ లీగ్

19వ శతాబ్దంలో వచ్చిన అరబ్ జాగృతి 1945 లో అరబ్ లీగ్ ఏర్పడుటకు దోహదం చేసింది. ఈ అరబ్ లీగ్ ఉద్యమం అరబ్బుల సమాజంలో సమైక్యతను సాధించుటకు ఉద్దేశితమైంది. ఈ సమాజం దాదాపు 400 సంవత్సరాలు ఆటోమన్ సామ్రాజ్యంలో భాగంగా ఉన్నప్పటికీ దాని ప్రత్యేకతలను కోల్పోలేదు. అరబ్ సమాజం ఒక ప్రత్యేక జాతీయ సమాజంగా ఒకే భాష, ఒకే మతం, సంస్కృతులతో విరాజిల్లుతూ నిలబడగలిగింది. 19వ శతాబ్దపు అరబ్ ఉద్యమనాయకులు, మొదటి ప్రపంచ యుద్ధంలో టర్కీకి వ్యతిరేకంగా అరబ్ విప్లవం నడిపిన నాయకులు, అరబ్ సమాజాన్ని ఆటమన్ సామ్రాజ్యం నుండి విడదీసి ఒక ప్రత్యేక స్వతంత్ర సమైక్య అరబ్ రాజ్యాన్ని

నిర్మించాలనుకొన్నారు. ఈ రాజ్యంలో ఆశియాలోని అన్ని అరబ్ దేశాలు సమైక్యం కావాలని ఆశించారు. కాని 1919 పారిస్ శాంతి ఒప్పందం సౌదీ అరేబియా, యేమెన్‌లు మినహా మిగతా అరబ్ సమాజాన్ని బ్రిటీష్, ఫ్రెంచి దేశాల ప్రాబల్య పరిధిలోనికి తెచ్చి, వాటిలో చిన్న చిన్న అరబ్ దేశాలను ఏర్పాటు చేశారు. 1943 నాటికి ఈ దేశాలలో ఏడు మాత్రం స్వాతంత్ర్యాన్ని సంపాదించుకున్నాయి. 1944లో అలెగ్జాండ్రియా నగరంలో ఒక అరబ్బు సదస్సు జరిగింది. ఈ సదస్సు ఒక అలెగ్జాండ్రియా ప్రొటోకోల్‌ను సిద్ధంచేసింది. ఈ ప్రొటోకోల్ అరబ్‌లీగ్ స్థాపనకు పునాది. ఈ సదస్సులో అరబ్ దేశాలు ఏక కేంద్ర ప్రభుత్వ వ్యవస్థగాని, సమాఖ్యాగాని రూపొందలేవని, కేవలం ఒక సార్వభౌమాధికారం గల దేశాల లీగ్‌గా మాత్రం ఏర్పడగల వని స్పష్టమైంది. 1945 సంవత్సరం మార్చి నెల 22వ తేదీన లీగ్‌ను ఏర్పాటుచేస్తూ ఒక ఒప్పందంపై వ్యవస్థాపకదేశాలు సంతకాలు చేశాయి. 1994 నాటికి అరబ్‌లీగ్ సభ్యుల సంఖ్య 21 కి పెరిగింది. 1979 లో ఈజిప్టును లీగ్ నుండి బహిష్కరించటంతో దాని ప్రధాన కార్యాలయాన్ని కైరోనగరం నుండి ట్యూనిస్ నగరానికి మార్చారు. ఈజిప్టు, ఇజ్రాయిల్‌తో ద్వైపాక్షిక శాంతి ఒప్పందం చేసుకోనడంతో ఈ చర్యను తీసుకొన్నారు. కాని 1989 లో తిరిగి ఈజిప్టును చేర్చుకోవటంతో లీగ్ కార్యాలయాన్ని తిరిగి కైరో నగరానికి మార్చారు. లీగ్ పాలనా యంత్రాంగంలో ఒక Council కొన్ని ప్రత్యేక కమిటీలు, ఒక శాశ్వత సచివాలయం ఉంది. కౌన్సిల్‌లో ప్రతిసభ్యదేశానికి ప్రాతినిధ్యం ఉండి ఒక ఓటు ఉంటున్నది. కౌన్సిల్ సమావేశాలు సభ్యదేశాలలో ఎక్కడైనా జరుగవచ్చును. సభ్యదేశాల మధ్యగాని, సభ్యదేశాలు ఇతర దేశాల మధ్యగాని ఎదురయ్యే వివాదాల పరిష్కారానికి మధ్య వర్తిత్వం నెరపటం లీగ్ కర్తవ్యమైంది. కౌన్సిల్‌కు ఒక రాజకీయ కమిటీ ఉంది. ఈ కమిటీలో సభ్య దేశాల విదేశాంగ మంత్రులు సభ్యులుగా ఉంటారు. కౌన్సిల్‌తో 22 ప్రత్యేకమైన ఏజెన్సీలు ఉన్నాయి. లీగ్ కౌన్సిల్‌కు ఒక శాశ్వత సచివాలయం ఉంది. అది Secretary - General ఆధ్వర్యంలో పనిచేస్తుంది. కార్యదర్శి అయిదు సంవత్సరాల కాలపరిమితికి కౌన్సిల్ ఎన్నుకొంటుంది. 1965 లో Arab Common Market ఏర్పాటు అయింది. దీని ఒప్పందంపై ఇరాఖ్, జోర్డాన్, సిరియా, ఈజిప్టులు సంతకం చేశాయి. ఈ మార్కెట్ వ్యవస్థలో లీగ్ సభ్యదేశాలన్నిటి ప్రవేశానికి వీలు కల్పించారు. అరబ్ దేశాల ఆర్థిక ప్రయోజనాలను సంరక్షించుటకొరకు, సభ్యదేశాల మధ్య వర్తక వ్యాపారాలకు గల అడ్డంకులను తొలగించి, లావాదేవీలను సులభతరం చేయటం Common Market ప్రధాన లక్ష్యం.

BRAOU

## 17.13 ASSOCIATION OF SOUTH EAST ASIAN NATIONS (ASEAN)

ఈ సంఘం ఒక ప్రాంతీయ వ్యవస్థ. దీనిని ఇండోనీసియా, మలేసియా, ఫిలిప్పీన్స్, సింగపూర్, థాయిలాండ్, దేశాలు బాంగ్‌కాక్ ప్రకటనం ద్వారా రూపొందించాయి. ఈ ప్రకటనంపై 1987 లో సభ్యదేశాల విదేశాంగ మంత్రులు సంతకాలు చేశారు. Brunei 1984 సభ్యత్వం స్వీకరించగా, లావోస్, పాపువా, న్యూగినీ, వియత్నాంలకు పరిశీలక సభ్యుల స్థానం కల్పించటం జరిగింది. భారతదేశం కూడా సభ్యత్వం స్వీకరించే ఆలోచనలో ఉంది. దీని లక్ష్యాలు: (1) సభ్యదేశాల మధ్య ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, రంగాలలో అభివృద్ధిని త్వరిత గతిన పెంపొందించటం, (2) ఉమ్మడి ప్రయోజనాలను సాధించుటకు పరస్పర సహాయ సహకారాలందించుకోవటం (3) ఆగ్నేయాసియా ప్రాంతంలో స్థిరత్వాన్ని సంరక్షించటం (4) ఇదే లక్ష్యాలతో ఉన్న అంతర్జాతీయ, ప్రాంతీయ సంస్థ

లతో సహకరించటం. సభ్యదేశాల మధ్య వర్తక వాణిజ్యాలను పెంపొందించటంతోపాటు ASEAN, ప్రపంచ రాజ్యాల మధ్య వర్తక వ్యాపారాలకు తగిన వాతావరణాన్ని కల్పించటానికి కూడా కృషి చేస్తుంది. సభ్యదేశాల మధ్య ప్రపంచ దేశాలు సభ్యదేశాల మధ్య సాంస్కృతిక, వైజ్ఞానిక, సాంకేతిక, రవాణా, కమ్యూనికేషన్లు, వైద్య రంగాలలో సహకారాన్ని పెంపొందించటానికి కూడా ASEAN కృషి చేస్తుంది. సభ్యదేశాల ప్రభుత్వ నేతలతో కూడిన Council అత్యున్నత అధికారాలను నిర్వహిస్తుంది. అవసరమైనప్పుడల్లా కౌన్సిల్ సమావేశమై మార్గదర్శక సూత్రాలను రూపొందిస్తుంది. సభ్యదేశాల విదేశాంగ మంత్రుల సమావేశం విధాన నిర్ణయాలను చేస్తుంది. ఇది ప్రతిఏటా ఒక్కొక్క సభ్యదేశంలో సమావేశాలు జరుపుతుంది. దీనినే Annual Ministerial Meeting అని వ్యవహరిస్తుంటారు. ఈ సమావేశంలో సమావేశాలమధ్య కాలంలో వ్యవహరించుటకు ఒకస్థాయి సంఘాన్ని నియమిస్తారు. సమావేశాల మధ్య కాలంలో స్థాయి సంఘం విధాన నిర్ణయాలను చేస్తుంది. స్థాయి సంఘపు నిర్ణయాలను మంత్రుల సమావేశపు ఆమోదానికి ప్రతిపాదిస్తారు. ASEAN ఐదు ఆర్థిక సంఘాలు ఉన్నాయి. ప్రతి సభ్యదేశంలో ASEAN జాతీయ సచివాలయం ఉంది. కేంద్ర కార్యాలయం జకర్తాలో నెలకొల్పారు. సచివాలయం ప్రధాన అధికారిని సెక్రటరీ జనరల్‌గా వ్యవహరిస్తున్నారు. ఇతని పదవికాల పరిమితి మూడు సంవత్సరాలు. ఈ పదవి సభ్యదేశాల మధ్య అక్షర క్రమంలో Rotate అవుతుంటుంది. 1991 అక్టోబర్‌లో ASEAN సభ్యదేశాలన్నీ The Asean Free Trade Areaను ఏర్పరచాయి. రాబోయే 15 సంవత్సరాలకు ఉత్పత్తి అయిన వస్తువులను ఉమ్మడి రెజిమ్‌ను మొదటి దశలో ఏర్పాటు చేశారు.

## 17.14 సార్క్ (SAARC)

BRAOU

1985 బంగ్లాదేశ్ అధ్యక్షుడు జియా ఉర్ రహ్మాన్ చొరవతో SAARC ఆవిర్భవించింది. ఇందులో బంగ్లాదేశ్, భూటాన్, ఇండియా, నేపాల్, పాకిస్థాన్, శ్రీలంక, మాల్దీవులు సభ్యదేశాలు. దీని ప్రధాన కార్యాలయం ఖాట్మండూ నగరంలో నెలకొంది. దక్షిణాశియా దేశాల్లో ఆర్థిక, సామాజిక అభివృద్ధి కోసం, ప్రయత్నిస్తున్న సార్క్ (SAARC) దేశాలు 1985లో మొదటి సారిగా ఢాకాలో సమావేశమయ్యాయి. (ASEAN) ఏర్పడినప్పటి నుండి సార్క్ రూపకల్పనకు ప్రయత్నాలు మొదల య్యాయి. 1979లో అప్పటి బంగ్లాదేశ్ అధ్యక్షుడు జియాఉర్ రహ్మాన్ శ్రీలంక పర్యటనలో సార్క్ రూపకల్పనపై స్పష్టమైన అభిప్రాయాలను వెలిబుచ్చారు. ఆ ప్రకటనకు మొట్ట మొదటగా నేపాల్ స్పందించింది. 1980 మే నెలలో ప్రాంతీయ సహకారం కోసం దక్షిణాశియా దేశాల ప్రభుత్వాధినేతలు సమావేశాన్ని జియా ఉర్‌రహ్మాన్ ఏర్పాటు చేశారు. ఆరంభంలో జియా ప్రకటనను ఇతర దేశాలు అనుమానంతో చూశాయి. ఈ ప్రతిపాదనలో ఆర్థిక సామాజిక విషయాలకన్న రక్షణ విషయాలకు ప్రాధాన్యత ఉండటంతో ఆప్రతిపాదనను మిత్ర దేశాలు మనస్ఫూర్తిగా అమోదించలేదు. అయినప్పటికి ఈ ప్రతిపాదనలు ఈ ప్రాంతంలోని దేశాల దౌత్య రంగంలో కొంత హడావుడి సృష్టించాయి. ప్రతిపాదనలను క్షుణ్ణంగా చర్చించిన తరువాత 1980 నవంబరులో రక్షణ విషయాల ప్రాముఖ్యాన్ని రాజకీయాలతో సంబంధంలేని వివాదాస్పదం కాని అంశాలను తగ్గించి, సామాజిక, ఆర్థిక విషయాలకు ప్రాధాన్యమిస్తూ కార్యాచరణ ప్రణాళికను ఒక దానిని రూపొందించారు. కార్యాచరణ ప్రణాళికలోని ప్రతిపాదనల ఆధారంగా 1981 ఏప్రిల్‌లో కొలంబోలో అధికారిక చర్చలు ప్రారంభమై, తరువాత

జరిగిన చర్చలలో విధి,విధానాలు, సంస్థాగత నిర్మితులు, సహకారం తదితర అంశాల పరిధిని గురించి విస్తృతంగా చర్చించారు. సంస్థలోని సభ్యదేశాలకు వీటో హక్కు ఉండాలనే విషయమైన సభ్యదేశాలు ఏకాభిప్రాయానికి వచ్చాయి. కొలంబో సమావేశాల తరువాత 1983 ఆగస్టులో ఢిల్లీలో సమావేశమైన విదేశాంగ మంత్రులు South Asias Regional Co-operation పేరుతో ప్రాంతీయ సహకారం కోసం ఒక సంస్థ ఏర్పాటును ప్రకటించారు. సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రత, రాజకీయ స్వాతంత్ర్యం, ఇతర దేశాల విషయాలలో జోక్యం కలిగించుకోకుండా ఉండటం విషయాలను ప్రధానాంశాలుగా గుర్తిస్తూ ఢిల్లీలో ఒక సంయుక్త ప్రకటనను విడుదలచేశారు. ఢిల్లీ సమావేశం తరువాత తిరిగి 1985లో ఢాకా లో సమావేశమైంది. చివరకు ఢాకాలో South Asian Association for Regional Cooperation పేరుతో ఒక ఛార్టర్‌ను ఆమోదించారు. ఛార్టర్‌లో ఈ కింది ముఖ్యాంశాలు ఉన్నాయి. (1) ప్రజల జీవనస్థాయిని మెరుగు పరచటం (2) ఆర్థిక, సామాజిక, సాంస్కృతికాభివృద్ధికి ప్రయత్నించటం, (3) కనీస అవసరాలను తీర్చటానికి వీలుగా వనరుల బదిలీ అభివృద్ధి, విస్తరణలు చేయటం తద్వారా స్వయం సమృద్ధిని సాధించటం, (4) ఆర్థిక, సామాజిక, సంస్కృతిక, వైజ్ఞానిక రంగాలలో పరస్పర సహకారం, (5) అంతర్జాతీయ సంస్థలలో ఈ ప్రాంతపు సామాజిక శక్తిని పెంపొందించటం.

ఇంతవరకు సభ్య దేశాలన్నింటిలోను సమావేశాలు జరిగాయి. మొదటి సమావేశం ఢాకాలో 1985 డిశెంబరులో జరిగింది. ఢాకా ప్రకటనంలో సామూహిక స్వయం సమృద్ధికి ప్రాధాన్యమిచ్చారు. సాధారణ సమస్యలను పరిష్కరించుకోవటంలో పరస్పర సహకారం, గౌరవం, సమానహోదాలను గుర్తించాలని సభ్యదేశాలు పిలుపునిచ్చాయి. నవంబరు 1986 లో బెంగుళూరులో జరిగిన రెండవ సమావేశంలో బెంగుళూర్ డిక్లరేషన్, మెమోరాండం ఆఫ్ అండర్ స్టాండింగ్ ప్రకటనలను జారీ చేశారు. ప్రపంచంలో అభద్రతా భావం పెరగటంపై ఆందోళన వ్యక్తం చేస్తూ, ఈ ప్రాంతంలో ఉగ్రవాద కార్యకలాపాలను పూర్తిగా నిర్మూలించటానికి ప్రయత్నించాలని సార్క్ దేశాలు ప్రకటించాయి. నవంబరు 1987 లో ఖాట్మండులోని సమావేశమైన సార్క్ నేతలు ఉగ్రవాదాన్ని అణచివేయటానికి ఒప్పందం కుదుర్చుకోవటంతో పాటు 2.19 లక్షల టన్నుల ఆహార నిల్వలను సౌత్ ఏషియన్ ఫుడ్ సెక్యూరిటీ రిజర్వుగా ఏర్పాటుచేయాలని ప్రకటించారు. డిశెంబరు 1988లో ఇస్లామాబాదులో నాల్గోసారి సమావేశమైన సార్క్ ప్రభుత్వాధినేతలు ఈ శతాబ్దాంతానికి ఈ ప్రాంతంలోని వందకోట్ల మంది ప్రజలకు, గృహవసతి, ప్రాథమిక విద్య, అక్షరాస్యత కల్పించాలని ఆశిస్తూ సార్క్ 2000 ఇంటెగ్రెటెడ్ ప్లానును ప్రకటించారు. 1990 నవంబరులో మాలెలోసార్క్ సమావేశమై మాదక ద్రవ్యాల విషయంలో ఒక ఒప్పందం కుదుర్చుకొన్నాయి. ఈ సమావేశంలోనే 1991 ని సార్క్ ఇయర్ ఆఫ్ షెల్టర్‌గాను, 1992ని పర్యావరణ సంవత్సరంగాను, 1993ని వికలాంగుల సంవత్సరంగాను పరిగణించాలని ప్రకటించారు. ఈ శతాబ్దపు ఆఖరి దశాబ్దాన్ని గరల్ చైల్డ్ డికేడ్‌గా పరిగణించి ఆడపిల్లల అభివృద్ధికి కృషిచేయాలని తీర్మానించారు. 1991లో జరగాల్సిన సార్క్ సమావేశ్ ఒకరోజు ముందు నిరవధికంగా వాయిదా పడినట్లు ప్రకటించారు. ఆసమావేశం మరుసటి నెలలో 21 డిశెంబరున శ్రీలంక కేవలం ఒక రోజు మాత్రమే జరిగింది. 1992 డిశెంబరులో జరగాల్సిన ఏడవ సార్క్ సమావేశం అయోధ్య సంఘటన వల్ల రెండుసార్లు వాయిదాపడి 1993 ఏప్రిల్ లో ఢాకాలో జరిగింది. ఈ సమావేశంలోనే సౌత్ ఏషియన్ ప్రిఫరెన్షియల్ ట్రేడింగ్ ఆరేంజిమెంట్ (Sapta) రూపొందింది. కాని విధానం అమలుకు నిర్దిష్ట కాలపరిమితిని విధించలేదు. 1974 జులై

BRAOU

10-11 తేదీలలో ఢాకాలో జరిగిన సమావేశంలో ఆర్థిక, ప్రణాళికా శాఖల మంత్రులు ఈ ప్రాంతంలో పేదరికం నిర్మూలనకు ఏడు సూత్రాల ప్రణాళికను ఆమోదించారు. రాజకీయ రక్షణ విషయాల్లో ఏకాభిప్రాయం లేకపోయినా ఆర్థిక సామాజిక రంగాలలో పరస్పరం సహరించుకుంటూ దక్షిణాసియా అభివృద్ధికి నిరంతర కృషి చేస్తున్న సార్క్ అభివృద్ధి పథంలో ఒక్కొక్క అడుగు ముందుకు వేస్తున్నది.

సార్క్ ఛార్టర్ సభ్యదేశాలు అధినేతలుకాని ప్రభుత్వాధినేతలుకాని సంవత్సరానికి ఒకసారైనా సమావేశమవ్వాలని సూచిస్తున్నది. ప్రతి ఆరు మాసాలకు మంత్రుల స్థాయి సమావేశం జరుగుతుంది. సార్క్ నియమావళి, సభ్యదేశాల మధ్యగల ద్వైపాక్షిక వివాదాలను తన పరిధిలో చర్చించడాన్ని నిషేధించింది.

## 17.15 ప్రాంతీయుతా భావం : ఐక్యరాజ్యసమితి

ప్రాంతీయ వ్యవస్థలు, ఐక్యరాజ్యసమితితో సంబంధాల విషయంలో చాలా చర్చలు జరిగాయి. ఈ విషయంలో మేధావులు భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేశారు. ప్రాంతీయ తత్వం అంతర్జాతీయ తత్వాన్ని సాధించడానికి మొదటి మెట్టని కొందరు భావించగా, మరికొందరు ఈ రెండు వ్యవస్థలు ఒకదానితో ఒకటి పోటీ పడుతూ సహజీవనం చేయటం దుర్లభమని కొందరు వాదిస్తున్నారు. అంతర్జాతీయ వ్యవస్థ పరిపూర్ణ దశకు చేరాలంటే ప్రాంతీయ వ్యవస్థలు పటిష్టంగా ఉండాలి. అంతర్జాతీయ భావన చాలా ఆలస్యంగా రూపం సంతరించుకొంటుంది. దానికన్నా ముందు ప్రాంతీయ భావన తప్పనిసరియైన మధ్యంతరస్థాయి. దేశస్థాయి, ప్రాంతీయ స్థాయి, చివరకు అంతర్జాతీయ స్థాయికి మానవుడు చేరుకొంటాడు. జాతీయ భావంతో దేశాలు తమ తమ ఉనికిని పటిష్టం చేసుకొంటూ, ప్రాంతీయ భావంతో తమ సహచరుల సహాయంతో ముందడుగు వేస్తూ అంతర్జాతీయ భావంతో విశ్వమానవ సౌభ్రాతృత్వానికి కృషి చేస్తాయి. భిన్న కారణాల మనస్తత్వంతో చాలా పెద్దస్థాయితో ప్రపంచ వ్యవస్థ రాజ్యాల సాధారణమమేకత్వాన్ని సాధించలేదు. ప్రాంతీయ వ్యవస్థలలో ఉమ్మడి సాంస్కృతిక, భౌగోళిక, మత, భాషాపరమైన భావనతో ప్రాంతీయ స్థాయిలో ఐకమత్యం సాధిస్తూ, తరువాత అంతర్జాతీయ స్థాయిలో ఐక్యత సాధించవచ్చును. ప్రాంతీయ వ్యవస్థలు అంతర్జాతీయతకు అడ్డురావు. అంతర్జాతీయ వ్యవస్థ రూపొందటంలో అవి ఒక నమూనాగా పనిచేస్తాయి.

కాని ప్రాంతీయ వ్యవస్థలు భద్రతా ఒప్పందాల కన్నా కొంత మెరుగైనవేకాని దేశాల మధ్య సఖ్యతను పెంచే వ్యవస్థలు కాకపోవటమేగాక సమిష్టి భద్రతా సూత్రానికి ఇవి పూర్తిగా వ్యతిరేకం. పటిష్టమైన అంతర్జాతీయ భావానికి ప్రాంతీయ తత్వం గొడ్డలి పెట్టు లాంటిది. ఇది ప్రపంచ శాంతిని సాధించుటకు చాలా అవరోధం. శాన్‌ఫ్రాన్సిస్కో సమావేశంలో అమెరికా, చైనా, సోవియట్ రష్యాలు ప్రాంతీయ వ్యవస్థలను వ్యతిరేకించాయి. అవి వారు ప్రతిపాదించిన ప్రపంచ వ్యవస్థను బలహీనం చేస్తాయని వాదించాయి. కాని సమితి ఛార్టరులో ఎట్టకేలకు ప్రాంతీయ వ్యవస్థలు అంతర్జాతీయ వ్యవస్థలలో అంతర్భాగంగా గుర్తింపును సంతరించుకొన్నాయి. ప్రాంతీయ స్థాయిలో అవి శాంతి భద్రతలను కాపాడే నిమిత్తం చేపట్టే చర్యలను ఎప్పటికప్పుడు సమితి భద్రతా సంఘానికి తెలియ చేయాల్సిఉంది. ఈ విధంగా ఐక్యరాజ్యసమితి అత్యున్నతస్థాయిన సంరక్షించటం జరిగింది.

BRAOU

ఐక్యరాజ్యసమితి కార్యకలాపాల్లో పరోక్షంగాను, ప్రత్యక్షంగాను ప్రాంతీయ వ్యవస్థలు భాగస్వాములు కావటానికి అవకాశం కల్పించారు.

## 17.16 ప్రాంతీయ వ్యవస్థల ప్రభావం, ప్రాముఖ్యం

ప్రాంతీయ వ్యవస్థల ఆవిర్భావం ఐక్యరాజ్యసమితి ఉనికిని కించపరుస్తున్నదన్న భావం కొందరిలో ఉంది. ఈ వ్యవస్థల ఉనికి అంతర్జాతీయ సంస్థల ఉనికికే ప్రమాదమని కూడా మరికొందరు భావిస్తున్నారు. Carlo, Romulo అనే ఫిలిఫ్ఫీన్స్ మేధావులు రాజ్యాలు తమ తమ రాజకీయ సమస్యలను ఐక్యరాజ్యసమితి వెలుపలగల వ్యవస్థలలో పరిష్కరించుకొనటం ద్వారా సమితి పతనావస్థ దశకు చేరుకొంటున్నదని వారు వ్యాఖ్యానించారు. ప్రాంతీయ వ్యవస్థల చలువవలననే ఐక్యరాజ్యసమితి మనగలుగుతున్నదన్న వాదన కూడా వినిపిస్తున్నది. ఐక్యరాజ్యసమితి చేపట్టే అన్ని కార్యకలాపాలను ప్రాంతీయ వ్యవస్థలు తమ పరిధిలోకి తీసుకోవటమేగాక అప్పుడప్పుడు వాటి కార్యకలాపాలు సమితి కార్యక్రమాలకు ఆటంకంగా ఉంటున్నాయన్న వాదన పై భావనకు అవకాశం కల్పిస్తున్నది. కాని ఈ వాదన అధిక సంఖ్యాక మేధావులను ఆకట్టుకోలేకపోతున్నది. వాస్తవంలో ప్రాంతీయ వ్యవస్థలు ఐక్యరాజ్యసమితి ఉపవ్యవస్థలుగా పనిచేయుటమేగాక దానికి బాసటగా నిలుస్తున్నాయి. ఈ వ్యవస్థల కార్యకలాపాలను పరిశీలించిన అవి చేస్తున్న సేవలు ప్రపంచ శాంతిని పటిష్టం చేస్తున్నాయన్న నిజాన్ని గ్రహించవచ్చును. సమితి, ప్రాంతీయ, వ్యవస్థల మధ్య సత్సంబంధాలున్నాయేగాని ఘర్షణ పూరిత సంబంధాలున్న దాఖాలాలు ఏమీ లేవు.

BRAOU

ఒకే ప్రాంతములో నున్న దేశాలు తమ ఉమ్మడి సమస్యలను పరిష్కరించుకోవడానికి ఒక వేదికను ఏర్పరచుకోవటం సహజం. అందుకే ప్రాంతీయ వ్యవస్థల సభ్యదేశాలు తమ ఉమ్మడి సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించుకోవటంలో చాలామటుకు కృతకృత్యులవుతున్నాయి. దీనితో ఐక్యరాజ్యసమితిపై పనులభారం, ఒత్తిడి తగ్గటమేగాక అంతర్జాతీయ (భౌగోళిక) సమస్యలపై దృష్టి కేంద్రీకరించుటకు ఎక్కువ అవకాశం కలుగుతున్నది.

ప్రాంతీయ సమిష్టి భద్రత ద్వారా అంతర్జాతీయ శాంతి సంరక్షణకు ప్రాంతీయ వ్యవస్థలు ఇతోధికంగా సహాయపడుతున్నాయి. ఈ వ్యవస్థలు సమితి ఛార్టరు ఆధిక్యతను గౌరవించి మనగలిగితే అంతర్జాతీయ శాంతికి అవి తప్పక దోహదం చేస్తాయనటంలో ఎటువంటి సందేహం లేదు. ఆర్థిక సామాజిక సాంస్కృతిక, విద్య, వైద్య, సాంకేతిక, వైజ్ఞాన రంగాలలో ప్రాంతీయ వ్యవస్థలు సాధించిన సహకారం గణనీయమైనదిగా ఉంది. తద్వారా దేశాలలో సంకుచిత జాతీయతా భావాం సన్నగిల్లే అవకాశం ఉంది. ప్రాంతీయ సద్భావన అంతర్జాతీయ సద్భావనకు దారితీస్తుంది. ప్రస్తుతపు అంతర్జాతీయ సమాజానికి ప్రాంతీయ వ్యవస్థలతో పరిపూర్ణత లభిస్తుంది. సైద్ధాంతికమైన అవరోధాలు లేకుండా ప్రాంతీయ వ్యవస్థలు సమితి కన్నా ఎక్కువ సమర్థవంతంగా పని చేస్తున్నాయి. ఐక్యరాజ్యసమితి గౌరవ మర్యాదలకు భంగం వాటిల్ల కుండా, దాని గొప్పతనాన్ని గుర్తించి గౌరవిస్తూ, ప్రాంతీయ వ్యవస్థలు అంతర్జాతీయ రంగంలో గణనీయమైన సేవలు చేస్తున్నాయి.

— ఆచార్య ఎం. రాంచందర్

## 17.17 చదువదగిన పుస్తకాలు

| | |
|---|---|
| Palmer & Perkins | : **International Relations** |
| Richard Falk & Saul Hmendlouitz | : **Regional Politics and World order** |
| Louis J. Cantori & Steveul Speiegel | : **International politics of Regions a comparative approach** |
| Ronardy Layadem | : **Regional and world order** |
| Bruce Ruset | : **International Region and International regions** |

## 17.18 నమూనా పరీక్షా ప్రశ్నలు

**ఈ కింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయుండి.**

1. అంతర్జాతీయ వ్యవహారాల్లో ప్రాంతీయతాభావాన్ని వివరించండి?
2. ప్రాంతీయ వ్యవస్థ అనగా ఏమిటి సోదాహరణంగా వివరింపుము?
3. ప్రాంతీయ వ్యవస్థల ప్రభావాన్ని అంచనావేయుము.

-----

BRAOU

# ఖండం - V : వ్యవస్థీకరణం

దేశాల మధ్య సంబంధాల వృద్ధి సాముదాయిక కృషికి, వ్యవస్థీకరణానికి దారితీసింది. అంతర్జాతీయ వ్యవస్థల ఆవశ్యకత ఏర్పడింది. దౌత్యనీతికి ప్రాధాన్యత లభించింది. దౌత్యకార్యకలాపాల సూత్రాలు రూపొందాయి. వ్యవస్థలు ఏర్పడ్డాయి.

BRAOU

BRAOU

# భాగం-18 : అంతర్జాతీయ వ్యవస్థ

విషయ క్రమం


18.1 లక్ష్యాలు

18.2 పరిచయం

18.3 పరిణామక్రమం

18.4 అంతర్జాతీయ వ్యవస్థ నిర్వచనం

18.5 అంతర్జాతీయ వ్యవస్థల వర్గీకరణం

18.6 అంతర్జాతీయ వ్యవస్థల వృద్ధి క్రమం

18.7.0 అంతర్జాతీయ వ్యవస్థల పాత్రలు

18.7.1 కార్యోపకరణం

18.7.2 కార్యక్షేత్రం

18.7.3 పాత్ర

18.8.0 నానాజాతి సమితి

18.8.1 సభ్యత్వం

18.8.2 నిర్మితి

18.9.0 అంతర్జాతీయ శాంతి పరిరక్షణలో సమితి

18.9.1 అలెండ్ దీవుల వివాదం

18.9.2 విల్నా వివాదం

18.9.3 అల్బేనియా - యూగోస్లావియా వివాదం

18.9.4 గ్రీసు - బల్గేరియా సంక్షోభం

18.9.5 కార్ఫ్యు సమస్య

18.9.6 బొలివియా - పెరాగ్వేవివాదం

18.10 నానాజాతి సమితి రాజకీయేతర కార్యక్రమాలు


BRAOU

18.11 నానాజాతి సమితి పతనానికి కారణాలు

18.12 సమితి ఎందుకు విఫలమైంది

18.13.0 ఐక్యరాజ్యసమితి

18.13.1 ఆరంభ ప్రయత్నాలు

18.13.2 లక్ష్యాలు

18.13.3 సాధారణసభ

18.13.4 భద్రతాసంఘం

18.13.5 ఆర్థిక సాంఘిక మండలి

18.13.6 ధర్మకర్తృత్వసంఘం

18.13.7 అంతర్జాతీయ న్యాయస్థానం

18.13.8 సచివాలయం

18.14 ఐక్యరాజ్యసమితి ప్రత్యేక ఏజెన్సీలు

18.15 ముగింపు

18.16 చదువదగిన పుస్తకాలు

18.17 నమూనా పరీక్షా ప్రశ్నలు

BRAOU

## 18.1 లక్ష్యాలు

ఈ భాగాన్ని చదివాక మీరు,

- అంతర్జాతీయ వ్యవస్థ అంటే ఏమిటి
- అంతర్జాతీయ వ్యవస్థల వృద్ధి క్రమం
- వాటిపాత్ర
- నానాజాతి సమితి
- ఐక్యరాజ్యసమితిలను గురించి బాగా వివరించగలుగుతారు

## 18.2 పరిచయం

ఇరవైవ శతాబ్దంలో అంతర్జాతీయ రంగంలో వచ్చిన పరిణామాలలో అంతర్జాతీయ సంస్థల ఆవిర్భావం ప్రధానమైనదిగా పేర్కొనవచ్చు. ఈ శతాబ్దపు ప్రపంచ సమాజపు సంక్లిష్టతలే అంతర్జాతీయ సంస్థల ఆవిర్భావానికి దోహదం చేశాయి. చరిత్రలో మొట్టమొదటి సారిగా ప్రపంచ వ్యాప్త ప్రాతిపదికగల అంతర్జాతీయ సంస్థలు అంకురించాయన్నది గమనార్హమైన విషయం.

మొదటి ప్రపంచ యుద్ధ పరిసమాప్తి జరిగిన తరువాత పారిస్ శాంతి సమావేశ పర్యవసానంగా అంతర్జాతీయ సంస్థలు రూపు దిద్దుకొన్నాయనటం అంత సబబైన విషయంకాదు. చరిత్రలో ఎల్లప్పుడూ అంతర్జాతీయ వ్యవస్థ అన్నది ఉండేది. చైనా, ఈజిప్టు, భారతదేశాలతో సహా, ప్రపంచంలోని అనేక భాగాలలోని దేశాలమధ్య అంతర్జాతీయ సంబంధాలు నెలకొని ఉన్నాయి. దేశాల మధ్య సంధులు, ఒప్పందాలు, దౌత్య, వాణిజ్య పరమైన సంబంధాలు, యుద్ధం, శాంతికి సంబంధించిన పలురకాలైన సంబంధాలు పాలకులు, పాలితుల మధ్య ఉన్నప్పటికీ, ఆధునిక రీతిలో కొనసాగుతున్న సంబంధాలు 1648 వెస్ట్ ఫాలియా సంధి ద్వారానే రూపొందాయి. అప్పటి నుండే ఆధునిక జాతీయ రాజ్యవ్యవస్థ ఆవిర్భావం ఆరంభమైందని అంటున్నారు. ఈ భావంలో అంతర్జాతీయ వ్యవస్థ రూపొందిన విషయాలు దాని స్వరూపం అధ్యయనం చేద్దాం.

## 18.3 పరిణామక్రమం

సాంస్కృతిక పునరుజ్జీవనం, మత సంస్కరణోద్యమాల పర్యవసానంగా దేశాల మధ్య వ్యాపార వాణిజ్యాలు విస్తరించటంతో అంతర్జాతీయ సంబంధాలు ప్రాముఖ్యతను సంతరించుకొన్నాయి. ముప్పది సంవత్సరాల యుద్ధానికి చరమగీతం పాడిన వెస్ట్‌ఫాలియా సంధి అంతర్జాతీయ సంబంధాలలో ఒక గొప్ప మైలురాయి. దానికి ముందు "సమైక్య క్రైస్తవ యూరోపు" ( United Christian Europe) భావన రాజకీయ చింతనలో ప్రముఖపాత్ర వహించేది. కాని పోప్, పవిత్ర రోమన్ సామ్రాజ్యపు ఆధిపత్యం క్రమంగా క్షీణతకు గురై, భిన్నత్వాలకు నిలయమైన సామ్రాజ్యపు ఆధిపత్యం క్రమంగా క్షీణతకు గురై, భిన్నత్వాలకు నిలయమైన సువిశాల భౌగోళిక ప్రాంతాన్ని యూరోపు ఖండంగా సమైక్య పరచటంలో సమస్యలు ఎదురయ్యాయి. ఇటువంటి పరిస్థితులలో సెయింట్ థామస్ ఆక్వినాస్ సహజ న్యాయసిద్ధాంతం సమైక్యసాధనకు ఒక మార్గాన్ని చూపింది. సహజ న్యాయం భగవత్ ప్రసాదమని, మానవతాతీత చట్టమని, దానికి విధేయులుగా ఉంటూ గ్రేటర్ కామన్ వెల్త్‌లో సభ్యులుగా క్రైస్తవ పాలకులు ప్రజలను పాలించారు. కాని తరువాత సహజ న్యాయసూత్రాలను ప్రశ్నించటమేగాక, చాలా మంది తాత్త్వికులు వాటిని తిరస్కరింపనారంభించారు. దీనికి తోడుగా, 1618 నుండి 1648 వరకు క్రైస్తవ రాకుమారుల మధ్య జరిగిన అంతర్యుద్ధంలో యూరోపు ఖండపు రాజకీయ సమైక్యత సఫలమయ్యే అవకాశం సన్నగిల్లింది. యూరోపు ఖండంలో సార్వభౌమత్వ రాజ్యవ్యవస్థకు పునాదులు వేసిన ఘనత వెస్ట్ ఫాలియా సంధిదే అని చెప్పవచ్చు. ప్రతి దేశం తన నిర్ణీత సరిహద్దుల లోపల హక్కులను కలిగి ఉండటంతో పాటు తన కిష్టమైన ప్రభుత్వాన్ని ఏర్పరచుకొని, సమానత్వ ప్రాతిపదికగా ఇతర దేశాలతో సంబంధాలు నిర్వహించుకొనే అవకాశాన్ని జాతీయ సార్వభౌమత్వ రాజ్యవ్యవస్థ కల్పించింది. 17, 18 శతాబ్దాలలో జరిగిన సామ్రాజ్యవాద, వారసత్వ పోరాటాలలో పొత్తులు, ఒప్పందాలు, శాంతి సంప్రదింపులన్నవి అంతర్జాతీయ సంబంధాలలో సర్వసాధారణమైనవిగా రూపం సంతరించుకొన్నాయి. ఆధునిక అంతర్జాతీయ సంబంధాలలో అతిముఖ్యమైన అంశంగా పరిగణన పొందిన సమావేశదౌత్యం (Conference Diplomacy) బాగా అభివృద్ధి చెందిన దనవచ్చు. చివరకి 1815 సంవత్సరపు వియన్నా సమావేశంగా పరిణితి చెంది, నెపోలియన్ తదనంతర యూరోపు ఖండం ఎదుర్కొన్న సమస్యలపట్ల తన దృష్టిని సారించింది. ఒక శతాబ్దకాలం యూరోపు ఖండ రాజకీయ జీవితాన్ని, అంతర్జాతీయ సంబంధాలకు వియన్నా సమావేశం పునాదులను సమకూర్చింది.

వియన్నా కాంగ్రెసు దౌత్య సంబంధమైన నియమాలను క్రోఢీకరించుటం ద్వారా యూరోపియన్ దేశాల మధ్య శాంతి పూర్వక సంబంధాలు నెలకొనడానికి అవసరమైన సర్వాంగీకార వాదనలను రూపొందించింది. అంతేగాక, ఈ కాంగ్రెస్ బానిసత్వం లాంటి సమస్యలను పట్టించుకొనడంతోపాటు, భవిష్యత్తులో రాజ్య వ్యవస్థకు ఎటువంటి ప్రమాదం లేకుండా చేసేటందుకుగాను సమానస్తుల కూటమిని రూపొందించింది. ఇటాలియన్ ద్వీపకల్పంలో విప్లవాలు, గ్రీకు స్వాతంత్ర్యం వంటి అనేక సమస్యలను వియన్నా కాంగ్రెసు చర్చించింది. దీనితోపాటు తరచుగా సమావేశాలను ఏర్పాటుచేయాలని కూడా నిర్ణయించటం జరిగింది. పర్యవసానంలో వియన్నాకాంగ్రెసు నుండి పెద్ద రాజ్యాల మధ్య పరస్పర ప్రయోజన సంబంధమైన సమస్యలను చర్చించుకొనేటందుకు కన్సార్ట్ ఆఫ్ యూరోపు (Concert of Europe) వ్యవస్థ అవతరించింది.

యూరోపియన్ సమస్యలను చర్చించేటందుకు తరచుగా సమావేశాలను ఏర్పాటుచేసే విధానం తోపాటు, శాంతి భద్రతల సంబంధమైన సమస్యల పరిష్కారానికి గాను వివిధ దేశాల ప్రభుత్వాలు వ్యవస్థాపరమైన ఏర్పాటుల చేపట్టటంపై దృష్టిని కేంద్రీకరించనారంభించాయి. 1783 లో పారిస్ ఒప్పందం ద్వారా అమెరికాను గుర్తించటమేగాక, 1856 లో పారిస్ సంధిచే ఆటోమన్ సామ్రాజ్యాన్ని కాన్సర్ట్ విధానంలోకి చేర్చుకున్నారు. 1853 లో జపానుకు కాన్సర్ట్‌లో సభ్యత్వం ఇచ్చారు. 1823 లోనే బ్రిటీష్ విదేశాంగ కార్యదర్శి లాటిన్ అమెరికా రాజ్యాలను గుర్తించారు. పర్యవసానంగా యూరోపియన్ రాజ్యవ్యవస్థ అంతర్జాతీయంకాబడింది. యూరోపియన్ రాజ్యవ్యవస్థను, యూరోపుకు ఆవలగల రాజ్యాలకు విస్తరింపచేసే సందర్భంలో, చట్టాల అమలు విషయంలో ప్రముఖ యూరో పియన్ దేశాలు కొన్ని సమస్యలను ఎదుర్కోవాల్సి వచ్చింది. నయాన, భయాన, యూరోపుకు ఆవలగల దేశాలచేత ఈ నిబంధనలను అంగీకరించేటట్లు చేయవలసి వచ్చింది. 1856లో క్రిమియా యుద్ధానంతరం కావించిన "పారిస్ ప్రకటన" అంతర్జాతీయ స్వేచ్ఛా నౌకాయాన నిబంధనలను, నావికాయుద్ధ సమస్యలను, దిగ్బంధం, యుద్ధ సమయాల్లో తాటస్థ్యత నియమాలను ప్రతిపాదించింది. ఈ నిబంధనలను పటిష్టంగా అమలు పరచేటందుకుగను, సంధి పత్రంపై సంతకాలు చేసిన దేశాలతో పాటు ఇతర దేశాలను కూడా ఇందులో చేర్చుకోవలసిన అవసరం ఏర్పడింది.

ఆతదనంతరం 1898, 1907 సంవత్సరాలలో నిరాయుధీకరణను చర్చించటం జరిగింది. ఇందుకు మొదటి, రెండవ హేగ్ సమావేశాలు ఏర్పాటు చేయబడ్డాయి. అంతర్జాతీయ వ్యవస్థల అభివృద్ధికి ఈ సమావేశాలు శక్తివంతమైన బీజాలను వేశాయి. మొదటి హేగ్ సమావేశం మధ్యవర్తి సంఘాలను ఏర్పరచి, వాటి సేవలు నిరంతరం అందుబాటులో ఉండే విధంగా రూపొందించి, అంతర్జాతీయ సమస్యలను మధ్యవర్తిత్వం ద్వారా శాంతియుతంగా పరిష్కరించుకొనుటకు అవసరమైన తీర్మానాన్ని ఆమోదించింది. కాగా దీనికంటే ముందే 1871 లో (అలబామాకేసు) ఆంగ్లో- అమెరికన్ వివాదం సంఘర్షణ ద్వారా కాక మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోబడింది. అంతేగాక 1889లో పాన్ అమెరికన్ సమావేశంలో 17 నార్త్ అమెరికన్, లాటిన్ అమెరికన్ రాజ్యాలు వివాదాల పరిష్కారా నికిగాను ఒక మధ్యవర్తిత్వ సంఘాన్ని ఏర్పాటుచేయుటానికి చేసిన ప్రయత్నం చివరకు తాత్కాలిక సంఘం ఏర్పాటుకు అంగీకరించటంతో ముగిసింది. హేగ్ సమావేశంలో సాధించిన ఫలితాలు అంత ఆశాజనకంగా లేకపోయినప్పటికీ అంతర్జాతీయ శాంతి సహకారాలను పెంపొందించేటందుకుగాను రాజ్యాల

మధ్య సంబంధాలను వ్యవస్థీకరించే ప్రయత్నాలు కొనసాగాయి. ఆఖరికి ఇవన్నీ మొదటి ప్రపంచ యుద్ధానంతరం నానాజాతి సమితి స్థాపనకు దోహదం చేశాయి. 1920లో నానాజాతి సమితిని స్థాపించే వరకు అంతర్జాతీయ రాజకీయ వ్యవస్థలను గురించిన క్రమమైన ప్రయత్నం ఏదీ జరుగలేదు. అందువల్ల చట్టబద్దమైన మూర్తిత్వాన్ని, సమన్వయ విభాగాలను కలిగిన మొట్టమొదటి ప్రపంచవ్యాపిత వ్యవస్థయే నానాజాతి సమితి. నానాజాతి సమితి తన ప్రాథమిక లక్ష్యమైన ప్రపంచ శాంతి స్థాపనా లక్ష్యంలో విఫలమైన ఫలితంగా ప్రారంభమైన రెండవ ప్రపంచ యుద్ధ నేపథ్యంలో ఐక్యరాజ్యరాజ్యసమితి ఏర్పడింది. ద్వితీయ ప్రపంచ యుద్ధానంతర కాలంలో ఐక్యరాజ్యసమితితోపాటు అంతర్జాతీయ సమాజపు ఆశయాల పరిపూర్తికి అనేక అంతర్జాతీయ సంస్థలు రూపొందటం గమనార్హమైన విషయం.

## 18.4 అంతర్జాతీయ వ్యవస్థ నిర్వచనం

సామాజిక, ఆర్థిక, ప్రపంచశాంతి భద్రతలు, తదితర రంగాలలో దేశాల మధ్య సహకారాన్ని పెంపొందించేటందుకుగాను, ప్రాదేశిక సరిహద్దులకు ఆవల ఏర్పడిన లాంచన పరమైన వ్యవస్థాపర యంత్రాంగపు ఏర్పాటును అంతర్జాతీయ వ్యవస్థగానే పేర్కొంటున్నారు. దేశాలు తమ సమస్యలను పరిష్కరించుకొనేటందుకు, వాటి మధ్య కుదిరే అంతర్జాతీయ ఒప్పందాల ఫలితంగా ఏర్పడే శాశ్వత వ్యవస్థనే అంతర్జాతీయ వ్యవస్థ అనవచ్చని సోవియట్ యూనియన్‌కు చెందిన ప్రఖ్యాతన్యాయశాస్త్ర వేత్త టున్‌కిన్ (Tunkin) అన్నారు. ఈ నాడున్న అంతర్జాతీయ వ్యవస్థలు దేశాల మధ్య జరిగిన సంధులు ఒప్పందాల ఫలితంగా ఏర్పడి, కొన్ని ప్రత్యేక హక్కులు బాధ్యతలతోపాటుగా అంతర్జాతీయ మూర్తిత్వాన్ని కలిగిన వ్యవస్థే అంతర్జాతీయ వ్యవస్థఅని ఆయన అన్నారు. ఇయర్ బుక్ ఆఫ్ ఇంటర్నేషనల్ (1976-77) అంతర్జాతీయ వ్యవస్థకు కింద సూచించిన ఎనిమిది ముఖ్యాంశాలు ఉండాలని పేర్కొంది.

BRAOU

1. కనీసం మూడు రాజ్యాలకైనా వర్తించే విధంగా ఉండే నిజమైన అంతర్జాతీయ లక్ష్యాలను కలిగి ఉండాలి.

2. వ్యష్టిగా గాక సమష్టిగా సభ్యత్వం ఉండాలి. సభ్యత్వంకల మూడు రాజ్యాలైనా కనీసం ఉండాలి. వ్యవస్థ కార్యకలాపాలలో సభ్యదేశాలకు చురుకుగా పాల్గొనే అవకాశాలు ఉండాలి. వ్యవస్థవల్ల కలిగే ప్రయోజనాలు అన్ని దేశాలకు లభ్యమయ్యేటట్లుగా ఉండాలి. వ్యవస్థను ఏ ఒక్క దేశం నియంత్రించేటట్లుగా ఉండరాదు.

3. సభ్యత్వ నిర్ణీత కాలపరిమితి, సభ్యుల హక్కులు, పాలనాధికారాలు, పాలక వర్గాన్ని ఎంపిక చేసే హక్కులు వ్యవస్థ నియమావళిలో చేరి ఉండాలి. వ్యవస్థ కార్యకలాపాల నిర్వహణకు ఒక శాశ్వత కేంద్ర కార్యాలయాన్ని స్థాపించాలి.

4. నిర్ణీత కాలపరిమితిలో అధికారంలోగల అధికారులు అందరూ ఒకే జాతీయత లేక రాజ్యానికి చెందిన వారై ఉండకూడదు.

5. కనీసం మూడు దేశాలనుండైనా చాలినంత మొత్తంలో వ్యవస్థ బడ్జెట్‌కు విరాళాలు రావాలి. లాభాలను సభ్యులకు పంపిణీ చేసే విధానం ఉండకూడదు.

6. ఇతర వ్యవస్థతో ఆంగిక సంబంధం కలిగిన దేశాలు, వ్యవస్థ తన అధికారులను తానే ఎన్నుకొనే స్వయం నిర్ణయాధికారం కల్గి ఉండేటట్లు చేయాలి.

7. వర్తమాన కార్యకలాపాలు జరుగుతున్నాయన్న సాక్ష్యం బహిరంగంగా ఉండాలి.

8. అంతర్జాతీయ వ్యవస్థ కాదనడానికి కొన్ని వ్యతిరేకాత్మక విషయాలు ఉన్నాయి. అవి. వైశాల్యం, రాజకీయాలు, భావజాలం, ఆదర్శాలు, కార్యక్షేత్రం, కేంద్ర కార్యాలయ ఉనికి, దానిపేరు ఇత్యాది విషయాలు అప్రస్తుతమైనటువంటివి లేదా సంబంధంలేనటువంటి విషయాలుగా పేర్కొనబడాలి.

## 18.5 అంతర్జాతీయ వ్యవస్థల వర్గీకరణం

అంతర్జాతీయ వ్యవస్థలను ప్రధానంగా రెండు వర్గాలుగా విభజించవచ్చు. అవి అంతర్ ప్రభుత్వ వ్యవస్థలు, అంతర్జాతీయ ప్రభుత్వేతర వ్యవస్థలు. వీటిని సభ్యత్వం, కార్యక్షేత్ర పరిధి, తదితర అంశాల ప్రాతిపదికగా ప్రాంతీయ వ్యవస్థలని, విశ్వవ్యాప్త అంతర్జాతీయ వ్యవస్థలని మరొక వర్గీకరణకూడా చేయవచ్చు. అంతర్జాతీయ వ్యవస్థలనుపైన పేర్కొన్న విధంగా వర్గీకరించటం సాంప్రదాయ సార్వభౌమత్వ రాజ్య వ్యవస్థ ప్రాతిపదికగా చేశారు. సార్వభౌమత్వంగల రాజ్యాలే అంతర్జాతీయ శాసనాల ప్రకారం రాజ్య హోదాను కలిగి ఉంటాయి. చట్టం ప్రకారం రాజ్యాలన్నీ సమానమే. రాజ్యాంగాల ప్రకారం ఆయా రాజ్యాలు, సార్వభౌమత్వ రాజ్యాలు. అంతర్జాతీయ న్యాయం దేశాల పరిధిలోని విషయాలలో జోక్యం చేసుకొనే వీలులేదు. వాస్తవంలో సూత్ర పరంగా అంతర్జాతీయ సంస్థలు సార్వభౌమత్వం కల రాజ్యాలనే సభ్యులుగా కలిగి ఉండాలి. కాని కొన్ని సంస్థలు సార్వభౌమత్వం లేని రాజ్యాలకు కూడా సభ్యత్వం కల్పిస్తున్నాయి. ఇంటర్నేషనల్ టెలికమ్యూనికేషన్స్ యూనియన్స్, యూనివర్సల్ పోస్టల్ యూనియన్, ప్రపంచ వాతావరణ సంస్థలలో ఇలాంటి సభ్యత్వాలు ఉన్నాయి. మరికొన్ని సంస్థలలో వివిధ సమూహాలు, సంస్థలు, వ్యక్తులతో కూడిన ప్రభుత్వేతర ప్రతినిధులకు కూడా సభ్యత్వం ఉంది. అంతర్జాతీయ స్థాయిలో ఈ ప్రభుత్వేతర ప్రతినిధులు వార్తా, రవాణా ప్రసార రంగాలలో ఖండాంతర పరిధిగల కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి. సభ్యత్వం, క్షేత్ర పరిధి ఆధారంగా అంతర్జాతీయ వ్యవస్థలను ప్రాంతీయ, విశ్వవ్యాప్త వ్యవస్థలుగా వర్గీకరించవచ్చు. విశ్వవ్యాప్త వ్యవస్థలు ప్రపంచంలోని సార్వభౌమత్వ రాజ్యాలకు సభ్యత్వం కలుగ చేస్తున్నాయి. ప్రాంతీయ అంతర్జాతీయ వ్యవస్థలు సాంఘిక, సాంస్కృతిక తదితర రంగాలలో సారూప్యత కలిగిన, ప్రత్యేక ప్రాంతానికి చెందిన దేశాలకు మాత్రమే సభ్యత్వం కల్పిస్తున్నాయి. నానాజాతి సమితి, ఐక్యరాజ్యసమితి, దాని అనుబంధ సంస్థలైన అంతర్జాతీయ ద్రవ్యనిధి, ప్రపంచ బ్యాంక్, అంతర్జాతీయ అణుశక్తి ఏజెన్సీ మొదలగునవి విశ్వవ్యాప్త అంతర్జాతీయ సంస్థలు. అవి ఏర్పడటానికి అంతర్ ప్రభుత్వ ఒప్పందాలను చేసుకోవటం కారణం. యూరోపియన్ యూనియన్, ASEAN; OAS, OAU వంటి సంస్థల కార్యకలాపాలు ఒక ప్రత్యేక ప్రాంతానికి మాత్రమే పరిమితమై ఉన్నాయి. వాటిని ప్రాంతీయ అంతర్జాతీయ సంస్థలుగా పేర్కొనవచ్చు.

BRAOU

## 18.6 అంతర్జాతీయ వ్యవస్థల వృద్ధి క్రమం

ఇటీవలి కాలంలో ప్రపంచంలోని చాలా దేశాలు ప్రపంచ శాంతి భద్రతలను పరిరక్షించే వ్యవస్థల అవసరాన్ని గుర్తించటంతో అంతర్జాతీయ వ్యవస్థల వృద్ధి వేగిరమైంది. ఇంతకు పూర్వం దేశాలమధ్య సంబంధాలు చాలా తక్కువ స్థాయిలో ఉండేవి. సాంకేతిక రంగాలలో జరిగిన వృద్ధి, మార్పులు దేశాల మధ్య దూరాన్ని తగ్గించాయి. సాంకేతిక రంగంలో అభివృద్ధి పర్యవసానంగా వార్తా-రవాణా సౌకర్యాలలో సౌలభ్యాలు వృద్ధి చెందాయి. పెద్ద మొత్తంలో ఆర్థిక, వాణిజ్య కార్యకలాపాల నిర్వహణకు అవకాశాలు ఏర్పడ్డాయి. అందువల్ల ప్రజలు, ప్రభుత్వాలు, సమూహాల మధ్య నిరంతర సంబంధాలు ఏర్పడే వీలైంది. ఒకప్పుడు జాతీయ, లేక స్థానిక సమస్యలుగా పరిగణన పొందినవి ప్రస్తుతం అంతర్జాతీయ సమస్యలుగా రూపొందాయి. ఇలాంటి పరిస్థితులలో ఆధునిక ప్రపంచదేశాలు తమ సమిష్టి భవిష్యత్ ప్రయోజనాల కొరకు పరస్పర సహకారం, సరుదు బాటులు, సంధానం, అనునయం, సమన్వయం వంటి విధానాలను చేపట్టటం అనివార్యమైంది. దేశాల మధ్య పెరుగుతున్న సంబంధాల ఫలితంగా అనేక సామాజిక, ఆర్థిక, సాంకేతిక సంస్థలు ప్రభుత్వ, ప్రభుత్వేతర స్థాయిలలో ఏర్పడ్డాయి. రైన్‌నది మీద నౌకాయాన హక్కులను నియంత్రించుటకు ఒక కేంద్రీకృత అంతర్జాతీయ పాలనా యంత్రాంగాన్ని 1804 లో జరిగిన ఆక్ట్రాయి కన్వెన్షన్ ఏర్పాటు చేసింది. అదే విధంగా ఇంటర్నేషనల్ టెలిగ్రాఫ్ యూనియన్, జనరల్ పోస్టల్ యూనియన్ వంటి సంస్థలు ఏర్పడ్డాయి. ఇదే కాలంలో విద్య, ఆర్థిక, శాస్త్ర, మత పరమైన రంగాలలో అనేకమైన ప్రభుత్వేతర అంతర్జాతీయ సంస్థలు రూపం సంతరించుకొన్నాయి. వాటిలో కొన్ని అంతర్జాతీయ సహకారాన్ని అందించేటందుకు ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చాయి. రెడ్‌క్రాస్‌కు సంబంధించిన అంతర్జాతీయ సంఘం నిరాయుధీకరణకు సంబంధించి 1864, 1906, 1929లలో జెనీవా సమావేశాలను ఏర్పాటు చేసింది. మరికొన్ని సందర్భాలలో అంతర్జాతీయ ప్రభుత్వ సంస్థల కంటే ప్రభుత్వేతర సంస్థలే అగ్రగామిగా ఉన్నాయని చెప్పవచ్చు. ఉదాహరణకు అంతర్జాతీయ కార్మిక చట్ట పరిరక్షణ వ్యవస్థ అంతర్జాతీయ కార్మిక సంస్థ ఏర్పాటుకు దారి తీసిందనే విషయం గమనార్హమైనది.

## 18.7.0 అంతర్జాతీయ వ్యవస్థల పాత్రలు

అంతర్జాతీయ వ్యవస్థలు చాలా పరిమితమైన విధులను నిర్వర్తిస్తుంటాయి. స్వయం ప్రతిపత్తిగల సభ్యదేశాలు ఒక దానిని మరొకటి ప్రభావపరచే స్వభావం అంతర్జాతీయ వ్యవహారాల్లో ఉండటమే ఇందుకు ప్రధాన కారణం. దేశాల విధానాలు నిర్ణయాల వ్యవహారాల్లో ఉండటమే ఇందుకు ప్రధాన కారణం. దేశాల విధానాలు నిర్ణయాలు ఆయాదేశాల ప్రవర్తనకు ప్రాతిపదికగా ఉంటాయి. అందువల్ల ఒక విషయాన్ని ఆమోదించటానికి, తిరస్కరించటానికి ఆదేశపు విధానాలు నిర్ణయాలు అడ్డంకులుగా ఉంటాయి. ప్రపంచ ప్రభుత్వంకాని, ప్రపంచ ప్రభుత్వ నియంత్రణగాని లేనందువల్ల అంతర్జాతీయ వ్యవస్థ అర్ధ-అరాచక (Semi- Anarchic) వ్యవస్థగా ఉంటుందన్న విషయం అంతరికీ తెలిసినదే. అంతర్జాతీయ వ్యవస్థల సామర్థ్యాన్ని ఆవ్యవస్థ స్వభావం బాగా ప్రభావితం చేస్తుంది. అంతర్జాతీయ వ్యవస్థలు నిర్వహిస్తున్న పాత్రలను కింది విధంగా అధ్యయనం చేయవచ్చు.

### 18.7.1 కార్యోపకరణం

అంతర్జాతీయ వ్యవస్థలను వాటి సభ్యులు తమ ప్రత్యేక లక్ష్యసాధనాలుగా ఉపయోగించుకుంటారు. సార్వభౌమత్వ దేశాల సభ్యత్వంతో ఏర్పాటైన అంతర్జాతీయ వ్యవస్థల విషయంలో ఇది అక్షర సత్యం. సర్వ సాధారణంగా సభ్యదేశాలు అంతర్జాతీయ వ్యవస్థలను తమ విదేశాంగ విధాన లక్ష్యాలను సాధించుకోవటానికి ఉపయోగించ ప్రయత్నిస్తాయి. ఇందుకు వివిధ దేశాల ప్రయోజనాల సంఘర్షణయే ప్రధాన కారణమనవచ్చు. అప్పటి పరిస్థితిలో యధాతథ స్థితిని పరిరక్షించుకోవటానికి నానాజాతి సమితిలో ప్రముఖ సభ్యదేశాలు ప్రయత్నించాయి. అలాగే విజేత రాజ్యాలు నాటి ప్రపంచ వ్యవస్థను సంరక్షించుకోవటానికి ఐక్యరాజ్యసమితి వ్యవస్థను సాధనంగా వాడుకున్నాయి. సంక్షోభ సమయాల్లో దౌత్య వ్యవహార్తల సమావేశ వేదికగా సమితి ఉపయోగపడింది. ఐక్యరాజ్య సమితి మొదటి ఎనిమిది సంవత్సరాల కాలంలో అది అమెరికా దేశపు దౌత్య ఉపకరణంగా వినియోగించుకొన్నారు. ఐక్యరాజ్య సమితి సాధారణ సభలో లాటిన్ అమెరికా, కామన్‌వెల్త్‌కు చెందిన రాజ్యాలు అధికంగా ఉండటంవల్ల అమెరికాకు అవి నిరంతరం మద్దతు పలికేవి. అంతేగాక భద్రతా సంఘంలో కూడా అమెరికా మెజారిటీ మద్దతు పొందేదిగా ఉండేది. ఈ కాలంలో అమెరికా ఐక్యరాజ్యసమితి తూర్పు యూరోపులో సోవియట్ రష్యా కార్యకలాపాలను నిందించటానికి అరబ్బుల, డచ్చివారి నిరసనకు వ్యతిరేకంగా ఇజ్రాయల్, ఇండొనేసియాలు స్వతంత్ర రాజ్యాలుగా ఆవిర్భవించటంలో ప్రముఖ పాత్రను నిర్వహించింది. అలాగే ఉత్తర కొరియాకు వ్యతిరేకంగా దక్షిణ కొరియాకు మద్దతుగా బహుళ దేశాల సైన్యాలను పంపడంలోను, ఎంతోకాలం ఐక్యరాజ్యసమితిలో కమ్యూనిస్టుల పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనాకు సభ్యత్వాన్ని నిరాకరించే ప్రయత్నాలలోను అమెరికా సమితిని వాడుకున్నది. అయితే అమెరికా భద్రతా సంఘంలో ప్రతిపాదించిన అనేక విషయాలలో సోవియట్ రష్యా "వీటో"ను ఉపయోగించి అడ్డుకున్నందువల్ల అమెరికా కోరికలు సఫలంకాలేకపోయాయి. ఈ శతాబ్దపు అయిదవ దశాబ్దపు మధ్య భాగంలో ఆఫ్రికా, ఆశియా ఖండాలకు చెందిన చాలా దేశాలు ఐక్యరాజ్య సమితి సభ్యత్వాన్ని స్వీకరించాయి. పర్యవసానంలో సమితి స్వరూపం అనూహ్యమైన మార్పులకు గురైంది. క్రొత్తగా సభ్యత్వం పొందిన దేశాలు సోవియట్ రష్యా అనుకూల విధానాన్ని అనుసరించాయనటానికి సమితి సాధారణ సభలోని ఓటింగ్ సరళి ప్రతిబింబిస్తున్నది. 60 దశకం మధ్య దాకా ఐక్యరాజ్య సమితిలో తన ప్రయోజనాలను కాపాడుకోవటానికి ప్రయత్నించిన సోవియట్ రష్యా ఆ తరువాత చురుకైన పాత్రను నిర్వర్తించటం ప్రారంభించింది. మూడో ప్రపంచ దేశాలు కూడా తమ విదేశాంగ విధానాల లక్ష్యసాధనకు ఐక్యరాజ్యసమితిని ఒకసాధనంగా వాడుకున్నాయి.

### 18.7.2 కార్యక్షేత్రం

సభ్యదేశాలు అంతర్జాతీయ వ్యవస్థలను తమలక్ష్యసాధనాల వేదికగా ఉపయోగించుకుంటున్నాయి. సభ్యదేశాలకు వ్యవస్థలు సమావేశస్థలంగా ఉపయోగపడుతున్నాయి. చర్చలకు, అంగీకారాలు, అనంగీకారాలకు అవివేదికలవుతున్నాయి. స్టాన్లీ హాఫ్‌మాన్ (Stanley Hoffman) మాటల్లో ఐక్యరాజ్యసమితి ప్రచ్ఛన్న యుద్ధం, వలసల విమోచనోద్యమాల సందర్భంలో భిన్న వర్గాలు తమ అభిప్రాయాలు వెలిబుచ్చటానికే గాక తమకు అనుకూలంగా దైత్య పరమైన మద్దతు విస్తరణ కోసం వేదికగా ఉపయోగించుకొన్నాయి.



BRAOU

సాంప్రదాయకంగా సభ్యదేశాలకు ద్వైపాక్షిక సమావేశాల స్థలాలలో కంటే మిన్నగా బహిరంగంగా తమ అభిప్రాయాల వెల్లడికి అంతర్జాతీయ వ్యవస్థలు అవకాశాలను కల్పించాయి. 1970 దశకంలో ఐక్యరాజ్యసమితి, దాని ఏజెన్సీలు అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ పునర్నిర్మాణానికి సంబంధించిన అభిప్రాయాలను వెల్లడించుకోవటానికి మూడవ ప్రపంచ దేశాలకు ఉపయోగపడ్డాయి. అమలులో ఉన్న బ్రెట్టన్ ఉడ్స్ విధానం తమకు అనుకూలంగా లేదని అభివృద్ధి చెందుతున్న దేశాలు 1994 లో సమితి సాధారణసభ ఆరవ ప్రత్యేక సమావేశంలో "నూతన అంతర్జాతీయ వ్యవస్థ"ను ఏర్పాటుచేయాలని కోరాయి. 1975 లో జరిగిన ఐక్య రాజ్యసమితి సాధారణసభ ప్రత్యేక సమావేశంలో అభివృద్ధి చెందిన దేశాలు మార్కెటు ఆటుపోట్లు ప్రభావాలనుంచి వర్ధమాన దేశాల ఆర్థిక వ్యవస్థలకు, రక్షణ కల్పించేటందుకుగాను తమ జాతీయ ఆదాయాలలో ఏడు శాతం బదలాయించటానికి అంగీకరించటం తోపాటు, సాంకేతిక సహాయం అందించటానికి కూడా ముందుకు వచ్చాయి. ఆర్థిక వ్యవహారాల్లో తమ వ్యాపార వాణిజ్య కోర్కెలను, IMF, IBRD, GATT వంటి బ్రెట్టన్ ఉడ్స్ వ్యవస్థల పరిధికి ఆవల పటిష్టంగా వ్యక్తీకరించేటందుకు G-77 దేశాలు సమష్టిగా కృషిచేసి UNCTAD ను ఏర్పాటు చేశాయి. అయితే అభివృద్ధి చెందిన దేశాలమధ్య పరస్పర సమన్వయం లోపం వల్ల UNCTAD ఆశించిన ఫలితాలను పొందలేకపోయింది.

## 18.7.3 పాత్ర

స్వతంత్ర నటులుగా పాత్ర నిర్వహించటం అంతర్జాతీయ వ్యవస్థల మూడోపాత్ర. ఇతర దేశాల ప్రభావాలకులోనుగాకుండా స్వతంత్రంగా వ్యవహరించటమన్నమాట. అంతర్జాతీయ వ్యవస్థల స్వతంత్ర వ్యవహార నిర్వహణ అవి ఆమోదించే తీర్మానాలు, సిఫారసులు, ఆజ్ఞల ద్వారా తెలుసుకోవచ్చు. ఇవి అన్ని గాని లేకకొన్ని గాని కొన్ని దేశాల ప్రభుత్వాల విధానాలను మార్చేవిగా ఉంటాయి. సభ్యదేశాలకంటే, విలక్షణమైనటువంటి రీతిలో వ్యవహరించటం ద్వారానే అంతర్జాతీయ వ్యవస్థ ఒక స్వతంత్ర పాత్రగా తన ఉనికిని చాటుకుంటున్నది. అయితే అంతర్జాతీయ వ్యవస్థలన్నీ సభ్యదేశాల మీద ఆధారపడినటువంటివే. కొన్ని అంతర్జాతీయ వ్యవస్థలకు పటిష్టమైన పాలనా యంత్రాంగాలు ఉన్నాయి. వాటి ద్వారా సభ్యదేశాలు ఆశించిన దాని కంటే మిన్నగా వ్యవహరిస్తున్నాయి. అంతర్జాతీయ శాశ్వత న్యాయస్థానం, యూరోపియన్ కోల్ అండ్ స్టీల్ వ్యవస్థలను ఈ సందర్భంగా ఉదహరించవచ్చు. అంతర్జాతీయ న్యాయస్థానం పనితీరులో సభ్యులు ఎలాంటి జాప్యాన్ని ఎదుర్కోవటం లేదు. దాని కార్యకలాపాలకు సభ్య రాజ్యాలజోక్యం లేదు. న్యాయమూర్తులను ఐక్యరాజ్యసమితి నియమిస్తుంది. కాని న్యాయమూర్తులు ఆయాదేశాల ప్రతినిధులుకావు. తమ దేశ ప్రభుత్వాలతో సంబంధం లేకుండా స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకొంటారు. జాతీయ శాసనాల ప్రమేయం లేకుండా అంతర్జాతీయ శాసనాల ప్రాతిపదికగా వివాదాలలో తీర్పులను ఇస్తారు.

1951 లో ట్రీటీ ఆఫ్ పారిస్ ద్వారా యూరోపియన్ కోల్ అండ్ స్టీలు కమ్యూనిటీ వ్యవస్థాపితమైంది. అది సభ్యదేశాలతో ప్రమేయం లేకుండా స్వతంత్రంగా వ్యవహరించే వ్యవస్థ. ఇందులో స్టీల్, కోల్ ఉత్పత్తులకు, వాణిజ్యానికి సంబంధించిన విషయాలు చర్చనీయాంశాలు. అనేక సందర్భాలలో దీని తీర్పులు సభ్యదేశాలకు, వ్యక్తులకు వాణిజ్య సంస్థలకు శిరోధార్యమైనవి.

ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షణ భాద్యత ఛార్టర్ ప్రత్యేకంగా ప్రస్తావించలేదు. తరువాత కాలంలో ఎటువంటి సవరణల ద్వారాగాని ఈ విషయాన్ని చేర్చలేదు. రెండవ ప్రపంచ యుద్ధానంతరం నెలకొన్న ప్రత్యేక పరిస్థితులలో శాంతి పరిరక్షణ బాధ్యత ప్రత్యేకాంశంగా రూపొందింది. రూపొందినప్పటినుంచి సమితి కార్యదర్శి పర్యవేక్షణలో చురుకుగా పనిచేస్తున్నది. 1956-57 లో ఐక్యరాజ్యసమితి అత్యవసర సైనిక దళం ఏర్పడటంతో ప్రధాన కార్యదర్శికి బాగా అధికారాలు సంక్రమించాయి. ఈ అత్యవసర శాంతిసేన స్వరూప స్వభావాలను నిర్ణయించటంలో ప్రధాన కార్యదర్శిదే అంతిమ నిర్ణయాధికారంగా అంగీకరించటమైంది. ఇలాకొనసాగుతుండగా 1967 లో సాధారణ సభకుగాని భద్రతా సంఘానికి గాని తెలియపరచకుండా అప్పటి ప్రధానకార్యదర్శి యూ థాంట్ తన అధికారాలను ఉపసంహరించుకొన్నారు. కాంగో సంక్షోభం కాలంలో కూడా ప్రధాన కార్యదర్శి స్వతంత్రంగా వ్యవహరించారు. ఇదే విధంగా అనేక ప్రభుత్వేతర అంతర్జాతీయ వ్యవస్థలు ప్రపంచ వేదికపై తమ స్వతంత్రపాత్రను నిర్వహిస్తున్నాయి. అంతర్జాతీయ రెడ్‌క్రాస్ కమిటీ యుద్ధ సమయంలో, ప్రభుత్వాలు సహాయం చేయడానికి ముందుకురాని తరుణంలో అనేక యుద్ధ క్షేత్రాలలో సహాయ, సహకార కార్యక్రమాలను చేపట్టింది. కొరియా, లెబనాన్ వంటి అంతర్జాతీయ వివాదాలలో ఇది మధ్యవర్తిత్వ పాత్రను కూడా నిర్వహించింది. అమ్నెస్టీ ఇంటర్నేషనల్ కూడా పరిమిత స్థాయిలో ఖైదీల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వాలపై ఇతోధికమైన వత్తిడిని కలుగచేస్తున్నది. కొన్ని సందర్భాలలో వీటి చర్యలు ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల సంఘం కార్యకలాపాల కంటే కూడా సమర్ధవంతం ఉన్నాయన్న విషయం అందరికీ తెలిసినదే. పైన పేర్కొన అంతర్జాతీయ వ్యవస్థల మూడు రకాలైన విధులు పరస్పర సంబంధం లేనటువంటివి కావు. ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ సంబంధాల విషయంలో పైన పేర్కొన్న పాత్రలన్నింటిని నిర్వహించింది. ఒక్క మాటలో చెప్పాలంటే అంతర్జాతీయ వ్యవస్థలనేవి లేకుండా అంతర్జాతీయ సంబంధాలను ఊహించటం సాధ్యపడదు. కొన్ని ప్రధాన అంతర్జాతీయ వ్యవస్థల పనితనాన్ని గురించి తెలుసుకొందాం.

BRAOU

## 18.8.0 నానాజాతి సమితి

మొదటి ప్రపంచ యుద్ధ పరిసమాప్తిలో ప్రప్రథమంగా ఏర్పాటైన అంతర్జాతీయ వ్యవస్థ నానాజాతి సమితి. శాసన ప్రాతిపదికగా ఒక నూతన అంతర్జాతీయ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కాంక్షించిన వారికి యుద్ధ ప్రభావం కలవరాన్ని కలిగించింది. యుద్ధం జరుగుతుండగా మిత్ర రాజ్యాల మధ్య కొనసాగిన స్నేహం నానాజాతి సమితిని రూపొందించాలన్న కోరికకు ప్రాతిపదిక. యుద్ధ కాలంలో అనేకములైన సమస్యల పరిష్కారం కోసం మిత్ర రాజ్యాలు చాలా కమిటీలను ఏర్పరచాయి. ఈ కమిటీలు తమ బాధ్యతలను విజయవంతంగా నిర్వర్తించటంతో అంతర్జాతీయ సహకారానికి, సమన్వయానికి మార్గం సుకరమైంది. 1919 వర్సైల్స్ సంధి సమావేశంలో ఒక నిర్దిష్ట స్వరూపాన్ని సంపాదించుకోవటానికి చాల ముందునుంచే నానాజాతి సమితి ఏర్పాటు భావన అంకురించింది. యుద్ధ సమయంలో చాలమంది వ్యక్తులు, వ్యవస్థలు, ప్రభుత్వాలు యుద్ధానంతరం రూపొందబోయే అంతర్జాతీయ వ్యవస్థను గురించి ఆలోచించసాగారు. అమెరికా సంయుక్తరాష్ట్రాల అధ్యక్షుడైన ఉడ్రోవిల్సన్ తన "పద్నాలుగు

సూత్రాల" పథకంలో సాధారణ రాజ్యాలను గూర్చి పేర్కొనగా, అతని సలహాదారుడు కల్నల్ హౌస్ దానికి అవసరమైన ప్రణాళికను రూపకల్పన చేశారు. లార్డ్ ఫిల్‌మోర్ నేతృత్వంలోని బ్రిటీష్ అధికారిక ప్రతినిధి వర్గం రాజ్యాల మధ్య వివాదాలను మిత్ర రాజ్యాల సంఘాలకు నివేదించేందుకు ముందుగా వివిధములైన పథకాలను, ప్రణాళికలను రూపొందించాలని పేర్కొంది. అంతర్జాతీయ వివాదాల పరిష్కారానికి గాను ఒక అంతర్జాతీయ ట్రిబ్యునల్‌ను, ఏర్పరచి దాని నిర్ణయాలను అమలు పరచుటకు ఒక అంతర్జాతీయ శాశ్వత సైన్యాన్ని, శాశ్వత సిబ్బందిని ఏర్పరచాలని ఫ్రెంచి పథకం సూచించింది. దక్షిణాఫ్రికా నాయకుడు జాన్ స్మట్స్ అంతర్జాతీయ వ్యవహారాలను చర్చించటానికి వివిధ దేశాలతో కూడిన ఒక చిన్న మండలిని ఏర్పరచాలని సూచించారు. వర్సైల్స్ శాంతి సమావేశంలో నానాజాతి సమితిని ఏర్పాటు చేసే ప్రత్యేక సంఘ సమావేశానికి అమెరికా అధ్యక్షుడు ఉడ్రోవిల్సన్ అధ్యక్షత వహించారు. ఆ సంఘంలో బ్రిటీష్, ఫ్రాన్సు, దక్షిణాఫ్రికాల ప్రతిపాదనలను చర్చించారు. ఈ ప్రతిపాదనలన్నీ గత వంద సంవత్సరాలలో రూపొందించిన కాంగ్రెస్, కన్సార్ట్ విధానాలను పోలి ఉన్నాయని రాజనీతిజ్ఞులు భావించారు. యుద్ధకాలపు అనుభవాలు కూడా వారి ఆలోచనలను ప్రభావపరచాయి. ఈ ప్రత్యేక సంఘం మొత్తం 16 సార్లు సమావేశమైంది. చివరకు ఫిబ్రవరి, 28 1919లో శాంతి సమావేశపు ప్లీనరీ సమావేశంలో సంఘం సమర్పించిన అంతిమ పథకాన్ని ఆమోదించారు. జనవరి, 10, 1910న నానాజాతి సమితి అవతరించింది. సమితి ప్రణాళిక అగ్రదేశాల నాయకులు అస్పష్ట ఆశయాలను ఆకాంక్షలను, ఆందోళనలను ప్రతిబింబించింది. అంతర్జాతీయ శాంతి సహకారాలను పెంపొందించం నానాజాతి సమితి లక్ష్యమైంది. ఇందుకుగాను దేశాల మధ్య సంబంధాలు బహిరంగంగా, న్యాయసమ్మతంగా, చట్టబద్ధంగా ఉండాలని ఆనాటి నాయకులు ఆశించారు. దేశాల మధ్య ఒప్పందాలు బహిరంగంగా ఉండాలని ప్రతిపాదించిన ఉడ్రోవిల్సన్ పద్నాలుగు సూత్రాల పథకం ఆధారంగా దేశాలు తమ మధ్య జరిగే సంధులు ఒప్పందాలను నానాజాతి సమితిలో నమోదు చేయటానికి అంగీకరించాయి. అలాంటి సంధులు, ఒప్పందాలను నానాజాతి సమితి కార్యాలయం ప్రచురించాలన్న నిబంధనను కూడా అందరూ ఒప్పుకొన్నారు.

BRAOU

## 18.8.1 సభ్యత్వం

నానాజాతి సమితిలో మూడురకాలైన సభ్యత్వం ఉంది. వేర్సైల్స్ శాంతి సంధి ఒప్పందంపై సంతకాలు చేసిన దేశాలు మొదటి రకం. శాంతి ఒప్పందంతో సంబంధం లేకుండా నానాజాతి సమితిలో చేరవలసిందని ఆహ్వానించబడిన దేశాలు రెండవరకం. సమితి ఒప్పందం అమలులోనికి వచ్చిన రెండు నెలలలోపున సభ్యత్వం స్వీకరిస్తారా లేదా ఇవి తెలుపాల్సి ఉంది. ఈ విధంగా ఆహ్వానం పొంది సభ్యత్వం స్వీకరించిన దేశాలు మొత్తం 13. సభ్యత్వం కోసం అప్లయి చేసుకొని, దాని ఆధారంగా సభ్యత్వం పొందిన దేశాలు మూడవ రకం. వర్సైల్స్ శాంతి ఒప్పందంపై సంతకాలు చేసిన దేశాలలో అమెరికా సంయుక్తరాష్ట్రాలు, ఈక్వెడార్ సభ్యత్వాన్ని స్వీకరించలేదు. సౌది అరేబియా, ఏమెన్, ఒమాన్, నేపాల్, మంచుకో దేశాలు సమితి సభ్యత్వం కోసం, ఏనాడూ దరఖాస్తు చేయలేదు. సమితి ప్రణాళిక ప్రకారం ఏదేశమైనా రెండు సంవత్సరాల నోటీసు ఇచ్చి సభ్యత్వాన్ని ఉపసంహరించుకోవచ్చు. లేదా సభ్యత్వంగలదేశాన్ని సమితి సభ్యత్వం నుండి బహిష్కరించవచ్చు.

### 18.8.2 నిర్మితి

నానాజాతి సమితిలోని సభ్యదేశాల ప్రతినిధులతో కూడినది సభ. ప్రతిదేశం ముగ్గురికి మించకుండా ప్రతినిధులను పంపవచ్చు. కాని ప్రతి సభ్యదేశానికి ఒకే ఒక ఓటు ఉంటుంది. నిర్దేశిత సమయంలో సభ సమావేశాలు జరగాలని సమితి ప్రణాళిక పేర్కొన్నది. వాస్తవంలో ప్రతి సంవత్సరం సెప్టెంబరు నెలలో సమావేశాలు జరిగాయి. సభ వివిధ సంఘాల ద్వారా తన కర్తవ్యాలను నిర్వర్తించింది. ఇవి రాజ్యాంగ న్యాయ; సాంకేతిక, నిరాయుధీకరణ, బడ్జెట్, సామాజిక, మానవత, రాజకీయ సంఘాలు. ప్రపంచ శాంతికి సంబంధించిన ఏ అంశాన్నైనా సభ చర్చించవచ్చు. మూడింట రెండు వంతుల మెజారిటీ సభ్యుల ఆమోదంతో సభ కొత్త సభ్యులకు సభ్యత్వం ఇస్తుంది. మండలికి చెందిన అశాశ్వత సభ్యులను సభ ఎన్నుకొంటుంది. అందుకు సంబంధించిన నిబంధనలను రూపొందిస్తుంది. సమితి కార్యదర్శి నియామకాన్ని సభ ఆమోదించాలి. సభ తన సమావేశాల అధ్యక్ష, ఉపాధ్యక్షులను ఎన్నుకొనేది. సాధారణ మెజారిటీతో సభ తన నిబంధనలను అంగీకరిస్తుంది. వివిధ కమిటీలను రూపొందిస్తుంది. ఇవిగాక సభ యుద్ధం, శాంతి సమస్యలను చర్చిస్తుంది. సభ నిర్ణయాలన్నీ ఏకగ్రీవంగా ఉండాలి.

నానాజాతి సమితి మండలిలో మిత్ర రాజ్యాల ప్రతినిధులు, సభ ఎన్నుకొన్న అశాశ్వత సభ్యులు ఉంటారు. శాశ్వత, అశాశ్వత సభ్యుల సంఖ్యను పెంచే అవకాశాన్ని కల్పించారు. అయితే మండలి సభ్యుల సంఖ్యను పెంచే అధికారం సభకే ఉంది. సభకన్నా చాల నిర్దిష్టతతో పటిష్టంగా ఏర్పాటు అయిన సంస్థ మండలి. మండలి సభ్యుల సంఖ్యను పెంచేందుకు ఎల్లప్పుడూ ఒత్తిడులు జరిగాయి. 1922 లో అశాశ్వత సభ్యుల సంఖ్య నాలుగు నుండి ఆరుకు పెంచారు. అది 1926 లో, 1933లో చివరకు 1936 లో 11కు పెరిగింది. అశాశ్వత సభ్యుల పదవికాలానికి, మొదట్లో పరిమితి లేదు. కాని 1926లో సభ్యుల కాలపరిమితిని మూడు సంవత్సరాలు చేయటమైంది. శాశ్వత సభ్యుల సంఖ్యకూడా నిర్దిష్టంగా లేకపోయింది. నల్గురు సభ్యులు 1920 లో ఉండగా 1934-35 నాటికి సభ్యుల సంఖ్య ఆరుకు పెరిగింది. ఆ తరువాత సంఖ్య రెండుకు తగ్గింది. మొదటి నుంచి చివర వరకు బ్రిటన్, ఫ్రాన్సులు రెండే శాశ్వత సభ్యులుగా కొనసాగాయి. సభతోపాటుగా మండలికి విధులు నిర్దేశించారు. ఇవిగాక మండలి నిరాయుధీకరణం, దురాక్రమణం, భౌగోళిక హద్దుల రక్షణ, రాజకీయ స్వేచ్ఛ లాంటి విషయాలలో ఎక్కువ అధికారాలు కలిగి ఉంది. మండలి నిర్ణయాలకు ఏకగ్రీవామోదం కావల్సి ఉంది. వాస్తవంలో ఈ విధానాన్ని కొంతవరకు విస్మరించారు. ఒక సమస్య విషయంలో వాది ప్రతివాదులుగా ఉన్న దేశాలు ఓటింగ్‌లో పాల్గొనే వీలులేదు. సభ్యదేశాల తరపున కార్యనిర్వాహకవర్గంగా పనిచేయాలన్న ఆశయం మండలి రూపకల్పన. సమితి అంగాలలో చాలా ప్రధాన మైనది. మండలి విధులు బహువిధాలు, బహు దృక్కోణాలు గలవి.

సమితి సచివాలయం అధిపతి ప్రధాన కార్యదర్శి. సమితి సభ ఆమోదంతో మండలి ప్రధానకార్యదర్శిని నియమిస్తుంది. బ్రిటన్‌కు చెందిన సర్ ఎరిక్ డ్రుమాండ్ సమితి మొట్టమొదటి ప్రధాన కార్యదర్శి. ఈయన 1920 నుండి 1933 వరకు కార్యదర్శి బాధ్యతలను నిర్వర్తించారు. ఈ కాలంలోనే సమితి సచివాలయం ఒక ప్రత్యేక మైన స్వరూపాన్ని సంతరించుకొంది. ఈయనకు ఇద్దరు ఉపకార్యదర్శులు సహాయ మందించేవారు. సమితి సచివాలయ అధికారులను ప్రధాన కార్యదర్శి ఎంపిక

BRAOU

చేసి నియమించే వారు. వృత్తి నైపుణ్యం, నేర్పులు, ప్రతిభ ఆధారంగా సమితి సచివాలయ ఉద్యోగులను ఎంపిక చేసేవారు. సచివాలయానికి చెందిన ముఖ్య విషయాలన్నింటిని సభ ఆమోదంతోనే వ్యవస్థీకరించారు.

ఇవిగాక నానాజాతి సమితి చాలా ఉపాంగాలను కూడా వ్యవస్థీకరించింది. వీటిలో అధిష్ట ప్రాంతాల సంఘం చాలా ప్రధానమైనది. అంతర్జాతీయ కార్మిక సంస్థ ILO అంతర్జాతీయ శాశ్వత న్యాయస్థానం స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థలను గూడా సమితి ఏర్పరచింది.

మొదటి ప్రపంచ యుద్ధం తరువాత విచ్ఛిన్నమైన జర్మనీ, ఆటోమన్ సామ్రాజ్యాలకు చెందిన వలసల పాలనా బాధ్యతలను నిర్వర్తించేటందుకు నానాజాతి సమితి ఒక అధిష్ట ప్రాంతాల సంఘాన్ని రూపొందించింది. ఈ అధిష్ట ప్రాంతాలను వాటి అభివృద్ధి స్థాయి, భౌగోళిక పరిస్థితిని బట్టి మూడు తరగతులుగా విభజించారు. 'A' వర్గానికి చెందిన ప్రాంతాలను అతిస్వల్ప కాలంలోనే స్వయం పరిపాలనకు యోగ్యమైనవిగా పరిగణించారు. 'B' వర్గానికి చెందిన ప్రాంతాలను ఎక్కువకాలం అధిష్ట రాజ్యాల పర్యవేక్షణలో ఉంచ నిశ్చయించారు. 'C' గ్రూపుకు చెందిన ప్రాంతాలు తక్కువ జనాభా, తక్కువ వైశాల్యంతో ఉన్నందున వాటిని అధిష్ట రాజ్యాల అంతర్భాగాలుగా పాలించటం సబబని నిశ్చయించారు. ప్రతి అధిష్ట రాజ్యం తన పర్యవేక్షణలో గల ప్రాంతంపై ప్రతి సంవత్సరం అధిష్ట ప్రాంతాల సంఘానికి నివేదిక సమర్పించాల్సి ఉంది. ఈ నివేదికలను సంఘం తన సిఫారసులతో సమితికి సమర్పిస్తుంది.

BRAOU

## 18.9.0 అంతర్జాతీయ శాంతి పరిరక్షణలో సమితి

నానాజాతి సమితి వంటి అంతర్జాతీయ వ్యవస్థల విజయం, పతనం, యుద్ధ నివారణ, శాంతి స్థాపన వంటి కార్యక్రమాల ఆధారంగా నిర్ణయించాల్సి ఉంటుంది. ప్రపంచ శాంతి లాంటి ప్రధాన భాద్యతను సమితికి అప్పగించటమే ఇందుకు ప్రధాన కారణం. ఆరంభంలో నానాజాతి సమితి శాంతి పరిరక్షణా శక్తిని చాలా అధికంగా అంచనా వేయడమైంది. మొదటి దశాబ్దకాలంలో సుమారు 30 వివాదాలు సమితి దృష్టికి రాగా వాటిలో చాలా సమస్యలను సంతృప్తి కరంగానే పరిష్కరించింది. ఈ వివాధాలు చాల చిన్నవి. మధ్యతరగతి దేశాలకు సంబంధించినవై యుండటంవల్ల ఆరాజ్యాలు సమితి తీర్పులకు కట్టుబడి ఉండటమే ప్రధాన కారణం. ఈ విషయంలో సమితి తీర్పుకు కట్టుబడి ఉండేటట్లుగా పెద్దరాజ్యాలు చిన్న రాజ్యాలపై ఒత్తిడి కలుగజేశాయి. నానాజాతి సమితి ఈ కింది విషయాలలో వివాదాలను సంతృప్తికరంగా పరిష్కరించింది.

### 18.9.1 అలెండీ దీవుల వివాదం

బాల్టిక్ సముద్ర ప్రాంతంలోగల అలెండీ దీవుల విషయంలో ఫిన్లండ్, స్వీడన్‌లు వివాద పడ్డాయి. ఫిన్లండ్ రష్యా సామ్రాజ్యంలో భాగంగా ఉన్నప్పుడు ఈ దీవులు ఫిన్లండ్ అంతర్భాగంగా ఉండేవి. విమోచనం తరువాత దీవులపై ఫిన్‌లాండ్ ఆధిపత్యం కొనసాగింది. కాని దీవులలోగల ప్రజలు సంస్కృతి, రక్త సంబంధాల రీత్యా స్వీడన్‌కు చెందినవారు. దీవుల ప్రజలు తమను స్వీడన్‌లో కలప

మని చేసిన అభ్యర్థనకు స్వీడన్ మద్దతు పలికింది. బలప్రయోగం ద్వారా దీవుల భవితవ్యం తేల్చాలని స్వీడన్ నిశ్చయించుకొంది. ఈ సందర్భంలో వివాదాన్ని బ్రిటన్ సమితి మండలికి నివేదించింది. ఈ విషయం పై లండన్‌లో మండలి ప్రత్యేక సమావేశం జరిపింది. ఆసమావేశంలో స్వీడన్, ఫిన్లాండ్‌లు పాల్గొన్నాయి. స్వీడన్ ప్రజాభిప్రాయ సేకరణను కోరింది. ద్వీపవాసులు ఫిన్లాండ్ ప్రజలై నందున వారి భవితవ్యం విషయంపై సమితి నిర్ణయించటం తన ఆంతరంగిక విషయాలలో జోక్యమవుతుందని ఫిన్లాండ్ వాదించింది. పర్యవసానంలోని వివాదాన్ని తటస్థ సంఘానికి నివేదించారు. తటస్థ సంఘం ఫిన్లండ్ వాదాన్ని అంగీకరించింది. అయితే దీవులలో గల మైనారిటీ ప్రజలు న్యాయబద్ధమైన స్వేచ్ఛా హక్కును కోరుకోవచ్చునేగాని తాము విడిపోయి వేరే దేశంలో కలుస్తామనటం సమర్థనీయం కాదని తటస్థ సంఘం తీర్పు నిచ్చింది. ఈ తీర్పును మండలి ఆమోదించగా స్వీడన్, ఫిన్లాండ్‌లు రెండూ అంగీకరించాయి.

## 18.9.2 విల్నా వివాదం

విల్నా ఎవ్వరికి చెందాలన్న విషయంలో పోలెండు, లిథూనియాల మధ్య పెద్దవివాదం చెలరేగింది. లిథూనియా పోలెండ్ సమాఖ్యలో స్వతంత్ర ప్రతిపత్తి గల భాగంగా ఉన్నప్పుడు విల్నా నగరం లిథూనియాకు రాజధానిగా ఉండేది. పోలెండ్ విభజనతో, పోలెండ్, లిథూనియాలకు విల్నా నగరంపై అధికారంపోయి. అది రష్యన్ సామ్రాజ్యంలో అంతర్భాగమైంది. జార్ సామ్రాజ్యం విచ్ఛిన్నం కావటంతో సామ్రాజ్యంలోని ఇతర భాగాలవలె లిథూనియా స్వాతంత్ర్యం ప్రకటించుకొని, విల్నాను తన రాజధానిగా ప్రకటించుకొంది. కాని పోలిష్, యూదులు, రష్యన్ ప్రజలతో నిండి ఉన్న విల్నానగరాన్ని మాత్రం ఆక్రమించుకోలేదు. కాని రష్యన్ సేనలు విల్నా నగరం నుండి పోలిష్ సేనల నుండి ఆక్రమించుకొన్నది. రష్యా, లిథూనియాల మధ్య జరిగిన 1920 సంవత్సరపు శాంతి ఒప్పందం లిథూనియా స్వాతంత్ర్యాన్ని గుర్తించింది. విల్నానగరం లిథూనియా దేశపు సరిహద్దులలో ఉండే విధంగా సరిహద్దులను శాంతి ఒప్పందం నిర్ణయించింది. ఈ ఏర్పాటును పోలెండ్ అంగీకరించలేదు. పైగా లిథూనియా తన భూభాగం నుండి పోలెండ్‌పై రష్యాసేనల చర్యలను ప్రోత్సహిస్తున్నదని ఫిర్యాదు చేసింది. పోలెండ్ ప్రభుత్వం లిథూనియానూ యుద్ధ చర్యలకు పాల్పడకుండా నిరోధించమని సమితి మండలిని కోరింది. సమితి ఒక సైనిక సంఘాన్ని పంపింది. విల్నా పరిష్కారాన్ని భవిష్యత్తుకు వదిలివేస్తూ రెండు రాజ్యాల మధ్య సాయుధ సంఘర్షణలు తల ఎత్తకుండా సైనిక సంఘం ఒప్పందాన్ని ఏర్పరచింది. కాని ఒప్పందం జరిగిన కొద్ది నిమిషాలకే పోలెండ్ సైన్యం విల్నాను ఆక్రమించుకొంది. లిథూనియా సమితి మండలి జోక్యాన్ని అర్థించింది. ఆ సమస్యపై జరిపిన చర్చలలో పోలిష్ ప్రతినిధి మండలి చర్చలను నిరాకరించారు. విల్నాలో ప్రజాభిప్రాయ సేకరణకు మండలి తీర్మానించింది. కాని ప్రజాభిప్రాయ సేకరణ ఎన్నటికీ జరుగలేదు. విల్నా పోలెండ్‌లోనే ఉండిపోయింది.

## 18.9.3 అల్బేనియా - యుగోస్లావియా వివాదం

1913 నుండి ఆల్బేనియా స్వతంత్ర దేశంగా మనుగడ సాగిస్తున్నది. కాన్సార్ట్ ఆఫ్ యూరోపులో సభ్యదేశాలైన ఆరుదేశాలు దీని సరిహద్దులను నిర్ణయించాయి. మొదటి ప్రపంచ యుద్ధ కాలంలోను, ఆతరువాత అల్బేనియా, గ్రీసు, ఇటలీ, యుగోస్లోవియాల నుండి సరిహద్దు సమస్యలను ఎదుర్కొన్నది.

అల్బేనియా తీరప్రాంతాన్ని ఇటలీ ఆక్రమించుకోవటానికి ఆశించింది. దక్షిణ ప్రాంతాన్ని గ్రీసు కోరుకొంది. దాదాపు ఆరింట ఒకవంతు భూభాగాన్ని యుగోస్లోవియా సైన్యాలు ఆక్రమించాయి. మిత్ర రాజ్యాలు అల్బేనియా సరిహద్దులను కొత్తగా నిర్ణయించిద్దామనుకొన్నాయి. అల్బేనియా ఇందుకు వ్యతిరేకించింది. 1920 సంవత్సరం మొత్తంలో యుగోస్లోవియా, అల్బేనియా సేనల మధ్య చెదురు మొదరు సంఘటనలు సంభవించాయి. 1913 సరిహద్దులకు లోపలనే అల్బేనియా ప్రాంతంలో యుగోస్లోవియా సేనలను నిలపించింది. అల్బేనియా తన సరిహద్దుల వివాదాన్ని సమితి మండలికి నివేదించింది. విదేశీ సేనల ఆక్రమణ నుండి తన భూభాగాలను విముక్తం చేయమని కోరింది. చివరకు మండలి నియమించిన కమీషను చిన్న చిన్న మినహాయింపులతో 1913 నాటి దాని సరిహద్దులను ధృవీకరించింది. ఈ విధంగా సమితి మండలి ఆల్బేనియా, యుగోస్లోవీయాల మధ్య సంఘర్షణలను నివారించి సరిహద్దుల సమస్యను పరిష్కరించింది.

## 18.9.4 గ్రీసు-బల్గేరియా సంక్షోభం

1925, అక్టోబరు, 23, సమితి కార్యదర్శి ద్వారా బల్గేరియా ప్రభుత్వం తన భూభాగంలోకి గ్రీకు సేనలు దురాక్రమణ జరిపాయని సమితి మండలికి టెలిగ్రాం ద్వారా తెలిపింది. వెంటనే మండలి సమావేశం కావాలని బల్గేరియా కోరింది. మండలి సమావేశం ప్రారంభం అయ్యేదాక సంఘర్షణలు కొనసాగాయి. మండలి మొదట ఇరుపక్షాలను కాల్పులను నిలిపి వేయ వలసిందని, అలా నిలిపేదాకా సమస్యను చర్చించమని తెలిపింది. మండలికోరికను ఇరుపక్షాలు గౌరవించాయి. మండలి సమస్యను చర్చించి ఒక విచారణ సంఘాన్ని నియమించింది. విచారణ సంఘం ఇరుపక్షాలను సంఘర్షణకు భాద్యులుగా పేర్కొంది. నైతిక భాధ్యత మీద గ్రీసు బల్గేరియాకు 45 వేల పౌండ్ల నష్టపరిహారం చెల్లించాలన్నది. ఇరుపక్షాలు తమకు చెందిన తటస్థ అధికారులను సరిహద్దులలో నిలపాలని, స్థానికమైన సంఘటనలను వారే పరిష్కరించాలని తీర్పు చెప్పింది. తీర్పును ఉభయ దేశాలు మన్నించాయి.

BRAOU

## 18.9.5 కార్ఫ్యూ సమస్య

అల్బేనియా గ్రీసు సరిహద్దులను పునర్నిర్ణయించే సంఘంలో ఇటలీకి చెందిన సభ్యుడైన జనరల్ టెల్లినీని గ్రీకు సరిహద్దులలో ఎవరో పొంచి హత్య చేశారు. ఇటలీ ప్రభుత్వాధినేత ముస్సోలినీ క్షమాపణ, నష్టపరిహారం కోరుతూ గ్రీసు ప్రభుత్వానికి అల్టిమేటమ్ జారీ చేశారు. గ్రీసు ప్రభుత్వం ఇటలీ కోరిన వాటిలో చాలా వాటిని అంగీకరించింది. కాని హత్యానేరము నిరూపణకాక ముందే నష్టప రిహారం చెల్లించటానికి నిరాకరించింది. అంతేగాక హత్య నేర పరిశోధనలో ఇటలీ అధికారులుండటాన్ని ఒప్పుకోలేదు. అప్పుడు ముస్సోలినీ గ్రీకు ద్వీపమైన కార్ఫ్యూకు ఒక శక్తివంతమైన నౌకాదళాన్ని పంపి ఆక్రమించుకొన్నాడు. ఇటలీ దురాక్రమణ మండలి ముందుకు వచ్చింది. గ్రీకుల అభ్యర్ధనను పరిశీలించే అధికారం మండలికి గలదా అని ఇటలీ ఆక్షేపించింది. ఈ సమస్య చాలా కాలం కొనసాగింది. ఇటలీ ద్వీపాన్ని వదులుకోలేదు.

## 18.9.6 బొలివియా పెరాగ్వే వివాదం

బొలివియా-పెరాగ్వే సేనల మధ్య ఘర్షణలు ఆరంభమయ్యాయి. వివాదగ్రస్త ప్రాంతాల్లో ఉభయ దేశాలు సైనిక స్థావరాలను నెలకొల్పాయి. పెరాగ్వే సైన్యం బొలివియా అవుట్ పోస్టుపై దురాక్రమణ

జరిపింది. తిర్గి దురాక్రమణకు బొలివియా సైన్యం సన్నద్ధమైంది. ఈనేపథ్యంలో సమితి ప్రధాన కార్యదర్శి వివాదాన్ని మండలికి నివేదించారు. తీవ్ర వాదోపవాదాలు జరిగాక కాని మండలి జోక్యం చేసుకోవడానికి అంగీకరించలేదు. సభ్యదేశాలుగా తాము నిర్వర్తించవలసిన బాధ్యతలను బొలివీయా పెరాగ్వేలకు గుర్తుచేస్తూ మండలి తీర్మానం చేసింది. వివాదం తీవ్రతరమయ్యే చర్యలను తీసుకోవద్దని అంది. ఉభయ దేశాలు సమితి ఒడంబడికకు కట్టుబడి ఉంటామని వాగ్దానం చేశాయి. ఉభయులు పాన్ అమెరికన్ అర్బిట్రేషన్ కాన్ఫరెన్స్ ద్వారా సమస్యను పరిష్కరించుకొన్నాయి.

## 18.10 నానాజాతి సమితి రాజకీయేతర కార్యక్రమాలు

రాజకీయేతర రంగాలలో నానాజాతి సమితి సాధించిన విజయాలు శ్లాఘనీయమైనవి. రాజకీయ మానవతా కారణాల ఆధారంగా అల్పసంఖ్యాక వర్గాల హక్కుల రక్షణ బాధ్యతలను సమితి చేప ట్టింది. మొదటి ప్రపంచ యుద్ధానంతరం ఆస్ట్రో-హంగేరియన్ సామ్రాజ్యపు విచ్ఛిన్నంతో సంస్కృతి సంబంధమైన మైనారిటీల హక్కుల రక్షణ చాలా ప్రాధాన్యతను సంతరించుకొంది. దాదాపు 400 పైగా ఫిర్యాదులను సమితి స్వీకరించి పరిశీలించింది. అనేక ప్రాంతాలలో మైనారిటీల అణచివేతను అంతమొందించింది. తద్వారా హక్కుల పరిరక్షణ సంబంధమైన వివాదాలలో ఎలా జోక్యం చేసుకో వాలనే విషయంలో కొన్ని సత్ సాంప్రదాయాలను నెలకొల్పింది. వార్తా, రవాణా, ప్రసార రంగాలకు సంబంధిచి కొన్ని కొత్త సాంప్రదాయాలను నెలకొల్పింది. అంతర్జాతీయ జలమార్గాల నియంత్రణ, సముద్రాలలో ఆయిల్ కాలుష్యం, పాస్ పోర్టుల జారీ విధానాన్ని సులభతరం చేయటం, ప్రచురణ సౌకర్యాలు తదితర రంగాలలో మండలి బాగా కృషి చేసింది. ఆరోగ్య సంరక్షణ రంగంలో మండలి చర్యలు చాల సంతృప్తికరమైన ఫలితాలను ఇచ్చాయి. కుష్టు, రాబిస్, స్ఫోటకం, క్షయ, మలేరియా, కాన్సర్ వంటి వ్యాధుల నివారించటానికి ప్రభుత్వాలను సన్నద్ధంచేసి, వివిధ దేశాల ప్రజల ఆరోగ్య పరిస్థితులను మెరుగుపరచటానికి సమితి బాగా కృషి చేసింది. పోషకాహార స్థాయిని నిర్ణయించటంలో, శిశుమరణాలను అరికట్టటంలో ఈ వ్యవస్థ కృషి ప్రశంసనీయమైంది. మిలియన్ల కాందిశీకులకు, యుద్ధ ఖైదీలకు పునరావాసం కల్పించటం పట్ల ప్రత్యేక శ్రద్ధను కనబరచింది. జర్మనీ నుండి యూదులు బహిష్కరణకు గురికావటంతో కాందిశీకుల సమస్య మరింత జటిలంగా మారింది. అశ్లీల సాహిత్యాన్ని అరికట్టడం, వ్యభిచారం, బానిసత్వాలను నిషేధించటం, శిశు సంక్షేమం కోసంపాటు పడటం, నల్లమందు రవాణాను అరికట్టటం విషయంలో నానాజాతి సమితి ఎంతో కృషి చేసింది.

BRAOU

## 18.11 నానాజాతి సమితి పతనానికి కారణాలు

చైనా ప్రాంతమైన మంచూరియాను 1931 లో జపాను సేనలు ఆక్రమించటంతో పెద్ద రాజ్యాలు వివాదంలో భాగస్వాములైనప్పుడు, శాంతియుత పష్కారాలలో నానాజాతి సమితి సామర్థ్యానికి అగ్ని పరీక్ష ఎదురైంది. 1931 సెప్టెంబరులో మంచూరియాలో తన రైలు మార్గాల భూముల కౌలు విషయంలో వచ్చిన వివాదంలో తన హక్కుల పరిరక్షించుకొనే నిమిత్తం జపాను మంచూరియాపై సైనిక దాడులు జరిపింది. కాని ముక్డెన్ పట్టణం పతనం కావటంతో మంచూరియాలో జపాను లక్ష్యాలు బహిర్గతమయ్యాయి. మంచూరియాను తన అధీనంలోకి తెచ్చుకోవటం జపాను ఆశయమైంది. ఆర్థిక ఆంక్షలు అమలు పరచటం బ్రిటన్, ఫ్రాన్సులకు ఇష్టంలేక పోవటంతోను సహకరించటానికి

సుముఖత చూపక పోవటంతోను, జపానుపై చర్యల విషయంలో తన మద్దతు ఉండదని అమెరికా వెల్లడించటంతో నానాజాతి సమితి జపానుపై ఎటువంటి చర్యలను చేపట్టలేక పోయింది. విచారణ సంఘాన్ని పంపాలన్న ప్రతిపాదనను జపాను వీటో చేసింది. సమితి ఒడంబడిక ప్రకారం వివాదంలో చిక్కుకున్న దేశానికి ఓటు హక్కు ఉండదన్న అంశాన్ని చైనా లేవదీసింది. మండలి ఎలాంటి చర్యలను చేపట్టలేకపోతే వివాదాన్ని సమితిసభ ముందుకు ప్రతిపాదిస్తానని చైనా బెదరించింది. అగ్రరాజ్యాలకు చెందిన అయిదుగురు సభ్యులుకల లిట్టన్ సంఘాన్ని మంచూరియాకు పంపారు. కమీషన్ మంచూరియాకు చేరుకొనే వరకే, జపాను దానిని పూర్తిగా ఆక్రమించుకొని అక్కడ "మంచుకో" అనే తన కీలుబొమ్మ ప్రభుత్వాన్ని జపాను ఏర్పరచింది. లిట్టన్ కమిషన్ జపాను సైనిక చర్యను తీవ్రంగా ఖండించింది. కాని జపాను మండలి సిఫారసులను మన్నించే విధంగా సమితి ఎలాంటి చర్యను చేపట్టలేదు. దీనితో నానాజాతి సమితి పరువు ప్రతిష్టలు బాగా దెబ్బతిన్నాయి.

ఇథియోపియాను ఇటలీ ఆక్రమించుకోవటంతో సమితి మరొక ప్రతిష్ఠాత్మక వివాదాన్ని ఎదుర్కొంది. ఇరిట్రియా, సోమాలిలాండులలో 1934 నాటికి ఇటలీ తన సైనిక బలాలను సమీకరించసాగింది. 1934 డిశెంబరులో ఇథియోపియాలోని వాల్వాల్ అనేచోట సాయుధ సంఘర్షణ జరిగింది. మధ్యవర్తిత్వానికి నివేదించాల్సిందిగా ఇథియోపియా చక్రవర్తి అభ్యర్థించాడు. కాని ఇటలీ తిరస్కరించింది. పైగా ఇటలీ ఇథియోపియానుండి క్షమాపణలను అపరాధ రుసుములను కోరింది. ఇథియోపియా వివాదాన్ని మండలికి నివేదించింది. అప్పుడు ఇటలీ మధ్యవర్తిత్వాన్ని అంగీకరించింది. జర్మనీలో హిట్లర్ వృద్ధికి భయం చెందిన బ్రిటన్, ఫ్రాన్సులు ఇటలీ నియంత ముస్సోలినీని దువ్వసాగారు. ఇటలీ ఆఫ్రికాలో చేపట్టిన చర్యలలో జోక్యం చేసుకోమన్న భావనను తమ కార్యకలాపాల ద్వారా బ్రిటన్ ఫ్రాన్సులు వ్యక్తం చేశాయి. పర్యవసానంలో మండలి చర్యలు చేపట్టటంలో విపరీతమైన కాలయాపన జరిగింది. 1935 అక్టోబరులో ఇటాలియన్ సైన్యాలు ఇథియోపియాపై దండయాత్ర ప్రారంభించి ఆక్రమించాయి. దురాక్రమణ జరిగిన నాలుగు రోజులలోనే మండలి సమావేశమై ఇటలీ మీద ఆర్థిక, సైనిక ఆంక్షలను విధించింది. ఆర్థిక ఆంక్షలు ప్రభావాన్ని చూపెట్టాయి. ఇతర ఆంక్షలను తిరస్కరించారు. ఆహారం, బొగ్గు, ఉక్కు, ఆయిల్ వస్తువులపై ఆంక్షలు విధించారు. కాని ఇటలీతో దౌత్య సంబంధాలు కొనసాగాయి. బ్రిటీష్ ఫ్రెంచి వర్గాలు ఆంక్షలను పటిష్టంగా అమలు పరచి ఇటలీతో సంఘర్షణదిగగల ప్రమాదానికి దారితీయలేదు. 1936 జులైలో ఇటలీపై ఆంక్షలను తొలగించారు. బ్రిటీష్ వారు సానుకూల ప్రయత్నాలను ప్రారంభించారు. ఇటలీపై చర్యలు చేపట్టటంలో అగ్రరాజ్యాలు వెనుకంజవేయుటంవల్ల సమితి సమర్థవంతంగా తన ఆశయాలను నిర్వర్తించలేక పోయింది. ఇదే విధంగా జర్మనీ, ఇటలీ, రష్యాల జోక్యంతో అంతర్జాతీయం అయిన స్పానిష్ పౌర యుద్ధంలో కూడా నానాజాతి సమితి తన బాధ్యతలను నిర్వర్తించలేకపోయింది. ఆస్ట్రియా, చెకోస్లోవేకియాలలో జర్మనీ జోక్యానికి నానాజాతి సమితి నుండి ఎలాంటి ప్రతిఘటన లేకపోయింది.

## 18.12 నానాజాతి సమితి ఎందుకు విఫలమైంది

నానాజాతి సమితి వైఫల్యానికి చాలాకారణాలను పేర్కొంటున్నారు. నానాజాతి సమితిలో అమెరికా సంయుక్త రాష్ట్రాలు సభ్యత్వం స్వీకరించకపోవటంవల్ల సమిష్టి చర్య తీసుకొనే శక్తి సన్నగిల్లింది. సమితి

BRAOU

ఒడంబడికలో కొన్ని లోపాలు కూడా ఉన్నాయి. సమితి సభ, మండలిలలో ఏకాభిప్రాయం ద్వారా నిర్ణయాలు తీసుకోవాలన్న సూత్రం సమితి అపజయానికి లోపాలలో ప్రధానమైనదిగా పేర్కొనవచ్చు. సభ్యదేశాలు నానాజాతి సమితిలో తమ ఇష్టం వచ్చినప్పుడు చేరడం, ఇష్టంలేకపోయినప్పుడు ఉపసంహరించుకోవటం వంటి వాటివల్ల కూడా సమితి నిర్వీర్యమైంది. సమితికి స్వంతసైన్యం లేదు. ఎల్లప్పుడు సమితి తన సభ్యదేశాల సహాయంపైననే ఆధారపడటం, అందుకు సభ్యదేశాలు చొరవను చూపించకపోవటం అపజయాలకు ప్రాతిపదిక అయింది. తన లక్ష్యసాధనకు అనుకూలంగా వ్యవస్థీకరణ లేకపోవటం వల్ల సమితి విజయం సాధించలేకపోయింది. శాంతి సహకారాలకు వీలులేనటువంటి సూత్రాలపై సమితి నిర్మితమైంది. జాతీయ సార్వభౌమత్వత్వ అధికారపు సూత్రంలో నానాజాతి సమితి లక్ష్యాలు ఇమడలేక పోయాయి. మొదటి ప్రపంచ యుద్ధంలో విజేతలైన యూరోపియన్ అగ్రదేశాలు యథాతథ స్థితిని కొనసాగించుటకు నానాజాతిసమితిని సాధనంగా ఉపయోగించుకొన్నాయి. దీనితో సమితి అపజయం పొందింది. యుద్ధాన్ని సమితి శాసన విరుద్ధంగా ప్రకటించలేదు. సమితి ఒడంబడికను అతిక్రమించకుండానే సభ్యదేశాలు ఆత్మ రక్షణ పేరుతో యుద్ధానికి దిగే అవకాశాలు ఉన్నాయి. ఫ్రాన్సు తన భద్రత గురించి ఆందోళన పడింది. అందుకు అనేక ఒప్పందాలను కుదుర్చుకొంది. ఒక విధంగా నానాజాతి సమితి సామర్థ్యాన్ని ఫ్రాన్సు సరిగ్గా అంచనావేయలేదు. రాజ్యాలు తమ ప్రయోజనాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వసాగాయి. ఒడంబడిక ప్రకారం తమ బాధ్యతలను నిర్వర్తించి, సమిష్టి లక్ష్యాలను సాధించుకోవటానికి బదులుగా సభ్యదేశాలు తమ స్వార్థ ప్రయోజనాలను కాపాడుకోవటానికి ప్రయత్నించటం వల్లనే నానాజాతి సమితి విఫలమైంది. అందువల్ల దీనిని వ్యవస్థ వైఫల్యం కంటే దాని సభ్యరాజ్యాల వైఫల్యమనటమే సబబైన విషయం.

BRAOU

## 18.13.0 ఐక్యరాజ్యసమితి

మొదటి ప్రపంచ యుద్ధానంతర నూతన భావన నానాజాతి సమితి. 1939 లో ప్రపంచ యుద్ధం ప్రారంభంకాగానే మరొక్కసారి ప్రపంచ శాంతి పరిరక్షణ నిమిత్తం కొత్త వ్యవస్థ నెలకొనాలన్న భావానికి మద్దతు లభించసాగింది. ప్రపంచ యుద్ధాన్ని నివారించటంలో నానాజాతి వైఫల్యం కొత్త వ్యవస్థ రూపకల్పనకు పాఠాలను బోధించింది. వీటన్నిటి ఫలితంగా అక్టోబరు 24 1945 లో ఐక్యరాజ్యసమితి రూపొందింది.

### 18.13.1 ఆరంభ ప్రయత్నాలు

అక్షరాజ్యాల కూటమి సైన్యం యావత్తు యూరప్ ఖండాన్ని నాశనం చేస్తాయన్న భయానక పరిస్థితుల్లో, యుద్ధానంతరం చేపట్టాల్సిన ప్రణాళికకు సంబంధించిన చర్చలు అమెరికాలో ఆరంభమయ్యాయి. సుస్థిర ప్రపంచ శాంతి స్థాపన విషయమై, భవిష్యత్తులో రూపొందాల్సిన వ్యవస్థ విషయంలో పథకాలను ప్రణాళికలను అనేక ప్రైవేటు వ్యవస్థలు సూచించాయి. అంతర్జాతీయ న్యాయ శాస్త్రంలో వివిధ దేశాలలో ప్రావీణ్యం గడించిన ఆచార్యులు, న్యాయవాదులు, న్యాయమూర్తులు, ప్రభుత్వాధికారులు ఈ దిశలో ప్రయత్నాలు చేశారు. అమెరికా సంయుక్త రాష్ట్రాల విదేశాంగశాఖ వివిధ మార్గాల ద్వారా వచ్చిన ప్రతిపాదనలను విశ్లేషించి, వాటిలోని చాలా అంశాలకు అధికారిక ప్రణాళిక రూపకల్పన పొందు పరిచింది. 1940 జనవరిలోనే అమెరికా విదేశాంగ శాఖ యుద్ధానంతర

కార్యక్రమాలను చేపట్టినప్పటికీ, రెండవ ప్రపంచ యుద్ధంలో అమెరికా జోక్యం చేసుకొన్న తరువాతనే ప్రపంచ వ్యవస్థ ఆలోచనలు బాగా చురుకుగా ముందుకుసాగాయి. మిత్రరాజ్యాల అధినేతలు కలుసుకున్న చాలా యుద్ధకాలపు సమావేశాలలో యుద్ధానంతరం అంతర్జాతీయ వ్యవస్థ రూపకల్పన విషయంలో పరస్పరం చర్చించుకొన్నారు. ప్రతి శిఖరాగ్ర సమావేశం తరువాత యుద్ధానంతరం లక్ష్యాలను విశదీకరిస్తూ ప్రకటనలు విడుదల చేశారు. ఈ సమావేశాల క్రమంలో 1941 జూన్‌లో ఆమోదించిన ఇంటర్ అలైడ్ (Inter Allied Declaration) ప్రకటనం మొట్టమొదటిది. ఈ ప్రకటనంపై సంతకాలు చేసిన దేశాలు పరస్పర సహకారం ద్వారా యుద్ధ ప్రమాదాన్ని నివారించటంతోపాటు సామాజిక, ఆర్థిక రంగాలలో ప్రజా సంక్షేమం కోసం కృషి చేయ సంకల్పించాయి. రెండు నెలల తరువాత 1941 ఆగస్టులో అట్లాంటిక్ మహా సముద్ర జలాల్లో అమెరికా అధ్యక్షుడు రూజ్‌వెల్ట్, బ్రిటీష్ ప్రధాని చర్చిల్ సమావేశమై ఒక సంయుక్త ప్రకటనం చేశారు. దీనినే "అట్లాంటిక్ ఛార్టర్" అని వ్యవహరిస్తున్నారు. భవిష్యత్తులో ప్రపంచ స్థితిగతులను మెరుగు పరచటమే ఈ ప్రకటనం సారాంశం. 1942 జనవరిలో ఐక్యరాజ్యసమితి ప్రకటనంపై 26 దేశాల ప్రతినిధులు సంతకాలు చేశారు. అట్లాంటిక్ ఛార్టర్‌లోని సూత్రాలకు కట్టుబడి ఉంటూ శాంతి, యుద్ధ సమయాల్లో పరస్పర సహకారాలు అందించుకుంటామని ఈ ప్రకటనలో పేర్కొన్నారు. అక్టోబరు, 30, 1943 న అమెరికా, బ్రిటన్, రష్యాల విదేశాంగ మంత్రులు చైనా రాయబారి మాస్కోలో ఒక ప్రకటన చేశారు. అంతర్జాతీయ వ్యవస్థ ఏర్పాటుకు ప్రయత్నం చేస్తామని, దానిలో సార్వభౌమత్వ రాజ్యాలన్నింటికి సభ్యత్వం ఉంటుందని, అంతర్జాతీయ శాంతి భద్రతకు కృషి చేయటం దాని ప్రధాన లక్ష్యమని ఈ ప్రకటన పేర్కొంది. 1943 నవంబరులో టెహ్రాన్ సమావేశంలో రూజ్‌వెల్ట్, స్టాలిన్ చర్చిలు ఒక సంయుక్త ప్రకటనం విడుదల చేస్తూ, యుద్ధ భీతిని పారద్రోలేటందుకుగాను, నియంతృత్వం, భానిసత్వాలను రూపుమాపేటందుకు, అణచివేతకు అంతం పలికేటందుకుగాను, చిన్న పెద్ద దేశాలు ప్రపంచ వ్యవస్థలో భాగస్వాములు కావటానికి ఆహ్వానిస్తామన్నారు. 1944 మధ్యనాటికి అంతర్జాతీయ వ్యవస్థ ప్రణాళికను రూపొందించే కార్యక్రమం ఊపు అందుకుంది. యుద్ధానంతరం నెలకొనబోయే అంతర్జాతీయ వ్యవస్థ ముసాయిదా ప్రణాళికను తయారుచేసేటందుకు వాషింగ్టన్ దగ్గర డంబార్టన్ ఓక్స్‌లో సోవియట్ రష్యా, చైనా, అమెరికా, బ్రిటన్ ప్రతినిధులు సమావేశమయ్యారు. ప్రణాళికకు తుది మెరుగులు దిద్దేటందుకు అమెరికాలోని శాన్ ఫ్రాన్సిస్కో నగరంలో వివిధ దేశాల ప్రతినిధులు సమావేశమయ్యారు. అంతర్జాతీయ వ్యవస్థ ప్రధాన లక్ష్యాలను బాగా చర్చించారు. వీటి విషయంలో అగ్రరాజ్యాలు తమలో తాము ఒక అంగీకారానికి వచ్చాయి. సాధారణ సభ, భద్రతా సంఘం, సచివాలయం, ఆర్థిక సాంఘిక మండలి, అంతర్జాతీయ న్యాయస్థానం అంతర్జాతీయ వ్యవస్థలో ఉండాలని ప్రతినిధులు పేర్కొన్నారు. డంబార్టన్ ఓక్స్‌లో అంగీకరించిన ముసాయిదాను క్రిమియాలోని యాల్టాలో జరిగిన అగ్రనాయక సమావేశం కూలంకషంగా చర్చించింది. భద్రతా సంఘంలో ఓటింగ్ విధానం గురించి యాల్టా సమావేశంలో కొన్ని నిర్ణయాలు తీసుకొన్నారు. ఈ నిర్ణయం ప్రకారం భద్రతా సంఘంలో అగ్రరాజ్యాల అయిదుగురు శాశ్వత సభ్యులకు భద్రతా సంఘం నిర్ణయాలను వీటో చేసే అధికారం అగ్రరాజ్యాలకు లభించింది. ఆరంభంలో సోవియట్ యూనియన్‌లోని 16 రిపబ్లిక్కులకు సభ్యత్వం ఇవ్వాలన్న ప్రతిపాదనకు బదులుగా రెండు రిపబ్లిక్కులు -- యుక్రెయిన్, బైలో రష్యా -- మాత్రమే ఐక్యరాజ్యసమితి సభ్యత్వం ఇచ్చారు. 1945 ఏప్రియల్, 21న అమెరికాలోని శాన్‌ఫ్రాన్సిస్కో నగరంలో ఐక్యరాజ్యసమితి ప్రారంభ సమావేశం జరిగింది. భద్రతా సమితిలో

BRAOU

అగ్రరాజ్యాలకు మాత్రమే శాశ్వత సభ్యత్వం కల్పించడాన్ని చిన్న రాజ్యాలు వ్యతిరేకించాయి. వీటో అధికారాన్ని మార్చటానికి చిన్న రాజ్యాలు చేసిన ప్రయత్నాలను పెద్ద రాజ్యాలు తిరస్కరించాయి. ఎటువంటి మార్పు చేర్పులు లేకుండా భద్రతా సంఘం స్వరూపాన్ని అంగీకరించాల్సి వచ్చింది. యాల్టా సమావేశంలో పరిశీలనకు రానటువంటి ధర్మకర్తృత్వమండలిని కొత్తగా ఏర్పాటు చేశారు. ఐక్యరాజ్యసమితి ఛార్టర్ (ప్రణాళిక) ననుసరించి భద్రతా సంఘంలోని శాశ్వత సభ్యరాజ్యాలు అంగీకరించిన తరువాత వ్యవస్థ అమలులోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమం అంతా జరిగి అక్టోబరు, 24, 1945 పూర్తి అయి ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ శాంతి పరిరక్షణ వ్యవస్థగా ఆవిర్భవించింది.

## 18.13.2 లక్ష్యాలు

ఐక్యరాజ్యసమితి లక్ష్యాలు సాధారణమైనవిగాను విస్తృతమైనవిగాను ఉన్నాయి. దాని లక్ష్యాల సాధన సభ్యరాజ్యాలు అందించే సహాయ సహకారాలపై ఉంటుందన్న విషయం వేరే చెప్పనక్కరలేదు. ప్రధానమైన లక్ష్యాలు కింది విధంగా ఉన్నాయి.

1. దురాక్రమణలకు వ్యతిరేకంగా సమిష్టి చర్యలను చేపట్టి, దేశాల మధ్య వివాదాలను శాంతి యుతంగా పరిష్కరించటం ద్వారా అంతర్జాతీయ శాంతి భద్రతలను సర్వదా కాపాడటం.

2. అంతర్జాతీయంగా ఆర్థిక, సామాజిక, సహకారాలను పెంపొందించటం,

3. అన్ని దేశాల ప్రజల మానవహక్కులను సంరక్షించటం

4. సమాన హక్కులు, ప్రజల స్వయం నిర్ణయాధికారం ప్రాతిపదికగా దేశాలమధ్య స్నేహ సంబంధాలను పెంపొందించటం,

5. పైన వివరించిన లక్ష్యాల సాధనకుగాను ఐక్యరాజ్యసమితి ఛార్టర్ ఆరు అంగాలను ఏర్పరచింది. అవి: (1) సాధారణసభ (2) భద్రతా సంఘం, (3) ఆర్థిక సాంఘిక మండలి (4) ధర్మకర్తృత్వ సంఘం (5) అంతర్జాతీయ న్యాయస్థానం (6) సచివాలయం.

## 18.13.3 సాధారణసభ

అన్ని సభ్యదేశాల ప్రతినిధులు ఉండే అంగమే సాధారణసభ. దీనిని ఐక్యరాజ్యసమితి చర్చావేదిక యని పిలువవచ్చు. సమితి ఇతర అంగాలపై దీనికి పర్యవేక్షణ సమన్వయ అధికారాలు ఉన్నాయి. సంవత్సరంలో తప్పనిసరిగా ఒకసారి సమావేశమౌతుంది. భద్రతా సంఘం లేక మెజారిటీ సభ్యుల కోరికపై ప్రత్యేక సమావేశాలు జరుపవచ్చు. ప్రతిసభ్యదేశం ఐదుగురికి మించిన ప్రతినిధి వర్గాన్ని పంపవచ్చు కాని ప్రతిదేశానికి ఒక్కటే ఓటు ఉంటుంది. భద్రతా సంఘం చర్చిస్తున్న విషయాలను గాక మరే విషయాన్నైనా తన పరిధిలో గల దానిని సభ చర్చించవచ్చు. సమితి బడ్జెట్‌ను చర్చించి ఆమోదిస్తుంది. సమితి ప్రత్యేక సంస్థల బడ్జెట్‌లను గూడా చర్చించి సిఫారసులు చేస్తుంది. భద్రతా సంఘం తాత్కాలిక సభ్యులను, ఆర్థిక, సాంఘిక సంఘం సభ్యులను ఎన్నుకొంటుంది. భద్రతా సంఘం సిఫారసు మీద సమితి ప్రధాన కార్యదర్శిని, అంతర్జాతీయ న్యాయస్థానం న్యాయమూర్తులను

BRAOU

సమితిలోకి కొత్త సభ్యులను సాధారణ సభ ఎంపికను ఆమోదిస్తుంది. మూడింట రెండు వంతుల మెజారిటీతో సమితి ఛార్టర్‌కు సవరణలను ఆమెదించే అధికారం ఉంది. వివిధ కమిటీల ద్వారా సాధారణసభ కార్యక్రమాలను నిర్వహిస్తుంది. ద్వితీయ ప్రపంచ యుద్ధానంతరం నెలకొన్న ప్రచ్ఛన్న యుద్ధ పరిస్థితులలో ఊహించిన దానికి భిన్నగా సాధారణసభ తన కార్యాచరణ పరిధిని విస్తరించింది. వివాదాల శాంతియుత పరిష్కారంలో సాధారణ సభ చాలా ప్రముఖమైన పాత్రను నిర్వహించింది. ప్రపంచ శాంతి భద్రతల పరిరక్షణ బాధ్యతను ఛార్టర్ భద్రతాసంఘానికి ఇచ్చింది. భద్రతా సంఘంలో అగ్రరాజ్యాలు వీటో అధికారాన్ని తరచు ఉపయోగిస్తుండటంవల్ల, సాధారణసభ తన పరిధిని సరళంగా వ్యాఖ్యానించటం ద్వారాను, "శాంతికోసం సమైక్యత" తీర్మానం ద్వారాను తన పరిధిని బాగా విస్తరించుకొంది. శాంతికోసం సమైక్యత తీర్మానం ద్వారా, అగ్రరాజ్యాల భేదాభిప్రాయాలవల్ల భద్రతా సంఘం స్తంభించినప్పుడు అలాంటి వివాదాలను సాధారణ సభ చర్చించేవీలు కల్పించారు. ఐక్యరాజ్య సమితికి నివేదించిన వివాదాలలో సుమారు 28 శాతం వివాదాలను సాధారణసభయే పరిశీలించటం గమనార్హమైనవిషయం. వివాదాలు అపరిష్కృతంగా ఉండి శాశ్వత సమస్యలు రూపొందుతున్న నేపథ్యంలో సాధారణసభ వాటి పరిష్కారాన్ని చేపట్టుతుంది. కొన్ని సందర్భాలలో ఎరిట్రియా, సోమాలీలాండ్, లిబియా, ఇటాలియన్ వలసల భవిష్యత్తు, ఇత్యాది విషయాలకు సంబంధించిన పరిష్కార బాధ్యతను సాధారణసభ చేపట్టింది. మరికొన్ని సందర్భాలలో భద్రతా సంఘంతో కలసి సమస్యలను పరిష్కరించింది. కొరియా వివాదం సందర్భంలోనే దురాక్రమణదారైన ఉత్తరకొరియాపై పటిష్టమైన చర్య తీసుకొనేటందుకుగాను "శాంతికోసం సమైక్యత" తీర్మానాన్ని సాధారణ సభ ఆమోదించింది. ఈ తీర్మానం సాధారణ సభ పాత్రలో గణనీయమైన మార్పు తెచ్చింది. ఐక్యరాజ్యసమితిలో చాలా పెద్ద సంఖ్యలో ఆశియా, ఆఫ్రికా ఖండాల రాజ్యాలు సభ్యత్వం స్వీకరించటంతో సాధారణసభ స్వరూపం ఎంతగానో మార్పులకు గురైంది. సాధారణసభలో మూడవ ప్రపంచ దేశాలకు మెజారిటీ మద్దతు ఉంది. పర్యవసానంలో ఆర్థికాభివృద్ధి, వలసల విమోచనం వంటి సమస్యలు ప్రత్యేక ప్రాముఖ్యాన్ని సంతరించుకొన్నాయి. ప్రచ్ఛన్న యుద్ధం కాలంలో సాధారణ సభలో ఓటింగ్ సరళి అగ్రరాజ్యాల ఆదరణకు కొలత బద్ధగా పరిగణించేవారు. అందువల్ల ఆర్థిక సహాయం, తదితర పద్ధతుల ద్వారా అగ్రరాజ్యాలు మూడవ ప్రపంచ రాజ్యాలను ఆకట్టుకోవటానికి ప్రయత్నించేవి. మూడవ ప్రపంచ రాజ్యాలు తమ ఆశయాలను, కోరికలను వెలిబుచ్చటానికి సాధారణసభను వేదికగా ఉపయోగించుకొన్నాయి. 1962 లో వాణిజ్య సంబంధమైన విషయాలను చర్చించేటందుకు గాను UNCTAD ను ఏర్పాటు చేయాలని మూడవ ప్రపంచ రాజ్యాలు కోరాయి. ఇందు నిమిత్తం సమితి ఆర్థిక సాంఘిక మండలి ఆమోదించిన తీర్మానం ప్రాతిపదికన, సాధారణసభ అంగీకారంతో UNCTAD రూపొందింది. 1974 -75 సంవత్సరాలలో అభివృద్ధి చెందుతున్న దేశాలు సాధారణసభ ఆరు, ఏడు ప్రత్యేక సమావేశాలలో నూతన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ ఏర్పడాలన్న ఉద్దేశ్యాన్ని ప్రచారం చేసుకొనేటందుకు ఉపయోగించాయి సాధారణసభపాత్ర చాలా పరిమితమైన పరిధి గలది. ఇందులో సర్వసాధారణమైన సమస్యలే చర్చకు వస్తాయి. అంతేగాక సాధారణసభ తన నిర్ణయాలకు సభ్యదేశాలు కట్టుబడి ఉండాలన్న నిబంధన లేకపోవటం గమనార్హమైన విషయం.

BRAOU

### 18.13.4 భద్రతా సంఘం

అగ్రరాజ్యాలు భద్రతా సంఘాన్ని సమితి శాశ్వత అంగంగా భావించాయి. అంతర్జాతీయ శాంతి భద్రతల పరిరక్షణ దాని ప్రధాన బాధ్యత. సంఘం నిర్ణయాలకు అగ్రరాజ్యాల ఏకాభిప్రాయం అవసరం. దురాక్రమణచర్య, శాంతికి భంగకరమయ్యే వివాదాలను భద్రతా సంఘం చర్చిస్తుంది. నిరాయుధీకరణ ప్రతిపాదనలను కూడా సంఘం చర్చిస్తుంది. సైద్ధాంతికంగా భద్రతా సంఘంనిర్ణయాలు సభ్యరాజ్యాలన్నింటికి శిరోధార్యాలు. కాని ఆచరణ ఇందుకు భిన్నంగా ఉంటున్నది. భద్రతా సంఘం సభ్యత్వం చాలా పరిమితం. ఇందులో అమెరికా, రష్యా, చైనా, బ్రిటన్, ఫ్రాన్సులు శాశ్వత సభ్యదేశాలు. వీటితోపాటు మరో ఆరుదేశాలను సాధారణ సభ ఎన్నుకొంటుంది. అశాశ్వత, సభ్యదేశాల కాలపరిమితి రెండేళ్ళు. ఈ సంఘం సాధారణ పరిస్థితులలో నెలలో రెండుమార్లు సమావేశం కావాలి. సంక్షోభాల సమయంలో అవసరమైనన్ని ఎక్కువ సార్లు సంఘం సమావేశమౌతుంది. దీనిలోని ప్రతి సభ్యదేశం ప్రధాన కార్యాలయంలో తన ప్రతినిధిని అందుబాటులో ఉంచుతుంది. ప్రతినెలా దీని అధ్యక్షస్థానంలో అక్షరక్రమంలో సభ్య దేశాల ప్రతినిధులు నిర్వహిస్తారు. సమావేశాల చర్చలలో అధ్యక్షునికి కొంత నిర్ణయాధికారం ఉంటుంది. సమితిలో సభ్యత్వం స్వీకరించగోరే దేశాల దరఖాస్తులను పరిశీలించి సాధారణ సభకు సంఘం సిఫారసు చేస్తుంది. సమితి ప్రధాన కార్యదర్శి నియామకం, అంతర్జాతీయ న్యాయస్థానం న్యాయమూర్తుల ఎంపికలో భద్రతా సంఘం పాల్గొంటుంది. దీని ఓటింగ్ విధానంలో అగ్రరాజ్యాల ఆధిక్యత ప్రస్ఫుటమౌతుంది. అయిదుగురు శాశ్వత సభ్యుల అంగీకారంతో సహా మెజారిటీ సభ్యుల ఆమోదంతో సంఘం నిర్ణయాలను తీసుకొంటుంది. దీని నిర్ణయాలకు అయిదు అగ్రరాజ్యాల అంగీకారం తప్పనిసరియని భావించారు. ఈ అయిదు సభ్యరాజ్యాలు సమైక్య భావన వెల్లడించినంతకాలం ప్రపంచ శాంతి భద్రతలకు భంగం ఉండదని సమితి నిర్మాతలు భావించారు. అయితే యుద్ధానంతరం అమెరికా, సోవియట్ రష్యాల మధ్య నెలకొన్న విభేదాలు, ప్రచ్ఛన్న యుద్ధ తీవ్రతలలో అగ్రరాజ్యాల మధ్య ఏకాభిప్రాయం చాలా సందర్భాలలో వ్యక్తం కాలేదు. ఈ బేధాభిప్రాయాలవల్ల వీటో అధికారం బాగా ఉపయోగించటం జరిగింది.

BRAOU

ఆశించిన విధంగా భద్రతా సంఘం నిర్దేశిత లక్ష్యాలను సాధించలేక పోయింది. సమితి పటిష్టంగా పనిచేయటానికి అగ్రరాజ్యాల ఐక్యత ప్రధాన ప్రాతిపదిక. కాని ప్రచ్ఛన్న యుద్ధం అమెరికా, రష్యాల మధ్య విభేదాలను సృష్టించింది. 1945 నుండి 1955 వరకు ఐక్యరాజ్య సమితిలో కొత్త సభ్యుల ఎంపికలో అమెరికా రష్యాల విభేదాలు ప్రస్ఫుటమయ్యాయి. 1951 దాకా 21 దేశాలు సభ్యత్వం కొరకు అర్థించినా సభ్యత్వం మంజూరు కాలేదు. అమెరికా రష్యాల మద్దతు రాజ్యాల ప్రవేశాన్ని పరస్పరం వ్యతిరేకించాయి. అందువల్ల ఆరంభంలో సభ్యత్వం ఆశించినంతగా పెరగలేదు. 1 955 లో ప్రతిష్టంభన లాంటి చాలా దేశాలు సమితి సభ్యత్వాన్ని పొందాయి. సగం వివాదాలను భద్రతాసంఘం తనంతట తాను చేపట్టగా, మరికొన్నింటిని సాధారణసభతో కలసి చేపట్టింది. 1960 తరువాత ప్రాక్ పశ్చిమ రాజ్యాల మధ్య సంబంధాలు మెరుగుపడటంతో భద్రతా సంఘం కార్యక్రమాలు వేగం పుంజుకున్నాయి. వీటో ఉపయోగం బాగా తగ్గింది. ఓటింగ్ అవసరం లేకుండా చాలా విషయాలలో ఏకాభిప్రాయాలు వెల్లడి అయ్యాయి. ప్రచ్ఛన్న యుద్ధం తెరమరుగవడంతో భద్రతా సంఘం కార్యకలాపాలలో మార్పు ప్రవేశించింది. అందువల్ల అనేక వివాదాల పరిష్కారంలో సమితి విజయం పొందింది. ఆర్థిక ఆంక్షలు విధించటంవల్ల కువైట్‌పై ఇరాక్ దురాక్రమణ నిలచిపోక పోవడంతో భద్రతా సంఘం సైనిక చర్యలు చేపట్టే తీర్మానాన్ని అంగీకరించింది.

## 18.13.5 ఆర్థిక సాంఘిక మండలి

చిన్న రాజ్యాల కోరికపై ఆర్థిక, సాంఘిక రంగాలకు చెందిన కార్యక్రమాలను చేర్చటం ద్వారా సమితి కార్యక్రమాల పరిధి విస్తృతమైంది. ఈ రంగాలలో అనేక ప్రత్యేక సంస్థల కార్యక్రమాలను సమన్వయం పరచే బాధ్యత ఆర్థిక సాంఘిక మండలికి దఖలు పరచారు. మండలి సభ్యులను సాధారణసభ ఎన్నుకొంటుంది. సభ్యదేశాల పదవికాలపరిమితి మూడు సంవత్సరాలు. ప్రతి సంవత్సరం మూడవ వంతు సభ్యదేశాలు పదవి విరమణచేస్తుంటాయి. భద్రతా సంఘపు శాశ్వత సభ్య రాజ్యాలను సభ తప్పక ఎన్నుకొంటున్నది. ఇతర సభ్యులను ప్రాంతాలవారిగా ఎన్నిక చేస్తుంది. సాంఘిక ఆర్థిక కార్యక్రమాల ద్వారా ప్రజ సంక్షేమాన్ని పెంపొందించటం మండలి ప్రధాన లక్ష్యం. దీని కార్యక్రమాలు వివాదాస్పదమైనవికానందువల్ల కార్యక్రమాలకు తగినంత ఆదరణ లభించటంలేదు. సమితి బడ్జెట్ లో నాల్గింట మూడు వంతుల నిధులు మండలి కార్యక్రమాలకు వినియోగించటమవుతున్నది. దీని కార్యక్రమాలను మూడు రకాలుగా వర్గీకరించవచ్చు. అవి (1) చర్చలు, సిఫారసులు, (2) పరిశోధనలు, నివేదికలు, (3) సమన్వయం. దీని కార్యకలాపాలు, మానవహక్కులు, కాందిశీకులు, సాంఘిక, ఆర్థికాభివృద్ధి, సాంస్కృతి, విద్య, వైజ్ఞానిక, వైద్య, వాణిజ్య గృహ నిర్మాణ, కార్మిక రంగాలకు విస్తృతమయ్యాయి. పరిశోధనల రంగంలో జరిపిన కృషి హర్షనీయంగా ఉంది. దీని నివేదికలు అనేక ప్రభుత్వేతర పరిశోధకులకు ప్రాధమికాధారాలుగా ఉపయోగపడుతున్నాయి. తన కార్యకలాపాల నిర్వహణకు మండలి వివిధ సంఘాలను, కమీషన్లను, ఏజెన్సీలను ఏర్పాటు చేసింది. ప్రాంతీయ సంఘాలను కూడా వ్యవస్థీకరించింది. వీటి మధ్య సమన్వయానికి నిరంతరం కృషి చేస్తున్నది.

BRAOU

## 18.13.6 ధర్మకర్తృత్వసంఘం

నానాజాతి సమితి రూపొందించిన అధిష్ట ప్రాంతాల పాలనా పద్ధతి శిధిలాలపైన రూపొందిన అంతర్జాతీయ వ్యవస్థే ధర్మకర్తృత్వ సంఘం. ఈ కింది పేర్కొన మూడు రకాల ప్రాంతాల పాలనను ఈ సంఘం పర్యవేక్షిస్తున్నది. అవి (1) రెండవ ప్రపంచ యుద్ధానంతరం స్వాతంత్ర్యం పొందగా మిగిలిన పూర్వపు అధిష్ట ప్రాంతాలు, (2) శత్రుదేశాల నుండి విడదీసిన భౌగోళిక ప్రాంతాలు (సోమాలియమాను ఇటలీనుండి వేరు చేశారు) (3) వలస రాజ్యాలు స్వచ్ఛందంగా సంఘానికి అప్పగించిన వలస ప్రాంతాలు. సాధారణసభకు లోబడి ధర్మకర్తృత్వ సంఘం తన బాధ్యతలను నిర్వర్తిస్తుంది. 1950 నాటికి ఏడు దేశాలు ధర్మకర్తలుగా పదకొండు ప్రదేశాలకు ధర్మకర్తృత్వం వహించేవి. ఈ సంఘంలో ధర్మకర్తృత్వ పాలనా ప్రాంతాలను పాలించేదేశాలు, భద్రతా సంఘపు శాశ్వత సభ్యులు సభ్యులుగా ఉంటారు. వీరికితోడుగా సాధారణ సభ ఫిర్యాదులను స్వీకరించటంతోపాటుగా ఆప్రాంతాల పరిశీలనకు ప్రత్యేక కమీషనులను కూడా పంపుతుంది. ధర్మకర్తృత్వ ప్రాంతాలను స్వతంత్ర దేశాలుగా మలచటంలో సంఘం ఎంతో ప్రగతిని సాధించింది. మరికొంత కాలానికి ఈ సంఘపు అవసరంలేకుండా పోవచ్చు కూడా.

## 18.13.7 అంతర్జాతీయ న్యాయస్థానం

అంతర్జాతీయ సంబంధాల్లో సహకారాలతోపాటు సంఘర్షణలకు కూడా అవకాశాలున్నాయి. దేశంలో పౌరులమధ్య సంబంధాలను ప్రవర్తనను జాతీయ శాసనాలు నియంత్రించినట్లుగానే, అంతర్జాతీయ రంగా

లలో దేశాల ప్రవర్తనను, వివాదాలను అంతర్జాతీయ న్యాయం నియంత్రిస్తుంది. గత 300 సంవత్సరాలుగా అంతర్జాతీయ న్యాయం వికసిస్తున్నది. 16వ శతాబ్దానికి చెందిన డచ్ న్యాయ శాస్త్రవేత్త హ్యూగోగ్రోటియస్ అంతర్జాతీయ న్యాయశాస్త్ర పితామహుడనవచ్చు. కాని అంతర్జాతీయ శాసనాలు జాతీయ శాసనాలంతటి పటిష్టమైనవికావు. జాతీయ శాసనాలను ఆయాదేశాల ప్రభుత్వాలు నియంత్రిస్తాయి. న్యాయస్థానాలు అమలు పరుస్తాయి. అంతర్జాతీయ న్యాయం సాంప్రదాయక స్వభావం కలది. రాజ్యాల మధ్య ఒప్పందాలపై ఆధారపడి ఉంటుంది. దీని అమలు వెనుక పటిష్టమైన ప్రభుత్వ యంత్రాంగం ఉండదు. అంతర్జాతీయ న్యాయస్థానాలకు నిర్బంధ పరిధి అంటూ ఏదీ ఉండదు. ఏమీ లేనప్పుడు ఏదో ఒక యంత్రాంగం మేలన్నట్లుగా దేశాలు అంతర్జాతీయ న్యాయాన్ని గౌరవిస్తున్నాయి. అంతర్జాతీయ న్యాయస్థానం దేశాల మధ్య ఉత్పన్నమయ్యే వివాదాలను పరిష్కరిస్తుంది. నానాజాతి సమితిలోగల శాశ్వత అంతర్జాతీయ న్యాయస్థానాన్ని ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ న్యాయస్థానం పేరుతో తన ప్రధానాంగంగా రూపొందించింది. ఈ న్యాయస్థానంలో 15 మంది న్యాయమూర్తులుంటారు. వీరి పదవికాలం తొమ్మిది సంవత్సరాలు. మూడవ వంతు మంది న్యాయమూర్తులు ప్రతి మూడు సంవత్సరాలకొకసారి పదవీవిరమణ చేస్తారు. ఏ ఇద్దరు న్యాయమూర్తులు ఒకే దేశానికి చెందినవారై ఉండకూడదు. తిరిగి ఎన్నిక కావటంపై ఎలాంటి పరిమితులు లేవు. న్యాయస్థానం న్యాయమూర్తుల మెజారిటీ అభిప్రాయంతో తీర్పులు చేస్తుంది. న్యాయమూర్తులను సాధారణసభ ఎన్నుకొంటుంది. న్యాయమూర్తులు ఆయాదేశాల ప్రతినిధులు కారు. న్యాయశాస్త్ర ప్రావీణ్యాన్ని బట్టి న్యాయమూర్తులు ఎన్నికవుతుంటారు. వివాదంలో చిక్కుకొన్న దేశాలు విజ్ఞప్తి చేయటంవల్ల న్యాయస్థానానికి వివాదాన్ని పరిష్కరించే అధికారం సిద్ధిస్తుంది. సమితి సభ్యదేశాలన్ని సార్వభౌమత్వ రాజ్యాలైనందున న్యాయస్థానపు పరిధిని అంగీకరించే విషయం ఆయాదేశాల ఇష్టానిష్టాలపై ఆధారపడి ఉంటుంది. చాలా వివాదాలు న్యాయస్థానానికి బయటనే పరిష్కరింపబడటమనేది గమనార్హమైన విషయం.

BRAOU

## 18.13.8 సచివాలయం

ఐక్యరాజ్యసమితి లక్ష్యాల సాధన కొరకు ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో ఒక సచివాలయం వ్యవస్థీకృతమైంది. సమితి ఉద్యోగులు తమ దేశాల విధేయతకు బదులుగా తటస్థులుగా ఉండి నిష్పక్షపాతంగా వ్యవహరిస్తుంటారు. భద్రతా సంఘం సిఫారసుపై సాధారణ సభ ఆమోదంతో ఐదేండ్ల పదవీకాలానికి సమితి ప్రధాన కార్యదర్శి నియమితులవుతారు. భద్రతా సంఘం ప్రమేయం లేకుండా సాధారణసభ ప్రధాన కార్యదర్శి పదవీ కాలాన్ని పొడిగించవచ్చు. ప్రధాన కార్యదర్శి ఐక్యరాజ్యసమితి ముఖ్యపాలనాధికారి. సమితి సిబ్బందిని ఆయనయే నియామకం చేస్తారు. సమితి వివిధ అంగాలకు చెందిన వార్షిక నివేదికలను కార్యదర్శి సాధారణ సభకు నివేదిస్తారు. అంతర్జాతీయ శాంతి భద్రతలకు భంగం వాటిల్లే ఎలాంటి విషయాన్నైనాసరే ప్రధాన కార్యదర్శి భద్రతా సంఘం దృష్టికి తీసుకొని వెళ్ళవచ్చు. ఐక్యరాజ్య సమితి పాత్రలో ప్రవేశించిన మార్పులు ప్రధాన కార్యదర్శి పదవి వ్యవహారశిని ప్రభావ పరచాయి. ప్రధాన కార్యదర్శి నిర్వహించే అధికారాలు ఆపదవిలో ఉన్న వ్యక్తి శక్తి సామర్థ్యాల మీద ఆధారపడిఉన్నాయి. ఉదాహరణకు యూథాంట్, కర్ట్‌వాల్డీంయు పరిపాలనా సంబంధమైన విధులు

నిర్వహించటమే తమ ప్రధాన బాధ్యతలుగా భావించగా, ట్రిగ్వీలీ, డాగ్ హామర్ షెల్డ్‌లు సమితికి కార్యనిర్వహణ పరమైన నాయకత్వాన్ని సమకూర్చటం తమ విధిగా భావించారు. సాధారణసభ, భద్రతా సంఘం ప్రమేయం లేకుండా ప్రధానకార్యదర్శి కొన్ని వివాదాలను పరిష్కరించారు. 1958-59, 1962-64 సంవత్సరాలలో కాంబోడియా, థాయిలాండ్‌ల కోరికపైన సరిహద్దుల వివాదాన్ని పరిష్కరించటంతో సహాయ పడేందుకు తన ప్రత్యేక ప్రతినిధితోపాటుగా కొంతమంది సిబ్బందిని కూడా పంపారు. రెండవ ప్రధాన కార్యదర్శి డాగ్‌హామర్‌షెల్డ్ ఐక్యరాజ్య సమితి శాంతి పరిరక్షణా బాధ్యతల్లో తన అనువులనే కోల్పోయారు. 1967 ప్రధాన కార్యదర్శి సాధారణసభ, భద్రతా సంఘాల అనుమతి లేకుండానే మధ్య ప్రాచ్యం నుండి సమితి అత్యవసర సైనిక దళాలను ఉపసంహరించారు. పాలస్తీనా సమస్య ఆరంభంలో సమితి కార్యదర్శి ట్రిగ్వీలీ విభజన ప్రణాళికను గట్టిగా సమర్థించటమేగాక, దానిని గట్టిగా అమలు పరచాల్సిందని, అవసరమైతే అగ్రరాజ్యాలు సైనిక బలంతో అమలుపరచాలని కోరాడు. కొన్ని సందర్భాలలో తన అస్థిత్వాన్ని ప్రదర్శించుకోవడానికి ప్రయత్నించినందువల్ల ప్రధాన కార్యదర్శి అగ్రరాజ్యాల కోపతాపాలకు గురికావలసి వచ్చింది. కొన్ని సందర్భాలలో కార్యదర్శిని రాజీనామా చేయాలన్న కోరికలు కూడా ప్రదర్శితమయ్యాయి. ఐక్యరాజ్యసమితి కార్యకలాపాల్లో ప్రధాన కార్యదర్శి ప్రాముఖ్య పాత్రను అన్ని దేశాలు గుర్తించాయి. ఇటీవలి కాలంలో కార్యదర్శి వ్యక్తిగత దౌత్యం కొన్ని సత్ఫలితాలను కూడా ఇచ్చింది.

## 18.14 ఐక్యరాజ్యసమితి ప్రత్యేక ఏజెన్సీ...

BRAOU

అంతర్జాతీయ శాంతి భద్రతల పరిరక్షణ ... స్వభావం
రాజకీయమైనది. లక్ష్యసాధనలో అంగాలు
ప్రపంచ దేశాల మధ్య సహకారం వృద్ధి
దని అందరూ భావిస్తున్నారు. ఈ
నలుపుతున్నాయి. అయిదింట నాలుగు
కార్యక్రమాల కొరకు వినియోగమవుతున
సదవగాహనకు సహకారానికి నిర్విరామ
ఆర్థిక సాంఘిక సంఘం సమన్వయం
తమ లక్ష్యసాధనకు తీవ్రంగా పాటు
రూపొందాయి. మరికొన్నింటిని
(WHO) ప్రపంచ ఆహార వ్య
వైజ్ఞానిక సాంస్కృతిక సంస్థ (U
ఏజెన్సీలు చేస్తున్న కృషి అందరి
బాగా ఉంది. వాటి కార్యక
అంగాల వలెనే ఈ ఏజెన్సీ
అధికారం లేదు.

## 18.15 ముగింపు

ప్రపంచ శాంతి పరిరక్షణా లక్ష్యం పర్యవసానమే అంతర్జాతీయ వ్యవస్థల ఆవిర్భావం. సార్వభౌమత్వ అధికారంగల దేశాలు ప్రపంచ శాంతి ఆవశ్యకతను గుర్తించటంవల్లనే వ్యవస్థలు రూపొందుతున్నాయి. సహకారానికి, సదవగాహనకు అంతర్జాతీయ వ్యవస్థలు బాగా కృషి చేస్తున్నాయి. గత 45 సంవత్సరాలుగా భీకర యుద్ధ మేఘాలు ఆవరించినా ఎన్నడూ అవి మారణ యుద్ధాల రూపాన్ని ధరించలేదు. మానవ మారణ హోమానికి అవసరమైన ఆయుధాలు సమకూర్చుకొన్నా పెద్ద యుద్ధాలకు అవి దారితీయలేదు. అక్కడక్కడ స్థానిక యుద్ధాలు జరిగినా అవి ప్రపంచ శాంతికి భంగకరంగా పరిణమించలేదు. మరో యుద్ధం ప్రపంచ మానవాళి మనుగడకే ముప్పుతేగలదన్న నిత్యసత్యం అగ్రరాజ్యాలను, అణురాజ్యాలను యుద్ధ లక్ష్యాల నుండి విముఖులచేస్తున్నది. వివాదాల పరిష్కారానికి అంతర్జాతీయ వ్యవస్థలు తమ వంతుకృషి చేయటం హర్షించదగిన విషయం.

— జె. లక్ష్మీనర్సింహారావు

## 18.16 చదువదగిన పుస్తకాలు

Han J. Morganthau : **Politics Among Nations**

Quincy : **The Study of International Relations**

BRAOU

## 18.17 నమూనా పరీక్షా ప్రశ్నలు

**I. కింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయండి.**

1. నానాజాతి సమితి వైఫల్యాలను పేర్కొనండి.
2. అంతర్జాతీయ వ్యవస్థల వృద్ధి క్రమాన్ని వివరించండి.
3. ఐక్యరాజ్యసమితి ఆవిర్భావాన్ని విశ్లేషించండి.

---

# భాగం-19 : దౌత్యనీతి, స్వరూపం

విషయ క్రమం

19.1 లక్ష్యాలు

19.2 పరిచయం

19.3 దౌత్యనీతి నిర్వచనం

19.4 దౌత్యనీతి - విదేశాంగ విధానం

19.5 దౌత్యనీతి ఆవిర్భావం - దౌత్యవేత్తల వర్గీకరణ

19.6 దౌత్యనీతి లక్ష్యాలు

19.7 దౌత్యవేత్తల ప్రత్యేక రక్షణలు

19.8.0 దౌత్యవేత్తల విధులు

19.8.1 ప్రాతినిధ్య విధులు

19.8.2 సంప్రదింపులు

19.8.3 నివేదికలు

19.8.4 తమ దేశ జాతీయ ప్రయోజనాలను పరిరక్షించటం

19.9 ఆధునిక దౌత్యనీతి - ప్రాచీన దౌత్యనీతి

19.10.0 ఆధునిక దౌత్యనీతి - వివిధ రూపాలు

19.10.1 ప్రజాస్వామ్య - బహిరంగ దౌత్యనీతి

19.10.2 నియంతృత్వం - దౌత్యనీతి

19.10.3 సమావేశ దౌత్యనీతి

19.10.4 శిఖరాగ్ర - వ్యక్తిగత దౌత్యనీతి

19.11 దౌత్యనీతి - అంతర్జాతీయ న్యాయం

19.12 దౌత్యనీతి క్షీణదశ - కారకాలు

19.13 సమకాలీన అణుయుగంలో దౌత్యనీతి ఉపయుక్తత

BRAOU

19.14 సారాంశం

19.15 చదువదగిన పుస్తకాలు

19.16 నమూనా పరీక్షా ప్రశ్నలు

## 19.1 లక్ష్యాలు

ఈ భాగాన్ని చదివాక మీరు,

- దౌత్యనీతి అంటే ఏమిటి
- దౌత్యవేత్తల వర్గీకరణం
- దౌత్యనీతి లక్ష్యాలు, దౌత్యవేత్తల విధులు
- దౌత్యనీతి వివిధ రూపాలను బాగా వివరించగలుగుతారు

## 19.2 పరిచయం

అంతర్జాతియ సంబంధాల అధ్యయనంలో "దౌత్యనీతి"కి అత్యంత ప్రాముఖ్యత ఉంది. ప్రాచీన కాలం నుండి రాజ్యాల మధ్య సంబంధాలు నెలకొనడంలోను, నిర్వహించటంలోను, దౌత్యనీతి ప్రధాన మైన పాత్రను నిర్వహిస్తున్నది. అందువల్లే ప్రాచీన గ్రంథాలైన రామాయణ, మహాభారతాలలోను, మత గ్రంథాలైన బైబిల్, ఖురాన్‌లలోను దౌత్యనీతిని గురించి ప్రస్తావించారు. నేటి సమకాలీన అంతర్జాతీయ సమాజంలో కూడా దౌత్యనీతి అనేక రకాలుగా ప్రముఖ పాత్ర వహిస్తోంది.

వాస్తవానికి వివిధ దేశాల విదేశాంగ విధానం, లక్ష్యసాధన ఆయాదేశాల దౌత్యనీతిపై, దౌత్య వ్యవహర్తల సామర్థ్యం, అనుభవ కుశలతలపై ఆధారపడి ఉంటాయి. సరియైన దౌత్యనీతి కాని, సుశిక్షితులైన దౌత్య వేత్తలు కాని లేనట్లైతే ఆదేశ విదేశాంగ విధానం ఎంత ఆదర్శప్రాయమైనప్పటికీ ఆచరణలో దానిని సమర్థంగా అమలు చేయుటం సాధ్యంకాదు. ఆ విధంగా విదేశాంగ విధానం అమలు దౌత్యనీతి సమర్థతపై ఆధారపడి ఉంటుందని చెప్పవచ్చు.

## 19.3 దౌత్యనీతి - నిర్వచనం

'దౌత్యనీతి' అనే దాన్ని అందరికీ ఆమోద యోగ్యమైన పద్ధతిలో నిర్వచించలేం. ఏ నిర్వచనమూ అందరినీ సంతృప్తి పరచలేదు. దౌత్యనీతి గురించి వివిధ రచయితలు వివిధ రకాలుగా వివరించారు. దౌత్యనీతిని గురించి విస్తారంగా పరిశోధన చేసిన హెరాల్డ్ నికొల్సన్ దౌత్యనీతి అనే పదం పలువురి రచయితల దృష్టిలో పలురకాల అర్థాలను కలిగి ఉందని, దానికి ఆయారచయితల దృష్టిలోని నిర్లక్ష్యమే కారణమని అభిప్రాయ పడ్డారు. దౌత్యనీతి అనేది కొన్ని సందర్భాలలో 'విదేశాంగ విధానం' అనే అర్థంలోను, కొన్ని సందర్భాలలో సంప్రదింపులకు పర్యాయం పదంగాను, మరికొన్ని సందర్భాలలో సంప్రదింపుల సాధనాలను సూచించేదిగాను, ఇంకొన్ని సందర్భాలలో 'సంప్రదింపులు జరిపే ఉద్యోగ

బృందాన్ని' వివరించేదిగాను, మరికొన్ని సందర్భాలలో అంతర్జాతీయ రంగంలో నిర్వహించే సంప్రదింపులలో ప్రతిబింబించే మొళకువలు, కుశలతలను స్ఫురించే సంభాషణా చాతుర్యంగాను ఉపయోగించడం జరిగింది. సంప్రదింపుల ద్వారా అంతర్జాతీయ సంబంధాలను నిర్వహించడం, లేదా ఈ సంబంధాలను సర్దుబాటు చేసే లేదా నిర్వహించే పద్ధతిని దౌత్యనీతి అని ఆక్స్ఫర్డ్ ఆంగ్ల నిఘంటువు పేర్కొన్నది. సర్ ఎర్నెస్ట్‌సాతో (Sir Ernest Satow) అభిప్రాయంలో స్వతంత్ర రాజ్యాల ప్రభుత్వాల మధ్య, అప్పుడప్పుడు వాటి సామంత రాజ్యాల మధ్యగల అధికార సంబంధాల నిర్వహణలో వ్యక్తీకరించే మేధాశక్తి, చాకచక్యాలను "దౌత్యనీతి" గా పేర్కొనవచ్చు. హరాల్డ్‌నికొల్సన్ సంప్రదింపులద్వారా అంతర్జాతీయ సంబంధాల నిర్వహణ, రాయబారులు, తదితర దౌత్య ప్రతినిధుల ద్వారా ఈ సంబంధాల సర్దుబాటు, నిర్వహణ, దౌత్యవేత్తల కార్యక్రమ నిర్వహణ, కుశలతలను దౌత్య నీతిగా అభిప్రాయపడ్డారు.

క్విన్సీరైట్ దౌత్యనీతిని రెండు స్థాయిలలో నిర్వచించారు. 1) సాధారణ అర్థంలో (Popular Sense) దౌత్యనీతి అంటే "ఏదైనా సంప్రదింపులలో, వ్యవహార నిర్వహణలో ప్రదర్శించే నేర్పు, చాతుర్యం, బుద్ధి కుశలత" లుగాను, 2) ప్రత్యేక అర్థంలో యుద్ధానికి అవకాశంగల రాజకీయ వాతావరణంలో తక్కువ ఖర్చుతో ఎక్కువ సాముదాయిక లాభాన్ని సాధించటానికి నిర్వహించే సంప్రదింపుల నైపుణ్యాన్ని" దౌత్యనీతిగా వివరించాడు. క్విన్సీరైట్ నిర్వచనంలో మనకు ముఖ్యంగా రెండు అంశాలు కన్పడుతాయి. (1) సాధారణ అర్థంలో దౌత్యనీతి అంటే ఎటువంటి బలప్రయోగానికి అవకాశం లేకుండా, అనునయంగా సంప్రదింపులు జరపడం (2) ప్రత్యేక అర్థంలో దౌత్యవేత్త తన దేశ జాతీయ ప్రయోజనాన్ని పరిరక్షించటానికి కట్టుబడి ఉండటం ద్యోతకమవుతుంది.

BRAOU

ఆవిధంగా దౌత్యనీతి అనేది యుద్ధ పరిస్థితులను నివారించటానికి కానీ, లేదా సంఘర్షణలను తొలగించటానికి కానీ లేదా ఆయా రాజ్యాల అంతర్జాతీయ సంబంధాలను మెరుగు పరచటానికి కానీ లేదా దేశాలలో ఆయా రాజ్యాల ప్రయోజనాలను, అవసరాలను తగు రీతిలో సాధించుకోవటానికి కానీ చాలా అవసరంగా కన్పిస్తుంది. ఒక విధంగా చెప్పాలంటే విదేశాంగ విధానం అమలు పరచడం దౌత్యనీతి ప్రధాన లక్ష్యం. దౌత్యనీతి నిర్వహణ ద్వారానే విదేశాంగ విధానం తన లక్ష్యాలను సాధించగలుగుతుంది.

## 19.4 దౌత్యనీతి - విదేశాంగ విధానం

దౌత్యనీతికి, విదేశాంగ విధానానికి ఎంతటి సన్నిహిత సంబంధమున్నప్పటికీ రెంటినీ ఒకటిగా భావించకూడదు. జె. ఆర్. చైల్డ్స్ అభిప్రాయంలో సారాంశమైతే, దౌత్యనీతి అనేది విదేశాంగ విధానాన్ని అమలు పరిచే ప్రక్రియ. మొదటిది సారాంశమైతే, రెండవది దానిని అమలు పరిచే సాధనం. దౌత్యనీతి ద్వారానే విదేశాంగ విధానం తన లక్ష్యాలను శాంతియుతంగా సాధించటానికి ప్రయత్నిస్తుంది. వివిధ రాజ్యాల ప్రయోజనాలను సమన్వయం చేయడం ద్వారా, వాటి మధ్య ఉన్న విభేదాలను తగ్గించి, ఒక అంగీకారానికి రావడానికి దౌత్యనీతి తోడ్పడుతుంది.

అదే సమయంలో దౌత్యనీతి ఒక రాజ్య విదేశాంగ విధానాన్ని నిర్ణయించదనే విషయాన్ని మనం గుర్తించాలి. ఒక రాజ్యపు విదేశాంగ విధానం ఆప్రభుత్వంలోని అత్యున్నత స్థాయిలో వివిధ వ్యక్తుల సంస్థల నియంత్రణకు లోబడి రూపొందింపబడుతుంది. ఈ విధమైన రూపకల్పనలో అవసరమైన

సమాచారాన్ని, సలహాలను ఇవ్వడం ద్వారా దౌత్యవేత్తలు తమవంతు సహకారాన్ని విధాన నిర్ణేతలకు అందజేస్తారు. అదే విధంగా ఆదేశ విదేశాంగ విధాన లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొని, దానిని సమర్ధవంతముగా అమలు పరచే బాధ్యతను కూడ దౌత్యవేత్త స్వీకరిస్తాడు. అంతేకాని విదేశాంగ విధానాన్ని రూపొందించే బాధ్యతను మాత్రం దౌత్యవేత్త స్వీకరించడు. అందువల్లే హరాల్డ్ నికొల్సన్, "వియన్నా కాంగ్రెస్" అనే గ్రంధంలో "దౌత్యనీతి అనేది లక్ష్యంకాదు, ఒక సాధనం మాత్రమే. అది ఒక ఉద్దేశం (Purpose) కాదు, ఒక పద్ధతి మాత్రమే" అని అభిప్రాయపడ్డారు. దౌత్యనీతి తార్కిక దృష్టితో వివిధ రాజ్యాల మధ్య ఉన్న విభేదాలను తొలగించి, ఆ రాజ్యాల ప్రయోజనాలను సమన్వయం చేయడానికి ప్రయత్నిస్తుంది. రాజ్యాల మధ్య యుద్ధ వాతావరణాన్ని తొలగించి, సదవగహనను పెంపొందించటానికి, దోహదపడుతుంది. ఆ విధంగా అంతర్జాతీయ రంగంలో శాంతిని నెలకొల్పడానికి దౌత్యనీతి అనేది ఒక ముఖ్యమైన సాధనం. వివిధ రాజ్యాలను ఒక అంగీకారానికి తీసుకురావటంలో దౌత్యనీతి విఫలమైతే యుద్ధం అనివార్యమే అవుతుంది. అంటే యుద్ధ నివారణ దౌత్యనీతి ప్రధాన లక్ష్యమవుతుంది. యుద్ధ సమయంలో దౌత్యనీతి పనిచేయదని భావించటానికి వీలులేదు. యుద్ధకాలములో అది విభిన్నమైన పాత్రను నిర్వహిస్తుంది.

## 19.5 దౌత్యనీతి ఆవిర్భావం - దౌత్తవేత్తల వర్గీకరణ

ప్రాచీన చైనా, ఇండియా, ఈజిప్టు దేశాలలో ఒక ముతక పద్ధతిలో దౌత్యనీతి అమలులో ఉండేదని చరిత్ర ద్వారా తెలుస్తోంది. ఆరోజులలో దేశాల దౌత్య కారులకు వార్తలను అందజేయడం, హెచ్చరికలను జారీ చేయడం, తమ కార్యసాధనకై తగు రీతిలో అభ్యర్థించడం, బహుమతులను ప్రధానం చేయటం దౌత్యనీతిలో భాగంగా ఉండేది. ఈ దౌత్యనీతి క్రమంగా గ్రీసు, రోమ్ దేశాల నాగరికతలో సక్రమంగా మలచబడి, ఒక వ్యవస్థీకృత రూపానికి చేరుకోవటం జరిగింది. దౌత్యకారులు వార్తాహరులుగా కాక, సంధాన కర్తలు (Negotiators) గా గుర్తింపు పొందారు. కాని మధ్య యుగంలో మధ్యయుగపు రాజనీతి శాస్త్ర గ్రంథాలలో పదునాల్గవ శతాబ్దం వరకు దౌత్యనీతి విషయంలో ఆసక్తి కనిపించదు. పదునాల్గవ శతాబ్దంలో, ఇటలీలో సర్వస్వతంత్ర నగర రాజ్యాల ఆవిర్భావంతో దౌత్య కార్యాలయాల రూపంలో వ్యవస్థీకృత దౌత్యనీతి గోచరిస్తుంది.

పదిహేడవ శతాబ్దం నాటికే యూరప్ దేశాలలో దౌత్యవిధానం గురించిన కొన్ని సందిగ్ధ, అసమీకృత ప్రవర్తనా నియమావళులు రూపు దిద్దుకోవటం జరిగింది. ఈ సందిగ్ధత వలన దౌత్యవేత్తల హోదా, గౌరవం, అధికారం మొదలైన విషయాలకు సంబంధించి తీవ్ర వివాదాలు జరుగుతూ ఉండేవి. ఈ కారణంగా 1815 వియన్నా కాంగ్రెస్‌లో దౌత్యనీతి విధానాలను తొలిసారి క్షుణ్ణంగా చర్చించి దౌత్యవేత్తల వర్గీకరణ విషయంలోను, వారి విధుల విషయంలోను కొన్ని సమగ్ర నిర్ణయాలు తీసుకొన్నారు.

ఈ సమావేశాలలోని చర్చల ఫలితంగా దౌత్యవేత్తల హోదాలను ఈ క్రింది స్థాయిలలో వర్గీకరించారు. 1) రాయబారులు (Ambassaddors) (2) అసాధారణ దౌత్య ప్రతినిధులు (Envoys - extraordinary) లేదా సర్వస్వేచ్ఛాయుత మంత్రులు (Ministers - Plinipotentiary) (3) ఆధివాసి మంత్రులు (Ministers - Resident) 4) దౌత్యబాధ్యతల నిర్వహణాధికారులు (Charge d Aggairs) ఈ పై విధంగా దౌత్య కారులను వర్గీకరిస్తూ ఒకే స్థాయికి చెందిన దౌత్యవేత్తల హోదాలను, వారు

BRAOU

ఆదేశంలో నియమించబడిన తేదీ ఆధారంగా క్రమబద్ధం చేయవలెనని కూడ ఆ సమావేశాలలో నిర్ణయించారు.

ఈ విషయంపై మరల 1961లో జరిగిన వియన్నా సమావేశానికి హాజరైన 81 దేశాల ప్రతినిధులు సమగ్ర చర్చలు జరిపి దౌత్యవేత్తల వ్యవహారాలకు సంబంధించి ఒక అంగీకారానికి వచ్చారు. ఈ ఒప్పందం ప్రకారం దౌత్య వేత్తలను మూడు తరగతులుగా విభజించారు. వారు 1) రాయబారులు 2 ) మంత్రులు 3) దౌత్య వ్యవహారాల నిర్వహణాధికారులు. వీరిలో మొదటి తరగతికి చెందిన మంత్రులు ఏదేశాలకు దౌత్య వేత్తలుగా పంపించబడినారో, ఆయాదేశాధిపతులకు వారి నియామక పత్రాలను సమర్పిస్తారు. మూడవ తరగతికి చెందిన దౌత్య వ్యవహారాలు నిర్వహణాధికారులు ఆయా దేశాల విదేశాంగ మంత్రులకు తమ నియామక పత్రాలను సమర్పిస్తారు.

రాయబారుల నియామకం ఏ తరగతికి చెందినప్పటికీ ఆ నియామకం ఆ రెండు దేశాల అంగీకారంపై ఆధారపడి ఉంటుంది. ప్రతి దేశం ఇతర దేశాల నుండి నియమించబడిన రాయబారులను అంగీకరించడంలో సంపూర్ణ స్వేచ్ఛను కలిగి ఉంటుంది. ఆయా దేశాల నుండి నియమించబడిన రాయబారుల పూర్వాపరాలు పూర్తిగా పరిశీలన జరిపి, నూతనంగా నియమించబడిన దౌత్యవేత్త తమకు అంగీకారం అయినప్పుడే సామాన్యంగా ఏదేశమైనా అతని నియామక పత్రాలను స్వీకరించడం ద్వారా అతని దౌత్యాధికారాన్ని గుర్తిస్తుంది.

వివిధ దేశాల మధ్యగల కౌన్సులర్ ఉద్యోగులు కూడ దౌత్యవేత్త వ్యవహారాలకు సంబంధించిన కార్యాలను నెరపడం మూలంగా ఆ సిబ్బందికి కూడ కొంతవరకు దౌత్య వేత్తలకు ఈయబడిన ప్రత్యేక హక్కులు, అధికారాలు ఇవ్వడం జరిగింది. వీరు సామాన్యంగా తమ దేశాలలో పయనించగోరే వ్యక్తుల వీసాదరఖాస్తులను పరీక్షించడం, పెట్టుబడులను ప్రోత్సహించడం, నౌకాయాన పత్రాల పరిశీలన, తమ దేశాలకు సంబంధించిన విషయాల ప్రచురణ మున్నగు బాధ్యతలను నిర్వహిస్తారు.

BRAOU

## 19.6 దౌత్యనీతి లక్ష్యాలు

శాంతియుత విధానాల ద్వారా దేశ అవసరాలను తీర్చి, ఆరాజ్య ప్రయోజనాలను రక్షించడమే దౌత్యనీతి ప్రధాన లక్ష్యం. దౌత్యనీతి ఎల్లప్పుడు శాంతియుత వాతావరణాన్ని కల్పించడం ద్వారా రాజ్యప్రయోజనాలను పెంపొందించడానికి కృషి చేస్తుంది. ఈ దృష్టితో పరిశీలించినపుడు, విదేశాంగ విధానంతో కూడుకొని ఉన్న దౌత్య నీతికి నాలుగు విద్యుక్త ధర్మాలున్నాయని హాన్స్. జె. మార్గంథో అభిప్రాయపడ్డారు. అవి:

1. తమకు ప్రస్తుతమువున్న వాస్తవ శక్తిని, గర్భిత శక్తి (Potential Power)ని దృష్టిలో ఉంచుకొని దౌత్యనీతి తన ఆశయాలను నిర్ధారించుకోవాలి.

2. ఇతర దేశాల లక్ష్యాలను, వాటిని సాధించుకోవటానికి ఆరాజ్యాలకు గల శక్తి సామర్థ్యాలను దౌత్యనీతి అంచనా వేయాలి.

3. తమరాజ్య ఆశయాలు ఇతర రాజ్యాల లక్ష్యాలు ఎంత వరకు పరస్పరం అన్యోన్యంగా ఉన్నాయి. వాటి మధ్యగల వైరుధ్యాలను దౌత్యనీతి గుర్తించాలి. విభిన్నమైన ఈ లక్ష్యాల మధ్య పొత్తు ఎంత వరకు సాధ్యమో దౌత్యనీతి నిర్ధారించాలి.

4. దౌత్యనీతి తన లక్ష్యాలను సాధించడానికి అనువైన మార్గాలను పద్ధతులను వినియోగించాలి.

ఈ విధులను నిర్వహించడంలో దౌత్యనీతి ఏ ఒక్క విషయంలో విఫలమైనా ఆరాజ్య విదేశాంగ విధాన సాఫల్యం, దానితో బాటు ప్రపంచ శాంతి దెబ్బతింటాయి. దౌత్య నీతి ఆ రాజ్య శక్తి సామర్థ్యాలకు అనువైన లక్ష్యాలనే నిర్ధారించుకోవాలి తప్ప తన శక్తికి మించిన ఆశయాలను, ధ్యేయాలను నిర్ణయించుకొనకూడదు. తన శక్తికి మించిన లక్ష్యాలను నిర్ణయించుకొన్న దౌత్యనీతి ఇతర రాజ్యాలతో యుద్ధ ప్రమాదాన్ని ఎదుర్కోవలసి వస్తుంది. ఇతర రాజ్యాల శక్తి సామర్థ్యాలకు సంబంధించి కూడ దౌత్య నీతి వాస్తవ దృక్పథంతో వ్యవహరించాలి. అదే విధంగా దౌత్యనీతి విభిన్న రాజ్యాల లక్ష్యాలను, ఆశయాలను గుర్తించి వాటిమధ్య ఎంతవరకు సర్దుబాటు చేయుటానికి అవకాశముంటుందో పరిశీలించాలి. వివిధ రాజ్యాల ప్రయోజనాల మధ్య విభేదాలు ఎక్కువగా ఉండి, వాటిని సర్దుబాటు చేయటం కష్టమైనపుడు, తమ రాజ్య దృష్టిలో ఆప్రయోజనాలు అప్రధానమైనపుడు అంతర్జాతీయ శాంతిని దృష్టిలో పెట్టుకొని వాటిని కొంతమేరకు త్యాగం చేయుటానికి కూడా దౌత్యనీతి సిద్ధం కావలెను. దీనినే యింకొక విధంగా చెప్పవలెనంటే, దౌత్యనీతి 'ఇచ్చి పుచ్చుకొనే ధోరణి' లో వివిధ రాజ్యాల ప్రయోజనాల మధ్య సామరస్యాన్ని సాధించడానికి ప్రయత్నం చేయాలి.

ఇక ప్రభావవంతమైన దౌత్యనీతి చివరి విధి. తన లక్ష్యాలను సాధించటానికి అనువైన మార్గాలను, పద్ధతులను ఎన్నుకోవడం. దౌత్యకారులు తమ లక్ష్యాలను సాధించటానికి మూడు రకాలైన పద్ధతులను అనుసరిస్తారు. అవి 1) ఒప్పించడం, 2) రాజీపడటం 3) బలప్రయోగంతో బెదిరించడం. ఈ పద్ధతులను దౌత్యవేత్త అవసరమైనచోట, అవసరమైన విధంగా ప్రయోగించవలసి ఉంటుంది. మారుతున్న పరిస్థితులకు అనువుగా, తాను వ్యవహరించవలసిన రాజ్యం ప్రవర్తనను బట్టి దౌత్యవేత్త తమ పద్ధతులను మార్పు చేసికొనవలసి ఉంటుంది. కేవలం ఒప్పించడం, రాజీమార్గాల మీద ఆధారపడ్డ దౌత్యనీతి సమర్థవంతంగా కొనసాగలేదు. అదే విధంగా కేవలం ప్రయోగం మీదే ఆధారపడ్డ దౌత్యనీతి అంతర్జాతీయ శాంతికి, రాజ్యాల మధ్య సత్సంబంధాలను పెంపొందించడానికి దోహదం చేయలేదు. కాబట్టి ప్రతిభావంతమైన దౌత్యనీతి ఏదో ఒక పద్ధతికి కట్టుబడి ఉండకుండా పరిస్థితులను బట్టి అనువైన మార్గాన్ని ప్రయోగిస్తూ వుంటుంది. అటువంటప్పుడే దౌత్యనీతి ఆ రాజ్య ప్రయోజనాలను పరిరక్షించి, పెంపొందించటానికి దోహద పడుతుంది.

## 19.7 దౌత్యవేత్తల ప్రత్యేక రక్షణలు

దౌత్య కార్యాలయాల సిబ్బంది యావత్తూ అంతర్జాతీయ శాస్త్ర రీత్యా కొన్ని ప్రత్యేక అధికారాలను, హక్కులను కలిగి ఉంటారు. దౌత్యకార్యాలయాలను సామాన్యంగా వారి వారి దేశాల స్వంత స్థావరాలుగా గుర్తించడం జరుగుతోంది. దౌత్య సిబ్బంది యావత్తూ వారి స్వదేశీ చట్టాలకు మాత్రమే లోబడి ఉండి, వారు మకాంమున్న దేశాల చట్టాలకు అతీతంగా ఉంటారు. వారి కుటుంబ

సభ్యులకు స్థానిక న్యాయ సూత్రాల చెల్లింపులు ఉండవు. దౌత్యవేత్తలకు వారి దేశం నుండి వచ్చే ఉత్తరాలను ప్రభుత్వమూ సెన్సారు చేయదు. వారి నివాస ప్రాంతాలకు, కార్యాలయాలకు ప్రత్యేక రక్షణ ఉంటుంది.

ప్రత్యేక హక్కులు, రక్షణలు ఉన్నంత మాత్రాన ఏ దేశమూ కూడా దౌత్యకారుల అన్ని రకాలైన ప్రవర్తనను అన్ని వేళలా సహిస్తుందని అనుకో కూడదు. ఏ దౌత్య కారుడైనా తానున్న దేశంలో అనుచితంగా ప్రవర్తిస్తున్నాడని భావించినపుడు, ఆదేశం సామాన్యంగా అతని దౌత్య హోదా గుర్తింపును రద్దు పరచి అతనిని వెంటనే ఆదేశాన్ని విడచిపోవలసిందిగా ఆజ్ఞాపిస్తుంది. దౌత్య కార్యాలయాలలోని సిబ్బంది ఏమైనా నేరాలు చేసినపుడు, వారి వారి స్వంత దేశాలను వారిని శిక్షించవలసిందిగా కోరటం కూడ జరుగుతోంది. దౌత్యాధికారులు కూడ చారత్వం నెరవుతున్నారని అనుమానం వచ్చినపుడు వారి చర్యలను నిశితంగా పరిశీలించడం, అవసరమైనపుడు వారి టెలిఫోన్‌లపై నిఘా వేయడం వంటి చర్యలు కూడా తీసుకోవడం జరుగుతుంది. ఒక్కొక్కపుడు వారిని వెనుకకు రప్పించుకొమ్మని వారి స్వదేశాలను ఆదేశించడం జరుగుతోంది.

## 19.8.0 దౌత్యవేత్తల విధులు

దౌత్యకారుల విధులకు సంబంధించి పలురకాల అభిప్రాయాలు వాడుకలో ఉన్నాయి పదిహేడవ శతాబ్ద ప్రారంభంలో సర్ హెన్రీ వాటన్ (Sir Henry Wattan) అనే ఆంగ్ల రాయబారి, దౌత్యకారుని "తన దేశ ప్రయోజనాల నిమిత్తం విదేశాలలో అబద్ధాలాడటానికి పంపించబడిన నిజాయితీ పరుడు" అని వ్యంగ్యంగా వర్ణించినాడు. తన వ్యక్తిగత ఉద్దేశాలు ఏమైనప్పటికీ, తన రాజ్యాధినేత అభిప్రాయాలకు అనుగుణంగా, అతని ఉద్దేశాలకు ప్రతీకగా దౌత్యవేత్త మెలగవలసి ఉంటుంది. తాను ప్రాతినిధ్యం వహించే రాజ్యాపు ప్రభుత్వపు ఆలోచనలకు, విధానాలకు, చర్యలకు, కార్యక్రమాలకు అనుగుణంగా వ్యవహరించడమే దౌత్యవేత్త బాధ్యతగా ప్రవర్తించబడి ఉంది. దానికి అనుగుణంగానే ఇరవైయ్యో శతాబ్దం ఆరంభం వరకు రాజ్యాధినేతలు తమ బంధువర్గం నుండి, తమకు వ్యక్తిగతంగా పరిచయమున్న వ్యక్తుల నుండి రాయబారులను ఎన్నుకొని, వారిని విదేశాలకు తమ వ్యక్తిగత దూతలుగా పంపించేవారు. అలా నియోగించబడిన దూతలు కూడ తాము పంపించబడిన దేశపురాజు దర్బారులో నిత్యం హాజరవుతూ, రాచ మర్యాదలను పాటిస్తూ తమ రెండు దేశాల మధ్య మైత్రిని, సంబంధాలను తమ వ్యక్తిగత స్థాయిలోనే పెంపొందించేవారు. దూతల విధులు ఈ విధంగా రాజ్యాధినేతల అభిప్రాయాల కనుగుణంగా ఇచ్చకపు మాటలు మాట్లాడటం, అవసరమైతే అబద్దాలు ఆడటం, విందులు వినోదాలలో పాల్గొనడం మాత్రమేననే వ్యంగోక్తులు, హాస్యపు వ్యాఖ్యలు ఉత్పన్నమయ్యాయి. కాని ఇరవయ్యో శతాబ్దంలో సంభవించిన ప్రజాస్వామిక విప్లవాల ద్వారా ప్రజాస్వామిక ప్రభుత్వాలు ఏర్పాటు కావటంతో దౌత్య వేత్తలు నిర్వచించవలసిన విధులలో గుణాత్మకమైన మార్పులు చోటుచేసుకున్నాయి. సాంప్రదాయకంగా రాజ్యాల మధ్య సంబంధాలను మెరుగుపరచడమేకాక, తాము ప్రాతినిధ్యం వహించే రాజ్యాల ప్రజల ప్రయోజనాలను పరిరక్షించ వలసిన గురుతర బాధ్యత ఈనాడు దౌత్యవేత్తల భుజస్కందాలపై ఉంది. ఈ కారణంగానే దూతల, దౌత్య కార్యాలయాల విధులు సమయానుకూలంగా మారుతూ ఉంటాయి. శాంతి సమయాలలోని వీరి కార్యక్రమాలకు, యుద్ధ సమయాలలోని వీరి కార్యకలాపాలకు ఎంతో

BRAOU

వ్యత్యాసముంటుంది. అందువలననే ఈనాడు దౌత్యవేత్తల విధులు ఎడతెరపిలేని, విరామ మెరుగని బాధ్యతలతో కూడుకొని ఉన్నదని చెప్పవచ్చు.

ఈ దౌత్యవేత్తల విధులను జి. ఆర్. చైల్డ్స్ అనే రచయిత నాలుగు రకాలుగా వివరించారు అవి:

## 19.8.1 ప్రాతినిధ్యవిధులు

ప్రాతినిధ్యం దైత్యాధికారుల ప్రధాన విధి అని చెప్పవచ్చు. తమ దేశాల ప్రతినిధులుగా దౌత్యవేత్తలు విదేశాలలో వ్యవహరిస్తూ ఉంటారు. ఆహోదాలో వీరు తమ స్వదేశం నుండి వచ్చే సమాచారాన్ని, వారి ప్రభుత్వాధినేతల, రాజ్యాధినేతల, అభిప్రాయాలను, తమ రాజ్యాలకు సంబంధించిన ప్రధాన నిర్ణయాలను, తాము పనిచేస్తున్న రాజ్యాధినేతలకు, దేశప్రజలకు అధికారికంగా తెలియజేస్తూ వుంటారు. దౌత్య కారుల సమర్థత, కుశాగ్రబుద్ధి, కార్యనిర్వహణ, దక్షత, లౌకికత్వం ఆధారంగా విభిన్న దేశాల మధ్య సంబంధాలు బలపడటం, పెంపొందటం, అవి లోపించినపుడు ఆ సంబంధాలు దెబ్బతినడం జరుగుతూ ఉంటుంది. దౌత్యకారులు తమ ప్రజ్ఞా పాటవాలు ఆధారంగా మిత్రరాజ్యాలను మరింత బలపరుస్తూ శత్రురాజ్యాలతో విరోధాన్ని తగ్గించుకుంటూ ఉండే విధానాలకు పునాదులు ఏర్పరస్తూ ఉంటారు. ఒక విధంగా చెప్పాలంటే అంతర్జాతీయ రంగంలో ఒక రాజ్యం యొక్క విదేశీ సంబంధాలు ఇతర రాజ్యాలతో, ఆ రాజ్యం నియోగించే దౌత్యకారుల సమర్థత మీదే ఆధారపడి ఉంటుందని చెప్పవచ్చు.

తమ దేశ ప్రతినిధులుగా, దౌత్యవేత్తలు మూడురకాలైన విధులను నిర్వహిస్తారు.

BRAOU

i) **న్యాయపరమైన ప్రాతినిధ్యం:** దౌత్యకారులు వారి స్వదేశపు న్యాయపరమైన ప్రతినిధులుగా పేర్కొనవచ్చు. ఆహోదాలో తమ దేశం తరపున సంధి సంప్రదింపులను నిర్వహించి, ఒడంబడికలపై సంతకాలు చేస్తారు.

ii) **లాంఛన ప్రాయ ప్రాతినిధ్యం:** దౌత్య కారుల కార్యాలయము విదేశంలో ఆదౌత్య కారులు దేశానికి ప్రతీక. ఆకార్యాలయం వారిలో వారి స్వదేశ ఆచారాలు, ప్రభుత్వ కార్యక్రమాలు, తమ దేశానికి సంబంధించిన స్వాతంత్ర్య దినోత్సవ, గణతంత్ర దినోత్సవ వేడుకలు వంటివి నిర్వహించబడతాయి. ఆ వేడుకలలో దౌత్యవేత్త అతని రాజ్యానికి చెందిన ప్రభుత్వాధినేత పాత్రను నిర్వహిస్తాడు.

iii) **రాజకీయ ప్రాతినిధ్యం:** దౌత్యకారులు విదేశాలలో తమ దేశపు రాజకీయ ప్రతినిధులుగా వ్యవహరిస్తారు. తమదేశం తరుపున విదేశాలలో రాజకీయ పరమైన సంభాషణలు, సంప్రదింపులు నిర్వహించడం, తమ ప్రభుత్వాధినేతల ఆజ్ఞల మేరకు రాజకీయ నిర్ణయాలు తీసికోవటం చేస్తారు. వీరు తీసుకొన్న రాజకీయ నిర్ణయాలు వారు ప్రాతినిధ్యం వహించే రాజ్యాల నిర్ణయాలు గానే పరిగణింపబడతాయి.

## 19.8.2 సంప్రదింపులు

దౌత్య నిర్వహణకు మరోపేరు సంప్రదింపులు జరపటం. అందువలననే దౌత్య వేత్తలుగా సంప్రదింపులు నిర్వహించేవారని మనం నిర్వహించవచ్చును. సాధారణ పరిస్థితులలోను, అత్యవసర పరిస్థితులలోను

విభిన్న రాజ్యాలమధ్య వివిధ రాజ్యాలకు సంబంధించి దౌత్యకారులే సంప్రదింపులను నిర్వహిస్తూ ఉంటారు. రాజ్యాధినేతల మధ్య, ప్రభుత్వాధిపతుల మధ్య విదేశాంగ మంత్రుల మధ్య సమావేశాలను ఏర్పాటు చేయటం నుండి, అంతర్జాతీయ రంగంలో క్రీడల నిర్వహణ, వర్తక వ్యాపార విషయాల వరకు అన్ని విషయాలలో దౌత్యకారులు సంప్రదింపులు నిర్వహించి రాజ్యాల మధ్య అవగాహనను పెంపొందించుకొనటానికి కృషి చేస్తూ ఉంటారు. వర్తక వాణిజ్య విషయాలలోను, విద్యా సాంస్కృతిక, క్రీడా, కళారంగాలలోను, రాజకీయ ఆర్థిక, శాస్త్రీయ రంగాలలోను వివిధ రాజ్యాలు ద్వైపాక్షిక, బహుపాక్షిక ఒప్పందాలను కుదుర్చుకోవటానికి దౌత్య వేత్తలు సంప్రదింపులద్వారా మార్గాన్ని సుగమం చేస్తారు. ఈ ఒప్పందాలను కుదుర్చుకోవటానికి అవసరమైతే తమ తమ దేశాల నుండి ప్రత్యేక ప్రతినిధి వర్గాలను పంపించడానికి ప్రోత్సహించడం కూడ చేస్తూ ఉంటారు. అదేవిధంగా సమావేశాలను ఏర్పాటుచేసినపుడు అవి సమర్థవంతంగా నిర్వహించ బడటానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను దౌత్య వేత్తలు చేస్తారు.

## 19.8.3 నివేదికలు

దౌత్య కారులు తమ రాజ్యానికి సంబంధించిన సమాచారాన్ని, తమ రాజ్య అవసరాలను ఆకాంక్షలను తాము పనిచేస్తున్న రాజ్యం ప్రభుత్వాధి నేతలకు తెలియజేయడమేగాక, తాము పనిచేస్తున్న దేశాలలోని సమస్యలను సమాచారాన్ని స్వదేశానికి పంపించవలసిన బాధ్యతను కూడ నిర్వహిస్తారు. తాము పనిచేస్తున్న దేశాలలో విస్తృతంగా పర్యటిస్తూ అక్కడి సమాచారాన్ని ప్రత్యక్షంగా సేకరిస్తూ, వారికందిన సమాచారాన్ని విశ్లేషణాత్మకంగా పరిశీలించి నివేదికలను రూపొందిస్తారు. ఈ నివేదికలు ఆధారంగా జరిగిన, జరుగుతున్న విషయాలలోనే కాకుండా, వారు పనిచేస్తున్న దేశాలలో జరుగబోవు సంఘటనలను ఊహించి మీరు పంపిన సమాచారం, నివేదికలు ఆధారంగానే ఆయా ప్రభత్వాలు తమ దౌత్యవేత్తలు పనిచేస్తున్న రాజ్యాల రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంకేతిక పరిస్థితులలను, ఆ ప్రభుత్వాల వాస్తవ ఉద్దేశాలను, ఆకాంక్షలను, తమ పట్ల వారికునన వాస్తవ దృక్పధాన్ని బేరీజు వేసుకొని, దానికి అనుగుణంగా తమ విధానాలను రూపొందించు కొంటారు. ఈ కారణంగానే దౌత్యవేత్తలు తమ తమ రాజ్యాల ప్రత్యక్ష కళ్ళు, చెవులేగాక, వారి నివేదికలు తమ రాజ్య విదేశాంగ విధానం రూపొందించటానికి అవసరమైన ముడిసరుకు అని హాన్స్ జె. మార్గంథో పేర్కొన్నారు. ఈ విధంగా తమ దేశ విదేశాంగ విధాన రూపకల్పనలో దౌత్య వేత్తలు, వారి నివేదికలు ఎంతో ప్రాధాన్యత వహిస్తాయి.

## 19.8.4 తమ దేశ జాతీయ ప్రయోజనాలను పరిరక్షించడం

తాను ప్రాతినిధ్యం వహిస్తున్న రాజ్యం జాతీయ ప్రయోజనాలు ఇతర రాజ్యాలలో పరిరక్షించ వలసిన బాధ్యత దౌత్యవేత్తమీద ఉంది. తాను పనిచేస్తున్న రాజ్యం ప్రభుత్వంతోను, ప్రజలతోను సత్సంబంధాలను నెలకొల్పు కుంటూనే, తన రాజ్యం జాతీయ ప్రయోజనాలను, ఆరాజ్యంలో ఉంటున్న తన స్వదేశీయుల ప్రయోజనాలను పరిష్కరించవలసిన అత్యున్నత బాధ్యత దౌత్యవేత్త మీద ఉంది. తన స్వదేశంతో కుదుర్చుకొన్న రాజకీయ, ఆర్థిక, సాంకేతిక ఒప్పందాలకు అనుగుణంగా తాను పనిచేస్తున్న విదేశీ ప్రభుత్వము వ్యవహరించేటట్లు ఆ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొని

BRAOU

రావడం, తమ స్వదేశంపట్ల, ప్రజలపట్ల ఆరాజ్య ప్రజలకు సదవగాహనం పెంపొందించడం, ఆరాజ్యంలో ఉంటున్న తమ రాజ్య ప్రజలవర్తక, వాణిజ్య ప్రయోజనాలను, స్థిరాస్తులను పరిరక్షించడం, విదేశీ ప్రభుత్వం తమ రాజ్య ప్రజలపట్ల విచక్షణతో వ్యవహరించకుండా చూడటం మొదలైన విధులను దౌత్య వేత్త నిర్వహిస్తాడు.

## 19.9 ఆధునిక దౌత్యనీతి - ప్రాచీన దౌత్యనీతి

దౌత్యనీతిపై ఎంతో పరిశోధన చేసి, ఎన్నో గ్రంధాలను రచించిన హెరాల్డ్ నికొల్సన్ తన "దౌత్యనీతి పద్ధతి పరిణామం' (The Evolution of Diplomatic Method) అనే గ్రంధంలో మూడు రకాలైన దౌత్యనీతి పద్ధతులను పేర్కొన్నారు. అవి గ్రీకు పద్ధతి, ఇటాలియన్ పద్ధతి, ఫ్రెంచి పద్ధతి. ఈ ఫ్రెంచి దౌత్యనీతి పద్ధతినే రాజనీతి శాస్త్రజ్ఞులు ప్రాచీన దౌత్యనీతి విధానంగా పరిగణిస్తున్నారు. ఈ పద్ధతినే పలు యూరోపియన్ రాజ్యాలు 17,18,19, 20వ శతాబ్దం తొలిదశ లో అనుసరించాయి. కానీ ఇరవైయ్యో శతాబ్దంలో ముఖ్యంగా రెండవ ప్రపంచ యుద్ధం తరువాత అంతర్జాతీయ రంగంలో ముఖ్యంగా ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా ఖండాలలో అనేక నూతన రాజ్యాల ఆవిర్భావం, సాంకేతిక రంగాలలో వచ్చిన విప్లవాత్మకమైన మార్పులు, తత్ఫలితంగా అంతర్జాతీయ సంబంధాలలో వచ్చిన గుణాత్మకమైన మార్పులు ప్రాచీన దౌత్యనీతి విధానానికి స్వస్తి పలికి, ఆధునిక దౌత్యనీతి విధానం అంతర్జాతీయ రంగంలో రూపుదిద్దుకోవడానికి దోహదం చేసాయి. ప్రాచీన దౌత్యనీతి విధానానికి తోడ్పడిన పరిస్థితులు, ఆధునిక దౌత్యనీతికి దోహదం చేసిన పరిస్థితులను విశ్లేషించి, ఈ విధానాల మధ్య గల తేడాలను పరిశీలిద్దాం.

BRAOU

మనం మొదటి అధ్యాయంలో పేర్కొన్నట్లు ఇరవైయ్యోవ శతాబ్దం తొలిదశ వరకు అంతర్జాతీయ సంబంధాలు చాలావరకు యూరోపియన్ అగ్రరాజ్యాల మధ్యగల సంబంధాలుగానే అన్వయింపబడినాయి. ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా ఖండాలలోని రాజ్యాలు వివిధ యూరోపియన్ దేశాల వలస రాజ్యాలుగా పరిగణింపబడినాయి. అమెరికా పందొమ్మిదవ శతాబ్ది వరకు మన్రోసిద్ధాంతం ఆధారంగా ప్రపంచములోని మిగిలిన రాజ్యాలతో ఏవిధమైన సంబంధాలను పెట్టుకోకుండా ఒక రకమైన ఏకాంత విధానాన్ని పాటించింది. ఈ కారణంగా ఐరోపా ఖండంలోని అగ్రరాజ్యాలు మాత్రమే అంతర్జాతీయ రాజకీయాలలో అగ్ర తాంబులం పుచ్చుకొని, తమ ఆధిక్యతను చూపించుకుంటూ చిన్న చిన్న రాజ్యాలకు ఏవిధమైన రాజకీయ ప్రాధాన్యతను కాని, దౌత్యవ్యవహారాలలో ప్రాతినిధ్యం లేకుండా చేయడంలో సఫలీకృతమైనాయి. 1815 వియన్నా కాంగ్రెసులో చిన్న రాజ్యాలకు ఏవిధమైన ప్రాతినిధ్యం ఇవ్వలేదు. సరికదా ఎడ్విన్ డికిన్సన్ చెప్పినట్లు, అగ్రరాజ్యాలు తమ అభిప్రాయాలకు అనుగుణంగా ఐరోపా చిత్రపటం రూపు రేఖలను మార్చివేసి, పోలెండ్ విభజనం, స్విట్జర్లాండ్ తటస్థీకరణను నిర్ధారించడం జరిగింది. అదే విధంగా నదులలో స్వేచ్ఛా నౌకాయానానికి సంబంధించిన అంతర్జాతీయ న్యాయసూత్రాలను, దౌత్య వ్యవహర్తల హోదాలు, బానిస వ్యాపార నిరోధం మొదలైన విషయాలకు సంబంధించిన మార్గదర్శక సూత్రాలను కూడ అగ్రరాజ్యాలే నిర్ణయించినాయి. చిన్న రాజ్యాలకు ఎటువంటి ప్రాధాన్యతను ఇవ్వలేదు. ఈ ధోరణి 1899, 1907 హేగ్ శాంతి సమావేశాలలో కూడ ప్రస్ఫుటమైంది. 1899 హేగ్ శాంతి సమావేశంలో 26 చిన్న రాజ్యాలకు

ప్రాతినిధ్యం కల్పించినప్పటికీ, ఆ సమావేశాలలో పెద్ద రాజ్యాల అవసరాలకు, అభిప్రాయాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. పెద్ద రాజ్యాలకు అంతర్జాతీయంగా ఎక్కువ బాధ్యతలు ఉన్నాయని చిన్న రాజ్యాల బాధ్యతలను కూడ పెద్ద రాజ్యాలే సక్రమంగా గుర్తించి నిర్వహించగల మనేడి పెద్దన్న మనస్తత్వాన్ని అగ్రరాజ్యాలు కలగి వుండేవి. చిన్న రాజ్యాల మధ్య సంఘర్షణలో అడగకుండానే పెద్దరాజ్యాలు కలుగజేసుకొని పరిష్కార మార్గాలను సూచించేది. కాని ఆధునిక దౌత్య నీతిలో రాజ్యాల మధ్య వున్నటువంటి విచక్షణకు అవకాశం లేదు. చిన్న రాజ్యాలకు, అగ్రరాజ్యాలకు ఒకే విధమైన ప్రాధాన్యత, ప్రాతినిధ్యం లభిస్తోంది. అంతేకాకుండా కొన్ని సమయాలలో చిన్న రాజ్యాలు సంఘీభావంతో వ్యవహరించి, సంఖ్యాబలం ఆధారంగా అగ్రరాజ్యాల అభిప్రాయాలను కూడా ప్రక్కకు నెట్టి, తమ అభిప్రాయాలకు అనుగుణంగా అంతర్జాతీయ సమావేశాలలో నిర్ణయాలు తీసుకొనేటట్లు చేయగలుగుతున్నాయి.

వీటికి తోడు ఆనాడు అగ్రరాజ్యాల దౌత్య వ్యవహర్తలు కొన్ని సామాన్యమైన ప్రత్యేక లక్షణాలను కలిగి ఉండేవారు. ఒక స్థాయికి చెందిన విద్య, అనుభవం, అర్హతలతో బాటు ఒకేరకమైన సామాజిక నేపథ్యం కలిగి, వారి సామూహిక లక్ష్యం అంతర్జాతీయ శాంతిని పరిరక్షించటంగా భావించేవారు. అందు వలననే వారు కొన్ని సమయాలలో వారి వారి స్వదేశీ ప్రభుత్వాల మధ్యగల విభేదాలతో ప్రమేయం లేకుండా ఈ సామూహిక దౌత్యవర్గం తమంతటతానే చొరవ తీసుకొని శాంతియుత పరిస్థితులు నెలకొనేటట్లు చర్యలు తీసుకొనేవారు. ఉదాహరణకు 1913 బాల్కన్ సంక్షోభ సమయంలో తమ తమ ప్రభుత్వాల మధ్య విభేదాలున్నప్పటికి ఫ్రాన్స్, రష్యా, జర్మనీ, ఆస్ట్రియా, ఇటలీ దేశాల దౌత్య ప్రతినిధులు సంయుక్తంగా చొరవ తీసుకొని ఆ సంక్షోభాన్ని పరిష్కరించడం ద్వారా అది అంతర్జాతీయ యుద్ధం కాకుండా నివారించగలిగారు. కానీ నేడు ఆధునిక దౌత్య నీతి నిర్వహణకు, సమాజంలోని, ఒకేస్థాయిలో నున్న వ్యక్తులను గాక వివిధ ప్రభుత్వాలు, తమ రాజకీయ పార్టీకి చెందిన నిపుణులు, సివిల్ సర్వీసులోను, విదేశాంగ సర్వీసులోను నిపుణత సంపాదించిన వ్యక్తులను దౌత్య కారులుగా నియోగిస్తున్నారు. అందువల్ల కొన్ని కొన్ని సమయాలలో సమాజంలోని అట్టడుగు వర్గాలకు చెందిన వ్యక్తులు కూడ, తమ ప్రతిభను ఆధారంగా చేసుకొని దౌత్యవేత్తగా నియోగించబడుతున్నారు.

ప్రాచీన దౌత్యనీతిని రహస్య దౌత్య నీతిగా కూడ పేర్కొనవచ్చు. సమావేశాలలోని సంభాషణలను, సంప్రదింపుల సారాంశాలను గోప్యంగా ఉంచి, ఒప్పందం కాని, సంధికాని కుదిరే పర్యంతం వాటి వివరాలను సామాన్య ప్రజానీకానికి కాని, ఒప్పందంతో సంబంధంలేని ఇతర దేశాల ప్రతినిధులకు కాని తెలియ నిచ్చే వారు కారు. అట్లాకాక ఆ వివరాలు బహిర్గతమైతే ఆయాదేశాల ప్రజలు కలిగించే అవకాశాలు ఎక్కువ అని వారి దృఢ విశ్వాసం. అంతేగాక కారణాంతరాలవలన, సమావేశ అనంతరం ఒక అంగీకారం కాని, ఒప్పందం కాని కుదరని క్షణంలో, అట్టి ఒప్పందం ఎందుకు కుదరలేదో అందరికి తెలిసిన క్షణంలో, ఆ తరువాత భవిష్యత్‌లో అటువంటి సమావేశానికి అవకాశముండదు. సరికదా కొన్ని కొన్ని సమయాలలో ఈ విభేదాలు బహిర్గతం కావటం వల్ల ఆయాదేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొనే అవకాశం కూడ కలగవచ్చు. ఆకారణంగానే సమావేశ వివరాలను రహస్యంగా ఉంచకపోయినట్లైతే సంప్రదింపులు అసాధ్యం అని భావించేవారు. ప్రధమ ప్రపంచ సంగ్రామానికి ముందు జరిగిన సంధులు, ఒప్పందాలు చాల వరకు రహస్య దౌత్యనీతి విధాన ఫలితాలేనని పేర్కొనడం

BRAOU

అతిశయోక్తి కాదు. ఆధునిక దౌత్యనీతిని బహిరంగ దౌత్యనీతిగా పేర్కొనవచ్చు. బహిరంగ చర్చల ద్వారా కుదుర్చుకొన్న బహిరంగ ఒడంబడికల ద్వారానే ప్రపంచ శాంతి సాధ్యమన్న వుడ్రోవిల్సన్ సూక్తి అనుసరించి, సంప్రదింపులలో రహస్య విధానాన్ని నిరసించడం జరిగింది. అందువల్లే నేడు ఆధునిక దౌత్య నీతిలో భాగంగా బహిరంగ సంప్రదింపులను, ఒప్పందాలను అంతర్జాతీయంగా సమర్థించడం జరుగుతోంది.

ప్రాచీన దౌత్య నీతికి, ఆధునిక దౌత్య నీతికి మధ్య విభేదం కూడా ఉంది. ప్రాచీన దౌత్యనీతిలో దౌత్యకారులకు చాలా ఎక్కువ విచక్షణాధికారం, స్వేచ్ఛ ఉండేది. ఇరవైయ్యో శతాబ్దానికి ముందు రవాణా సౌకర్యాలు, ప్రసార సాధనాలు విస్తృతంగా ప్రచారంలోనికి రాని కారణంగా దౌత్యకారులు ఒక్కసారి తమ స్వదేశాన్ని వదిలిపెట్టిన తరువాత, వారి దేశాలనుండి వార్తలు చేరాలంటే చాలా ఎక్కువ కాలం పట్టేది. చాలా సందర్భాలలో వారి స్వదేశాలనుండి ఉత్తర్వులు చేరేసరికి, ఆ ఉత్తర్వులకు ప్రయోజనం ఉండేదికాదు. అప్పటికే సంప్రదింపులు ముగించడం ఒక అంగీకారానికి రావటం జరిగేది. ఈ కారణంగా దౌత్యకారులు సామాన్యంగా తమదేశ మౌలిక విదేశాంగ విధానాన్ని దృష్టిలోపెట్టుకొని, తమరాజ్య ప్రయోజనాలు పరిరక్షింపబడే విధంగా స్వంత బాధ్యతపై కొంత వరకు దౌత్య నీతిని నెరపుతూ ఉండేవారు. అందువల్లే ఆరోజులలో ఒకదేశ విదేశాంగనీతి ఆదేశరాయబారుల ప్రతిభ సామర్థ్యాలపై ఆధారపడి ఉండేది. చాక చక్యంగల రాయబారులు నిర్ణయాలను తమకు తాముగా తీసికొని, వాటిని సమర్థించుకొనే ప్రయత్నం చేయగా, అటువంటి సమర్థతలేని వారు కొన్ని సమయాలలో తమ స్వదేశం నుండి తగిన ఆదేశాలు రాలేదనే నెపంతో తన దేశాలకు వచ్చిన మంచి అవకాశాలను జారవిడుచుకొనేవారు. లార్డ్ మామ్స్బరి (Lord Malmesbury) సర్ హ్యూజ్ ఎలియట్ (Sir Huge Eiliot,) సర్ హెన్రీ బుల్వర్ (Sir Henery Bulwer) వంటి దౌత్య కారులు అతి చొరవలో నిర్ణయాలు తీసుకొని చాలపేరు ప్రఖ్యాతులు గడించారు. లార్డ్ స్ట్రాట్ ఫర్డ్ డి రెడ్ క్లిఫ్ (Lord Stratford de Redcliffe) అనే దౌత్యవేత్త క్రిమియాయుద్ధానికి మూలకారకుడనే పేరు తెచ్చుకున్నాడు. కాని ఇరవైయ్యో శతాబ్దంలో రవాణా సౌకర్యాలు, ప్రసార సాధనాలలో వచ్చిన విప్లవాత్మకమైన మార్పులు కారణంగా దౌత్యవేత్తలకు స్వతంత్రంగా, తమ విచక్షణకు అనుగుణంగా వ్యవహరించే అవకాశం తగ్గిపోయింది. రవాణా సౌకర్యాలలో వచ్చిన మార్పులు కారణంగా ఈ రోజున ప్రపంచములోని ఏమారుమూల ప్రాంతానికైనా కొన్ని గంటలలో వెళ్ళగలుగుతున్నారు. అదే విధంగా ప్రపంచములోని ఏదేశరాజధానిలోనైనా కొన్ని నిమిషాలలో ప్రసార సంబంధాలను నెలకొల్పుకొన గలుగుచున్నారు. ఆకారణంగా ఏదైనా ముఖ్య విషయమై సంప్రదింపులు జరపాలంటే ఆదేశ రాజ్యాధిపతి లేదా ప్రభుత్వాధిపతే స్వయంగా సమావేశాలకు వెళ్ళి చర్చలలో పాల్గొనుచున్నారు. కొన్ని నిమిషాలలో వివిధ దేశాధిపతులు లేదా ప్రభుత్వాధిపతులు లేదా విదేశాంగ మంత్రులు ఒకరితో నొకరు సంబంధించగలుగుతున్నారు. ఒక దౌత్య ప్రతనిధులను చర్చలకు పంపించినా, అభివృద్ధి చెందిన ఆధునిక ప్రసార సాధనాల ద్వారా వారు ఏ విధంగా సంప్రదింపులు జరపాలో అడుగడుగునా, వారిని నిర్దేశించ గలుగుతున్నారు. అందువలననే ఆధునిక దౌత్యనీతిలో, దౌత్యప్రతి నిధులకు విచక్షణాధికారం, స్వాతంత్ర్యం తగ్గిపోయి ఒకవిధంగా దౌత్యనీతి ప్రాధాన్యత కూడ తగ్గిందని చెప్పవచ్చు.

BRAOU

## 19.10.0 ఆధునిక దౌత్యనీతి - వివిధ రూపాలు

ఆధునిక దౌత్యనీతి వివిధ రూపాలలో కన్పిస్తోంది. వాటిలో ముఖ్యమైనవి.

### 19.10.1 ప్రజాస్వామ్య - బహిరంగ దౌత్యనీతి

ఇరవైయ్యోశతాబ్దంలో ఎక్కువ ప్రాచుర్యం పొందిన దౌత్యనీతి ప్రజాస్వామ్య దౌత్యనీతి. ప్రజాస్వామ్య సిద్ధాంతం ప్రకారం ఒక దేశం దౌత్యనీతి విధానం ఆదేశ ప్రజల అభిప్రాయాలను, ఆకాంక్షలను అవసరాలను ప్రతిబింబించేదిగా ఉండాలి. దీనినే 'బహిరంగ దౌత్యనీతి' గా కూడ పేర్కొనవచ్చు. మొదటి ప్రపంచ యుద్ధ సమయములో అప్పటి అమెరికా అధ్యక్షుడు వుడ్రోవిల్సన్ ప్రకటించిన 14 సూత్రాలలో మొదటిది, అంతర్జాతీయ శాంతి స్థాపనకు 'బహిరంగ సంప్రదింపుల ద్వారా బహిరంగ ఒడంబడికలను ఏర్పాటుచేసుకోవాలని సూచించింది. రహస్య దౌత్యనీతి మొదటి ప్రపంచ యుద్ధానికి దారి తీసిందని ఆయన అభిప్రాయపడ్డారు. గతంలో రాచరిక ప్రభుత్వాలలో దౌత్యనీతి ఏవిధంగా నిర్వహించబడినప్పటికీ ఆధునిక యుగంలో ప్రజాస్వామ్య ప్రభుత్వాలు దౌత్యనీతిని బహిరంగంగానే నిర్వహించాలని చాలామంది రాజకీయవాదుల అభిప్రాయం. ప్రజాస్వామ్యంలో ప్రజలే నిజమైన పాలకులై నందువల్ల, వారికి తెలియకుండా, వారి ప్రమేయం లేకుండా విదేశాంగ విధానాన్ని మలచుకోవడంగానీ, ఆవిధానాన్ని రహస్య దౌత్యనీతి పద్ధతిలో అమలు పర్చడంకానీ, విదేశాలతో రహస్య ఒడంబడికలు కుదుర్చుకోవటం కానీ అనర్థదాయకమని వీరి వాదం. ఈ అభిప్రాయం రోజు రోజుకూ ప్రాచుర్యాన్ని పొందుతోంది.

BRAOU

ప్రజాస్వామ్య దౌత్యనీతి ఎంతగా ప్రాచుర్యాన్ని పొందినప్పటికి దానిలో ఎన్నో లోపాలున్నాయి. హెరాల్డ్‌నికొల్సన్ పేర్కొన్నట్లు ప్రజాస్వామ్యంలో ప్రజలు అభిప్రాయాలను వ్యక్త పరుస్తారేకాని, వాటి ఫలితాలకు బాధ్యత వహించరు. వారికి అంతర్జాతీయ వ్యవహారాలపైన, విదేశాంగ విధానంపైన సరియైన అవగాహన, ఆకళింపు ఉండవు. అందువల్ల వారు దౌత్యనీతికి సంబంధించి దూరదృష్టితో, ఆచరణాత్మకమైన అభిప్రాయాలను నిర్దిష్టంగా వ్యక్తీకరించలేరు. అంతేకాకుండా ప్రజాస్వామ్య దౌత్యనీతిలో ఎంతో కాలయాపన జరుగుతుంది. ప్రతి నిర్ణయం ప్రజాభిప్రాయాన్ని తెలుసుకొని, దాని కనుగుణంగా తీసుకోవాలంటే ఎంతో జాప్యం జరగటానికి, తద్వారా దౌత్యనీతి లక్ష్యాలే దెబ్బతినడానికి అవకాశముంటుంది. ఈ విధంగా ప్రజాస్వామ్య దౌత్యనీతిలో నిర్ణయాలు తీసికోవటంలో ఎన్నో లోపాలు వున్నప్పటికీ, దాని లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొని ప్రజాస్వామ్య దౌత్యనీతిని వివిధ రాజ్యాలు సమర్థించడం జరుగుతోంది.

### 19.10.2 నియంతృత్వ దౌత్య నీతి

ఇరవయ్యో శతాబ్దంలో ముఖ్యంగా రెండు ప్రపంచ యుద్ధాల మధ్య ఆవిర్భవించిన నియంతృత్వ ప్రభుత్వాలు అనుసరించిన దౌత్యనీతి విధానం అంతర్జాతీయ రంగంలో ఎన్నో సమస్యలకు మూలకారణమైంది. ఈ రాజ్యాలు ఇతర రాజ్యాల పట్ల సత్సం బంధాలను పెంపొందించుకొనే మార్గాలను కాక, జాతీయ దురహంకార, దురాక్రమణ విధానాలను అనుసరించాయి. తమ కందుబాటులో ఉన్న అన్ని

రకాల సైనిక, రాజకీయ, ఆర్థిక, ప్రచార, దౌత్య సంబంధమైన - వనరులను - తమ రాజ్య వ్యాప్తికి, ఇతర రాజ్యాల అస్థిరత్వాన్ని పెంపొందించుకొనడానికి, ఇతర రాజ్యాల ప్రభుత్వాలను పడగొట్టడానికి ఈ రాజ్యాలు వినియోగించాయి. ఉదాహరణకు రెండు ప్రపంచ యుద్ధాల మధ్య జర్మనీలో ఏర్పాటైన నాజీ ప్రభుత్వం, ఇటలీలో వున్న ఫాసిస్టు ప్రభుత్వం, స్టాలిన్ ఆధ్వర్యంలో రష్యాలో ఉన్న సామ్యవాద ప్రభుత్వాలను ఈరకమైన విధానాలను అనుసరించిన ప్రభుత్వాలుగ పరిగణించవచ్చు. ఈ ప్రభుత్వాల ఆధ్వర్యంలో దౌత్యనీతి అనేది కుతంత్రాలకు, గూఢచారి కార్యకలాపాలకు, రహస్య కార్యక్రమాలకు నిలయమై తమ ప్రభుత్వాల దురాక్రమణ విధానాలను అమలు పరచే సాధనంగా రూపుదిద్దుకొంది. వివిధ ప్రభుత్వాల మధ్య విభేదాలను రేకెత్తించడంలోను, అంతర్జాతీయంగా అశాంతిని పెంపొందించడంలోను, వివిధ రాజ్యాల మధ్య అపనమ్మకాలను ప్రోత్సహించడంలోను నియంతృత్వ దౌత్యనీతి ప్రముఖపాత్ర నిర్వహించింది. ఈ కారణంగానే నియంతృత్వ దౌత్యనీతి, దౌత్యకారులు తమ గౌరవాన్ని ప్రాధాన్యతను అంతర్జాతీయంగా కోల్పోయారు.

## 19.10.3 సమావేశ దౌత్యనీతి

ఇరవైయ్యో శతాబ్దంలో ఎక్కువగా ప్రాచుర్యం పొందిన దౌత్యనీతి సమావేశా దౌత్యనీతి అని కూడ అంటారు. వాస్తవానికి, అంతర్జాతీయ రంగానికి యిది కొత్త కాకపోయినప్పటికీ, మొదటి ప్రపంచ యుద్ధానంతరము బాగా ప్రాచుర్యంలోనికి వచ్చి, రెండవ ప్రపంచ యుద్ధం తరువాత విరివిగా వాడకంలో ఉంది. ఈ నాడు అంతర్జాతీయ రంగంలో ప్రతి సంవత్సరము సుమారు ఆరునుండి పదివేల వరకు అంతర్జాతీయ సమావేశాలు నిర్వహించబడుతూ వున్నాయి. ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో కూడ ప్రతి సంవత్సరము సుమారు 5,000కు మించి వివిధ సభ్య రాజ్యాల ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. ఈ సమావేశాలలో వివిధ రాజ్యాల దౌత్య కారులు తమ సామూహిక ప్రయోజనాలను సాధించుకోవటానికి, కలసికట్టుగా, ఉమ్మడిగా వివిధ విషయాలను చర్చిస్తూ, తమ తమ రాజ్యాల విదేశాంగ విధాన లక్ష్యాలకు అనువుగా ఒక అంగీకారానికి రావడం జరుగుతోంది. సమకాలీన అంతర్జాతీయ రంగంలో ఈ అంతర్జాతీయ సమావేశాల వ్యాప్తి, ప్రాధాన్యం పెరగడంతో విదేశాంగ మంత్రుల మీద, విధాన నిర్ణేతల మీద పని ఒత్తిడి చాలా ఎక్కువగా పెరిగింది. ఉదాహరణకు జేమ్స్ ఎఫ్.బరన్స్ (James F. Burnes) అమెరికా విదేశాంగ మంత్రిగా ఉన్న 562 రోజులలో, 350 రోజులనం (62 శాతం సమయాన్ని) అంతర్జాతీయ సమావేశాలకు హాజరవుతూ గడిపారు. దీనిని బట్టి అంతర్జాతీయ రంగంలో సామూహిక దౌత్యనీతి ఎంతగా వ్యాప్తి చెందిందీ మనకు తేటతెల్లమవుతుంది. ఈ విధమైన వ్యాప్తికి, ప్రాధాన్యతకు ముఖ్య కారణం అంతర్జాతీయ యుద్ధ నివారణకు ఈ సమావేశాలు కృషిచేయటమే. అంతేగాక ఈ సమావేశాల నిర్వహణ పద్ధతులలో ఉన్న సరళత్వం, లాంచన ప్రాయం కాని యిష్టాగోష్టి సంభాషణలకు అవకాశం, సభ్యుల మధ్య ఉన్న పరస్పర పరిచయాలు, వ్యక్తిగత స్నేహాలు సమావేశ ఫలితాల బహుళ ప్రచారం సామూహిక దౌత్యనీతి ఎక్కువ ప్రచారంలోనికి రావటానికి దోహదం చేశాయి.

## 19.10.4 శిఖరాగ్ర వ్యక్తిగత దౌత్యనీతి

ప్రాచీన దౌత్యనీతి కేవలం దౌత్యకారులకే పరిమితమై ఉంటే ఆధునిక దౌత్యనీతి దౌత్యకారులకే వదలివేయబడటం లేదు. నేడు వివిధ దేశాల విదేశాంగ మంత్రులు నిరంతరం ప్రపంచ మంతటా

పర్యటిస్తూ విదేశాల రాజ్యాధికారులను, వారి విదేశాంగ మంత్రులను కలుసుకుంటూ అత్యవసర విషయాలను చర్చిస్తున్నారు. అంతేగాకుండా ప్రత్యేక శాఖలకు చెందిన మంత్రులతో స్వయంగా విషయాలను చర్చిస్తున్నారు. నీటికి తోడు నేడు రాజ్యాధిపతులు, ప్రభుత్వాధినేతలు కూడ స్వయంగా దౌత్యనీతి వ్యవహారులలో పాలుపంచుకొంటున్నారు. ఈ విధంగా రాజ్యాధినేతలు ప్రభుత్వాధినేతలు కూడా తమ రాజ్య ప్రతినిదులుగా స్వయంగా దౌత్య సంభాషణలలో పాల్గొని ఒప్పందాలను బడం బడికలను కుదుర్చుకోవడాన్నే శిఖరాగ్ర దౌత్యనీతిగా వ్యవహరిస్తున్నారు. ఐక్య రాజ్యసమితి ఆవిర్భావం ప్రక్రియలో చోటుచేసుకున్న అట్లాంటిక్ ఛార్టర్ సమావేశం 1941 (చర్చిల్, రూజ్‌వెల్ట్), కైరో సమావేశం, 1943 (చర్చిల్, రూజ్‌వెల్టు, చి యాంగ్ - కై షేక్) టెహరాన్ సమావేశం. 1943 (చర్చిల్, రూజ్‌వెల్టు. చియాంగ్- కై షేక్, స్టాలిన్, యాల్టా సమావేశం, 1945 (చర్చిల్ - రూజ్‌వెల్టు, చియాంగ్ కై షేక్, స్టాలిన్), పోట్స్‌డామ్ సమావేశం, 1945 (చర్చిల్, స్టాలిన్ ట్రూమయన్‌లను శిఖరాగ్ర సమావేశాలుగా పేర్కొనవచ్చు. అదేవిధంగా ఆసియా, ఆఫ్రికా రాజ్యాల బాండుంగ్ శిఖరాగ్ర సమావేశం, 1955, అలీన రాజ్యాల శిఖరాగ్ర సమావేశాలు, ఆఫ్రికా సమైక్యతా వ్యవస్థ (Organization of African Unity) ఆధ్వర్యంలో నిర్వహించబడే ఆఫ్రికా రాజ్యాల శిఖరాగ్ర సమావేశాలు ఈ కోవకు చెందినవే.

శిఖరాగ్ర సమావేశాలు కారణంగా రాజ్యాధిపతులు, ప్రభుత్వాధిపతుల మధ్య వ్యక్తిగత సంబంధాలు ఏర్పాటు కావడానికి తద్వారా రాజ్యాల మధ్యనున్న అపనమ్మకాలు, విశ్వాస రాహిత్యం తొలగిపోయి సత్సంబంధాలు అభివృద్ధి చెందడానికి వీలు కల్గుతోంది. దౌత్య సంభాషణలలో విధాన నిర్ణేతలే స్వయంగా పాల్గొనడం వలన, సంభాషణా ప్రక్రియలో ఏవైనా ప్రతిబంధకాలు ఎదురైనపుడు సత్వరమే తగిన నిర్ణయాలు చేయుడానికీ, జాప్యం లేకుండా ఒక అంగీకారానికీ, ఒప్పందానికీ రావడానికీ అవకాశముంది. అదే విధంగా అంతర్జాతీయ వాస్తవాలను స్వయంగా పరిశీలించి అవగాహన చేసుకోవడానికి, తద్వారా ఆచరణాత్మకమైన విధానాలను రూపొందించటానికీ ఇటువంటి సమావేశాలు విధాన నిర్ణేతలకు ఉపకరిస్తాయి.

BRAOU

పైన వివరించిన దౌత్యనీతి రకాలు మాత్రమే గాక దౌత్య ప్రక్రియ స్వభావాన్ని బట్టి ఎన్నో రకాలైన దౌత్యనీతి వాడుకలోకి వచ్చింది. ఎ.ఎఫ్. కె ఆర్గాన్స్ దౌత్య నీతిని వాణిజ్య సరళి దౌత్యనీతి (Shopkeeper Diplomacy), యుద్ధ సరళి దౌత్యనీతి (Warrior Diplomacy) గా గుర్తించినాడు. శాంతి యుతంగాను, సహేతుకంగాను ఉండగలదని, యుద్ధసరళి దౌత్యనీతి తెలివైనదిగాను తగాయిదా రూపంలోను, చురుకుగాను ఉండగలదని ఆర్గాన్స్కి అభిప్రాయం. వ్యాపారస్తుడు ఏ పద్ధతిలో తన వ్యాపారాన్ని అభివృద్ధి పరచుకొని తన ఆశయాలను సాధించుకోగలడో అదే విధంగా వాణిజ్య సరళి దేత్యనీతి ఉంటుందని, యుద్ధవీరుడు తన చాతుర్యంతో, తొందరపాటుతో, ధైర్యసాహసాలతో ఏవిధంగా తన ఆశయాలు సాధించుకోగలడో అదే విధంగా యుద్ధ తరహాలో దౌత్యనీతి ఉండగలదని ఈతని అభిప్రాయం. హరాల్డ్‌ని కొల్సన్ ఇంచుమించు ఇదే విధమైన అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తూ బ్రిటీష్ దౌత్యనీతి వాణిజ్య పరమైన పద్ధతులలో కొనసాగటం వలన సాఫల్యం చెందిందని అన్నారు. మత వాదం, సవ్య వ్యవహారం, సహేతుకత్వం, రాజీ పద్ధతులులు బ్రిటీష్ దౌత్యనీతికి పట్టుకొమ్మలుగా నికొల్సన్ అభివర్ణించినారు. కానీ అదే సమయంలో ప్రతిదేశం ఎల్లకాలం ఒకే రకమైన దౌత్యనీతిని

కొనసాగిస్తుందని చెప్పలేం. మారుతున్న పరిస్థితులను బట్టి, అవసరాలను, ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని, అంతర్జాతీయ పరిసరాలకు అనుగుణంగా ప్రతిరాజ్యం తగిన దౌత్యనీతిని అనుసరిస్తూ ఉంటుంది. దౌత్య ప్రక్రియ స్వభావాన్ని బట్టి పింగ్‌పాంగ్ దౌత్యనీతి, నాడి దౌత్యనీతి (Sbuttle Diplomacy) వంటి పదాలు వాడుకలోకి వచ్చాయి.

## 19.11 దౌత్యనీతి - అంతర్జాతీయ న్యాయం

దౌత్యనీతి అనేది రాజ్య అవసరాలను పరిరక్షించే సాధనంగా ఇంతవరకు మనం చర్చించడం జరిగింది. అంటే దౌత్య నీతి లక్ష్యం రాజ్యం యొక్క జాతీయ ప్రయోజనాలను పరిరక్షించడం. అంతర్జాతీయ న్యాయం అంతర్జాతీయ రంగంలో వివిధ స్వతంత్ర రాజ్యాల మధ్య సామరస్య పూరితమైన సత్సంబంధాలు నెలకొనటానికి, ప్రతి స్వతంత్ర రాజ్యం ప్రపంచంలోని మిగిలిన స్వతంత్ర రాజ్యాలతో సమాన స్థాయిని సంపాదించుకోవడానికి, అంతర్జాతీయంగా శాంతి భద్రతలు నెలకొల్పటానికి, రాజ్యాల మధ్య తగాదాలు వచ్చినపుడు వాటిని పరిష్కరించుకోవటానికి అవసరమైన మార్గదర్శక సూత్రాలను నిర్దేశిస్తుంది. ఆవిధంగా అంతర్జాతీయ న్యాయం అంతర్జాతీయ శాంతి భద్రతల గురించి, రాజ్యాలను అవసరమైతే కొంతమేరకు జాతీయ ప్రయోజనాన్ని త్యాగం చేయమని కోరుతుంది. సిద్ధాంతరీత్యా ప్రతి దేశం తన అవసరాలను దృష్టిలో పెట్టుకొని, తన దౌత్యనీతిని అవలంభిస్తూ పోతే ప్రతి రాజ్యం అంతర్జాతీయంగా సంధి - సంప్రదింపులకు బదులు యుద్ధ వాతావరణాన్ని, రాజ్యాల మధ్య అపనమ్మకాన్ని ఎదుర్కోనవలసి వస్తుంది. అందుచేత ప్రతిరాజ్యం కూడ ఈ పర్యవసానాన్ని దృష్టిలో ఉంచుకొని, తమ దౌత్యనీతి లక్ష్యాన్ని కొంతమేరకు సడలించి, తన దౌత్యనీతి విధానం అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు లోబడి ఉండేటట్లు ప్రవర్తించవలసి ఉంటుంది. అంటే దౌత్యనీతి, యుద్ధనీతి, అంతర్జాతీయ న్యాయం మూడు ఒక విధంగా ఒక దానితో ఒకటి ముడిపడి ఉన్నాయని చెప్పవచ్చు.

BRAOU

సమకాలీన దౌత్యనీతిలో అంతర్జాతీయ న్యాయం పాత్ర అన్న వ్యాసంలోక్విన్సీరైట్, దౌత్యనీతికి - అంతర్జాతీయ న్యాయానికి మధ్యనాలుగు రకాలైన సంబంధాలున్నాయని పేర్కొన్నారు. వాటిని మనం సంక్షిప్తంగా పరిశీలిద్దాం. దౌత్యనీతి నిర్వహణకు అంతర్జాతీయ న్యాయం అస్తిత్వం చాల ఆవశ్యకమైంది. అంతర్జాతీయ న్యాయం మనుగడ లేనిదే దౌత్యనీతిని నెరపే అధికారం లేదు. దౌత్య కారుల ప్రత్యేక హక్కులు, రక్షణలు అంతర్జాతీయ న్యాయశాస్త్రంలో పొందుపరచబడి, అట్టి న్యాయం అమలులో ఉన్నంత మేరకే కొనసాగుతాయి. దౌత్యకారులకు విదేశాలలో ప్రత్యేక రక్షణలు లేనినాడు వారు అక్కడ సమర్థవంతంగా పనిచేయలేరు. సంప్రదింపులు జరిపే విషయాలను గురించి కొన్ని కనీస విశ్వాసాలు, సంప్రదింపుల ఫలితంగా కుదుర్చుకొన్న ఒప్పందాలు అమలు జరుప బడతాయన్న నమ్మకం, ప్రతిరాజ్యం తాను చేసుకొన్న ఒప్పందాలను గౌరవించగలదనే భావన లేని నాడు దౌత్య నీతిని నిర్వహించలేరు. ఒప్పందాలను కుదుర్చుకొనే విధానంలోను, అమలులోను, అభిప్రాయ భేదాలు వచ్చినపుడు తత్సంబంధిత రాజ్యాల కున్న రాజకీయ హక్కులు, న్యాయ హక్కులను అంతర్జాతీయ న్యాయం వివరించవలసి ఉంటుంది. విభిన్న దేశాల మధ్య పరస్పర విశ్వాసం, నమ్మకం లేని నాడు దౌత్యనీతికి బదులు ప్రచ్ఛన్న యుద్ధ పరిస్థితి ఏర్పడే ప్రమాదముంది. సంప్రదింపులలో ప్రతిరాజ్యం, ఇతర రాజ్యం పేర్కొన్న సంగతులను యదార్థాలని నమ్మిన తరువాతనే, ఒక అంగీకారానికి తద్వారా

ఒప్పందానికి రావడానికి అవకాశముంటుంది. ఉదాహరణకు ఒక దేశపు విమానం వేరొక దేశపు భూభాగంలోనికి వెళ్ళి అది ఒక అంతర్జాతీయ విమానంగా రూపుదిద్దుకొన్నపుడు, ఆవిమానం ఎంతమేరకు విదేశీ ప్రాంతంలోనికి చొచ్చుకొని వచ్చింది. ఆ విధంగా రావడానికి కారణం వాతావరణం అనుకూలంగా లేకపోవటం లేదా మనక లేదా అనివార్యమైన పొరపాటు వల్లనా మొదలైన విషయాలలో పరస్పర వాదనలను ఆ రెండు దేశాలు అంగీకరించిన పిమ్మటనే వాటి మధ్య దౌత్యనీతి - సంప్రదింపులు కొనసాగగలవు. అంతర్జాతీయ న్యాయం ఈ సంప్రదింపులకు అవసరమైన యదార్ధ పరిస్థితులను తెలిసికోవడానికి, మోసం, అసత్య పూరితమైన వాదనలను బహిర్గతం చేయడానికి అనువైన వాతావరణాన్ని కల్పిస్తుంది.

రెండవది, అంతర్జాతీయ న్యాయం దౌత్యనీతి నిర్వహణకు ఒక సాధనంగా ఉపకరిస్తుంది. దౌత్యనీతి లక్ష్యాలను సాధిచటానికి అవసరమైన మార్గాలను అంతర్జాతీయ న్యాయదౌత్య కారులకు సమకూరుస్తుంది. సంప్రదింపుల ద్వారా విబేధాలను పరిష్కరించుకొని ఒక అంగీకారానికి రావటానికి తత్సంబంధిత దౌత్యకారులకు పరస్పర అంగీకారమైన భాష ప్రక్రియావిధానాలు నియమనిబంధనావళి చాలా అవసరం. సంప్రదింపుల తరువాత ఏర్పడిన ఒడంబడిక నమూనారీతి, దానిని అమలు పరచటానికి వీలయ్యే చట్ట ప్రక్రియలు ఇవన్నీనుస్పష్టంగా లేనిది ఒడంబడికలు, ఏర్పరచుకోవటం కష్టం. ఒడంబడికల భాష, పద్ధతులు, వాటినే అమలుపరచే విధానం స్పష్టంగా లేకపోతే తరువాత కాలంలో ఆయా ఒడంబడికలు ఆయాదేశాల మధ్య స్నేహ పూరిత వాతావరణాన్ని నెలకొల్పడానికి బదులు వాటి మధ్య అవిశ్వాసం అపనమ్మకం, విద్వేషకర వాతావరణం నెలకొనటానికి దోహదం చేయవచ్చు. కాబట్టి రాజ్యాల మధ్య సంప్రదింపుల నిర్వహణకు పరస్పర అంగీకారమైన, విస్పష్టమైన భాష, ప్రక్రియలు వాటిని అమలు పరచే విధానాలు అవసరం. ఇవన్నీ అంతర్జాతీయ న్యాయశాస్త్రంతోనే లభ్యమౌతాయి. కాబట్టి ఈ విషయంలో దౌత్యనీతికి అంతర్జాతీయ న్యాయమే మార్గదర్శకమవుతుంది.

BRAOU

మూడవది తగాయిదాల పరిష్కారంలో కూడ అంతర్జాతీయ న్యాయం దౌత్యనీతికి సహాయకారిగా ఉపయోగపడుతుంది. మన జాతీయ అవసరాలు, జాతీయ సంస్కృతి, మన జాతీయ సంస్థలు విదేశాలలో భద్రంగా మనుగడ సాగించడానికి వీలుగా, వాటికి సంబంధించి విదేశీ ప్రభుత్వాలకు అంతర్జాతీయ న్యాయం మార్గదర్శక సూత్రాలను నిర్దేశిస్తుంది. వీటి రక్షణకు ప్రత్యక్షంగా వీటికి సంబంధించి విదేశీ ప్రభుత్వం అధికార పరిధులను, దౌత్యవేత్తల విధి నిర్వహణ పరిమితులను నిర్ణయించటం ద్వారా వాటి మనుగడకు అంతర్జాతీయ న్యాయం దోహదం చేస్తుంది. అదే విధంగా రాజ్యాల మధ్య వివాదాలు తలెత్తినపుడు, వెంటనే దౌత్యనీతి ద్వారా ఆ వివాదాన్ని పరిష్కరించుకోవటానికి ఆయా రాజ్యాలు ప్రయత్నించడం సహజం. కాని ఆప్రయత్నాలు విఫలమైనపుడు ఆవివాదాలను పరిష్కరించుకోవటానికున్న ప్రత్యామ్నాయ మార్గాలను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవడమా? లేదా పంచాయితీ (Arbitration) ద్వారా పరిష్కారమా? లేదా ప్రపంచ న్యాయస్థానానికి నివేదించడమా? మొదలైన మార్గాలను - అంతర్జాతీయ న్యాయం సూచిస్తుంది. అదే విధంగా ఆవివాద స్వభావాన్ని - అది రాజకీయ వివాదమా? లేదా న్యాయవివాదమా? లేదా అంతర్దేశీయ (Domestic) వివాదమా? అనే అంశాన్ని కూడా అంతర్జాతీయ న్యాయం నిర్ణయిస్తుంది. దానిని బట్టి వివాద పరిష్కారంలో దౌత్యనీతి విఫలమైనపుడు, ఆ తరువాత తీసుకొనవలసిన తదుపరి చర్యకు సంబంధించి అంతర్జాతీయ న్యాయం ఆయా రాజ్యాలకు తగిన మార్గాలను సూచిస్తుంది.

నాల్గవది, అంతర్జాతీయ న్యాయం దౌత్యనీతి నిర్వహణకు సాధనంగా ఉపయోగపడటమే కాకుండా, దౌత్యనీతి ఫలితంగా అభివృద్ధి చెందుతూ వుంటుంది. వాస్తవానికి అంతర్జాతీయ న్యాయం ఎక్కువగా సాంప్రదాయాల మీద (Conventions) ఆధారపడి ఉంటుంది. రాజ్యాల మధ్య వివాదం వచ్చినపుడు సంప్రదింపుల ద్వారా ఆవివాదాల పరిష్కారానికి సంబంధించి ఒక అంగీకారానికి రావటం జరుగుతుంది. ఈ అంగీకారం లిఖిత పూర్వకమైనపుడు, దానినే మనం 'ఒప్పందం' లేక 'ఒడంబడిక' అని పేర్కొంటాం. ఆ తరువాత కాలంలో ఇదేరకమైన సంఘర్షణలకు అంతర్జాతీయ రంగంలో పునరావృత్తమైనపుడు వాటి పరిష్కారానికి 'ఒప్పందాలు' మార్గదర్శక సూత్రాలుగా ఉపయోగింపబడతాయి. ఆ విధంగా ఈ ఒప్పందాలు వివిధ రాజ్యాల సమ్మతిని అంతర్జాతీయ సమావేశాలలో పొందినపుడు సూత్ర ప్రాయమైన సిద్ధాంతాలుగా రూపుదిద్దుకొని, న్యాయబద్ధతను (Legally Binding) సంతరించుకొని అంతర్జాతీయ న్యాయ శాస్త్రంలో ఒక భాగంగా పరిగణింపబడతాయి. అందువలననే వివిధ దేశాల మధ్య జరిగిన 'ఒప్పందాల సమ్మిళితమే, అంతర్జాతీయ న్యాయసూత్రాల సారాంశము' నియాన్లీవాడ్సన్ అనే రచయిత పేర్కొన్నారు. ఆ విధంగా దౌత్యనీతి అనేది అంతవరకు ఆచరణలో ఉన్న అంతర్జాతీయ న్యాయ సూత్రాలను ఆధారంగా చేసుకొని నిర్వహింపబడటమే కాకుండా నూతన అంతర్జాతీయ న్యాయసూత్రాల ఆవిర్భావానికి కూడ దోహదం చేస్తోంది. అంతర్జాతీయ న్యాయానికి సంబంధించి దౌత్యకారుల మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలు, వారు అపుడపుడు కలిసి కట్టుగా చేసిన ప్రకటనలు అంతర్జాతీయ న్యాయానికి పునాది రాళ్ళుగా ఉపయోగపడుతూ ఉంటాయి.

## 19.12 దౌత్యనీతి క్షీణ దశ - కారకాలు

BRAOU

రెండవ ప్రపంచ యుద్ధం తరువాత దౌత్యనీతి ప్రాధాన్యత చాలావరకు తగ్గిందని చెప్పవచ్చు. మొదటి ప్రపంచ యుద్ధానికి ముందు అంతర్జాతీయ సమాజాన్ని ప్రభావితం చేసిన విధంగా ఈనాడు దౌత్యనీతి తన ప్రభావాన్ని చూపించలేక పోతోంది. నిజానికి మొదటి ప్రపంచ యుద్ధం పరిసమాప్తితో దౌత్య నీతికి క్షీణదశ ప్రారంభమైందని చెప్పవచ్చు. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత అంతర్జాతీయ సమాజంలో గుణాత్మకంగా వచ్చిన అనేక మార్పులు దౌత్యనీతి తన ప్రభావాన్ని ప్రాధాన్యతను కోల్పోవటానికి దోహదం చేశాయి. వాటిని ఈ క్రింది విధంగా వివరించవచ్చు.

1. ఇరవయ్యో శతాబ్దంలో, ముఖ్యంగా రెండవ ప్రపంచ యుద్ధం తరువాత రవాణా ప్రసార సౌకర్యాలలో వచ్చిన విప్లవాత్మకమైన మార్పులు దౌత్యనీతి సరళిని ఊహకందని విధంగా మార్చి వేశాయి. రెండవ ప్రపంచ యుద్ధానికి ముందు శీఘ్రగతిని రాకపోకలు, సమాచార సౌకర్యాలు లేక పోవటంతో వివిధ రాజ్యాల పరస్పర రాజకీయ సంబంధాలను దౌత్యకారుల ద్వారా నిలబెట్టుకోవటానికి ప్రయత్నించేవి. కాని నేడు అధునాతన రవాణా సౌకర్యాలు, ఆధునిక దూరశ్రవణ, దూర దృశ్య యంత్ర పరికరాలు అభివృద్ధి చెందడంతో ప్రపంచంలోని ఏమూరుమూల ప్రాంతానికైనా కొన్ని గంటలలో వెళ్ళగలుగుతున్నారు. ఏమూరుమూలవ్యక్తితోనైనా కొన్ని నిమిషాలలో సంభాషణా సంబంధాలను నెలకొల్పుకో గలుగుతున్నారు. అంతేగాక, నేడు దౌత్యకారులకు, రాజకీయ నాయకులకు, సామాన్య ప్రజానీకానికి కూడ ప్రపంచంలోని నలు మూలలనుండి సమాచారం వార్తాపత్రికల ద్వారా, రేడియో, టెలివిజన్, తంతి - తపాలా సౌకర్యాల ద్వారా అతి తక్కువ కాలంలో అందుతోంది. అందువల్ల ఇతర దేశాలకు సంబంధించిన సమాచారం గురించి ఈనాడు దేత్యవేత్తల మీద ఎవరూ ఆధారపడుటలేదు.

న్యూక్లియర్ యుగంలో దౌత్యనీతి అన్న గ్రంధంలో లెస్టర్ బి. పియర్‌సన్ దౌత్యనీతికి ఆధునిక ప్రసార సమాచార సౌకర్యాలకుగల సంబంధాన్ని విశ్లేషణాత్మకంగా వర్ణించాడు. ఆధునిక ప్రసార, సమాచార సౌకర్యాలు దౌత్యనీతి రూపురేఖలనే మార్చివేసి నాయని ఈతను అభిప్రాయ పడినాడు. ఆధునిక రవాణా, ప్రసార సాధనాల కారణంగా నేడు దౌత్యనీతి నిర్వహణకు విధాన నిర్ణేతలు దౌత్యవేత్తల మీద ఆధారపడకుండా, వారే స్వయంగా దౌత్యనీతిని నిర్వహిస్తూన్నారు. ఈ కారణంగా విదేశాంగ విధానానికి, దౌత్యనీతికి మధ్యగల భేదం పూర్తిగా తుడిచి పెట్టుకొని పోవటమేగాక, దేశ విధాన నిర్ణేతలే తమ తమ దేశాల రాయబారులుగా కూడ వ్యవహరిస్తున్నారని పియర్సన్ అభిప్రాయపడ్డారు. దౌత్యకారులను విదేశాలకు పంపించినప్పటికి, దౌత్యనీతి నిర్వహణలో వారి ప్రతి చర్యను ఆధునిక ప్రసార సాధనాల ద్వారా విధాన నిర్ణేతలు నిర్దేశించగలుగు తున్నారు. అందువల్ల దౌత్యకారుల స్వతంత్రత తగ్గి పోవటమే కాకుండా, వారి పాత్రలు కూడ అర్థరహిత మగుచున్నాయని కొందరి వాదం.

2. ఆధునిక దౌత్యనీతి స్వభావంలో వచ్చిన మార్పులు కారణంగా కూడ దౌత్యనీతి విలువ సమకాలీన అంతర్జాతీయ సమాజంలో చాలవరకు తగ్గిపోయింది. మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో అప్పటి అమెరికా అధ్యక్షుడు వుడ్రోవిల్సన్ బహిరంగ సంప్రదింపుల ద్వారా కుదిరే బహిరంగ ఒడంబడికల' ద్వారానే ప్రపంచ శాంతి సాధ్యమని నొక్కి వక్కాణించినారు. ఆ తరువాత కాలంలో ఈ అభిప్రాయానికి ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువ ప్రాచుర్యం లభించి, రహస్య దౌత్యనీతిని అంతర్జాతీయ రంగంలో తిరస్కరించారు. ఆకారణంగా అంతర్జాతీయ రంగంలో వివిధ రాజ్యాల దౌత్య ప్రతినిధుల మధ్య జరుగుతున్న సమావేశాలు, సంప్రదింపుల వివరాలు దౌత్తవేత్తలు వివరించకుండానే, వార్తాపత్రికలు, ప్రసార సాధనాల ద్వారా ప్రపంచంలోని నలుమూలలా ఉన్న సామాన్య ప్రజానీకానికి తెలిసిపోతున్నాయి. సమావేశాల అనంతరం దౌత్యవేత్తలు ప్రత్యేకంగా చెప్పగలిగే విశేషాలంటూ ఏమి లేకుండా పోతున్నాయి. అంతేగాక అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశాలకు సంబంధించి చర్చలు జరుపవలసినపుడు రాజ్యాధినేతలు లేదా ప్రభుత్వాధి పతులు లేదా విదేశాంగ మంత్రులే స్వయంగా సమావేశాలలో పాల్గొనటంతో, దౌత్యవేత్తల ప్రాధాన్యత, దౌత్యవ్యవహారాలమీద యింతకు పూర్వమున్న ఆసక్తి చాలావరకు తగ్గిపోయింది.

BRAOU

3. దౌత్యనీతి ప్రాధాన్యత తగ్గిపోవటానికి దోహదం చేసిన యింకొక కారకం సమావేశ లేక పార్లమెంటరీ దౌత్యనీతికి అంతర్జాతీయంగా పెరుగుతున్న ప్రాచుర్యం, ఆదరణ. ఈనాడు అంతర్జాతీయ రంగంలో ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలోనే సుమారు 5,000 నుండి 10,000 వరకు వివిధ రాజ్యాల దౌత్యవేత్తలతో సమావేశాలు నిర్వహించబడుతున్నాయి. పరిష్కారం కావలసి ఉన్న అంతర్జాతీయ సమస్యలను సమావేశాలలో చర్చించి, పరిష్కార మార్గాలను అన్వేషించడం జరుగుతోంది. ఈ సమావేశాలను పార్లమెంటరీ సాంప్రదాయ పద్ధతిలో నిర్వహిస్తూ ఉంటారు అనగా చర్చలను బహిరంగంగా జరిపి, మెజారిటీ ఓటు ద్వారా నిర్ణయాలను తీసికొంటారు. అందువలన ఈ నిర్ణయాలను ప్రభావితం చేయడంలో దౌత్యవేత్తల పాత్ర చాలవరకు తగ్గిపోవటం జరుగుతోంది.

4. విదేశాంగ వ్యవహారాలలోను, అంతర్జాతీయ విషయాలలోను ప్రజాభిప్రాయానికి పెరుగుతున్న ఆదరణ కూడ దౌత్యనీతి ప్రభావాన్ని తగ్గించడానికి తోడ్పడుతోంది. రెండవ ప్రపంచ యుద్ధానికి ముందు విదేశీ వ్యవహారాలు, అంతర్జాతీయ రాజకీయాలు రాజ్యంలోని అత్యున్నత స్థాయిలో నున్న

వ్యక్తులకే పరిమితమై యుండేవి. సామాన్య ప్రజానీకానికి ఎటువంటి ప్రాధాన్యత, ప్రాతినిధ్యం ఉండేవి కావు. కానీ రెండవ ప్రపంచ యుద్ధం తరువాత వివిధ రాజ్యాలు ప్రజాస్వామ్య వ్యవస్థను అనుసరించడంతో ప్రభుత్వ వ్యవహారాలు ప్రజాభిమతానికి అనుగుణంగా నిర్వహించవలసిన పరిస్థితి ఏర్పడింది. ప్రజాభిమతానికి విరుద్ధంగా ప్రవర్తించే ప్రభుత్వాలను నియతకాలిక ఎన్నికలలో ప్రజలు అధికారం నుండి తొలగించగలుగుతున్నారు. ప్రజలు తమ అభిప్రాయాలను ప్రభుత్వ నిర్వహణ మీదనేగాక, రాజ్య విదేశాంగ విధానంపైన, అంతర్జాతీయ రాజకీయాలపైన వెలిబుచ్చడం జరుగుతోంది. అంతర్జాతీయ రంగంలో ప్రజలు సాధారణంగా అంతర్జాతీయ శాంతికి, రాజ్యాల మధ్య సత్సంబంధాల అభివృద్ధికి అనుకూలంగా ఉంటారు. కాబట్టి దౌత్యవేత్తలు తమ విధి నిర్వహణంలో ప్రభుత్వ అభిప్రాయాలనే కాకుండా, ప్రజాభిమతాన్ని ప్రజల మనోభావాలను ప్రతిబింబించవలసి ఉంది. ఈ కారణంగా దౌత్య వేత్త ఎటువంటి ప్రతిభావంతులైనప్పటికీ, దౌత్యనీతి నిర్వహణలో ప్రజల మెప్పుపొందే విధంగా వ్యవహరించవలసి ఉంటోంది. ఆధునిక ప్రసార సాధనాలు ఒకవైపు, ప్రజాభిప్రాయం మరొకవైపున దౌత్యవేత్త స్వతంత్రతను నియంత్రించి, అతని నిర్వహణ సామర్థ్యాన్ని అదుపు చేయగలుగుతున్నాయి.

5. అంతర్జాతీయ రంగంలో రెండవ ప్రపంచ యుద్ధం తరువాత అమెరికా, రష్యాలు అగ్రరాజ్యాలుగా ఆవిర్భవించడం కూడ దౌత్యనీతి క్షీణతకు దోహదం చేసింది. ఈ రెండు రాజ్యాల మధ్య కొనసాగిన ప్రచ్ఛన్న యుద్ధం కారణంగా దౌత్యనీతి పైన వివరించిన సాంప్రదాయిక పద్ధతులను అంతర్జాతీయ రంగంలో నెలకొల్పింది. సామ్యవాద ప్రభుత్వాలకు వ్యతిరేకంగా, అమెరికా పెట్టుబడి దారీ రాజ్యాలకు వ్యతిరేకంగా సామ్యవాద రష్యా వ్యవహరించడంతో ఆయా రాజ్యాలలో అస్థిరత ఏర్పడి అంతర్జాతీయ శాంతికి భంగం ఏర్పడింది. ఈ అగ్రరాజ్యాల దౌత్యవేత్తలు కూడ ఆరాజ్యాల అభిమతాలకు అనుగుణంగా ఇతర రాజ్యాల ప్రభుత్వాలను అస్థిరం చేయుటానికి, రాజ్యాలమధ్య అపనమ్మకాన్ని అసహనాన్ని పెంపొందించటానికి సాధనాలుగా ఉపయోగపడ్డారు. తత్ఫలితంగా దౌత్యనీతి నైతికంగా జనాకర్షణను కోల్పోయి, తన లక్ష్యాలను సాధించలేని పరిస్థితి ఏర్పడింది. దౌత్య నీతి లక్ష్యాల మీద, ప్రయోజనాలమీద, సమర్థతమీద అంతర్జాతీయంగా అపనమ్మకం ఏర్పడటానికి అవకాశం కలిగింది.

BRAOU

## 19.13 సమకాలీన అణుయుగంలో దౌత్యనీతి ఉపయుక్తత

ఆధునిక ప్రజాస్వామ్య యుగంలో ప్రాచీన దౌత్యనీతి స్థానం ఏమిటి? ప్రాచీన దౌత్యనీతి పద్ధతులకు నేటి అణుయుగంలో ఏమైనా ఉపయోగం ఉందా? అన్ని ప్రశ్నలు ఒకవైపున వినిపిస్తుంటే అణ్వాయుధాలతో కూడిన ఈ సమకాలీన అంతర్జాతీయ సమాజంలో అసలు దౌత్యనీతికి స్థానముందా? అని నేడు కొంతమంది ప్రశ్నిస్తున్నారు. నేడు దౌత్యనీతికి, ఇంతకు పూర్వం వివరించిన విధంగా కొంత విలువ ప్రాధాన్యత తగ్గినప్పటికీ, సమకాలీన అంతర్జాతీయ సమాజంలో దాని అవసరం లేదని మాత్రం చెప్పజాలం. పరిష్కరించవలసిన అంతర్జాతీయ సమాజంలో ఉన్నంతవరకు దౌత్యనీతికి స్థానం ఉంటుంది. అసలు సమస్యలన్నవేలేని రోజున లేదా సమస్యలు యుద్ధ మార్గాల ద్వారా తప్ప వేరే రకంగా పరిష్కారం కావు అని అనుకున్నపుడు దౌత్యనీతి అవసరంలేదు. సమస్యలు లేని అంతర్జాతీయ సమాజాన్ని మనం ఊహించలేం. అదేవిధంగా సమస్యలు వచ్చినపుడు యుద్ధాల

ద్వారానే వాటిని పరిష్కరించాలనుకుంటే యుద్ధాలు అనివార్య మవుతాయి. కాని నేటి అణుయుగంలో ప్రపంచ యుద్ధాలు ప్రపంచ సర్వ వినాశనానికి దారితీయగలవని, అణుయుద్ధాలు పరస్పర ఆత్మహత్యకు ప్రాథమిక సోపానాలని మన కందరకు తెలుసు. కాబట్టి సమస్యల పరిష్కారానికి ఈరోజు యుద్ధాన్ని సాధనంగా మనం ఊహించలేం. నిజానికి అంతర్జాతీయ సమాజంలో సమస్యలు తలెత్తినపుడు వాటిని మూడు మార్గాల ద్వారా పరిష్కరించుకోవచ్చునని చరిత్ర విశదీకరిస్తోంది. అది దౌత్యనీతి, యుద్ధం, పరిత్యాగం. వీటిలో యుద్ధాన్ని ఇంతకు పూర్వం చర్చించిన విధంగా, సమకాలీన అణుయుగంలో ఒక సమస్యా పరిష్కార సాధనంగా ఊహించలేం. అదే విధంగా ఏరాజ్యమూ తన జాతీయ సమాజంలో కొనసాగలేదు. కాబట్టి సమస్యల పరిష్కారానికి మనకున్న ఏకైక మార్గం దౌత్యనీతి. ఈవిధంగా దౌత్యనీతి అనేది ఈరోజుల్లో చాలా ప్రాధాన్యతను కలిగి ఉన్నదని చెప్పవచ్చు.

రెండవ ప్రపంచ యుద్ధం తరువాత, న్యూక్లియర్ బాంబులు, హైడ్రోజన్ బాంబులు, తదితర మారణాయుధాల ప్రాబల్యం అధికం కావడానికి పూర్వం, అంటే సుమారు 1945 - 1955 మధ్య కాలంలో ప్రపంచంలో ప్రచ్ఛన్న యుద్ధ వాతావరణం నెలకొంది. ఆరోజుల్లో అగ్రరాజ్యాలైన అమెరికా, రష్యాలు పరస్పర అవగాహనలేక, ప్రచ్ఛన్న యుద్ధ వాతావరణాన్ని విస్తరింపచేశాయి. ప్రతి అగ్రరాజ్యం, రెండవ అగ్రరాజ్యం ప్రాబల్యాన్ని అంతర్జాతీయంగా నిరోధించడమే లక్ష్యంగా వ్యవహరించాయి. అంతర్జాతీయ సమాజంలోని రాజ్యాలన్ని అగ్రరాజ్యాల న్యాయకత్వంలో రెండు సైనిక కూటలుగా విడిపోయి ద్విధ్రువ వ్యవస్థకు నాంది పలికాయి. ఈ రెండు కూటముల మధ్య నెలకొన్న సిద్ధాంత వైరుధ్యాలు, అంతర్జాతీయ రంగంలో ఆధిక్యత గురించిన ఆరాటం ఆయుధ పోటీకి దారితీశాయి. ఈ పరిస్థితులలో దౌత్యనీతికి అంతర్జాతీయ రంగంలో స్థానం లేకుండా పోయిందని చెప్పవచ్చు. కాని ఈ ప్రచ్ఛన్న యుద్ధ పరిస్థితి పరకాష్టకు చేరిన తరువాత దానిలోని లోపాలను రాజ్యాలు గ్రహించగలిగాయి. దాంతో అగ్రరాజ్యాలు పరస్పరం కొంతవరకు ఇతరులను అవగాహనచేసి కొని తిరిగి దౌత్యనీతి అవసరాలను పునరుద్ధరించాయి. ఇదే తరుణంలో అలీన దేశాలు దౌత్యనీతి విధానాలను ప్రోత్సహించి ప్రపంచంలోగల యుద్ధ మేఘాలను చాలావరకు విచ్ఛిన్నం చేయగలిగాయి. ఈ నాడు దౌత్యనీతి అవసరాన్ని ఎవ్వరూ తీవ్రంగా ప్రశ్నించజాలరు.

BRAOU

అయితే ప్రాచీన దౌత్యనీతికి గల స్థానం గురించి మాత్రం అభిప్రాయ భేదాలున్నాయి. ప్రసిద్ధ రాజనీతి శాస్త్రజ్ఞుడు హాన్స్‌జె మార్గెంథౌ నుండి వినటం ప్రాచీన దౌత్యనీతి యింతకు పూర్వం ఎంతకు ఉపకరించిందో, ఆధునిక దౌత్యనీతి విధానం నీతి సమ్మతమైనది. ప్రాచీన దౌత్య విధానం అవినీతికరమైంది, అప్రజాస్వామికమైంది, అన్న వాదన సముచితమైందికాదు. నాటి పరిస్థితుల ననుసరించి దౌత్య విధానం వ్యక్తిగతమైందిగాను, రహస్యమైందిగాను భావించబడగా, నేటి దౌత్యవిధానం సంస్థాపరమైందిగాను, బహిరంగ మైందిగాను భావించబడుతోంది. రాచరిక వ్యవస్థ అమల్లో ఉన్న రోజుల్లో రాజప్రతినిధులు రాజులకే బాధ్యులుగా ఉండేవారు. ఆరోజుల్లో దౌత్యనీతి ఆయా రాజ ప్రతినిధుల ప్రతిభావ్యుత్పత్తులపై ఆధారపడి ఉండటం సహజం. రవాణా ప్రసార సౌకర్యాలు లేని రోజుల్లో, ప్రజలు ప్రభుత్వ విధానాలలో శ్రద్ధ చూపించని రోజుల్లో రాజ ప్రతినిధులు ఆయా రాజుల అనుగ్రహం సంపాదించిన మేరకు స్వయం నిర్ణయాలు చేయగలిగేవారు. కాని ఆరోజుల్లో కూడ రాజులు తమ ఆస్థానంలోని ప్రముఖ వ్యక్తులను, మంత్రులను సంప్రదించేవారని, వారి సలహా సంప్రదింపుల మేరకు, దౌత్యకారుల నివేదికలు ఆధారంగా విదేశాంగ విధానాన్ని రూపకల్పన చేసికొనే వారని మనకు చరిత్ర ద్వారా తెలుస్తోంది.

అయితే కాలక్రమేణా ప్రపంచం అనేక రంగాలలో అభివృద్ధి చెందింది. జాతీయ ఉద్యమాల ద్వారా రాజకీయ చైతన్యం అధికమైనందున, సామ్రాజ్య వాదాన్ని ప్రక్కకునెట్టి, వలస రాజ్యాలు స్వతంత్ర రాజ్యాలయ్యాయి. రాచరిక వ్యవస్థల స్థానే ప్రజాస్వామ్య వ్యవస్థలు ఆవిర్భవించాయి. అస మర్థ ప్రజాస్వామ్యాలు కూలద్రోయబడి సైనిక నియంతృత్వాలు నెలకొల్పబడుతున్నాయి. ప్రజాస్వామ్య దేశాలలో పదే పదే ప్రభుత్వాలు మారుతున్నాయి. ప్రజాభిప్రాయానికి, ప్రజాప్రాతినిధ్యానికి నానాటికి ప్రాధాన్యం పెరుగుతోంది. ప్రజలు స్వాభావికంగా శాంతి కాముకులు, కాబట్టి వారు అంతర్జాతీయ సమాజంలోని సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవడానికి ప్రాధాన్యత నిస్తారే తప్ప యుద్ధాలను ఆశ్రయించరు. ఈ కారణంగా దౌత్యనీతికి ప్రత్యేక ప్రాధాన్యత వచ్చింది.

పారిశ్రామిక విప్లవం తరువాత ప్రపంచంలోని అన్ని దేశాలలోను వ్యవసాయ రంగంలోను, పారి శ్రామిక రంగంలో కూడ విప్లవాత్మకమైన మార్పులు వస్తున్నాయి. దేశాలు కొన్ని విషయాలలో స్వయం సమృద్ధిని సాధించుకోగలుగుతుంటే, మరికొన్ని విషయాలలో ఇతర దేశాలపై ఆధారపడవలసి వస్తోంది. వీటికి తోడు పాత సమస్యల స్థానే క్రొత్తసమస్యలు, కొత్త అవసరాలు తల ఎత్తుతూ ఉండటంవల్ల, ఇవి అనేక సందర్భాలలో త్వరిత నిర్ణయాలు లేకపోవటం వల్ల ఆధునిక దౌత్యనీతి ఆవిధానాలకు దోహదం లభించింది. గతంలో లాగా ఈ వ్యవహారాలను కేవలం దౌత్యవర్గానికి అప్పగించి ఊరుకుంటే ప్రయోజనం శూన్యమని విధాన నిర్ణేతలు అనుగ్రహించడంవల్ల తామే స్వయంగా రంగంలోకి దిగవలసి వస్తోంది. ఇది సహజంగానే శిఖరాగ్ర దౌత్యనీతికి దారితీసింది. ఈనాడు రాజ్యాధిపతులు, ప్రభుత్వాధిపతులు, విదేశాంగ మంత్రులు ఈ కారణంగానే విస్తృత పర్యటనలు చేస్తూ దౌత్యనీతి వ్యవహారాలలో పాలు పంచుకుంటున్నారు. ఉదాహరణకు లాల్ బహదూర్ శాస్త్రి-అయూబ్ ఖాన్‌ల శిఖరాగ్ర చర్చల ద్వారాను, శ్రీమతి ఇందిరాగాంధి - భుట్టోల శిఖరాగ్ర సమావేశాల ద్వారాను భారతదేశం, పాకిస్తాన్‌తో ముఖ్య ఒడంబడికలు చేసుకుంది. ప్రధాన మంత్రులు విదేశాంగ మంత్రుల స్థాయిలోనేగాక ఇతర శాఖల మంత్రుల స్థాయిలోనే గాక ఇతర శాఖల మంత్రులు కూడ వారి వారి శాఖలకు సంబంధించి, విదేశీ ప్రభుత్వాలతో స్వయంగా చర్చలు జరిపి నిర్ణయాలు తీసికొంటున్నారు. అదే విధంగా అలీన దేశాల సమావేశాలలోను, కామన్వెల్తు దేశాల సమావేశాలలోను, ఐక్యరాజ్యసమితి సమావేశాలలో కూడ దేశాధినేతలు, ప్రభుత్వాధిపతులు, విదేశాంగ మంత్రులు నిర్వ హించే సంభాషణలో దౌత్య సిబ్బంది యొక్క సహాయ సహకారాలు, మార్గదర్శికత్వం చాలా అవసరం. అవి లేకుండా వారు సమర్థవంతంగా చర్చలను కొనసాగించలేరు. ఆవిధంగా దౌత్య వేత్తలు శిఖరాగ్ర దౌత్యనీతి కారణంగా దౌత్య నిర్వహణలో పూర్తి బాధ్యతతో వ్యవహరించే అవకాశాలు తగ్గినప్పటికి, శిఖరాగ్ర సమావేశాలను ఏర్పాటు చేయుటంలోను, వాటిని నిర్వహించటానికి అవసరమైన మార్గదర్శక సూత్రాలను రూపొందించడంలోను, ఆసంభాషణలను నిర్వహించి, ఒప్పందాలను కుదుర్చుకోవటానికి అవసరమైన సమాచారాన్ని అందివ్వటంలోను దౌత్యవేత్తల, ఆధునిక దౌత్యనీతి పద్ధతుల ప్రాధాన్యతను మనం శంకించలేం. దౌత్యనీతి స్వభావంలో వచ్చిన మార్పులు కారణంగా, ఈనాడు దౌత్యనీతి కొంత ప్రభావాన్ని కోల్పోయినట్లు కన్పించినప్పటికీ, ఆధునిక యుగంలోదాని అవసరం, పరిధి చాల విస్తృత మయ్యానని చెప్పవచ్చు.

BRAOU

## 19.14 సారాంశం

అంతర్జాతీయ సంబంధాల అధ్యయనంలో దౌత్యనీతికి చాలా ప్రాధాన్యత ఉంది. వాస్తవానికి విదేశాంగ విధాన నిర్వహణ, దాని లక్ష్యాల సాధన దౌత్యనీతి సమర్థతపై ఆధారపడి ఉంటుంది. దౌత్యనీతి సాధారణంగా శాంతియుత పరిస్థితులను నెలకొల్పి, తద్వారా ఆరాజ్య జాతీయ ప్రయోజనాలను పరిరక్షించడానికి ప్రయత్నిస్తుంది. ఈ లక్ష్యాలను సాధించడానికి దౌత్యవేత్తలు సంక్లిష్టమైన అనేక విధులను నిర్వహించడానికి వీలుగా వారికి కొన్ని ప్రత్యేక హక్కులు, రక్షణలు కల్పించడం జరిగింది. అంతేకాకుండా మారిన అంతర్జాతీయ పరిస్థితులకు అనుగుణంగా దౌత్యనీతి స్వభావంలో నేడు అనేక మార్పులు చోటుచేసుకున్నాయి. తత్ఫలితంగా దౌత్యనీతి ఈనాడు మనకు అనేక రూపాలలో కన్పిస్తుంది. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత, అంతర్జాతీయంగా అగ్రరాజ్యాల మధ్య నెలకొన్న ప్రచన్నయుద్ధం కారణంగా దౌత్యనీతి కొంత వరకు తన ప్రభావాన్ని కోల్పోయినప్పటికీ, సర్వవినాశకరమైన అణ్వాయుధాల కారణంగాను, ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాలలో కొత్తగా రాజకీయ స్వాతంత్ర్యం పొందిన నూతన రాజ్యాల కారణంగాను, ఆర్థిక సమస్యలకు నేటి అంతర్జాతీయ సమాజంలో పెరిగిన ప్రాధాన్యత వల్లనూ దౌత్యనీతికి సమకాలీన అణుయుగంలో ఎంతో ప్రాముఖ్యత చేకూరింది.

— ఐ. దోసగిరిరావు

## 19.15 చదువవదగిన పుస్తకాలు


Hans J. Morganthau : **Politics Among Nations.**

Quincy Wright : **The Study of International Relations**

Mahendra kumar : **Theoretical Aspects of International Relations**


BRAOU

## 19.16 నమూనా పరీక్షా ప్రశ్నలు

**I. కింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయుండి.**

1. దౌత్యనీతిని నిర్వచించి, దౌత్యనీతికి విదేశాంగ విధానానికిగల సంబంధాన్ని వివరించండి?
2. ఆధునిక దౌత్యనీతికి, ప్రాచీన దౌత్యనీతికి మధ్యగల బేధాలను విశదీకరించండి?
3. సమకాలీన అణుయుగంలో దౌత్యనీతి పాత్రను విశ్లేషింపుము?
4. దౌత్యవేత్తల విధులు, కర్తవ్యాలను విమర్శనాత్మకంగా వివరింపుము.
5. దౌత్యనీతి లక్ష్యాలను పేర్కొనుము?
6. శిఖరాగ్ర దౌత్యనీతి అనగా ఏమి?

# భాగం-20 : భారతదేశ విదేశాంగ విధానం : దృక్పథాలు, సమస్యలు

విషయ క్రమం


20.1 లక్ష్యాలు

20.2 పరిచయం

20.3 విదేశాంగ విధాన కారకాలు

20.4 భారత విదేశాంగ విధానం - నెహ్రూ

20.5 భారత విదేశాంగ విధానం - ఇందిరాగాంధీ

20.6 భారత విదేశాంగ విధానం - మొరార్జీదేశాయి

20.7 భారత విదేశాంగ విధానం - ఇందిరాగాంధీ

20.8 భారత విదేశాంగ విధానం - రాజీవ్ గాంధీ

20.9 భారత విదేశాంగ విధానం - వి.పి. సింగ్

20.10 భారత విదేశాంగ విధానం - పి.వి. నరసింహారావు

20.11 చదువదగిన పుస్తకాలు

20.12 నమూనా పరీక్షా ప్రశ్నలు


BRAOU

## 20.1 లక్ష్యాలు

ఈ భాగాన్ని చదివాక మీరు,

- విదేశాంగ విధాన కారకాలు
- భారతవిదేశాంగ విధానం వివిధ ప్రధానమంత్రుల కాలంలో
- ఎలా పరిణామం చెందింది బాగా వివరించగలుగుతారు.

## 20.2 భారత విదేశాంగ విధానం

ప్రతి ఆధునిక ప్రభుత్వము అనేక అంశాలపై నిర్దిష్టమైన విధానాలను, ప్రణాళికలను రూపొంది స్తుంది. ప్రతిరాజ్యము తన రక్షణకై రక్షణ విధానాన్ని పారిశ్రామికీకరణకై పారిశ్రామిక విధానాన్ని

విద్యావ్యాప్తికై విద్యావిధానాన్ని, ఇతర రాజ్యాలతో సత్ సంబంధాలకోసం విదేశాంగ విధానాన్ని రూపొందిస్తుంది. ఆధునిక రాజ్యావతరణ తరువాత, అంతర్ జాతీయ వ్యవస్థ పటిష్టమైన తరువాత, రాజ్యాల మధ్య సంబంధాలు ఒక నిర్దిష్టమైన అధ్యయన శాస్త్రంగా "అంతర్జాతీయ సంబంధాలు" అన్న పేరిట చదువబడుతున్నవి. ఈ శాస్త్రంలోని అనేక శాఖలలో "విదేశాంగ విధానం" ఒక ప్రముఖమైన శాఖగా చెప్పుకోనవచ్చును.

అంతర్జాతీయ సంబంధాలలో ఒక రాజ్యం ఆసక్తిని (interest), లక్ష్యాన్ని వెలిబుచ్చేదే విదేశాంగ విధానమని చెప్పవచ్చు. నిర్దిష్టమైన విదేశాంగ విధానంవల్ల రాజ్యాలు తమకుగల సామర్థ్యాలని (Capabilities), తమ లక్ష్యాన్ని, ఆసక్తిని సాధించుకునేందుకు వినియోగించుకోగలుగుతాయి.

## 20.3 విదేశాంగ విధాన కారకాలు

ఈ భాగంలో భారత విదేశాంగ విధానం గురించి తెలుసుకొనే ముందర సాధారణంగా విదేశీ విధానాన్ని నిర్ణయించే కారకాలను తెలుసుకుందాము. చరిత్ర రాజ్యం విదేశాంగ విధానాన్ని తప్పని సరిగా ప్రభావితం చేస్తుంది. ప్రతి రాజ్యము తన చారిత్రక అనుభవాలను తద్వారా సంక్రమించినటువంటి ఫలితాలను, విదేశాంగ విధానాన్ని రూపొందించేటప్పుడు పరిగణనలోకి తీసుకుంటుంది. చారిత్రకానుభవాల వల్లనే రాజ్యాలు కొన్ని ప్రత్యేకమైన విలువలను, పద్ధతులను, సాంప్రదాయాలను అవలంబిస్తాయి.

BRAOU

కేవలం చారిత్రకాంశాలే భౌగోళిక పరిస్థితులు, సహజవనరులు, జనసంఖ్య సంబంధితాంశాల (Demographic Factors) ద్వారా కూడా రాజ్యాల విదేశీ విధానాన్ని, సామర్థ్యాన్ని నిర్దేశిస్తాయి. ముడి పదార్థాలు, ఖనిజాలు, ధాతువులు- దేశపు భూభౌతిక లక్షణాలని బట్టి లభ్యమౌతాయి. ఇవి రాజ్యం శక్తికి కారకాలుగా (Factors) పరిగణించ బడతాయి. పశ్చిమాసియా రాజ్యాలలోని చమురు నిలువలు, ఆస్ట్రేలియాలోని యురేనియం నిలువలు, దక్షిణాఫ్రికా రష్యాలలో లభ్యమయ్యే సహజవనరులు - ఆయా రాజ్యాల విదేశాంగ విధానాలని ప్రభావితం చేస్తున్నాయని చెప్పవచ్చును. రాజ్యం వైశాల్యం, ప్రజల తీరుతెన్నులు, దేశంలోని విద్యావ్యాప్తి, ప్రజల ఆర్థికస్థాయి, స్తోమతలు, సాంకేతి స్థాయి - ఒకదేశం జీవన ప్రమాణాన్ని, తద్వారా ఆదేశం విదేశాంగ విధానాన్ని ప్రభావితం చేస్తాయి.

రాజ్యాల విదేశాంగ విధానాలు, వాటి వైశాల్యం, స్థలాకృతి (Topography), వాతావరణ పరిస్థితులు, తీరప్రాంతాలను కలిగి ఉండడం, ఎడారి ప్రాంతాలను కలిగి ఉండడం - మొదలైన భౌగోళికాంశాలపై ఆధారపడి వుంటాయి. ఒకానొకప్పుడ భూపరివేష్టిత (land - locked) రాజ్యాలు, [అంటే భూటాన్, నేపాల్, ఆస్ట్రియా, మంగోలియా మొదలైనవి], చిన్న రాజ్యాలు, సహజ వనరులు లేని రాజ్యాలు, లేదా [illegible], ఖనిజసంపద పరిమితంగా వున్న రాజ్యాలు స్వతంత్ర మైనటువంటి విదేశాంగ విధానాన్ని రూపొందించలేక పోయాయి. కానీ సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందిన తరువాత పైన పేర్కొన్న పరిమితులు విదేశాంగ విధానాన్ని అంతగా ప్రభావితం చేయటం లేదు. ఇజ్రాయిల్ వంటి చిన్న రాజ్యాలు వనరులు పరిమితంగా గల జపాన్ లాంటి రాజ్యాలు కూడా స్వతంత్ర విదేశాంగ విధానాన్ని అవలంభించ గలుగుతున్నాయి.

చారిత్రకంగా ఆలోచించినట్టయితే అంతర్జాతీయ రాజకీయ సంబంధాలు రాజ్యాల అవసరాల దృష్ట్యా అభివృద్ధి చెందాయి. యూరపు రాజ్యాల వలస విధానానికి అతిముఖ్యమైన కారణం ఆ రాజ్యాల ఆర్థిక అవసరాలే! పారిశ్రామికీకరణ కోసం, పెట్టుబడిదారీ వ్యవస్థ అభివృద్ధి కోసం- సహజవనరులు మితంగా కలిగిన యూరోపియన్ రాజ్యాలు వలసలను ఏర్పరచుకొన్నాయి. వలస వాదం అంతమయ్యేనాటికి ప్రపంచంలో పారిశ్రామిక సాంకేతిక పరిజ్ఞానం అపరిమితంగా అభివృద్ధి చెందింది. ఇక కేవలం ఈ కారణంగా రాజ్యాల మధ్య రాజకీయ సంబంధాలేకాక ఆర్థిక సంబంధాలు కూడా ప్రాముఖ్యాన్ని సంతరించుకొన్నాయి. సమకాలీన రాజకీయాలలో ఆర్థికాంశాలకి రాజ్యాల ఆర్థికావసరాలకి - విదేశాంగ విధాన రూపకల్పనలో ఎంతో ప్రాముఖ్యత వుంది.

ప్రతి ఆధునిక రాజ్యము తన భద్రతకోసం (Security) సైనికశక్తిని సమకూర్చుకుంటుంది. రెండవ ప్రపంచ యుద్ధ కాలం నుంచి రాజ్యాల సైనికశక్తి - వాటి విదేశీ విధానాన్ని తప్పనిసరిగా ప్రభావితం చేస్తోంది. ఆధునిక యుగంలో సాంకేతిక పరిజ్ఞానానికి, సైనికశక్తికి- అతిదగ్గర సంబంధం కనబడుతోంది. ఈ రెండు అంశాలు కూడా రాజ్యాల విదేశీ విధానాన్ని ప్రభావితం చేస్తున్నాయి, ముఖ్యంగా అణ్వస్త్రాలు తద్వారా రాజ్యాలకు సంక్రమించే శక్తి - వాటి విదేశీ విధానాన్ని నిర్దేశిస్తున్నాయి.

రాజ్యాల ఆంతరంగిక సంబంధాలుకూడా విదేశీ విధానాన్ని ప్రభావితం చేస్తాయి. ఒక రాజ్యంలో అధికారం చెలాయిస్తున్న రాజకీయ పార్టీ- దాని సిద్ధాంతాలు, ఆదర్శాలు, రాజ్యంలోని శిష్టులు (elites), రాజకీయనాయకులు, ఆ దేశపు రాజ్యాంగము, ప్రభుత్వయంత్రాంగం పనిచేసే తీరుతెన్నులు, బ్యూరోక్రసీ, ప్రజాభిప్రాయం - మొదలైన అంశాలు విదేశీ విధానాన్ని కూడా ప్రభావితం చేస్తాయి. ఉదారణ:-అమెరికా వియత్నాం యుద్ధం నుండి విరమించుకోడానికి దేశంలోని వ్యతిరేక ప్రజాభిప్రాయం కూడా గట్టికారణమని చెప్పవచ్చు. అదే విధంగా ఇటీవల జరిగిన గల్ఫ్ యుద్ధంలో - అమెరికాలోను, ఇతర రాజ్యాలలోను గల అనుకూల ప్రజాభిప్రాయంవల్ల - ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో Multi National Force అవతరణకి దోహదం చేసింది. కువాయిట్ తిరిగి స్వాతంత్ర్యం సంపాదించుకునేందుకు అనేక దేశాల విదేశీ విధానం, ప్రజాభిప్రాయం సద్దామ్ హుస్సేన్‌పై వ్యతిరేక భావం - కారణాలుగా చెప్పవచ్చును. అమెరికా రష్యాల మధ్య 1970లో ఏర్పడిన సయోధ్యకి కారణం - నిక్సన్ అధ్యక్షత, హెన్రీకిసింజర్ విదేశీవిధానం - వారి నాయకత్వపు పోకడలని చెప్పవచ్చును. ఇంకా భారతదేశం, సోవియట్ రష్యాల మధ్య సన్నిహిత సంబంధాలకు శ్రీమతి ఇందిరాగాంధీ నాయకత్వం కారణమని చెప్పవచ్చును..

BRAOU

## 20.4 భారత విదేశాంగ విధానం - నెహ్రూ

భారతదేశానికగల చరిత్ర, ప్రాచీన నాగరికత - అతి విశిష్టమైనవి. కాని దురదృష్టం కొద్దీ అనేక శతాబ్దాలు విదేశీ పరిపాలనలో కొనసాగినది. మొదట మొగలాయీలు, తదనంతరం బ్రిటీష్‌వారు భారతదేశాన్ని ఆక్రమించి పరిపాలించటం జరిగింది. మొగలాయీల పరిపాలన కంటే, బ్రిటీష్ వారి ఆధీనంలో వున్నప్పుడు దేశం బానిసత్వాన్ని అనుభవించవలసి వచ్చింది. ఈ కారణంగా దేశానికి స్వేచ్ఛ ప్రాధాన్యత, స్వతంత్ర్య రాజ్యం ప్రాముఖ్యత - బాగా తెలియవచ్చాయి. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత యూరోపియన్ రాజ్యాలు తమ వలసలకు స్వాతంత్ర్యం ఇవ్వటం ప్రారంభించాయి.

మొట్ట మొదట స్వేచ్ఛ సంపాదించుకొన్న రాజ్యాలలో - భారతదేశం, ఘానా, ఇండోనేషియా మొదలైనవి ప్రముఖ దేశాలు. స్వాతంత్ర్యానంతరం భారతదేశ విదేశీ విధానం - వలస వాదాన్ని, సామ్రాజ్యవాదాన్ని నిరసించింది. వలస వ్యతిరేక పోరాటాలను సమర్థించింది.

భౌగోళికంగా భారతదేశం ఆసియా ఖండంలో భాగమైనప్పటికి హిందూ మహాసముద్రం కారణంగా ఈ దేశం ఆఫ్రికా, ఆస్ట్రేలియా ఖండాలకి కూడా చేరువగా వుంది. దూర ప్రాచ్యం, మధ్య ప్రాచ్యంలోని రాజకీయ పరిణామాలు భారతదేశపు విధానాలని ప్రభావితం చేస్తుంటాయి. హిందూ మహా సముద్రంలో గతరెండు దశాబ్దాలుగా పెరుగుతున్న అగ్రరాజ్యాల ప్రాధాన్యత, తూర్పు ఆఫ్రికా, తూర్పు ఆసియా లలోని రాజకీయ పరిణామాలను భారతదేశం సునిశితంగా పరిశీలిస్తోంది.

జాతీయతా భావం, చారిత్రక అనుభవాలు, భౌగోళిక పరిస్థితులు భారతదేశపు విదేశీ విధానం ఏరాజ్య కూటమికి చెందని స్వతంత్ర విధానంగా పొందడానికి దోహదం చేశాయి. అయితే రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ప్రపంచ రాజ్యాలు - ముఖ్యంగా ఐరోపా రాజ్యాలు ప్రచ్ఛన్న యుద్ధంలో భాగస్వాములైన కారణంగా, భారతదేశపు విదేశీ విధానాన్ని అనేక రాజ్యాలు విమర్శించాయి. కొన్ని రాజ్యాలు నిరసించాయి.

వలసాధిపత్యంలో ఆర్థికంగా క్షీణించినా భద్రతకు సరిపడినంత సైనిక శక్తి లేకపోయినా, దేశవిభజన, తద్వారా ఏర్పడిన ఆంతరంగిక పరిస్థితులు దేశం ప్రాదేశికక సమగ్రతకు భంగం కలుగ జేస్తున్నా, భారతదేశం నెహ్రూ నాయకత్వంలో 'అలీన విధానాన్ని' అవలంభించింది. ఏరాజ్య కూటమిలోను చేరక, ప్రచ్ఛన్న యుద్ధ వాతావరణంనించి దేశాన్ని పరిరక్షించి, అభివృద్ధి పరచాలంటే - భారత విదేశీ విధానం "అలీన విధానం" అవలంభించడమే శరణ్యమని నెహ్రూ విశ్వసించారు.

BRAOU

అంతేకాక పశ్చిమ రాజ్యాల కూటమిలో చేరినట్లయితే సామ్రాజ్య వాదాన్ని సమర్థించినట్లేననీ, తూర్పు రాజ్యాల కూటమిలో చేరినట్లయితే నియంతృత్వ పోకడలని సమర్థించి నట్లేననీ, తటస్థమైన అలీన విధానమే కొత్తగా స్వాతంత్ర్యం సంపాదించుకొన్న భారతదేశానికి తగిన విధానమని నెహ్రూ భావించారు. 1950 లలో మన విదేశీ విధానం సామ్రాజ్య వాదాన్ని, వలస వాదాన్ని, జాత్యహంకార సిద్ధాంతాలను వ్యతిరేకించి, ప్రాదేశిక, సమగ్రతకు, శాంతియుత సహజీవనానికి ఎక్కువ ప్రాధాన్యత నిచ్చింది.

కొత్తగా స్వాతంత్ర్యం సంపాదించుకొన్న అనేక రాజ్యాలు అలీనోద్యమం వైపు మొగ్గు చూపటానికి కారణం. ఈ విధానం వలన స్వేచ్ఛ, సమానత్వాలు, ఆర్థిక సామాజికాభివృద్ధి ఒనగూడుతాయని విశ్వసించటమే. ఒక రకంగా అంతర్జాతీయ సంబంధాలలో ప్రజాస్వామ్య పోకడలకు అలీనోద్యమమే కారణమని చెప్పవచ్చు. బడుగు దేశాలకు, వెనుకబడిన దేశాలకు, శక్తివంతమైన, పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన రాజ్యాలకు మధ్య కనీసం రాజకీయ సమానతను అంతర్జాతీయ సంబంధాలలో కలగజేసింది. - అలీనోద్యమమే. ఈ విధానాన్ని పాటించే రాజ్యాలు ముఖ్యంగా భారతదేశం అన్ని రాజ్యాలతోను స్నేహ సంబంధాలకై కృషిచేస్తూ వచ్చాయి. ప్రభుత్వాలు అవలంబించే సిద్ధాంతాలు ఏ రకమైనటువంటివయినా, రాజ్యాలమధ్య సిద్ధాంతాలు స్నేహ పూరితంగా వుండాలని - అలీనోద్యమం విశ్వసించింది. ఈ కారణంగా స్వాతంత్ర్యానంతరం భారతదేశం ప్రపంచ శాంతికి, శాంతియుత

సహజీవనానికి, అంతర్జాతీయ సహకారానికి, ఉద్రిక్తతలను తగ్గించేందుకై కృషి చేసింది. 1950లో తలయెత్తిన కొరియా వివాదం, 1953 ముగిసిన తర్వాత ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో ఏర్పడిన Neutral Nations Commission కి భారతదేశం నాయకత్వం వహించింది. ప్రపంచంలోని అన్ని రాజ్యాలతోను భారతదేశానికి దౌత్య సంబంధాలు, ఆర్థిక సాంస్కృతిక సంబంధాలు - వుండాలని నెహ్రూ విశ్వసించారు. ఈ కారణంగా ఇజ్రాయిల్ ప్రభుత్వ విధానాలను భారత దేశం హర్షించక పోయినప్పటికీ, భారత ప్రభుత్వం 1948 ఇజ్రాయిల్‌ను స్వతంత్ర రాజ్యంగా గుర్తించింది. ఈ రెండు రాజ్యాల మధ్య పూర్తి స్థాయిలో దౌత్య సంబంధం 1990 వరకూ ఏర్పడక పోయినప్పటికీ, 1948 నుంచి ఇజ్రాయిల్, భారతదేశాలు ఒకరినొకరు గుర్తించుకోవడం జరిగింది. అలీనోద్యమాన్ని సమర్థిస్తూ, భారతదేశం కామన్వెల్త్ సభ్యత్వాన్ని స్వీకరించటాన్ని అప్పట్లో అనేకమంది విమర్శిం చారు. అయితే కొత్తగా స్వాతంత్ర్యం సంపాదించుకొన్నా రాజ్యానికి భద్రత లోపించడం సహజం. అట్టి పరిస్థితులలో సైద్ధాంతిక కారణాలుగా సైనిక కూటమిలలో చేరని భారతదేశం, భద్రత నాశించి కామన్వెల్త్ సభ్యత్వాన్ని పొందటం ద్వారా అత్యవసర పరిస్థితులలో బ్రిటీష్ ప్రభుత్వం మద్దత్తు ఉంటుందని ఆశించి వుండవచ్చునని శాస్త్రజ్ఞులు అభిప్రాయపడ్డారు. కామన్వెల్త్ సభ్యత్వం ద్వారా భారతదేశం - అటు పశ్చిమ రాజ్యాలకు చేరువైంది. కాని మిశ్రమ ఆర్థిక విధానం, పెట్టుబడిదారీ విధానాన్ని వ్యతిరేకించిన కారణంగా ఇటు సోషలిస్టు రాజ్యాలకు దగ్గరైంది.

సిద్ధాంత పరంగా భారతదేశం అలీన విధానాన్ని అవలంబించినప్పటికీ కాశ్మీర్ వివాదంవల్ల స్వాతంత్ర్యం సంపాదించిన మొదటి రెండు సంవత్సరాలలోనే అంతర్జాతీయ సంబంధాలలో వాస్తవి కతలను రుచిచూడవలసివచ్చింది. పొరుగు రాజ్యమైన పాకిస్తాన్ ను అమెరికా, పశ్చిమ రాజ్యాలు ఐక్యరాజ్యసమితిలో కాశ్మీర్ వివాదం గురించి సమర్థించటం భారతదేశానికి సమస్యగా పరిణమించింది. వాస్తవ రాజకీయాలలో న్యాయాన్యాయాలకు చోటులేదని, పశ్చిమ రాజ్యాలతో సైనిక ఒప్పందాలపై ద్వైపాక్షిక ఒప్పందాలపై పాకిస్తాన్ సంతకాలు చేసిన కారణంగా కాశ్మీర్ వివాదంలో పాకిస్తాన్‌కు అమెరికా మద్దత్తు లభిస్తోందని, అంతర్జాతీయ సంబంధాలలో యదార్థవాదానికి ఎక్కువ ప్రాధాన్యత వుందని భారతదేశం తెలుసుకున్నది. ఐతే ఈ సందర్భంలో సోవియట్ యూనియన్ భారత్‌కి మద్దత్తు నివ్వడం మనదేశానికి విదేశీ విధానానికి చాలా ఉపకరించింది. 1953 లో స్టాలిన్ మరణానంతరం బుల్గానిన్, కృశ్చేవ్‌లు సోవియట్ ప్రభుత్వ అధికారాన్ని హస్తగతం చేసుకున్నారు. తదనంతరం 1954 లో వీరిరువురు భారతదేశానికి అధికార పర్యటనకై వచ్చిన తర్వాత సోవియట్ రష్యాకి మనదేశానికి, ఇంకా తూర్పు ఐరోపా రాజ్యాలకి సత్సంబంధాలు ఇనుమడించాయి. ప్రభుత్వ రంగంలోని అనేక పరిశ్రమలకు సోవియట్ యూనియన్ ఆర్థిక సాంకేతిక మద్దత్తు లభించింది. ప్రజాస్వామ్య ధోరణులు ఉదారవాదాల కారణంగా పశ్చిమ రాజ్యాలతోను, మిశ్రమ ఆర్థిక విధానం కారణంగా సోషలిస్ట్ రాజ్యాలతోను భారతదేశం స్నేహ సంబంధాలను కొనసాగిస్తూ వచ్చింది.

ఐతే భారతదేశ విదేశ విధానాలు ఆఫ్రో ఏషియన్ రాజ్యాలతో గూడ స్నేహ సంబంధాలపై కృషిచేశాయి. 1970 నాటికి అనేక వలసలు స్వతంత్ర రాజ్యాలుగా అవతరించాయి. ఈ రాజ్యాల ఆర్థిక, రాజకీయ అవసరాల దృష్ట్యా అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో అనేక మార్పులు సంభవించాలని భారతదేశం ఆశించింది. ముఖ్యంగా కొత్తగా స్వాతంత్ర్యం సంపాదించుకుని ముడి సరుకులను, వనరు

లను ఎగుమతి చేస్తున్న తృతీయ ప్రపంచ రాజ్యాలు అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో తమ సరుకులకు సరైన ధరను పొందలేక పోతున్నాయని పైపెచ్చు తయారైన సరుకులు (finished goods) కొనుగోలు చేయడంలో తమ స్తోమతకు మించిన ఖరీదులు పెట్టుకోవలసి వస్తున్నదని, ఈ కారణంగా తృతీయ ప్రపంచ దేశాలు తమ ఆర్థిక ఆశక్తతలనుండి బైట పడలేక పోతున్నాయని భారతదేశం గుర్తించింది. ఇటీవలి కాలంలో Group of 77 ఏర్పడటానికి కారణం భారతదేశం వంటి దేశాలు అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో పైన పేర్కొన్న లొసుగులను గుర్తించటమే!

పండిట్ నెహ్రూ అధికారంలో వున్న కాలంలో భారతదేశం అంతరంగిక, ప్రాంతీయ, అంతర్జాతీయ కారకాలను దృష్టిలో పెట్టుకుని తన విదేశీ విధానాన్ని రూపొందించినది. విభజన - తద్వారా సంక్రమించిన అంతరంగిక సమస్యలు పరిష్కరించటం, జాతీయ సమగ్రతను కాపాడటం, ప్రభుత్వము ముఖ్యకర్తవ్యమైంది. ప్రచ్ఛన్న యుద్ధ వాతావరణం నుంచి తప్పించుకునేందుకు దక్షిణాసియా ప్రాంతంలో శాంతియుత సహజీవనాన్ని ఆశించి, భారతదేశం అలీన విధానాన్ని అవలంభించింది. దీనిని ప్రజలు, దేశంలోని వివిధ రాజకీయ పక్షాలు, పొరుగు రాజ్యాలు హర్షించాయి. నేపాల్, శ్రీలంక, ఆఫ్ఘనిస్తాన్ వంటి రాజ్యాలు అలీనోద్యమంలో చేరినాయి. 1949 లో స్వాతంత్ర్యం సంపాదించుకున్న చైనాతో మనదేశానికి సిద్ధాంత పరమైన విభేదాలున్నప్పటికీ క్రమేపి సత్ సంబంధాలు ఏర్పడినాయి.

1955లో బాండుంగ్‌లో జరిగిన ఆఫ్రోఏషియన్ కాన్ఫరెన్సు సందర్భంగా ఇండియా, చైనా, ఇండోనీసియాల మధ్య సౌహార్ద్రత స్నేహ సంబంధాలు పొంపొందాయి. 1954 నుండి పాకిస్తాన్ CENTO సైనిక ఒప్పందంలో సభ్యత్వం పొందడంతో భారతదేశపు సరిహద్దుల వరకు ప్రచ్ఛన్న యుద్ధవాతావరణం వ్యాప్తి జరిగింది. పాకిస్తాన్ ఈకాలంలో తన సైనిక శక్తిని విస్తృత పరచుకోవటం ప్రారంభించింది. ఐతే నెహ్రూ ఆదర్శవాదం, భారతదేశానికి గల సైద్ధాంతిక విశ్వాసాలు, అలీన విధానం, కారణంగా మనదేశం పాకిస్తాన్ చైనాలవంటి రాజ్యాల సైనిక సమీకరణ విధానాలను సునిశితంగా విశ్లేషించి తగిన విధానాలను రూపొందించలేదు. పైగా అనేక రాజ్యాలు భారతవిధానాలని సమర్థించటంతో, అవలంభించటంతో అలీన విధానాన్ని భారతదేశం పూర్తిగాను, కొన్ని సందర్భాలలో గుడ్డిగాను విశ్వసించటం జరిగింది. 1962 లో చైనా, భారతదేశంపై సరిహద్దు ప్రాంతాలలో దురాక్రమణ జరిగినప్పుడు భారతవిదేశాంగ విధానం తీవ్ర విమర్శలకు గురి అయింది. ఈ యుద్ధంలో ఇండియా ఓటమి మనదేశపు సైనిక పరమైన బలహీనతలను, మనవిదేశీ విధానం దేశరక్షణకు, భద్రతకు దోహదం చేయటం లేదన్న సత్యం వెల్లడయింది. యుద్ధం సందర్భంలో భారతదేశం అనేక రాజ్యాలకు సైనిక సహాయం అందజేయమని విన్నపాలు చేసుకున్నది. భారత ప్రభుత్వ అభ్యర్థన విన్నవెంటనే సైనిక సహాయాన్ని అందజేసిన మొట్టమొదటి రాజ్యం అమెరికా. అటు తరువాత పశ్చిమ రాజ్యాలు ఇతోధికంగా సహాయాన్ని అందజేశాయి. 1964 లో చైనా అణ్వస్త్ర పాటవ పరీక్ష జరిపిన తరువాత చైనాకు సోవియట్ యునియన్‌కు మధ్య దౌత్య సంబంధాలు నిలిచిపోయాయి.

సోవియట్ యూనియన్‌కు, చైనాకు మధ్య సిద్ధాంత పరమైన అవినాభావ సంబంధం వుండటం వలన 1958-1963 మధ్య కాలంలో ఈ రెండు కమ్యూనిస్ట్ రాజ్యాల మధ్య తీవ్ర విభేదాలు తల ఎత్తడంతో సోవియట్ యూనియన్ నుండి యుద్ధ సందర్భంగా పెద్ద మద్దత్తు లభించలేదు. యుద్ధానంతరంగానీ పశ్చిమ దేశాలు మనదేశానికి సైనిక సహాయం అందజేయటంలోగల కారణాలు

తెలియరాలేదు. అమెరికా యుద్ధ సమయంలో మనకు యుద్ధ విమానాలను అందజేయటానికి గల గట్టి కారణం అధ్యక్షుడు జాన్. ఎఫ్. కెనడీకి, ప్రధాన మంత్రి నెహ్రూకు గల స్నేహ సంబంధాలే! ఇక పశ్చిమ రాజ్యాలు మనకు ఆసమయంలో మద్దత్తు నిచ్చినా, తదనంతరం కాశ్మీర్ వివాదంపై పాకిస్తాన్‌తో సంప్రదింపులు చేయాలని వత్తిడితేసాగాయి. ఈ కారణంగా యుద్ధ కాలంలో మన విదేశాంగ విధానంలోని లోటుపాట్లు తెలియవచ్చినా భారతదేశం తన స్వతంత్ర విదేశీయ విధానాన్ని ముఖ్యంగా అలీన విధానాన్ని విడనాడ దలుచుకోలేదు. జవహర్‌లాల్ నాయకత్వం, ఆయనకుగల సిద్ధాంతపరమై నమ్మకాలు, ఆనాటి సమకాలీన పరిస్థితులు, ఈ నిర్ణయానికి దోహదం చేసాయని చెప్పవచ్చు. ఈ వివాదంలో సోవియట్ యూనియన్ అటు చైనాకు ఇటు ఇండియాకు గూడా తటస్తంగానే వుండటంతో, సోవియట్ భారత ప్రభుత్వాల మధ్య యుద్ధానంతరం మైత్రీ సంబంధాలు ఇనుమడించాయి. సోవియట్ యూనియన్ మిగ్ విమానాలను సర్ఫరా చేయటం ఈ కాలంలోనే ప్రారంభించింది.

1960లో మొదలైన సోవియట్ భారతమైత్రి సంబంధాలు క్రమేపి అభివృద్ధి చెంది ఇటీవలి వరకు భారతదేశపు సైనిక సమీకరణలో సోవియట్ యూనియన్ కీలక పాత్ర నిర్వహిస్తూ వచ్చింది. ఒక ప్రక్క ఇండియా చైనా యుద్ధంవల్ల భారతదేశం సోవియట్ యూనియన్‌కి దగ్గరైనప్పటికీ, ఇంకొక ప్రక్క ఇదేకాలంలో చైనా పాకిస్తాన్ల మధ్య స్నేహ సంబంధాలు పెంపొందసాగాయి. ఈ రెండు సరిహద్దు రాజ్యాలు భారతదేశంపట్ల శత్రుత్వాన్ని వహించటం, నిరసించటం, నెహ్రూ విశ్వాసాలకు మనదేశపు విదేశాంగ విధానానికి గొడ్డలి పెట్టుగా తయారైంది. 1965లో Rann of Kutch వివాదంలో ఇండియా పాకిస్తాన్ల మధ్య ఇంకొక సారి యుద్ధం జరగటం, ఈ యుద్ధంలో పాకిస్తాన్ ఓడిపోవడం, తత్ ఫలితంగా చైన పాకిస్తాన్ల మధ్య సంబంధాలు మరింత సన్నిహిత మవటం, మన ఆంతరంగిక వ్యవహారాల్లో 1964 లో నెహ్రూ మరణించటంతో లాల్ బహద్దూర్ శాస్త్రి ప్రధానమంత్రి పదవిని చేపట్టటం మొదలైన కారణాలవల్ల భారత విదేశాంగ విధానంలో క్రమేపి మార్పులు రావలసిన ఆవశ్యకత ఏర్పడింది. 1965 యుద్ధం తరువాత ఇండియా పాకిస్తాన్లు, సోవియట్ యూనియన్ ఆధ్వర్యంలో తాష్కెంట్ ఒప్పందంపై సంతకాలు చేసుకున్నాయి. తాష్కెంట్ ఒప్పందం కారణంగా ఉభయదేశాల మధ్య కొంతకాలం శాంతి నెలకొల్పబడింది. ఈ రెండు దేశాల మధ్య సైన్యాలు సరిహద్దు ప్రాంతాల నుంచి వెనక్కు రప్పించ బడ్డాయి. భారత్ పాకిస్తాన్ల వైమానిక దళాధిపతులు ఒక సంయుక్త సమావేశంలో, ఈ రెండు దేశాల విమానాలు సరిహద్దు ప్రాంతాలలో ఏవిధంగా తమ వాయు ప్రదేశాన్ని (Air Space) వినియోగించుకోవాలో నిర్ణయించారు. ఇండియా పాకిస్తాను Indus Commission సింధు నదీజలాలపై ఒక ఒప్పందాన్ని కుదుర్చుకొని, భారతదేశానికి ఎక్కువ నీటి సరఫరా జరిగేటట్టు ఆమోదించింది. ఐతే కాశ్మీర్ వివాదం యథాతథంగా వున్న కారణంగా, తాష్కెంట్ ఒప్పందం ప్రభావం తాత్కాలికంగా మిగిలి పోయింది. ప్రధాన మంత్రి లాల్ బహద్దూర్ శాస్త్రి తాష్కెంట్‌లోనే మరణించటం శ్రీమతి గాంధీ అధికారంలోకి రావడం, ఈ కాలంలో జరిగిన అతి ముఖ్యమైన మార్పు.

## 20.5 భారత విదేశాంగ విధానం - ఇందిరాగాంధీ

శ్రీమతి గాంధీ పరిపాలనలోని మొదటి 4 సంవత్సరాలు ప్రభుత్వం ఆంతరంగిక వ్యవహారాలపై కేంద్రీకరించవలసి వచ్చింది. వర్షాభావం వల్ల, పంటలు విఫలమౌటం వల్ల దేశంలో ఆహార ధాన్యాల



BRAOU

కొరత ఏర్పడటం ధరలు ఆకాశాన్ని అంటడం వంటి సమస్యలు దేశ ఆర్థిక వ్యవస్థను చిందర వందర చేశాయి. పశ్చిమ రాజ్యాల నుంచి, ప్రపంచ బ్యాంకు నుండి చెదిరిపోతున్న ఆర్థిక వ్యవస్థకు మద్దత్తు సంపాదించేందుకు ధనసహాయాన్ని పొందేందుకై భారత ప్రభుత్వం రూపాయి విలువను తగ్గించింది. ఆర్థిక సమస్యల వల్ల దేశంలో శాంతి భద్రతల పరిస్థితి విషమించింది. ప్రతి పక్షాలు ప్రభుత్వం ఆంతరంగిక విదేశీ విధానాలను తీవ్రంగా విమర్శించసాగాయి. ఈ పరిస్థితుల్లో అలీన విధానం ప్రయోజనాన్ని, అవసరాన్ని ప్రతివారూ ప్రశ్నించసాగారు. ఆర్థిక సమస్యల కారణంగా ప్రభుత్వం విదేశీ మద్దత్తుకై విపరీతంగా ఆధారపడసాగింది. అనేక దేశాలు ఈ అత్యవసర పరిస్థితులలో మన దేశానికి ఆహార ధాన్యాలను సరఫరా చేయడం ప్రారంభించారు.

1964-69 మధ్య కాలంలో భారతదేశంలో అనేక మార్పులు సంభవించాయి. 1957లో మొదలైన ప్రణాళికలను నిలిపివేసి ప్రభుత్వం "ప్లాన్‌హాలీడే" ను ఆర్థిక వ్యవస్థను అనుసరిస్తూనే, శ్రీమతి గాంధీ ప్రభుత్వం ప్రైవేటీకరణను ప్రోత్సహించటం ప్రారంభించింది. అనేక రంగాలలో విదేశీ పెట్టుబడులను ఆహ్వానించడం జరిగింది.

ఆర్థిక సమస్యలనుండి దేశాన్ని పరిరక్షించేందుకు ప్రభుత్వం భారీ పరిశ్రమాభివృద్ధిమీద, ప్రత్యేకించి సోవియట్ యూనియన్ మద్దత్తు మీద ఎక్కువగా ఆధారపడింది. పశ్చిమ ఐరోపా రాజ్యాలు, అమెరికా, మనదేశానికి వ్యవసాయరంగంలోను, ముఖ్యంగా రసాయనిక ఎరువుల పరిశ్రమల్లోను సహకారం అందించడం ప్రారంభించాయి. ఈ విధంగా భారతదేశానికి, తూర్పు పశ్చిమ రాజ్యాల నుండి ఆర్థిక సహాయము లభించడానికి కారణం, ఏరాజ్య కూటమికీ చెందని అలీన విధానాన్ని మనదేశ విదేశాంగ విధానమే నని ప్రభుత్వం విశ్వసించసాగింది. వాస్తవంలో విదేశీ పెట్టుబడులు కేవలం ఎరువుల కర్మాగారాలకి, మందుల కంపెనీలకి, వ్యవసాయ రంగాలకే పరిమితం కాలేదు. దేశ ఆర్థిక వ్యవస్థకు పెద్దగా పనికిరాని అలంకరణ సామగ్రి తయారు చేసే కంపెనీలు, కోకో కోలా వంటి అనేక రకాలైన పానీయాలు (Soft Drinks) తయారు చేసే సంస్థలు నెలకొల్పబడ్డాయి. ఒక ప్రక్క సోషలిస్టు విధానాలను అవలంభిస్తాము అంటూనే ప్రైవేటీ కరణకూ, విదేశీ పెట్టుబడులకూ పర్మిట్లు మంజూరు చేయడంలో ఇందిరాగాంధీ ప్రభుత్వము, నెహ్రూ ప్రభుత్వం విధానాలను కొంత మట్టుకు విడనాడినట్లు తెలియవస్తోంది. 1965-70 మధ్య కాలంలో అనేక వలస రాజ్యాలకు స్వాతంత్ర్యం లభించడంతో తృతీయ ప్రపంచ రాజ్యాల సంఖ్య రెట్టింపైనది. భారత ప్రభుత్వం కేవలం అభివృద్ధి చెందిన రాజ్యాలతోనే కాక తృతీయ ప్రపంచ రాజ్యాలతో కూడా సన్నిహిత సంబంధాలకోసం తీవ్రంగా కృషిచేయసాగింది. కొత్తగా స్వాతంత్ర్యం సంపాదించుకున్న అనేక ఆఫ్రో-ఏషియన్ రాజ్యాలతో భారతదేశం దౌత్య సంబంధాలను నెలకొల్పివాటి ఆర్థిక, సామాజిక అభివృద్ధికై ఇతోధికంగా కృషి చేయసాగింది. ఈ కాలంలో పొరుగు రాజ్యాలతో గల ద్వైపాక్షిక సంబంధాలపై భారత ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించింది. కేవలం పాకిస్తాన్ చైనాలతో మనకుగల విభేదాల గురించేకాక, నేపాల్, బర్మా, భూటాన్, శ్రీలంక, ఆఫ్ఘనిస్తాన్ రాజ్యాలతో స్నేహ సంబంధాలు పెంపొందించడానికై దౌత్య వర్గాలు కృషి చేయసాగాయి. జాతీయ భద్రత, జాతీయ ప్రయోజనాల దృష్ట్యా ఒకే శతాబ్దంలో ఆర్థికంగా నష్టపోయిన కారణంగా దక్షిణాశియా ప్రాంతంలోని అన్ని రాజ్యాలతోను భారత ప్రభుత్వం వీలైనంతగా శాంతియుత సహజీవనానికై ప్రయత్నించసాగింది. అంతర్జాతీయ స్థాయిలో అమెరికా, సోవియట్ యూనియన్ల మధ్య ప్రచ్ఛన్న యుద్ధపు నీడలు తొలగిపోయి, సయోధ్య ఏర్పడే అవకాశాలు ఏర్పడుతున్నయని భారతదేశం గుర్తించగలిగింది.

BRAOU

ఇంతకు ముందు పేర్కొన్నట్లు అంతర్జాతీయ రాజకీయాలకూ, వివిధ రాజ్యాల మధ్య జరిగే అనూహ్యమైన సంఘటనలు, దేశాల విదేశాంగ విధానాలను ప్రభావితం చేస్తూవుంటాయి. 1971 లో, చైనా - అమెరికాల మధ్య దౌత్య సంబంధాలు 1971 లో, చైనా - అమెరికాల మధ్య దౌత్య సంబంధాలు ప్రారంభమవటం, దానికి పాకిస్తాన్ మధ్య వర్తిత్వం వహించటం, గడచిన రెండు దశాబ్దాల కాలంలో పాకిస్తాన్‌కు ఈ రెండు రాజ్యాల సైనిక మద్దత్తు లభిస్తూ వుండటం, భారతదేశాన్ని కలవర పరచసాగింది. 1970 నాటికి దేశ ఆర్థిక వ్యవస్థ క్రమేపి స్థిరత్వాన్ని అభివృద్ధిని సంతరించుకున్నది. అంతరంగిక వ్యవహారాల్లో కాంగ్రెస్‌పార్టీలో చీలికలేర్పడటం, మధ్యంతర ఎన్నికలు, అందులో ఇందిరాగాంధీ పక్షానికి అత్యధిక మెజారిటీ లభించడంలో దేశంలో సుస్థిర ప్రభుత్వం ఏర్పడింది. అనేక ప్రసంగాలలో శ్రీమతి గాంధీ తమ విదేశాంగ విధానం శాంతియుత సహజీవనానికి, అన్ని రాజ్యాలతో స్నేహ సంబంధాలకు, రాజ్యాల ప్రాదేశిక సమగ్రతకు ప్రాధాన్యత నిస్తుందని ప్రకటించసాగారు. సోవియట్ యూనియన్‌తో సన్నిహిత సంబంధాలు ముఖ్యంగా సైనిక సహాయం తీసుకుంటూనే పశ్చిమ రాజ్యాలతో, ఆర్థిక సంబంధాలను మెరుగు పరుచుకుంటూ, భారతదేశం అలీన విధానాన్ని తన విదేశీ విధానంగా కొనసాగించింది.

1971 సం.లో భారత విదేశీ విధానానికి తిరిగి పరీక్షా సమయం ఆసన్నమైంది. పంజాబీ మెజారిటీగల పశ్చిమ పాకిస్తాన్‌కీ, బెంగాల్ మెజారిటీగల తూర్పు పాకిస్తాన్‌కి మధ్య విభేదాలు తల ఎత్తటంతో భారతదేశంపై కాందిశీకుల రూపంలో వత్తిడి పెరగసాగింది. 1970లో పాకిస్తాన్‌లో సాధారణ ఎన్నికల అనంతరం తూర్పు పాకిస్తాన్‌లో షేక్ ముజిబుర్ రహ్మాన్ నాయకత్వంలో అవామి పార్టీకి మెజారిటీ లభించింది. యాహ్యాఖాన్ సైనిక ప్రభుత్వం తూర్పు పాకిస్తాన్‌లోని అవామీ పార్టీ మెజారిటీని హర్షించ లేక పోయింది. సైనిక ప్రభుత్వం తన నియంతృత్వ ధోరణులలో ముజిబుల్ రహ్మాన్ నిర్బంధించి ప్రజాస్వామ్య ధోరణులను అణిచివేసింది. పాకిస్తాన్ భూభాగం మన దేశానికి తూర్పు, పశ్చిమ ప్రాంతాలలో విస్తరించి వున్న కారణంగా, పాకిస్తాన్‌లోని రాజకీయ పరిణామాలు మనదేశాన్ని ప్రభావితం చేయుధోరణులవల్ల స్వేచ్ఛాకరమైన కారణంగా అరాచక పరస్థితులను తప్పించుకునేందుకై అనేక వేల మంది తూర్పు పాకిస్తాన్ పౌరులు భారతదేశంలోకి ప్రవేశించసాగారు. అతి త్వరలో ఈ కాందిశీకుల సంఖ్య $3\frac{1}{2}$ మిలియన్లకు పెరిగింది.

ఆర్థికంగా తిరిగి కోలుకుంటున్న భారత దేశానికి కాందిశీకుల సమస్య జటిలంగా తయారైంది. మన ప్రభుత్వం అమెరికాను సహాయం అర్జించినా ఇదే కాలంలో చైనాతో ద్వైపాక్షి సంబంధాలకై కృషిచేస్తున్న అమెరికా, ఇతర రాజ్యాలు ముఖ్యంగా భారతదేశపు సమస్యలను పట్టించుకోలేదు. పైపెచ్చు చైనాకు పాకిస్తాన్‌కు భారతదేశంతోగల విబేదాలను దృష్టిలో వుంచుకుని నిక్సన్ ప్రభుతవం భారత్‌కు మద్దత్తు నివ్వదల్చుకోలేదు. ఒక ప్రక్క పాకిస్తాన్‌లోని సైనిక ప్రభుత్వం భారతదేశంతో ఘర్షణకు తయారైనా, మన దేశం కాందిశీకుల సమస్యను శాంతియుతంగా పరిష్కరించేందుకు అనేక ప్రయత్నాలు చేయసాగింది. వివిధ రాజ్యాల మద్దత్తును భారతదేశం అర్థించసాగింది. చైనా అమెరికాలు ఇరువురు తమమధ్య సత్సంబంధాలకు పాకిస్తాన్ దోహదకారి అవటంతో, ఈ వివాదంలో పాకిస్తాన్‌కు తమ పూర్తి మద్దతును అందజేయడం, భారతదేశంపట్ల విముఖత ప్రదర్శించటంలో మనదేశానికి కాందిశీకుల సమస్య ఒక విషమ పరీక్షగా పరిణమించింది. దక్షిణాసియాలో భద్రతా

BRAOU

వాతావరణాన్ని (Security environment) దృష్టిలో పెట్టుకుని జాతీయ ప్రయోజనాలని ఆశించి భారతదేశం 1971లో సోవియట్ యూనియన్‌తో మైత్రీ ఒప్పందంపై సంతకాలు చేసింది. అలీన విధానాన్న సమర్థిస్తూనే సోవియట్ యూనియన్‌తో ఈ ఒప్పందం కుదుర్చుకోవటం దౌత్య వర్గాలలో సృష్టించింది. శత్రువు శత్రువు మనకు మిత్రువు" అన్న కౌటిల్యుని సిద్ధాంతాన్ని అంతర్జాతీయ రాజకీయాలలో యదార్ధవాదాన్ని భారతదేశం గూడా అవలంబిస్తున్నట్టు ఈ ఒప్పందం ద్వారా స్పష్టమైంది. ఒప్పందంలోని ముఖ్య అంశాలు (1) ఉభయ రాజ్యాలు ఇరువురికి వ్యతిరేకమైనటువంటి, హాని కరమైనటువంటి సైనిక కూటమిలతో చేరవు, (2) ఒకరిపై ఒకరు ఏ సందర్భంలోను దాడి జరపరు. (3) పరస్పర విరుద్ధమైనటువంటి సైనిక సహాయాన్ని ఈ రెండు రాజ్యాలు ఏ సందర్భంలోను మరొక రాజ్యానికి అందజేయవు. (అంటే సోవియట్ యూనియన్ ఏ పరిస్థితులలోను భారతదేశానికి వ్యతిరేకంగా ప్రవర్తించే పాకిస్తానుకుగానీ, మరే ఇతర రాజ్యానికి సైనిక సహాయం అందజేయదని గ్రహించాలి) (4) సోవియట్ ప్రభుత్వం ఈ ఒప్పందంలో సాధికారికంగా మొట్టమొదటి సారిగా "భారతదేశం అవలంభించే అలీన విధానం అంతర్జాతీయ రాజకీయాలలో శాంతి భద్రతలను పెంపొందిస్తోందని, ఉద్రిక్తతలను తగ్గించేందుకు ఈ విధానం అతిముఖ్యమైనదని" అంగీకరించింది. (5) ప్రసార సాధనాలు, సాంకేతిక, విద్యా, వినోద, పర్యాటక, ఆరోగ్యరంగాలలో ద్వైపాక్షి సంబంధాలు ఇనుమడించేందుకు కృషి చేస్తామని అంగీకరించాయి. ముఖ్యంగా ఈ ఒప్పందం వలన భారతదేశానికి పాకిస్తాన్, చైనా, అమెరికాల మధ్య దినదినాభివృద్ధి చెందుతున్న స్నేహం వలన ఏర్పడిన ఉద్రిక్త వాతావరణం నుంచి కొంత స్వేచ్ఛ, సోవియట్ సహకారం లభించినాయి.

అక్టోబరు 1971 నాటికి మనదేశంలోకి చొచ్చుకు వస్తున్న కాందిశీకుల సంఖ్య దాదాపు 8-9 మిలియన్‌లకు పెరిగింది. అస్తవ్యస్తంగా ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థపై ఈ జనాభా వత్తిడి మరింత సమస్యలను సృష్టించ సాగింది. శ్రీమతి గాంధి ఆర్థిక సహాయాన్ని అర్థించేందుకై అనేక యూరపు రాజ్యాలకు పర్యటనకై వెళ్ళారు. అయితే పశ్చిమ రాజ్యాలేవీ కూడా కాందిశీకుల సమస్య సుహృద్భావంతో అర్థంచేసుకోలేదు. వాస్తవానికి 1971 వ సంవత్సరంలో పశ్చిమ రాజ్యాలకు యూరపేతర ప్రాంతాలలోని రాజకీయ పరిణామాలపై ఏవిధమైన ఆసక్తి లేకపోవడానికి అనేక కారణాలున్నాయి. 1969 నుంచీ తూర్పు పశ్చిమ ఐరోపా రాజ్యాల మధ్య అమెరికా, సోవియట్ యూనియన్ల మధ్య 'సయోధ్య' పెంపొందుతోంది. ఖండంలో యుద్ధాన్ని నివారించేందుకు, ప్రచ్ఛన్న యుద్ధ వాతావరణాన్ని తొలగించేందుకు, సామరస్య ధోరణులు, వర్తక, వాణిజ్య, సాంస్కృతిక సంబంధాలను మెరుగు పరచేందుకు తూర్పు, పశ్చిమ ఐరోపాదేశాలు, అగ్రరాజ్యాల రమధ్య హెల్సింకీ ఒప్పందాలపై సంభాషణలు, ఈ కాలంలోనే ప్రారంభమైంది. పైకారణంగా శ్రీమతి గాంధి పశ్చిమ రాజ్యాలకు తమ ఆర్థిక సమస్యలను, కాందిశీకుల కారణంగా ఏర్పడిన వత్తిడులను ఎంతగా విశదీకరించినా ఫలితం లేక పోయింది. అంతేగాక దక్షిణాసియా ప్రాంతంలోని చైనాపై ఆదేశంతో దౌత్య సంబంధాలు ఏర్పాటు చేసుకోవటం వలన కలిగే వాణిజ్య వ్యాపార లాభాలపై పశ్చిమ రాజ్యాలు దృష్టిని సారించసాగాయి. ఇదిగాక చైనాకు మరోప్రక్క అమెరికా, పశ్చిమ ఐరోపా రాజ్యాల మధ్య స్నేహసంబంధాలు ఏర్పడినట్లైతే అంతర్జాతీయ రాజకీయాలలో సోవియట్ యూనియన్ తన ప్రాబల్యాన్ని కోల్పోతుందని, సయోధ్య పేరిట అప్పటికే ఆర్థికంగా బలహీన మవుతున్న సోవియట్ ప్రభుత్వం పై నిరాయుధీకరణ, ఒప్పందాలపై సంతకాలు చేయించ వచ్చని పశ్చిమ రాజ్యాలు, అమెరికా విశ్వసించసాగాయి. ఈ విధమైన సమకాలీన రాజకీయ

ఆర్థిక పరిస్థితులలో భారతదేశానికి ఏ రాజ్యము సహాయం అందజేయడానికి ముందుకు రాలేదు. పై పెచ్చు సోవియట్ యూనియన్‌తో ద్వైపాక్షిక ఒప్పందం కుదుర్చుకున్నందుకు పశ్చిమ రాజ్యాలు భారత దేశంపై కినుక వహించాయని చెప్పుకోవచ్చు.

1971 సంవత్సరపు శీతాకాలానికి భారత పాకిస్తాన్ సరిహద్దు ప్రాంతాలలో ఉద్రిక్తతలు అధికమైనాయి. 1971 December 3వ తారీఖున పాకిస్తాన్ మనదేశంపై మరొక సారి దురాక్రమణ జరిపింది. దానికి ప్రతిగా భారతసైన్యాలు తూర్పు పశ్చిమ పాకిస్తాన్ భూభాగాలపై దాడులు జరిపాయి. మూడు రోజుల్లో భారత సైనిక దళాలు పాక్ భూభాగంపైకి చొచ్చుకుని పోవటం, బంగ్లాదేశ్ పేరుతో తూర్పు పాకిస్తాన్ భాగం పాకిస్తాన్ నుండి వేర్పడటం వెనువెంటనే జరిగినాయి. యుద్ధం మరికొన్ని రోజులు కొనసాగినా December 16వ తేదీ నాటికి జనరల్ నియాజీ నాయకత్వంలోని పాకిస్తాన్ సైన్యాలు భారతదళాలకు లొంగిపోయినాయి.

ఈ యుద్ధానంతరం భారత సైన్యాలు స్వతంత్ర్య బంగ్లాదేశ్ నుంచి విరమించుకొన్నాయి. భారతదేశం తనకు అంతర్జాతీయ స్థాయిలోగల పరపతిని, ఖ్యాతిని ఉపయోగించి బంగ్లాదేశ్‌కు ఐక్యరాజ్యసమితిలో సభ్యత్వం, ప్రపంచ దేశాల గుర్తింపు కలగజేసింది. బంగ్లాదేశ్ యుద్ధం, పాకిస్తాన్ ఓటమి, అంతర్జాతీయంగా భారత దేశానికి గల సైనిక శక్తిని, దౌత్య సామర్థ్యాలని, అలీన విధానం ఉపయుక్తతని తెలియజేసాయి. 1972 July లో భారత పాకిస్తాన్‌లు సిమ్లా ఒప్పందంపై సంతకాలు చేసుకున్నారు. ఈ ఒప్పందంలోని ముఖ్యాంశాలు:-

BRAOU

1. ఉభయ దేశాల మధ్య సంబంధాలు ఐక్యరాజ్యసమితి ఆదర్శాలు సూత్రాలననుసరించి వుండాలి.

2. రెండు దేశాల మధ్యగల విభేదాలు శాంతియుతంగా, సంభాషణల ద్వారా పరిష్కరించుకోవాలి.

3. భారత పాకిస్తాన్‌లు ఇరువురు (a) శాంతియుత సహజీవనం, (b) ప్రాదేశిక సమగ్రతలు, (c) ఒకరి ఆంతరంగిక వ్యవహారాలలో ఇంకొకరు జోక్యం కల్పించుకోక పోవడం అన్న సూత్రాలను తమ ద్వైపాక్షిక సంబంధాలలో పాటించాలి,

4. ఐక్యరాజ్యసమితి ఛార్టర్ ననుసరించి ఒకరిపై నొకరు భవిష్యత్తులో దాడి జరుపరాదు;

5. రెండు రాజ్యాలు తమతమ పరిధులలో ప్రతికూలమైన ప్రచారాలను అరికట్టడానికి కృషిచేయాలి. వాణిజ్య సంబంధాలు, రాకపోకలు, తపాల, రవాణా మొదలైన రంగాలలో తగినంత పురోభివృద్ధికై కృషి చేయాలి.

6. కాశ్మీర్ భూభాగంలో 1971 December 17 వ తేదీన గల సరిహద్దులు Line of Control రెండు రాజ్యాలు తమ మధ్య సరిహద్దుగా గుర్తించాలని, దానిని ఏకపక్షంగా (Unilateral) మార్చరాదని అంగీకరించాయి.

అన్నిటికంటే అతిముఖ్యమైన అంశం సిమ్లా ఒప్పందం ద్వారా భారతదేశం, భారత పాకిస్తాన్ రాజ్యాల (ముఖ్యంగా అమెరికా అనిగుర్తించాలి) ప్రమేయాన్ని కీర్తి ప్రతిష్టలు కేవలం విదేశీ వ్యవహారాలకే పరిమితం కావడం శోచనీయం.

యుద్ధకారణంగా ఆర్థిక పరిస్థితి తిరిగి క్షీణించసాగింది. శ్రీ జయప్రకాశ్ నారాయణ్ వంటి నాయకులు, దేశంలో ప్రబలుతున్న అరాచక పరిస్థితుల వలన సంపూర్ణ విప్లవానికై (Total Revolution) సంపూర్ణ క్రాంతికై పిలుపు నివ్వసాగారు. విదేశీ వ్యవహారాలలో విజయం పొందడంతో నియంతృత్వ ధోరణులను సంతరించుకొంటున్న శ్రీమతి గాంధి ప్రభుత్వాన్ని అధికారంనుండి తొలగించాలని ప్రతిపక్షాలు ప్రయత్నించసాగాయి. శాంతి భద్రతలకు భంగం వాటిల్లుతున్న కారణంగా ప్రభుత్వం అత్యవసర పరిస్థితిని (Emergency) విధించింది. ఈ ఎమర్జన్సీ కాలంలో ప్రభుత్వంయొక్క నిరంకుశ ధోరణులు, పత్రికా స్వేచ్ఛను అరికట్టడం మొదలైన చర్యలవల్ల విదేశాలలో భారత దేశంపై తీవ్రస్థాయిలో విమర్శలు రాసాగాయి. విదేశీ ప్రభుత్వాలు, విదేశీ పత్రికలు గూడా మనదేశానికి ముఖ్యంగా శ్రీమతి గాంధి ప్రభుత్వానికి వ్యతిరేకంగా విమర్శలు చేయసాగాయి. 1975లో ఎమర్జన్సీ విధించే ఒక సంవత్సరానికి ముందు, భారతదేశం అనూహ్యమైన పరిస్థితులలో రాజస్తాన్‌లోని పోఖారన్ ప్రాంతంలో అణ్వస్త్ర పాటవ పరీక్ష జరిపింది. ఈ కారణంగా అంతర్జాతీయ స్థాయిలో భారతదేశానికి గల సాంకేతిక పరిజ్ఞానము, సైనిక శక్తి వెల్లడైనా, ఒక ప్రక్క అలీన విధానాన్ని పాటిస్తూ మరొకప్రక్క అణ్వస్త్రాలను తయారు చేయటం ప్రపంచ దేశాల దృష్టిలో పరస్పర విరుద్ధమైనటువంటి అంశంగా పరిగణించబడింది.

పోఖారన్ విస్ఫోటనంతో భారతదేశపు ఖ్యాతి పెరిగినా, ఎమర్జన్సీ కారణంగా ప్రభుత్వం తీవ్ర విమర్శలకు గురైంది. ఐతే అంతర్జాతీయ రాజకీయాలు పరిశీలించే ప్రతి విద్యార్థి గమనించవలసిన విషయమేమంటే ఈ కాలంలో భారతదేశానికి, పశ్చిమ రాజ్యాలకి మధ్యగల వాణిజ్య సంబంధాలలో ఏవిధమైన మార్పులు రాలేదు. కేవలం సోవియట్ యూనియన్‌తోను, తృతీయ ప్రపంచ రాజ్యాలతోను, మన దేశానికి దౌత్య సంబంధాలు స్నేహ పూరితంగా కొనసాగాయి. అంతరంగిక వ్యవహారాలకు, విదేశీ విధానాలకు ఉపయుక్తంగా ఉండేందుకు శ్రీమతి గాంధి ప్రభుత్వం హోంశాఖ (Ministry of Home Affairs) ఆధ్వర్యంలో Research and Analyses Wing RAW అనే గూఢాచారి సంస్థను స్థాపించింది. పొరుగు రాజ్యాలలో జరిగే 'విశేషాలను సేకరించటానికి దేశభద్రతకు సంబంధించిన సమాచారాన్ని ప్రభుత్వానికి' అందజేయటంలో ఈ సంస్థ విపరీతంగా కృషిచేసింది. 1975 పొరుగు రాజ్యమైన సిక్కిం భారత దేశంలో విలీనం కావటం మరొక విశేషం. ఇదే కాలంలో ముజిబూర్ రహ్మాన్ హత్య కావించబడడంతో, బంగ్లాదేశ్‌లో మతవాదానికి ప్రాధాన్యత అధికమైంది. ఇందులో విభేదాలు ఈ కారణంగా రెండు దేశాల మధ్య సంబంధాలలో తల ఎత్తటం ప్రారంభమైనది. ఇందులో అతిముఖ్యమైనది ఫరక్కా నదీజలాల వివాదం! గంగానదీ జలాలు భారత బంగ్లాదేశ్‌లు ఏ విధంగా పంచుకోవాలో, ఎంతనీటిని వినియోగించుకోవాలో, అన్నదే ఫరక్కా వివాదం.

1977లో భారతదేశంలో సాధారణ ఎన్నికలు జరిగాయి. గడచిన దశాబ్దంలో జరిగిన అనేక పరిణామాల ఫలితంగా శ్రీమతి గాంధీ తన రాయబారిల్లి నియోజక వర్గం నుండి ఓడిపోవటమే కాక కాంగ్రెస్ పార్టీ మెజారిటీని సంతరించుకోలేక పోయింది. ప్రతి పక్షాలు ఏకమై జనతా పార్టీని స్థాపించటం, జనతా ప్రభుత్వం అధికారాన్ని చేపట్టటం సంభవించాయి. మొట్ట మొదటిసారిగా

భారతదేశంలో కాంగ్రేసేతర ప్రభుత్వం కేంద్రస్థాయిలో అధికారాన్ని చెలాయించసాగింది. ఇంతకు ముందు పేర్కొన్నట్టుగా అధికారంలో వున్నపార్టీ, దాని సిద్ధాంతాలు పార్టీలో గల నాయకులు వారి లక్షణాలు, ఆదర్శాలుప్రభుత్వ విధానాలను ప్రభావితం చేస్తాయి.

## 20.6 భారత విదేశాంగ విధానం - మొరార్జీ దేశాయి

శ్రీదేశాయి ప్రధాన మంత్రిగా, అటజల్ బిహారి వాజిపేయి విదేశాంగ మంత్రిగా జనతా ప్రభుత్వంలో కొనసాగారు. ఈ ప్రభుత్వం భారత్ - సోవియట్ యూనియన్ల మధ్యగల అత్యంత సన్నిహిత సంబంధాలను దృష్టిలో ఉంచుకుని తద్వారా దేశం విదేశీ విధానం అలీన విధానంగా కొనసాగట్లేదన్న విమర్శను గుర్తించి అసలైన అలీనోద్యమాన్ని (Genuine Non- alignment) అవలంబిస్తామని చెప్పసాగారు. మన మొదటి ప్రధాని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ రూపొందించిన విదేశీ విధానాన్ని జనతా ప్రభుత్వం మన్నిస్తుందని, అసలైన అలీన విధానం, శాంతియుత సహజీవనం, అంతర్జాతీయ శాంతి, ప్రాదేశిక సమగ్రతలకై కృషి చేస్తామని జనతా ప్రభుతవం ప్రకటించింది. జనతా పార్టీ అధికారంలో నున్న కొద్ది కాలంలో భారత దేశం పశ్చిమ రాజ్యాలతోను, అమెరికాతోను దౌత్య సంబంధాలను విస్తృత పరచుకొంది. జనతా ప్రభుత్వం పశ్చిమ రాజ్యాలతో సన్నిహిత సంబంధాలకై కృషి చేసింది. అమెరికన్ రాజకీయాలలో డెమోక్రటిక్ పార్టీ నాయకుడు Jemmy Carter ను అధ్యక్షుడుగా ఎన్నుకోవటం జరిగింది. మొరార్జీ ప్రభుత్వం అమెరికాతో సత్సంబంధాలకై కృషి చేయుటం, అధ్యక్షుడు Carter భారతదేశానికి అధికార పర్యటనకై రావటంతో భారత విదేశాంగ విధానంలో కొంత మార్పు కనిపించింది. ఐతే జనతా ప్రభుత్వం సోవియట్ యూనియన్‌తోను, అనేక వాణిజ్య సంబంధాలపై సంతకాలు చేసింది. అధికారంలో కొనసాగిన 3 సంవత్సరాల కాలంలో జనతాపార్టీ దక్షిణాసియా రాజ్యాల పట్ల సంతుష్టి పరచే విధానాన్ని (appeasement policy) అవలంబించింది. ఈ కారణంగా పాకిస్తాన్ ఇండియాల మధ్య రాకపోకలు అధికమవటం. ఈ కాలంలోనే 1990 లలో కాశ్మీర్ పంజాబ్ ప్రాంతాలలో జరుగుతున్న విద్రోహ చర్యలకు తీవ్రవాదానికి పాకిస్తాన్ గూఢాచారి సంస్థలు అంకురార్పణ చేయుటం ప్రారంభమైనాయి. జనతా ప్రభుత్వం సాధించిన ఘనకార్యాలలో చైనాతో దౌత్య సంబంధాలను మెరుగు పరచుకోవటం ముఖ్యమైనదిగా చెప్పవచ్చు. 1979 నాటికి పార్టీ నాయకత్వంలో చీలికలు ఏర్పడిన కారణంగా జనతా ప్రభుత్వం అధికారం నుండి వైదొలగింది. మధ్యంతర ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారాన్ని హస్తగతం చేసుకుంది. 1979 నుండి శ్రీమతి గాంధీ తిరిగి ప్రధానమంత్రి పదవిని చేపట్టారు.

## 20.7 భారత విదేశాంగ విధానం - ఇందిరాగాంధీ

1979 నాటికి ప్రపంచ రాజకీయాలలో అనేక అనూహ్యమైన మార్పులు రాసాగాయి. అగ్రరాజ్యాల మధ్య సయోధ్య ఇంచుమించుగా అంతమైనదని చెప్పవచ్చు. దీనికి కారణం సోవియట్ యూనియన్ ఆఫ్ఘన్ ప్రభుత్వ ఆహ్వానంపై తన సైన్యాలను కాబూల్‌కు పంపించటమే. అంత పెద్ద సంఖ్యలో సోవియట్ సైన్యాలు ఆఫ్ఘన్ భూభాగంపై జోక్యం చేసుకోటం ఇరాన్‌లో పహ్లావీ రాజవంశం షారెజా పహ్లావీ పదవీచ్యుతుడు కావటంతో అంతమవటం దానితో ఇరాన్‌లో అమెరికా యొక్క ప్రాబల్యం

BRAOU

అంతమవటం, రెండవ సాల్ట్ ఒప్పందం SALT -II Strategic Arms Limitation Treaty) నిరర్ధకంగా మిగిలిపోవటం, నిరాయుధీకరణ అంశాలలో ప్రతిష్టంభన (Stalemate) ఏర్పడటం మొదలైన కారణాలుగా ప్రపంచ రాజకీయాలు తిరిగి ప్రచ్ఛన్న యుద్ధ వాతావరణాన్ని (New Gold War) సంతరించుకొన్నాయి. అంతర్జాతీయ రాజకీయాలలో ఉద్రిక్తతలు తిరిగి తల ఎత్తిన కారణంగా ప్రపంచ రాజ్యాలు తిరిగి ఆయుధ సమీకరణ ప్రారంభించాయి. పాకిస్తాన్‌లో భుట్టో ప్రభుత్వం, సైనిక తిరుగుబాటులో తొలగించబడటంతో (General జియావుల్ హక్ ప్రభుత్వం అధికారాన్ని హస్తగతం చేసుకొంది. ఇరాన్, ఆఫ్ఘనిస్తాన్‌లలోని మార్పుల కారణంగా పాకిస్తాన్ అమెరికాకు మరింత సన్నిహిత రాజ్యమైంది. ఈ సాన్నిహిత్యం యొక్క వాస్తవ రూపమే పాకిస్తాన్‌కు మిలియన్ల కొద్దీ ధనసహాయం, అత్యాధునికమైన సైనిక సామగ్రి సరఫరా క్రమేపీ ఆఫ్ఘన్ ప్రభుత్వ వ్యతిరేక వాదులు (ముజాహిదీన్‌లు) సైనిక శిక్షణ పొందేందుకు పాకిస్తాన్ భూభాగం వినియోగించబడటం ప్రారంభమైంది. ముజాహిదీన్‌లకు ఆయుధ సరఫరా పాక్ భూభాగం మీదుగా జరగటం మొదలైంది. సరిహద్దులలోని ఈ ఆకస్మికమైన మార్పుల వలన భారత దేశం సరిహద్దు ప్రాంతాలు ఉద్రిక్త వాతావరణాన్ని సంతరించుకొన్నాయి. దేశానికి పశ్చిమ భాగంలో పరిస్థితి ఈ విధంగా ఉండగా, తూర్పు ఆశియాలోని కంపూచియా వివాదంలో వియత్నాం జోక్యాన్ని సహించని చైనా వియత్నాంపై సైనికదాడి జరిపింది. ఇందువలన దేశానికి తూర్పుప్రాంతంలోను ఉద్రిక్తత ఏర్పడింది. దేశం భద్రతా వాతావరణంలో (Security environment) మార్పులు భారతదేశపు సమగ్రతకు భంగం వాటిల్లజేసేవి ఉన్న కారణంగా, ప్రభుత్వం విదేశీ విధానాలను పునః పరిశీలించటం ప్రారంభించడం ప్రపంచ రాజ్యాలు అనేకం ఆఫ్ఘనిస్తాన్‌లో సోవియట్ జోక్యాన్ని తీవ్రంగా ఖండించినా భారత ప్రభుత్వం మాత్రం సోవియట్ చర్యలను నిరసించలేదు. అయితే శ్రీమతి గాంధి, విదేశాంగ మంత్రి శ్రీ నరసింహారావులు అనేక సందర్భాలలో భారతదేశం "ఒకదేశపు ఆంతరంగిక వ్యవహారాలలో మరొక దేశం జోక్యం కలుగజేసుకోవటాన్ని సమర్థించదని, ఏదేశము మరే ఇతర దేశ భూభాగంలోను స్థావరాలను స్థాపించరాదని, ప్రపంచంలో అనేక ప్రాంతాలను స్థాపించరాదని, ప్రపంచంలో అనేక ప్రాంతాలనుండి విదేశీ సైన్యాలు వైదొలగాలని, ఈ అభిప్రాయాన్ని అనుసరించి సోవియట్ సైన్యాలు ఆఫ్ఘన్ ప్రాంతాలనుండి వైదొలగాలని" ప్రకటిస్తూ వచ్చారు. యదార్ధ వాదాన్ని పూర్తిగా విశ్వసించే శ్రీమత్ గాంధి, ఆఫ్ఘనిస్తాన్‌లో సోవియట్ ప్రమేయం భారతదేశపు భద్రతకు అనుకూలమైనదని భావించసాగారు. దీనికి కారణం - సోవియట్ యూనియన్ ఆఫ్ఘనిస్తాన్ నుండి వైదలగిన తక్షణం ఆదేశంలో పాకిస్తాన్ మరియు అమెరికాలకు అనుకూలంగా **భారతదేశానికి వ్యతిరేకంగా** ఉండే ప్రభుత్వాన్ని నెలకొల్పటం జరుగుతుంది. దీనితో తూర్పున చైనా నుండి, పశ్చిమాన ఆఫ్ఘనిస్తాన్ వరకూ భారత భూభాగం అభద్రత కులోనవుతుంది. అంతేకాక పాకిస్తాన్, చైనా, అమెరికాల మధ్య గడచిన 15 ఏళ్ళుగా **దాదాపు 1965 నుండి 1978 వరకూ** ఏర్పడిన కూటమికి ప్రతిగా దక్షిణాసియా ప్రాంతంలో మనకుగల ఏకైక మద్దత్తు సోవియట్ యూనియన్ మాత్రమే. ఇందువలన మనదేశం ఆఫ్ఘన్ వివాదంలో సోవియట్ యూనియన్‌ను ఖండించలేదు. అలీన విధానాన్ని సమర్థిస్తూన్నా భారతదేశం క్రమేపీ శ్రీమతి గాంధి నాయకత్వ కాలంలో వాస్తవ రాజకీయాలకు దగ్గరవటం, యదార్ధవాదానికి స్పందించటం, అణ్వస్త్ర పాటవ పరీక్ష ద్వారా, సైనిక సమీకరణ ద్వారా దేశ ప్రయోజనాలను భద్రతను, దృష్టిలో పెట్టుకొని విదేశాంగ విధానం రూపొందించ బడుతోందనేందుకు భారత ప్రభుత్వపు ఆఫ్ఘన్ విధానం ఒక నిదర్శనం.

BRAOU

అఫ్ఘన్ సంక్షోభం కాలంలో పాకిస్తాన్ విపరీతంగా సైనిక సామగ్రిని సమకూర్చుకోసాగింది. General జియా పదేపదే "భారతదేశం గతంలో పాకిస్తాన్‌ను విభజించిందని, కాశ్మీర్ వివాద ఇంకా పరిష్కరించబడలేదని, భారతదేశం ఎప్పుడూ పాకిస్తాన్ ఉనికిని సహించదని" అందువలన పాకిస్తాన్‌కు ఇండియా, అఫ్ఘనిస్తాన్, సోవియట్ యూనియన్‌ల నుంచి ఎప్పుడూ ముప్పు వాటిల్లవచ్చని విశ్వసించసాగారు. ఇంతకు ముందు చెప్పుకొన్నట్లుగా 1972 సిమ్లా ఒప్పందం ప్రకారం భారత-పాకిస్తాన్ ద్వైపాక్షిక సంబంధాలలో ప్రాంతీయేతర రాజ్యాల ప్రమేయం ఉండరాదు. అయితే ఇది పాకిస్తాన్‌కు అనుకూలమైన విషయంకాదు. 1972 నుంచి పాకిస్తాన్ ఈ ప్రతికూలమైన సిమ్లా ఒప్పందం నుండి బయట పడేందుకు ప్రయత్నిస్తూ వచ్చింది. అఫ్ఘన్ సంక్షోభం పాకిస్తాన్‌కు అటువంటి పాటవ పరీక్ష జరిపిన కాలం నుండి, పాకిస్తాన్ రహస్యంగా అణ్వాయుధాల తయారికి కావలసిన అనేక విస్ఫోటక పదార్థాలు (Fissionable or fissilematerials) వివిధ దేశాలనుండి చౌర్యం చేయసాగింది. అమెరికాలోని కాంగ్రెషనల్ చట్టాల ప్రకారం విస్ఫోటక పదార్థాలు దిగుమతి చేసుకొనే రాజ్యాలుగాని, అణ్వాయుధాలు దిగుమతి చేసుకొనే రాజ్యాలుగాని, అణ్వాయుధాలు తయారు చేస్తున్న రాజ్యాలుకాని అమెరికా సైనిక సహాయానికి అనర్హులు. కాని పాకిస్తాన్ విషయంలో అమెరికా ప్రభుత్వం ఈ చట్టాలను లభ్యపెట్టదల్చుకోలేదు. అధికారికంగా అమెరికా, పాకిస్తాన్‌లు ఇరువురూ సోవియట్ యూనియన్ విస్తరణని, ప్రాబల్యాన్ని ఎదుర్కొనేందుకు అమెరికా, పాకిస్తాన్‌కు సైనిక సహాయం అందజేస్తున్నట్లు ప్రకటించసాగాయి. కాని వాస్తవంలో, ఎంతటి సైనిక శక్తిని సమీకరించినా పాకిస్తాన్, సోవియట్ యూనియన్‌కు సమ ఉజ్జీకాజాలదు. ఇది లోక విదితమే. పాకిస్తాన్ సైనిక సమీకరణ భారత్‌కు వ్యతిరేకంగా మాత్రమే ఉపయోగపడుతుంది.

BRAOU

భారతదేశం పాకిస్తానుకు చైనా, అమెరికా రాజ్యాలు ఆయుధాలు సరఫరా చేయడాన్ని తీవ్రంగా విమర్శించింది. పాకిస్తాన్ భద్రతకు మించిన సైనిక శక్తి ఆ దేశం సమీకరించుకుంటోందని భారత్ అభిప్రాయపడింది. అమెరికాలోని Rand Corporation పరిశోధనా సంస్థకు, Frances Figiyama అనే శాస్త్ర పరిశోధకుడు సమర్పించిన నివేదికలో, పాకిస్తాన్ ప్రభుత్వం తన అంచనాలతో అన్ని రాజ్యాల కంటే భారతదేశాన్నించి సంభవించే ప్రమాదాన్ని, అభద్రతను ఎక్కువగా పరిగణిస్తుందని తెలియవచ్చింది. అమెరికాలో ప్రచురించబడిన అనేక పరిశోధనా పత్రాలలో, పత్రికలలో పాకిస్తాన్ మనదేశాన్ని పెద్ద సమస్యగా పరిగణిస్తోన్నట్లు వెల్లడైంది. భారతదేశానికి గూఢాచారి సంస్థల ద్వారా, ఇతర వర్గాల వలన పాకిస్తాన్‌కు సరఫరా అవుతున్న ఆయుధాలు అఫ్ఘన్ ముజాహిదీన్‌లకు చేరటం లేదని, భారత సరిహద్దులలో వ్యాపించ (Deployment) బడుతున్నాయని తెలిసింది.

1981 September నుండి పాకిస్తాన్ మనదేశంలో "నిర్యుద్ధ సంధికై" ఒప్పందం చేసుకోవాలని అనసాగింది. నిర్యుద్ధ సంధిపై రెండు రాజ్యాలు అంగీకరించాలని 1949 లో శ్రీ నెహ్రూ ప్రతిపాదించారు. అప్పట్లో పాకిస్తాన్‌కు నిర్యుద్ధ సంధి కంటే Central Treaty Organisation లో సభ్యత్వం ద్వారా ఎక్కువ భద్రత కల్గుతుందని భావించింది. 1979 సోవియట్ సైన్యాలు అఫ్ఘనిస్తాన్‌లో జోక్యం కల్పించుకోవటం, ప్రచ్ఛన్న యుద్ధం తిరిగి ప్రారంభంకావటంలో, 1980లో శ్రీమతి గాంధి మళ్ళీ పాకిస్తాన్ తో నిర్యుద్ధ సంధిని ప్రతిపాదించారు. 1949 లోను, 1980 లోను గూడా పాకిస్తాన్ భారతదేశపు ప్రతిపాదనలని త్రోసి పుచ్చింది. 1981 తనంత తానే నిర్యుద్ధసంధిని గురించి

ప్రస్తావించటానికి కారణం. ఈ సరికి పాకిస్తాన్ విపరీతంగా సైనిక శక్తిని సమీకరించుకోవడమే. భారతదేశం, పాకిస్తాన్ ప్రతిపాదనని వెంటనే ఆమోదించటమే కాక సంధికి సంబంధించిన వివిధ అంశాలను పరిశీలించేందుకు సంయుక్త సంఘాలను (Joint Commission) నియమించింది.

1980 లో భారత ప్రభుత్వం, దక్షిణాసియా రాజకీయాలలో మరొక ముఖ్యమైన అంశానికి పునాది వేసింది. నేపాల్, భూటాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, పాకిస్తాన్, మాల్దీవుల సహకారంతో భారతదేశం South Assian Association for Regional Co-operation SAARC సంస్థ ప్రారంభించటానికి విదేశాంగ మంత్రుల స్థాయిలో చర్చలు ప్రారంభించింది. దీని ప్రధాన ఉద్దేశం, వివిధ సరిహద్దు రాజ్యాల మధ్యగల రాజకీయ విభేదాలను పక్కకు నెట్టి ఆర్థిక, సాంస్కృతిక తదితర రంగాలలో దక్షిణాసియాల్లోని రాజ్యాలు ఒకరితో నొకరు సహకరించుకోవటమే.

ఈ వ్యాసం మొదట్లో విదేశీ విధానాన్ని గురించి ప్రస్తావిస్తూ మనం, రాజ్యంలోని రాజకీయ పక్షాలు వారి సిద్ధాంతాలు, విశ్వాసాలు, ఆదర్శాలు దేశం యొక్క విదేశాంగ విధానాన్ని ప్రభావితం చేస్తాయని చెప్పుకొన్నాం. కాని మనదేశంలో మాత్రం వివిధ రాజకీయ పార్టీలు అధికారంలో ఉన్న కాలంలో విదేశీ విధానంలో ప్రత్యేకమైన మార్పులు ఏమీ కనపడవని చెప్పవచ్చు. కాంగ్రెసు ప్రభుత్వం చేసిన పనులను, విధానాలను కాంగ్రెస్ ప్రభుత్వం సమర్థిస్తూ, కొనసాగిస్తూ వచ్చాయి. జనతాపార్టీ పరిపాలన కాలంలో చైనాతో దౌత్య సంబంధాలకై, ప్రభుత్వం విశేషంగా కృషి చేసింది. శ్రీమతి గాంధి తిరిగి అధికారంలోకి వచ్చిన తరవాత చైనాతో దౌత్య సంబంధాలకై, వివధ విధాలుగా కృషి చేశారు. తత్ఫలితంగా ఉభయ దేశాలు రాయబారులను నియమించడం జరిగింది. ఉభయ దేశాలు గతాన్ని విస్మరించి, భవిష్యత్తులో స్నేహ సంబంధాలకై ప్రయత్నించాలని నిశ్చయించాయి. సరిహద్దు వివాదాం శాంతి యుతంగా పరిష్కరించుకోవచ్చుని అంగీకరించారు.

1980ల నాటికి తృతీయ ప్రపంచ రాజ్యాలు అనేకం తమ బాలారిష్టాలను అధిగమించి అంతర్జాతీయ రాజకీయాలపై దృష్టి సారించసాగాయి. వీరందరికీ భారతదేశం అనేక విషయాలలో నమూనా ఆదర్శ రాజ్యంగా కనపడసాగింది. ఆఫ్రో-ఏషియన్ రాజ్యాలలో, పసిఫిక్ సముద్రంలోని చిన్న చిన్న దీవులలో, పశ్చిమ ఆసియా, తూర్పు ఆసియాల్లో చమురు నిల్వల వల్ల, ఆర్థిక ప్రగతి వల్ల అభివృద్ధి చెందిన చిన్న రాజ్యాలతో భారతదేశం సన్నిహిత సంబంధాలను బలపర్చుకోసాగింది. ఇదే కాలంలో భారత ప్రభుత్వం ఫ్రాన్స్‌తోసాన్నిహిత్యాన్ని కాంక్షించసాగింది.

ప్రపంచంలోని ఆయుధాల ఉత్పత్తి, ఎగుమతి చేసే రాజ్యాలలో అమెరికా, సోవియట్ యూనియన్‌ల తర్వాత ఫ్రాన్స్ తృతీయ స్థానంలో ఉన్నది. అనేక తృతీయ ప్రపంచ రాజ్యాలకు ఫ్రాన్స్ - అణుశక్తి, విస్ఫోటక పదార్థాలకు సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందజేస్తూ వచ్చింది. ఫ్రెంచి సహాయం కారణంగా Iraq మొదలైన రాజ్యాలు అణ్వస్త్ర పాటవ పరీక్షలకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని సంపాదించుకోవటం జరిగింది. కేవలం స్వప్రయోజనాలను ఫ్రెంచి దేశ భద్రతను మాత్రమే దృష్టిలో ఉంచుకొని ఫ్రాన్స్ ప్రపంచ రాజ్యాలతో వాణిజ్యము, ఆయుధాల అమ్మకాలు కొనుగోళ్ళు చేస్తూ ఉంటుంది.

BRAOU

## 20.8 భారత విదేశాంగ విధానం - రాజీవ్ గాంధీ

ఈయన అధికారంలోకి రావటంతో నెహ్రూ వంశంలో మూడవతరం దేశాన్ని పరిపాలించ సాగిందన్నమాట. అధికారంలోకి వస్తూనే శ్రీగాంధి తన విదేశీ విధానాన్ని ఈ విధంగా ప్రకటించారు.

1. ప్రపంచ దేశాల మధ్య ఆర్థిక అసమానతలను తొలగించడానికి, కనీసం తగ్గించడానికి ప్రయత్నించడం,
2. పొరుగు రాజ్యాలతో సత్సంబంధాలకై కృషి చేయడం,
3. ఇతర రాజ్యాల ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం కలుగచేసుకోకపోవడం, శాంతియుత సహజీవనం, అలీన విధానాలను పాటించటం,
4. దక్షిణాసియాలో ఆర్థికాభివృద్ధికై పాటు పడటం,
5. అమెరికా, చైనా, ఫ్రాన్స్ సోవియట్ యూనియన్ల వంటి రాజ్యాలతో సంబంధాలు మరింత మెరుగుపర్చటం,
6. ఆయుధ నియంత్రణ కోసం సంపూర్ణ నిరాయుధీకరణకై కృషిచేయుటం,
7. ఉత్తర - దక్షిణ (North-South) రాజ్యాల మధ్య సంబంధాలను మెరుగుపరచి ప్రపంచంలో నూతన ఆర్థిక విధానానికి పునాది వేయుటం.

BRAOU

శ్రీగాంధి అధికారంలోకి వచ్చేనాటికి భారతదేశం 35 ఏళ్ళుగా విదేశ విధానాలని రూపొందించింది. అణ్వాస్త్ర పరిజ్ఞానాన్ని సంపాదించుకొన్నా అణ్వాయుధాలను రూపొందించని రాజ్యంగా ఒక దశాబ్దం పాటు చెలామణి అయింది. 1960 లలో అణ్వాస్త్ర విస్తరణ నివారణ సంధి (NPT) కి దోహదం చేసిన రాజ్యాలలో భారత దేశం గూడా ఉన్నప్పటికీ, తుది రూపంలో ఈ సంధి అనేక పక్షపాత ధోరణులు కలిగి ఉండటంతో భారతదేశం NPT పై సంతకాలు చేయలేదు. [NPT సంధి అణ్వాస్త్ర రాజ్యాలకు అణ్వాయుధాల తయారీలో, సాంకేతిక పరిజ్ఞానాన్ని అణ్వాస్త్ర రహిత రాజ్యాలకు అందజేయడంలో పూర్తి స్వేచ్ఛనిస్తుంది. కాని అణ్వాస్త్ర రహిత రాజ్యాలు ఈ అణుశక్తి రంగాన్ని అభివృద్ధి పరచి, శాంతియుత ప్రయోజనాలకై వినియోగించదలచినా అనేక ఆంక్షలు విధిస్తుంది. ఈ పక్షపాత వైఖరిని ఇండియా ఈ నాటి వరకూ నిరసిస్తూనే ఉంది] పొరుగు రాజ్యమైన చైనాకు అణ్వాయుధాలు ఉండటం, ఖండాంతర క్షిపణుల (ICBM) సామర్థ్యం ఉండటం, పాకిస్తాన్ అనేక రకాలుగా విస్ఫోటక పదార్థాల కొనుగోలుకై అణు విచ్ఛేదానికై ప్రయత్నించటం మొదలైన అంశాలు దృష్టిలో పెట్టుకొని, భారతదేశం అణుశక్తిని, సాంకేతిక పరిజ్ఞానాన్ని, సంపాదించుకొంది. గడచిన 20 సంవత్సరాలలో ఏనాడు మనదేశం ఈ సామర్థ్యాన్ని దుష్ప్రయోజనాలకై, పొరుగురాజ్యాలను కబళించేందుకు కనీసం బెదిరించేందుకు వినియోగించలేదు. భారత విదేశాంగ విధానాన్ని గమనిస్తున్న ప్రతి విద్యార్థి ఈ అంశాన్ని తప్పకుండా గుర్తుపెట్టుకోవాలి. అయితే శాంతియుత ప్రయోజనాలకై సాంకేతిక పరిజ్ఞానాన్ని దేశం క్రమేపీ సంపాదించుకొంది.

శ్రీగాంధి పదవీ కాలంలో దేశం క్షిపణుల పరిజ్ఞానంలో అభివృద్ధి గడించింది. భూమి ఉపరితలంపై ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి (Surface to Surface Missiles) క్షిపణులు పంపగల సామర్థ్యం, అగ్ని, పృథ్వి వంటి రాకెట్లను, క్షిపణులను ప్రయోగించటం, (Integrated Guided Missile Development Programme) ను ప్రారంభించి సాంకేతికంగా దేశం చాలా పురోభివృద్ధి, సైనిక శక్తి సంపాదించింది. ఈ కారణంగా పొరుగు రాజ్యాలు మనమీద దురాక్రమణ జరిపే అవకాశాలు ఇంచుమించుగా తొలగిపోయాయి. మన సైనిక శక్తి కేవలం అంతరంగిక భద్రతను, దేశ సమైక్యతను, ప్రాదేశిక సమగ్రతను కాపాడటమే కాక ఇతర రాజ్యాలకు గూడా ఉపయోగపడేస్థాయిని సంతరించుకొంది. పొరుగు రాజ్యమైన మాల్దీవుల అధ్యక్షుడిపై సైనిక తిరుగుబాటు జరిగినప్పుడు, భారత సైన్యాలు తిరుగుబాటును అణచి వేసి, President గయూమ్ అధికారాన్ని పరి రక్షించాయి. అదే విధంగా, శ్రీలంకలో తమిళులకు, సింహళీయులకు గత 3 దశాబ్దాలుగా వేర్పాటు ధోరణులవల్ల తీవ్రస్థాయిలో అంతర్యుద్ధం (Civil War) కొనసాగుతోంది. అనేక సంవత్సరాలుగా భారత ప్రభుత్వం, లంకలోని తమిళ నాయకులతో వారి సమస్యలను చర్చించటానికి, శ్రీలంక ప్రభుత్వానికి, తమిళ తీవ్రవాదులకి మధ్యవర్తిత్వం వహించడానికి సుముఖత చూపుతూనే ఉన్నది. శ్రీగాంధీ హయాంలో భారత-శ్రీలంకాల మధ్య ద్వైపాక్షిక ఒప్పందంపై సంతకాలు జరగడం, అందులోని ముఖ్య అంశంగా భారతసైన్యాలు Indian Peace Keeping Forces (IPKF) పేరుతో శ్రీలంకలోని తమిళ మెజారిటీ ప్రాంతమైన జాఫ్నా ప్రదేశం నుండి ఉగ్రవాదుల్ని తొలగించడానికి శ్రీలంక ప్రభుత్వానికి తోడ్పడటం జరిగాయి. సైనికపరంగా IPKF సామర్థ్యం దేశానికి కీర్తిని తెచ్చినా, రాజకీయంగాను, దౌత్య పరంగాను శ్రీలంక ప్రభుత్వానికి మన దేశానికి మధ్య సమస్యలు తలయెత్తాయి. పొరుగు రాజ్యాలకి భారతదేశపు సైనిక సామర్థ్యం ఒక సమస్యగా పరిణమించింది. మన దేశంలోని రాజనీతిజ్ఞులు, విశ్లేషకులు, ప్రభుత్వము అంగీకరించినా, అంగీకరించపోయినా, దక్షిణాసియా ప్రాంతంలో, భారతదేశపు పరిసర జిల్లాల్లో Adjacent Waters అంటే హిందూ మహాసముద్రం, అరేబియా సముద్రం, బంగాళాఖాతం ప్రాబల్యం గల శక్తివంతమైన, అణ్వస్త్ర రాజ్యంగా పరిగణించ బడుతోంది.

BRAOU

1989 నాటికి సాధారణ ఎన్నికలు జరగటంతో దేశంలో తిరిగి కాంగ్రేసేతర ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది.

## 20.9 భారత విదేశాంగ విధానం - వి.పి. సింగ్

అఫ్ఘాన్ వివాదంతో తిరిగి తలయెత్తిన ప్రచ్ఛన్న యుద్ధ వాతావరణం 1989 నాటికి క్రమేపీ తగ్గసాగింది. 1985 గోర్బచేవ్ సోవియట్ అధినేత కావటంతో ప్రాక్ పశ్చిమ ఉద్రిక్తతలలో (East West Tensions) అగ్రరాజ్యాల సంబంధాలలో తిరిగి సయోధ్య కుదిరే అవకాశాలు కనిపించసాగాయి. తూర్పు ఐరోపా రాజ్యాలు, ప్రజాస్వామ్య ధోరణులకు ప్రాధాన్యతనిచ్చి సోషలిస్టు ప్రభుత్వాలను తొలగించాయి. ద్వితీయ ప్రపంచ యుద్ధానంతరం విభజించబడిన జర్మనీ తిరిగి ఏకమైంది. జపాన్, సోవియట్ యూనియన్లు దౌత్య సంబంధాలను ఏర్పాటు చేసుకొన్నాయి. 1960 నుండి విషమించిన సోవియట్ - చైనా ద్వైపాక్షిక సంబంధాలు మళ్ళీ సుహృద్భావాన్ని సంతరించుకొన్నాయి. అంతర్జాతీయ రాజకీయాలలో నిరాయుధీకరణకు, ఆయుధ నియంత్రణకు ప్రాధాన్యత విపరీతంగా పెరిగింది. INF

[Intermediate Range Nuclear Forces Agreement] ఒప్పందంపై అగ్రరాజ్యాలు సంతకాలు చేసుకోటం ఇందుకు నిదర్శనం. తదనంతరం గోర్బచేవ్, అమెరికా అధ్యక్షుడు జార్జి బుష్ ఒక సంయుక్త ప్రకటనలో "తమమధ్య ప్రచ్ఛన్న యుద్ధం ముగిసిందని" బాహాటంగా ప్రకటించడంతో ప్రపంచ రాజకీయాల స్వరూప స్వభావాలు పూర్తిగా మారిపోయాయి.

పైన పేర్కొన్న కారణాల వలన వి.పి. సింగ్ ప్రభుత్వం నెహ్రూకాలం నుండి కొనసాగుతూ వచ్చిన అలీన విధానం ఆవశ్యకతను, ప్రయోజనాన్ని పునః పరిశీలించవలసిన అవసరం ఏర్పడింది. అయితే నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం పదవిలో ఉన్న కొద్ది కాలం పార్టీలోని వైషమ్యాలు, అంతరంగిక సమస్యలను అవగాహన చేసుకోటంతోనే సరిపోయింది. కొంతవరకూ సింగ్ ప్రభుత్వం సరిహద్దు రాజ్యాలతో ముఖ్యంగా నేపాల్‌తోను, శ్రీలంకతోను సంబంధాలను మెరుగుపర్చడంలో సఫలమైంది. నేపాల్‌లో వాణిజ్య, రవాణా సంబంధాలను తిరిగి ప్రారంభించింది. శ్రీలంకలోని IPKF దళాలు పూర్తిగా వైదొలగడానికి నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వము, విదేశాంగ మంత్రి ఐ.కె. గుజ్రాల్ విశేషంగా కలసి చేశారు. రాజీవ్ గాంధి కాలంలో పొరుగు రాజ్యాలకు భారతదేశపు శక్తి ప్రాబల్యాలవలన ఏర్పడిన అపోహలు తొలగి పోయేందుకు వి.పి. సింగ్ ప్రభుత్వం కొంత వరకు కృషి చేసింది. రాజీవ్ గాంధీ కాలంలో పొరుగు రాజ్యాలలో ముఖ్యంగా పాకిస్తాన్‌తో సంబంధాలు విషమించాయి. ఈయన పదవీ కాలంలో చైనాతో సంబంధాలు మెరుగు పడటం, చైనా దక్షిణాసియా రాజకీయాలలో భారతదేశం గూడా ఒక ప్రబలమైన రాజ్యమని గుర్తించడం జరిగింది. కాశ్మీర్ వివాదం భారతపాకిస్తాన్‌ల ద్వైపాక్షిక సమస్య అని కూడా చైనా అంగీకరించింది. చైనాలోని సంబంధాలు భారతదేశపు దౌత్యనీతికి విజయాలైతే, పాకిస్తాన్‌తో సంబంధాలు విషమించడం మన విదేశీ విధానానికి ఒక పరీక్షగా పరిణమించాయి. రెండు దేశాలు, ఉభయుల అణురియాక్టర్లపై, సాంకేతిక స్థలాలపై దాడి చేయబోమని అంగీకరించుకొన్నాయి. కాని General జియాఉల్ హక్ ప్రభుత్వం సరిహద్దులలో తీవ్రవాద చర్యలకు, పంజాబ్, కాశ్మీర్ ప్రాంతాలలో దేశవ్యతిరేక చర్యలకు గూఢా చారుల నుపయోగించటం మొదలైన విద్రోహం చర్యలకు పాల్పడసాగింది. జియాఉల్ హక్ ఆకస్మికంగా విమాన ప్రమాదంలో మరణించటం శ్రీమతి బేనజీర్ భుట్టో పాకిస్తాన్‌లో అధికారంలోకి రావటంతో భారతపాకిస్తాన్ సంబంధాలు కొత్త మలుపులను సంతరించుకొన్నాయి. శ్రీమతి బేనజీర్, జియా ప్రారంభించిన విద్రోహ చర్యలకు పూర్తి మద్దత్తు నివ్వసాగింది. దీనితో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం సరిహద్దులలోని ఉద్రిక్తతలను అరికట్టేందుకు ప్రయత్నించ సాగింది.

1990లో సోవియట్ యూనియన్ విచ్ఛిన్న కావటంతో ప్రపంచ రాజకీయాలు అనూహ్యమైన మార్పులని సంతరించుకొన్నాయి. కొత్తగా అవతరించినా రష్యా అంతరంగిక వ్యవహారాలతో సతమతమవుతూ ఐరోపా రాజకీయాలు, ఆర్థిక సమస్యలు అమెరికా వైఖరుల పట్ల మాత్రమే తన దృష్టిని సారించ సాగింది. భారత విదేశాంగ శాఖ కార్యదర్శి J.N. Dixit తో రష్యా ప్రభుత్వాధికారులు రష్యా పూర్వపు సోవియట్ యూనియన్‌కు వారసత్వ రాజ్యం కాదని, ప్రస్తుత రష్యా ఇది వరకటి సోవియట్ యూనియన్ వలె భారతదేశానికి మద్దత్తు నివ్వలేదని చూచాయగా తెలియపరిచారు. ఈ మార్పుతో అంతర్జాతీయ సంబంధాలలో భారతదేశం ఏకాకిగా మిగిలిపోలేదు కాని, తన స్వశక్తిపై ఆధారపడవలసిన కాలం ఆసన్నమైందని గుర్తించసాగింది.

వి.పి. సింగ్ ప్రభుత్వంలో పార్టీ సమస్యల వల్ల సింగ్ రాజీనామాతో చంద్రశేఖర్ ప్రధానిగా పదవీ స్వీకారం చేస్తారు. ఈయన పదవీ కాలంలో ఇరాక్ కువాయిట్‌ను ఆక్రమించడం, పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో అమెరికా ఆధ్వర్యంలో బహుళజాతి దళాలు (Multinational Force) ఇరాక్‌తో యుద్ధం చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా అమెరికా వైమానిక దళానికి, భారతదేశం తన భూభాగం మీద Landing మరియు refuelling అవకాశాలను కల్పించింది.

1991 రాజీవ్‌గాంధి శ్రీలంక తమిళ ఉగ్రవాద చర్యలకు బలైనారు. గాంధి హత్యానంతరం, సాధారణ ఎన్నికల్లో కాంగ్రెసు పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చింది.

## 20.10 భారత విదేశాంగ విధానం - పి.వి. నరసింహారావు

దేశంలో విదేశాంగ మంత్రిగా పనిచేసిన వ్యక్తి, ప్రధానమంత్రి పదవికి రావడం పి.వి. నరసింహారావుతో ప్రారంభమైంది. కాని ఈయన పదవీకాలంలోని మొదటి సంవత్సరము భారతవిదేశాంగ విధానం అనేక బడిదుడుకులకు గురైంది. నరసింహారావు ప్రభుత్వానికి అతివేగంగా మారిపోతున్న ప్రపంచ రాజకీయాలపై దుష్టిసారించే అవకాశం లేకపోయింది. దీనికి కారణం ఆంతరంగిక సమస్యలే. 1991 ఐక్యరాజ్య సమితిలో "దక్షిణ ఆసియాను అణ్వస్త్ర రహిత ప్రాంతంగా చేయాలన్న అంశం చర్చకు వచ్చినప్పుడు రష్యా పాకిస్తాన్‌కు అనుకూలంగా ఓటు వేయడం భారత దౌత్య వర్గాలకు పెద్ద విషమ పరీక్షగా పరిణమించింది. అటుపై నరసింహారావు ప్రభుత్వం మొదటి ఆంతరంగిక వ్యవహారాలలో సరళీకృత ఆర్థిక విధానాన్ని ప్రవేశపెట్టడం ద్వారాను, యదార్థరాజకీయాలను వాటి ప్రాధాన్యతను గుర్తించిన కారణంగా పశ్చిమ రాజ్యాలకు క్రమేపీ చేరువుతోంది. 1992 నుంచీ భారతదేశం రష్యాతో స్నేహసంబంధాలను పునరావృతం చేసుకొంది. 1971 రష్యా భారత ద్వైపాక్షిక ఒప్పందంలో సైనిక సంబంధమైన అంశాలు మినహా మిగతా అంశాలపై ఈ రెండు దేశాల మధ్య సంబంధాలు కొనసాగుతాయి.

భారత ప్రధాని విస్తృతంగా అమెరికా, ఫ్రాన్స్, జర్మనీ తదితర దేశాలు పర్యటించటం ఆయా రాజ్యాలనుండి ప్రైవేటు పెట్టుబడుదారులను, ఆహ్వానించటంతో భారతవిదేశీ విధానం అనేక మార్పులను చూస్తోంది. అయితే 1992 తరువాత నుండి భారతీయ దౌత్య వర్గాలు అంతర్జాతీయ రాజకీయాలను సునిశితంగా పరిశీలిస్తున్నారనేందుకు అనేక నిదర్శనాలు కనపడుతున్నాయి.

పాకిస్తాన్‌లో శ్రీమతి బేనీజీర్ 1993-94 కాలంలో అన్ని అంతర్జాతీయ సంస్థలలోను, స్థాయిల లోను, కాశ్మీర్ వివాదాన్ని ప్రపంచ రాజ్యాల దృష్టికి తెచ్చేందుకు తిరిగి తీవ్ర కృషి చేసింది. O.I.C. (Organisation for Islamic Community), U.N., యూరపు రాజ్యాలతో పాకిస్తాన్ కాశ్మీర్ వివాదాన్ని ప్రస్తావించడానికి ప్రయత్నించి విఫలమైంది. ఇది మన దౌత్యనీతికి విజయంగా చెప్పకోవచ్చు.

అనేక పశ్చిమ రాజ్యాలు భారతదేశంతో వాణిజ్య సంబంధాలకై ఆసక్తని చూపిస్తున్నాయి. శ్రీమతి గాంధి 1965-70 మధ్య కాలంలో ప్రవేశపెట్టిన ప్రైవేటీకరణను ఈ నాడు నరసింహారావు ప్రభుత్వం ఇంకా విస్తృత పరచిందని చెప్పవచ్చు. అదే విధంగా జనతా పార్టీ కాలంలో ప్రారంభమైన చైనాతో సంబంధాలను తదుపరి ప్రభుత్వాలు పటిష్టం చేస్తూవచ్చాయి. శ్రీనరసింహారావు ప్రభుత్వం చైనాతో



BRAOU

వాణిజ్య సంబంధాలకై ఒప్పందం చేసుకోడం, వివిధ ద్వైపాక్షిక అంశాలను పరిశీలించేందుకు సంయుక్త సంఘాలను నియమించడం దేశంలోని విదేశీ విధానం జాతీయ ప్రయోజనాలని ఆశించి రూపొందించ బడుతోందనేందుకు నిదర్శనం.

శ్రీమతి బేనజీర్ ప్రధానమంత్రిత్వంలో పాకిస్తాన్ భారత సరిహద్దులలో తీవ్రవాదులకి, ద్రోహకర శక్తులకి తర్ఫీదునిచ్చి కాశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని ప్రేరేపించటం గూడా చేస్తోంది. ప్రతిసారి పాకిస్తాన్ కాశ్మీర్ వివాదం పరిష్కారించేందుకు మరొక రాజ్యం మధ్య వర్తిగా ఉండాలని అనటం, భారతదేశం సిమ్లా ఒప్పందం ప్రకారం కాశ్మీర్ వివాదం ద్వైపాక్షికంగానే పరిష్కరించాలని మరొక రాజ్యం [అమెరికా అని గమనించండి] ప్రమేయం అనవసరం అని భావిస్తోంది. అమెరికాలో భారతదేశానికి గల దౌత్య సంబంధాలు అప్పుడప్పుడూ ఒడిదుడుకులకు లోనైనా క్రమేపీ వృద్ధి చెందుతున్నాయని చెప్పవచ్చు.

అదే విధంగా పశ్చిమాసియాలో భారతదేశం దశాబ్దాలుగా పాటిస్తున్న విధానంలో కొన్ని మార్పులను చేసింది. 1948 లోనే నెహ్రూ ప్రభుత్వం ఇజ్రాయిల్‌ను గుర్తించింది. అయితే దౌత్య సంబంధాలు మెరుగుపడలేదు. నరసింహారావు ప్రభుత్వం పశ్చిమాసియాలోని ఇస్లామిక్ రాజ్యాలతో స్నేహ సంబంధాలను రాయబారి స్థాయిలో నెలకొల్పింది. ప్రస్తుత ప్రభుత్వం అలీన విధానాన్ని తరచూ స్మరించకపోయినా, విదేశీ విధానంలో స్వతంత్రతని అనేక రకాలుగా వెల్లడింప చేస్తోది. ప్రపంచంలోని అనేక రాజ్యాలు ఇరాన్‌తో సత్సంబంధాలను ఏర్పరచుకొనేందుకు సంకోచిస్తున్న సమయంలో మనదేశం ఇరాన్‌తో స్నేహం చేస్తోంది. కొత్తగా ఏర్పడిన (Commonwealth of Independent States) CIS రాజ్యాలతో వర్తక, వాణిజ్యాలకు భారత, ఇరాన్‌లు సంయుక్తంగా కృషి చేస్తున్నాయి.

క్షిపణుల సాంకేతిక పరిజ్ఞానంలో NPT విషయంలో భారతదేశంలో ఏ విదేశీ వత్తిడులకు ఇంత వరకూ లోనవలేదు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన రాజ్యాలతో, పొరుగు రాజ్యాలతో, తృతీయ ప్రపంచ రాజ్యాలతో అన్నింటితోను, ఆర్థిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని దేశం విదేశీ విధానాన్ని రూపొందిస్తోంది. ఐతే నరసింహారావు ప్రభుత్వం అవలంబిస్తున్న సరళీకృత ఆర్థిక విధానం వలన దేశం స్వతంత్రంగా ఎన్నిరంగాలలో, ఎంత కాలం వరకూ కొనసాగ గల్గుతుందో కాలమే నిర్ణయించ గలదు.

– డా. వి. యోగ జ్యోత్స్న

## 20.11 చదువదగిన పుస్తకాలు


1. V.P. Dutt, : **India's Foreign Policy**
2. Bimal Prasad, ed, : **India's Foreign Policy**
3. Robert W. Bradnock : **India's Foreign policy Since 1971**
4. Surjit Mansingh, : **India's Search for power**
5. T.N. Kaul, : **Diplomacy in Peace and War**

6. K.P. Misra and K.R. Narayanan, eds., : **Non-Alignment in Contemporary International Relations**

7. K.P. Misra, ed, : **Non - Alignment : Frontiersand Dynamics,**

## 20.12 నమూనా పరీక్షా ప్రశ్నలు

**I. కింది ప్రశ్నలకు వ్యాసరూపంలో సమాధానాలు రాయండి.**

1. విదేశాంగ విధానం రూపొందటానికి దోహదపడే కారకాలను పేర్కొనండి.

2. స్వతంత్ర భారతదేశ విదేశాంగ విధాన రూపకల్పనలో నెహ్రూ పాత్రను మూల్యాంకనం చేయుము.

3. ఇందిరాగాంధీ విదేశాంగ విధానాన్ని విమర్శనాత్మకంగా పరిశీలింపుము.

4. భారత విదేశాంగ విధానంలో ఇటీవల జరిగిన మార్పు చేర్పులను పరిశీలింపుము.

—

BRAOU

BRAOU

# ఖండం - VI : శాంతి సంబంధ అధ్యయనాలు

BRAOU

ప్రగతి ప్రజల లక్ష్యం. ప్రగతి సాధనకు శాంతి ఆవశ్యక విషయం. ప్రపంచ శాంతి ద్వారానే మానవాళి ప్రగతిని సాధించగలదు. గతంలో కంటే ఇప్పుడే శాంతి ఆవశ్యకత ఎక్కువగా ఏర్పడింది.

BRAOU

# భాగం-21 : శాంతి సంబంధ అధ్యయనాలు

విషయ క్రమం


21.1 లక్ష్యాలు

20.2 పరిచయం

20.3 శాంతి అంటే ఏమిటి

20.4.0 శాంతి ప్రణాళికలు

- 20.4.1 ఉప అంతర్జాతీయ శాంతి ప్రణాళికలు
- 20.4.2 అంతర్జాతీయ శాంతి పథకాలు
- 20.4.3 వ్యక్తిగత విధేయత మీద ఆధారపడ్డవి
- 20.4.4 సామ్యత మీద ఆధారపడ్డవి
- 20.4.5 అంతర్జాతీయ స్వకీయత
- 21.4.6 పరస్పరంగా ఆధారపడ్డవి

20.5 ప్రపంచ శాంతి వ్యవస్థలు

20.6 ముగింపు

20.7 చదువదగిన పుస్తకాలు

20.8 నమూనా పరీక్షా ప్రశ్నలు


BRAOU

## 21.1 లక్ష్యాలు

ఈ భాగాన్ని చదివాక మీరు,

- శాంతి అంటే ఏమిటి, శాంతి ప్రణాళికలు,
- ప్రపంచ శాంతి వ్యవస్థలు బాగా వివరించగలుగుతారు.

## 21.2 పరిచయం

క్లిష్ట సమస్య అనగానే, అందులోనూ అంతర్జాతీయంగా, మనకు స్ఫురణకు వచ్చేది యుద్ధం, దాని దుష్ఫలితాలు. యుద్ధాన్ని నివారించాలంటే శాంతి స్థాపన జరగాలి అని కూడా మనకు తెలుసు.

ఒకటి ఉంటే రెండోది ఉండదు. ఈ రెండూ పగలు, రాత్రిళ్ళులో ఒకదాని తర్వాత మరొకటి వస్తుంటాయి. కాకపోతే అవి ఎప్పుడు ఎలా వస్తుంటాయో చెప్పటం కష్టం. యుద్ధాన్ని గూర్చి - దానికిగల కారణాలు, పలురకాలు, నివారణోపాయాలు మొదలైనవి - అధ్యయనాలు చాలా వచ్చాయి. ఇంకా వస్తున్నాయి. వాటితో పోలిస్తే శాంతిని గూర్చిన అధ్యయనాలు చాలా తక్కువ అని, శాంతిభావన, స్థాపనల గూర్చి వివిధ కారణాల నుంచి అధ్యయనాలు మరీ తక్కువ అని చెప్పక తప్పదు. ఇలాంటి ఉద్దేశ్యంతోనే జాఫ్రీబ్లైనింగ్ (Geofbrey Blaing) "యుద్ధ కారణాల గూర్చి ప్రచురించిన ప్రతివేయి పేజీలకు, శాంతి కారణాల గూర్చి ఒక పేజీ కన్న తక్కువే ఉంది" అని వ్యాఖ్యానించారు. అయితే యుద్ధం, శాంతి పరస్పర సంబంధం కల్గి ఉన్నాయి. కాబట్టి ఒక దాని అధ్యయనం మరొక దానికి ప్రత్యక్షంగానో, పరోక్షంగానో దారి తీస్తుంది. ఆవిధంగానైనా యుద్ధ నివారణ దృష్ట్యా చేస్తున్న అధ్యయనాలు వల్ల కొంత ప్రయోజనం కల్గాలంటే, శాంతిని గూర్చి కూడా కూలంకష మైన అధ్యయనాలు వెలువడాల్సిన అవసరముంది. అలాకాకపోవటం వల్ల అటుయుద్ధ నివారణ గూర్చి ఎన్ని అధ్యయనాలు చేసినా ఫలితం కన్పించడం లేదు. యిటు శాంతి భావన కేవలం ఒక వ్యూహజనిత మైనది (అనగా ఆచరణ యోగ్యం కానిది) లా కన్పిస్తోంది. మరో మాటలో చెప్పాలంటే శాంతి భావన గూర్చి విశ్లేషణాత్మకమైన (Analytical) అనుభవాత్మకమైన (Empirical) అధ్యయనాలు జరుపవలసి ఉంది.

రాజనీతి తత్వ విచారం దృష్ట్యా ఎందరో తత్వవేత్తలు, సాహితీ వేత్తలు, శాంతి కాముకులు శాంతిని గూర్చి, దాని అవశ్యకత గూర్చి, అదిలేకుంటే జరిగే అనర్థాల గూర్చి అనేక రూపాలలో ప్రచారం చేశారు. బుద్ధుడు, జీసస్, గాంధీ లాంటి మహాత్ముల దృష్టిలో శాంతి స్థాపన అంటే మానవుడు తగిన సాధన ద్వారా తన స్వభావాన్ని మార్చుకుంటూ పరిపూర్ణతను పొందటం. ఆ సాధన మార్గాలే అహింస, సహనం, క్షమ, కరుణ, మానవసేవ మొదలైనవి. మానవతను కాపాడుకొంటూ మానవ మనుగడను పెంపొందించుకొనమని చెప్పారు. మహాత్ములు, తత్వవేత్తలు టాల్‌స్టాయ్ లాంటి సాహిత్య వేత్తలు, రస్సెల్ లాంటి విద్యావేత్తలు యుద్ధాన్ని తప్పించి, మనిషికి పాటుపడవలసిన కనీస అవసరాలను తీర్చే సంఘస్థాపనకు పాటుపడమని చాటి చెప్పారు. రాజనీతి సిద్ధాంతాలు అన్నీ, జాతీయ, అంతర్జాతీయ శాంతిస్థాపన చెయ్యాలనే ఉద్దేశ్యాన్ని వెలుబుచ్చుతున్నాయి. వీటిలో ముఖ్యమైనవి - ఉదారవాదం, సోషలిస్టు, మార్క్సిస్టు వాదం గాంధీవాదం ఉదారవాదం దృష్ట్యా మానవ జాతి మనుగడ కొన్ని ప్రాథమిక హక్కుల పరిరక్షణ ద్వారా జరుగుతుంది. ఆ హక్కులే ప్రాణ, స్వేచ్ఛ, ఆస్తి (Life, Liberty, Property) హక్కులు. రాజ్యాధికారం యీ హక్కులను హరించేదిగా కాకుండా, పరిరక్షించేదిగా ఉండాలి. అలాలేని రాజ్యాధికారం అవసరంలేని పరిస్థితి వస్తుందని కాదు. పరమిత రాజ్యాధికారం (Limited Government) అనగా- ఈ ప్రాథమిక లేక సహజ హక్కుల (Natural Rights) పరిరక్షణే లక్ష్యంలాగా ఉన్న ప్రభుత్వం - మానవులకు తమ మనుగడను పటిష్ట పరుచుకునేలా చేస్తుంది. ముఖ్యంగా ఆస్తి హక్కువల్ల, వ్యక్తుల దేశ ఆర్థిక స్తోమత పెరిగి జీవన స్థాయిని మెరుగుపరుచుకుంటారు అని భావం. అదేవిధంగా అంతర్జాతీయంగా కూడా, ఆర్థిక, రాజకీయ మొదలైన రంగాలలో సహాయ సహకారాలు ఇచ్చి పుచ్చుకుంటూ శాంతియుత జీవనం గడపాలని ఉదారవాదం చెబుతుంది. స్వేచ్ఛా వ్యాపారం (Free - Trade), పెట్టుబడి విధానం (Capitalist Policy) లాంటి ఉదారవాద విధానాలు ఆ సమాజ హక్కుల పరిమిత ప్రభుత్వం అనే సూత్రాలపైనే ఆధారపడ్డాయి. ఇక మరోవైపు సోషలిస్టు,



BRAOU

మార్క్సిస్టు వాదములు, వీటిని స్థూలంగా సామ్యవాదం అని గూడా పిలుస్తుంటారు. ఈవాదం దృష్ట్యా మానవ మనుగడకు ముప్పు తెచ్చేవి, మానవుల సంఖ్య మధ్య అసమానతలను పెంచి కొన్ని వర్గాలుగా విభజనకు కారణములు ఆర్థిక సంబంధిత చర్యలు ఒక రకంగా చెప్పాలంటే ఆస్తి హక్కు కనుక ఆస్తి హక్కును పరిమితం చేయుటం, స్వేచ్ఛా వ్యాపారం, పెట్టుబడి విధానాలను అరికట్టి, అసమానతలను రూపుమాపి, ఉత్పత్తి, పంపిణీ విధానాలను సంఘపరంగా అన్వయించకుండా లాంటి చర్యలు, అవసరమైతే బలప్రయోగమైన విప్లవంతో, ఆచరణలోకి తేవాలన్నది సామ్యవాద సారాంశం. అంతర్జాతీయ స్థాయిలో గూడా ఈ సూత్రాలే అన్వయించబడతాయి. అయితే వాస్తవంలో సామ్యవాద సిద్ధాంతాల ఆచరణ, ప్రాణ నష్టానికి, వ్యక్తుల స్వేచ్ఛా, స్వాతంత్ర్యముల కారణాలకు దారితీయడంతో ఈ వాదానికి ప్రతికూలవాదం బలపడుతూ వస్తోంది.

మూడో వైపు నుంచి ఒక రకంగా భారతదేశం నుంచి, వెలువడ్డది గాంధీ అహింసావాదం. శాంతి స్థాపనలో భారతదేశ కృషి క్రీ.శ. పూర్వం 3వ శతాబ్దంలోనే విశిష్టత చెందింది. అశోక చక్రవర్తి వేసిన శాంతి పునాదులు, ఆయన కాలంలోనే కాక ఆయన పంపిన శాంతిదూతల కృషివలన ప్రపంచం నలుదిశలా, శాంతి స్థాపన ప్రయత్నాలు జరిగాయి. పై రెండు వాదాలలోని లేక అనుకూల వ్యూహాన ములను కలుపుతూ ప్రతికూలతను తొలగిస్తూ వచ్చిందా అన్నట్లు, గాంధీవాదం వ్యక్తికీ సంఘానికి సమాన విలువనిస్తూ అహింసాయుత మార్గాన దారి చూపి, జాతీయ అంతర్జాతీయ స్థాయిలలో శాంతి స్థాపన జరగాలని విశదీకరిస్తుంది. దేశంలో ప్రతి గ్రామం, ప్రపంచంలో ప్రతిదేశం స్వయం, సమృద్ధిని సాధించాలన్నదే లక్ష్యం. వీటికి పునాది మనిషి తనను తాను అర్థం చేసుకొని, నియంత్రణలో నుంచుకొని, తోటి వానిని తనలా చూచుకునే మనస్సును పెంచుకోవాలనే ఊహనము.

BRAOU

ఇలా రాజనీతి సిద్ధాంత పరంగా శాంతిస్థాపనకు వివిధ మార్గాలు చూపింది. ఇక సంస్థాపరమైన భావనలు, ప్రయత్నాలు గూడా చాలా వచ్చాయి. అలా వచ్చినవే నానాజాతి సమితి, ఐక్యరాజ్యసమితి లాంటి అంతర్జాతీయ సంస్థలు. ఇవికాక ప్రాంతీయంగా కొన్ని దేశాలు కొన్ని సమస్యల్ని పరిష్కరించుకోడానికి కొన్ని సంస్థలను స్థాపించుకొనడం గూడా జరుగుతోంది. ఈ సంస్థలు స్థూలంగా రెండు రకాల లక్ష్యాలతో పనిచేస్తుంటాయి. (ఒక్కొక్కప్పుడు విడివిడిగా ఒక్కొక్కప్పుడు కలిసి) - ఒకటి, యుద్ధ నివారణ, రెండవది శాంతిస్థాపన అనగా సహాయ సహకారాలను పెంపొందించడం.

## 21.3 శాంతి అంటే ఏమిటి

సాధారణంగా శాంతిని యుద్ధరాహిత్యంగా పేర్కొంటాం. కాని అది మామూలు స్థాయిలో చెప్పుకునే అర్థం. అంతకన్న విపులంగా, విశ్లేషణాత్మకంగా చెప్పుకోవాలి. ఈ సందర్భంగా శాంతి భావనను రెండు రకాలుగా భావించవచ్చు. ఒకటి, ప్రతికూల శాంతి (Negative Peace) దేశముల లేక కూడముల మధ్య వ్యవస్థాపిత హింస (Organised Violence) లేకపోవటం ప్రతికూల శాంతిగా పేర్కొంటారు. రెండు అనుకూల శాంతి (Positive peace) దేశముల మధ్య సహాయ, సహకారములు, సమైక్యత సయోధ్య మొదలైన సంబంధాలు ఉన్నప్పుడు అనుకూల శాంతిగా పేర్కొంటారు. అయితే దేశాల మధ్య కేవలం యుద్ధం లాంటి ప్రతికూల సంబంధాలు లేక కేవలం సయోధ్య లాంటి అనుకూల సంబంధాలు ఉంటాయనుకోవడం పొరబాటు. దేశాల మధ్య సంబంధాలు చాలా కలగాపులగంగా

ఉంటాయి. కాకపోతే అధ్యయనం దృష్ట్యా, అవగాహన కోసం, దేశాల మధ్య నున్న ఈ ప్రతికూల, అనుకూల శాంతి సంబంధాలను నాల్గురకాలుగా స్థాయిలలో ఉంటాయని గ్రహించవచ్చు. ఒకటి, యుద్ధం లేక పూర్తి హింసతో కూడిన సంబంధాలు, రెండవది, ప్రతికూలశాంతి లేక చెదురుమదురుగా హింసాత్మకమైన సంబంధాలున్నప్పటికి శాంతి సహజీవనముండడం మూడవది. అనుకూల శాంతి, లేక సంబంధాలలో ఎక్కువ పాలు సయోధ్య, కొంతపాలు హింసాయుత మైనవి. నాల్గవది, యోగ్యతగల (qualified) శాంతి లేక పూర్తి సయోధ్యతతో కూడిన సంబంధాలు. అయితే ఈ నాల్గు స్థాయిలలో/ రకాలలో శాంతి స్థాపన నెలకొల్పబడటానికి కొన్ని పథకాలు (Plans) అవసరం. ఈ పథకాలు మరల కొన్ని స్థాయిలలో ఉత్పన్నమై ఆచరణలోకి వస్తుంది. ఒకటి, వ్యక్తుల ద్వారా, రెండవది వ్యక్తుల గుంపుల ద్వారా, మూడవది, దేశాల ద్వారా నాల్గవది, అంతర్జాతీయ సంస్థద్వారా ఐదవది ప్రపంచ రాజ్యం ద్వారా. వీటినే మరోలా చెప్పాలంటే మూడు స్థాయిలలో చూడవచ్చు.

ఉప అంతర్జాతీయ స్థాయి లేక పథకాలు (Sub-informational level or Plans) ( ఇవి వ్యక్తుల, వ్యక్తుల గుంపుల దేశాల స్థాయలలో ఉంటాయని పేర్కొన్నాం. 2. అంతర్జాతీయ శాంతి పథకాలు (International Peace Plans or Systems) 3. ప్రపంచ రాజ్యం లేదా ప్రపంచ శాంతి పథకం (Would State or World Peace Plans)

## 21.4.0 శాంతి ప్రణాళికలు

### 21.4.1 ఉప అంతర్జాతీయ శాంతి ప్రణాళికలు (Subinternational Peace Plans)

BRAOU

ఈ స్థాయిలో శాంతి ప్రయత్నాలు, ప్రణాళికలు ఒకటి లేదా రెండు అనగా విడివిడిగా దేశాలలో అమలు పరచడం జరుగుతుంటుంది. కొందరి (రాజకీయ) నాయకుల మధ్య కొన్ని మానవ సమూహాల మధ్య ఘర్షణలు లేని సయోధ్య కోసం జరిపే యత్నాలు, చర్యలు ఈ స్థాయిలో చూడవచ్చు. నాయకుల సయోధ్య కోసం అవసరమైతే మానసికావస్థను ఆలోచనా సరళిని పెంపొందించే పద్ధతులను గూడా చేపట్టవచ్చు. అలాగే గుంపుల మధ్య సయోధ్య పెంచడానికి, నివాసం, స్కూళ్ళు పనిచేసే చోటు లాంటి ప్రదేశాలలో సరియైన వాతావరణం ఉండేడట్లు చూడడం, ఆర్థిక అసమానతలను తొలగించే ప్రయత్నాలు చేపట్టటం ఈ స్థాయీ శాంతి పథకాల కిందికే వస్తాయి. ఈ విధమైన ఉప అంతర్జాతీయ శాంతి ప్రణాళికలు అమలులో ఉండడం ఎంతైనా అవసరం. ఈ ప్రణాళికల సత్ఫలితాలపైనే రెండోస్థాయి అంతర్జాతీయ శాంతి ప్రణాళికలు, ఆధారపడ్డాయి. దేశంలోను, అంతర్జాతీయంగాను, వ్యక్తుల, వ్యక్తుల సమూహముల ద్వారానే సరియైన క్రమబద్ధమైన ఆచరణ (Action) సాధ్యపడుతుంది.

### 21.4.2 అంతర్జాతీయ శాంతి పథకాలు (International peace Plans)

అంతర్జాతీయ స్థాయిలో దేశాలు అంశాలు (Units) వీటి మధ్యనున్న సంబంధాలు ముఖ్యంగా శాంతికి సంబంధించినవి. ఒకరకమైన పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ఆ సంబంధాలను పెంపొందించుకొంటాయి. ఆ పరిస్థితినే వ్యవస్థగా చూచుకుంటాయి. అంటే శాంతి ప్రణాళిక లక్ష్యమే స్థాపించ

దలచిన ఆ పరిస్థితిని లేదా వ్యవస్థను తెల్పుతుంది. ఈ సందర్భంగా ఆరురకాల వ్యవస్థలను సూచించే పధకాలను, ప్రణాళికలను గ్రహించవచ్చు.

1. శక్తి విభజనపై ఆధారపడ్డవి (Based on Distribution of Power): చాలా వరకు అంతర్జాతీయ శాంతి పధకాలు శక్తివిభజన సూత్రం లేదా వ్యూహనముపై ఆధారపడ్డవే. వివిధ దేశాలు, తమ మధ్య శక్తి విభజన శక్తి జరిగింది అని ఆలోచించటంతో, ఈ పధకాలకు ఆభావనే మూలమైంది. శక్తి అంటే ముఖ్యంగా మిలిటరీ శక్తి. ఆవిధంగా బలము, బలప్రయోగం, మరొక దేశాన్ని అదుపులో నుంచగలగడం వగైరా లక్షణాలతో గూడిన సంబంధాలు ఈ పధకాలలో కన్పిస్తాయి. మిలిటరీ శక్తితోనే యుద్ధ నివారణగాని, శాంతినిగాని సాధించగలమనే భావంతో తగు ప్రణాళికలను తయారుచేయుటం గమనార్హం. అయితే ఈ శక్తి విభజన సూత్రమే మరల నాల్గు రకాలుగా భావించడం జరుగుతుంది (i) దేశాల మధ్య అత్యల్ప సమానత (Minimum Quality) దేశాలమధ్య అతి తక్కువ సమానత ఉండుటకు మేలు అనే భావనే పోలీసు రాజ్యంగా వ్యవహరిస్తూ మిగిలిన దేశాలను అదుపులో నుంచగల్గితే శాంతి స్థాపన జరుగుతుంది అని నమ్మటం జరుగుతుంది. అలా ఏర్పడ్డ వ్యవస్థలే అఖండ రోమన్ సామ్రాజ్యం (Pax Romana) అఖండ బ్రిటీష్ సామ్రాజ్యం (Pax Britanica) మొదలైనవి. ఈ మధ్యకాలం వరకు అమెరికన్, సోవియట్ అగ్రరాజ్యాలు మరో సామ్రాజ్యాలుగా (Pax Americana and Pax Sovietical) వ్యవహరింప బడ్డాయి. సమస్య పరిష్కారం దృష్ట్యా ఈ వ్యవస్థ బాగానే ఉన్నట్లు అన్పిస్తుంది. కానీ దాని పర్యవసానాలు అన్ని దేశాలకు అనుకూలమైనవికావు. ప్రత్యర్ధిని అదుపుచేయటానికి మరొకరి 'పోలీసు విధి' ఆమోదకరమే కాని అన్ని విషయాలలోను జోక్యం, ఆధిపత్యం, ఏ దేశం భరించలేదు. అందువల్ల శక్తి విభజన అత్యల్ప సమానత దృష్ట్యా జరగడం చాలా దేశాలకు ఆమోదకరమైంది కాదు. (ii) దేశాలమధ్య అత్యధిక సమానత (maximum quality) శక్తి విభజన పలు హో ఎ అన్ని దేశాలకు అధిక సమానతను ఇచ్చేలా ఉంటే యుద్ధ నివారణతోపాటు శాతి స్థాపన జరుగుతుందని నమ్మటం. ఈ భావననే మొదట్లో 'సమతౌల్యశక్తి' (Balance of Power) గాను పేర్కొన్నాడు. అలా దేశాలన్నీ దాదాపు సమాన శక్తి కల్గి ఉండడంతో, ఏదేశమూ తాను నష్టపోకుండా తన ప్రత్యర్ధిని ఓడించలేదు. యుద్ధం వలన ఇరుపక్షాలూ నష్టపోవల్సి వస్తుంది. స్వంత నష్టంతో ఏ దేశమూ యుద్ధానికి దిగదు. ఏదో విపరీత పరిస్థితిలో తప్పితే, కనుక తన నష్టం దృష్ట్యా యుద్ధానికి పోకుండా ఉండడం వల్ల శాంతి స్థాపన జరుగుతుందన్నమాట. కానీ ఇలాంటి పరిస్థితి వల్ల మరొక ప్రమాదం లేకపోలేదు. సమాన శక్తి ఉండాలనుకోకుండా ప్రతి దేశమూ తన ప్రత్యర్ధికి కన్న తనకే తక్కువ శక్తి ఉన్నదనుకునే భావన ఇమిడి ఉంది. అంటే తనకుశక్తి తన ప్రత్యర్ధి శక్తి కన్న తక్కువ ఉన్నదనుకుంటూ, అత్యధిక సమానత కొరకు శక్తిని పెంపొందించుకోవాలని, ఆయుధీకరణ మొదలు పెట్టడం, ఆ విధంగా ఆయుధీకరణ, యుద్ధం భయానికి, యుద్ధానికి దారితీసి శాంతిని భంగపరుస్తుంది. కాబట్టి శక్తి విభజన అత్యధిక సమానత సూత్రంపై ఆధారపడినదని ఫలితం ఆశించినంత ఉండదు. (iii) దేశ మిలిటరీ శక్తిని తక్కువ స్థాయిలో సంస్థిర పరచడం (Stability of a law level) 1899 లో హేగ్ శాంతి సమావేశాన్ని ఆమోదించిన దేశాలు నిరాయుధీకరణ (Disarmament) అమలు పరచటానికి ఒప్పుకున్నాయి. క్రమేపీ నిరాయుధీకరణ సాధ్యపడటం లేదు. కాబట్టి ఆయుధ నియంత్రణ (Arms Control) కొరకైనా పాడుపడాలని అభిప్రాయపడ్డాయి. ప్రపంచ దేశాలు, కాని అటు నిరాయుధీకరణకైనా, ఇటు ఆయుధ నియంత్రణకైనా కొన్ని చిక్కులు

వచ్చాయి. అసలు వాటిని మారణాయుధాలుగా గుర్తించడం, సాంప్రదాయ ఆయుధాలు, అణ్వాస్త్రాల మధ్య తేడాను కూడా గుర్తించడం, నిరాయుధీకరణ కాని నియంత్రణ కాని ఏ ఆయుధాల విషయంలో ముందుగా అమలు పరచాలి. దేశ భద్రత కోసం ఎలాంటి ఆయుధాలను ఉంచుకోవచ్చు, దేశభద్రతను కూడా నిర్ణయించడం మొదలైన అంశాలపై దేశాలు ఒకరకమైన అంగీకారానికి రాలేక పోకుండా వాస్తవిక తీవ్రతను తెలియజేస్తుంది. అందువల్లే ఈ సమస్యలకు సంబంధించిన శాంతి పధకాలు అమలు పరచటం కష్టమయింది. కాకపోతే కొన్ని ఒప్పందాలు నామమాత్రంగా, ఈ మధ్య అంతర్జాతీయ పరిస్థితిలో సోవియట్ సామ్రాజ్య పతనం ద్వారా వచ్చిన మార్పు దృష్ట్యా మరికొన్ని పధకాలు అమలు పరచబడేటట్లు కన్పిస్తున్నవి. అలాగని అన్ని దేశాలు ఈ పరిస్థితిని గ్రహించి ఆయుధ సముపార్జన విధానాన్ని విడనాడాయని చెప్పలేము. ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న, వెనుకబడిన దేశాలు కొన్ని ఇప్పటికీ ఆయుధీకరణ పధకాన్నే నమ్ముతున్నాయి. తమ ప్రత్యర్థి దృష్ట్యా (iv) దేశ మిలిటరీశక్తి శూన్యస్థాయి వద్ద సుస్థిర పరచటం ( Stability and a Zero level) ఈ పధకం ప్రకారం శాంతి కాముకులు కోరే విధంగా దేశాలు అన్నీ, అన్ని రకాల ఆయుధాలను విసర్జించటం. మరో మాటలో చెప్పాలంటే ఆయుధ నియంత్రణే కాకుండా నిరాయుధీకరణే అక్షరాలా అమలు పరచాలనడం. ఈ పధకాలు సఫలీకృత మవ్వాలంటే ప్రభుత్వ పరంగా, సైనిక పరంగా, తగిన ప్రోత్సాహముండాలి. నిరాయుధీకరణ అమలు పరచటానికి కొంత ధృడ సంకల్ప ముండాలంటే, ఒక వేళతమ ప్రత్యర్థి దేశం తనకన్న ఎక్కువశక్తి కల్గివున్నా తాను పోటీ పడకుండా ఉండగల్గాలి. అంతస్థాయికి దేశాలు చేరుకొన్నాయా అని సంశయించాల్సి వస్తోంది. కాకపోతే మరోవైపు సైనికేతర శక్తి రూపాలను (ఆర్థిక అంక్షలు మొదలైనవి). సమర్ధవంతంగా ఉపయోగించగల్గితే, కేవలం మిలిటరీ శక్తి దృష్ట్యానే ఆలోచించటం తగ్గుతుందని భావించడం గూడా మొదలైంది దృష్టి మిలిటరీ శక్తి మీద ఉంచాలి అనే అంశంపై కాక, మిగిలిన అంశాల గూర్చి ఆలోచించటమే ఒక పెద్ద మార్పుగా భావించబడ్డది.

BRAOU

2. సంఘర్షణల వ్యవస్థాపన మీద ఆధారపడ్డవి (Based on organisation of Conflicts). ఇంతకు మునుపు చెప్పకున్నట్లు దేశాలమధ్య సంబంధాలు కేవలం ఒకే విధంగా, అంటే అనుకూలంగా గానీ, ప్రతికూలంగా గానీ ఉండవు. మరో విధంగా చెప్పకోవాలంటే దేశాల సంబంధాలు సంఘర్షణలతో కూడినవి. సంఘర్షణల మధ్య సయోధ్యత చోటు చేసుకొంటుంది. కొన్ని విషయాలు మిత్ర సంబంధాలు, కొన్ని విషయాలలో సంఘర్షణ సంబందాలు ఉండడంతో ఆశ్చర్యం లేదు. ఇంటి పరిస్థితి వ్యవస్థలో ఒక రకమైన నిశ్చలత స్థిరత్వం చోటు చేసుకుంటాయి. ఈ విధంగా దేశాల మధ్య సంఘర్షణలు వీటినే సంకీర్ణ వత్తిడిలు (Cross Pressers) గా పేర్కొంటాయి. ఒక రకమైన సమీకృత (Balance) వాతావరణంతో కూడిన అంతర్జాతీయ వ్యవస్థ ఏర్పడుతుంది. ఆ విధంగా శాంతి స్థాపన జరిగినట్లువుతుంది. కాకపోతే దేశాల మధ్య అసమానతలు మరీ ఎక్కువగా ఉన్నా, కూటములు బలిపడుతున్నా పైవ్యవస్థ స్థాపన కష్టమౌతుంది.

### 21.4.3 వ్యక్తిగత విధేయుత మీద ఆధారపడ్డవి (Based on Individual Loyalty Conflicts)

పైన చెప్పబడిన బహుముఖ సంఘర్షణల లాగా వ్యక్తిగత విధేయుతలు గూడా బహుముఖమైనప్పుడు సంఘర్షణలు వ్యవస్థీకరింపబడి, యుద్ధ నివారణకు తద్వారా శాంతి స్థాపనకు దారి తీస్తుంది. ఉదాహ

రణకు, రాజకీయంగా ప్రభుత్వాల, నాయకుల మధ్య సయోధ్య, దేశ సంఘర్షణలను తగ్గించ గల్గినట్లు, దేశ ప్రభుత్వాల, నాయకులమధ్య ఘర్షణలు, మిగిలిన రంగాలలో మార్పిడి పథకాలు (Exchange Programmes) వల్ల తగ్గుతాయి. ప్రతి దేశం ఎన్ని ఎక్కువ వ్యవస్థాపన (Organisation)లలో సభ్యత్వముంటే అంత మంచిది. సంఘర్షణలున్న సయోధ్యకు, విధేయతకు దోహదం చేయబడుతుంది.

### 21.4.4 సామ్యత మీద ఆధారపడ్డవి (Based on Degree of Homology)

దేశాల మధ్య సామ్యత/ పోలికలున్నప్పుడు, వాటిని పెంపొందించుకోవాలనుకున్నప్పుడు గూడా శాంతి స్థాపనకు దారి తీస్తుంది. అయితే అన్ని విషయాలలోను ఆ పోలిక కుదరకపోవచ్చు. ఏ రంగాలలో ఎక్కువ సామ్యత వీలు పడుతుందో గ్రహించి, వాటి దృష్ట్యా కృషి చేస్తే మంచి ఫలితాలుంటాయి. పోలిక స్పర్ధలు, పోటీల వల్ల కాకుండా సయోధ్య సహకారాలందించుకోటానికయితేనే బాగుంటుంది.

### 21.4.5 అంతర్జాతీయ స్త్రీయత (International Stratification)

దేశాలను వివిధ రకాలుగా వర్గీకరించవచ్చు. జనాభా, ఆర్థిక స్థోమత, సాంస్కృతిక విషయాలు, సహజ వనరుల స్థోమత మొదలైన విషయాలెన్నింటిని బట్టి ఐనా వర్గీకరణ చెయ్యచ్చు. ఈ వర్గీకరణ/స్తరీయత సత్సంబంధాలను పెంచేందుకు ఉపయోగపడాలిగాని, స్పర్ధ, సంఘర్షణలకు దారి తీసేవిగా ఉండకూడదు. సాధారణంగా ఆర్థిక విషయాలను బట్టి స్తరీయత ఏర్పడుతుంది. ధనిక, బీద లేదా అభివృద్ధి చెందిన వెనుకబడిన దేశాలు అనే స్తరీయత ఆర్థిక విషయాలలో సహాయ సహకారాలు అందించుకోటానికి ఉపయోగపడుతుంది. సత్సంబంధాలు ఒకే వర్గానికి లేక వ్యతిరేక వర్గాలకు చెందిన ఆర్థిక స్తరీయత శాంతి స్థాపనకు ఉపయోగపడుతుంది. అంటే ఏ రంగానికి సంబంధించిన స్తరీయత అయినా సత్సంబంధాలను పెంపొందించుకోవటానికి ఉపయోగపడవచ్చు. అయితే స్తరీయత బహుముఖమైనవిగా ఉన్నప్పుడే శాంతి స్థాపనకు వీలు పడుతుంది. లేకపోతే కఠినమైన వర్గీకరణ తద్వారా స్పర్ధలు, పెరిగే అవకాశముంది. ఇంకొక్కప్పుడు, పెరుగుతున్న ప్రతీక్షణ విప్లవం (Revolution of rising expectations) వల్ల కొన్ని దేశాలు సంపన్నమైనవి శక్తిమంతమైనవిగా అవ్వాలరని పోటీ తత్వాన్ని, క్రమేపీ ప్రభావం చూపే దేశాలుగా అవ్వాలనే తపనతో యుద్ధ కాముకులుగా తయారయ్యే ప్రమాదం లేక పోలేదు.

### 21.4.6 పరస్పరం ఆధారపడ్డవి (Based on Degree of Inter Dependence)

దేశాలు పరస్పరం ఎంతవరకు ఏ విధంగా ఆధారపడ్డవో వాటిని బట్టి వాటి మధ్య పరస్పర చర్యలు (అనుకూల, ప్రతికూలమైనవి) ఉంటాయి. సాధారణంగా, మిలిటరీ, ఆర్థిక విషయాలలో పరస్పరం ఆధారపడ్డ దేశాలు యుద్ధకాంక్షని సంఘర్షణలను పైకి రానీవు. అనగా తక్కువ ఆధారపడటం సంఘర్షణలకు దారి తీయవచ్చు. అలాగని మరీ ఎక్కువ పరాధీనత గూడా స్పర్ధను పెంచి యుద్ధానికి దారి తీయవచ్చు. దేశాలు అన్ని విషయాలలోను స్వయం సమృద్ధిని సాధించలేవు. ఏదో విధంగా పరస్పర ఆధారం తప్పదు. ఆ ఆధారపడడం శాంతి స్థాపనకు దారి తీయాలంటే సరియైన సహాయ సహకారాలు అందించుకునేలా వుండేలా ఆధారపడాలి.

### 21.4.7 విద్యుక్త సహకారం మీద ఆధారపడ్డవి

**(Based on functional Co-operation)**

కొన్ని దేశాలు లేక కూటములు కలిసి కొన్ని వస్తువులను (ఎక్కువగా ప్రజా జీవనానికి ఉపయోగపడేవి) సహకార పద్ధతిపై తయారు చేసుకొనడం శాంతి స్థాపనకు చాలా వరకు దోహదపడ్తుంది. ఒక్కొక్కప్పుడు యుద్ధ సామగ్రిని గూడా ఇలాంటి పద్ధతిపై తయారు చేసుకొనడం జరుగవచ్చు. కాని మిలిటరీ విషయంలో తప్ప మిగిలిన విషయాలలో ఇలాంటి పథకాలు ఉపయోగపడుతాయి. ఈ పథకాలకు మూలం ఏదో ఒకటి లేక కొన్ని రంగాలలో సహకారం తమ విద్యుక్త ధర్మంగా తలంచటం. ఆర్థిక విషయం, విజ్ఞాన సాంకేతిక (Science & Technology) విషయాలలో ఇలాంటి పథకాలు ఉపయోగకరమైనవి. ఇప్పటి వరకు అంతర్జాతీయ వ్యవస్థను సృష్టించే శాంతి పథకాలను పరిశీలించాము. వీటిలో దేశాలు కొన్ని అంతర్జాతీయ వ్యవస్థను, శాంతి స్థాపనను సాధించవచ్చు. అంటే కొన్ని దేశాల చొరవ (Initiative) వల్లనైన అంతర్జాతీయత పెరిగే అవకాశముంది. ఇక అంతర్జాతీయత మరో స్థాయిలో ఎలా వుంటుందో చూద్దాం.

## 21.5 ప్రపంచ శాంతి వ్యవస్థలు (World Peace Systems)

ఈ స్థాయిలో అంతర్జాతీయత ప్రపంచ వ్యవస్థ స్థాయికి చేరుకోకుండా ఉండటం గమనించదగింది. కొన్ని లేదా అన్ని దేశముల చొరవ (Initiative) ఏ రంగంలో స్థిరపడిన ఆ పరిస్థితినుండి ప్రారంభించిన శాంతి పథకాలు ప్రపంచ వ్యవస్థకు చేరుకుందన్న మాట అయితే ప్రారంభ అంశం వ్యక్తులా లేక దేశములా అనే సంశయ మొస్తుంది, రెండూ అని చెప్పవచ్చు. వ్యక్తులు అంశాలుగా (Units) గల ప్రపంచ రాజ్యం వ్యవస్థగా అనుకున్నప్పుడే ఒక రకమైన ప్రపంచ వ్యవస్థ ఏర్పడుతుంది. దేశాలు అంశాలుగా ఉండి సమ్మేళన రాజ్యం (Confederation) ప్రపంచ వ్యవస్థ అనుకున్నప్పుడు మరో రకమైన ప్రపంచ వ్యవస్థ ఏర్పడుతుంది. శాంతి ప్రణాళికలు ఏ అంశం నుండి బయలు దేరినా, ప్రపంచ వ్యవస్థను సంఘటిత పరచి శాంతి పథకాలు అమలు జరిగేలా చూడగల్గాలి. ఈ విషయం మొత్తం బహుశ ప్రపంచ రాజ్య మవసరమా? దానికి సమ్మేళన రాజ్యం దోహదపడుతుందా? మరే రకమైన ప్రపంచ వ్యవస్థను పెంపొందింపగలమా? మొదలైన ప్రశ్నలకు సమాధానాలు వెతకడమే అవుతుంది. ఇకపోతే చివరి ప్రశ్నకు సమాధానం అనగా మరే రకమైన ప్రపంచ వ్యవస్థ వీలుపడుతుందా అన్న దానికి, సమాధానం చెప్పవచ్చు. ప్రపంచ వ్యవస్థ, పరిధి (Scope) సంస్థానం (domiain) లను బట్టి గూడా గ్రహించవచ్చు. పరిధి అనగా ప్రపంచ వ్యవస్థ ఎన్ని రకాల అవసరాలను తీరుస్తుంది అన్న దాన్ని బట్టి, సంస్థానమనగా ఎంత మంది ప్రపంచ వ్యవస్థ నుండి అవసరాలను తీర్చుకున్నామనే తృప్తి ఉంటుంది, అన్న దాన్ని బట్టి నిర్ణయించబడుతుంది.

BRAOU

ఉదాహరణకు, యూరప్ ఆర్థిక సమాజం (European Economic Community) కొన్ని దేశాల ప్రజలకు అన్ని రకాలుగా అవసరాలు తీర్చేదిగా ఉండడంతో అవి ప్రపంచ వ్యవస్థగానే చూడబడుతుంది. ప్రాంతీయ సమాఖ్య అయిన ఇలాంటి వ్యవస్థకు పరిధి ఎక్కువ (తీర్చే అవసరాలు) సంస్థానం తక్కువ (దేశాల ప్రజలు), అలాకాక పరిధి తక్కువ సంస్థానం ఎక్కువగా ప్రపంచ వ్యవస్థ గూడా

మారుతూ ఉంటుంది. ఉదాహరణ: ఐక్యరాజ్యసమితి దీనికి పరిధి (తీర్చే అవసరాలు తక్కువ - స్పష్టమైనవి) కాని సంస్థానం (సభ్యత్వం) ప్రపంచ దేశాలన్నీ.

సరియైన ప్రపంచ వ్యవస్థపై చెప్పబడిన రెండు లక్షణాలనూ అంశం వ్యక్తులైనా లేదా దేశాలైనా, అవసరాలను తీర్చటంలో పరిధి, సంస్థానం కల్గి యున్నప్పుడే శాంతి పథకాలు అమలు పరచడానికి వీలు పడుతుంది. కేవలం ఒకే పథకం అన్ని విషయాలకు గానీ, అన్ని పథకాలు ఒకే మోస్తరులో అమలు జరుపబడకపోవచ్చు. ఏ నమూనా (model) ఏ విషయానికి సరిపోతుంది అని తెలిసికొని, తగు దానిని అమలు పరచటానికి తగిన అవగాహన గూడా అవసరం ఆ పరిజ్ఞానమే రాజనీతిజ్ఞత.

ఈ సందర్భంగా మరొక విషయం గూడా గుర్తుంచు కొనవలసి వస్తుంది. రాజకీయ వ్యవస్థల లాగానే, ప్రపంచ వ్యవస్థ గూడా, అమలు పరచడం దృష్ట్యా, మూడు పద్ధతులలో ఉంటుంది. మరోమాటలో చెప్పాలంటే ప్రపంచ వ్యవస్థలో శాంతి పథకాల అమలు మూడు రకాలుగా ఉంటుంది. ఒకటి విధాయక మైనది. (normative) ఈ విధమైన ఆచరణ, వ్యవస్థవల్ల జరిగే మేలు పూర్తిగా గ్రహించిగాని, లేదా భావజాతి ప్రభావం చేత, ఆచరణ ఒక విధిగా తలంచటం వల్లగాని ఉంటుంది రెండవది. ఒడంబడిక లాంటిది (Contractual) ఈ రకమైన ఆచరణ, వ్యవస్థ వల్ల దేశాలు ప్రతిఫలం పొందగల్గినప్పుడే దేశాలు శాంతిపథకాలను అమలు పరుస్తాయి. మూడవది, దండన సంబంధమైనది. ఐక్యరాజ్యసమితి శాంతి రక్షక దళం (Peace-keeping free) లాంటి దానివల్ల ఆధిక, మొదలైన ఆంక్షలు వల్ల శాంతి పథకాలు అమలు పరచటం. ఈ మూడు రకాల ఆచరణలు ముఖ్యమైనవే. ఒక్కొక్క రకపు ఆచరణ ఒక్కొక్క పథకానికి, ఒక్కొక్క రంగంలో ఎక్కువ ఫలితాన్ని ఇస్తుంది.

## 21.6 ముగింపు

BRAOU

శాంతి స్థాపన చాలా క్లిష్ట సమస్య. శాంతి భావన గూర్చి సరియైన అవగాహన, శాంతి పథకాల అమలు పరచటంలో అనేక నమూనాలు ఉపయోగించటం ముఖ్య విషయం. కేవలం యాంత్రిక పరిజ్ఞానం సరిపోదు, కేవలం ఊహాజనితమైనవి సరిపోదు. రాజనీతిజ్ఞత, ఆదర్శ, వాస్తవ దృక్పథాల రెంటిని కలుపుతూ ఉండాలి. దీని అంతటికి మూలమైనది అధ్యయనం. శాంతిని గూర్చి విశ్లేషాణాత్మకమైన వాస్తవాన్ని, అనుభవాన్ని గూర్చి తెల్పేదిగా ఉండాలి. ఆచరణలో, శాంతి పథకాలు పలురకాలుగా అమలు పరచబడటం గూడా సరియైన పద్ధతే. వ్యక్తుల దృష్ట్యా, సంస్థల దృష్ట్యా, వ్యవస్థ దృష్ట్యా ప్రభుత్వ పరంగా, స్వచ్ఛంద సేవా సంస్థలు పరంగా ఇంకా ఇలాంటి ప్రయత్నాలు ఉన్నప్పుడే శాంతి పథకాలు ఫలితాన్నిస్తాయి.

దాదాపు 150[illegible] నిరాయుధీకరణ, శాంతిమీద కృషి సమావేశాలు, నివేదికలు - ఇలాంటివి జరిపి శాంతి పథకాలను ఆచరణలోకి తీసికొని రావటానికి నిరంతరం కృషి చేస్తున్నాయి. శాంతి స్థాపనకు కావల్సిన కృషి ఆవశ్యకతను గుర్తించి నోబెల్ శాంతి బహుమానాన్ని (Nobel Peace Prize) 1897 లో స్వీడన్‌లో స్థాపించి, శాంతి స్థాపనకు ఎనలేని కృషి చేసిన వారికి ఈ బహుమానం బహూకరిస్తున్నారు. 1901 నుంచి దాదాపు క్రమంగా శాంతి సమావేశాలు జరుపుతూనే ఉన్నారు. ఈ మధ్య కాలం వరకు సామ్యవాద వ్యవస్థకు పట్టుకొమ్మలా నిలిచిన సోవియట్ యూనియన్

కూడా లెనిన్ పేరిట శాంతి బహూమానం ఇస్తూ వచ్చింది. ప్రపంచంలో పలుచోట్ల శాంతిని గూర్చి అధ్యయనం, పరిశోధనలు జరపడం కోసం ప్రభుత్వాల తరపున, స్వేచ్ఛావాద సంస్థల తరపున కొన్ని సంస్థలు పనిచేస్తున్నాయి. అధ్యయనాలు కేవలం భూతకాల సంఘటన దృష్ట్యానే కాక, వర్తమాన, భవిష్యత్ కాలముల దృష్ట్యా, విశ్లేషణాత్మకంగాను, ఆచరణీయమైన పథకాల గూర్చి పరిశోధనలు జరిపి ప్రపంచ శాంతి స్థాపనకై అవిరళ కృషి సల్పుతున్నాయి.

-- డా. బి. ఎస్. ఆర్. ఆంజనేయులు

## 21.7 చదువదగిన పుస్తకాలు

| | | |
|---|---|---|
| John Galfung | : | **"PEACE" in International Encyclopaedia of Social Sciences** |
| Norman Augell | : | **Peace Movements** |
| John W. Burton | : | **International Relations, A General Theory** |

## 21.8 నమూనా పరీక్షా ప్రశ్నలు

**I. కింది ప్రశ్నలకు వ్యాస రూప సమాధానాలు రాయుండి.**

1. శాంతి అంటే ఏమిటి? శాంతిని ఎన్ని స్థాయిలలో అమలు పరచవచ్చును
2. అనుకూల ప్రతికూల శాంతిని నిర్వచిస్తూ అంతర్జాతీయ స్థాయిలో శాంతి పథకాల గూర్చి రాయండి.
3. శాంతి ప్రపంచ వ్యవస్థలో ఏవిధంగా అమలు పరచబడింది.
4. శాంతి భావన గూర్చి అధ్యయన ఆవశ్యకతను చర్చించండి.

—

BRAOU

# పాఠ్యప్రణాళిక

# నమూనా ప్రశ్నాపత్రం

BRAOU

BRAOU

# డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

## సామాజిక శాస్త్రాల విభాగం

### రాజనీతి శాస్త్రంలో స్నాతకోత్తర అధ్యయన కార్యక్రమం

### రెండవ సంవత్సరం

### పాఠ్యాంశం - II అంతర్జాతీయ సంబంధాలు


ఖండం - I : దృక్పథాలు

భాగం - 1 : అంతర్జాతీయ సంబంధాల స్వభావం, పరిధి, పరిణామం

భాగం - 2 : అధ్యయన దృక్పథాలు

భాగం - 3 : అంతర్జాతీయ రాజకీయ సిద్ధాంతాలు

భాగం - 4 : సార్వభౌమత్వ జాతుల, రాజ్యవ్యవస్థల స్వభావం

ఖండం - II : భావాలు

భాగం - 5 : శక్తి భావన

భాగం - 6 : సామ్రాజ్యవాద సిద్ధాంతాలు

భాగం - 7 : శక్తి సమతౌల్యం - భద్రతా ఒప్పందాలు

భాగం - 8 : సమిష్టి భద్రత

ఖండం - III : వాస్తవాలు

భాగం - 9 : ప్రచ్ఛన్న యుద్ధం

భాగం - 10 : సయోధ్య

భాగం - 11 : అలీనవిధానం

భాగం - 12 : వలసల విమోచనం, నవీన వలస వాదం

ఖండం - IV : సమస్యలు

భాగం - 13 : ఆయుధాల పోటీ - నిరాయుధీకరణ

భాగం - 14 : అణ్వాయుధాల ప్రభావం

భాగం - 15 : ప్రస్తుత అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ


BRAOU

భాగం - 16 : విమోచనోద్యమాలు

భాగం - 17 : అంతర్జాతీయ సంబంధాల్లో ప్రాంతీయ వాదం

**ఖండం - V : వ్యవస్థీకరణం**

భాగం - 18 : అంతర్జాతీయ వ్యవస్థ

భాగం - 19 : దౌత్యనీతి, స్వరూపం

భాగం - 20 : భారత విదేశాంగ విధానం ; దృక్పథాలు, సమస్యలు

**ఖండం - VI : శాంతిసంబంధ అధ్యయనాలు**

భాగం - 21 : శాంతి సంబంధ అధ్యయనాలు

BRAOU

# డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

## సామాజిక శాస్త్రాల విభాగం

రాజనీతి శాస్త్రంలో స్నాతకోత్తర అధ్యయన కార్యక్రమం

రెండవ సంవత్సరం

పాఠ్యాంశం - II అంతర్జాతీయ సంబంధాలు

## నమూనా ప్రశ్నా పత్రం

కాలం : 3 గంటలు మార్కులు 100

భాగం - "A"

4 x 15= 60

కింది ప్రశ్నలకు వ్యాసరూపంలో జవాబులు రాయుము.

1. "అంతర్జాతీయ సంబంధాలు" అంటే ఏమిటి? దాని స్వరూప స్వభావాలను విమర్శ నాత్మకంగా చర్చించండి?

   లేదా

   "అంతర్జాతీయ సంబంధాలు" అధ్యయనం ప్రాధాన్యతకు దోహదం చేసిన కారకాలను వివరించండి?

BRAOU

2. అంతర్జాతీయ సంబంధాల అధ్యయనానికి దోహదపడే వివిధ దృక్పధాలను తులనాత్మకంగా వివరించండి?

   లేదా

   వాస్తవిక వాదానికి మార్గాంథో చేసిన కృషిని చర్చించండి.

3. సార్వభౌమత్వ రాజ్యాల పరిణామాన్ని విశదీకరించుము?

   లేదా

   అంతర్జాతీయ సంబంధాలలో శక్తిభావనను విశ్లేషింపుము?

4. "రెండవ ప్రపంచ యుద్ధం తరువాత సామ్రాజ్య వాదం ఒక అర్థ రహితమైన భావం" వ్యాఖ్యానించండి?

   లేదా

   అలీన విధానం రూపొందుటకు కారణాలను విశ్లేషించండి?

## భాగం - "B"

5 x 8= 40

**కింది ప్రశ్నలకు సంక్షిప్తంగా జవాబులు రాయుము.**

5. సమోధ్య అనగానేమి? విశ్లేషించండి?

లేదా

ప్రచ్ఛన్న యుద్ధ లక్షణాలను వివరింపుము?

6. జర్మనీ ఏకీకరణం?

లేదా

అంతరిక్ష యుధాలు?

7. సమిష్టి భద్రత?

లేదా

రెండవ ప్రచ్ఛన్న యుద్ధం?

8. నిర్ణయ కల్పన సిద్ధాంతం?

లేదా

వాస్తవిక వాదం?

9. మార్క్సిస్టు దృక్పథంలో అంతర్జాతీయ సంబంధాలు?

లేదా

అంతర్జాతీయ సంబంధాలలో ప్రజాస్వామ్యీకరణ

BRAOU